శ్రీరస్తు

కంకంటిపాపరాజ

ప్రణీతంబైన

ఉత్తరరామాయణము



MAHARAJA MEMORIAL
W.R. MAHARAJA
DD. P.R. II
Acc. No
10108

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచే ప్రకటిత

All Rights Reserv

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N10108

b

T
294.5922
PAD

పీఠిక.

శ్లో. శ్రీమంతమ్ము సనాతనమ్ము మునిసంసేవ్యమ్ము సాంసారిక
వ్యామోహాఘమ్ముల కందరానిదియుఁ దక భావించువిజ్ఞాని కెం
తో మోదమ్ము నొసంగి స్రోచునది యెందుఁ దాన గై యెప్పుశ్రీ
రామాభిఖ్యము తేజ మొక్కటియె తా రంజిల్లు నిచ్ఛావిధిన్.

అద్దానినే సత్త్వరజస్తమోగుణాతీతం బగుటచే నిర్గుణపరబ్రహ్మ మందురు. అయ్యది మాయాసంబంధమువలన నీశ్వరాభిధానముం గైకొని సత్త్వరజస్తమో గుణాత్మక మై యిచ్ఛామాత్రంబుననే పరిదృశ్యమాన మగు నీప్రపంచమును సృజింపఁ దలంచి రజోగుణాధిక్యంబునంజేసి చతుర్ముఖత్వంబునఁ బొందుచుండును. అట్లు తనచేత సృజింపఁబడిన ప్రపంచమును సంరక్షించుచుండుటకై సత్త్వగుణాధిక్యంబునంజేసి విష్ణురూపంబుం గైకొనుచుండును. తన కిచ్ఛ వొడమినపు డీప్రపంచ మంతయు సంహారము చేయుటకై తమోగుణాధిక్యమునంజేసి రుద్రరూపంబుం బూని యొక్కమాఱుగా నంతయు నంతముం బొందించుచుండును. అట్టి సత్త్వగుణప్రధానుం డగువిష్ణుభగవానుండు ధర్మ మడుగంటి యధర్మము వృద్ధి నొందు చుండునప్పు డొడ్డియే నొకరూపముం దాల్చి ప్రతియుగమందును దుష్టులను శిక్షించుచు శిష్టులను సంరక్షించుచు నెప్పటియట్ల ధర్మము నెల్లయెడలను స్థాపించుచుండును.

ఆపరమపురుషుఁడే యొకప్పుడు సోమకుఁ డనురాక్షసుఁడు వేదములను దొంగిలించికొనిపోయి సముద్రములో డాఁగి యుండుటఁ దెలిసికొని మత్స్యరూపంబున నవతరించి వానిఁ జంపి సొంపుచెడినవేదమార్గమ్ము నెప్పటిచందమ్మున బాగు పఱిచెను. ఒకప్పుడు దేవతలు రాక్షసులు నమృతమున్నకై క్షీరసముద్రమును జిలుకుచుండఁగా గర్వముగాఁ గూర్పఁబడినమందరపర్వతము సముద్రపులోఁతును జూచుటకో యన నడుగంటుచుండఁగా దేవతలదీనత్వము వారింపఁ దలంచి మేటికాఁబేటిరూపమ్ముం బూని యప్పర్వతమును నీటిపై దేలి యుండునట్లు తన వెన్నుచిప్పపై భరించి సురలకు మాత్రమే యమృతప్రాప్తిం గలిగించి సంరక్షించెను. పదంపడి యొకప్పుడు నిత్యముక్తులగుసనందనాదులు వైకుంఠమున కేఁగి నగరులోనికిఁ బోవుచుండఁగాఁ బోనీక యడ్డిన తనద్వారపాలకులు జయ విజయు లనువారలపై వారు కినిసి శపింప నాబ్రహ్మశాపవశమున వారిద్దఱును గశ్యపబ్రహ్మవలన దితిగర్భంబున హిరణ్యకశిపు హిరణ్యాక్షనామంబుల రాక్షసులై పుట్టిరి. వారిలో హిరణ్యాక్షుఁ డనువాఁడు భూమినంతయుల జాఁపచుట్ట చుట్టి పట్టుకొనిపోవుచందమునఁ జుట్టచుట్టి పట్టుకొని పోవ యజ్ఞవరాహావతారముఁ ధరించి యాపుడమి తెక్కలికాని సుక్కలణంచి భూమి నెప్పటియట్ల నిల్పెను. ఒక

ప్పుడు తనకు భక్తుం డనుకారణమునఁ గొడు కనిగైనను జాలిఁ దలంపక పట్టి
నదే పట్టుగాఁ బెక్కువిధములఁ జిక్కులకు లోఁబఱిచి హింసించి చంపఁ బోవ
నాప్రహ్లాదుని సంరక్షించుటకును భక్తునిమాట నిల్పుటకును సభాస్తంభంబునం
జూపు మని హుంకరించి అంకె వైచి యద్దానిం జఱచినతోడనే యందుండి
నరసింహాకృతిని బయలువెడలి హిరణ్యకశిపుం బొరిగొనియెఁ. మఱొకప్పుడు బలి
చక్రవర్తి బలియుండై యింద్రాదిబృందారకులను జయించి స్వారాజ్యముంగూడ
నాక్రమించుకొని నిరాతంకముగా నేలుకొనుచుండఁగా దేవతలమొఱ్ఱ విని యదితి
గర్భంబున వామనరూపంబున నావిర్భవించి వడుగువేసంబున బలిచక్రవర్తియజ్ఞ
వాటమునకుఁ బోయి వానిని వంచించి యధోలోకమున కంపి తనయన్న యగు
వేలుపుమన్నె ఱేనికి మరల నెప్పటియట్ల స్వారాజ్యసింహాసన మిచ్చెను. ఇంకొ
కప్పుడు భూమి యంతయు దుష్టరాజపరిపీడితయై యుండఁగా జమదగ్ని మహాముని
వలన రేణుకాదేవియం దుద్భవించి పరశురామనామంబునహించి యిరువదియొక్క
మాఱు రాజమాత్రమునుసంహరించి భూభార మణంచెను. ఇట్లుండఁగాఁ దనద్వార
పాలకు లైనజయవిజయులు రెండవజన్మంబున విశ్రవోబ్రహ్మవలనఁ గైకసిగర్భం
బున రావణకుంభకర్ణు లై పుట్టి పదునాల్గులోకమ్ములను బెట్టరానిబాములఁ బెట్టు
చుండఁగా సైఁపఁ జాలక యీభూమి గోరూపమ్మున బోయి యింద్రాదులతో
మొఱ్ఱపెట్టఁగా వారును గింకుర్వాణతామూఢు లై యెద్దియుం దోఁచక దానిని
వెంటఁ బెట్టుకొని సత్యలోకంబున కేఁగి చతురాననుతోఁ జెప్పుకొనిరి. ఆయనయు
నేమియుఁ జేయఁజాలక పాలమున్నీటిలోఁ బాఁపరాపాన్పుపైఁ బవ్వళించి యోగ
నిద్రాభద్రుఁడై యున్నతఱిని దన్నుఁగూర్చి మొఱ లిడఁగా వారి కభయదానం
బొసంగి తద్రక్షణార్థమై దశరథమహారాజువలనఁ గౌసల్యాదేవియందు మాయా
మానుషాకారంబున నావిర్భవించి క్రమక్రమముగాఁ దా నవతరించినపనులు నెఱ
వేర్చుకొనుటకుఁ గొండొకమిష పన్ని భార్యతోడను దమ్మునితోడను గూడి పిత్రాజ్ఞా
ప్రకారము పదునాలుగేండ్లు వనవిహారము సల్పి యాయాదుష్టులను దునుమాడుచు
దుదకు రావణకుంభకర్ణులను సంహరించి యయోధ్య కేతెంచి పట్టాభిషిక్తుఁడై
యాచంద్రార్కముగాఁ దనకీర్తి లోకములో నిండారునట్లు భూమినంతయు నెప్పటి
కిని "రామరాజ్య" మని చెప్పుకొనుచుండులాగునఁ బదునొకండు వేలసంవత్సర
ములో యించుమించుగా నఱువదిసంవత్సరములో (రెండవపఱీమే యుక్తియుక్త
ముగా నున్నది.) పాలించి సీతాలక్ష్మణుల ముందుగాఁ బంపి వెనువెంటనే కొడుకు
లకుఁ బట్టముఁ గట్టి తనవచ్చినపను లన్నియుఁ జక్కఁజేసికొని యనుజాదిసకలపరి
వారసమేతమ్ముగా వైకుంఠము నలంకరించెను,

అట్టి శ్రీరామచంద్రభగవానునిదివ్యమంగళచరిత్రమును దేవర్షి యగునారదునివలన విని యాదికవి యగు వాల్మీకిమహర్షి "రావణవధమహాకావ్య" మను నామాంతరము గల శ్రీమద్రామాయణమును గాయత్రీబీజములతో సంపుటీకరణముచేసి యిరువదినాలుగువేలశ్లోకములతో నేడుకాండములుగా రచించెను. అందుఁ బ్రకృతము రావణవధమే కనుక దాని కుపయోగించుకథాసందర్భము మాత్రమే చెప్పెను. మఱియు నాయనయే శ్రీరామచంద్రుని దివ్యచరిత్రమును యోగవాసిష్ఠము, ఆనందరామాయణము మున్నగుపెక్కుగ్రంథములలో నందుఁ జెప్పనివిశేషము లనేకములు వ్రాసియున్నాఁడు. * అది యప్రస్తుతము గదా!

ఆవాల్మీకిమహర్షియొక్కకవితామృత మెట్టిదో కాని ప్రపంచములోని ప్రతి భాషలోనను మార్పఁబడి యత్యుజ్జ్వలజ్ఞానముగలప్రతివారిచేతను నాదరముగా సానందముగాఁ బఠింపఁబడుచున్నది. రామునిదివ్యచరిత్ర మెఱుంగని మనుష్యులుకాని రామచరిత్ర లేనిభాషగాని ప్రపంచములో నుండఁ గూడ దని చెప్పినచో నతిశయోక్తికా దని మానస్మకము.

ఇట్లుండఁగా నారామాయణములోని మొదటియాఱుకాండములను మాత్రమే భాస్కరుఁడు మున్నగుతెనుఁగుకవులు పద్యప్రబంధములుగా రచించిరిగాని యుత్తరకాండమును మాత్రము తెలిఁగింపలేరి. కారణము వారికే తెలియవలయును. తరువాతఁ దిక్కనసోమయాజి సోమయాజి యగుటకుముందే యాయుత్తరకాండకథను నిర్వచనోత్తరరామాయణ మను పేరున వ్రాసెనుగాని యందు రామనిర్యాణాదికము విడిచెను. కాఁగా మఱికొన్నాళ్లకు జయంతి రామకవి యను పండితుఁ డద్దాని నేకాశ్వాసముగా రచించెను. అది యటుండనిచ్చి ప్రకృతమనుసరింపుదము.

పదునెనిమిదవశతాబ్దము నుత్తరార్ధములో నాయుత్తరకాండమును శ్రీమత్కంకంటి పాపరాజకవి యాయుత్తరరామాయణ మనుమహాకావ్యముగా రచించెను. ఈకంకంటి పాపరాజకవి యాఱువేలనియోగిబ్రాహ్మణుఁ డనియు, నితనిది శ్రీవత్సగోత్ర మనియు, నితనిముత్తాత వల్లభమంత్రి యనియు, నిందలిపీఠికలోని "అఖిలరాజాధిరాజాస్థానజనహృద్యవిద్యావిహారు లార్వేలవారు" అను సీసపద్యమువలనను, ఆవల్లభమంత్రియొక్క సుగుణసంపత్తి "ఎల్లభయంబులఁ" అను నుత్పలమాలవలనను, ఇతనిముత్తవ్వ లక్ష్మమ్మ యని యాక్రింది "శ్రీవల్లభుండు" అనుకంద పద్యము వలనను, ఆమె సుగుణసంపత్తి యాక్రింది "జడనిధిఁ బొడమనిజలజాతగేహిని" అనుసీసమువలనను, ఇతనితాత "అయ్యనమంత్రి" అని యాక్రింది "కనకాహార్యసమానధైర్యుఁ డగుకంకంట్యయ్యనామాత్యవర్యునకు" ననుమత్తేభమువలనను, నాపద్యమువలననే యీతనియింటిపేరు కంకంటివా రనియు, ఈతని పితామహి నరసమాంబ యని యాక్రింది "అయ్యనవద్యగుణావని" అను

---

* యోగవాసిష్ఠాదిగ్రంథకర్త వాల్మీకి యనునది చింత్యము.

కందమువలనను, ఆమెసుగుణసంపత్తి యాక్రింది "వసియింపఁ బ్రభుఁడురం" బను సీసమువలనను, ఇతనితండ్రి అప్పయమంత్రి యని యాక్రింది "ఆనరసమాంబ గర్భాంభోనిధి" అనుకందమువలనను, ఆయనసుగుణసంపత్తి యాక్రింది "అల్లక్ష్మమాంబయందు" ననుకందమువలనను, ఆతనిసుగుణసంపత్తి యాక్రింది "దయమానాత్తదయాబ్ధి" అనుమత్తేభమువలనను, "వినయమున కిమ్ము" అనుతేటగీతివలనను, ఇతనిమాతామహుఁడు చిదురూరి నరసయ్యగారనియు, మాతామహితిమ్మమ్మ యనియు, దల్లి నరసమాంబ యనియు, నాక్రింది "జననుతుఁడయ్యప్పఘనుం" డనుకందమువలనను, ఇతని తల్లియొక్క సుగుణసంపత్తి యాక్రింది "తలఁప సురాధీశుతల్లి గాకుండెనా" అనుసీసమువలనను, ఇతనికి నరసింహుఁడను తమ్ముఁడొకఁడు గలఁడని యాక్రింది "అన్నరసమాంబయందు" ననుకందమువలనను, ఇతనివేరు పాపరాజని యాక్రింది "వారిలోఁ బాపరాజాఖ్య వన్నెగన్న, వాఁడ" ననుతేటగీతివలనను, ఈతని యిష్టదైవము మదనగోపాలుఁడనునామాంతరము గలశ్రీకృష్ణభగవానుఁడని పీఠికలోని "శ్రీరాధాధరబింబముక్త" అనుమొదటిపద్యమువలనను, షష్ఠ్యంతములవలనను, ఆశ్వాసాద్యంతపద్యగద్యముల వలనను, ఇతని కాకృష్ణభగవానుఁడు స్వప్నములో సాక్షాత్కరించినట్లును నితఁడు రచింపఁబూనిన యీయుత్తరరామాయణ కావ్యమును దనకే కృతిగా నిమ్మన్నట్లును బీఠికలోని "పొడమఁగెంపు వహించు" అనుసీసమువలనను, "అమ్మహానీయకీర్తి" అను నుత్పలమాలవలనను, మఱియు నీకవిచంద్రుఁడు విష్ణుమాయావిలాస మనుయక్షగానమును రచించినట్లును దాని నాశ్రీకృష్ణునకే కృతి యిచ్చినట్లును నాక్రింది "శ్రీ వెలయ మున్ను విష్ణుమాయావిలాస, యక్షగానంబు మాకె సమర్పణముగఁ, జేసితివి" అను తేటగీతివలనను దెలియుచున్నది.

మఱియు నీకవి దనకు హనుమద్భక్తుఁడును సమీరకుమారవిజయగ్రంథకర్తయు నగు పుష్పగిరితిమ్మకవి యనునతఁడు సహాధ్యాయి యనియు నాతని సాహాయ్యంబుఁ బూని మున్ను శ్రీకృష్ణునిసాహాయ్యంబున నర్జునుఁడు రథమున కారంభించినట్లు తా నీయుత్తరరామాయణమును రచింప నారంభించితి ననియుఁ బీఠికలోని "హనుమద్దివ్యపదారవింద" అనుపద్యమునందును "అని కిరీటికి శౌరి తోడైనయట్లు" లను గీతములోనను జెప్పికొని యున్నాఁడు. ఈవ్రాతను బట్టియే కాఁబోలు నీయుత్తరరామాయణమును బుష్పగిరి తిమ్మకవియే రచించి నెల్లూరుజిల్లాలోని ప్రళయకావేరి యనుసూరను లౌకికోద్యోగియై యుండు నీ కంకంటి పాపరాజునొద్ద నంతకుమున్ను దాఁజేసినఋణముఁ దీర్పఁజాలక యందుక్రింద నీకావ్యము నాతని కియ్యఁగాఁ దానందుఁ దనపేరు వేసికొన్నాఁడనియుఁ గావునను తిమ్మకవి రచించిన సమీరకుమారవిజయములోని రచనావిశేషంబులు గొన్నియందందుఁ గన్పట్టుచున్న వనియుఁ గొంద ఱందురు గాని యది యంతగా విశ్వసనీయమై యుండదు. అట్లు కన్పట్టుచున్నను దిమ్మకవికృత మగుసమీరకుమారవిజయము

నీయు త్తరరామాయణమును జదివినవా రెవ్వారును నియ్యది యతనికృతి యని చెప్ప సాహసింప రనవచ్చును. ఏమనఁగా, నీయు త్తరరామాయణమునందలి కవిత్వమున కును సమారకుమారవిజయములోని కవిత్వమునకును బ్రతివిషయమునను జాల భేదము గన్పట్టుచున్నది. రెండును నొక్కఁడే పూర్ణముగాఁ జెప్పినచో నట్టిభేద మంతగాఁ గన్పట్టదు. కావున ముమ్మాటికిని దీనిని దిమ్మకవియే రచించె ననుటకు సహృదయు లొప్పరు.

ఈపాపరాజకవి తనకుఁ గలపాండిత్యాదులనుగూర్చి గ్రంథములో నెచ్చ టను జెప్పికొనకున్నను నాశ్వాసాంతగద్యములం బట్టి చూడఁ జతుర్విధకవిత్వా దులఁ జెప్పఁగలఁ డనియును, నోరుగంటి ప్రతాపరుద్రమహారాజుమంత్రి యగు యుగంధరునివలె రాజనీతిపారంగతుఁ డనియు, గణితశాస్త్రధూర్వహుఁ డనియుఁ దెలియుచున్నది.

ఈపాపరాజకవి కవితాచాతురి నిరుపమాన మైన దని చెప్పవచ్చును. ఇతఁ డాయు త్తరకాండమునందలికథలను గైకొని ప్రబంధరీతి ననుసరించి యాయాభాగ ములకు సందర్భించులాగున వర్ణనాదులఁ బెంచి మహాకావ్యముగా రచించెను. ఇతనికవిత్వమందుఁ గావ్యమున కాత్మభూత మైనరసము ముఖ్యముగాఁ గైకోఁబడి నది. ఇతని కలంకారశాస్త్రము పూర్ణముగా జిహ్వాగ్రమందే యున్న దని చెప్ప వచ్చును. అందలినియమముల ననుసరించి తనవైదగ్ధ్యము గనుపడులాగునఁ బ్రౌఢము లగు ప్రయోగములఁ గూర్చియున్నాఁడు. ఇతనికవిత్వ మెంతసేపు చదివి నను జదువుచుండవలయు ననియే యుండును గాని విసువు జనింపఁ బోదు. ఇత నికి సంస్కృతమునందు విశేషపాండిత్యము గల దని యితనికావ్యమే చెప్పుచు న్నది. మొత్తముమీఁద నీతనికవిత్వమందుఁ దెలుఁగుపదములకన్న సంస్కృత పదంబు లెన్నో రెట్లు హెచ్చని చెప్పవచ్చును. సంస్కృతము ప్రారంభించినచో నిచ్చువచ్చినమచ్చున సమాసములు గూర్చి లలితముగా రచింపఁ గలఁ డని యాయా సందర్భములయందుఁ జూపట్టెడిని. అట్లనుటచే నితఁడు తెలుఁగులోమాత్ర మనుకూలరీతిని పదలాలిత్యము కూర్చఁ జాలఁ డని యన వలనుపడదు. ఉభయ భాషలలోను నిరుపమాన మైనసాహితి గల దనియే చెప్పవచ్చును. ఇతనికిఁ గేవ లము సంస్కృతసాహితియే కాక వ్యాకరణశాస్త్రమునందుఁ గూడ మంచిపాండి త్యము గల దని చెప్పుట కితఁ డందందుఁ బ్రయోగించిన "సర్వాంగీణ వీరపాణ, వదావద, హంతుకామ, ఐచంయుగి, దిక్కూలముద్రుజ, బ్రహ్మావర్చస, జాను దఘ్ను, పాణౌకృతోర్వీసుతా" ఇత్యాదిప్రయోగంబులే చాలును. తెలుఁగు లలో నితఁ డంతగా నియమములను బాటింపనట్లు తోఁచెడిని. కావుననే కొన్ని చోట్ల వ్యాకరణనియమములను నుల్లంఘించి తనరచన కనుకూలముగాఁ బ్రయో గించి యున్నాఁడు. ఋజీయు నితఁడు రేఫశకటరేఫలకు యతిప్రాసములతో మైత్రి చేసియున్నాఁడు. కేవలమును జాతీయములను లోకోక్తులను లలితముగాఁ

గూర్చుటయే కాక సందర్భానుసారముగా నన్యదేశ్యపదములను గూడ వాడి యున్నాఁడు. మొత్తముమీఁద నీతనికావ్య మలంకారశాస్త్రమునకుఁ బూర్ణమైన లక్ష్య మని చెప్పవచ్చును. అంత సలక్షణ మైనది కాకున్నను రసవంతముగాఁ గవి త్వము చెప్పినవారిలో నితఁడు మొదటివాఁ డని చెప్పినఁ దప్పగునా? సామాన్య ముగా నేదేని యొకవిశేషము లేనిపద్య మీతనికవిత్వమున లేదు. ఇంచుమించుగా శబ్దాలంకారములును నర్థాలంకారములును నతిలలితముగా నిందుఁ జూప వచ్చును. మఱియుఁ, గావ్యగుణములు, రీతులు, శయ్యలు, పాకములు, భావములు, ధ్వనులు మొదలగునవి యీతని కవిత్వమం దెక్కడఁ జూచినను లెక్కకు మిక్కి లిగాఁ గన్పట్టెడిని. ఈతని కవిత్వమందు శృంగారము, వీరము, కరుణము, అద్భు తము, హాస్యము, భయానకము, బీభత్సము, రౌద్రము, శాంతము, నను నవరస ములేకాక పడియవది యగువాత్సల్యరసముగూడ నందందుఁ జూపట్టును. మొత్తము మీఁద శృంగారముమాత్ర ముచితరీతిని నిండారుచున్నది. ఇతనికిఁ గేవలమును సాహిత్యాదులయందే కాక సంగీతమునందును భరతశాస్త్రమునందునుగూడ మంచి ప్రావీణ్య మున్న దని స్పష్ట మగుచున్నది. ఒకరు రచించినరీతి ననుసరించి మఱొ కరు రచించుటయుఁ గలదు. అ ట్లనుసరింప కున్నను దమంతటఁ దామే యట్టి రచనావిశేషంబులు వచ్చుచుండుటయుఁ గలదు. సారస్వతప్రసాద మొక్కరిసొమ్ము కాదుగదా!

శ్లో. "ధర్మార్థకామమోక్షేషు వైచక్షణ్యం కలాసు చ, కరోతి కీర్తిం ప్రీతిం చ సాధుకావ్యనిషేవణమ్." అనఁగాఁ: "సూ. అలౌకికత్వా దదృష్టార్థత్వా దప్రవృ త్తానాం యజ్ఞాదీనాం శాస్త్ర త్పర్వర్తనం, లౌకికత్వా ద్దృష్టార్థత్వాచ్చ ప్రవృ త్తేభ్యో మాంసభక్షణాదిభ్యః శాస్త్రాదేవ నివర్తనం ధర్మః." అనఁగాఁ: అలౌకికము లును, అదృష్టార్థములును నగుటంబట్టి యప్రవృత్తము లైనయజ్ఞాదులకు శాస్త్రము వలనఁ బ్రవర్తింపఁ జేయునదియు లౌకికములును దృష్టార్థములును నగుటంజేసి ప్రవృత్తము లైనమాంసభక్షణాదులనుండి శాస్త్రమువలననే నివర్తింపఁజేయు నదియు ధర్మము అని వాత్స్యాయనమునిచేఁ గామసూత్రములలో నిర్వచింపఁబడిన ధర్మమునందును, "సూ. విద్యాభూమిహిరణ్య పశుధాన్యభాండోపస్కరమిత్రా దీనా మర్జన మర్జితస్య వివర్ధన మర్థః" అనఁగా విద్యలు, భూమి, హిరణ్యము, పశు వులు, ధాన్యములు, గృహోపకరణము లగులోహకాష్ఠాదిపాత్రములు; మిత్రులు, వస్త్రములు, ఆభరణములు మొదలగువానిని సంపాదించుటయు, సంపాదింపఁబడిన వానిని వృద్ధి నొందించుటయు నర్థము అని యాయనచేతనే నిర్వచింపఁబడినయర్థము నందును, "సూ. శ్రోత్రత్వక్ చక్షుర్జిహ్వాఘ్రాణానా మాత్మసంయుక్తేన మన సాఽధిష్ఠితానాం స్వేషుస్వేషు విషయే ప్వానుకూల్యతః ప్రవృత్తిః కామః." అనఁగాఁ: ఆత్మతోఁ గూడినమనస్సుచే నధిష్ఠితము లై తమతమవిషయము లైనశబ్ద స్పర్శరూపరసగంధములయం దానుకూల్యమునుబట్టి శ్రోత్రత్వక్ చక్షుర్జిహ్వాఘ్రాణ

ములప్రవృత్తియు, "సూ. స్పర్శవిశేషవిషయా త్వస్యాభిమానకసుఖానువిద్ధా ఫలవత్యర్థప్రతీతిః కామః" అనఁగా స్పర్శవిశేషవిషయమువలన స్త్రీపుంసాత్మకమైన వ్యక్తిద్వయమున కాభిమానికసుఖానువిద్ధమై ఫలవంత మైనయర్థప్రతీతియుఁ, బ్రాథాన్యమునుబట్టి కాముఁము అని నిర్వచింపఁబడినకామమునందును, త త్వమస్యాది మహావాక్యములయర్థవిచారమువలన జీవేశ్వరులయైక్యరూప మగుమోక్షమునందును జతుష్షష్టికళలయందును బొండిత్యమును గీర్తిని బ్రీతిని సాధుకావ్యములనేన గలిగించును అనునాలంకారికులమర్యాదచొప్పున నీరామాయణమువంటి మహాకావ్యములఁ జదివినవారికిఁ బురుషార్థము లగుధర్మార్థకామమోక్షములు కరతలామలకము లగును. మఱియు శ్రీరామచంద్రభగవానునిదివ్యచరిత్రమునుండి "రామాదివ త్ప్రవర్తితవ్యం; న రావణాదివత్." అనఁగా రామాదులవలె, నీసంసారసముద్రమునందు మునుఁగుచుఁ దేలుచు దరిగానక కొట్టుకొనుచుండు నీజీవునకు గమ్యస్థాన మగుమోక్షరూప మైననొడ్డు చేరుటకు నోడవలె నుపకరించునీశరీరమును దయచేసిన తల్లిదండ్రులయెడల భక్తియు, పెద్ద లగువారిపట్ల వినయమును, దమకు విరోధు లగువారివిషయమై తమశక్తికిఁ దగినట్లు పరాక్రమించుచుండుటయు, దుర్మార్గుల నున్మూలించి సన్మార్గప్రవర్తకులను సంరక్షించుచుండుటయు, సమస్తప్రజలయందుఁ దమప్రజలయందువలె ననురాగము కలిగియుండుటయు, నేకపత్నీవ్రతపరిపాలనమును, బరస్త్రీలను దల్లివలె భావించుచుంటయు, తమ్ములు మొద లగుపిన్నలను బ్రేమించుటయు, పండితమాత్రులనెల్ల సేవించుచు వారివలన మంచిమంచివిషయములను దెలిసికొనుచుండుటయు, తమ్ము నాశ్రయించువారిని తనవారికన్న మిన్నగా నెంచిరక్షించుచుండుటయు, స్నేహితులదెసను నిష్కాపట్యమైన యంతఃకరణము కలిగియుండుటయు, ఒకప్పుడు శత్రుమిత్రసమభావనయు, శిష్టాచారమును విడువకుండుటయు ననులోకోత్తరగుణములు గలిగి ప్రవర్తించుచుండవలయును గాని రావణాదులవలె లోకరావణు లై దుర్మార్గు లనిపించుకొనులాగునఁ బ్రవర్తింపఁగూడ దనుసంగతులను దెలిసికొని యుభయలోకములకును విరుద్ధము కానియట్లు నడుచుకోఁగలవారి కైహికాముష్మికములు గలవని గ్రహించుకొనునది.

శ్రీమత్కంకంటి పాపరాజకవిచంద్రునివాగమృతధారలతో నిండి నిబిడీకృత మైన యీయుత్తరరామాయణమహాకావ్యమునందుఁ బైనుదాహరించినయట్టి యమానుష మైన శ్రీరామచంద్రభగవానుని దివ్యమంగళచరిత్రము ప్రతిపాదింపఁబడియుండుటంజేసి యీయుత్తమకావ్యమును బండితు లనియుఁ బామరు లనియు భేదము లేకుండ నాబాలగోపాలమును భక్తిశ్రద్ధాతాత్పర్యములతోఁ జదువుచు నానందసముద్రమున నోలలాడుచుండును. తెలుఁగుదేశములో నీయుత్తమకావ్యములు బలుచోట్ల భారతభాగవతాదులవలెనే పురాణముగాఁ జదివించి పండితుల వలన నర్థముఁ జెప్పించుకొని విని యానందించుచుందురు.

అట్టిమహాకావ్యము నానాఁటి కచ్చుకూర్పరులసాహసాతిరేకమ్మునఁ జూచు టకుఁగాని చదువుటకుఁగాని యసహ్యకరమైయుండుటం గాంచి యిదివఱకుఁ బలు చోటులముద్రితము లైనప్రతులను బ్రౌనుదొరగారు ప్రాచ్యలిఖితపుస్తకభాండా గారమున వ్రాయించి భద్రపఱిచిన వ్రాతప్రతులను బండితులచే సంప్రతింపించి యిప్పటి కీరీతిగా శుద్ధము చేయించి చదువరులయుపయోగార్థమై యిట్లు ముద్రిం పించి ప్రకటించితిమి. ఈగ్రంథమును సంస్కరించునపుడు మాప్రమాదమునఁగాని ముద్రాసమయమున శోధననియుక్తులప్రమాదమునఁగాని దొసంగు లెచ్చటనైనను బొసంగినచో క్షమించి మాకుఁ దెలిపినచోఁ బునర్ముద్రణసమయమున సవరించు కొందు మని భాషాభిమాను లగుపాఠకమహాశయులసన్నిధిలో సవినయముగా విన్నవించుచున్నారము.

తండయార్పేట, చెన్నపురి. }

ఇట్లు,
వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

శ్రీ రస్తు

విషయసూచిక

విషయసూచిక

విషయము.			పుటసంఖ్య.
ఇష్టదేవతాప్రార్థనము	...	...	1
లక్ష్మీస్తుతి	...	...	1
శివస్తుతి	...	...	2
పార్వతీస్తుతి	...	...	2
బ్రహ్మస్తుతి	...	...	2
సరస్వతీస్తుతి	...	...	2
విఘ్నేశ్వరస్తుతి	...	...	2
ఆంజనేయస్తుతి	...	...	2
సుకవిప్రశంస	...	...	3
కుకవినిరాకృతి	...	...	3
కృతిప్రశంస	...	...	3
కృతిపతినిర్ణయము	...	...	4
గ్రంథకర్తృవంశవర్ణనము	...	...	5
షష్ట్యంతములు	...	...	7

ప్రథమాశ్వాసము.

సాకేతపురవర్ణనము	...	...	8
పప్రవర్ణనము	...	...	8
పరిఖావర్ణనము	...	...	8
సౌధవర్ణనము	...	...	9
బ్రాహ్మణాదివర్ణనము	...	...	10
గజవర్ణనము	...	...	10
అశ్వవర్ణనము	...	...	10
రథవర్ణనము	...	...	10
భటవర్ణనము	...	...	10
వేశ్యావర్ణనము	...	...	10

విషయము.			పుటసంఖ్యం.
పుష్పలావికావర్ణనము	...	...	11
మందమారుతవర్ణనము	...	...	11
సస్యవర్ణనము	...	...	11
పూర్వరామాయణకథాసంగ్రహము	...	...	11
శ్రీరామచంద్రపట్టాభిషేకమహోత్సవము	...	...	18
కణ్వాదిమహర్షులు రాముం జూడవచ్చుట	...	...	20
శ్రీరామచంద్రుఁడు మునుల నెదురొక్కొని సత్కరించుట	...	...	20
అగస్త్యాదిమహర్షులు శ్రీరాముని గీర్తించుట	...	...	21
శ్రీరాముఁడు మునులను రావణజననాదివృత్తాంతముల నడుగుట	...	...	23
అగస్త్యుండు రావణనివృత్తాంతముం జెప్ప నారంభించుట	...	...	23
పులస్త్యబ్రహ్మవృత్తాంతము	...	...	23
పులస్త్యదర్శనముచేఁ దృణబిందునిపుత్రి గర్భిణి యగుట	...	...	26
విశ్రవోబ్రహ్మజననప్రకారము	...	...	28
విశ్రవోబ్రహ్మకుఁ గుబేరుఁడు పుట్టుట	...	...	29
కుబేరునకు బ్రహ్మ ప్రత్యక్షమై వరంబు లిచ్చుట	...	...	30
కుబేరుండు దండ్రియనుజ్ఞవలన లంకం జేరుట	...	...	31
రాక్షసవంశోత్పత్తిక్రమము	...	...	33
హేతిప్రహేతులవృత్తాంతము	...	...	33
సుకేశుఁ డను రాక్షసునివృత్తాంతము	...	...	35
సుకేశుండు దేవవ్రతిని వరించి మాల్యవదాదులం గనుట	...	...	36
మాల్యవదాదిరాక్షసులచరిత్రము	...	...	36
మాల్యవదాదులకుఁ బ్రత్యక్షమై బ్రహ్మ వరంబు నొసంగుట	...	...	36
మాల్యవదాదులు లోకంబుల బాధించుట	...	...	37
విశ్వకర్మవలన నెజంగి మాల్యవదాదులు లంకఁ జేరుట	...	...	38
మాల్యవదాదులు వివాహమై పుత్త్రులం గాంచుట	...	...	39
మాల్యవదాదులకు వజ్రముష్ట్యాదిరాక్షసులు పుట్టుట	...	...	39
సురలును మునులును శివునిపాలి కరిగి యసురులం బరిమార్ప వేఁడుట	...	...	40
ఇంద్రాదులు విష్ణునియొద్దకుఁ బోవుట	...	...	41
దేవతలు మాల్యవదాదిరాక్షసోపద్రవమును విష్ణుదేవునకు విన్నవించుట	...	...	42
విష్ణువు సురల కభయం బొసంగుట	...	...	43
ఆశ్వాసాంతము	...	...	44

ద్వి తీ యా శ్వా స ము.

మాల్యవంతుఁడు విష్ణుప్రభావమును దమ్ములకుఁ దెల్పుట	...	...	45
మాల్యవంతుఁడు మొదలగురాక్షసు లింద్రునిపై దండెత్తుట	...	...	48

విషయము.			పుటసంఖ్య.
విష్ణువు దేవసాహాయ్యార్థమై వచ్చి మాల్యవదాదులతో సమరం బొనర్చుట	...	...	49
సుమాలి విష్ణునితో యుద్ధము సేయుట	...	...	54
విష్ణునిదర్శనముచే మాలి యనురాక్షసుఁడు మడియుట	...	...	54
మాల్యవదాదులు యుద్ధమునుండి తొలఁగుట	...	...	57
సుమాలినిర్దేశముచేఁ గైకసి విశ్రవునాశ్రమంబు సేరి యతని వరించుట		...	59
రావణకుంభకర్ణవిభీషణులజననము	...	...	62
దశగ్రీవకుంభకర్ణవిభీషణులబాల్యక్రీడలు	...	...	63
రావణకుంభకర్ణవిభీషణులు బ్రహ్మనుగూర్చి తపంబు సేయుట		...	64
దశముఖుఁడు వీరహోమంబు సల్పుట	...	...	65
రావణకుంభకర్ణవిభీషణులకు బ్రహ్మ ప్రత్యక్షమై వరంబులిచ్చుట		...	67
దేవతలు కుంభకర్ణునకు వరంబు లీ వల దని బ్రహ్మను వేఁడుట		...	69
సరస్వతితోడ్పాటుచే బ్రహ్మ కుంభకర్ణునకు నిద్ర వరంబుగా నిచ్చుట		...	70
సుమాలి పాతాళమునుండి ప్రహస్తాదిపుత్త్రులతోఁగూడ రావణునియొద్దకు వచ్చుట			71
విశ్రవునిర్దేశంబువలన ధనేశుఁడు కైలాసంబు సేరుట		...	74
రావణుఁడు మొదలగురాక్షసులు లంకలోఁ బ్రవేశించుట	...	...	75
శూర్పణఖను విద్యుజ్జిహ్వున కిచ్చి పెండ్లిసేయుట	...	...	76
రావణుఁడు మయుకూఁతు రగుమందోదరిని పెండ్లియాడుట		...	76
కుంభకర్ణవిభీషణులవివాహము	...	...	79
మేఘనాదునిజననము	...	...	79
కుంభకర్ణునకు నిద్రింప దశగ్రీవుం డొకయిల్లు గట్టించుట	...	...	79
దశగ్రీవుండు గరుడప్రముఖుల బాధించుట	...	...	80
ధనాధిపుఁడు దశగ్రీవునకు నీతి చెల్ప దూతను బంపుట	...	...	80
దశగ్రీవు ధనేశ్వరునిమాతం జంపి యలకాపురిపై దండెత్తుట		...	82
ఆశ్వాసాంతము	...	...	84

తృతీయాశ్వాసము

కుబేరుఁడు దశగ్రీవునిమోఁదికి యక్షులను బంపుట	...	...	85
యక్షరాక్షసులయుద్ధము	...	...	85
సంయోధకంటకుఁ డనుయక్షవరేణ్యుఁడు యుద్ధము సేసి పాఱిపోవుట		...	87
దౌవారికుఁ డగుసూర్యభానునిఁ దుత్తుము రై పడ దశగ్రీవుఁడు గొట్టుట		...	87
మాణిభద్రుఁడు పోరి వ్రేటుపడి పార్శ్వనూళి యని పేరు వడయుట		...	88
ధనదుఁడు యుద్ధరంగమునకు వచ్చి దశగ్రీవునకు బుద్ధులు సెప్పుట		...	89
దశకంఠుఁడు ధనదుని మాయాయుద్ధమున గెల్చి యతనిపుష్పకంబు గొనుట		...	90
దశవదనుఁడు సపరివారంబుగాఁ గైలాసంబున కేగుట	...	...	91

విషయము.			పుటసంఖ్య.
నందికేశ్వరుఁడు దశగ్రీవుని శపించుట	...	...	93
దశగ్రీవుఁడు శివుని నుతించి యతనివలన వరములు లోనైనవి వడయుట		...	96
రావణునిచర్యలు	...	...	97
వేదవతినిఁ జూచి రావణుఁడు మోహించుట	...	...	98
వేదవతియే సీతయైన దని రామున కగస్త్యుఁడు చెప్పుట	...	...	101
మరుత్తునియజ్ఞశాలకు వచ్చి రావణుఁడు యుద్ధము సేయుట	...	...	101
రావణుఁ డనరణ్యమహారాజుతోఁ బోరుట	...	...	104
అగస్త్యమహర్షి కార్తవీర్యార్జునునిప్రతాపము రామునకుఁ దెలుపుట		...	106
దశగ్రీవుఁడు వింధ్యాచలంబున కేఁగుట	...	...	108
రావణుఁడు నర్మదయొడ్డునఁ జేరి శివపూజసేయుట	...	...	108
కార్తవీర్యార్జునుఁడు స్త్రీలతో వనవిహారము సల్పి జలక్రీడ సేయుట		...	110
రావణుఁడు కార్తవీర్యార్జునునిమీఁదికి దండెత్తిపోవుట	...	...	112
రావణకార్తవీర్యార్జునులగదాయుద్ధము	...	...	114
కార్తవీర్యార్జునుఁడు చెఱ బెట్టినరావణుఁ బులస్త్యుఁడు విడిపించుట		...	116
వాలి రావణాసురుని గర్వం బణఁచి పరిభవించుట	...	...	117
రావణునకు నారదసందర్శనం బగుట	...	...	120
నారదుఁడు యముని జూడఁ బోవుట	...	...	121
రావణుఁడు యమయమనిపై దండెత్తుట	...	...	122
రావణుఁడు యమునిభటులఁ బరిభవించుట	...	...	124
యముఁడు రావణుపై యుద్ధమునకుఁ బోవుట	...	...	125
రావణుఁడు యమునితో యుద్ధము సేయుట	...	...	126
బ్రహ్మయాజ్ఞచే యముఁడు రావణుతోడి యుద్ధంబు మానుకొనుట		...	127
రావణుఁడు భోగవతీపురంబునకుఁ బోవుట	...	...	128
రావణుఁడు నివాతకవచులపైకిఁ బోవుట	...	...	128
రావణుఁడు కాలకేయునితో యుద్ధము సేయఁబోవుట	...	...	129
రావణుఁడు మణిమత్యశ్మపురంబులఁ గెల్చుట	...	...	130
రావణుఁడు వరుణసుతులతో సమరంబుసేసి గెల్చుట	...	...	131
ఆశ్వాసాంతము	...	...	132

చతుర్థాశ్వాసము

రావణుఁడు బలిచక్రవర్తిని జయించునిచ్చిచే స్తుతలంబున కరుగుట	...		134
రావణుఁడు బలిచక్రవర్తికడకుఁ బోఁగా నతఁడు వానికి విష్ణుప్రభావంబు దెలుపుట			135
రావణుఁడు బంగరుకొండ కేఁగుట	...	...	137
రావణుఁడు సూర్యునిమీఁదికి యుద్ధమునకై పోవుట	...	...	138

విషయము.			పుటసంఖ్య.
తపస్సు మొదలగుకర్మములచే భోగంబు లనుభవించువారిని రావణుండు పర్వతువలనఁ దెలిసికొన్నుట		...	139
దశగ్రీవుండు మాంధాతతోఁ బోరి సంధి సేయుట	...	...	141
దశవదనుండు చంద్రునిమీఁదికి దండెత్తి పోవుట	...	...	143
చతురాననుండు చంద్రునిపై దండెత్తినరావణుని వారించుట		...	144
దేవాదిస్త్రీలు రావణుని శపించుట	...	...	147
తనభర్తఁ జంపినరావణుని శూర్పణఖ దూఱుట	...	...	147
ఇంద్రజిత్తు మాహేశ్వరక్రతు వొనర్చుట	...	...	149
విభీషణుండు రావణునకుఁ బరాంగనాపహరణము గూడదని నీతి చెప్పుట		...	150
రావణుఁడు మధుఁ డనురాక్షసునిమీఁద దండెత్తుట	...	...	151
రావణుండు మధుసహితుఁ డై యింద్రునిమీఁదికి యుద్ధమునకు వెడలుట		...	152
సూర్యాస్తమయవర్ణనము	...	...	153
తమోవర్ణనము	...	...	154
చంద్రోదయవర్ణనము	...	...	154
చంద్రికావర్ణనము	...	...	155
దశగ్రీవుండు కైలాసోద్యానమందు విహరించుట	...	...	157
రంభ నలకూబరునికడకుఁ బోవుచు రావణుఁ డున్నయుద్యానంబునకు వచ్చుట			159
రంభారావణసంవాదము	...	...	161
నలకూబరుండు రావణుని శపించుట	...	...	166
ప్రభాతవర్ణనము	...	...	167
రావణుఁ డమరావతీపట్టణము ముట్టడివేయుట	...	...	168
దేవదానవులయుద్ధము	...	...	172
జయంతమేఘనాదులయుద్ధము	...	...	176
మేఘనాదుఁ డింద్రజిత్తగుట	...	...	181
ఆశ్వాసాంతము	...	...	182

పంచమాశ్వాసము

దేవతలు బ్రహ్మయొద్దకుఁ బోయి యింద్రునిపరాజయము సెప్పుట		...	183
బ్రహ్మదేవుఁ డింద్రజిత్తునకు వరం బొసఁగి యింద్రుని విడిపించుట		...	184
ఇంద్రున కహల్యాప్రాణనాథుండు శాప మిచ్చినవిధంబు		...	185
రావణుండు కపిలమహాముని చే భంగపడుట	...	...	187
శ్రీరామాగస్త్యులు హనుమంతుఁ బ్రశంసించుట	...	...	191
హనుమంతునిజననము	...	...	192
హనుమంతుఁడు ఫలభ్రాంతిచే రవిరాహుల మ్రింగ నుద్యోగించుట		...	194

విషయము.			పుటసంఖ్య.
హనుమంతుఁ డింద్రునివజ్రహతిచే మూర్ఛిల్లఁగా వాయు దేవుఁ డాత్మమూర్తి నుపసంహరించుట	...		195
బ్రహ్మేంద్రాదులు హనుమంతునికి వరంబు లొసంగి పవనుని సంతుష్టుం జేయుట			197
హనుమంతుఁడు సూర్యునొద్ద వేదశాస్త్రములు సదువుట	...	...	198
వాలి సుగ్రీవుల జననము	...	...	199
రావణుఁడు బోధార్థియై సనత్కుమారునియొద్దకుఁ బోవుట		...	202
రావణుఁడు నారదప్రేరితుఁ డై శ్వేతద్వీపమునకుఁ బోవుట		...	206
అగస్త్యాదిమునులు రాముని వీడ్కొని స్వస్వనివాసంబులకుఁ బోవుట		...	209
రాముఁడు కొలువుకూటంబునఁ బోలగం బుండుట	...	...	211
శ్రీరాముఁడు జనకాదినృపవర్యుల సత్కరించి పంచుట	...	...	213
శ్రీరాముఁడు సుగ్రీవాదివానరులను విభీషణాదులను బహూకరించుట		...	215
హేమంతఋతువర్ణనము	...	...	216
శ్రీరాముఁడు వానరరాక్షసుల వీడ్కొలుపుట	...	...	217
ధనేశునిపంపునఁ బుష్పకంబు రాముని గొలువ వచ్చుట		...	219
ఆశ్వాసాంతము	...	...	221

షష్ఠాశ్వాసము.

వసంతకాలవర్ణనము	...	...	222
శ్రీరాముఁ డుద్యానవనమునకుఁ బోవుట	...	...	224
శ్రీరాముఁడు సీతాదేవితో నర్మోక్తు లాడుట	...	...	227
సీతారాముల జలక్రీడాభివర్ణనము	...	...	233
సీతారాము లుద్యానవనంబునందలి మేడపై విహరించుట		...	239
సీతారాము లుద్యానవనంబుననుండి యయోధ్యఁ బ్రవేశించుట		...	242
సీతాదేవి గర్భంబు దాల్చుట	...	...	247
సీతాదేవి యరణ్యంబున మునిపత్నులతో మెలఁగఁ గోరుట		...	248
భద్రుండు పౌరు లాడునిందావాక్యముల రామభద్రునకుఁ దెలుపుట		...	250
రామభద్రుండు భద్రుండు దెల్పినపౌరవాక్యంబులఁ దమ్ముల కెఱిఁగించుట			251
రామాజ్ఞచే లక్ష్మణుఁడు సీతను వాల్మీక్యాశ్రమంబునకుఁ దోడ్కొనిపోవుట		...	253
లక్ష్మణుఁడు గంగ దాఁటి రామాజ్ఞను సీతాదేవుకిఁ దెల్పుట		...	257
లక్ష్మణుఁడు వాల్మీకాశ్రమంబున సీతను విడిచి మరల నయోధ్యకు వచ్చుట		...	260
జానకి శోకించుట	...	...	261
వాల్మీకి సీత నూఱడించి తనయాశ్రమంబునకుఁ దోడ్కొనిపోవుట		...	263
సుమంత్రుఁడు లక్ష్మణునకు దుర్వాసువాక్యంబులు దెలిపి యూఱడించుట		...	264
రాముఁడు లక్ష్మణునకు నృగునివృత్తాంతము వచించుట	...	...	267

విషయము.	పుటసంఖ్య.
రాముఁడు లక్ష్మణునకు నిమివృత్తాంతము జెప్పుట	269
రాముఁడు లక్ష్మణునకు యయాతివృత్తాంతము చెప్పుట	271
ఆశ్వాసాంతము	272

స ప్త మా శ్వా స ము

శ్రీరామునితో భిక్షుతాడిత మైనయొకశునకంబు తనవృత్తాంతంబు దెలిపికొనుట	275
చ్యవనాదిమునులు రామునితో లవణాసురునివృత్తాంతంబు జెప్పుట ...	277
రఘువీరుండు లవణాసురు సంహరింప శత్రుఘ్నుని బంపుట ...	279
జానకి వాల్మీక్యాశ్రమంబునఁ గుశలవులఁ గనుట	284
మాంధాత లవణాసురునిచే మృతుఁ డైనకథను చ్యవనుండు శత్రుఘ్ననకుఁ జెప్పుట	285
శత్రుఘ్నుండు లవణునితోఁ బోరుట	286
శత్రుఘ్నుండు లవణాసురుని సంహరించి తత్వరంబు నేలుట ...	289
శత్రుఘ్నుండు శ్రీరామపాదసేవాగ్రియై యయోధ్య కరుదెంచి మరలి చనుట	291
పృథ్వీప్రమిథునంబు మృతుఁ డగుకుమారుని వాఁకిట వైచి విలపించుట ...	294
రఘువీరుండు శంబుకుఁ డనుశూద్రతపస్వినిఁ జంపి బ్రాహ్మణకుమారుఁ బ్రతికించుట	296
గృధ్రశూకములు రామునితోఁ దమవివాదముఁ జెప్పుకొనుట ...	299
రాముఁ డగస్త్యాశ్రమమునకుఁ బోవుట	304
అగస్త్యుఁడు రామునకు శ్వేతుఁ డనురాజర్షి వృత్తాంతము సెప్పుట ...	305
అగస్త్యుఁడు రామునకు దండకారణ్యవృత్తాంతము సెప్పుట ...	309
అగస్త్యుఁడు రామునకు జనస్థానవృత్తాంతము సెప్పుట	312
శ్రీరాముఁ డగస్త్యుని వీడ్కొని యయోధ్యకు వచ్చుట ...	313
ఇంద్రుఁడు వృత్రవధవలనఁ గలిగిన బ్రహ్మహత్య నశ్వమేధముచేఁ బాపికొన్నకథ	314
శ్రీరాముఁడు తమ్ముల కిలోపాఖ్యానము చెప్పుట	316
ఇలుఁడు సపరివారంబుగా వేఁటకుఁ బోవుట	318
ఇలుఁడు కైలాసప్రాంతవనంబుఁ జొచ్చి సపరివారుం డై స్త్రీత్వము నొందుట	321
పార్వతీదేవి యిలున కొకమాసము మగతనమును నొక మాసము మగువతనంబును గలుగునట్లు కరుణించుట } ...	324
ఇలను బుధుఁడు వరించుట	325
ఇల బుధునివలనఁ బురూరవసుఁ డనుకుమారుని: గనుట	329
ఇలుఁ డశ్వమేధముచేసి శివునియనుగ్రహమునఁ గనస్త్రీత్వంబు దొలఁగించుకొనుట...	330
ఆశ్వాసాంతము	331

అ ష్ట మా శ్వా స ము

రాముఁ డశ్వమేధయాగము సేయుట	332
కుశలవులు వాల్మీకియాజ్ఞచే రామునికడ కేతెంచి రామాయణము గానము సేయుట	337

విషయము.		పుటసంఖ్య.
రఘుపుంగవుండు వాల్మీక్యాశ్రమంబున నున్నసీతం బిలిపించుట	...	340
భూపుత్రి నిష్కల్మష యని వాల్మీకి సభాసదులు విన రామునితోఁ జెప్పుట	...	343
భూమిదేవి సీతాదేవిం గైసేసి రసాతలంబునకుఁ గొనిపోవుట	...	344
సీతాదేవి రసాతలంబున కరుగుటకు రాముఁడు చింతించుట	...	347
రాముఁడు భూమిపై బాణము ప్రయోగింపఁ బూనుట ...	...	349
బ్రహ్మాదిదేవతలు శ్రీరాముని స్తుతించుట ...	...	350
రాముఁ డశ్వమేధయాగంబు పరిసమాప్తి నొందించుట	...	353
కౌసల్యాకైకేయీసుమిత్రలు దివంబున కరుగుట ...	...	354
రామునికడకు గార్గ్యమహాముని వచ్చుట ...	...	355
భరతుఁడు రామాజ్ఞచే గంధర్వులమీఁదికి యుద్ధమునకుఁ బోవుట	...	356
భరతుఁడు గంధర్వులను బరిమార్చి తనకుమారు లగుదక్షపుష్క-రులఁ దద్రాజ్యంబున నిలిపి యయోధ్యకు వచ్చుట	...	358
యముఁడు మునివేషధారియై రామునికడకు వచ్చి రహస్యంబున బ్రహ్మావాక్యములు దెలుపుట	...	360
దుర్వాసుఁడు తుత్తీడితుండై రామునికడకు వచ్చుట ...	...	361
లక్ష్మణుండు రామపరిత్యక్తుఁడై సరయూనదిని గ్రుంకి దివంబున కరుగుట	...	362
రాముండు కుశలవులకుఁ బట్టముఁ గట్టుట ...	...	364
శత్రుఘ్నుఁడు తనకుమారులకుఁ బట్టముఁగట్టి రామునికడకు వచ్చుట	...	365
శ్రీరాముఁడు వైకుంఠధామంబునకు వేంచేయుట ...	...	371
పరమపదవర్ణనము ...	...	376
శివుఁడు విష్ణువును స్తుతించుట ...	...	378
ప్రణయకలహాదివర్ణనము ...	...	380
పఠనశ్రవణాదిఫలము ...	...	381
ఆశ్వాసాంతము ...	...	381

శ్రీరస్తు

శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః.

శ్రీమదుత్తరరామాయణము

పీఠిక.

శ్లో. చరితం రఘునాథస్య శతకోటిప్రవిస్తరం,
ఏకైకమక్షరం ప్రోక్తం మహాపాతకనాశనమ్.
రామాయ రామభద్రాయ రామచన్ద్రాయ వేధసే,
రఘునాథాయ నాథాయ సీతాయాః పతయే నమః.

ఇష్టదేవతా ప్రార్థనము

రాధాధరబింబముఁ దొరయు రాచిల్కఁ నిజోరస్థలీ
రారాజన్మణికాంతి రాఁ బిలిచి తద్రాకేందుబింబాననా
శ్రీరాంకూకముచేఁ గృతార్థుఁ డగుచుం జె ల్వొందుగోపాంగనా
జారగ్రామణి కృష్ణుఁ డీవుత మహైశ్వర్యంబు మా కెప్పుడున్. 1

లక్ష్మీస్తుతి

సీ. పుష్కరవిహరణస్ఫురణంబు వహియించి యచలానుగుణవృత్తి యవధరించి
యార్యాభిగణ్యసౌకర్యంబును రహించి ప్రబలహరణ్యవర్ధనత మించి
త్రిభువనాంచితరూపవిభవంబు ప్రాపించి భృగుకులంబు పవిత్రముగ జనించి
యంభోధిభంగలీలాసక్తి వర్తించి కామపాలనరీతి ఖ్యాతిఁ గాంచి

తే. పుణ్యజనములపూజనములు గ్రహించి
కలికితన మెందు నిట్టిది కలదె యనఁగఁ
జెలువుచెలువున నలు వొందు కలిమిచెలువ
మెచ్చి నిచ్చలు మాకోర్కి లిచ్చుఁగాత. 2

శివస్తుతి

చ. వనితరొ వెండికొండ నెలవంకలు పెక్కు వహించెఁ జూచితే
యని సరసోక్తిఁ దా ననిన నచ్చపుగందపుఁబూఁతగుబ్బ జా
తీననునుఁబైఁటకొంగు సవరించుచు నవ్వినగౌరిఁ గౌఁగిటం
దనిపెడుచంద్రశేఖరుఁ డుదారకృపన్ మనుఁ బ్రోచుఁ గావుతన్. 3

పార్వతీస్తుతి

ఉ. ఊరక చుట్టుకొన్నఁ గమలోత్పలసంక్తులు వాడు నంచునో
యేఱును గూర్చి చుట్టితివ యెంతటిజాణవు మేలు మేలు నీ
నేరుపు మెచ్చవచ్చు నని నిచ్చలు మచ్చిక శంభుఁ గేరునీ
హారగిరీంద్రకన్యక దయామతిఁ గోర్కులు మా కొసంగుతన్. 4

బ్రహ్మస్తుతి

చ. భువనములం బ్రసిద్ధిఁ గని భూరితరోర్మివరప్రభావ మొం
ది విధునిరాక కుబ్బుచు సుదీర్ణ గుణాంచితరత్న రాశి యై
కపులు సమాశ్రయింపఁ దగి కర్బురగర్భత శ్రీగురుత్వముం
దవులుసరస్వతీశ్వరుఁ డుదారత మాకుఁ జిరాయు వీవుతన్. 5

సరస్వతీస్తుతి

చ. తనహృదయాంబుజాతమునఁ దారొక్కనునాథగతానురాగవా
హిని వెలిఁ గ్రమ్మఁ జేసెనొకొ యీగతి నాఁగ విధాతచెంగటన్
దనరి జపాప్రసూనసవిధస్ఫటికాకృతిరక్తిఁ గుల్కు వా
గ్వనజదళాక్షి మా కొసఁగుఁగాత వచోరచనాచమత్కృతుల్. 6

విఘ్నేశ్వరస్తుతి

మ. కలుషేభావళి నాఁప నంకుశము విఘ్నక్ష్మాధరశ్రేణి వ్ర
క్కలు గావింప వరస్ఫురత్కులిశముక గర్వప్రమత్తారివీ
రుల బంధింపఁగఁ బాశ మున్నతమనోరుగ్రేణుఫుల్ మాన్పఁ బు
ష్కలదానాంబువు లూనువే ల్పడఁచు మత్కావ్యాంతరాయచ్ఛటల్. 7

ఆంజనేయస్తుతి

సీ. వైశేవంబుననె భాస్కరు న్రింగె నితనితేజమున కేఘనుఁ డింక సదృశుఁ డనుచు
హనుతటోర్వతి వజ్ర మడఁచె నీతనితనుద్రఢిమ కేమిఁకఁ బోల్పఁ దగు నటంచు
సురుధాటిఁ గడలిలో మెఱసె నీతనిగభీరతకు నెయ్యది యింకఁ బ్రతి యటంచు
వాలాగ్రమున గిరుల్ వ్రాల్చె నీతనిధైర్యసంపద కిఁక నెవ్వి సాటి యనుచు
తే. జానకీరామచంద్ర లేశౌర్యవంతు
పటుగుణస్ఫూర్తు లప్పటప్పటికి నెంతు
రామహాశాంతు నతిదాంతు నరికృతాంతు
నతులమతిమంతు హనుమంతు నభినుతింతు. 8

సుకవిప్రశంస

ఉ. ఏకవిజిహ్వాఁ దొల్త నటియించె సరస్వతి పాదనూపురో
ద్రేకఝళంఝళార్భటులు దిక్కులఁ బిక్కటిలంగ నేశుభ
శ్లోకనిమానసాబ్జమున శోభిలెఁ దారకహంస మట్టివా
ల్మీకిమహర్షి శేఖరునమేయగుణాకరు నాశ్రయించెదన్. 9

మ. ధరణీభృన్మణిమాళివర్తనములం దళ్కొంది యారోక్తివై
ఖరి ప్రాపించి యహీనవిస్ఫురదలంకారాప్తి శోభిల్లి భూ
రిరసారూఢిఁ జెలంగి యర్థవరమైత్రిం జొక్కి మే టౌకవీ
శ్వరులఁ గొల్చెద సన్మనోహరకళాచంచత్ప్రభావాఢ్యులన్. 10

కుకవినిరాకృతి

చ. సరసతఁ దామునుం దెలియఁ జాలరు చెప్పిన నీసు లేక యా
దరణ వహించి యూఁకొనరు తప్పులె పట్టుదు రొప్పుఁ గన్న మె
చ్చురు వెడయుక్తు లెక్కుడుగు శక్తులు గా రొకఁడైన నింపు చే
కుఱ రచియింప నట్టిచెడుగుల్ విన నోర్తురె సత్ప్రబంధముల్. 11

వ. అని యిష్టదేవతాప్రణామఖేలనంబును విశిష్టకవిస్తుతిమేళనంబును నికృష్టకవి
జనావహేళనంబునుం గావించి. 12

కృతిప్రశంస

మ. పరమశ్రావ్య మఘవ్యయామితకథాభవ్యంబు దీవ్యత్సుధీ
పరిషత్సంతతసేవ్య మబ్జభవసంభావ్యంబు నై మించును
త్తరరామాయణకావ్యముఁ మృదువచోధారార్థసందర్భని
ర్భరతత్త్వప్రసముల్ రహింప రచియింపం బూనితిఁ వేడుకన్. 13

మ. వరుసం దిక్కనయజ్ఞ నిర్వచనకావ్యం బై తగం జేసె ను
త్తరరామాయణ మందునఁ మఱి ప్రబంధం బూని నిర్మించు టే
సరసత్వం బని ప్రాజ్ఞులార నిసింపం బోకుఁడీ రాఘవే
శ్వరుచారిత్రము నెంద తెన్నిగతులఁ వర్ణించినం గ్రాలదే. 14

ఉ. మానక కర్మభూమిపయి మానుషదేహముతో హితాహిత
జ్ఞాన మెఱుంగు బ్రాహ్మణుఁడు చారుకవిత్వము నేర్చి జానకీ
జానికథల్ రచింపక యసత్కథ లెన్ని రచించెనేనియుఁ
వానివివేక మేమిటికి వానికవిత్వమహత్త్వ మేటికిన్. 15

ఉ. శ్రీకరరామమంత్రజపసిద్ధిఁ బ్రసిద్ధిఁ వహించి వెన్క వా
ల్మీకి రఘుప్రవీరుకథలే రచియించి గదా చెలంగె ము
ల్లోకములందు నెల్లమునులుం గొనియాడఁగ నట్టి దౌటఁ బు
ణ్యాకర మైనరామకథ హైన్యము మాన్పదె యెట్టివారికిన్. 16

శా. ఆవాల్మీకిమనీషివర్యమతిమంథాహార్యసంశోభితం
బై విశ్వాతిగకామితార్థఫలదం బై శ్రీప్రదం బై సుశో
బ్దావాసం బయి మాధురిం దనరురామాంచత్కథాక్షీరపా
రావారంబు సమాశ్రయింతుఁ గవితా ప్రఖ్యాతి కర్హంబుగన్. 17

చ. ఇహపరసాధకం బన రహించుప్రబంధ మొనర్ప శ్రీరఘూ
ద్వహునిచరిత్రముఁ దొరకె వాసిగ నీకృతిరత్న మేమహా
మహనకు సంతసంబున సమర్పణ నేయుదు నంచు నెమ్మదిఁ
దుహితకు భర్తనారయుజనుఁ బలె యోజన నేయు చున్నెడన్. 18

కృతిపతినిర్ణయము

సీ. పొడుపుఁగెంపు వహించుబెడిదంపునిసుఁగెంపురహినింపు కంఠహారంబువాఁడు
కోమలాంఘ్రిలయోర గొనబురింగులు జాఱఁ గట్టినబంగారుబట్టవాఁడు
శృంగారగతి మీఱి చెలువొందుకస్తూరితిలకంబు చే ముద్దుగులుకువాఁడు
మకరకుండలలోలమణిజాలరుచి మీఱఁ దళుకొత్తు చెక్కుటద్దములవాఁడు

తే. తలను వలగొన్నపించెపుదండవాఁడు, విమలశతపత్త్రజైత్రనేత్రములవాఁడు
మురళిడాచేతఁ గలజగన్మోహనుం డొ,కండు నాస్వప్నమునను సాక్షాత్కరించె.

క. ఏనును నతనిం బొడగని, ధ్యానంబున నలరుశ్రీమదనగోపాలుం
డౌ నని కలలోననె పర,మానందముఁ జెంది మ్రొక్కియర్చించునెడన్. 20

ఉ. అమ్మహనీయకీర్తి కరుణాన్వితుఁ డై యను వత్స నీప్రబం
ధమ్ము మదంకితంబుగ నొనర్పు కృతార్థుఁడ వయ్యె దింతె కా
దిమ్మహి వస్తువాహనసమృద్ధరమారమణీయభోగభా
గ్యమ్ములుఁ గల్గెడుం గృతియు నారవితారక మై ప్రకాశిలున్. 21

తే. శ్రీవెలయ మున్ను విష్ణుమాయావిలాస, యక్షగానంబు మాకె సమర్పణముగఁ
జేసి తది యాదిగా మేము నీసుధాను,సారివాక్కులఁజొక్కియున్నార మనఘ.

క. అని పల్కి యాకృపాళుఁడు, సనుటయు నే మేలుకాంచి స్వప్నమునందున్
నను నేలుస్వామిఁ గనఁ గలి, గెనెయని రోమాంచకంచుకితగాత్రుఁడ నై. 23

మ. హనుమద్దివ్యపదారవిందమకరందానంద నేందిందిరా
త్మ్జ నసేకాంధ్రకృతిప్రకల్పనసమర్థం బుష్పగిర్యప్పనా
ర్యనిసత్పుత్త్రనిఁ దిమ్మనాఖ్యకవిచంద్రుఁ మత్సహస్రోతఁ బ్రో
ద్దుననే పిల్వఁగఁ బంచి కన్నకల సంతోషంబునం దెల్పినన్. 24

మ. అతఁ డానందముఁ జెంది నన్నుఁ గని యన్నా జాళువాపైఁడికిం
గృతవర్ణాంచితరత్న మబ్బినటు లయ్యెఁ నీవు వాక్ప్రౌఢిమఁ
గృతి సేయంగఁ దొడంగు రామకథకుం గృష్ణుండు రా జౌటఁ బ్ర
స్తుతి గావింపఁగ మాకు శక్యమె భవత్పుణ్యప్రభావోన్నతుల్. 25

తే. అని కిరీటికి శౌరి తోడైనయట్లు, లమ్మహాకవి సాహాయ్య మాచరింపఁ
గృతి నొనర్పఁగఁ బూనినయేను మొదట, నెంతు మద్వంశవిధ మది యొట్టులనిన.

గ్రంథకర్తృవంశవర్ణనము

సీ. అఖిలరాజాధిరాజాస్థానజనహృద్యవిద్వాన్వివారు లార్వేలవారు
కల్పకబలిక్ష్ణకలశార్ణవోదీర్ణవితరణోదారు లార్వేలవారు
సజ్జన స్తవనీయసతతనిర్వ్యాజహారిపరోపకారు లార్వేలవారు
ఘనదుర్ఘటస్వామికార్యనిర్వహణప్రవీణతాధారు లార్వేలవారు

తే. విమతగర్వాపహారు లార్వేలవార, లట్టి యార్వేలవారిలో నలఘుకీర్తి
వెలయుశ్రీవత్సగోత్రారవింద హేళి, మహితగుణశాలి వల్ల భామాత్యమౌళి. 27

ఉ. ఎల్లభయంబులక్ విడువుఁ డేఁ గల నంచు వచించి ప్రేమతో
భిల్లభరించు బంధుజనబృందము డెందమునందు భక్తి రం
జిల్ల భజించు సంతతము శ్రీహరిదివ్యపదారవిందముల్
వల్లభమంత్రి బుద్ధి సురవల్లభమంత్రి యమాత్యమాత్రుఁ డే. 28

క. శ్రీవల్లభుండు లక్ష్మీ, దేవిని మును పెండ్లియైన తెఱఁగునఁ దనకున్
దే వేరిఁగ లక్ష్మాంబిక, నావల్లభమంత్రి పెండ్లియాడెఁ వేడ్కన్. 29

సీ. జడనిధిఁ బొడమనిజలజాతగేహిని చండికాఖ్యఁ దొలంగుశైలకన్య
బహుముఖావాసంబుఁ బాయుసరస్వతి గోత్రభిత్సతి యనఁగూడనిశచి
చక్రవిద్వేషణాశ్రయ గానిరోహిణి పతి ప్రతాపము మెచ్చి ప్రబలుసంజ్ఞ
హీనవంశోత్పత్తి లేనియరుంధతి పృథుపంక మొందనిభీష్మజనని

తే. యీమె యీ నని చుట్టంబులెల్లఁ బొగడ, నగణితక్షాంతిసంపద నవనిఁ బోలి
వల్లభునిసేవ సేయు నవార్యశీలిత, లక్షణకదంబ కంకంటి లక్ష్మమాంబ. 30

క. అల్లక్ష్మమాంబయం దా, వల్లభనామప్రధానవర్యుఁడు గసియెక్
బల్లవబాణాకారుక్, హల్లకహితకీర్తిధారు నయ్యనధీరున్. 31

మ. కనకాహార్యసమానధైర్యుఁ డగుకంకంట్యయ్యనామాత్యవ
ర్యనకుం బ్రాక్తనమంత్రి లద్యతనమంత్రుల్ విశు
ద్ధనయోదుక్తిఁ బరోపకారవినయాదార్యప్రసక్తిక్ మృదూ
క్తి నిజస్వామిహితోరుకార్యఘటనాధీశక్తి నిడౌదురే. 32

క. అయ్యనవద్యగుణావని, యయ్యనమంత్రిమణి నరసమాంబ వివాహం
బయ్యె నహార్యకనూరిని, నెయ్యంబునఁ బెండ్లి యయిన నెలతాల్పురహిన్. 33

సీ. వసియింప ప్రభుఁ డురం బొసఁగినచో వనజాతంబు డాయుశ్రీసతి హసించి
ప్రియునిసామీప నుండియును తత్తేజంబు సైరింపఁ జాలనిశాంభవి నగి
విభుసమ్ముఖంబున వెలసియు బహురసజ్ఞాధీన యైన బ్రహ్మాణిఁ దెగడి
తన కెందు గతి యైనభవునిలావణ్యంబుఁ గలయునప్పు డడఁచుమగంగఁ గేరి

తే. యేకొ అంతయు లేక యస్తోకభ క్తి,చే నిజేశునిపరిచర్య సేయు నెపుడు
ధర్మగుణధామ పతిదేవతాలలామ, భవ్యమతిపేటి నరసమాంబావధూటి. 34

క. ఆనరసమాంబగర్భం, భోనిధి నమృతాంశుచందమున దానయశో
నూనవిభావిభవైకని,ధానం బగునప్పయప్రధానుఁడు వొడమెన్. 35

మ. దయమానాత్మదయాబ్ధిగుప్తకవివిద్యావైదుషీభోజభూ
దయితగ్రామణి పూర్వదాతృమహిమాధగ్గకారిదానప్రభూ
తయశోధ్వాతదిశావకాశుఁడు మహోదంభూతవామాంగుఁ డ
ప్పయమంత్రీశ్వరుఁ డమ్మహామహు నుతింపం జెల్లదే యెయ్యెడన్. 36

తే. వినయమున కిమ్ము దాక్షిణ్యమునకు నెలవు
సత్యమున కాస్పదము సదాచారమునకుఁ
బ్రాపు నైపుణ్యమునకుఁ జేపట్టు గొమ్మ
యలవియె నుతింపఁ గంకంటి యప్పఘునుని. 37

క. జననుతుఁ డయ్యప్పఘనుం, డనఘుఁడు చిదురూరినరసయకుఁ దిమ్మమకున్
దనుజామణి యై గుణములఁ,బెనుపొందిననరసమాంబఁ బెండిలియయ్యెన్. 38

సీ. తలఁప సురాధీశుతల్లి గాకుండెనే సదితి నించుక సాటి యనఁగ వచ్చు
రూఢిగా దోషాకరునిఁ బెంపకుండెనే ననసూయ నింత జో డనఁగ వచ్చు
శక్తి గర్భికరించక యుండెనే నరుంధతి నొక్కగతి నీ డనంగ వచ్చు
జనులు నిందింప మందునిఁ గాంచకుండెనే ఛాయఁ గొంత సమంబు సేయవచ్చు
తే. నకొక్కదవ లున్నవార లయ్యతివకుఁ బ్రతి
యాదురే యని బుధు లెంచ నతిశయిల్లె
నప్పయామాత్యమౌళి యర్ధాంగలక్ష్మి
నయదయాదిగుణాలంబ నరసమాంబ. 39

క. అన్నరసమాంబయందు స,మున్నతగుణుఁ డప్పనార్యముఖ్యుఁడు గనియెన్
సన్నుతినిఁ బాపరాజా,ఖ్య న్నరసింహాభిధానుఁ గులము వెలయఁగన్. 40

తే. వారిలోఁ బాపరాజాఖ్యవన్నెఁ గన్న, వాఁడ నేఁ బూర్వకృతపుణ్యవాసనావి
శేషమునఁగృష్ణదేవునిఁజెలఁగికొలిచి, తత్కృపమహాకృతియొనర్పఁదలఁచినాఁడ. 41

ఉ. కాంచనగర్భశంకరముఖత్రిదశేంద్రులు ప్రార్థరీతిఁ గీ
ర్తించిన మెప్పుతో వినినికృష్ణుఁడు మత్కృతకీ ర్తనం బ్రహ
ర్షించి వినుఁ స్వకీయకృపచే విలసిల్లెడువాక్కు లౌటఁ దా
ర్వించినచిల్కపల్కు వినఁ బ్రీతి వహింపక యుందురే దొరల్. 42

శా. వైదర్భీవిలసద్విలాసమునఁ జెల్వొంబూని సతోక్తి నెం
తే దీపించి కళిందజోజ్జ్వలరసాప్తిఁ మించి భద్రాత్మకం
బై దీవ్యద్ధునలక్ష్మణాశ్రయసమాఖ్యం గాంచుమత్కావ్య మా
హ్లాదం బిచ్చుగ్రహింపఁ గృష్ణునకు నర్హంబే కదా యెయ్యెడన్. 43

సీ. శ్రీరుక్మిణికి మకరికలు చెక్కుల వ్రాసి సత్యకీల్జడకుఁ బూసరులు సుట్టి
జాంబవతికిఁ గొప్పు చక్కఁగా నిడి మిత్రవిందకుఁ బుక్కిటివిడె మొసంగి
భద్రసిబ్బెంపుగుబ్బల గంద మలఁది సుదంతకుఁ దిలక మందముగ దిద్ది
కాళిందిముఖఘర్మకణము గోటను మీటి లక్షణయడుగుల లాక్ష యుంచి
తే. నీళకు మణివిభూషణపాళి దొడిగి, నవ్యవకులంబు రాధకర్ణమునఁ జెరివి
వెలఁదిమిన్నలు పదియాఱువేలు గొలువ, మించుకృష్ణునిశృంగార మెంచవశమె.

షష్ట్యంతములు

క. ఏవంవిధగుణనిధికిఁ, దైవతచాతకఘనాఘనప్రతినిధికిఁ
లావణ్యరసాంబుధికిని, సేవకసేవధికి మానిచింతావధికిన్. 45

క. పురుషగ్రామణికి నురోం, తరభృతరమణికిని బూతనాప్రాణమరు
ద్ధరణోగ్రఘణికి వినతా, మరమణికి మహామహోరమాదోష్యమణికిన్. 46

క. ఆనతవిందునకుఁ శ్రుతి, నానటితపదారవిందునకు నుదితయశో
దానందునకు సదాత్మస, దానందున కవితశివశ తానందునకున్. 47

క. కందళితానందశతా, నందసుతానూనగాననవనాధృతికిఁ
గుందశరత్కందమరు, త్తుందభర ప్రభువిభాపృథుయశోరతికిన్. 48

క. నీలమణీనీలఘృణీ, జాలతృణీకరణనిపుణచారుతనునకుఁ
శూలధరాభీలకరా, వేలశరాకారఘోరవిహ్వతిఘునునకున్. 49

క. వివిధావతారునకు నఖ, రవిజితతారునకుఁ బరధరశతారునకుఁ
స్తవనదవప్లుషితసుదృ, గ్భవకాంతారునకు భువనభయతారునకున్. 50

క. వ్రజగజగమనాలోలున, కజగరవరజరశవారణాభీలునకుఁ
సుజనైకకృపాళునకుఁ, గుజనవిఫాలునకు మదనగోపాలునకున్. 51

శ్రీరస్తు

శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః

శ్రీమదుత్తరరామాయణము

ప్రథమాశ్వాసము

వ. సమర్పితంబుగా నాయొనర్పం బూనిన శ్రీమదుత్తరరామాయణకావ్యంబు మొదట సంక్షేపరూపంబుగా రచియింపం దలంచిన పూర్వరామాయణకథా ప్రపంచంబునకు నాదికారణం బయినసాకేతపట్టణం బెట్టిదనిన. 1

సాకేతపురవర్ణనము

ఉ. శ్రీతరుణీవిహారసరసీజవిరాజిత రాజసౌధసం
ఘాతము గోపురస్ఫురితకాంచనకుంభవిభాభిభూతఖ
ద్యోతము ద్యోతమానమణితోరణవారసమేత మొప్పు సా
కేతము వాతసంచలితకేతుపటప్రహతాభ్రజాత మై. 2

వప్రవర్ణనము

సీ. కృష్ణపక్షవిభావరీవేళలఁ జకోరసమితి చంద్రిక లంచు సంతసింప
వలిపక్రొందళుకుమేల్ వెలిపట్టుఁబుట్టముల్ గట్టినయట్లు దిక్కాంత లలర
గంగాతరంగసంఘము వీటిపైఁ బొర్లి యేల వచ్చె నటంచు నిద్రుఁ డరయఁ
దారకాకైరవోద్యన్నభఃకాసార ముదుటురాయంచలయునికిఁ దెలుపఁ

తే. బరఁగు శరదంబుధరదిగంబరగురుప్ర, కాశపేశలవజ్ర సంఘటితవప్ర
దీప్రరోచిఃపరంపరల్ దివముఁ బ్రాకిఁ, బరతమోలీల దూల నప్పట్టణమున. 3

పరిఖావర్ణనము

మ. హరిదశ్వస్ఫురదశ్వఘోరఖురభిన్నా రామభూనారికే
రరసారుట్ఫలనిర్గళద్విమలనీరస్ఫారధారాధరాం
తరవర్తిష్ణుతఁ దోయపూర్తిఁ గని దానఁ బబ్బ ధారాధరా
ఖ్య రహింపఁ జలరాశి వ్యర్థమయి భేమస్ఫూర్తిఁ గొల్చెం బురిన్. 4

మ. పరిఖేయంబుఁ బయోధియుం గని జనంబుల్ రెంటికిఁ భేద మే
ర్పఱుపం జాలక యున్న బ్రహ్మ వినరింపం బూని వారాశిపైఁ
గర మొప్పఁ మణిముద్ర వైచె నది యాఁ గా కున్న నీలచ్ఛవిఁ
ధరియింపం గత మేమి యేటికి సముద్రఖ్యాతి మున్నీటికిన్, 5

మ. పరిఖాంభోనిధి నప్పురంబు ప్రతిబింబం బొప్పు నేవేళ దు
ర్ధరభూలోకధురంధరాహిరవభూతాకారోత్తకీలావళిం
బరితాపంబు వహించి భోగినులతోఁ బాతాళమున్ బాసి భా
సురవాగ్గకేళికి వచ్చుభోగవతి యంచుం బోల్పఁగా నర్హమై. 6

సౌధవర్ణనము

ఉ. నీలపుశాలమేడలకు నిచ్చలపుంబటికంపు మెట్టులం
బోలు మెఱుంగుగోపురపు మొత్తపువాకిటికీలుజాళువా
మేలిపసిండిబొమ్మచనుమిట్టలకుం దెలిచల్వపైఠిణీ
చేలచెఱుంగులై యచటఁ జెల్వగు వేలుపుఁటిపెందెరల్. 7

సీ. కేళిసరఃపద్మపాళీవిహారి యై కాంచు సుగంధంబు గంధవహుఁడు
లీలాద్రివనాశ్మమైహారావళుల్ డాసి గ్రహియించు విరులచాల్ గగనలక్ష్మి
నూతనాంశుకరత్నకేతనాంశుకయుక్తిఁ బ్రాపించుఁ జిత్రాంబరములు హేళి
గణనీయవివిధతోరణనికాయము లాని మొనయు ముత్తెపుఁజేరు లనిమిషనది

తే. నర్మహర్మ్యాంతరస్థైర్యనవ్యగాన, కౌశలీద్రవమాణాబ్జకాంతవారి
పుషితచాతక మైనయప్పురవరమునఁ, జతురలంకారవితతు లాశ్రితుల కరుదె. 8

మ. జను లెల్లప్పుడుఁ ధ్యోయదానమునఁ జంచత్తాళవృంతానిలం
బునఁ బాంథవ్రజ మొందుదప్పియు శ్రమంబుఁ మాన్పఁ బ్రోల్లచ్చియుఁ
వనితాగానరసద్రవచ్ఛశిమణీవార్ధారచేఁ జాతకా
వనముం జేసి ధ్వజాశుగాప్తి నడఁచుఁ వైమానికశ్రాంతియున్. 9

చ. ఘనజఘనస్తనద్వితయగౌరవముల్ ధరియించి యూకసం
బునఁ జరియింపలేక తమముందట నందముఁ జెందుజాళువా
మినుకుఁబసిండిమేలిపని మెచ్చులమేడలు సూచి సోలి వ్రా
లినయమరీశిరోమణులలీలఁ జెలంగుదు రింతు లప్పురిన్. 10

మ. త్రిదివోద్యానము డాయుమాడువులపైఁ గ్రీడించుపూఁబోండ్లకుఁ
ద్రిదశస్త్రీలు వయస్య లై సవినయోక్తిం జూడుఁ డారంభయి
ల్లదె యూచెంగటిడే తిలోత్తమనికాయ్యం బూర్వశీమందిరం
బిదె యంచుఁ వివరించి చూపుదురు వా రింపొంది వీక్షింపఁగన్. 11

మ. విధుకాంతోజ్జ్వలసౌధవీథికల లీవిఁ దంపతుల్ గూడి యి
ట్టిధనుర్గకేళికిఁ జొక్కి కూర్చుటయు నచ్చో వేకువఁ వందిమా
గధసంఘాతముపోల్కి మేలొకలుపు సుత్కంఠార్భటిఁ నాకలో
కధునీహాటకపద్మరూటచరచక్రక్రౌంచచక్రాంగముల్. 12

చ. ఘనతరరత్నసంఘటితకాంచనసౌధము లప్పురంబునం
దనరఁగఁ జూచి భాస్కరుఁడు దైవతశైలము వీనితోడ జో
డనఁగఁ దగుం బరాశుగహతాంచితశృంగము గాక యున్నచో

ననుచు ననూరుతో ననుఁ దదంతికజాలకమార్గవ ర్తి యై. 13

తే. అహికులము లావరింప నయ్యడుగువట్టి, తెలియఁబడకున్న భోగవతియు దివంబు
పేరుగనియాసురకలకుఁ బ్రాపింపఁదగిన, స్వర్గపురము నప్పురముతో సాటియగునె

బ్రాహ్మణాదివర్ణనము

సీ. బ్రహ్మహా మనఁ బోయి భంగ మొందినశుచిద్విజవాహనునిసద్వేద మెంత
యనిశంబు దోషాకరుని మౌళి ధరియించుధర్మాభియాతిప్రతాప మెంత
ఘనతరస్వర్ణముల్ గలిగియు మకరసంగతినున్న యక్షేశుకలిమి యెంత [యెంత.
యేఱు ప్రయ్య లొనర్చి యూరు డయ్యఁగఁ జేసి మలయులాహిరికాని మహిమ

తే. యని చతుర్ముఖ చండీశ ధనద సీర, ధరుల సుజ్ఞాన ధర్మ సత్పణ్యకృషివి [లు.
శేషములమెచ్చు రప్పురిఁజెలఁగు ద్విజశి,ఖామణులు రాజు లూరుజుల్ గాఁపుఁబ్రజ

గజవర్ణనము

చ. ప్రతిగజశంక నభ్రనికరమ్ము రదమ్ములఁ గ్రుమ్ము దిక్కరి
ప్రతతుల మార్కొనం బిలుచుభంగిని బృంహితముల్ ఘటించు న
భ్రతటినిఁ బద్మముల్ వెనఁచి పట్టి పెకల్చుటకుం బలెఁ సము
న్నతకరముల్ నిగుడ్చు గగనమ్మున కప్పురిమత్తుఁ జేనుఁగుల్. 16

అశ్వవర్ణనము

సీ. రవగాలునకు సాటి రాక గాడ్పుపటాణి పొదలుసిగ్గునఁ బోయి పొదలఁ జొచ్చె
జోడనల కొకింత జోడు గా నేరక వేల్పురాయనితేజి వెల్లనయ్యె
బలునిబ్బరమునకుఁ బ్రతి గాక గరుడి యనామధేయునివాహనం బనఁ దగెఁ
జుట్టుఁబర్వ్వాలకు నించుకయు నీ డొందలే కినుహరుల్ పిచ్చుకుంటున కగపడె

తే. నింకనీవాహాముల కెద్ది యెన యటంచు, జనులు వొగడ మనోవేగ మెనసిథార
లొలసి లోకప్రసిద్ధుల నూనిమేటి, సాహిణులశిక్ష నరుల నచ్చటిహాయములు.

రథవర్ణనము

మ. వరనీలోన్నతి మించుటం దనరె దీవ్యద్రాజరాజాప్తి భూ
ధరరూఢిం గన నౌట శృంగకలనఁ దళ్కొందెఁ గేతుస్థితిం
గర మొప్పారుట నభ్రముఁ దొరసెఁ జక్రస్ఫూర్తి వర్తిల్లుటఁ
హరిలీలఁ వహియించెఁ గాంచనశతాంగానీక మాప్రోలునన్. 18

భటవర్ణనము

చ. గిరినికరమ్ము లైనఁ బిడికిళ్లనె ప్రయ్య లొనర్తు రుగ్రకే
సరిసటులైనఁ జేకొని వెసం బెకలింపుదు రత్యయాభ్రవి
స్ఫురదశనిప్రజం బయినచో నఱచేతన తట్టి వైతు రో
డరు హరుఁడైనఁ బోరులకుఁ డాసినయప్పుడు వీరులప్పురిన్. 19

వేశ్యావర్ణనము

సీ. ఓడి డస్సినది గాకున్న నెందులకుఁ గా మబ్బు తద్ధూపధూమమున బలియుఁ
దనకంటె ఘనకాంతి గన కున్న నెల వీని కాశ్రితగతి నేల యావహించుఁ

దమ్ములకంటె నందమ్ములు గాకున్న నంచ లేమిటికిఁ గా ననుసరించుఁ
దమసొంపు గుదియించి తఱుము కున్నను దాఁ కలేటికిఁ గా బట్టబైట వ్రేలు
తే. నని ప్రకీర్తింపఁ దగుకొప్పు లాననములు, చరణయుగములు నఖములు సాటిలేని
పెంపువహియింపనెపుడునిలింపసతుల, సవతునఁజెలంగుదురువారయువతులచట.

పువ్వలావికావర్ణనము

సీ. పొగడ విరుల్ లేవె మృగరాజమధ్యము విటరాజ చెంగల్వనిరులు గావె
జాతు లేమైనను సంతరించితె కొమ్మ నేర్చుకోవలసిన నీటుకాఁడ
వగలాఁడి యిచట సువర్ణముల్ గలుగునే కలయిండ్లఁ గలుగును జెలువరాయ
తమ్ములఁ జూపవే తరుణీశిరోమణి యూడఁగాఁ జనిరి రే పాడి రమ్ము
తే. వలయుపున్నాగతతు లేవె వన్నెలాఁడి, యేల యడిగెద వీయూర నేమికొదవ
యని విటుల జాణతనమున నపహసించి, పువ్వు లమ్ముదు రవ్వీటఁ బువ్వబోండ్లు.

మందమారుతవర్ణనము

ఉ. సారవకైరవాంబురుహసారమరందభరంబు సెంది శ్యాం
గారవనాఁలీవివిధకౌసుమరేణువు లూఁది సౌధసం
చారివధూకుచోరుఘనసారమృగీమదగంధసారకా
శ్మీరసువాసనల్ దొరసి మీఱు సమీరకుమారుఁ డప్పురిన్. 22

సస్యవర్ణనము

మ. నగరాధీశునిసద్గుణంబులకు నానందించి దేవేంద్రుఁ డ
న్నగరీరత్నముచుట్టునుం గురియుస్వర్ణగ్రావచూర్ణంబు నాఁ
దగు నంచత్సరయూనదీనికటకేదారంబులం బండి సో
యగమై యొన్నులవ్రేఁగునఁ ధరణి మ్రోయఁ వ్రాలి సస్యావళుల్. 23

పూర్వరామాయణకథాసంగ్రహము

క. ఆప్రో లమరావతి యమ,రప్రభుఁ డేలుగతిఁ బం క్తిరథుఁ డేలు దినేం
ద్రప్రతిభాసుప్రతిభా, దీప్రశుభాన్వితగుణప్రతిష్ఠానిధి యై. 24
సీ. తనయాజిభావంబు గనిపించె సకలసన్నుత సత్కళా ప్రవీణత వహించి
తనగభీరత సూపెఁ దటినీమనోహర ప్రఖ్యాతసఖ్యసంపదలఁ జెలఁగి
తనప్రభావము దెల్పెఁ దపననందనగర్వనిర్ణింథన క్రియానిరతిఁ దనరి
తనతేజ మెఱిఁగించె ననిమిషేశ్వరవజ్రదుస్సాథదైత్యపంక్తుల వధించి
తే. రాజమాత్రుండె యష్టదిగ్రాజవినుత, రాజితయశోగ్నిప్రతాపనిర్ధళితరాజ
హేళి రిపురాజభయదాజికేళి రాజ, రాజధనశాలి దశరథరాజమౌళి. 25
తే. ఆనరేంద్రుండు బంధుసంతాన మలరి, పొగడ సంతానభూజంబుపగిదిఁ బెద్ద
కాల మిల యేలి సంతానకాంక్ష మించి, శిష్టసమ్మతి నొకయిష్టి సేయునపుడు. 26
మ. అమరుల్ విష్ణునిఁ జేరి పం క్తివదనుం డత్రాసి యై గాసి సే
య మరుల్లోకము సంచలించె నిఁక మ మ్మాపన్నులం బ్రోవ నా

యమయల్ నీకెదురే జయింపఁగదవయ్యా యన్న లేనవ్వుడా
య మఱలొక్కల్పుచు వారి వీడొక్కలిపి దైత్యచ్ఛేదనోద్యోగియై. 27

సీ. శ్రీసూర్యకులసుధాసింధువా కాంక్షించి పాలమున్నీటిపై బాళి మాని
సహసముద్భూతవాత్సల్య ముంపఁ దలంచి చిలువరాపాన్పుపై నెలమి మాని
యవనీసుతాంగసౌఖ్యము గాంచఁ గామించి కలిమితోయ్యలితోడి చెలిమి విడిచి
యలఘుమానుషలీల లవధరింపఁ దలంచి తనయమానుషచర్యనును దొఱంగి

తే. వనచరత్వంబుఁ బూని ప్రోవఁగఁ దలంచి
బ్రహ్మరుద్రాదిదేవతా ప్రభులమ్మాఁది
హాళియును మాని నంబకాద్యాయుధాభి
రాముఁ డయ్యెడ దశరథరాముఁ డయ్యె. 28

సీ. చలిగట్టువొరపట్టి జపియించుమంత్రంబు వేయిఱేకులతమ్మి వెలయునంచ
పలుకుఁగొమ్మకు జేనిఁ గలిగించుతొలిపెద్ద యీరేడుజగముల నేలుజేఁడు
ప్రాఁబల్కుజవరాంద్రబలఁగంపుముచ్చట పెనునీటిఁ దేలాడుపిన్నపాప
మరుగొంగతలఁపుదామరమ్మీఁదియెలదేఁటి కలిమియొయ్యారినోములఫలంబు

తే. కటికచీఁకటి వెలుఁగునొక్కటివెలుంగు, మేటిరేడ్రిమ్మరుల గెంటుపోటుబంటు
తొగలఁదమ్ములఁ బ్రోచుకందోయిఁజూచు వేల్పుకౌసల్యకొమరుఁడై వృద్ధినొందె.

క. దారకుఁ డయి రఘువీరుఁ డు,దారకుతూహలముతోడఁ దండ్రి వనుప బృం
దారకు లెంచఁగ మునిబృం,దారకుక్రతురక్ష కరిగెఁ దమ్ముఁడు గొలువన్. 30

వ. ఈవిధంబునం గౌశికతపోవనంబునకు సవనావనంబునేయం జనినతదనంతరంబ. 31

సీ. హోమధూమంబుతో వ్యోమంబు వ్యాపించె భీమదైత్యస్తోమధూమరుచులు
సవనాగ్నిశిఖలతో దివిఁ బ్రాఁకె రేగాము కఱకుజుంజుఱువెండ్రుకలబెడంగు
లనలకుండస్ఫులింగాళితోఁ జదలానె నసురదంతోద్ఘట్టనాగ్నికణము
లలఘుమంత్రారవంబులతోడ నిండె నాకసము రాక్షసచమూకలకలములు

తే. జటిలసంకల్పములతోడఁ జటులదనుజ
కుటిలసంకల్పములు మాఱెఁ గుశికతనయు
డసదృశప్రజ్ఞ రాఘవునాజ్ఞచేత
యజ్ఞదీక్ష వహించినయాక్షణమున. 32

ఉ. దానవినీతినీతిగుణధాముఁడు రాముఁడు దొల్తఁ దాటకా
దానవిప్రాణముల్ గొనినదారుణశాతశిలీముఖంబునం
దా నవిరాజమూ నముచిదాననసూదనుఁ డుర్విఁ గూల్చుచం
దాన విరాజమానభుజదర్పముతోఁ గెడపెఁ సుబాహునిన్. 33

క. పారమ్ము లేనివడి గల, పాఱమ్మున రఘువరుండు వడ నేసె నకూ
పారమ్మునఁ గుటిలవ్యా,పారమ్మున మెలఁగునలఘుబలు మారీచున్. 34

వ. అప్పుడు 35

ఉ. జన్నము నిర్వహించి తని సన్నును లెంచఁగ నింతచిన్న కా
జన్నము గల్గఁ జేసె మన కందఱి కంచు సుఁర్ ప్రకీర్తనం
బన్న మునీంద్రుతో జనకుపాలికిఁ బోవుచుఁ ద్రోవ శాపపుం
బన్నముఁ బాపె గౌతమికి భానుకులుండు నిజాంఘ్రిసంగతిన్. 36

సీ. నిటలాక్షుధనువుఁ ద్రుంచుటకుఁగౌశికుఁడెట్టు లనుమతించెనటంచు నమరు లనఁగఁ
జెలికానిధర్మంబుఁ జెఱుపఁ గాకుత్ స్థుఁ డేగతిఁబూనె నని శైవగణము నుడువఁ
గడిఁదివిల్ దునియుచప్పుడు వీనులకు విందు సేయు నెప్పు డటంచు సీత దలఁప
నితఁ డల్లుఁ డైన శ్రీపతిమామ యగురమాజనకుఁబోలనె యంచుజనకుఁ డెంచ
తే. హరధనుర్భంగకార్య మెవ్వరికిఁ దెలిపి, సూడు పుట్టింతు నని నిల్చుచో నిలువక
కలహభోజనమాని నల్గడలఁ దిరుగ, శివునివిలు ద్రుంచె రఘువీరశేఖరుండు. 37

మ. హరకోదండవిఖండనప్రవణబాహాదండపాండిత్యవి
స్ఫురణం జెందినకీర్తిలక్ష్మివలె భూపుత్రీలలామంబు నే
కుఱు నకోమలికొప్పుఁదేటితెగకున్ గుందంబు లర్పించుపో
ల్కి రఘుగ్రామణి క్రొత్తము త్తియపుఁ బ్రాల్మించెఁ వివాహంబునన్. 38

ఉ. బాడబశూరునిం జెనకుపార్థివు లెవ్వ రటంచుఁ గేరడం
బాడి బలాయి దేటిమద మంచు భృగూద్వహుగర్వవార్ధికిఁ
బాడబ మాప్రతాపము గనంబడఁ జేసి దివిఁ సురీజనం
బాడ బలంబుతో రఘుకులాగ్రణి నేరె నయోధ్య వేడుకన్. 39

మ. తనుహేమం బధరాబ్జరాగమణియుఁ ధమ్మిల్లనీలంబు నా
ననపద్మంబు నఖాంశుమాత్రికవితానంబుఁ గటీచక్రముఁ
స్తనదుర్గంబులుఁ గల్గి రాజ్యరమచందం బొందుభూపుత్రితో
జనకాజ్ఞఁ వనిఁ జేరె రాముఁ డెలమిఁ సౌమిత్రి సేవింపఁగన్. 40

సీ. చిత్రకూటమణీవిచిత్రకూటసుఖేటచిత్రకూటస్థలాసీనుఁ డగుచు
దండకాశరభ వేదండకాసరముఖోద్దండకాననమృగధ్వంసి యగుచు
మానవారితపూజ్యమానవాసవిరాధమానవాదహిమోగ్రభానుఁ డగుచు
దానవాగ్నిభిదానిదానవార్యభయప్రదానవాక్పరితుష్టమానియగుచు
తే. దూషణాలాపఖరఖరదూషణామ, రేషణద్వేషణానీకశోషణాతి
భీషణాశనిఘోషణాశ్లేష్మణాస్త్ర, పోషణుఁడు మించె రఘువంశభూషణుండు. 41

వ. తత్కాలంబున. 42

ఉ. శూర్పణఖోక్తిమారుతము సోక దశాస్యుఁడు కోపవహ్నియుఁ
దర్పకరోషవహ్నియు నెపం దగులం దగునీతి డెందమున్
జేర్పక మాయలేడివలఁ జేసి సుబాహునియన్న నంపినఁ
దర్పమెలర్ప వాఁడు రఘునందనుముందర చేష్ట లొందఁగన్. 43

పంచచామరము. నరాదుఁ డీమృగంబుడంబునఁ వనంబులోనఁ గా

నరా దురాశ సీత డెల్పినఁ నరేంద్ర వేఁటఁ బూ
నఁగాదు మాయ యంచుఁ దో డనంగ నవ్వుకొంచుఁ గి
న్నరాదు లెంచ రామభూమినాథుఁ డేఁగె వెంబడిన్. 44

శా. సారంగంబు దయాంతరంగమున ముఁ సంరక్షి గావించి యా
సారంగంబు హరించు టెట్లనక ఁాంక్షి సీత వర్షాబ్దముఁ
సారంగంబువలెఁ నిజాగతిఁ దలంచం దన్ననగిపడ్డినీ
సారంగంబు విభుండు పట్టువడ కేఁచఁ లేడిఁ జందెఁ దుదిన్. 45

వ. ఇవ్విధంబున గుహానాహారిణంబుఁ మరణంబు నొందించి యత్తరణికులాభర
ణంబు మరల నరుదెంచి పంచవటిం బ్రవేశించి. 46

చ. అవనిజఁ బర్ణశాలకడ నారసి కానక రాముఁ డింపు వా
య వనిఁ జరింపుచుం జని జటాయువు దెల్పఁగ భార్యకార్య మొ
ప్ప విని ఘనాకబంధునిఁ గబంధునిఁ ద్రుంచి కిరాతిపూజ ల
ప్పవినిభసాయకుండు గొని పంపకడఁ వసియించి యున్నెడన్. 47

సీ. హిమధామకరకుందసుమధామశరబృందసమధామ మై జన్నిదము పొసంగ
వినుఁగెంపునగఁజాలునునుఁగెంపు తెగడాలు మొనయింపుకుండలంబులువెలుంగ
శుచిరత్నవరనీలరుచినూత్న హరినీలసుచిరత్న హారరోచులు సెలంగఁ [హింపఁ
దులకించుతొలుకారు బలుమించుఁ బలుమాటు నలయించుమేనిఁ కాంతులు ర

తే. బసిఁడిముంజియు హొంబట్టుఁబంచ హేమ,కంకణంబులు నరుణముఖంబుదీర్ఘ
వాలమును గల్గునొకమహావానరుఁడు, వచ్చి పొడగన్న రఘువంశవర్యుఁ డలరి.

ఉ. ఆమన భక్తియుక్తిఁ దన కంబుజమిత్రునిపుత్ర మిత్రునిం
జేయ బహూకరింపుచు నజేయభుజాయతశక్తితో శతా
రాయుతశాతబాణహతి నైంద్రి సురేంద్రునిఁ జూడ నంపి తా
రాయుత మైన ప్రాజ్యకపిరాజ్య మొసంగెఁ బతంగసూతికిన్. 49

క. ఈలాగున రఘువీరన్న,పాలుఁడు సుగ్రీవునెడఁ గృపాళుం డగుచుఁ
మేలు ఘటియించి కపిపద, మేలు మనుచు వాన కొక్కయెడ వసియించెన్. 50

వ. తత్కాలంబున. 51

సీ. కాదంబినులు మానసోదంబులనె యుండెఁ గాదంబినులు నభోంగణము నిండెఁ
జాతకంబులు జాలిఁ జాలించె దవశిఖాజాతకంబులు సముజ్జ్వలత డించెఁ
బుండరీకముల భూపుఁడు డాఁప సెలవిచ్చెఁ బుండరీకములగుంపులును హెచ్చెఁ
జంచలాలోకాప్తి సంసారి వర్తించెఁ జంచలాలోకాప్తిఁ జదలు మించె

తే. స్తనితములు మిాఱెఁ గరకలు ధాత్రి జాఱె
నదులు వడిఁ బాఱె మృగములు పొదలు దూఱెఁ
గర్షకుఁడు మెచ్చె వలిమిరిఁగాడ్పు హెచ్చె
వనధి బహుఘోషమున నార్చె వాన వేర్చె. 52

ఉ. వాన కరంబు దీఱుటయు వానరనాథుఁ డనేకసేనతో
మానవనాథుఁ గాంచి బహుమానవచోగతి కుబ్బి జానకీ
మానవతిం గనంగ నసమానవనాటులఁ బంప వారలుఁ
మానితమానితఁ జడిమ మాని తదాజ్ఞఁ జనంగ వారిలోన్. 53

క. పావని తారకమంత్రజ,పావని రఘువీరుఁడనుప నరిగెఁ ద్రిలోకీ
పావని వెదకుటకుఁ దలం, పావనితాలోకనార్థ మై త్వరపడఁగన్. 54

వ. ఈచందంబునం బవననందనుండు జనకనందినీసందర్శనంబు సేయం జని. 55

సీ. తనధైర్యరమ కోర్వ దనినట్లు లోకగట్టువడి మెట్టి యొకగట్టు జడియదాఁకెఁ
దనగభీరతఁ జూల దనులీల జలరాశి మేజవంబునఁ గ్రిందుమీఁదు చేసెఁ
దనయణుత్వముమహత్త్వముఁ దెల్పుచందాన సురసలోఁ దనులీలఁజొచ్చివెడలెఁ
దనలోకబాంధవత్వము గోచరము సేయుకరణి ఛాయాగ్రాహకత్వ మొందెఁ
తే. దనతగిషలదేవతఁ గనివసరణి, ధరణిసుత లంకలోఁ గాంచెఁ దనహరిత్వ
మెఱుక గావించుజోక ననేకదైత్య,వరమదేభంబులనుద్రుంచె వాయుసుతుఁడు.

వ. మఱియును.

మ. పురదాహం బొనరించుశూలివలె నంభోజాప్తభూమంత్రిభీ
కరవాలానలకీలికావళుల లంకాదాహముం జేసి ముం
దరరామాస్త్రపరంపరాగ్నిశిఖలీదారిం బ్రవేశించు నం
చరులెల్లఁ వినఁ బల్కి వచ్చి సతిమే లాత్తేశుతోఁ దెల్పినన్. 58

మ. పరమానందమునఁ విభుం డనిలభూబాహాప్రతీపప్రతా
పరమావైఖరి కాత్త మెచ్చి శుభ మాపాదింప నాపత్సకం
పర మాన్పఁ నినుబోఁటిబాంధవుని సంపాదింపఁ గల్గెఁ దయా
పర మాకేమికొఅంత యం చతని సంభావించి దీవింపుచున్. 59

సీ. పటువనాటకవీరభటమహార్భటులచే వనమార్గమార్గముల్ వనటఁ జెంద
నగచరవ్యూహనాదంబుచేఁ బ్రతిధ్వనిమిషంబున ధరాధరము లడలఁ
బ్లవగవేగాటోపబాహుళ్యమున నదీగణము లుత్తుంగభంగముల నొలయ
హరియూథపులయట్టహాసంపురవళిచేఁ బూర్వాదిదిగ్గజంబులు చలింప
తే. బలసి బహువాహినీప్రభుల్ గొలువ రామ,విభుఁడు దక్షిణవాహినీవిభునిఁజేరి
విరహవారాశిదరిఁ జేరువిధము దోఁపఁ, దత్తటంబున దిటముతోఁ దండు విడిసె.

త. తదనంతరంబున. 61

తే. దశముఖుఁడు యుద్ధచలితత్రిదశముఖుండు
తన్ను నయమార్గ మెంచక తన్నుటయు వి
భీషణుఁడు ధర్మదూరవిభీషణుండు
శరణు శర ణనె ఖరవినాశరణుఁ జేరి. 62

క. పగతునియనుజు సమీపో,పగతుని దయఁ బ్రోచి విభుఁడు పౌలస్త్యు వధిం
పఁగ దేవ త్రోవ యిటఁ జూ, పఁగదే యని మూఁడునా ళ్లపాంపతి వేఁడెన్. 63

వ. ఇవ్విధంబున. 64

మ. పలుమాఱుం దను వేఁడు రామవిభునిం బాటింప కుత్తుంగభం
గలసత్తోయభుజంగసంఘుషణభంగప్రౌఢరంగ త్తిమిం
గిలవాలప్రహతప్రవాళశకలాకీర్ణారుణార్ణఃప్రభా
కలనం దేజము సూపె వార్ధి జడధుల్ గైకొందురే ధీరులన్. 65

క. తనవారిసత్త్వగతిచే,త నలారితనాద మగునుదధిఁ జూచి విలో
కనలుతదనలశిఖుం డై, కనలుచు రఘువీరుఁ డుగ్రకార్ముక మూనెన్. 66

వ. ఇవ్విధంబున నుద్దండకోదండమండితకరుం డై యచ్చండకరకులుండు ప్రచండ
రోషరసావేశంబున వారిరాశిం గసుంగొని. 67

సీ. మొగు లానినపరాగములు పరాగములు శతకోటిశితకోటిశరము లేసె
గగనంబునొరయుభంగములుభంగములుగాఁ జటులబాడబశిఖాస్త్రములువఱపె
సవరైనజలకరేణువులు రేణువులుగా హరిదంష్ట్రికోగ్రసాయకము లనిచెఁ
గమఠమీనాదికాంగవిభూతి భూతిగాఁ గాలాగ్నితులితాంబకములు నించె

తే. మహితవిద్రుమములు విద్రుమములు గాఁగ
లలితమణిజాలములు జాలములును గాఁగఁ
గ్రకచముఖనిష్ఠురశిలీముఖములు గురిసె
వారినిధిమీఁద రఘువంశవర్యుఁ డడరి, 68

క. భువనములు దలఁకఁగాఁ దన, భువనము లింకించు రామభూపతి జితవా
సవి నయవిధిఁ గని జలనిధి, సవినయముగఁ గదిసి మ్రొక్కి సంస్తుతిఁ జేసెన్. 69

సీ. శ్రీకరరఘుకులక్షీరాంబునిధిసోమ సోమముఖ్యామరస్తోమధామ
ధామనిధిప్రశస్తప్రతాపోదార దారకత్వవిదారితారివీర
వీరభద్రోన్నిద్రవీకరసాధార ధారణాభ్యాసచేతఃప్రచార
చారణశ్రీవిలాసనిరస్తరాజీవ జీవభావైక్యవృష్టిప్రదాన

తే. దానవప్రాణహృతిబాణతతిభుజంగ, జంగమస్థావరరచనాంచత్ప్రభావ
భావనాదూర బహుపావనావతార, తారకబ్రహ్మనామ కోదండరామ. 70

మ. శరముల్ దావకృశానుకీలల వినాశం బొందుచందాన నా
శరముల్ డిందె భవత్కరస్థలమిళచ్చాపప్రయుక్తంబు లౌ
శరముల్ డాసినయంత నీ కెదురె యీసప్తాంబుగాసుల్ జితా
శర ముల్లోకములుం జలించె నిఁక రోషం బూనకే నావుడున్. 71

క. జలధిక రఘుపతికరుణం, జలధిం గా నీక కాచి సరగఁ దదాజ్ఞన్
నలుచే రిపుసైన్యదవా,నలుచే సేతువు ప్రియంబునం గట్టించెన్. 72

చ. కపులు హితోచితక్రియలు గైకొని చేయుటయుం బయోధిపై
విపులశిలాపరంపరలు వేసినఁ దేలుటయున్ నరుల్ నరా
దపుల జయింపఁ బూనుటయుఁ దా విపరీత మటంచు రావణుం
డపుడుఁ దలంచెఁ గాని కనఁ డయ్యెను రాము ప్రభావ మెంతయున్. 73

మ. పదవిధ్వస్తగిరుల్ గపీంద్రులు భజింపఁ దేవభూదేవతా
పదవిచ్ఛేదనవజ్రి రామధరణీపాలుండు సేతుస్థలీ
పదవిం బోయి సువేల మెక్కి యెదుటం బొలస్యస్థలో గన్నసం
పద విన్నట్టుల చూచి సైనికులఁ బంపఁ వార లత్యగ్రు లై 74

స్రగ్ధర. కారాకూరంబు లై రాక్షసులహృదయముల్ గాడ్పడఁ రామునాజ్ఞం
గారాకుల్ డుల్చువాత్యాగణముపగిది వేగంబు మీఱం బ్రదీప్త
కారాధ్యుల్ వీరవర్యుల్ కపులు గదిసి లంకాపురీగోపుర ప్రా
కారాదుల్ గూల్చి కారాగతసురవనితాక్లాంతి మాయించి రంతన్. 75

మ. రవిపుత్త్రాంగదజాంబవత్పవనభూరంభ ప్రజంఘాంజనా
ధవనీలస్వభతాలధూమ్రనలమైంద శ్వేతముఖ్యుల్ ప్రహ
స్తవిరూపాక్షనరాంతక ప్రముఖదైత్యగ్రామణుల్ మార్కొనఁ
బవరం బయ్యె సురాసురాదిసమరస్పర్ధాభుతాత్యగ్ర మై 76

సీ. అత్రాసహస్తప్రహస్తాదృదైత్యవిధ్వంసినీలాదియూథపమహోగ్ర
మనలధూమ్రాక్ష దేవాంతక ప్రముఖేభపం క్తిహారీభవత్పవనభవము
ఘటకర్ణపటునాసికాకరనిగ్రహాగ్రహరవిగ్రహకుమార ప్రచార
మతికాయ మేఘనాదతమోవినిర్భేదమిత్రాయమాణసౌమిత్రిశరము

తే. భూరిబలమూలబలవనప్లోషరోష, భీమరఘురామసాయకస్తోమభూమ
దావపావకశలభీకృతత్రిలోక, కంటకదశాస్య మగుచు నక్కడన మమరె. 77

చ. సమరనిదాఘువేళ శరశాతకరంబుల రామభాస్కరుం
డమరవిరోధిరాజకుముదావలి నొంచి తపస్వీమానసా
బ్జము లలరించి వేల్పుఁగవజక్కవలఁ వెలిఁగించి లోకశు
క్తమము లడంచి తోరపుఁబ్రతాపమునఁ వెలుఁగొందె నయ్యెడన్ 78

మ. నటదాదిత్యవధూటికాతమవితానశ్రీలు సౌదామనీ
పటలచ్ఛాయలుగా నభస్తటరటత్పాకాభియాతిస్ఫుర
త్పటహధ్వానము గర్జగాఁ గురిసెఁ గల్పక్షౌజసూనచ్ఛటా
పటువర్షంబు దశాస్యకోపపరితప్తక్షోణిపైఁ జల్లఁగన్. 79

సీ. అని దీర్ఘనిద్రఁ జెందినవనేచరకోటి బ్రతికించి యాశ్చర్యరసముఁ జూపె
శుచిముఖంబున నిత్యశుచి యైనసీతతో రహిఁ గూడి శృంగారరసముఁ జూపెఁ
బగతుసోదరునికిఁ బ్రాజ్య రాజ్య మొసంగి రక్షించి కారుణ్యరసముఁ జూపె
నర్కజాదులుగొల్వ హైమపుష్పక మెక్కి ప్రభుతఁగైకొని శాంతరసముఁ జూపెఁ

తే. నల భరద్వాజమునివిందు లారగించి
సంతస మెసంగ స్నేహాతిశయముఁ జూపె
భరతుసేమంబుఁ గన వాయుభవునిఁ బంపి
దశరథసుతుండు భ్రాతృవత్సలతఁ జూపె. 80

క. ఆనందించుచు రఘుపతి, యానంది గ్రామమునకు నటుల యరిగి సీ
తానుజపరిజనయుతుఁ డై, తాను జతురలంకృతులు నుదారతఁ బూనెన్. 81

వ. ఇవ్విధంబునం జతుర్విధాలంకారచారుశరీరుం డై తదవసరంబున. 82

సీ. తనదివ్యమకుటంబు దనడంబున ననంతమణిసంతతిద్యోతమహిమఁ గాంచఁ
దరకాంచనరథంబు దనవిధంబున సమాశ్రితదేవతానగశ్రీ రహించ
దపసితచ్ఛత్ర కేతనరాజి దనలీల ఘనమార్గవ ర్థిష్ణ్వగతి వహించఁ
దనపార్శ్వచామరద్వంద్వంబు దనయట్ల సరిలేనిశరకళాస్ఫురణ మించఁ

తే. దనపురోవీథి నైర్ర్యయవాద్యములు దనమ
హోద్యమంబులవలెఁ ద్రిలోకోత్సనప్ర
దానహేతువు లై దిగంతముల నొలయ
రామచంద్రుం డయోధ్యాపురంబుఁ జేరె. 83

శ్రీరామచంద్రపట్టాభిషేకమహోత్సవము

సీ. కనఁ గల్గె నేటికైనను రాము ననుచుఁ గౌసల్యాదిజనము లుత్సాహ మొంద
రామ నీకీర్తి యీరవిచంద్ర మవ్వఁగాత మని వసిష్ఠుండు దీవన లొసంగఁ
దమరు సేసినసుధర్మములు నేఁడు ఫలించె నని పౌరు లుత్సవమ్మున మెలంగ
సకలదేశాధినాయకులు గానుక లిచ్చి యలికకీలితహస్తు లై భజింప

తే. భరత లక్ష్మణ శత్రుఘ్న పవనతనయ
భాను జాంగద జాంబవత్ప్రముఖధన్య
లుచిత మగునూడిగములు సేయుచును గొలువ
రాముఁ డప్పుడు పట్టాభిరాముఁ డయ్యె. 84

సీ. కమనీయరత్నోర్మికలఁ బూని సితఫేనచందనాంగకుఁ డయ్యె సాగరుండు
పైరుపచ్చలతాళి మీఱు మొల్కలగరుర్వాటుఁగంచుక మూనె రత్నగర్భ
వినుఁగెఁపుఁబతకంబు గనిపింప సురదీర్ఘి కాచేల యై మించె గగనలక్ష్మి
విమలకోరకమౌక్తికములతోఁ జిగురుఁగెంబట్టుఁబుట్టముఁ గట్టె బహువనాళి

తే. కుంభికుంభాగ్రశోణమృత్కుంకుమంబు, దంతరుచివజ్రహారముల్ దాల్చె దిశలు
సీతతోఁ గూడి సరిలేనిచెలువు పూని, శ్రీరఘుస్వామి పట్టాభిషిక్తుఁ డైన. 85

శా. దిగ్దంతుల్ నిదురించె నిర్భరతఁ జెందెన్ భూధరంబుల్ మరు
ద్బృద్ధేవేంద్రుఁడు భోగినీరతిసుఖంబుల్ గాంచె యజ్ఞాంగతి
ర్వద్గాహంబు శమించె నాటవిడు పైనటుండెఁ గూర్మంబు స
మ్యగ్గోర్వీండమునక ధరాభరము రామక్ష్మావరుం డూనినన్.

వ. ఇ ట్లేఅంగున న త్తరణికుల గ్రామణి సకలది గ్రామణీయకయశశ్చం ద్రచం ద్రి కా
విశేషంబున నశేషబుధలోకచకోరకంబులతో నతజనమహోత్సలంబుల నలరిం
పుచుం దామస గుణాంధతమసంబుల విరియించుచు సింధురాట్చతుష్టయపరి
వేష్టితబంధుర వసుంధరాభారధురంధరుం డై యొక్కనాఁడు పూర్వాపర్వతో ర్వీ
రమణశిరోభాగభాగరుణమణీప్రభాగణితమకుట ప్రకటాతిశయంబునకు నికటం
బయి యంబుజప్రియబింబంబు డంబు సెందకయ ముందర నమందమకరంద
రసాస్వాదనానందరంగద్భృంగసంఘాతసంగీతప్రసంగంబులతో వికసించుసిత
కమలంబులవిమలప్రకాశంబునఁ జెలువొంద వందిమాగధజనబృందాభినందనం
బునం దననేత్రారవిందంబులు విచ్చి మచ్చికతో నెదుట వచ్చి నిలుచున్న పుడమి
కన్నె చిన్నారినగుమ్మద్దు మొగంపుటద్దంబుం గనుంగొనుచుం బాన్పు డిగ్గి సమ
యోచితాచారంబులు సంఘటించి కొలువు సింగారం బై యభంగతరాష్టాంగ
వజ్రమయకుడ్యమహాష్టాంగసంగంబునం గనుపట్టు గట్టురాయనిపట్టి నెమ్మేని
చాయలం దొట్టినగట్టినీలంపుదూలంబులదండితనంబు లెచ్చరించి హెచ్చునం
బయిపయిం గ్రచ్చుకొనుపచ్చతాయరుంగులపచ్చలచ్చుజిగిపచ్చికలని మచ్చికలతో
వచ్చి మూర్కొనులీలాబాలకురంగంబులకు బెదరు పుట్టించుపులిచర్మంబులు
గలచిత్తరుఁదపసులపెఁజడలకెంజాయవలెఁ బుంజి గనుమంజులప్రవాళమహా
స్తంభంబుల రంగారుబంగారుబొమ్మల ప్రతిబింబంబులకు నెలవైన నిర్మలచం ద్ర
కాంతజగతీస్థలంబు లనుగంగాజలంబులం దోఁగుచందువా చెందామఁ కెందో
గలపువ్వు తెగలం గ్రందుకొనుతుమ్మెదలయెమ్మెల కిమ్ముఁ జూపుసాం బ్రాణిధూప
ధూమంబులతో వాసించుప్రాలం బకుసుమమాలికాపరంపరలకాంతిసంపదలకిరుగు
పారుగు లగుసోరణగండిగొప్పసుప్పానిము త్తెంపుజాలతండంబులు భుజగాండ
కాండంబు లని నిండుకొనగృహమయూరికల విప్పు గలపించెంబులయెప్పుల
నుప్పతిల్లు కొలువువెలయెప్పులాడుల కప్పుఁగీలుకొప్పు లకు క్రొమ్మొగిలులకు
మెఱుంగు లగుతదుపరిపరివేష్టితకాంచనదామంబులతోఁ బురుడించుకాంచన
తోరణస్తంభంబులు నిజమణినభోమణికాంతిపరీక్షార్థం బకుణబింబంబు నంబర
కలితకరాగ్రంబులం బిలుచుచున్నవా యనఁ జెన్నగునున్నతధ్వజపటలంబుల
పటాత్కారంబుల కళుకుపద్మరాగవిటంకభాగరటత్పారావతవారంబుల యారా
వంబు మించినరఘువీరునగరివాకిట నుండియు జలధిఘోషం బేల బేలతనం
బున నేర్చితి రని సుధాగౌరవర్ణచ్ఛలంబున వాని నగుసౌధలక్ష్మినవ్వులవెన్నెలల
ముకుళించిన కెందమ్మిమొగ్గ లన నగ్గలం బగుపసిండిచూరు మొగ్గలనిగ్గుల జగ్గు
మనుపుష్యరాగవలభీప్రతానంబులతో నుప్పరం బొరసి యుబ్బుచప్పరంబుల
లోపల నేపొందు స్ఫటికోపలసోపానమార్గంబుల చెంగటికురంగనాభికాపంకసం
కుమదపంకిలాంగణంబులు రంగయిన మణిమయరంగవల్లికలప్రభావల్లిక లల్లు
కొనఁ గొల్ల లగు ఫలపుష్పభరానమ్రక్రమ్రతరకనకకదళికాక్రముకతరుస్తం

భంబుల మీఱు ప్రతిదార్వారంబులఁ దీరయిన నవరత్నఘటిత కవాటదేహళీవిశే షంబులవాటం బగుకొలుఫుకూటంబుఁ బ్రవేశించి భద్రాసనాసీనుం డయి నలు వంకలభరతలక్ష్మణశత్రుఘ్న హనుమత్సుగ్రీవాంగదనలనీలజాంబవద్విభీషణాదులు సేవింప నిండుకొలువున్న సమయంబున.

కణ్వాదిమహర్షులు రాముం జూడ వచ్చుట

సీ. కణ్వగాలవగార్గ్యకౌశికవరతంతురోమశాదికులు తూరుపుననుండి
విముఖశంఖదళాదసుముఖాత్రికుంభజప్రముఖమౌనులు దక్షిణముననుండి
జాబాలికుత్సత్రిశంకులోధ్రకధూమ్రమంకణాదులు పశ్చిమముననుండి
వత్సకశ్యపభరద్వాజగౌతమపాండ్రజనుదగ్నిముఖులుత్తరమునసుండి

తే. ప్రాప్తసామ్రాజ్యనిభవుఁ డై బాగుమీఱు
దనుజసంహరు రఘువీరుఁ గని ప్రశంస
సేయుతలఁపుల శిష్యప్రశిష్యకోటి
గొలువ నరుదెంచి మొగసాల నిలిచి రపుడు. 83

మ. మును లేతెంచినవార్తఁ దెల్పు రఘురాముం జేరి నీ వం చగ
స్తి నియోగించిన ద్వారపాలుఁడు సముద్రేకత్వరం బోయి రా
ముని సేవించి పరాకు స్వామి ఘటభూముఖ్యవ్రతుల్ వచ్చినా
రని విజ్ఞాపన మాచరించుటయుఁ దా నత్యంతహర్షంబునన్. 89

శ్రీరామచంద్రుఁడు మునుల నెదుర్కొని సత్కరించుట

ఉ. బంగరుకొండనుండి దిగుబాలదివాకరులీల రాముఁ డు
త్తుంగమణీమయాసనముఁ దోరపువేడుక డిగ్గి యంగ ము
ప్పాంగ మహర్షులం గదియఁ బోయి నమస్కృతు లాచరించి భ
క్తిం గరముల్ మొగిడ్చి తొడితెచ్చి సభాంతరరత్నవేదికన్. 90

చ. కుశమృగచర్మసంకలితకోమలకాంచనరత్నపీఠలం
గుశికసుతాత్రికణ్వభృగుకుంభజముఖ్యుల నుంచి పూజనా
తిశయవిశేషగౌరవవిధేయగుణంబుల నింపొనర్చుచున్
దశరథనందనుం డను నదభ్రనవాభ్రనదభ్రమార్భటిన్. 91

మ. కుశలంబే మునులార శిష్యులకు మీకున్ శిష్యసంఘం బహ
ర్నిశమున్ సేవలు సేయునే తపములున్ నిర్విఘ్నుతన్ సాగునే
కుశపర్ణాంబుఫలాదు లబ్బునె వనక్షోణిన్ మిముం జేరి దు
ర్దశ లెవ్వారును జేయకుందురగదా తథ్యంబుగాఁ దెల్పరే. 92

మ. భవదాశీర్మధుపైభవంబునఁ గదా ప్రాప్తించు మాగృగ్భజా
భవదావంబు యశోగిప్రతాపసుమనోంభత్పల్లవంబుల్ మహా
భవదాహంబు శమించు మీపదజప్రశంబునం బవ్మభూ
భవదామోదరు లైనమీ రలిగినన్ భాషింపఁగా శక్తులే. 93

సీ. ఊరుభాగమున భూభార మిమ్ముని దాల్చె బ్రహ్మాయష్టినె య త్తపస్వి పూనె
నలత్రిమూ ర్తులఁ బుత్రకులఁ గ నియ్యతి గాంచె నలిగి వారల నమ్మహర్షి తన్నె
భువనసృష్టికి మాఱు పుట్టించె నిమ్మాని పూని యాయన మ్రింగె భువన రాశిఁ
దనయోగమహిమ నిత్తపసి క్రోధు జయించె నడఁగ కుగ్రతనుగ్రనతఁడుగెలిచె

తే. యోగమహిమంబులను మెచ్చు రొకరి నొకరు
యోగ మన్నను నవ్వుచు నుందు రెపుఁడు
వింటి మీచర్య లెవ మెచ్చుకొంటి నిత్య
హర్షలను మిమ్ముఁ గంటి మహర్షులార. 94

వ. అని యదంభగంభీరవచోనిగుంభనం బొగడు నక్కుంభినీసుతాధీశ్వరునితోఁ
గుంభసంభవాదు లి ట్లనిరి. 95

అగస్త్యాదిమహర్షులు శ్రీరాముని గీర్తించుట

ఉ. లోకము నీదృగంచలవిలోకమునఁ రహిఁ జెందె భాస్కరా
లోకమునం బయోజిని వెలుంగురహిఁ సుజనావనైకలీ
లాకుశలప్రభావము సెలంగ జగం బిటు లీవు ప్రోవఁగా
మాకుశలంబు వేఱె యొకమా టడుగఁ వలెనా రఘూత్తమా. 96

శా. శీలత్రస్తధరవ్రి తాపసజనశ్రేణీతపస్యానిల
వ్యాళస్వామి పరాంగనారతిలతావాలంబు ధర్మాంబుర
ట్కాలాంభోదము రావణుం డరిగె నీకాండాగ్నిచే మాతపం
బేలా గొండెడు విఘ్ను మేఁచుఖలుఁ డిం కెవ్వాఁడు సీతాధిపా. 97

తే. అనిమిషులగుండెలో గాల మఖిలలోక, నేత్రమున నాటి వేధించునెరసు గాలి
కాలిముల్లు కుభృత్పాళిపాలిపిడుగు, రావణుఁడు డిందె భువనముల్ ర క్షిఁజెందె.

సీ. ముసుఁ గేసికొని మూలమూలదాఁగినదిశాధిపుల కిప్పుడు బయల్ దేఱఁగలిగె
గులుకులొంపక కొండగుహాలద్రిమ్మరువేల్పుఁ జెలులకిప్పుడు చెల్వుసేయఁగలిగె
జపతపంబులు మాని జడవృత్తిఁ దిరుగువనౌకసులకు నిప్పుడు నిష్ఠ సలుపఁగలిగె
ననద లై గతి మాలి చనినఖేచరుల కిప్పుడు విమానము లెక్కిపోవఁగలిగెఁ

తే. బడగ లెత్తక పడుకులఁ బట్టి యడఁగి
యున్న ఫణిజాతి కిప్పుడు వన్నె గలిగె
దశరథకుమారతిలక నీధర్మమునను
దనుజవిభుఁ ద్రుంచి భయము మాన్పినకతమున. 99

సీ. మునులపాలిటివాఁడ వనుట కాదిని నీవు సవరించుయజ్ఞరక్షణమె సాక్షి
యతిపావనుఁడ వౌట కలయహల్యాదోషరాశిఁ ద్రోచినపాదరజమె సాక్షి
భువనాధికుఁడ వౌట కవిరతోద్ధతి శూలివిలు దళించినబాహుబలమె సాక్షి
యఘటనప్రకటనోద్యముఁడ వౌటకు జాలు నీటికైఁ దేలించునేర్పె సాక్షి

తే. యఖిలజీవేశ్వరుఁడవైనయందులకును, వనచరులచేతఁ దగుపనుల్ గొనుటెసాఁకి
యిట్టినీ కేము దీవింప నీప్రతాప, మీయశముఁ గల్గె ననుమాట కేమి సాఁటి.

క. ఐన నిజాశ్రితపక్షము,చే నానతి యిచ్చితివి విశిష్టుల మనుచుఁ
మీనామము జపియింపం,గానె కద ప్రతిష్ఠ మాకుఁ గలిగె జగములన్. 101

సీ. ఖలశిక్ష సాధురక్షయు నొనర్పనె కదా గురునాజ్ఞ వని నీవు దిరుగు టెల్లఁ
బగతు ఖండింప నెపంబు గల్గనె కదా సతి నొంటి యిడి వేఁట సనుటయెల్లఁ
గాందిశీకులఁ బ్రోచుకరుణఁ జూపనె కదా భానునందనునిఁ జేపట్టు టెల్ల
నేకాంతభక్తుఁ డౌ టెఱిఁగి యేలనె కదా హనుమచే నుంగరం బనుపుటెల్ల

తే. గణన సేయక దశకంఠుఁ దృణముగాఁ ద,లంచియె కదా విభీషణు లంక కబ్ధి
కట్టకయ మున్నె పట్టంబు గట్టు టెల్ల, రవిసహస్రమహాస్సాంద్ర రామచంద్ర.

సీ. కులకర్త నింతి మీగురు నంపి మాస్పునాయకుభంగమని గంగ యమున కనియెఁ
దనతోడఁబుట్టు విం ద్రుని కగ్గమాయెఁ గా యని గౌరి పతిమొగం బట్టి చూచె
మామ నీగతిఁ గలంపఁగ నాయమే యంచుఁ బరవాసుదేవుతోఁ బద్మ వలికెఁ
దిరుగ నబ్ధులతోడఁ ద్రిభువనంబు లొనర్పబలయునో యని వాణి వరుని నడిగెఁ

తే. దనహాయంబులకెల్ల జీవనములిచ్చు, నప్ప్రభుఁడు నొచ్చెనో యంచు నడలె వజ్రి
బాడబజ్వాలలట్లు నీపటుశరములు, వార్ధి నింకించుసప్పు డిట్లౌక్వకుతిలక. 103

చ. కరమున నీవు విల్లుగొని కాండముఁ బూనిన మూఁడులోకముల్
కరము భయంబు నొందుఁ గడఁకఁ నిను మార్కొన నెవ్వఁ డోపు భీ
కరముఖనిర్గతాననశిఖాపరిదగ్ధసుపర్వ రావణుఁ
దురమున బంధుయుక్తముగఁ ద్రుంపఁగ నీకె తగుఁ రఘూద్వహా. 104

సీ. అమితాస్త్రశస్త్రప్రహస్తుఁడైనప్రహస్తుఁ డురుమహోదరుఁ డమ్మహోదరుండు
చండయుద్ధాకంపనుం డకంపనుఁడు దేవాంతకుం డైన దేవాంతకుండు
కుచహోనిగుంభుండు కుంభుం డుదితశత్రు దానికుంభుండు నాఁ దగునికుంభుఁ
డహితవిరూపాక్షుఁ డగునిరూపాక్షుండు యతియజ్ఞకోపుఁడౌ యజ్ఞకోపుఁ

తే. డాదిగాఁ గలవైతేయు లడఁగి రుగ్ర, సంగరంబున నీయోధసమితిఁ దొడరి
కడఁక నతికాయుఁ డగునతికాయుఁ డిల్లె, సింహోదరుచేత సీతాసమేత. 105

మ. ప్రళయాబ్దప్రతిమాప్రమాణతసుశుంభత్కుంభకర్ణాద్రి నీ
కులిశాత్యగ్రనిశాతబాణహతులం గూలెఁ దశగ్రీవదో
ర్బల మైనఁ సహియింప వచ్చు సహియింపం గూడు నేయింద్రజి
ద్బల మవీరుఁడు సచ్చె నీకు హిత మాపాదించుసౌమిత్రిచేన్. 106

మ. సురకన్యాకబరీపరిగ్రహణజాశు భ్రాపకీర్తిచ్ఛటా
భరసంసూచకవర్ణ రావణసుతుఁ భంజించు టింద్రాదిభీ

కరపాలస్థ్యముఖాసురప్రవరులఁ ఖండించుకార్యంబుతో
సరి యీ నందునఁ గాదె నిర్భయత మించం గల్గె జేజేలకున్. 107

క. జేజే యని జగ మెంచఁగ, జేజేలకు నభయ మొసఁగి చెలఁగితివి బళీ
యీజేయ వీరవై తే, యీజేయజయాప్తి నలరు మని యగ్గింపన్. 108

క. ఆరామముఁడు బుధవిహగచ, యారామముఁడు వెఱఁగు సెంది యంజలియుతుఁడై
వారలఁ గని గగనధునీ, వారలఘుంఘుమఘుమారవంబునఁ బలికెన్. 109

సీ. ఘటకర్ణకంపనాకంపనాదుల మాని యింద్రజిత్తుప్రతాప మెంచ నేల
ధూమ్రాక్షయూపాక్షదుర్ముఖాదుల మాని యింద్రజిత్తుప్రతాప మెంచ నేల
యతికాయవికటప్రహస్తాదులను మాని యింద్రజిత్తుప్రతాప మెంచ నేల
త్రిశిరోనరాంతకత్రిదశాంతకుల మాని యింద్రజిత్తుప్రతాప మెంచ నేల

తే. వారికంటెను వీఁ డంత వీరుఁ డైన, కారణం బేమి జన్మప్రకార మెట్టు
లెవ్వరివరంబుచే నిర్జరేంద్రు గెలిచె, నెటులుఁ దనతండ్రికంటెఁ దానెక్కుడయ్యె.

శ్రీరాముఁడు మునులను రావణజనన్మాదివృత్తాంతముల నడుగుట

ఉ తాదృశవిక్రమాన్వితసుతప్రభవంబున కాదికారణం
బౌదశకంధుజన్మము తదన్వయపద్ధతి తత్తపోమహా
త్త్వాదులు తత్త్రిలోకవిజయంబును మున్నగుచర్య లెల్లఁ బు
ణ్యోదయులార గోప్యదశనొందిన డాఁపక యానతీయరే. 111

చ. పరులకు డాఁచుపోలికఁ బ్రపన్నులకున్ మిముపంటి తెల్విచూ
పఱు లగు పెద్ద లంచితకృపారతి నెంతరహస్య మైన డాఁ
పరు లలితాత్ములార యని వల్కెడురామునిఁ జూచి తత్తపఃఫ
లులయనుజ్ఞఁ గుంభజుఁడు వల్కె నదంభవచోనిగుంభనన్. 112

అగస్త్యుఁడు రావణునివృత్తాంతము జెప్ప నారంభించుట

ఉ. వారిజబంధువంశవర వారిధిచంద్ర దశాననాది దే
వారిజను స్తపోబలజయస్ఫురణంబులు వి స్తరించెదన్
సారవభృంగఝంకరణసంగతరంగరవంబులీల నా
సారవచోవిజృంభణలు సారె వినం దగు నంచు నిట్టనున్. 113

పులస్త్యబ్రహ్మవృత్తాంతము

చ. పదములు నాల్గు కల్గి కవిపద్యము కైవడిఁ జెందు ధర్మ మెం
దది కృత మయ్యుగంబునఁ దదంచితధర్మగుఁ డై పులస్త్యుఁ డన్
మొదలిటివేల్పుఁబట్టి మునిముఖ్యులకున్ గమకాఁడు జ్ఞానసం
పదలబిడారు శాంతుఁడు కృపానిధి యొప్పు నహాగిపతిప్రభన్. 114

క. శ్రీమించుసత్య మెనసి పి, తామహునకు సాటి యై యుదంచితకరుణా
సామగ్రిసత్త్వయుక్తిఁ బి, తామహునకు సాటి యన నతఁడు విలసిల్లున్. 115

సీ. అకలంకసుగుణాభూ క్తికజన్మ దేశమై యేమానిహృదయాబ్జ మింపు గులుకుఁ
ద్రిభువనవిమలవారిజనీహంసి యై యేతపోధనుకీ ర్తి యెమ్మె గాంచు
నజమనఘకమలహ్వా పావి యై యేమహర్షి మహాతపం బతిశయిల్లు
సకలమానివతంసులకు మేలుబంతియై యేపుణ్యదినచర్య యేపుఁ జెందు

తే. వినత దేవకిరీటభావితసరోజ
రాగరుచిచక్రచక్రచంక్రమణగతుల
నేమునిపదాంబుజము లొప్పు నామహాత్ముఁ
డతఁడు సాధారణుఁడె పులస్త్యాహ్వాయుండు. 116

ఉ. ఆమునిచక్రవర్తి దనయంచితధైర్యముపోల్కి మించు నా
హైమనగంబుచెంతఁ జెలువౌతృణబిందునియాశ్రమంబునం
దామస ముజ్జగించి వనితావిముఖత్వముఁ గాంచి క్రోధుతోఁ
గాము జయించి నూత్నశివుకైవడి నుగ్రతపంబు సేయఁగన్. 117

సీ. వలరాజుకోసమై యలవసంతుఁడు గుంపుసేసినచిలుకతేజీ లనంగ
వనరాశి నావరించినకరంజకమేఘతతి మించుచంచలాలత లనంగ
భువనముల్ భ్రమియించి పూవిల్తు నెలయింప రతిదాల్చురూపాంతరంబు లనఁగ
మునిచిత్తముల నొంప మనసిజుం డపు డంపవచ్చుమంత్రాదిదేవత లనంగ

తే. బెళుకుఁజూపులు నొయ్యార మొలుకునడలుఁ
దళుకుఁదొడలును సిబ్బెంపుఁగులుకుగుబ్బ
లమరునమరాహిఖచరకన్యలు సఖీస
మాజములతోఁ బులస్త్యాశ్రమంబుఁ జేరి. 118

సీ. పాటఁ బాడుదు రొక్కచోటఁ మోటులు పల్లవించి కోయిలలకు విందు సేయ
నాటలాడుదు రొక్కచోటఁ గాంచీఘంటికలు మ్రోయ మరుమదావళము లనఁగ
మాటలాడుదు రొక్కచోటఁ జక్కెరవింటిజాణ తేజికఁ దియ్యఖాణ మొసఁగ
నీటు సేయుదు రొక్కచోటఁ గేళిని మనోహరుఁ డేడ వలచునో యని చలింప

తే. నగుదు రొకచోటఁ గుముదసంతతులు విరియ
నిలుతు రొకచోట మెట్టితమ్ములు జనింప
ఖచరగంధర్వకిన్నరాంగనలు మాజి
బ్రహ్మకొడుకు తపోవనాభ్యంతరమున. 119

సీ. గణిక సోఁకఁ గురంటకము కంటకమిషంబునను గరుర్వాటొండె వనిత చూడు
సరస మాధవి నేర విరితేనెనెపముతోఁ జెమరించె సుపొన్న చెలియ చూడు
లతకూన గదియఁ బల్లవదంభమున రసాలము రక్తిఁ గనిపించె రమణి చూడు
తనజాతికొమ్మ నెందిన మరుద్గతి బంధుజీవంబు వడిఁకె నెచ్చెలువ చూడు

తే. మల్లికాయోగ మంది సంపఁగి సువర్ణ
పుష్పములు పెక్కు మొనయించెఁ బొలఁతి చూడు
మనుచు సకలర్తుశోభితం బైనమునిత
పోవనంబున మెలఁగి రప్పుడువ్వఁబోండ్లు. 120

చ. ఇటువలె జవ్వనంపుమద మెచ్చుఁగ నెచ్చెలు లిచ్చు మెచ్చుఁగా
నటు నిటుఁ జెంత వారు చెరలాడఁగఁ గందువమాట లాడఁగాఁ
జటిపొటిగుబ్బచేల లిలఁ జీఱఁగఁ బల్కఱుఁ జేరఁ జీరఁగా
జటి జపవిఘ్ను మోరువఁగఁ జాలక చాలఁ గలంగి యి ట్లనున్. 121

శా. ఓ లీలావతులార నేఁడు మొద లేయొయ్యారి వీక్షించు న
న్నాలోలేక్షణ యాక్షణంబునన కన్యాత్వంబు దూష్యంబు గాఁ
జూలా లౌ ననుచుక్ష శపింప మునిరాజుం జూడ శంకించి యిం
దేలా యాటలు సాలుఁ జాలు నిఁక రారే యంచు వా రేఁగుచున్. 122

సీ. మగఱాలచికిలికమ్మలు డాయఁ దెలుపెక్కఁ జెక్కలేమనియోర్తు చెలియ నడిగె
నీలకాంచీచ్ఛాయ నెరయ నీనూఁగారు మెఱసె నేమనియోర్తు మెలఁత నడిగెఁ
గస్తూరి గరఁగి పైఁ గ్రమ్మ నేటిదె చూచుకములనల్పని యోర్తు కాంత నడిగె
నళుకుచేఁ బరుగెత్తి యలసిరా నేమొ యీయలసత్వమనియోర్తు గలికి నడిగె

తే. దారి నడచుచు నలజడదారికినుక
దారితోత్సాహ లై తప్పి తారి యతనిఁ
జూచితిమె యంచుఁ జూలాండ్రసొబగు లెంచి
బ్రమసి యొండొరు నడుగుచుఁ బడఁతు లరుగ. 123

వ. అంత. 124

ఉ. బిందునిరోధమందుఁ దృణబిందునినందిని తత్తపోవనం
బిందునిభాననంబు గలయిష్టసఖీమణితోడఁ జేరి యం
దంద చరించుచుండె భయ మన్న దొకింతయు లేక మానిసం
క్రందనుఁ డప్పు డాడినతెఱం గది విన్నది గాదు గావునన్. 125

వ. ఇవ్విధంబున. 126

సీ. తనతనూసుకభిళత్వము ఘుమ్ముమనఁ గ్రమ్ముకొన గంధవహభావమనిలుఁడొందఁ
దనకాంతిలత లల్లుకొన వనీతరు లెల్లఁ గనకసాలశ్రీలఁ గని వెలుంగఁ
దనమందహాసకుందములకై విరియునారిని గూర్చ మరుఁడు సారెకును దిరుగఁ
దనకారుణరుచుల్ ఘనలతాదులఁ దారసిలి నవ్యకిసలయావళుల నింపఁ

తే. దనపలుకు చిల్కపలుకుతోఁ ద్రస్తరింపఁ, దననడలు నెమ్మికొమ్మలఁ దప్పువట్టఁ
దననఖాంశువు లిలకు గందంబు పూయ, రాజఋషిపుత్రివనవిహారంబుసలిపె. 127

వ. ఇవ్విధంబున నవ్వనంబులోన నజ్జవ్వని విహరించుచుఁ దనతోడిముద్దులాఁడిం
బొడగానక యవ్వాలుఁగరటి యొటువోయెనో యని యొంటిగా నవ్వలఁ జనిచనిఁ

పులస్త్యదర్శనముచేఁ దృణబిందునిపుత్రి గర్భిణి యగుట

మ. కనకాంగీమణి కంచుగీచినగతిం గంఠంబు మీఱ్ఱ జటాం
తనిరూఢశ్రుతిపాఠ మొందినపులస్త్యబ్రహ్మవేదధ్వనిఁ
విని యారక్తజటాధరుం గుశతృణాన్వీతాసనస్థుఁ మృగా
జినవాసద్గిపిహితాంగు నజ్జటిలుఁ గాంచెం దత్సమీపంబునన్. 129

మ. కనుఁగొన్నంతనె కన్యకామణికి లేఁ గౌ నింత గాన్పించెఁ జ
న్నొనలఁ నీలిమ యావరించె ముఖపాండుశ్రీ మిటారించెఁ గు
ల్కునడల్ గొంచెఁ గృశించె మే నరుచి యాలో మించె నా రుల్లసిం
చె నురుశ్రాంతి జనించె గర్భము రహించెఁ మించె నిట్టూరుపుల్. 130

క. ఈలాగున బాలామణి, చూలాలితనంబు దనకుఁ జొప్పడిన మదిం
జాలఁ జాలిం బడి యిది, యేలీల ఘటిల్లె హేతు వెయ్యదియొ కదా. 131

తే. పేరు ఋషిగాని మాతండ్రి పేరు పెంపు, గలమహారాజమణియట్టిఘనుకడుపునఁ
బుట్టి యే నిట్టిఅ ట్టొడిఁ గట్టుకొన్నఁ, జెట్ట యని తిట్టరే తోడిచేడెలెల్ల. 132

క. వచ్చినవేళాగుణమో, యిచ్చటియోషధులమహిమ మిటు సేసినదో
మచ్చరమునఁ గన్నెఱికమ, మ్మొచ్చెము గన నెవ్వ రిటుల యొనరించిరొకో. 133

మ. కడులేఁ బ్రాయపుఁబూపచన్నుఁగవసింగారంబుఁ బోనాడి యీ
కడుపుఁ నేనును బోయి మ్రొగల నిలువం గన్నయ్య కాపట్య మెం
చఁడె విన్నయ్యలు విశ్వసింపుదురె యేసంబంధముఁ లేనియీ
సడి నావంటిలతాంగికిఁ విధి ఘటించం జెల్లునే యక్కటా! 134

వ. అని చింతింపుచు.

మ. స్తనభారానత యై మదావృతసముద్యద్గర్భదౌర్బల్యసం
జనితోచ్ఛ్వాసపరంపరాగతకవోష్ణవ్లానితాస్యాబ్జ యై
కనదాలోకనిరోధిబాష్పకణ యై గాఢత్రపాక్రాంత యై
జనకుం జేరి కుమారి యేమియు గణించఁ నేరకున్నంతటన్. 136

క. వంచినతల యెత్తక తన, యంచల నిలుచున్న కన్నె నట్టే యవలో
కించి యొకించుక సంశయ, మించి వెఱ వహించి తండ్రి యిట్లని పలికెన్. 137

ఉ. ఎక్కడఁ బోయి తింత తడ వెవ్వరి కప్రియ మాచరించి తీ
వెక్కితినుండు నిన్ను శపియించె నిమేషములోన నీకుఁ జూ
లెక్కరణిఁ ఘటిల్లెఁ దగ వెంచక యింతయకృత్య మెవ్వఁ డే
దిక్కున నుండి చేసె నిది తెల్లముగా వివరింపు మమ్మకో. 138

చ. కుల మపకీర్తిఁ జెంద జనకుండును వెల్వోలఁ బోవ బాంధవా
వలీ వల వంపఁ దల్లి వగవం జెలికత్తెలు సిగ్గునేటులం

గళవళ మొంద నెవ్వఁడును గైకొన కేగఁగ జన్మనష్టి గా
నళుకుఁ దొఱంగి కన్నెఱిక మాఱుడి వెట్టుదు రేమె కూఁతురా. 139

మ. తలవంపుల్ ఘటియించి తండ్రికుఁ గాంతా యింక నీకేల యీ
దల వంపఁ బవిరింపు మెట్లొదవె నేతద్దాహృదశ్రీ యనఁ
జెలి బద్ధాంజలియై వడంకుచు భయస్వేదంబుతో మోము వె
ల్వెలఁ బాఱం దనుఁ గన్నతండ్రిఁ గని పల్కెం బల్కు దొట్రిల్లఁగన్. 140

శా. ఏ నేపాప మెఱుంగ నాటలకుఁ దండ్రీ యీఫులస్త్యాశ్రమ
స్థానాభ్యంతరభూమికిం జని వయస్యాసంఘముం గాన క
చ్చో నే నొంటి చరింప నద్భుతముగాఁ జూ లేర్పడెఁ హేతువుం
గానఁ నీచరణంబు లాన మదిఁ జక్కం జూడవే నాపుడున్. 141

శా. ఆరాజర్షివరుండు పుత్త్రివచనం బాలించి ధ్యానావధా
నారూఢాంచితదృష్టిదర్పణముచే నాద్యంతముం జూచి యెం
తే రోమాంచముతోఁ గుమారిఁ గని తల్లీ నిన్ను శోధింప కే
నేరం బెంచితి వంతఁ జెందకుము సందేహంబు దీఱెఁ మదిన్. 142

మ. తనుఁ గన్నొన్నది గర్భ మా నని పులస్త్యబ్రహ్మ ముఁ బల్కి నా
తనిశాపం బిది నీవెఱుంగ కెదుటఁ దర్శింప నిట్లైతి విం
దున నీ కేమికొఱంత యంచుఁ దృణబిందుం డప్పుడే పుత్త్రిఁ దో
డ్కొని బ్రహ్మత్మజుఁ జేరఁ బోయి భయభక్తుల్ మీఱఁగా నిట్లనున్. 143

{ తృణబిందుఁడు పులస్త్యదర్శనముచే గర్భిణియైన
తనపుత్త్రిని బులస్త్యబ్రహ్మ కొసంగుట }

సీ. మునిచంద్ర సద్గుణంబున మించుమనీకన్యహస్తాభియు క్తి నీకగు వహింపు
వ్రతిమహేశ్వర సతీత్వము గన్న దీశ్వాపు మహిభృత్కుమారిఁ బ్రేమమున నేలు
జటిలభాస్కర చారుసంజ్ఞ యీపద్మిని ఛాయానుసారిణి సమ్మతింపు
మపరాత్మభవ నిర్మలాంగి యీమృదువాణి విద్యావతి దయార్ద్రవీక్షఁ జూడు

తే. యోగిచక్రేశ వినుమిప్ప యోజపాణి, శ్రీవిలాసినిఁ బోలుఁ బరిగ్రహింపు
శమథవర్షభ కామితార్థము లొసంగు, సురుచిశుభరాశి యీబంధుసురభిఁ బ్రోవు.

క. ఆతపమునందె నిలిచి మ, హాతపము లొనర్చి బడలి యరుదెంచిన మీ
కీతరుణి కిల్పలతవలె, శీతలసత్క్రియల నింపు సేయుక యున్నే. 145

శా. అశ్రాంతశ్రుతిపాఠయత్న జనితాయాసంబు పంచాగ్ని మ
ధ్యశ్రద్ధాసహితప్రకల్పితతపస్కార్శ్య మత్యుగ్ర యో
గశ్రాంతిస్ఫురణంబు మాన్పఁ గల దీకన్యాలలామంబు మీ
శుశ్రూషార్థము దీనిఁ గైకొనుఁ డటంచుం బుత్రి నర్పించినన్. 146

ఆ. ఆమహర్షి మిగుల హర్షించి రాజఋషిఁ బ్రసుతఁబరిగ్రహించి మాము

సత్కరించి పనుప శౌరికి మామయా, నభికరణిఁ బొంగు చతఁడు సనియె. 147

సీ. స్నానంబుగావి చి చనుదెంచునంతలో జపవేదిఁ దగురీతిఁ జక్కఁజేయు
జపనిష్ఠ యొనరించి చాలించునంతలోఁ జక్కఁగా దేవపూజకు నమర్చు
దేవపూజ యొనర్చి తిలకించునంతలో షడ్రసాపూర్ణభోజనము వెట్టు
భోజనం బై కరంబులు గడ్గునంతలోఁ బర్ణాజినములచేఁ బా న్వొనర్చుఁ

తే. బాన్పుపైఁ జేరునంతలో బడలి రని మ
నంబునఁ దలఁచి తాలవృంతమున విసరి
తొడలపై నంఘ్రి లుంచి యొత్తుచు ననేక
సేవ లొనరించుఁ దపసి కచ్చిగురుబోఁడి. 148

ఉ. తోయములాడుచో నొడలు దోమెడుకూర్మి కొకింత యాఁకటఁ
గాయము డయ్యనీక యొడికంబుగ నన్నము వెట్టుప్రేమకుఁ
రేయిఁబగల్ సపర్య లొనరించుటకుం గరఁగెం దపస్వి లేఁ
బ్రాయపుటాలిసేవలఁ గరంగరె యెంతటివారు రాఘవా. 149

చ. పలికినచో సదుత్తరము వల్కఁబె కాని బహూక్తు లాడఁగాఁ
దలఁకుట కెప్పు డేది యుచితం బది నేయుటకుఁ మనోగతుల్
దెలిసి మెలంగ నేర్చుటకు దీమసముఁ వినయంబుఁ దాల్మియుఁ
గలుగుట కుబ్బి తాపసుఁ డొకానొకనాఁ డలకన్యతో ననున్. 150

విశ్రవోబ్రహ్మజననప్రకారము

శా. ఓలీలావతి నీగుణంబులకు నాయుల్లంబు రంజిల్లె న
న్నాలోకింపఁగ నైనగర్భమున నీకస్తాదృశుం డాత్మజుం
డీలోఁ బుట్టెడు నేఁ బఠించుశ్రుతి నీ వేవేళ నాలించి తా
వేళఁ గర్భగుఁ డౌట విశ్రవుఁ డనఁ వీఁ డొప్పు లోకంబునన్. 151

శా. సుధ్యగ్రేసరుఁ డప్రతర్క్యనియమాస్తోకక్షమాయుక్తప
స్స్వాధ్యాయప్రతశీలుఁ డాగమరహస్యజ్ఞానవైజ్ఞానికుం
డథ్యాత్మస్థవిశారదుం డుభయవంశాథారుఁ డబ్జాక్షురూ
పథ్యానార్కవిభానిరస్తతముఁ డీపౌలస్త్యుఁ డబ్జాననా. 152

క. మాతామహుఁడు బితామహుఁ, డీతనయునినడక జూచి యింపొందుదురం
చాతపసి యానతీయ స, తీతిలకము హర్షజలధిఁ దేలుచు నుండెన్. 153

వ. తత్కాలంబున.

మ. శుభనక్షత్రమునఁ శుభేక్షగ్రహముల్ సూడఁ శుభోచ్చస్థితిఁ
శుభవేళం ఋణబిందుపుత్త్రి గనియెఁ శుద్ధాత్ముఁ దేజస్వి నా
త్మభవుఁ విశ్రవు నాతఁడుఁ సకలవిద్యావైదుషిం దండ్రి నా
త్మభవుఁ బోలి తపంబునఁ నిలిపె స్వాంతర బంతే బాల్యంబునన్. 154

సీ. పూరుషాకారంబుఁ బొందుత్రయీవిద్య బాలత్వ మొందిన బ్రహ్మచర్య
మాలోకగోచర యాధర్మదేవత ప్రాణంబు లూనినభవ్యనియమ
మవయవంబులు దాల్చినట్టివై రాగ్యంబు జంగమస్థితిఁ గన్న శాంతరసము
వైయాత్య మొందినవైదికాచారంబు బ్రాహ్మణ్య మెనయుకృపాగుణంబు
తే. దానె యన విశ్రవో బ్రహ్మ తల్లిదండ్రు
లనుమతి యొసంగ నొకతపోవనముఁ జేరి
యాశలు జయించి వెలయుభూమీశులిల
నాశలు జయించి తపము సేయంగఁ దొడఁగె. 156

క. రుచిరజటారుచికీల, ప్రచయమువోలం గుశా స్తరణపరివృత్తుఁడై
శుచిభావమునఁ దపము సే, యుచు నచ్చిఱుతజడదారి యున్నట్టిమొడన్. 157

క. ఆమునితనయుఁ గృతేంద్రియ, యామని యోగముఖభావితాంచత్ప్రాణా
యామని జపఫలితప్రతి, యామునిఁ గని రోమహర్షలైరి మహర్షుల్. 158

మ. శమసౌఖ్యామృతవార్ధిమగ్ను నతనిఁ జామాతఁగాఁ జేయుచి
త్తముతో నుత్తమతాపసుం డగుభరద్వాజుండు లేఁ బ్రాయమున
గొమరుం గల్గినపుత్త్రిఁ దోడ్కొని రమాకోకస్తనిఁ దెచ్చి తొ
ల్లి మధుద్వేషి కొసంగ వచ్చుభృగుపోల్కఁ వచ్చి పల్కెఁ రహిన్. 159

క. వర్ణినిధానమ యీవర, వర్ణిని మత్పుత్రి దేవవర్ణిని యనఁగా
వర్ణింపఁ దగిన దిది యా, కర్ణాంతవిశాలనయనఁ గైకొ మ్మనియెన్. 160

సీ. అలమందగమనంబు హంబోధ మొసంగఁ గొను నభోలక్ష్యగతిఁ బొసంగ
మోవికెంజిగురు జపావృత్తి వహియింపఁ బలుచాయ లష్టాంగపటిమ నింప
ఘననఖప్రభతారకాయోగము గణించ నాననం బమృతకరాభ మించఁ [ల్పఁ
గొమరుఁజెందు పిఱుందుగురుమహత్త్వముఁ దెల్పఁ జిఱుఁవ్వుముక్తానుసరణదా
తే. దనతపోరీతి నుచితయై తగినదేవ, వర్ణినినామకన్య నవ్వార్ధి దల్లి
దండ్రులయనుజ్ఞ వరియించి తత్సకూగ, మమున సకలగృహస్థధర్మములు నడపె.

విశ్రవో బ్రహ్మకుఁ గుబేరుఁడు పుట్టుట

శా. ఈలీల స్వగుణానుగుణ్యమతి యానిల్లాలితోఁ గూడి యా
పౌలస్త్యుండు గృహస్థధర్మకలనాపారీణుఁ డై పార్వతీ
రోలంబాలకయందు శంభుఁడు కుమారు గన్నయ ట్లాధరా
స్థూలాంచత్కటియందుఁ గాంచె నొకపుత్త్రు బుణ్యచారిత్రునిన్. 162

చ. అవిరళపుణ్యలీల యగునాశిశుసంభవవేళ భారతీ
ధవుఁ డరుదెంచి పౌత్త్రజునిఁ దప్పక కాంచి ధనేశ్వరుండు మీఁ
డపు నిఁక విశ్రవోమునికులాగ్రణి గన్నయపత్య మాట వై
శ్రవణుఁ డన జగంబునఁ బ్రశస్తి వహించు నటంచు నేఁగినన్. 163

చ. ఉపనయనంబు నేసి శ్రుతియుక్తునిఁ గా నొనరించి శాస్త్రములో
కృపఁ జవివించి ధర్మ మెఱిఁగించి హితం బుపదేశ మిచ్చి పు
ణ్యపురుషుఁ డైనతండ్రి దను నన్నిటఁ నేర్పరిఁ జేయ నాతఁడుం
దపమున కేఁగె వంశగతధర్మము మానరు సాధు లెయ్యెడన్. 164

వ. ఇవ్విధంబున వైశ్రవణుఁడు తపంబు నేయం జని. 165

క. ఆహుతులఁ బ్రజ్వరిల్లెడు, స్వాహావిభులీల బ్రహ్మవర్చసము దమ
బాహుళ్య మొంద నియమో, త్సాహంబున నుగ్రతప మతం డొనరించెన్. 166

ము. ఘననిష్ఠ జలపాయి, గ్రై పటుతటిత్కాంతిచ్ఛట బెండడల్
దనర్ప మించె సహస్రవర్షము లనంతశ్రీంతి వాతాశనం
బున వేయేండ్లు క్రమించె మే నచలముఁ బోల నిరాహారుఁ డై
తను వాశింపక యేండ్లు వేయుఁ గడపెఁ ద్రై లోక్య మా రా యనన్. 167

సీ. పద్మాప్తగతి వహింపఁగలాఁడు గావున మొనసి పద్మాప్తాభిముఖ్య మూని
మకరసంగతి మీఁద మునుఁ గాన మకరభీకరజలాకరతరంగముల నాని
ఘనవిభావసుసమగ్రత ముందరికిఁ గాంచ ఘనవిభావసుమధ్యగత్వ మొంది
యతనువర్ధనమైత్రి నలరఁ బోయెడుఁ గాన నతనువర్ధనవృత్తి యవధరించి

తే. ఘోరతపములు సేసి మిక్కుటపుమహిమ, లవధరించినమునులు ప్రయాస మనుచు
వర్ణన లొనర్పఁ ద్రిసహస్రవత్సరములు, తపము గావించె విశ్రవస్తనుభవుండు. 168

వ. అంత. 169

సీ. ద్వాదశాదిత్యకకిరీటమణిప్రకాండదీధితులు లేయెండఁ గాయ
భాషాబ్జపత్రదృక్పత్రాతపత్రముల్ స్థిరశరచ్చంద్రచంద్రికల నీన
సురనదీతటిదురుస్ఫురణతోఁ దనతనూవరరుచుల్ బంగారువానఁ గురియఁ
బ్రగుణాగమశ్రీలఁడగుబుఱుల్ కిసలయోజ్జ్వలజటాగ్రముల నంజలులుదాల్ప

తే. గగుక పాటును వడఁకును గానిపింప, నెల్లసుమనోవితానంబు నెనసి కొల్వ
మంచుజిగిపట్టి పొగడ విరించనుండు, గరుణఁ బొల స్త్యజునకు సాక్షాత్కరించె.

కుబేరునకు బ్రహ్మప్రత్యక్షం బై వరంబు లిచ్చుట

క. పెన్నిధివలెఁ దన కిటువలె, సన్నిధిసేసినకడానిచాయలజేజే
మన్నెదొరపెద్దఁ జూచి ప్ర, పన్నమతిఁ లేచి మ్రొక్కి భయభక్తులతోన్ 171

పంచచామరము. హరామరాగ్రణిస్తుతావ్యయప్రభావభాస్వరా
స్వరాదినైకలోకసృష్టిశాసనక్రియాదరా
గరాబ్జహీరహారభాస్యదారదార ధీపరా
పరాఖ్యమంత్రభవ్యనోబ్జపద్మనీమనోహరా. 172

క. అని తనుఁ బొగడినమనుమని, వినయమునకు మెచ్చి నలువ వేఁడుము వత్సా
నిను మెచ్చితి వరమిచ్చెద, ననివచ్చితి ననఁ బులస్త్యజాత్మజుఁ డనియెన్. 174

తే. లోకపతి వైననిన్ను నేలోకపాల,కత్వమును వైహామగర్భతఁ గన్ననిన్ను
బహుధనాధీశ్వరత్వంబుఁ బ్రార్థనంబు, సేయుచున్నాఁడఁ గట్టడ సేయుమయ్య
ఉ. కామితదాయి వైననినుఁ గన్గొనినంత ననంతలోకలో
కామితచింతితార్థము లయా రె లభింపవె యంచు వేఁడినఁ
దామరచూలి వల్కఁ ధననాథపదంబు దిగీశ్వరత్వముఁ
నే ముదమంది నీకె కరుణించితి దేవత లెల్ల మేలనన్. 175

క. ప్రాగపరదక్షిణములకు, నీగిరిరిపువరుణయముల సృజియించి యుద
గ్భాగమున కొకనిఁ దలఁపం, గాఁ గలిగితి నీవు మేము కౌతుక మొందన్. 176

ఉ. పాలితసత్యధర్మ మగుబ్రహ్మకులంబునఁ బుట్టినట్టినఁ
నాలవవానిఁ జేయఁ దగునా యనఁ బోకు దిగీశ్వరాళిలో
నాలవవాఁడ వై బహుధనస్థుఁడ వై మను మంచు మన్ననిఁ
లాలనసేసి ధాత యొకనవ్యవిమాన మొసంగి వెండియున్. 177

ఆ. పుష్పకాఖ్య మిది యపూర్వయానము దివ్య. పుష్పకాయమానపూజ్యమాన
మీవిమాన మెక్కి యెల్ల వేల్పులలోన, నీవి మాన కలరు మింక ననుచు. 178

కుబేరుండు దండ్రి యనుజ్ఞవలన లంకం జేరుట

మ. సవిశేషాదరభాష లాడి యజుఁడుఁ జన్నఁ ధనేశుండు వి
శ్రవుఁ జేరఁ జని మ్రొక్కి తండ్రి భవదాజ్ఞఁ బ్రహ్మ మెప్పించి యి
ష్టవరంబుల్ గొని వచ్చితిఁ తగునివాసం బాయజ్ఞ వేఁడ నై
తి విసూత్నస్థల మెయ్య డెందు నిలుతుఁ డెల్లంబుగాఁ దెల్పవే. 179

ఆ. ఈతిబాధ లేక యింతైనఁ బగవారి, చేతిబాధ లేక చెలువు గలుగు
నట్టిగీము వలయు నానతి యిమ్మన్నఁ, బట్టిమోముఁ జూచి పలికె గురుఁడు. 180

మ. కల దీదక్షిణవార్ధి మధ్యమున లంకానామదీవ్యత్పురం
బలఘు ప్రాక్తటినీవిటోత్క్రమణధుర్యావార్యహార్యశ్వర
థ్యలసత్ప్రాకృతరత్నరాగ్రసౌధగతపంకా లేపసంక్షాళనా
కలితాకాశతరంగిణీతరళరంగత్తుంగభంగాఢ్య మై. 181

సీ. కనకకుంభప్రభాకలన బాలార్కవిభ్రమముఁ జూపెడుగోపురములు గలుగ
భర్మభూమిధరంబు పలురూపులాయెనో యనిమించునర్మహర్మ్యములుగలుగ
హీరకాంతులచేతఁ దారకావళిఁ గేరులసమానలీలాచలములు గలుగ
నగరిందిరా దేవి నడుమఁ బూనినకాంచి కొమరు గాంచినవైఁడికోట గలుగ
తే. భూరివైడూర్యతోరణస్ఫురితవిపణి, మార్గములు గల్గ స్వర్గసామ్యముగ విశ్వ
కర్మ నిర్మించె నిర్మాణకౌశలమున, రాక్షసార్థంబు మున్నప్పురము కుమార. 182

క. ముందు ముకుందునిభయమున, నందు నిలువ వెఱచి దైత్యులందఱు సుతలం
బొందిరి నిర్భయపద మది, నెంది సుఖింపుమని తండ్రి సెలవిచ్చుటయున్. 183

సీ. ఉపవనీరమ మారుతోత్పతత్కుసుమరాజికైతవంబున నేస లిడఁగఁ
బ్రాకారలక్ష్మీవజ్రపుటా తళుకుచేఁ దనమేన మంచిగందంబుఁ బూయ
భర్మగోపురచరత్పారావతద్విజశ్రేణి పల్కులనె యాశీర్వదింప
జరామార్చిత్నరత్నసౌధశ్రీలు గడురక్తి కుంకుమ గాన్క నేయఁ

తే. గేళిభూభృత్పరంపరల్ కేతనాంశు, కాప్తిఁ బొవడ లూన ముక్తాశ్మధామ
లలితరుచిధూతచంద్రకలంకఁ లంక, రాజసమునఁ బ్రవేశించె రాజరాజు. 184

మ. ధనదుం డీగతి లంకఁ జేరి సురగంధర్వాప్సరస్సేవ్యుఁ డై
తనయాజ్ఞోన్నతి నైర్ఋతుల్ భయము జెందఁ దత్పురం బేలుచుఁ
జనయిత్రిఁ జనకుఁ గనుంగొనఁగ నిచ్చల్ పుష్పకారూఢుఁ డై
చనుచుఁ గ్రమ్మఱుచుఁ సుఖించె నతులైశ్వర్యం బవార్యంబుగన్. 185

తే. అని యదంభవచోనిగుంభనలఁ గుంభ, సంభవుండు పులస్త్యవంశక్రమంబు
గొంత దెలిపిన విని శ్రీరఘుప్రవీర,వర్యుఁ డిట్లను నాశ్చర్యధుర్య డగుచు 186

శా.ఓవింధ్యాచలగర్వనిర్హరణయాత్రోద్యోగ పూర్వంబు లం
కావాసంబు సురారినాథులనికాయ్యం బంచు మీ రానతిఁ
గావిన్నప్పటినుండి చిత్రరసశంకాసంకులం బయ్యె మ
ద్భావం బంతకు మున్న తాదృశబలుల్ గైతేయు లెవ్వారొకో. 187

ఉ. ఆదిఁ బులస్త్యవంశభవు లాసురముఖ్యు లనంగ వింటి నే
తాదృశరాక్షసాధికులు దానవు లంతకు మున్నె లంకలోఁ
బాదుక యుండు గం చిపుడు వల్కితి రీదశకంధరప్రహ
స్తాదులకంటె వీరవరు లైనసురారులు వార లెవ్వరో. 188

ఉ. వారికి వంశకర్త యగువారితెఱంగులు వారివేరులుఁ
వారిబలోన్నతుల్ పిదప వారు ముకుందున కొడి లంకకుఁ
జేరక పోవుటల్ జటిల శేఖర తెల్పుము విస్తరించి నీ
చారుసుధారసోపమవచఃకలనఁ జెవు లింపు సెందెడిన్. 189

ఉ. భానునిచే మహాతమముఁ బాయు తెఱంగున మాను మాద్యశా
జ్ఞానము మిమ్ముబోఁటిబుధచంద్రులచే నని జానకీబహిఃప్రాణము రామభూవిభుడు ప్రశ్న మొనర్ప దరస్మితంబుతోఁ
దా ననియెఁ దథావిధకథావిదుఁ డమ్మని సమ్మదంబునన్. 190

మ. రవివంశోత్తమ సంశయం బయినచోఁ బ్రశ్నంబు గావింప నే
ర్తువిన నేర్తువు సావధానముగ నిఁ స్తోత్రంబు సేయంగ మా
కు వశంబే పరమేష్ఠినుండియును రక్షోవంశ మాద్యంతముఁ
వివరింతుఁ వినుమం చగస్త్యుఁ డను బ్రావృట్కాలమేఘూర్భటిన్ 191

రాక్షసవంశోత్పత్తి క్రమము

మ. హరినాభీకుహరారవిందమకరందానంద నేందిందిరం
బు రహిత మించి విరించి యంచితతపస్సాన్నిధ్యత జగత్సృష్టివై
ఖరిఁ బ్రాపించి మహోజలంబు దొలుతఁ గల్పించి తద్రక్షణా
కరకాంక్షఁ సృజియించె సత్త్వముల సంకల్పం బనల్పంబుగన్. 192

శా. ఆస త్త్వంబులు క్షుత్తృడాతురత బ్రహ్మఁ జేరఁగా వచ్చి వి
శ్వాసంబుల్ గనుపింప నేమి యొనరింపఁ మమ్ముఁ బుట్టించి తీ
వోసామీ యిపు డేమి సేయుదుము నా సుత్రోశుఁడుఁ నవ్వుతో
మీసామర్థ్యముఁ జూత మిజ్జలము నెమ్మిఁ బ్రోవుఁడీ నావుడున్. 193

మ. జలసురక్షి యొనర్తు మంచుఁ జని యాసత్త్వావళుల్ క్షుత్తృడా
విలభావంబు సహింప కంబుహృతి గావింపంగ నుంకించి యం
చల బ్రహ్మఁ గని కొంచి కొన్ని యనె "జక్షామే" తిథాత్వర్థవా
క్కులనఁ నీళ్లి వసించుకొన్ని యనె "రక్షామే" తి వాగ్వైఖరిన్. 194

తే. అపుడు పరమేష్ఠి జక్షింతు మని పలికిన, జంతువులయక్షులగుచుఁ బ్రశస్తిఁజెందుఁ
డనియె రక్షింతు మనిపల్కినట్టివారి, రాక్షసులుగండనుచుఁ బల్కెరఘువరేణ్య.

హేతిప్రహేతుల వృత్తాంతము

ఆ. రామ యట్టి యక్షరాక్షసకోటిలో, నెంచఁ దగినవీరు లిద్ద ఱైరి
యెవ్వ రన లాయగ్ని హేతి బోలినహేతి, హస్తదీప్రహేతి యగుప్రహేతి.

క. ఖేటప్రతివీరులు మధు,కైటభనిభవిక్రమప్రకారులు పటుబా
హాటోపపేటు లాదిని, ఖాటులు హేతిప్రహేతు లద్భుతహేతుల్. 197

క. వారలయందుఁ బ్రహేతి యు,దారుఁడు కామాదిరిపువిదారుఁడు శ్రితమం
దారుఁడు గుణనందితబృం,దారం డనవేక్షితార్థదారం డయ్యెన్. 198

మ. భయదూరుం డలహేతి తాత వనుపఁ భార్యాకుమారస్పృహో
భయసంగాత్తకుఁ డౌటఁ గాలభగినిఁ భద్రేభకుంభస్తనిన్
భయ యన్దానిఁ బరిగ్రహించె దశదిగ్భాగస్ఫురన్మల్లికా
భయశగపాండురమౌక్తికవ్రతతి పై పై నేస గావింపఁగన్. 199

క. ఆశాతోదరి విద్యు,త్తేశుని సంధ్యాబ్దనికటదీపితవిద్యు
త్తేశునిఁ దేజశ్శోచి,ష్కేశునిఁ గనె హేతి ప్రీతి చెన్ను వహింపన్. 200

శా. విద్యుత్తేశుఁడు తోయగాంబుజముఖీవిఁ దాతృకీర్త్యున్నతిఁ
విద్యాభ్యాసివివేకముఁ వలె మహాజ్ఞానివై రాగ్యమ
ట్లు ద్యోగస్థునికల్మలీల హరయోగోద్భాసియాయుర్గతిఁ
ఖద్యోతద్యుతి వర్ధిఁ బొందెఁ బితృరక్షఁజేసి నానాఁటికిన్. 201

మ. నవవర్షాగమజృంభితాంబుదముచందాన మధుస్ఫూర్జితా
టవిలీలన బటుయూవనస్ఫురదవష్టంభంబున బుత్రకుం
డు విజృంభించినరీతి హేతి గని సుష్ఠుప్రీతిఁ బ్రాపించి వా
నివయోరూపనిరూఢికిఁ దగినకన్నెం గాంక్ష గావింపఁగన్. 202

సీ. కమనీయకమలకోశములతో సమము లై కులుకుగుబ్బ మెఱుంగుగుబ్బ లమర
నసమాననీలోత్పలసమానరుచు లొంది కలికిసోయగపువాల్గన్ను లలర
శ్రీనందనస్యందనానందనరథాంగపటిమ విస్తృతనితంబము రహింపఁ
గంజరాగము మీఱుసంజకెంజిగితీరు వహియించి కెమ్మోవి వన్నెమిగుల

తే. నిరులసరులను బెన్నెఱు లిరవుకొనఁగఁ, దారకస్ఫూర్తి గన నఖోదారకాంతి
సంధ్యవలె మించుసంధ్యాత్మజాలలామఁ, బ్రియకుమారునకాహేతి పెండ్లిసేసె.

శా. తత్కాలంబునఁ జారుగాత్రి యగుసంధ్యపుత్త్రిఁ బ్రాపించి వి
ద్యుత్కేశుండు శచీసమేతుఁ డగునింద్రు రోహిణీయుక్తుఁ డౌ
సత్కాంతుఁ గిరిజావిలోలుఁ డగుపశ్యత్కాలునిఁ బోలి య
త్యుత్కంఠోత్థరతిక్రియఁ మదనదేవోపాస్తి గావింపఁగన్. 204

ఉ. నీలపయోదయుక్తపల నీటున నాథునిఁ గూడి యొప్పునా
సాలకటంకటాయువతి స్వాతిగతాంబుదవృష్టి శుక్తియుఁ
బోలె నిజేశుతేజమున భూరితరంబుగ నంత గర్భముఁ
దాలిచి మందరాచలనితంబమునం దురుసాహసంబునన్. 205

మ. పరు లెవ్వారును గానకుండ నిజగర్భస్థార్భకుఁ దద్ధరా
ధరమధ్యంబున డించి వహ్నిజనితోదగ్రద్దర్భభారంబు ముఁ
శరముఁ జేర్చినగంగఁ బోలి సురతేచ్ఛాలోల యై జీవితే
శ్వరుఁ జేరఁ జనేఁ బాప మెంచరుగదా చానల్ రఘుగ్రామణీ. 206

శా. ఆసంధ్యాతనయావిసృష్టశిశు వాస్యాంతస్స్ఫురన్మిష్టియై
యాసన్నస్థితిభృద్గుహల్ బదులు ప్రేయఁ గాలజీమూతగ
ర్జాసామ్యధ్వని రోదనంబు ఘటియించఁ సాగె సింహాదినా
నాసత్త్వంబులు తద్ధ్వనిఁ బెదరి చెంతఁ జేర లే కేఁగఁగన్. 207

వ. అప్పుడు. 208

సీ. బలుకెంజడలతోడఁ దెలిగన్నెరులవన్నె గలక్రొన్నెలవతంసంబుతోడ
వలుఁదనూలముతోడ నలినబ్బినలమబ్బువెలిదొబ్బగరళభృక్కళముతోడ
గిబ్బతత్తడితోడ గిరిరాజు హరిరాజుఁ గరిరాజు నగుమేనికాంతితోడఁ
బునుకకించముతోడ ననతూపులనయేపు గన నోపుదొరబూదిమినకుతోడఁ

తే. బ్రమథతతితోడఁ బార్వతీప్రమదతోడఁ, గరిముఖాదికుమారవర్గంబుతోడ
శివుఁడు మంథానగిరితుంగశృంగవీథిఁ, జెలువుమీఱంగ స్వారివేంచేయునపుడు

సుకేశుం డనురాక్షసుని వృత్తాంతము

క. వాపోయెడుసంధ్యాతన,యాపత్న్యముదిక్కుఁ జూచె నభవుఁడు కారు
ణ్యాపారసుధాపూర, వ్యాపారకటాక్షవీక్షణాతిశయమునన్. 210

క. అంగజహరుఁ గని ప్రియ మెన,యంగ జగజ్జనని గిరిజ యనథా రహికా
డంగద యీపసిపాపని, యంగదఁ బాయంగఁజేయ నర్హం బనినన్. 211

మ. ప్రియురా లాడినమాట దాఁటక పురస్త్రీచిత్రకక్ష్యాళనా
క్షయదుర్ధర్షశరుండు శంభుఁడు దయాంచద్బుద్ధిఁ దద్బాలుఁ జూ
చి యమర్త్యత్వము మాతృసన్నిభవయశ్శ్రీసూర్తియుఁ విశ్వది
గ్జయతేజంబు నభశ్చరత్పురముఁ గల్గంగా వరం బిచ్చినన్. 212

శా. శ్రీగౌరిజలజాయతాక్షి పలలాశిశ్రేణికిం గూర్మి స
ద్యోగర్భాతిశయప్రసూతులును సద్యోయౌవనప్రాప్తి స
ద్యోగాఢప్రతిభాపరాక్రమజయోద్యోగంబు లిచ్చెఁ లస
ద్యోగారూఢమనఃప్రసన్నుఁ డగుకాంతుం డట్టు లౌఁ గాకనన్. 213

క. దేవికి వేడుక యవు నని, దేవరయును వరము లొసఁగ దేవరఁ గనుచుఁ
దేవియు సాటికి బేటికి, దీవింపఁగ దైత్యశిశువు తేజము నొందెన్. 214

చ. జనని సుఖంబె కోరి కని శైలతటంబునఁ బాఱ వైచి పో
యినశిశు వేడ వానికి యతీంద్రులకుఁ గనరానివేలుపుల్
గనఁబడి కోర నేరఁ డని గాఢవరంబు లొసంగు చేడ య
ద్దనుజునిపూర్వజన్మసుకృతం బెటువంటిదొ గాక రాఘువా. 215

ఉ. ధారుణిలో నరక్షితుఁడె దైవసురక్షితుఁ డందు రార్యు లౌ
వా రది యట్టులుండె రఘువంశసుధాంబుధిచంద్ర వింటివే
యారజనీచరార్భకుఁడు నంత సుకేశుఁ డనఁ బ్రసిద్ధుఁ డై
గౌరియు శంభుఁడున్ బనుపఁగా శివదత్తపురానువర్తి యై. 216

సీ. జలజాతరాగమండలపిచండిలమండలావిష్టుఁ డగుభాను ననుకరించి
తపనీయదివ్యరత్నవిమానసంచరిష్ణుత నిర్వహించుజిష్ణుని హసించి
బహుయోజనాయతప్రథమానరథమెక్కి చరియించుపూర్ణిమాచంద్రుఁ డెగడి
కనకాచలాంగసంగతపతంగవాహనుం డగువిష్ణువైఖరి నగి
తే. గగనబహుపాద్ధరారుహాగ్రము స్వకీయ పురమణీదీప్రవప్రగోపురవిభామ
తల్లికావల్లికాశ్రేణు లల్లికొన సు,కేశుఁ డలరారె నంబకేశుకరుణ. 217

క. ఆమనుజాశిస్తోమల, లామునికీర్తిప్రతాపలావణ్యంబుల్
గ్రామణి యనుగంధర్వ, గ్రామణి తలకించి కౌతుకం బలరారన్. 218

సీ. వేణికారుచిఁ గృష్ణవిభవంబు వహియించి ముఖకీప్తిఁ బూర్ణసోముని గ్రహించి
తనుకాంతిఁ గనకగర్భనిరూఢిఁ బ్రాపించి స్తనలీల గిరిజాతఘనతఁ గాంచి

వరనాభిగతి దేవవల్లభోన్నతి నొంది మధ్యకీతి ననంగమహిమఁ జెంది
కటితటస్ఫురణఁ జక్రహితాభ్యుదయ మాని నడలచే శిఖివాహనటన మూని
తే. సారభంబున సుమనఃప్రసక్తి మీఱి, యఖిలమనోగుణంబుల నతిశయించు
దేవవతి యనుతనకన్యఁ దెచ్చి యిచ్చె, నలసుకేశాఖ్యునకు భానుకులవరేణ్య.

సుకేశుఁడు దేవవతిని వరించి మాల్యవదాదులం గనుట

శా.రక్షో రాజ్యరమావధూటి యనఁగా రంజిల్లునప్పద్మ ప
త్త్రాక్షిఁ బెండిలి యై సుకేశుఁ డధనుం డర్థంబుఁ బ్రాపించిన
ట్లక్షీణస్పృహ మించె నద్దివిజకన్యారత్నముఁ నిర్జరా
ధ్యక్షుఁ జెందుపులోమజఁ దెగడె దివ్యద్భోగభాగ్యోన్నతిఁ. 220

చ. కరియుఁ గరేణువుఁ బెనగుకైవడి నిచ్చలు హెచ్చుమచ్చికల్
దొరసి సుఖించువారలకుఁ దోడనె పుట్టిరి పావకత్రయ
స్ఫురణఁ త్రిలోకసంగతిఁ త్రిపూరుషమంత్రగతిఁ త్రినేత్రవై
ఖరిఁ త్రిగుణంబులుఁబలెఁ త్రికాలములట్టుల మువ్వు రాత్మజుల్. 221

మాల్యవదాదిరాక్షసులచరిత్రము

మ. వియదంభోమయదున్నతిఁ వెలయునవ్వీరత్రయిఁ సద్వీరా
జియశోనిర్మలమాల్యవంతుఁ డన మించెఁ మాల్యవంతుండు ద్వి
ట్సుచయ సంపత్కుసుమాలి నాఁ దదనుజాంచత్ఖ్యాతిఁ గాంచెఁ సుమా
లియుఁ దేజోవిజితాంశుమాలి యయి పొల్చెఁ మాలి తద్భ్రాతృతన్. 222

శా.ఆరక్షస్త్రితయం బుపేక్షితమహావ్యాధిత్రయంబుబ్బలెఁ
దారుణ్యంబు వహించి తండ్రికరణిఁ దా నెంతయుఁ దేవతా
కారుణ్యంబులఁ గామితంబులు గనంగా నెంచి యంచత్తపఃప్ర
ారంభంబు వహించి కాంచనగిరి ప్రత్యంతశైలస్థ మై. 223

శా.కీలాలం బని నీరు గ్రోలురహి స్రుక్కించెఁ బలాశంబు లం
చాలోకించుట మానెఁ బర్ణముల మధ్వాఖ్యఁ బ్రవర్తింపఁగాఁ
జాలించెఁ విరిదేనె చాయ దొరయఁ జన్నఁ రవిద్రోహదు
శ్శీలంబౌ నని రాక్షసత్రయి విసర్జించెఁ దరుచ్ఛాయయుఁ. 224

మ. అతిలోకం బగుతాల్మితోఁ దపము లిట్లారాక్షసుల్ సల్పఁగా
యతిలోకం బరుదంది నంతటఁ దదీయప్రాంచితాచారసూ
నృతసంభావ్యమహాతపోజనితవహ్నిజ్వాలికామాలికా
హతి ముల్లోకములుఁ దపింపఁ గని భాషాధీశుఁ డుద్భ్రాంతుఁ డై. 225

మాల్యవదాదులకుఁ బ్రత్యక్షమై బ్రహ్మ వరంబు లొసఁగుట

సీ. పలలభోజనతపోనలమువేఁడిమి నంచతేజి బంగరుతెక్క తేజరిల్ల
దోషాచరతపోగ్ని ధూమాళి భారతీధవలాక్షికొప్పుపూదండ లాన

దనుజత్రయీతపోదమునస్నఫలింగములో మహానీయముకుటాగ్రమణులనోరయ
దైత్యమూర్ధన్యమూర్ధజతపశ్శిఖశిఖాచయముచే సావిత్రి మెయి సెమర్ప

తే. నుగ్రనిష్ఠాగరిష్ఠు లై యుగ్రమహిమ, నుగ్రతపమును గావించుచున్న రాక్ష
సాగ్రణులచెంత కరుదెంచి యట్టికాంచి, వెఱఁగుమించి విరించి దీవించి యనియె.

ఉ. ఇంకఁ బ్రయాస మొంద వలదే మిము మెచ్చితిఁ గోర్కి లిచ్చెదఁ
శంకఁ దొఱంగి లెం డసురశంకరులార యటంచు భారతీ
పంకజలోచనాకచవిభాసుర కేసర వాసనాగ తా
హంకరణాళిఝుంకరణహారిమృదూక్తుల నానతిచ్చినన్. 227

మ. అమృతాంభోధితరంగఘుంఘుమరవోదగ్రత్నదూక్తి గత
శ్రము లై కన్నులు విచ్చి రాక్షసులు సాక్షాత్కార మైయున్నబ్ర
హ్మాముఖాంభోజముఁ జూచి లేచి భయకంపావాప్తి సాష్టాంగదం
డము లర్పించి నుతించి రిట్లని లలాటన్యస్తహస్తాబ్జు లై, 228

మ. పురుషుం డంచుఁ బరేశ్వరుం డనుచు వేల్పుంబెద్ద యంచుఁ మహే
శ్వరుఁ డంచుం బరమాత్ముఁ డంచు శ్రుతిశాస్త్రజ్ఞానపారీణు లే
ర్పఱుపం జాలక పెక్కు భేదముల నేభవ్యాత్ము నూహింతు రా
పరమేశుఁ నినుఁ గొల్తు మేను శుభముల్ ప్రాపింప నశ్రాంతమున్. 229

శా. ఆశాస్యంబులు నీవలెఁ నతుల కీయఁ జాలు జేజే గలాఁ
డే శశ్వత్కృప మాయెడఁ నిలిపి తండ్రీ ప్రోచెదేనిఁ సమ
స్తాశాధీశజయప్రతాపములు దీర్ఘాయుస్సదారోగ్యవి
ద్యాశాలిప్రతిభల్ పరస్పరహితత్వంబుఁ బ్రసాదింపవే. 230

క. ప్రభవిష్ణుల మై యెందును, నభివృద్ధి వహింతు మనుచుఁ బ్రార్థించినఁ బ
ద్మభవుం డాదరమున న,య్యభిమతము లొసంగి చనియె నాత్మీయులతోన్. 231

వ. అంత. 232

మాల్యవదాదులు లోకంబుల బాధించుట

శా. భాషానాథవరప్రదానవిలసద్బాహాబలాటోపు లై
దోషాటాధిపతుల్ మదాంధత సుధాంధోముఖ్యులఁ గెల్చి త
ద్దోషారత్నములఁ గ్రహించి మునులఁ దూలించి సాధ్యాదులఁ
రోషాగ్నిఁ దపియింపఁ జేసి సురవైరుల్ మెచ్చ వర్తించినన్. 233

సీ. పట్టు గానక బయల్ వట్టి రాదిత్యులు ఖచరులత్రోవలు గట్టువడియె
దీను లై గరుడులు దెస సెడి పాఱిరి తుషితులు బడలికతోఁ దిరిగిరి
వసువులు వేదలవలె గాసిఁ జెందిరి గమిఁ బాసి రుద్రులు గాడుపడిరి
యడ్డగింపులకు లోనైరి మరుత్తులు చేరిరి గిరిగుహల్ సిద్ధవర్యు

తే. లోడి గంధర్వ లూడనిఁబాడి రచ్చ,రలకుఁ జెఱు లుప్పతిలె మహారాజికులకుఁ
గలిగెఁ దలగంప దింపనివలసపాటు, రాక్షసులు నేయురాయిడి రఘువరేణ్య 234

క. నిరయగతు లైనప్రాణుల, కరణిఁ రక్షకుని నొకనిఁ గనక సుకేశా
సురసుతబాధితభువనాం, తరగతు లాపవలఁ బడిరి తత్కాలమునన్. 235

శా. ఆరాత్రించర శేఖరుల్ ముగురు ని ట్లాదిత్యహృద్భీకర
నైర్వారస్ఫారవిహారులై తమకు భూస్వ్గంబులీలఁ మనో
హారం బౌనగరం బొనర్చుటకుఁ గా నర్థించి శిల్పప్రభా
ధౌరేయుం డగువిశ్వకర్మ దలఁపఁ దద్ధన్యుఁ డే తెంచినఁ. 236

ఉ. మాల్యవదాదు లి ట్లని రమర్త్యులకల్మియు బల్మి కీర్తిబా
హుళ్య మెఱింగి వారికి యథోచితగేహము లీ వొనర్పఁ బ్రా
బల్యముఁ జెందె నీచతురభావము దిక్కుల నోయి శిల్పకౌ
శల్యవిధాన మాకు నిఁక సద్గృహముల్ రచియింపఁగాఁ దగున్. 237

మ. హినవత్పర్వతమౌళిమీఁద నయినఁ హేమాద్రిపై నైన మం
థమహీధ్రాగ్రణిమీఁద నైనఁ గలధౌతక్షోణిభృచ్ఛృంగతుం
గమణీగోపురసౌధయూథములు గల్గఁ మాకు నిర్మింపు గే
హము లంచుఁ వచియింప నయ్యమరశిల్పాచార్యవర్యుం డనున్. 237

విశ్వకర్మవలన నెఱింగి మాల్యవదాదులు లంకఁజేరుట

ఉ. దక్షిణవారిరాశితటధారుణి భాసుర మౌఁ ద్రికూటనా
మక్షితిభృద్వరేణ్య మసమానమణీమయసానుసంపదఁ
దక్షిణదిక్త్రికూట మనఁ దద్గిరిశృంగమునం దొనర్చితిఁ
రాక్షసులార ము న్నొకపురం బసురేంద్రునియాజ్ఞ పెంపునన్. 239

వ. అదియును షష్టియోజనవిస్తీర్ణంబును శతయోజనాయతంబును వినిర్మలముక్తా
ఫలనిర్మితనర్మహర్మ్యచ్ఛవిచ్ఛటాధవళితహరిదశ్వహరిత్తురంగంబును నుత్తుంగగోపు
రోపరిద్వారాంతరస్థాపితకాంచన పాంచాలికాబాలికాస్తనాంతరక్షౌమపటోత్తరీ
యాయితవియత్తటినీతరంగంబును వాసవకృతత్రాసనిరాసార్థవనరాశి సమా
నీత కలధౌత గిరిపోతతులితలలితమణిమయ క్రీడాచలవిరాజమానంబును నిజ
వైభవాధఃకృతసమగ్రసౌభాగ్య లక్ష్మీప్రార్థనానిమిత్తసమాగత భోగవతీపుర
వ్యంజకపరిఖాయితాంభోధిగతాత్మప్రతిబింబంబును శతకోటి శివాలయనీల
ప్రాకారజాలప్రభాభిధముథాభ్రమర సముదయారుణ కమలాయిత కమలహిత
మండలంబును నాయికోచిత మరకత మణిమయ ఘుననివసనకనకవసనగగనలక్ష్మీ
ప్రకల్పితపుష్పోపహారాయితతారాప్రతానంబును వనపవనచలితలతాప్రతాన
పతత్ప్రసూనపరిమళమిళితపరాగవాసితాజాండకరండంబును సమస్తవస్తువిశేషం
బులకు జన్మనివాసంబును నఖిల విభవలక్ష్మీవిలాసంబులకు వీడుపట్టును నై
కనుపట్టునట్టుగా గంగాదిశకునదుష్ప్రేక్షంబును టంకాగ్రవిచ్ఛిన్నచతురిశా

వకాశంబును నగుత్రికూటశిఖరిశిఖరప్రదేశంబున స్వర్గలోకవస్వౌకసారాది దిక్పాలపురంబులు నిర్మించి యాతితేతినశిల్పనైపుణ్యము మెఱసి నిర్మించిన యాలంకాపురంబు మాకాఁపురంబునకుఁ దగు నందు నిలువుం డని వెండియు విశ్వకర్మ వారలం గనుంగొని. 240

శా. లంకాదుర్గముఁ జేరి శాత్రవులకుఁ లక్ష్యింపఁగా రాకని
శ్శంకఖ్యాతిఁ గనం గలా రని గణించఁ శిల్పసమ్రాట్సుతా
సంకాశోక్తుల నుత్సహించి బహుచక్ష్మేణితో దోర్బలా
హంకారంబునఁ జేరి రప్పురి నిశాటాధ్యక్షు లొక్కుమ్మడిన్. 241

మాల్యవదాదులు వివాహ మై పుత్త్రులం గాంచుట

శా. ఆలేఖద్విషదగ్రగణ్యలభుజాహంకారతేజోవయ
శ్శ్రీ లెల్లం దిలకించి నర్మద యనం జెల్వొందుగంధర్వ సు
శ్రీలావణ్యగుణాభిజాత్యముల హ్రీశ్రీకీర్తులఁ బోల్పఁ నౌ
స్త్రీలఁ మువ్వుర నిచ్చె నాత్మసుతలఁ జ్యేష్ఠానుపూర్వంబుగన్. 242

తే. నర్మద వల్లిప్రహసితమహోర్మికలిత, నర్మద సుపర్వసతి యయ్యె దుర్మదులకు
నసురులకు నెట్లొసంగెఁ గన్యకల ననకు, కలిమిగుణ మట్టి దిక్పాలకులవరేణ్య.

చ. మరుఁడు త్రిలోకమోహకరమాత్ర నిగుంభితమార్గణత్రయిఁ
దరుణులు గా నొనర్చి భువనత్రయభీకరరాక్షసత్రయిఁ
మరులున ముంప నంపెనొ యునఁ దగునజ్జవరాంద్ర మువ్వురఁ
బరిణయ మై యమర్త్యలక్రమంబున వారు సుఖించి రంతయున్. 244

వ. అంత. 245

క. సుందరి యనునిజసుందరి,యందుఁ గనియె మాల్యవంతుఁ డాత్మజ నొకతెఁ
నందనుల నేడుగుర విను, మందఱనామములు దశరథాత్మజతిలకా. 247

మాల్యవదాదులకు వజ్రముష్ట్యాదిరాక్షసులు పుట్టుట

మ. అనిశక్రోధుఁడు వజ్రముష్టియు విరూపాక్షుఖ్యుఁడున్ దుర్ముఖుం
డును సుప్తఘ్నుఁడు యజ్ఞకోపుఁ డనువాఁడుఁ మత్తుఁ డున్మత్తకుం
డనలానామకుమారియుఁ బొడమినఁ హర్షించె నమ్మాల్యవ
న్నసుజాశీంద్రుఁడు పుత్త్రవంతుఁడును సంపన్నుండు నై రాఘవా. 246

క. కేతుమతి దృఙ్మిషాంగజ, కేతుమతి సుమాలిసతి శుకీవాణి తనూ
జాతలఁ దనుజాతులఁ గనె, సీతాధిప వారిపేళ్లు సెప్పెద వినుమా. 248

వ. సుప్రహస్తుం డనఁ దగుప్రహస్తుండును రణస్థలాకంపనుం డగునకంపనుండును సురవికటుం డగువికటుండును విధ్వస్తశత్రురథన్యస్తశకటీముఖుం డగుశకటీ ముఖుండునుఁ బరుషరుషానలధూమ్రాక్షుం డగుధూమ్రాక్షుండును నుద్దండ భుజాదండుం డగుదండుండునుఁ జతురంగబలాక్రాంతసుపార్శ్వుం డనఁ దగు

సుపార్శ్వుండును నశనిసంహ్రాది యగుసంహ్రాదియుఁ దనుప్రభాప్రహసితోద్దీప్ర
ఘనుం డగుప్రఘనుండును మాగధీభూతసుస్తవనశ్రవణసముదాసకర్ణం డగు
భాసకర్ణుండునుఁ బుట్టి దిట్టతనంబుఁ జేపట్టి రట్టిరట్టడివీరులకుఁ దోఁబుట్టువు
లై బాలయుఁ బుష్పోత్కటయుఁ గైకసియుఁ గుంభినసయు ననఁ దగు
కన్నెలు చెన్నువహించి రంత. 249

మ. వసుదావోపశమాంబుదప్రతిమదీవ్యద్ధాత్రుఁ డమ్లాలియుఁ
వసుదారిద్ర్యయుతుండు పెన్నిధులఁ జెందఁ గోరుచందంబునఁ
వసుదాభామినిఁ గూడి శౌర్యనిధులఁ వాంఛించి విద్విడ్విభా
వసుదాయాదులఁ గాంచెఁ బుత్రులఁ జతుర్వారాశిసంకాశులన్. 250

క. సరసుం డనలుఁడు ననిలుఁడు, హరుఁడుఁ సంపాతి యనఁగ నల్లనలుపురుఁ
బురుషార్థంబులవలె నొ,ప్పిరి రాఘవ వారెకద విభీషణమంత్రుల్. 251

మ. ఇటు లమ్లాల్యవదాదు లాత్మజులతోఁ నింద్రాదిదిక్పాలకో
త్కటసంపద్గరిమంబుతోఁ ద్రిభువనత్రాసప్రదోద్యద్భటో
ద్భటథాటీఘటితార్భటీపటిమతోఁ దా రందఱుఁ గూడి ము
న్నటిలీలఁ గరుడోరగామరమునీంద్రశ్రేణి బాధింపఁగన్. 252

సురలు మునులు శివునిపాలి కరిగి యసురులు బరిమార్ప వేఁడుట

ఉ. వారియుపద్రవంబున నివారితవైభవు లై సమస్తబృం
దారకులుఁ వసింపఁ దగుతా వీక నెయ్యది యేది త్రోవ యె
వ్వారికి విన్నవింపుదము వైరులరా పని చింతఁ జేసి యి
బ్బారి పురాపహారి యెడఁబాపఁ గలాఁ డని నిశ్చితాత్ము లై. 253

తే. శ్వేతరుచిభూతిఁ దగి భవ్యశృంగకలనఁ, దనరి గజముఖసంయుక్తిఁ గని యనంత
పాదకటకాప్తి నెంతయు బాగు మీఱి, శివునివలె నున్నకైలాసశిఖరిఁ జేరి. 254

సీ. అహిరాజభూషణుం డైనయావేల్పు మాయహిభయం బేరితి నడఁచు ననక
యెపుడుఁ గుత్తుక విషం బిడుకొని మాటాడు నితనిమాటలు నమ్ము టెట్టు లనక
తనవారితనముతోఁ గనుఁ బుణ్యజనుల నీయన పుణ్యజనవైరి యౌనె యనక
త్ర్యంబకుం డితఁ డనేకాంబకుల్ దేవతారిపు లెట్టు వారి నిర్జించు ననక

తే. యల సుకేశకుమారసంహారమునకు
నెట్టు లొడఁబడు నితఁ డన కింద్రముఖ్యు
లటుల యూపన్న లై భద్రపటముసీడ
నిండుకొలు వున్న పార్వతీనేతఁ గనిరి. 255

క. కనివినయముభయమును బెనఁ,గొనఁ గరములు మొగిచి శివునకును బహుసాష్టాం
గనమస్కృతు లొనరిచి యి,ట్లని పొగడిరి మునులఁగూడి యమరేంద్రముఖుల్.

మత్తేభగర్భితసీసము—

అభవ కందర్పమదాప హానలదృశా పద్మారికోటిప్రభా జోహారు

సుకవిసంస్తుత్య రజోగుణేతరమతీగౌరీవధూనాయకా జోహారు
ప్రభవకుంభీంద్రవిభంజనక్రమహరిబ్రహ్మాదిదేవాధిపా జోహారు
త్రిభువనాధీశ్వర దేవసంయమిమనఃపూజావిధేయాత్మకా జోహారు
తే. చంద్రశకలశిరోవతంసక జోహారు, సురధరాధరకోదండధర జోహారు
శరధికన్యామనోహరశర జోహారు, ప్రణతరక్షావిచక్షణేక్షణ జోహారు. 257

చ. రతిపతివైరి శంకర పరాకు సుకేశసురారినందన
త్రితయముచేతిబాధ నతిదీనుల మైగతిమాలి లోకసం
తతులకు దిక్కు నీ వగుటఁ దావకపాదము లాశ్రయింప వ
చ్చితిమి దయాప్రసక్తి మముఁ జేకొని విన్నప మాదరింపవే. 258

ఉ. కాలిచి రాశ్రమావళులఁ గార్ముకముక్తశరాగ్నికీలలం
బ్రేలిచి రెల్లదేవతల భీరులఁ జేసిరి సిద్ధముఖ్యులం
దాలిచి రుగ్రరూపములు దైవగృహాంతరగోపురాదులక్
గూలిచి రేమి దెల్పెదము క్రూరసురారులచెయ్వులీశ్వరా. 259

సీ. పద్మాసనస్థులై ప్రణవంబు నొడువుచు ముక్కుఁ బట్టుఁగఁ బాసె మునివరులకు
నేపట్లనైన స్వాహాపూర్వముగ హవ్య మగ్ని వేల్వఁగఁ బాసె యజ్వాలకును
హవిరన్న కాంక్షి నేసవనకర్తగృహంబు దేటి చూడఁగఁ బాసె దేవతలకు
గుహలలో నొంటిగాఁ గూర్చుండి నీపాదచింత సేయఁగఁ బాసె సిద్ధులకును
జే. జేరి గురుకులవాసంబుఁ జేసి శ్రుతులఁ, జదువుకొనఁ బాసె నీబ్రహ్మచారులకును
భార్వతీనాథ మాల్యవత్పర్వముఖదైత్య, శేఖరులు సేయునాజ్ఞావిశేషమునను.

ఉ. ఏమె యజాచ్యుతేశ్వరుల మేమె దినేశహుతాశనక్షపా
కాముల మేమె యింద్రయమకంధివరేణ్యుల మంచు భీమసం
గ్రామకుతూహలంబున జగత్త్రయముఁ బడలించురాక్షస
గ్రామణులఁ హరించి మముఁ గావఁగదే శివ యంచు మ్రొక్కినన్. 261

శా. ఆముక్కంటి దరస్మితంబున సుపర్వాధీశులఁ జూచి మీ
తో మోమోటము లేక తెల్పెద నవధ్యుల్ రాక్షసుల్ వారలఁ
నే మర్దింపఁగ నోప వారి గెడపఁ నేర్చుఁ ముకుందుండు మీ
రీమంత్రం బెద నమ్మి శౌరిఁ గనఁ బొం డిష్టార్థముల్ నేకుఱున్. 262

క. దితిజాహితుచేఁ దక్కఁగఁ, నితరులచేఁ జెడరు వార లిది నిజ మని య
య్యతనుహరుం డాడిన నా, శ్రితహిత మొనరింప మీకె చెల్లు నంటచున్. 263

ఇంద్రాదులు విష్ణునియొద్దకుఁ బోవుట

శా. ఆకైలాసనివాసు వీడుకొని కార్యైకాతురత్వంబునఁ
బాకాద్యాదులు వోయి బాడబశిఖిప్రజ్వాలికాసంగతిఁ

వైకిఁ బొంగుచు ఫేనమాలికలతో బల్ప్రోతయుఁ గన్నట్టి
రాకూపారముఁ జేరి తజ్జలధిమధ్యద్వీపదేశంబునన్ 264

సీ. కడలిరాయఁడు మిన్న గలమిన్న గనిడాఁప ఘటియించుబంగారుకణఁజ మనఁగ
జలధిమధ్యమునందు జనియించినసహస్రపత్రశోభితహైమపద్మ మనఁగఁ
దెలిదీవిపుడమిమధ్దులగుమ్మ నిజవలగ్నమునఁ బూనుసువర్ణఘంట యనఁగఁ
బాథోధిసుతవీడుపట్టుచొక్కపుగుడారంపుహొంబట్టు సరాతి యనఁగ

తే. నలుపు మీఱినవైకుంఠనగరిపసిడి
కోటఁ బొడగాంచి ప్రొక్కుచు గోపురంబు
దటియుఁ జొచ్చి మహోన్నతగరుడకేతు
రాజి నలరారుహరిహజారంబుఁ జేరి. 265

చ. తెలిమగరాతికంబములఁ దీఱినబంగరుకీలుబొమ్మగుం
పులకు మెఱుంగుఁగొప్పసొలపుల్ మొలపించెడుకప్పురాలలో
పలఁ గలకల్వచప్పరపువన్నెలఁ జెన్నగునొక్కమేడలో
నలరుచు నేకతంబ కొలు వైనహరిఁ విని రాదిశాధిపుల్. 266

క. విని సమయ మౌనొ కాదో, యని యించుక నిలిచి యచట నవసరపుఁజెలిఁ
గని స్వామికి మాయాగతి, వినిపింపం దగు నటంచు వేఁడిన నదియున్. 267

సీ. తిలకంబు దిద్ది దిద్దితిఁ జూడు మనురమాసుదతిచెక్కుల నీడఁ జూచువాని
మొనపంటమడుపువేఁడినీళ్ల యొసఁగనందుచుఁ జుఱుక్కని మోవినొక్కువానిఁ
దనచిన్నెలకును జక్కని మొగం బటు వెట్టుకొనినభూసతి వేఁడుకొనెడువాని
వారియింతులకు ముఁ వాదు తానె ఘటించి నలిరేఁగి పోరాడ నవ్వువాని

తే. నిచ్చఁ బరిపూర్ణకాముఁ డై హెచ్చువాని
నచ్యుతునిఁ గాంచి ప్రొక్కి యింద్రాదిసురలు
దేవ యరుదెంచినా రంచుఁ దెలిపినంత
శీఘ్రమునఁ దోడితెమ్మని సెల వొసంగె. 268

క. ఆవిశ్వంభరు ననుమతి, దౌవాంకు లెఱిఁగి పనుపఁ దత్పరమతు లై
దేవతలు సన్నిధికిఁ జని, సేవించిరి శుక్రశిష్యజిష్ణుఁ విష్ణున్. 269

వ. ఈచందంబున శంఖచక్రగదాశార్ఙ్గసంధకధరుండును భక్తజనానందకరుండును నగు
నద్దయాకరునకు నభివందనంబు లొనర్చి బృందారకు లిట్లని యభినందించిరి. 270

దేవతలు మాల్యవదాదిరాక్షసోపద్రవమును విష్ణుదేవునకు విన్నవించుట

సీ. దండంబు శార్ఙ్గకోదండో గ్రకాండప్రకాండఖండితదైత్యకాండ నీకు
జోహారు మదగజద్రోహగ్రహావహ గ్రాహచ్ఛిదాహవోత్సాహ నీకు
వందనం బరవిందమందిరామందిరత్సుందరోరస్థలాళింద నీకు
జేజే హరాజాదిరాజీవపూజాసమాజోచితారఘ్రిపంకేజ నీకు

తే. బహునమస్కారములు చక్రపాణి నీకు, నైకసాష్టాంగములు జగన్నాథ నీకుఁ
బ్రణతిశతములు సురసార్వభౌమ నీ క, నంతసేవాంజలులు సదానంద నీకు. 271

ఉ. దానవవీరవైరి యవధారు సుకేశతనూభవుల్ మహో
గ్రానలదీప్తవిగ్రహు లుదగ్రులు ముప్వురుఁ గూడి లోకసం
తానము గాసిచేసెవరు తద్వ్యథ లోరువ లేక మిక్కిలిఁ
దీనతఁ జెంది యిం దరుగుదెంచితి మాపదఁ బాపవే కృపన్. 272

సీ. ఖపురభేదియు నంతకచ్ఛేది యన మించుహారుభుజావైభవం బనఁగ నెంత
దరముతో జడవృత్తిఁ దాల్చి యరూపుఁ డౌ శార్జ్గకోదండునిసత్త్వ మెంత
చోరుచే నపహృతశ్రుతి యై యజాఖ్య కాస్పద మైనవేల్పురాజస మ దెంత
పాకావహ్నితియు జంభవిఘాత మొనరించి యలరువృద్ధశ్రేవుబలిమి యెంత
తే. యితరసుమనోగణములయహీనసమర, కర్కశత్వ మి దెంతని గణుతిసేయ
రసురముఖ్యులు తామె బ్రహ్మాదిదేవ, వరుల నందఱి మించినవార మనుచు. 273

సీ. తగ ధనుర్గుణ మీవు లెగ నిండఁ దీసిన దివిజారివరుల కాయువులు నిండు
బలురయంబున నీవు బాణముల్ వఱపిన విమతసైనికులప్రాణములు వఱచుఁ
గడిమిమై నీవు చక్రముఁ గేల నంటిన రాక్షసగుప్తచక్రము గలంగు
నలిరేఁగి పాంచజన్యము నీవు పూరింప నహితజన్యములు జన్యములు మాను
తే. గరుడవాహన మెక్కి లోకములు వొగడ, నందకము బూని కలనికి నడచితేనిఁ
గొంచ కెవ్వాఁడు నిన్నెదిరించువాఁడు, తామసము సేయ నేల రావే ముకుంద.

విష్ణువు సురల కభయం బొసంగుట

వ. అని యాపన్న లయి విన్నవించినవేల్పుమన్నెదొరలయెడం బ్రసన్నుం డయి
వెన్నుం డి ట్లని యానతిచ్చె 275

చ. ఎఱుఁగుదు ముక సుకేశుఁడు మహేశకృపక విభవాభిరాముఁ డౌ
నెఱుఁగుదు వానిపుత్త్రకు లహీనవరంబులు బ్రహ్మ యీయఁగా
మెఱసి జగత్త్రయంబునకు మీకును బాధకు లౌట సర్వ మే
నెఱుఁగుదు వేల్పులార వెత నింకకుఁ డింక జయింతు వారలన్. 276

శా. పూర్వాదిత్యమహావిలాసము లయంబుక్ జెంద నస్తాద్రిను
ర్వీర్వీటంకృతిగర్జ హెచ్చు సుమనోవ్లూనిత్వముల్ మాన మ
ద్దుర్వారాశుగవృష్టి ముంచి యిఁక దద్దుష్టోద్యమగ్రీష్మత
ప్తోర్వీతాపముఁ బాపు నేఁగుఁ డన వా రుత్సాహముం బొందుచున్. 277

తే. ఇందిరానాథవదనారవిందగళద, మందమధురవచోమకరందబిందు
బృందతుందిలసుమనోమిళిందు లై పు, రందరాదులు సెందిరి ముందిరముల. 278

క. అని కుంభజుఁ డెఱిఁగించిన, విని రాఘవుఁ డవల నెట్టివృత్తి మెలఁగి ర
ద్దనుజులు హరి వారలతో, ననియెటువలెఁజేసెఁ దెల్పుఁ డని యుడుగుటయున్.

ఆశ్వాసాంతము

శా. హేలాగోపితగోపికాంశుక శుకప్రేక్షాపయోధిస్ఫుర
త్రా్వలేయాంశుయశోధురంధర ధరప్రత్యర్థిముక్తాంబుదా
భీలప్రస్తరవర్ష వారణ రణస్ఫీతామృతాంధోద్విష
జ్జాలవ్యాళభిదాఖగోత్తమ తమస్సంఛేదితేజోనిధీ. 280

క. యతికువలయహిమకర కర, భృతనందకచక్రచక్ర హితఘృణిమణిభా
సితవత్స వత్సదనుజా, యతమారుతభుజగ జగదుదంచితనియతీ. 281

భుజంగప్రయాతము.—

నిశాంతస్ఫురత్పాండునీరేజనేత్రా, నిశాంతజ్జగద్వందనీయాబ్జమిత్రా
యశోదానదాక్షిణ్యహారిత్వధుర్యా, యశోదామనోరంజకాశ్చర్యచర్యా. 282

గద్యము. ఇది శ్రీమదనగోపాల కృపాలలితకటాక్షవీక్షాసమాసాదితచతుర్విధాన వద్య కవిత్వవిద్యావధానాధునాతన భోజరాజ సకలవిద్వజ్జనాభివర్ణితోదీర వితీర్ణవైభవాధఃకృతరాజరాజ రాజయోగసామ్రాజ్య లక్ష్మీవిలాస ధురంధర ధరాధిప సభాంతర స్తవనీయ నయకళాయుగంధరబంధురమనీషావిశేషమంథాన వసుంధరాధర శోభితాగణిత గణితశాస్త్రరత్నాకర వినయాదికగుణరత్నాకర కంకంటివంశపయఃపారావార పరిపూర్ణసుధాకరాప్పయామాత్య సంక్రందన నందన విజ్ఞానవిభవ విజితసనందన విష్ణుమాయావిలాసాభిధాన యజ్ఞగాన నిర్మాణప్రవీణతానిధాన పాపరాజప్రధాన ప్రణీతం బైన శ్రీమదుత్తరరామా యణం బనుమహాకావ్యంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు

శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః.

శ్రీమదుత్తరరామాయణము

ద్వితీయాశ్వాసము



రాధామధురసుధా
ధారాధరలోల కామితప్రదశీలా
శారీరశ్రీజితనవ
ధారాధరజాల శ్రీమదనగోపాలా. 1

తే. అవధరింపుము కుంభసంభవమహర్షి, చంద్రుఁ డిట్లను శ్రీరామచంద్రుఁ జూచి
జానకీనాథ సుర లిట్లు శార్ఙ్గిచేత, నభయదానంబుఁ గొని వేడ్క నరిగి రంత. 2

మూల్యవంతుఁడు విష్ణుప్రభావమును దమ్ములకుఁ దెల్పుట

శా. ఆవృత్తాంతము వేగరుల్ దెలుపఁగా నాలించి యమ్మూల్యవ
ద్దేవద్వేషి నిజానుజద్వయము నెంతేఁ గూర్మి రప్పించి మం
త్రావాసంబున నుండి యిట్లనియె నేకాంతంబుగా శేముషీ
ప్రావీణ్యంబును గార్యతత్పరత సౌభాగ్యత్రంబుఁ గాన్పింపఁగన్. 3

ఉ. వింటిరె తమ్ములార యొకవింత వినంబడె మొన్న నేమొ ము
క్కంటిఁ గనంగ నెల్ల తెఱగంటివొరల్ మును లేఁగి మ్రొక్కి మీ
బంటుల మమ్ము నొంచెదరు బాధలఁ బెట్టి సుకేశపుత్త్ర ల
క్కంటకులన్ వధించి మముఁ గావఁ గదే శివ యంచు వేఁడినన్. 4

చ. కరచలనంబు మస్తకవికంపనముం గనిపింప వారితో
హరుఁ డపు డానతిచ్చెనఁట యాయసురేంద్రులు మా కజయ్యు లా
హరి యగునే జయించుఁ జనుఁ డాయనయొద్ద కటంచు నట్లు సు
స్థిరమతి వార లేఁగి రట శీఘ్రముగా నసురారియొద్దకున్. 5

చ. హరునకుఁ దెల్పినట్ల మనయాగడముల్ హరితోడఁ దెల్ప నా
హరి వెత లేల శాత్రవచయంబు వధించెదఁ గొంచ కింక మీ

యిరవుల నుండుఁ డం చభయ మిచ్చి ప్రియంబున వీడుకొల్పఁగా
నరుసముఁ జెంది వచ్చిరఁట యందఱు ముందటిలీల గుంపు లై. 6

చ. అమరులపాలివాఁడు హరి యాయన యిచ్చినబాస దప్పఁ డే
క్రమమున నైన గెల్చు మనగర్వము లింతకుఁ దెచ్చె నెట్లు న
క్రమమె యొనర్తు మేబలులఁ గైకొన మెంతటివారి నాదరిం
పము బలవద్విరోధము శుభం బొనరించునె యెంతవారికిన్. 7

క. హీనునితోఁ దగు రణము స,మానునితోఁ జేయఁ దగు సమాధానము సం
ధానరణంబులు దగ వస,మానునితోఁ దొలఁగి కొలిచి మనుటయె యొప్పున్. 8

మ. నడుమంత్రంబున బల్మిఁ దెచ్చుకొని యన్యాయంబునఁ మూఁక్షుఁ డె
క్కుడువారిఁ దొడరంగఁ బోయి మడియుఁ ఘోరానలజ్వాలలోఁ
బడి నీ ఔశలభంబులీల సహజభ్రాజిష్ణుశౌర్యుండు ని
ల్కడ భావంబున నుండుఁ గయ్యమునకుఁ గాల్దివ్వఁ డేపట్టునన్. 9

క. తనబలము నెదిరిబలమును, గనుఁగొనక హితోపదేశకర్తలపలుకుఁ
వినక కుజనుండు సాహస,మునఁ జెడు బలుగాడ్పుఁ దొడరు బూరుగులీలన్. 10

ఉ. కావున దేవతార్థముగఁ గయ్యము సేయఁగ వచ్చువిష్ణుపైఁ
బోవుట పాడి గా దతఁడు పుణ్యజనప్రియుఁ డాశ్రయించినఁ
గావక పోవఁ డిప్పు డవకార్యము కయ్యము నెయ్య మొప్ప స
ద్భావముతో ముకుందునకె భక్తుల మైన నసాధ్య మున్నదే. 11

క. రాక్షసులు సేరినను హరి, రక్షించునె యనఁగ వలదు ప్రహ్లాదాదుల్
రాక్షసులు గారొ వారల, రక్షింపఁడొ మీ రెఱుంగరా హరిమహిమల్. 12

సీ. ప్రళయాబ్ధి మోఁకాలిబంటిగాఁ జరియించుమధుకైటభులఁ బట్టి మట్టువెట్టుఁ
జాఁపచుట్టుగ ధరాచక్రంబుఁ జుట్టి కొంపోవుహిరణ్యాక్షుఁ బొడవడంచెఁ
ద్రైలోక్యనాథుఁ డై తన కీడుజోడును గాంచ కున్నహిరణ్యకశిపుఁ ద్రుంచెఁ
జదువులదొంగ యై జలరాశి డాఁగిన కపటిహయగ్రీవు కడిమిఁ జెఱచె

తే. నముచి వధియించె సంహ్లాదనాము నొంచె, గెలిచె శుంభనిశుంభుల నలసహస్ర
కవచుఁ దెగటార్చెఁ బరిమార్చెఁ గాలనేమిఁ, దరమె విష్ణునితోఁబోరఁదమ్ములార.

ఉ. వారలకంటె నెక్కు డగువారమె విష్ణునితోడఁ బోర ని
ష్కారణ మల్లఁ డాయన నిజంబుగ నేరము లేక శౌరియం
దారయ దోస మేమి మనయందఱుదోసమె తన్నతోంబుజం
బీరస మొందఁ జేసె నిది యెంచి యొనర్పుఁడు మీఁదికార్యముల్. 14

తే. అని హితం బెఱిఁగించినయన్నమాట, నాసుమాలియు మాలియు నాలికించి
నీతిఁ దెలిసియుఁ దెలియక నీతి మాలి, యిద్దఱును గూడి యతనితో నిట్టులనిరి.

శా. ఇష్టైశ్వర్యయుతంబు నీనెలవు నీయిచ్ఛాదృశం బాయు వు
త్కృష్టప్రాభవశాలి వంచితతపోధిక్యంబు నీసొమ్ము నీ

శిష్టాచారము మేలుబంతి పలలాశిశ్రేణికిఁ శాత్రవా
నిష్టోత్సాహనిధాన నీకుఁ దగునే నేఁడింత చింతింపఁగన్. 16

మ. విశిఖోత్తుంగతరంగఘుంఘుమరవోద్వేలంబు దుర్వారవీ
రశతాంబూద్భటసంకులంబు సముదగ్రచ్ఛత్ర ఫేనావృతం
బు శతాంగాద్రియుతంబు నౌసురబలాంభోరాశి నీబాడబో
గ్రశరజ్వాలల నించె నెవ్వ రెదు రింక నీకు ధైర్యాగ్రణీ. 17

మ. బలవంతుల్ భవదీయపుత్రకులు నీభ్రాతల్ త్రిలోకైకవీ
రులు నిఁ మృత్యువు దేఁటి చూడ వెఱచుఁ రుద్రాచ్యుతాంభోజగ
ర్భులు నీపే రనిఁ దలంకుదురు భీరుత్వంబు నీ కేల నిఁ
దెలియఁ జాలక యానతిచ్చెదవు ధైర్యోన్వయగ్రామణీ. 18

తే. అస్మదాదులు సేయురాయిడి సుపర్వ
లచ్యుతునితోడఁ దెలిపినా రనియె భయముఁ
జెందెదవుగాని మనలను జెఱుప నింత
కెత్తుకొని రని యలుగ వదేమి యధిప. 19

మ. అరులఁ జంపు మటంచుఁ బంద లయి యయ్యాదిత్య లార్తిఁ గణిం
చిరి పో సర్వసమానుఁ డైనహరి ద్వేషిత్వంబుఁ దాఁ బూని యే
కరణిఁ గయ్యము సేయ వచ్చు మనతోఁ గ్రౌర్యంబుఁ గౌటిల్య మా
హరికిఁ గల్గిన మాదృశుం డతఁడు గా కాధిక్య మే మారయన్. 20

తే. సహజమాత్సర్యమున దేవసమితితోడ, మనము దొడరిన హరియేల మచ్చరించు
నతఁడె నిష్కారణద్వేషి యయ్యె నేని, సంధికార్యంబు వొసఁగునే సరసగతిని.

తే. వనజనాభుండు గనుపించుకొను నటంచు
వెఱచి పగతురపైఁ గిన్క విడువవలెనె
యేటియోజన బలవంతుఁ డీహరి యని
యిపుడు శరణన్న నవ్వరే యెవ్వరైన. 22

తే. వెన్ననకు నస్మదాదుల మెన్నఁడైన, నపకృతి యొనర్ప మతఁ డెన్నఁడైన మనకుఁ
జేయఁ డపకృతి వేల్పులు నేసి రింత, వేలుపులమీఁద నిఁక దండువెడలవలయు.

చ. త్రిదశులతోడఁ గయ్య మొనరించి రమాపతి యస్మదాదులఁ
గదిసి రణం బొనర్చినను గా దన వచ్చునె యంతభాగ్య ము
న్నడె యెటు లైన మంచిది రణం బొనరింతము వేదశాస్త్రముల్
సదివితి మీవు లిచ్చితిమి జన్నము లూనితి మైహికంబునన్. 24

తే. అన్న నీమాట జవదాఁటి యాడితి మని
యలుక సేయక ప్రతివాదములు క్షమించి
యనుమతి యొసంగు మిపుడె మదాంధు లగుసు
థాంధుల జయించి వచ్చెద మనుచుఁ బలికి. 25

మాల్యవంతుఁడు మొదలగురాక్షసు లింద్రునిపై దండెత్తుట

క. సేనాధిపతుల రమ్మని, దానవపతి యమరరాజధానిపయిఁ జనఁ
బూనినవాఁ డిప్పుడె మన, సేనల రప్పింపుఁ డనుచు నెల విచ్చుటయున్. 25

భుజంగప్రయాతము.—

ధణా పెద్దయాజ్ఞ సుధాభుగ్వీరోధ్వ, గ్రణీసేనలఁ మించె గంభీరభేరీ
ధణంధాణముల్ దేవధానీవసద్గ, ర్భిణిగర్భగభూర్ణిభేదంబు గాఁగన్. 27

సీ. తననిర్జరాచలత్వమున కుల్కి సురాద్రి వాపోవుగతిఁ బ్రతిధ్వను లొసంగఁ
దన కింక నెద్ది జీవన మంచు వారాశి గలఁగె నా జలము పంకిలము గాఁగఁ
దనమేను గరుపారఁ దమి మాఱి శశిధారి వడఁకుగుబ్బలికన్నెవడకుఁ దీర్పఁ
దనకోర్కి లీడేఱె ననుచొక్కిపరువుతోఁ గలహభోజి ముకుందుకడకుఁబఱవఁ
తే. జెవులలో వ్రేళ్ళు లునిచి రాజీవగర్భుఁ
డిచ్చు నేమియు ననలేక యిచ్చపడఁగ
మించి ప్రస్థానభేరి వేయించి దండు
వెడలి రసురులు జేజేలవీటిమీఁద. 28

సీ. సౌందర్యకృత మేరుమందరాచలనిందనము లౌమహాస్యందనములమీఁద
భూరిదానోదకాపూర్ణ బంధురకంధరము లైనమదసింధురములమీఁద
స్వజవమానసగంధవాహవాహసబాంధవము లైనఘనసైంధవములమీఁద
బ్రతిపక్షకుంభికుంభచ్ఛిదారంభరంహము లైనఘోరసింహములమీఁద
తే. శరభచమరీమృగవ్యాఘ్రశల్యభల్ల, కాసరవరాహఖడ్గపుంగవఖరోష్ట్ర
విహగఫణికూర్మక రాదివివిధవాహ, వారములమీఁద జైతేయవీరు లెక్కి. 29

సీ. మధ్యందినాదిత్యమండలో గ్రాంశుపాణింధమాయుధదీప్తి నింగి మ్రింగ
గాఢసర్వాంగీణకవచవజ్రచ్ఛటాచ్ఛాయ లాశాకుడ్యచర్చ లొసఁగ
వీరపాణప్రక్రియారక్తదృగ్దృశ్యవిభఖదిరాంగారవృష్టి గురియఁ
బ్రళయకాలాభ్రగర్జావదావదనిష్ఠురాట్టహాసముల బ్రహ్మాండ మగల
తే. దేవలోకజిగీష చేఁ ద్రిపురహంతు, కామకామాంతకోద్భటాకారు లగుచు
లంక విడిచి మనోవీథి శంక విడిచి, యసురు లుత్సాహము గ్రాల నరుగువేళ.

ఖా. ఆలంకాపురిలో వినంబడె సృగాలారావముల్ భూతవే
తాళక్రూరతరాట్టహాసములు మిథ్యాదుర్విలాపంబు ల
వ్యోళ్ళ నేలయు దాఁటి నల్దెసలఁ బర్వె సాగరోల్లోలక
ల్లోలశ్రేణి చలించె ఛోణి నుడుపాళుల్ రాలె ప్రీలె గిరుల్. 31

ఖా. రక్షస్సైన్యములోఁ గబంధములు గృధ్రంబుల్ నటించెఁ ద్రిలో
కక్షోభంబుగ మేఘముల్ గురిసె నిష్ఠాతాస్థిమాంసాస్రముల్
పక్షిక్షేపము లొప్ప నిప్పుకలు గూబల్ చూపులఁ రాల్చెఁ బ
ద్మాక్షుం డిప్పుడె మిమ్ము గెల్చు ననుప ల్కాకాశభూతం బనెన్. 32

శా. ప్రీతిన్ సూరెల నశ్వినీసుతులు రా బెం పొందునింద్రున్ బలే
భ్రాతల్ గొల్వంగ మాల్యవంతుఁ డపు డాభౌమాంతరిక్షో దితో
త్పాతంబుల్ దిలకించి ద్వైవకృతమున్ దప్పింప రా దంచు ని
ర్భీతిన్ సైన్యముఖంబునన్ నడిచె నీరేజాక్షునీక్షాస్పృహన్. 33

ఉ. మాల్యవదాసురుం డిటుల మాల్యవదాఖ్యనగంబులీల నై
శ్చల్యముతో ననేకదివిషద్రిపుసంగతుఁ డై పటీరనై
ర్మల్యలసద్యశోధనసమున్వితదాత ధనార్థికోటిలో
గల్యతఁ గన్నకైవడిఁ బ్రకాశిలె శత్రులు భీతి నొందఁగన్. 34

ఆ. విభునిశౌర్యధైర్యవిక్రమోన్నతిసాహ,సములు సూచి సకలసైనికులును
భయము మాలి మాలిసనుపున మృత్యువ,శాత్ము లగుచు నడచి రమరపురికి. 35

చ. దనుజవరూధినీసలలితత్వరితాశ్వఖురాహతోర్వరా
జనితపరాగ మింద్రపురిచక్కటికిన్ జను టొప్పె మీపురం
బున కదె డాడిగా దనుజముఖ్యులు వచ్చెద రేడ కైనఁ బొం
డనిమునుమున్నె థాత్రి యమరాళికిఁ దెల్పంగ నేఁగెనో యనన్. 36

ము. సురదంతావళదానగంధలహరిన్ సొంపొందుసారాపగాం
బురుహాళిందమిళిందబృందము మహామోదంబునన్ బైకొనన్
జరనీలాచలభాసురాసురబల స్తంభేరమోద్యత్కటాం
తరచంచన్మద మాహరింప రిపు లన్నన్ సైఁప రెవ్వారలున్. 37

ఉ. భ్రాతలవీటి కీగతి నుపాధి వికోధు లొనర్పఁ జూడఁ బా
లైతి నటంచు విన్ననయినట్టిక్రమంబునఁ గాంతి మాసి ఖ
ద్యోతుఁడు వీరరాక్షసభటోద్భటపాణికృపాణదీధితి
వ్రాతము గప్పినన్ గనె వివర్ణత యద్దపుబిల్లకైవడిన్. 38

వ. తత్సమయంబున. 39

విష్ణువు దేవసాహాయ్యార్థము వచ్చి మాల్యవదాదులతో సమరం బొనర్చుట

ఉ. ఆసురరాడ్భయానకజయానకనాదము లాలకించెనో
వాసవదూత వోయి యిదె వచ్చిరి దైత్యులు నానెఱింగెనో
తా సకలాత్ముఁ డౌట విభుతన్ గనెనో తెలియంగ రాదు ల
క్ష్మీసరసోక్తులన్ దనివిఁ జెంది ముకుందుఁడు లేచెఁ జెచ్చెరన్. 40

వ. ఈప్రకారంబున క్షీరాబ్ధికుమారితోడివిహారంబు సాలించి దనుజసంహారంబునందు
డెందంబుఁ గీలించి సురబృందంబు మే లెంచి మహోత్సాహంబున 41

సీ. వనజమోహామునఁ జేరినభాస్కరుఁడో నాఁగ శయకు శేశయమునఁ జక్రమమరఁ
గరికరంబున సితాంబురుహంబు దగులీల నొకకేల నంబుజం బొప్పు మీఱ
నంజనాచలముపై నరుణాతపము మించు రహి మేనఁ గనకాంబరము దనర్పఁ

శా. ఆనారాయణశంఖరాజవ మి ట్లుత్యుగ్ర మై విద్విష
తేనాధీశులవీనులక్ దొరయ భీతిం జెంది సింహం బర
ణ్యానిక్ గర్జిల నేనుఁగుల్ బెగడున ట్లుందంద మూర్ఛిల్లుచుక్
దీనత్వంబునఁ ద్రెళ్లుచుక్ నలుగడక్ దృష్టించుచుక్ స్రుక్కఁగన్. 59

చ. గతులకుఁ బాసె నశ్వములు గంధగజంబులు మూర్ఛిలెక్ రథ
ప్రతతులత్రోవ గట్టువడె బన్నముఁ జెందెఁ బదాతిజాతి య
ద్భుతవిజయాంబుజధ్వనికిఁ దోడుగఁ గేశవుఁ డార్చి సంగర
క్షితి యద్రువక్ దిశాకరులు చేడ్పడ శార్ఙ్గగుణంబు దీటినన్. 60

వ. వెండియు నక్కుండలీశశయనుండు కుండలీకృతకోదండమండితకరుం డయి
గండు మిగిలి చండతరాఖండలమండలాగ్రనిభాఖండకాండ మండలాగ్రంబులక్
గొండలవలె దండిగల చండరాక్షసులగుండెలక్ బగిలించుచుఁ గండల
నగలించుచుఁ గోదండంబుల ఖండించుచు దోర్దండంబులక్ దుండించుచు
జోళ్లక్ జించుచుఁ గాళ్లక్ ద్రుంచుచుఁ బ్రక్కలక్ గ్రొచ్చుచు డొక్కల
బ్రచ్చుచు నెమ్ములఁ రాల్చుచుఁ గొమ్ముల జీల్చుచు ఛత్త్రంబుల ఛేదించుచు
గాత్రంబుల భేదించుచు మెడలక్ ద్రెంచుచు నొడల నొంచుచుఁ జేతికత్తులక్
ద్రోయుచు భీతచిత్తులక్ జేయుచుఁ గపాలంబుల నాస్ఫోటించుచుఁ గపో
లంబుల నుత్పాటించుచు నరంబుల వదలించుచు శిరంబుల విదలించుచు
భూషణంబుల నులుపుచు దూషణంబుల సలుపుచు ధైర్యంబుల నెంచుచు
శౌర్యంబుల నడంచుచు ధ్వజంబులక్ జెడఁగొట్టుచు గజంబులక్ బడఁబెట్టుచు
దొండంబులఁ గోయుచు గండంబుల ద్రేయుచుఁ దేరుల కరుగుచు సూతులఁ
దిరుగుచు భీతుల వడఁదీర్చుచు సూతులఁ గడతేర్చుచు యోధలఁ గట్టుచు
బాధలఁ బెట్టుచు బిరుదులక్ బాపుచుఁ గఱిదలక్ జూపుచు నెక్కడఁ
జూచినక్ దాన యై చుట్టుఁగైదువుక్ బట్టుకయెు దిట్టతనంబుతో బెట్టి
దంబుఁ గనిపించునెడక్ బ్రళయోద్దండమార్తాండమండలంబుననుండి నలు
గడల నిండికొనుకరమండలంబులమెండున నజాండోపరీతరంగమాలికలవలనక్
దుఱంగలించునభంగతరోత్తుంగతరంగమాలికలతెఱంగున మహాగరుత్పరీతగిరి
గుహాకుహారసరణిక్ బఱతెంచుకాలసర్పంబులదర్పంబులక్ గప్పుజిగి దలిర్ప
నుప్పరంబునక్ గప్పుకొని మిగుల మెఱయుకారుమొగిళ్లులవలన దిగునగణిత
జలధారలతీరునక్ దద్విశిఖంబు లసంఖ్యాతంబు లయి నిశాటులశరీరంబులు
శోషింపక్ జేయుచు నమృతాశనవైరుల లోఁబఱచి ముంచుచుఁ జక్రిదూష
కులమర్మంబులు నాటుచు ఘనవిపక్షులశిరంబులపయిఁ దోరఁగుచు మఱియు
నరిదిగా నరిపుండరీకంబుల ఖండించుచుఁ గౌశికప్రతోషకరంబులై పరవా
హినులయు బ్బడంచుచు నత్యంతసంతాపకరంబు లయి యెదిరించిన

వారి కమృతపదంబుఁ జూపుచు గరుత్పరంపరాపరిణద్ధంబు లై రుధిరంబు వెడ
లించుచు నప్రదీప్రశిఖిశిఖాప్రతీపంబులయి ప్రతిపక్షబలంబులపయిం బ్రవహించు
నప్పుడు పద్మనాభుండు భద్రేభవరదుండు మీ రతనిధర్మంబున మెలంగుచుం
డియు మమ్ము నొంచవచ్చుట మేరగాదని వారించుతీరున సంచలత్కరంబులయి
ఘీంకరణంబు లొనర్చుచుఁ దదభిముఖంబుగా శరణాగతరీతిఁ బడుగంధసింధు
రంబులకు హరి సారూప్యం బొసంగెనో యన నూతనకుతథారాపూరంబులు
గెంబట్టుఁబుట్టంబులుగాఁ గరాగ్రపరిసరపతద్రథచక్రంబులు చక్రంబులుగా విమత
విగతవిజయశంఖంబులు దొలిశంఖంబులుగాఁ గ్రిందఁబడిన వీరయోధబాహు
కాండంబులు శయనీకృతబిలేశయప్రకాండంబులుగాఁ జెలువొంద నందుఁ గ్రందు
సేయుచు భూతప్రేతవేతాళకూశ్మాండబ్రహ్మరాక్షస పిశాచశాకినీఢాకినీగణంబులు
దేవాసురగణంబువలె ద్వివిధంబయి యాయుధాస్థిభూషణరజస్సికతాతలంబున
నిలిచి మహాసింధురబంధురకబంధమంథాచలంబునడుమ నిడుదనరంబులు నూత్రా
ఱు లొక్కటిసేసి గట్టిగాఁ జుట్టి యిరుదెగలవా రిరుదెసం బట్టి శోణితాంబుధి
మథించుచుఁ దన్మథ్యంబుననుండి శాకినీభూతంబుపొడవుగా నెత్తినముత్యాలగొ
డుగు గ్రొత్తగాఁ బొడమినచంద్రుం డనియును బ్రచ్ఛన్నంబుగా మునింగియుండి
బయలు దెఱిగినమోహినీభూతంబు లచ్చర లనియు నంగహీనంబు గానిమత్తమా
తంగశవంబునకు వెండియు రెండుకొమ్ములిడి ప్రేతావేశంబునఁ బఱతేర నదియే
చతుర్దంతదంతావళం బనియును శ్వేతాశ్వాశ్వం బుచ్చైశ్శ్రవం బనియును
విచిత్రవర్ణపతాకాకీర్ణపటచ్ఛత్రచామరశకలావికలరథస్తంభజాతంబు పారిజాతం
బనియుఁ గమనీయసౌందర్యలీల బయలుపడినకామిని యిందిరాకామిని యని
యును బ్రహ్మరక్షో ధన్వంతరిస్థూలకపాలకలశంబునం దెచ్చినరసత్రైలం బమృత
రసం బనియు నిబంధించి తదర్థంబుగా నిరుదెసలపెద్దలును సన్నద్ధులై పెద్దయుం
బ్రొద్దు యుద్ధంబుసేయుకోలాహలంబు కౌతూహలంబుగల్పింపఁగా వరించి విరించి
పట్టి విపంచిపట్టి బెట్టుగా బొట్టగీతంబులం దలపెట్టె నట్టియెడ నజ్జగజెట్టి మహా
రణ్యంబు సొచ్చినకార్చిచ్చు పెచ్చునం బ్రళయసముద్రంబుదొరసిన సంకర్షణాగ్ని
బింకంబున మేఘజాలంబుపయి నడరినఝంఝానిలంబువేగంబున నంధతమసంబు
పయి నొలసిన మధ్యందినసూర్యశౌర్యంబున నవార్యక్రౌర్యంబుఁజూపినయా
పురుషోత్తముఁడాపున నిలువనోపక కకావికలై భేరుండంబునకుం బాఱుశరభం
బులరభసంబున కులుకుకొదమసింగమ్ముల భంగంబునఁ గొదమసింగంబునకుఱుకు
మత్తమాతంగంబులఘటలయటుల మత్తమాతంగంబునకుం బఱచువ్యాఘ్రిం
బులశీఘ్రింబున వ్యాఘ్రింబునకు వెఱచుకురంగంబులతెఱంగున నిలిచినచో

నిలువక యొండొరులఁ బిలువక తిరిగి చూడక పడినకత్తు లెత్తఁ జేతులాడక
హతశేషు లైనదోషాచరులు విముఖులై లంకాభిముఖులయి పఱచి రయ్యెడ.61

క. పాఱెడిరిపుల రణస్థలిఁ, బాఱెడిబహురుధిరనదులఁ బ్రతిబలములపైఁ
బాఱెడిశరములఁ గని సొం,పారెడి మది శంఖ మొత్తె హరి యవ్వేళన్. 62

సుమాలి విష్ణునితో యుద్ధము సేయుట

మ. హరిచే నొచ్చి సదైన్యమై పఱచుసైన్యంబుఁ జయోత్సాహి నా
హరి నీక్షించి సుమాలి రోషవివశుం డై చండకాండంబులఁ
హరిశాతాశుగవృష్టి మాన్చి రవి నీహారచ్ఛటల్ గప్పువై
ఖరి మైఁ దూపుల ముంచి దిక్కు లద్రువంగాఁ బేర్చి పెల్లార్చినన్. 63

శా. ప్రావృట్కాలఘనార్భటుల్ విని శిఖివ్రాతంబు లేతెంచున
ట్లాపీరాగ్రణిసింహగర్జ విని ము న్నాపన్నులై చన్నయా
దేవద్వేషులు క్రమ్మఱఁ మరలి బుద్ధిస్థైర్యశౌర్యోత్సు లై
గోవిందుఁ వెసఁ దాఁకి మున్నటివలెఁ ఘోరంబుగాఁ బోరఁగన్. 64

చ. అపుడు సుమాలి హేమకవచావృతుఁ డై సతటిద్ఘనంబుతో
నుపమను వచ్చి రత్నకటకోజ్జ్వల మాకర మెత్తి యుత్కటా
ద్వీపమువలెఁ ముకుందుఁ బఱ తెమ్మని పిల్చుచుఁ గేకవ్రేయుచుఁ
బిపులశతాంగముఁ మెఱయ వే చని మార్కొని విక్రమించినన్. 65

మ. సరసీజాక్షుఁడు మందహాసము దనర్పఁ బ్రోల్లసత్కుండల
స్ఫురితం బైనతదీయసూతుశిర మచ్చోఁ ద్రుంచి యజ్జోదుమై
శరసంఘుంబులు నించి యార్చిన రథాశ్వంబుల్ నిజోత్త లే
మి రథం బీడ్చుక యేఁగెఁ దత్సమరభూమిఁ బాసి యుద్భ్రాంతిమై. 66

న. ఈక్రమంబున. 67

విష్ణునిదరిసెనముచే సుమాలి యనురాక్షసుఁడు మడియుట

ఉ. భ్రాంతము లై రథాశ్వములు వాఱ సుమాలియు నిల్వ లేక యు
ద్భ్రాంతి వహించె నింద్రియపరంపర నిల్వనిభ్రాంతచిత్తుఁ డ
ట్లంతఁ బరాఙ్ముఖుం డయినయన్నఁ గనుంగొని మాలి వచ్చి శ్రీ
కాంతునిఁ దాఁకె యుద్ధకుతుకంబున హైమరథాధిరూఢుఁ డై. 68

వ. ఇవ్విధంబునం బ్రతాపజితాంశమాలి యగుమాలి వనమాలిఁ దాఁకి మహా
సాహసంబున. 69

మ. ఘనకోదండగుణారవంబు దశదిగ్భాగంబులఁ నిండఁ గాం
చనపుంఖాంచితబాణముల్ దొడిగి లక్ష్యం బైనశ్రీవత్సలాం
ఛనవక్షంబునఁ దూఱ నేయ నవి క్రౌంచంబుఁ బ్రవేశించుహం

సనికాయంబులలీలఁ జొచ్చి చన నిచ్చ గుండె దేవౌఘముల్. 70

ఉ. మాలిధనుర్విముక్తశితమార్గణముల్ శతకోటికోటు ల
వ్వేళ నిజాంగముఁ దొరసి వేదన సేయఁగ ధైర్యసంపదఁ
దా ళ్ఁ బయోజనాభుఁడు రణంబున నింద్రియజేత యాథులఁ
దాలిమిమై సహించినవిధంబున రామనృపాల వింటివే. 71

క. ఈక్రమమున మాలిభుజా, విక్రమమున నొచ్చి మెచ్చి విష్ణుఁడు శార్ఙ
వక్రజ్యారవ ముఖిలా, శాక్రోడము లావరింప సంరంభమునన్. 72

చ. కులిశసముజ్జ్వలద్విశిఖకోటుల మాలిశరాళిఁ ద్రుంచి త
జ్జలదనిభాంగముఁ గదియ శార్ఙ్గి మెఱుంగులఁ బోలువాలుఁదూ
పులు నిగిడింపఁగా నవియుఁ బోయి తదీయశరీరరక్తముఁ
బలువిడిఁ గ్రోలె ము న్నమృతపానము సేయుసురౌఘముఁ బలెన్. 73

చ. మద మిటు లార్చి పేర్చి వనమాలి చలంబున మాలిమాళి ప
ల్చిదురుప లై ధరఁ గలయఁ జేసి శరాసముఁ ద్రుంచి చెక్కెముఁ
బ్రదరముపా లొనర్చి హయపాటవముఁ ఘటియించి సూతునిఁ
దుదిఁ గనఁ జేయ వాఁడు విరథుం డయి చండతరాగ్రహంబునన్. 74

మ. గదఁ గేలఁ గొని శృంగవద్గిరిరహిఁ గ్రావంబుపై నుండి యు
న్మదమై కేసరి డిగ్గులీల రథ మంతఁ డిగ్గి పల్మాఱు న
గ్గదఁ జక్రాకృతిఁ ద్రిప్పుచుఁ గదిసి నాగద్వేషిమూర్ధంబు బి
ట్టదరఁ గొట్టె మహాద్రి వజ్రహతి ప్రయ్యఁ జేయుఁజిప్పుఁ బలెన్. 75

ఉ. మాలిగదాహతిఁ బిలుకుమాలి విహంగమమాళి ధైర్యముఁ
దూలి పయోధి ముఁదిరుగుతోరపుగట్టువలెఁ జలించి య
వ్వేళఁ బరాఙ్ముఖుం డయిన వెన్నుఁడు నివ్వెఱ నొందె నందునఁ
మే లని యార్చి రాసురులు మింట సుపర్వులు పిచ్చలింపఁగన్. 76

వ. అప్పుడు. 77

చ. గరుడుపరాఙ్ముఖత్వమును గర్వితు లై రిపు లార్చువేర్మియుఁ
సురలభయాకులస్థితియుఁ జూచి యి దేమి ఖగేంద్ర యంచు శ్రీ
హరి దనహస్తపద్మమున నాతనిమస్తము సంస్పృశించి యా
తురత హరించి శాత్రవు నెదుర్కొనఁ జేసి పరాక్రమంబునన్. 78

ఉ. కేలి సుదర్శనాయుధముఁ గేశవుఁ డంప యుగాంతపావకా
భీలమహాస్ఫులింగచయభీషణకీలకరాళ మై లయో
ద్వేలఘనాఘనోద్గళితదీర్ఘతరాశనిభూరిఘోషమై
మాలిశిరంబుఁ ద్రుంచె ఋణమాత్రములో దివి వేల్పు లుబ్బఁగన్. 79

క. చక్రాహతి నీక్రమమున, నాక్రవ్యాదో త్తమోత్తమాంగము దెగి భూ

చక్రము గ్రక్కదలక బడె, శక్రశతారచ్ఛితోగ్రశైలము లీలన్. 80

ఖా. ఈలీలక హరి మాలిఁ ద్రుంచుటయు దేవేంద్రాదిదిక్పాలకుల్
సాలక సంతస మంది దివ్యసుమవర్షంబుల్ ప్రవర్షించి ర
వ్వేళక వానివిధంబుఁ గన్న లెదుటక వీక్షించి శోకానల
జ్వాలల్ గ్రాలఁ దదగ్రజుల్ వగచుచుక సైన్యంబుతోఁ బాఱిగన్. 81

ఖా.లంకమార్గము వట్టినట్టిరిపులక లక్షించి తాగ్ర్యుండు సా
హంకారస్థితి వెంబడిక బడి స్వపక్షాభీలవాతంబు న
ల్వంకల్ దారొక్కనఁ జేయఁ దూలములలిక వార లుద్విగ్న లై
బింకం బేది చనంగఁ గేశవుఁడు గంభీరాట్టహాసంబునన్. 82

మహాప్రస్థర. భేదరించుక బెట్టుమించుక బెనుశరములచే భీకరస్ఫూర్తి ముంచుక
గుదియించుక గోపగించుక గురుముసలములక గొట్టి బాధించు వంచుక
గదనొంచుక గండడంచుక ఘనపరిఘములక ఖడ్గముక గై ధరించుక
విదళించుక వెంబడించుక విసువ కసురులక విష్ణుఁ డీరీతిఁ ద్రుంచున్. 83

వ. అప్పుడు. 84

మ. జహదస్త్రంబు లుతత్తురంగముఁ బతచ్ఛత్రధ్వజంబుక తీప
దృబహుశీర్షంబు నటత్కబంధము గళద్రక్తంబు థావద్భటం
బుహసద్భూతము విస్రవచ్ఛ్రీమపయఃపూరంబు నై యిందిరా
గృహిచే శత్రుబలంబు పెంపు సెడి పాఱెక దక్షిణాశాగతిన్. 85

క. హరివెనువెంటక దగిలిన, కరినివహాముచందమునఁ గకావిక లగుచుక
హరి వెనుతగిలినఁ బఱచిరి, కరినివహాముతోడ రిపులు కాకుత్స్థమణీ. 86

తే. ప్రళయఝంఝాసమీరంబువలనఁ జెదరి
పఱచుకాలాభ్రములలీలఁ బద్మనాభ
శార్ఙ్గకోదండనిర్ముక్తసాయకోగ్ర
పవనహతి దైత్యసంఘముల్ వఱచె నపుడు. 87

చ. గరుడతురంగనందకవిఖండితదానవరాట్తనుచ్యుతా
భరణసుచుల్ దిగఁతములఁ బర్వె ఘనాఘనకోటినుండి భా
సురగతి మించుమించు లన శ్రోణిపయిక హరి కుంకుమాంబువుల్
గురియు తెఱంగునం దొఱఁగెఁ గ్రొత్తగ నెత్తురుఁటేఱు లత్తఱిన్. 88

మ. ఘనదై తేయఘనాఘనప్రచయ యాకాశంబునం దాజనా
ర్దనపర్జన్యనియుక్తిఁ జెంది రణవర్షావేళ వర్షించె నూ
తనకీలాలము హారమాక్తికలసద్వర్షోపలవ్యాప్తి భూ
తనికాయం బనుచాతకప్రతతి కుత్సాహంబుఁ గల్పింపుచున్. 89

వ. ఈక్రమంబున. 90

మ. గమకంబుల్ సెడి కైదువుల్ విడిచి యంగంబుల్ సెమర్పక నిరూ
ఢ మహాప్రాణభయంబునన దలలు వీడక రక్తముల్ గ్రక్కుచున్
విముఖత్వంబునఁ బాఱురాత్రిచరులన్ వెన్నాడి మున్నాడి వి
క్రమముక్ చూపుత్రివిక్రముక్ మరలి చక్కన్ జూచి రోషంబునన్. 91

మాల్యవదాదులు యుద్ధమునుండి తొలఁగుట

చ. రణనయవేది యద్భుతపరాక్రమవంతుఁడు మాల్యవంతుఁ డా
క్షణమున వేల దాఁటి చనుసంద్రములీల స్వకీయవాహినీ
గణముఁ గ్రమించి యాహరిముఖాముఖికిక్ జని ప్రజ్వలత్కృథా
రుణనయనంబులక్ మిడుఁగుఱుల్ సెదరక్ దలయూఁచి యిట్లనున్. 92

ఉ. ఒప్పునె నీకు మాధవ యయో రణధర్మము వీరధర్మముక్
దప్పి భయార్తులై పఱచుదైత్యుల వెన్కొని హింస నేయఁగా
నిప్పని హీనుఁడైన ఘటియించునె భీతులఁ ద్రుంచువానికిం
జెప్పెడి దేమి కీర్తియును నేమము స్వర్గముఁ గల్గ నేర్చునే. 93

చ. సమరపరాఙ్ముఖక్ దొడరి చంపినవాఁ డెటువంటిమంచిపు
ణ్యము లొనరించినక్ బొరయఁ డంద్రు దివం బది యట్టు లుండెఁ
గయ్యము ఘటియింప నంత ప్రియ మైనను నే నిదె యున్న వాఁడఁ జూ
పును భుజశౌర్య మీవెఱచిపోయెడిదైత్యులఁ దాఁక నేటికిన్. 94

క. అని పలికి మాల్యవంతం, బనుశైలములీల నిశ్చలాత్ముం డై ని
ల్చినమాల్యవంతుఁ గను గొని, కనుఁగొనఁ గెంజాయదొలుకఁగా హరి పలికెన్.

ఉ. ఓయినిశాచరప్రవర యెప్పుగ నిప్పుడు వల్కనీకణ
న్యాయము లెందుఁ బోయె సురనాథులఁ దోలెడుచోటఁ జాలుఁ బో
న్యాయముచేతఁ గాదె జయ మందుట మీరు జగం బెఱుంగదే
న్యాయము మేము దప్ప మొకనాఁటి కి దెట్లన విన్ము తెల్పెదన్. 96

ఉ. మున్ను విధాత మీకు వరముల్ కరుణించుటఁజేసి త్రోయ రా
కిన్నిదినంబు లేను ఱుమియించితి వేల్పులు మాకుఁ బ్రాణముల్
విన్నఁదనంబు వారి కొదవించినమిన్ము రసాతలంబునక్
మిన్నక తూఱినక్ వెఱచి మి న్నిఁక బ్రాఁకినఁ బట్టి చంపుదున్. 97

మ. అమరుల్ మీవలనక్ భయార్తు లయి న న్నర్థించినక్ దైత్యులక్
సమరక్షోణి జయింతుఁ బొండని ప్రతిజ్ఞాపూర్వకాభీతిదా
నము మున్నిచ్చితి భీతి నున్న శర ణన్నక్ వందినక్ వ్రాలినక్
మిము ఖండింపక బోవ నన్న నతఁడుక్ మే లంచుఁ బెల్లార్చుచున్. 98

చ. కనుఁగవ గొప్పనిప్పు లొలుకక్ బటురోషరసారుణాబ్జలో
చనుఁ డగువిష్ణుమీఁద నొకశక్తి మహాభుజశక్తిఁ బూన్చి వై

చిన నది ఘంటికల్ రొదలు సేయఁగ మంటలు మింట నంటఁగాఁ
జని హరిఱొమ్మునఁ మెఱసెఁ జారుఘనస్థితచంచలాద్యుతిన్. 99

మ దనుజారాతియు నంతఁ బేరురమునం దళ్కొత్తుతద్ఘోరసా
ధనముఁ గ్రమ్మఱఁ బూని శాత్రవునిమీ దఁ వైవ సేనాని పం
చినశ క్తిఁబలె మాల్యవంతునెదఁ జొచ్చెఁ ప్రచ్చి దానఁ మహా
శనిపాతంబునఁ గూలునీలగిరియోజఁ వ్రాలె వాఁ డుర్వరన్. 100

చ. తొడిగినజోడు ప్రయ్యలుగఁ దోరపునెత్తుటఁ దోగి యాగతిం
బడి మఱికొంతసేపునకుఁ బైకొనుశ్రాంతి దొఱంగి స్వస్థుఁ డై
యడరి నిశాచరాగ్రణి మహాగిరిపోలిక సుస్థిరాకృతిఁ
దడఁబడ కేగుదెంచి హరి దార్కొని మార్కొని విక్రమంబునఁ. 101

మ. రటదత్యుజ్జ్వలకింకిణీశతసహస్రస్ఫారకార్ష్ణాయస
స్ఫుటశాతోత్కటకంటకప్రకట మై పొల్పొందుశూలంబు మి
క్కుటపుండెంపునఁ బూని కేశవునివక్షోదేశముఁ గ్రమ్మి యం
తటఁ బో కద్దివిజారి ముష్టినిహతిఁ దాటించె రోషంబునన్. 102

ఉ. ఆతనిసాహసంబునకు నచ్చెరువందె వియచ్చరవ్రజం
బాదఱి మేలు మే లనుచు నార్చిరి దైత్యులు మాల్యవంతుఁ డీ
రీతి ముకుందు నొంచి యరరే నిలు మంచు ఖగేంద్రు మోను ని
ర్ఘాతముఁ బోలుముష్టిహతి ఘట్టన నేసి పరాక్రమించినన్. 103

ఉ. పక్షికులేంద్రుఁ డల్గి నిజపక్షపరంపరఁ బుట్టుగాడ్పునఁ
రాక్షసరాజసైనికుల రాయిడిఁ జేసిన పండుటాకుల
ట్లక్షమతఁ క్షణం బయిన నచ్చట నిల్వఁగ లేక బెండు లై
దక్షిణవార్ధిలోఁ బడిరి దైవవశంబున లంక త్రోవగన్. 104

వ. అంత. 105

మ. వినతానందనపక్షిమారుతహతిఁ విభ్రాంతుఁడై మాల్యవ
ద్దనుజేంద్రుం డట నిల్వఁ గూడకయ సోదర్యాప్తమిత్రంబుగాఁ
జనియెఁ లంకకు సిగ్గుతో నిటుల కంజాతాక్షుచేఁ బెక్కుమా
ర్లనిలో నొచ్చి రసాతలస్థు లయి రయ్యా దానవుల్ రాఘవా. 106

తే. వెలయసాలకటంకటకులమువార, లధికు లమ్మాల్యవన్ముఖ్య లాహవమున
రామ నీచేత హతు లైనరావణాది, దనుజవరులు పులస్త్యగోత్రంబువారు. 107

తే. రావణాదులకంటె నిర్వక్రవిక్ర,మక్రమంబున ఘనులైనమాల్యనస్తు
ఖాసుర గ్రామణుల గెల్వ హరికిఁ దక్క, నలవియె తదన్యులకు భానుకులవరేణ్య.

చ. హరి హరి యంచు మే మనఁగ నన్యవలెఁ-విన నేల నీవె శ్రీ
హరి విపుఁ డాలకించినమహత్త్వము నీయదె శంఖచక్రముల్

కరములఁ బూన కిద్ధివిజకంటకులంబొలియింప మానుష
స్ఫురణ జనించినాఁడవు ప్రబోధనిధుల్ నినుఁ గందు రాత్మలన్. 109

ఉ. దుర్మతు లెచ్చి సాధులకు ద్రోహము సేయునెడ జగంబునఁ
ధర్మము దప్పునప్పు డవతారము లెత్తి విశిష్టరక్షణల్
గూర్మి నొనర్చి దుష్టజనకోటి హరింతువు రావణాదిదు
ష్కర్మపరామరారిగిరిశంబకరా రఘువంశశేఖరా. 110

మ. అలపౌలస్త్యులకంటె వీరు లగుపూర్వాదిత్యులఁ లంక వా
రలు ప్రాపించుట శౌరి వైరమున వీరత్వంబు దీఱఁ రసా
తల మాభీరులు నేరుటం దెలిపితిఁ దర్వాతివృత్తాంతముఁ
దెలియఁ జెప్పెద నాలకింపుము కథాధీనావధానుండ వై. 111

వ. అని కలశజుండు మున్ను తన్ను రఘువీరుం డడిగిన ప్రశ్నంబునకు నిటుల సదు
త్తరం బొసంగినవాఁ డై మఱియు ని ట్లనియె. 112

సుమాలినిర్దేశముచేఁ గైకసి విశ్రవునాశ్రమంబు సేరి యతని వరించుట

సీ. అమరలోకముజోక నాలోకనీయ మై యేలోకము సమృద్ధి నిం పొనర్చుఁ
గమలా ప్తకమలారికాంతు లొందకయ యేస్థలము రత్నప్రకాశముల వెలుఁగు
బలినిశాచరసార్వభౌమునాజ్ఞావిశేషమున నేభువనంబు సౌఖ్యముఁ గను
భోగవత్యాపగాంభోజగంధానిలవ్యాప్తి నేనెలవు పావనతఁ జెందు
తే. హాటకేశ్వరసేవాగతాగతాహి, కన్యకానూపురార్భటిఁ గర్ణసుఖ మొ
సంగు నేపద మట్టిరసాతలమున, నుండి యంత సుమాలి తానొక్కనాఁడు. 113

మ. ధరణీలోకవిలోకనోత్సవ మెడఁ దారొక్కఁ న్న స్వర్ణాద్రితుం
గరథస్థుం డయి పుత్రి కైకసి నిజాంకం బెక్కి రాఁ జంచలా
స్ఫురితం బై తగునీలమేఘముపలెఁ భూపాలసద్ధాత్రుఁ డై
సరిదంభోధివనప్రదేశముల సంచారంబు గావింపఁగన్. 114

లయగ్రాహి.—

చారుపదనూపురము లారభటి మీఱుమణిహారములు చన్నవలఁ దాల్చిసిల మేలో
య్యారముల నచ్చరలు వేరణినటింప వరచారణులు దేవ యవథారనిజతై కై
వామురఘటింపఁబలుమాఱు వెలిచామరము సూరెలవియచ్చరకుమారికలువీవ
న్నేరుగలపుష్పకముపైరుచిరలీల గురుజేరఁ జనుధీరునిఁ గుబేరుఁ బొడగాంచెన్.

ఉ. కాంచి సుమాలి వెండియు నెగాదిగఁ జూచి కళానిరూఢి నూ
హించఁగ వీనిఁ బోలఁ గలఁడే యలరేదొర యిట్టిపుత్త్రునిఁ
గాంచినవిశ్రవోమునిది గా మటి భాగ్య మయూరె రాక్షసుల్
గాంచరె సౌఖ్య మీదృశునిఁ గైకసి విశ్రవుఁ జేరి కాంచినన్. 116

మ. అని రక్షోహితకార్యకాంక్షి యగునయ్యాదిత్యవిద్వేషి యో

జనఁ గావించి విము క్త పద్మ యగుశ్రీచందాన నింపొందునం
దనమో మాదరపూరితేక్షణములఁ దర్కించి వంశంబు మ
న్చునుపాయం బొకటే గణింతు వినుమంచుఁ గూర్మితో నిట్లనున్. 117

ఉ. మానిని యీమణీమయవిమానముపై జనువాఁడు విశ్రవో
మానికుమారుఁ డీశ్వరసమానుఁ డుదగ్గిశ యేలు నెప్పుడుఁ
వీని జయించుపాటిరణవీరులు గలుదు రమహామునీ
శానునిభార్య వై యతని సాధుమతిఁ భజియించి తేనియున్. 118

సీ దౌహిత్రకులముచేఁ దమకు మేలగునంచుఁ బితృదేవతలు మనఃప్రియముఁగందు
రాఁడుబిడ్డయు నల్లుఁడని వేడుకలు సేయఁగలిగెఁగా యని తల్లియెలమిఁబొందుఁ
గన్యకాదానాభిగణ్యఫలంబు దనకుఁ జేకుఱు నంచు జనకుఁ డలరు
వరుసతో భోగించి వరములీయఁ దలంచి యనలేఁచుగంధర్వ లాశ్రయింతు

తే. రాత్మజామణి జనియించె నన్నమాత్ర
నట్టికన్య యసామాన్య యని యెఱింగి
కులవయోరూపశీలభంగులకుఁ దగిన
విభు వెదకి పెండ్లి గావించి వెలయు గురుఁడు. 119

మ. తనుజామాత్రవు గావు వంశమున సౌందర్యంబునఁ సద్గుణం
బున శ్రీదేవికి సాటి సేయఁ దగు నిఁ బూఁబోఁడి మావాని కి
మ్మని యేబంధుఁడు వేడఁగా వెఱచుఁ బ్రత్యాఖ్యానశంకాప్తి జ
వ్వని వైనఁ దినముల్ గ్రమింపఁబడె నుద్వాహోర్వినిఁ గానమిన్. 120

చ. కమలదళాక్షి కూఁతు నిలఁ గాంచుట మేలగు నైననొక్కఁప
ఱిమున విచారహేతు వని కాంచెద నెట్లగు నన్నఁ దల్లి వం
శము గురునన్వయంబు పతిసంతతి కన్య దురాత్మయైన నొ
ప్పమి యపకీర్తియుఁ సకలబాంధవనిందయు నొందుఁ గావునన్. 121

ఉ. దీని వరించు వీఁ డనుచు దేవుఁ డెఱుంగునొ లే కెఱుంగఁడో
కాని తదన్యుఁ డె ట్లెఱుఁగుఁ గాన యెఱుంగ నితండు నీవిభుం
డౌ నని తల్లి నీవలన నన్వయ మొప్పుఁ బ్రసిద్ధిఁ గాంచు నం
చేనును నెల్ల బాంధవులు నెన్నుదు మిప్పనిఁ దీర్పవే యనన్. 122

ఉ. కమ్మలడాలు చెక్కుల ధగద్ధగ లీన మొగంబు వాంచి కా
ని మ్మని లేచి సిగ్గు మది నెక్కొన మ్రొక్కినఁ దండ్రి యెత్తి మా
యమ్మ సుపుత్రులఁ గని శుభాన్విత వై మను మిమ్మహామునిఁ
సమ్మోఁ గొల్చి నీ వని ప్రసన్నత దీవన లిచ్చి పంచినన్. 123

సీ. నఖరుచుల్ చరణారుణచ్ఛాయలను గూడి యలరుకుంకుమగంధ మవనికొసఁగ
రమణీయమణినూపురధ్వనుల్ శుచిపఱు లగుద్విజాతులపల్కు లనుసరింప
సొగసువాలుమెఱుంగుఁజూపు లాశావీథి కలఁ గల్వవిరిమేలుక ట్లమర్పఁ

గరిపల్లవశ్రీలు కంకణారవముచేఁ గోయిలయెలనాఁగగుంపుఁ బిలువఁ
తే. గాంచికాఘుంటికలుమ్రోయనంచితోరు, కదళికలు మీఱు ఘనకుచకనకకలశ
యుగనిగన్నిగలొలుక నయ్యువిద శోభ,నాకృతినిజేరెఁ బొలస్త్యనాశ్రమంబు
క. కాంచనపాంచాలికవలె, మించినయక్కాంచనాంగి మెయిజిగిసయి వ్యా
పించం గాంచినతరుఘ్రులు, గాంచనతరువుల తెఱంగు గైకొనె నచటన్. 125
క. సాయమున మరునికెందొగ, సాయక మన రమణి యిటుల చని హోమంబుం
జేయుచు రెండవస్వాహా,నాయకుఁ డనఁ దగుపుల స్త్యనందనుఁ జేరెన్. 126
ఉ. చూచి మరీచి మాలిరుచిఁ జొక్కెడుపద్మినిలీల రక్తితో
నాచెలి యిచ్చు మెచ్చుకొని యాతనిమ్రోల నతాననాబ్జసం
సూచితలజ్జ యై నిలిచి క్షోణిఁ బదాగ్రమునఁ లిఖించుచుఁ
వేచినయంత హోమవిధి విశ్రవుఁడుఁ నెఱవేర్చి ముందటన్. 127
సీ. తెలివి యాచేరలంతేసికన్నులదాని మొలకనవ్వులముద్దుమోమునదాని
వెలయ సందెఁడుతలవెండ్రుకల్ గలదానిఁ బసమించునెలవంకనొసలిదానిఁ
గమ్మఁడా లొరయుబంగారుఁజెక్కులదానిఁ దావివీడెపుఁగావిమోవిదాని
నుబ్బుసిబ్బెపుగబ్బిగుబ్బచన్నులదానిఁ బిడికిట నడఁగునెన్నడుముదాని
తే. మెఱుఁగువలెఁ దళుకుతళు కనుమేనిదానిఁ
గన్నెప్రాయంబుచే వన్నెఁ గన్నదానిఁ
దోరపుఁబిఱుందుదానిఁ బెందొడలదాని
సొగసునడదాని నక్కన్నెఁ జూచె నతఁడు. 128
ఉ. చూచి సవిస్మయాత్ముఁ డగుచుఁ ముని యెవ్వతె వేమి నీదుపే
రేచెలి లేక యొంటి యిట కేటికి వచ్చితి వెవ్వ రైనఁ బ్రే
రేచిరొ నీవె వేడ్కకుఁ జరించెవొ కల్గినమాట గల్గిన
ట్లోచెలి తెల్పుమన్న నదియుం గరముల్ ముకులించి యిట్లనున్. 129
మ. కరుణాసాగర నే సుమాలి యనురక్షస్స్వామిగారాముఁగూఁ
తురఁ బుష్పోత్కటచెల్లెలఁ రహి వహింతుం గైకసీసంజ్ఞచే
గురునిర్దేశమునఁ భవచ్చరణముల్ గొల్వం గదా వచ్చితిం
బరికింపం దగు నామనోరథము మీభవ్యప్రభావంబునన్. 130
వ. అని పలికినయచ్చిలుకలకొలికిపలుకులు విని తనమనోదృష్టి నది వచ్చినరాక
యెఱింగి సుగుణాభినందనుం డగునప్పుల స్త్యనందనుం డిట్లనియె. 131
మ. కలకంఠీమణి నీమనోరథము నేఁ గంటిఁ సుతాపేక్ష నిం
దులకుఁ వచ్చితి వైన సంజకడ నన్నుం జేరి మాటాడుటఁ
ఖలు లౌరాక్షసు లుద్భవించెదరు నీగర్భంబునఁ నావుడుం
జెలి భీతిల్లి వినీతి మ్రొక్కి వచియించెఁ విశ్రవో బ్రహ్మతోన్. 132

మ. అనఘా మూఁడవ బ్రహ్మ వై విబుధలోకారాధ్యశీలుండ వై
మనునీతేజమునన్ జనించినసుతుల్ మాంసాశు లై దుష్టవ
ర్తను లై సాధువిరోధు లై మెలఁగు టవ్వాంబే గుణస్ఫూర్తిచే
నినుఁ బోల్పం దగుసత్కుమారకుల మన్నింపంగ దే నావుడున్. 133

మ. అలపౌలస్త్యుఁడు గ్రమ్మఱిం బలికెఁ గన్యం గాలదోషంబు పె
ద్దలకే కాదు విధాత కైన వశమే తప్పింప నిం కేల చిం
తిల నీపుత్త్రులయందు మేటి యనఁగా దీపించు విద్యాగరి
ష్ఠులలో శ్రేష్ఠుఁడు బ్రహ్మనిష్ఠుఁడు గనిష్ఠుం డిందుబింబాననా. 134

క. ననుఁ బోలు బ్రహ్మనిష్ఠల, నినుఁ బోలుఁ బ్రతాపరుచుల నెనయువినీతిన్
నినుఁ బోలు నక్కుమారుఁడు, మను నాతనివలనఁ గులము మనికిత మేలా. 135

వ. అని భవిష్యదర్థంబు వివరించి విరించిపౌత్త్రుండు పుత్త్రకాంక్ష లాచరించి తను
వరించి మరులునం దీవరించినయక్కన్యకు గర్భాధానంబుం బ్రసాదించిన. 136

సి. మేరుశృంగములపై మేఘముల్ దిగురీతి నాతిచూచుకములు నల్లనయ్యె
దౌహృదశ్రీ నిల్చుధవళాంబుజముపోల్కిఁ దెలిగంటినెమ్మోము దెల్లనయ్యెఁ
గృతదైత్యజాతి వర్ధిలు నిటు లనురీతిఁ గలకంఠిలేఁగౌను బలితమయ్యె
గర్భగార్భకతనూకాంతి బైలగులీల విమలాంగినూఁగారు విపుల మయ్యె
తే. నలరుబోడికి నొకయడు గామడయ్యెఁ, గీరవాణికిఁ జిట్టుముల్ దోరమయ్యె
నబ్జపాణికి మంటిపై నాసయయ్యె, నైకతశ్రోణికిఁ బ్రసూతిసమయమయ్యె. 137

రావణకుంభకర్ణవిభీషణులజననము

క. భువనములు దలక మునులును, దివిజు లడల ధనదుగుంఁ దెగ్గు మనఁగ రా
హువు శని మొదలగుదుర్గ్రహ, నివహము నికటస్థలమున నిలిచినవేళన్. 133

సి. పిడుగుఁజప్పుడుతోడ జెడఁగుజేగురునిండుచాయ డేఁతెడుదశాస్యములతోడ
నిడుదకోఱలతోడ నెరయఁ గాటుక రాశి యైనట్టు గనుపట్టుమేనితోడఁ
జుఱుకుఁజూపులతోడ జ్యోతిర్లతారుణారుణములౌకఱకువెండ్రుకలతోడఁ
దాఁమ్రోష్ఠములతోడ దారుణాహులలీల వెలయువింశతిభుజార్గళులతోడ
తే. భయముబీభత్స మొలయురూపంబుతోడఁ, గైకసీభామినీమిణిగర్భమున మ
హోగ్రుఁడగురాక్షసుండొకఁడుదయమయ్యెఁ, గాలకూటంబువారాశిగనినయటుల

ఖా. ఆరక్షోవధూఁ డుద్భవించునెడ గృధ్రారావముల్ మించె మే
దోరక్తంబులు మేఘముల్ గురిసె నాందోళించె భూతావళుల్
భీరుత్వం బెనసెన్ సురౌఘములు గంపించెన్ మృగాలచ్ఛటల్
భూరిజ్వాలలు వాంతిసేసె రవిదీప్తుల్ మాసె మ్రోసెన్ దిశల్. 140

క. ఆవేళ, బుత్త్రజన్మము, భావించి పులస్త్యసుతుఁడు పటుతెంచి దశ
గ్రీవుం డనుపే రతనికిఁ, గావించి యథోచితంబుగా నున్నయెడన్. 141

ఉ. వెండియు విశ్రవఃస్ఫులితనీర్యమునఁ బలుచూలు దాల్చి బ్ర
హ్మాండవిఖండనోద్భటతరార్భటి మీఱెడువానిఁ గుంభక
ర్ణుం డనుపుత్త్రునిఁ సురవరుల్ బెగడందఁగఁ గాంచె నంతన
య్యండజయాన శూర్పణఖ యఁతనయం గనియెం గ్రమంబునన్. 142

వ. తదనంతరంబున. 143

మ. గుణరత్నాకరుఁ డింద్రియార్థమరుదంకూరాహివన్యాశుశు
క్షణి విద్యానిధి విశ్రవఃకులహితాచారాశ్రయుం డార్యపో
షణచింతామణి సర్వభూతకరుణాసంగాత్మకుం డౌవిభీ
షణుఁడుం గైకసిగర్భవార్ధిఁ బొడమెఁ సంపూర్ణచంద్రాకృతిన్. 144

తే. ఆకుమారత్రయంబున కాగమో క్త,మార్గమునఁ దండ్రి జాతకర్మంబు నామ
కరణములు మున్నుగాఁగలకర్మతతులు, క్రమమున నొనర్చియుపనయనము సేసె.

వ. ఇత్తెఱంగున నవ్విశ్రవస్తనూజాతు లుపనీతు లయి తండ్రివలన నఖలవిద్యావి శే
షంబు లెఱింగి చిత్రభానుత్రయసమానులు దినదినప్రవర్ధమానులునునై వెలయు
చుండి రయ్యవసరంబున. 146

దశగ్రీవకుంభకర్ణవిభీషణుల బాల్యక్రీడలు

సీ. అలఁతిగట్టులు భుజార్గళనిరర్గళత నుత్పాటించి కందుకప్రాయిఁ జూపు
నుడువీథి నొరసి పోయెడువిమానము లందుకొని బిట్టు నేలతోఁ గొట్టి యార్చు
నాశ్రమోన్నతభూరుహాములుదాఁ బడఁద్రోచి పఱచుమానులడాసిపరిహసించు
శరభసింహమదేభసమితి నీడిచి తెచ్చి గట్టిగా దామెనఁ గట్టివైచు

తే. గరుడగంధర్వపన్నగాగ్రణుల నెచటఁ
గనిన మీతోఁ భుజాభుజిఁ బెనఁగ వలయు
నిలువుఁడను వార లుఱుక వెన్వెంటఁ దగులు
బాల్యలీలావిలోలుఁడై పంక్తిముఖుఁడు. 147

సీ. గిరిదిశాకరిభోగికిటికూర్మములు వ్రాల నం ఘ్రిఘట్టన నుర్వి నడఁగఁద్రొక్కి
నరుణచోదితరథం బట్టిట్టుగాఁబట్టి నలినాప్తబింబంబు నాఁకి విడుచు
బాల సాఁచి దిగీశపట్టణాభ్యంతరోద్యానపక్వఫలాగతతులఁ గూల్చుఁ
గనుఁగొన్నవైమానికశ్రేణి వినృతాస్యబిలగతంబుగ నొక్క పెట్ట ద్రుంగు

తే. నెదుటఁబడకున్న మునికోటి వెదకి వెదకి
పట్టి భక్షించుఁ గ్రొవ్వెగఁ దొట్టి గుఱుక
విడిచి నిదురించు లేచు నల్లడలఁ దిరుగుఁ
కుంభకర్ణుండు నడయాడుకొండకరణి. 148

చ. అతనిసహోదరుండు సుజనావనశాలి విభీషణుండు సు
వ్రతములు సల్పుచుఁ శ్రుతిపరంపరయర్థముఁ దండ్రి చెల్పఁగా

హితమతి నాలకింపుచు జితేంద్రియుఁ డై యుపకారశీలతం
బ్రతిదినముం జరించు మృదుభావముతోఁ గులధర్మపద్ధతిన్. 149

ఉ. అన్నలు సేయురాయిడి భయాతురు లై బరువెత్తుమౌనులం
గన్నులఁ జూచెనేనిఁ దనుకంపము మానిచి నానిమిత్త మా
పన్నుల వీరిఁ బ్రోవుఁ డని ప్రార్థన సేయు నతండు వారలం
చిన్నతనాననుండియు విభీషణుఁ డెంత పరోపకారియో 150

క. క్రూరుఁ డగుకుంభకర్ణునిఁ, బారిఁ బడి విభీషణోక్తిబ్రదికి మునులు త
త్కారుణికుని దీవింపుదు, రారవితారముగ బ్రతుకు మన్నా యనుచున్. 151

ఉ. అంతట నొక్కనాఁడు దమయయ్యఁ గనుంగొన రత్నఘుంటికా
క్రాంతవిమాన మెక్కుకొని కన్నులపండువుగా ధనేశ్వరుం
డింతయు వేడ్క వచ్చుచెలు వెల్లను తప్పక చూచి కైకసీ
కాంత స్వభావసిద్ధ మగుక్రౌర్యమునఁ దశకంఠతో ననున్. 152

మ. కనుగొంటే భవదగ్రజుం డయినయక్షస్వామిసౌభాగ్య మీ
తనిచందంబున నీవు నిట్టిసిరు లొందం జూడఁ గాంక్షించెదం
దనయా యొందున నీదృశస్ఫురణఁ జెందఁ వచ్చు నానేర్పుఁ గై
కొను శిక్షింబున నేటి కూరక యశక్తుం బోలి వర్తింపఁగన్. 153

వ. అని ప్రబోధించిన. 154

మ. జననీవాగ్వ్యజనానిలజ్వలితరోషజ్వాలుఁ డై యద్ధరా
ననుం డి ట్లనుంచుఁ బ్రతిజ్ఞఁ జేసె జననీ నామాట తథ్యంబు గా
విను మే ఘోరతపస్వి నై ధనదుతీవ్ర మించెదఁ లేనిచోఁ
దనతేజంబున నీదృశం బగు ప్రభుత్వం బైనఁ బ్రాపించెదన్. 155

క. పెక్కువకు సాటియును గా, కెక్కువయుం గాక జోక నీతనికంటెం
దక్కువ యై నా నీఁక నను, మక్కువ వీడొక్కులుపు మని సమ్రవినీతిన్. 156

మ. వినతుల్ సేసె దశాననుండు మమతఁ వేమాఱు దీవించున
జ్జననిఁ వీడొక్కని కుంభకర్ణుఁడుఁ గనిష్ఠభ్రాతయుఁ వెంట రాఁ
జని గోకర్ణసమాహ్వయాశ్రమము విశ్వాసంబుతోఁ జేరి కాం
చనగర్భఁ మది నుంచి యుగ్రతపముల్ సల్పంగ నుద్యుక్తుఁ డై

వ. తమ్ములతో ని ట్లనియె. 158

రావణకుంభకర్ణవిభీషణులు బ్రహ్మనుగూర్చి తపంబు సేయుట

సీ. కమలగర్భుఁడు భక్తికామధేనువు నిక్కువంబుగా వత్సలత్వంబుఁ జూపుఁ
బరమేష్ఠి యాశ్రితపారిజాతము శ్రాంతిం బాపి కావలసినఫలము లొసఁగు
భారతీనాథుండు ప్రణతచింతామణి రాతనం బూనియు రక్తి నెరపు
చతురాననుండు దాససమీపమేరువు కర్బురదాతృత్వగరిమ మించుఁ

తే. దాత తాపసజనకామితప్రదాత
పెద్దవేల్పు మునిశ్రేణిఁ బ్రీతి నిల్పు
నలువ యతివీక్షణాళులు నిలుచుకలువ
యతని భజియింప మనకోర్కి లబ్బు టగుదె. 159

మ. అని వాణీరమణీమనోహరునిమాహాత్మ్యంబు వర్ణించి య
య్యనుఁగుందమ్ముల నిర్వ్యరక్ష ఘనతపస్యాసక్తచేతఁగ్రవ
ర్తనథౌరేయులఁ జేసి వారి సవిధారణ్యంబులక్ నిల్పి తా
నును బ్రత్యేకవనాంతరంబునఁ బ్రశాంతుం డై తపం బున్నెడన్. 160

సీ. వనజకాననశోషకున కెంత కువలయపరితాపకృతి నాఁగఁ బ్రబలుతపను
కరములు సోఁక భగ్గన మండురవిరత్నములతనుజ్వాలిక లొలసినపుడె
చురచురఁ గాలెడిశుష్కతృణశ్రేణిసరణిఁ గన్పడునికుంజములఁ దగులు
మంటలు వెదురుజొంపములఁ బ్రాఁకి మహోగ్రమైతదంతికభూరుహాములనెగసి
తే. దరికొని వహించునక్కాఁకఁ దాళలేక
తెరలిమృగములు మృగతృష్ణ కరిగి సొరుగు
మండువేసవిఁ బంచాగ్నిమధ్యమునను
గుంభకర్ణుండు గావించె ఘోరతపము 161

క. ఇటు లెండకు వానకు నుత్కటతర మగుచలికి వెఱక కంపింపక వే
సటఁ బడక కుంభకర్ణుఁడు, పటునిష్ఠ ఘటించెఁ దపము పదివే లేఁడుల్. 162

సీ. కంటిచూపు జగంబుకంటికూపు సజాతికద్వ్యతికతన నైక్యంబు నేసి
సర్వభూతదయాప్రసన్న భావంబుతోఁ దరలనినియమంబుఁదగులుపఱిచి
యించుకించుక సందడించుకోరికలతో వివిధేంద్రియనికారవితతు లడఁచి
ద్వంద్వముల్ సహియించుతాల్మికంబంబుతోఁ గడిఁదిచిత్తేభంబుఁ గట్టివైచి
తే. కమలషట్కంబు శోధించి కమలభవుని, కమలపదములు దలఁచుచు గాఢశక్తిఁ
దగ విభీషణుఁ డేకపాదమున నిలిచి, య్యెదువేలేండ్లు గావించె నతులతపము.

క. మఱి యెదువేలయేఁడులు, దెఱచిన కనుమాయ కినునిదెసఁ జూచుచు నే
ర్తెఱనూర్ధ్వబాహుఁడై మతి,దఱుమక శ్రుతినొడివికొనుచుఁ దపమొనరించెన్.

మ. ఎలుకల్ పిల్లులు నీలకంఠములు భోగీంద్రంబు లేణచ్ఛటల్
పులులుక్ సింహము లేనుఁగుల్ శరభపాళుల్ గండభేరుండముల్
చెలిమిం జెంది విభీషణాశ్రమమునం జెల్వొందు భూనాథ యం
దుల కుప్పొంగి నటింతు రచ్చర లమర్త్యల్ పూలు వర్షింపఁగన్. 165

వ. అని పలికి లోపాముద్రాధిపతి వెండియు రామభద్రున కిట్లనియె. 166

దశముఖుఁడు వీరహోమంబు సల్పుట

సీ. అఖిలలోకాతీత మగుమహామహిమంబుఁ బడయంగ నూహించి పంక్తిముఖుఁడు
విధిదేవతాక మై విలసిల్లు మంత్రంబు జపియించుచును నిరశనతఁ బాల్చి

యొక కాలి పెనుప్రేలి నుర్వీ జక్కఁగ నిల్పి సూర్యావలోకనధుర్యఁ డగుచుఁ
దనహృదయాకాశమునఁ బితామహు నుంచి ధ్యానించి వేయేఁడు లైనవెనుక

తే. నగ్రమున మండునుగ్రతరాగ్నిలోన, మునుకొని కరాసిఁ దలఁద్రుంచికొనిసభక్తి
కముగ బ్రహ్మార్పణంబగుఁగాక యంచు, వీరహోమంబుఁ గావించె విస్మయముగ.

మ. వికటాచారుఁ డతండు నిశ్చలమతిఁ వేయేండ్లు కొకొక్కమ
స్తకముఁ ఛేద మొనర్చి వేల్చు దమునస్సంభాసితార్చిం దదీ
యకరోటిప్రతతుల్ పటిల్లు మని వ్రయ్యం బుట్టుఘూోషం బజాం
డకటాహస్ఫుటనాప్రచండతర మై నానాదిశల్ నిండఁగన్. 168

శా. పౌలస్త్యార్చితకీకసాస్రపలశుంభన్మస్తకస్ఫోషణ
స్థూలాభీలకరాళపావకశిఖాస్తోమంబు ధూమంబుతోఁ
జొలోమీపతిప్రోలు చుట్టికొనియెఁ భావిప్రవృద్ధాసురో
ద్వేలాస్త్రార్చులు తద్బలంబు లిటు లుద్దీపించు నఁపోలికన్. 169

మ. ఉరునిష్ఠోగ్రదశాస్యనిర్మితశిరోహోమక్రియాదగ్ధమే
దుర మేదఃపలలాస్థికేశికమిళద్ధుర్వాసనల్ భూనభోం
తరముల్ నిండఁగ నైఁప నోప కిఁక నెన్నం డిచ్చునో వీనికిఁ
వర మబ్జాసనుఁ డంచు నెంచు వినుత్రోవం బోవు దేవౌఘముల్. 170

క. నైకసికొడు కిటువలె ని,ర్వ్యాకులమతి దశసహస్రవర్షము లరుగఁ
భీకరగతిఁ బదియవతల, వీఁకం దెగఁ గోసి వహ్ని వేల్వఁగఁ దలఁచెన్. 171

172

వ. అప్పుడు.

చ. గగనముఁ ద్రొక్కె వీచె సుడిగాలి సముద్రము లింకె మేరువుల్
దిగఁబడె భూమి చక్రముగతిం దిరిగెఁ రవి త్రోవఁ దప్పె న
మ్మగలమగండు వీఁక దశమం బగుమస్తక ముత్తరించి వే
ల్వఁ గడఁగి హోమవహ్ని చటులంబుగఁ బ్రజ్వరిలంగఁ జేసినన్. 173

శా. ఆపౌలస్త్యవివర్ధమానఘనహోమాగ్ని జ్వలజ్జ్వాలికల్
పైపైఁ బ్రాకిన దిక్పతుల్ యతులు విభ్రాంతాత్ములై సర్వలో
కాపూర్ణాధిపతిత్వసౌఖ్యనిధి బ్రహ్మం జేరి సేవించి స్వా
మీ పద్మాసన యార్తులఁ మముఁ గృపాదృష్టిఁ విలోకింపవే. 174

మ. దశకంఠాసురుఁ డగ్నిఁ దొమ్మిదితలల్ దా వేల్చియుఁ నేటిఁ క
ద్దశమం బైనశిరంబు వేల్వఁ గడఁగం దద్ధోమధూమచ్ఛటల్
దశదిగ్భాగము లావరించె నిఁకఁ బ్రత్యక్షుంబు గా కుండి తే
ని శిఖిజ్వాలలఁ గ్రాఁగు ముజ్జగములుఁ నిక్కుంబు వాణీశ్వరా. 175

ఉ. ఒప్పిద మైనసీకరణ సున్నతుఁ డై మఱి మీఁదుగా జగం
బప్పిశితాశి యేఁచు హవనానిల మిప్పుడె యేఁచ బూనెడిం

జెప్పెడి దేమి యింక నెడ చేసినఁ ద ప్పగు మీఁదిబాధ కే
మొప్పితి ముగ్ర మవ్వికృతహోమము మాన్పఁ గదయ్య చయ్యనన్. 176

వ. అని భయోత్పాతవిధూతచేతస్కు లై చేతులు ముకుళించి ప్రార్థించువేల్పు
దొరల దరహాసవదనంబు దెరలం గనుంగొని మంచి దని సమ్మతించి విరించి
కాంచనమయకమలాసనంబు డిగ్గ నుఱికి యతిసత్వరంబుగ. 177

రావణకుంభకర్ణవిభీషణులకు బ్రహ్మ ప్రత్యక్ష మై వరంబు లిచ్చుట

సి. శ్వేతకేతుఁడు జోకనేసి తెచ్చినపదార్వన్నె యంచహంసమాయి వడిగ నెక్కి
వెనువెంట వచ్చుసావిత్రీముఖస్త్రీలప్రణయభాషలమీఁదిబాళి మాని
ప్రాఁబల్కుతుదలతోఁ బ్రణుతించుసంయమిప్రవరులనుతిఁ బెడచెవులఁ బెట్టి
సృష్టిక్రమముఁ దెల్పఁ జేరికై నడచుబ్రహ్మదిక్కుగని మాటలాడ మఱచి
తే. గునుకుపరువునఁ బఱతెంచుకొండుకవీణ
వినెడుర క్తియుఁ బూనక వేల్పుఁ జెలువ
లాడఁ బాడంగ నెడ యీక యాక్షణమున
దశముఖున కబ్జభవుఁడు ప్రత్యక్ష మయ్యె. 178

శా. ఈచందంబునఁ బంక్తికంఠునకు వాణీశుండు గాన్పించి వీ
రాచారుం డతఁ డున్న యొక్కతల పై హస్తాసిఁ బూన్పంగ నో
హో చాలింపు దశాస్య యీ తెగువ కుద్యోగింతురే మెచ్చితిఁ
నీచిత్రాధ్వరకర్మనైష్ఠికతకుఁ నీకోర్కు లీ వచ్చితిన్. 179

వ. అని వారించి హితోక్తులు వివరించిన విరించినుపలుకు లాలించి సాహసోద్యో
గంబు సాలించి లేచి తలయెత్తి యతనిం బొడగాంచి పులకాంచితశరీరుం డయి
యవ్విశ్వవగకుమారుం డనేకనమస్కారంబు లాచరించి యిరువదికరంబులు ముకు
ళించి హర్షగద్గదస్వంబు వహించి యిట్లనియె. 180

సి. ప్రకృతిదురాప మై పరిపూర్ణరూప మై యెసఁగుసత్తామాత్ర మీవె కావె
సత్త్వప్రధాన మై సాక్షితాధీన మై యెసఁగునీశ్వరతత్త్వ మీవె కావె
సృష్టినిర్మాత వై యిష్టార్థదాత వై యెసఁగుసర్వనియంత వీవె కావె
పురుషాహ్వాయుండ వై బోధమయుండ వై యెసఁగుమహాత్ముండ వీవె కావె
తే. నిన్ను సృజియించుకొన్నది నీవె కావె
నిన్ను నీయందుఁ గనుఁగొందు వీవె కావె
యెల్లశ్రుతు లెంచ మనువేల్పు వీవె కావె
యెల్లశ్రుతులకు నివాస మీవె కావె. 181

మ. తనుబుద్ధీంద్రియముల్ వికారములు నాత్మ జెందఁగాఁ జేసి వా
నిని దత్తద్బహుకర్మముల్ సలుపఁగా నీవే నియోగించి యం
దున దారిద్ర్యము వైభవంబు సుఖముఁ దుఃఖంబుఁ గాలంబు వెం
టనె కల్పించి సమస్తముం గను నినుఁ థ్యానింతు నశ్రాంతమున్. 182

ఉ. దేవ శుభాశుభస్థితులు దేవనరాసురముఖ్య లొండఁ గా
నీవె యొనర్తు వాధ్యుఁడవు నీ కొకవిన్నప మాచరించెదఁ
జీవులు మృత్యు వన్న వెఱ సెందుదు రుగ్రవిరోధి మృత్యువే
కావునఁ దద్భయంబు వెలిగా బ్రదుకఁ వర మీయవే కృపన్. 183

మ. గరుడాదిత్యనభశ్చరాసురమరుద్గంధర్వసిద్ధర్షి భా
స్వరవిద్యాధరయక్షకిన్నరపిశాచప్రేతరక్షోగణా
ధరభూతగ్రహవిశ్వసాధ్యవసురుద్రశ్రేణిచేఁ బోరులఁ
మరణం బొందనిమక్కి యిమ్ము గణియింపఁ దక్కుమర్త్యాదులన్. 184

మ. అని ప్రార్థించినఁ బద్మగర్భుఁడు తదీయాశాస్య మీడేర్చి తెం
పున ము న్నాతఁడు వహ్ని వేల్చినశిరంబుల్ గ్రమ్మఁగా మొల్చి చె
ల్వొనయఁ గట్టఁడ నేసి సౌఖ్యనిధి వై యా రేడులోకంబులం
దు నజయ్యుం డనుకీర్తిఁ గాంచు మని సంతుష్టాత్ముఁ గావించుచున్. 185

చ. అతనిసపర్యలఁ బ్రముదితాత్మకుఁ డై పరమేష్ఠి యోగరం
జితమతి యావిభీషణునిఁ జేరి తపంబున ధర్మమార్గసు
స్థితి ననివార్యభూతిహితశీలత నీప్రతిఁ గాన నేను మె
చ్చితి వినువత్స నీవలచుచింతితముల్ వచియింపు నావుడున్. 186

శా. అంతర్నాదము విన్న యోగివరున ట్లామాట లాలించుచుఁ
సంతోషించి విభీషణుండు "విమలస్వాన్తం భవన్తం దయా
వంతం శాన్త మనన్తరూపిణ మహంవన్దే" యటంచుఁ వచఁగ
కాంతుఁ జేరి నమస్కరించి పలికెఁ గంభీరవాచార్భటిన్. 187

చ. ఇనుఁడు కరంబులఁ గళల నిందుఁడు కీలల వహ్ని వన్నె గాం
చినక్రియ సద్గుణంబులఁ ప్రసిద్ధి వహించినలోకకర్త వీ
వెనసినకూర్మి వచ్చి ననుఁ నెంతయు మెచ్చితి నంటి వింతకం
టెను వర మున్న దే యిపుడు నేఁ గృతకృత్యుఁడ నైతి నీశ్వరా. 188

ఉ. ఐన నమోఘదర్శనుఁడ వైనజగత్పతి వీవె మెచ్చి యిం
పైనవరంబు వేఁడు మని యానతి యియ్యఁగ నూర కుండ రా
దే నుతి సేసి వేఁడెద సహింపఁగఁ గూడనియట్టియాపదఁ
మానితధర్మమార్గమున మామకచిత్తము నిల్వఁ జేయవే. 189

క. వీయాశ్రమంబు జెందిన, నాయాశ్రమధర్మమునకు ననుకూలముగాఁ
జేయుము హృదయము ధార్మికుఁ, డేయెడ నవిజయ్యుఁడనఁగనే వినియుందున్.

తే. శిక్షితముగాకయె మదీయచిత్తవృత్తి, కనుగుణంబుగ నిమ్ము బ్రహ్మాస్త్ర మనిన
నావరము లిచ్చి తద్బుద్ధి కజుఁడు మెచ్చి, యిచ్చననుకంపజనియింప నిట్టులనియె

ఉ. ఆసుర యోనిఁ బుట్టియును నాసురవృత్తి యొకింత లేదు నీ

కీసుర లైన దీ టగుదుఁ జే భవదు క్తులు నన్నుఁ బ్రీతునిఁ
జేసె నమ ర్త్యభావము సుశీల యొసంగితి నింక నీవు దే
వాసురకోటిలో ఘనుఁడ వై మను మంచు ననుగ్రహించినన్. 192

క. కొనియాడి రమరు లజుఁ గనుఁ,గొని యాడిరి వేల్పుముద్దు గుమ్ములు వెత వీ
డొఁకని పాడిరి గంధర్వులు, వెను పగునమరత్వ మవ్విభీషణుఁ డొందన్. 193

చ. పరహితుఁ డైనవానికి శుభంబు లభించిన నెల్ల వారలుఁ
హరుసమె కంద్రు దుర్జనుల కాయువు శ్రీయును వృద్ధిఁ బొందినఁ
బరమభయంబుఁ జెందుదురు భానుకులేశ్వర కావునఁ దయా
పరుఁడు విభీషణుం డమరభావము నొందిన నుబ్బి రందఱున్. 194

దేవతలు కుంభకర్ణునకు వరంబు లీవల దని బ్రహ్మను వేఁడుట

చ. బిసరుహగర్భుఁ డిట్టుల విభీషణు కోర్కి లొసంగి ప్రాభవం
బొసఁగఁగఁ గుంభకర్ణుకడ కేగెడునప్పుడు వేల్పు లాడి ర
య్యసుర కభీష్ట మియ్యఁ దగ దయ్య పరాకు సరస్వతీశ వాఁ
డసదృశ కాయుఁ డీభువన మంతయు మ్రింగఁగ నోపు నొక్కటున్. 195

సీ. గట్టిగాఁ బద ముర్విఁ బెట్టి నేనియు సప్తపాతాళలోకముల్ భగ్నము లగు
నొక్కమా టటు నిల్చె నిక్కి నేనియు శిరఃప్రహతి చేనూర్ధ్వకర్ణరములగలు
నుత్సాహ మొదవ మై నుబ్బించెనేనియుఁ బచ్చిగోడలజాడ విచ్చు దిశలు
లేచి నీల్గుచు బార సాఁచెనేనియుఁ జక్రవాళాచలేంద్ర మవ్వలికి వీఁగుఁ
తే. గేరి నవ్విన మీబోఁటివారి కెల్ల
గుండెపెగు లగు మమ్ముఁ బోరొఁకనఁగ నేటి
కీవఱకు వాఁడు సేసినహింస లెంచఁ
గూడ దటువంటిఖలు దయఁ జూడ నేల. 196

ఆ. తనువుఁ జూత మన్నఁ గన రాదు తుద మొద, లాత్మఁ జూతమన్న నతికఠినము
నడకఁ జూత మన్నఁ గడుహింస వాఁడేల, ధాత వానితపము దయ్య మెఱుఁగు.

క. నందనవనవాసినులఁ బ్రురంధరసహచరల నచ్చరలఁ బెక్కండ్ర
మ్రుందించె మ్రింగె నరమునిబృందంబుల ఖలుఁడు వీఁడు పిన్నతనమునన్. 198

క. ఏవరము లేకయే బలు, కావరమున జగము లేఁచుఖలునకు వరముల్
దేవర యొసఁగుట మండెడు, పావకులో నేయి వోయుభంగిన కాదే. 199

ఉ. కావునఁ గుంభకర్ణుపయిఁ గారుణికత్వము మాని నీవు మా
యావివశాత్ముఁ జేసి వర మం చొకదాని నొసంగినఁ శుభం
బావహిల్లఁ జగంబులకు నంచు సురల్ వివరింప భారతీ
దేవిముఖంబుఁ జూచెఁ దొలిదేవర సాదరవీక్షణంబునన్. 200

వ. ఇటువలెఁ దనమొగంబుఁ గనిననలు మొగంబుల వేలుపుదొరయింగిత మెఱింగి
మెఱుంగుల తెఱంగునఁ దుళుంగలించు మెఱుంగుజూపులఁ దొంగలిఁ జెప్పలనప్ప

ళించుచు విప్పు గలకప్పుఁగొప్పువిరుల సరులకై కప్పుకొనునళిపరంపరల కళుకు
సంపాదించునవతంసచాంపేయప్రభాసంపదలకు లంకె లగుచుఁ గనత్కనకతాటంక
దీప్తులు విద్దెంబుఁ జూపుకోపున నంచంపుఁజెక్కుటద్దములపై ముద్దుగురియం
గరంబులఁ బుస్తకాక్షమాలికావిపంచికలు మెఱయఁ గొదమరాయంచవలె
నచ్చదువులజవరాలు పతియెదుటి కరుదెంచి యుదంచితాంజలి యొనరించి
వినయలజ్జాభరానతివిలోకనంబులఁ దద్వదనంబు లలంకరించి యల్లన యేమి
పని యాచరింతు నాన తిం డనిన నజుండు నద్దేవి నాదరించి యిట్లనియె. 201

మ. సరసీజేక్షణ యెల్లజీవులరసజ్ఞుల్ సేరి క్రీడించునే
ర్పరి వీవే కద కుంభకర్ణురసనాభాగంబునఁ నిల్చి నే
వర మీవచ్చినవేళ నయ్యసురచే వ్యర్థోక్తు లాడింపు మేల్
వరముఁ గోరఁగ నీకు భీమ్మనిన నవ్వాగ్దేవి యట్లుండినన్. 202

సరస్వతితోడ్పాటుచే బ్రహ్మ కుంభకర్ణునకు నిద్ర వరంబుగా నిచ్చుట

మ. అమరజ్యేష్ఠుఁడు నంత నయ్యసుర డాయం బోయి లే కుంభక
ర్ణ మహాభాగ భవత్తపంబు గన నానందంబు వర్ధిల్లె వేఁ
డు మభీష్టం బొడఁగూర్ప నిప్పుడన వాఁడుఁ ద్రొక్కి షణ్మాసముల్
తమి నిద్రింపఁగ నొక్కనాఁ డశన మొందఁ జేయవే నావుడున్. 203

చ. వనజజుఁ డట్ల యా నది యవశ్యము మేలు సుఖాన నిద్ర భీ
మ్మని సురకోటితోఁ జనియె నంత సరస్వతియుఁ దదాస్యవ
ర్తన ముడిగెఁ నిజప్రతిభఁ దాలిచి యప్పుడు కుంభకర్ణుఁడుఁ
దననుడువుల్ దలంచుకొని తా నిటు లంచుఁ దలంచె నెంతయున్. 204

మ. అకటా పద్మజునంతవాఁడు వర మియ్యఁ మంచికో
రిక లర్థింపక నిద్ర యి మ్మనెడివెట్టిఁ గంటిమే యిట్టి దే
టికి నానోటికి వచ్చె హా తెలిసికొంటిఁ వేల్పులే చేసి రీ
వికలత్వం బిఁక నేల యైనపనికిఁ విభ్రాంతి వాటింపఁగన్. 205

క. పౌరుషమునకును దైవం, బారయ ఫలకారి యందు రాదైవంబే
వైరస్యము వహియించిన, నేరూపునఁ బురుషుఁ డొందు నిష్టార్థంబుల్. 206

క. దైవోపహతుఁడు సుకృతపుఁ, ద్రోవ వెదకి పోవ నదియె దుర్గతి యగు మేల్
గావలయు నన్నఁ గీ డగుఁ, గావున నిఁక జాలిఁ జెందఁగా దనుచున్నన్. 207

ఉ. అన్నయుఁ దమ్ముఁ డచ్చటికి నంతటిలోఁ గడువేడ్క వచ్చి తా
నున్నవిధంబుఁ జూచి యదియుఁ విని దైవమె యిట్లు సేసినఁ
విన్నఁదనంబుఁ జెందఁ దగునే వగపేటికిఁ బామరుండవే
యన్నఁ గలంకదేఁటె నతఁ డర్కకులేశ్వర వారిమాటలన్. 208

క. ఈతెఱఁగున దశకంఠుఁడు, ధాతవరంబునను గామితము లొనఁగూడఁ

భ్రాత్రసమేతంబుగ నెట్లే, ష్టాతకవనమునకుఁ జనియెఁ సంతోషమునన్. 209

వ. అని యెఱింగించి రఘుకులగ్రామణితో మఱియు నగ స్త్యమునిశిఖామణి యి ట్లనియె 210

సుమాలి పాతాళమునుండి ప్రహస్తాదిపుత్రులతోఁగూడ రావణునియొద్దకు వచ్చుట

చ. దశముఖుఁ డీప్రకారమునఁ దమ్ములతోఁ జని తల్లికిఁ బ్రతీ
ప్రశమధి యైనతండ్రికిని భక్తిఁ బ్రణామము లాచరించి వై
త్యశతము గొల్వఁ బాయక తదాశ్రమభూమి వసించు టంతయుఁ
విశదముగా నెఱింగి కడువేడుకఁ బొంగి సుమాలి యయ్యెడన్. 211

చ. చిలువలగుంపు వెల్వడినచెల్వున రాక్షససైనికుల్ రసా
తలమున నుండియుఁ వెడలి తఁ భజియింప బ్రహ స్తముఖ్యపు
త్రులు సహితాప్తబంధు లయి తోడన రా దుహితృప్రియాత్మజా
తులఁ దిలకించునుత్సవము దోరము గా నరుదెంచుచున్నెడన్. 212

శా ఆమాతామహుఁ రాక మున్నె విని భ్రాత్రవ్యేతుఁ డై వైకసీ
కామిన్యగ్రసుతుం డెదుర్కొని నమస్కారంబులఁ బూజలఁ
ప్రేమప్రశ్నములఁ వినీతియును భక్తిస్నేహముల్ సూప న
ద్యామోదంబు వహించి యాతఁడును నుద్యత్ప్రీతివాగ్జృంభణన్. 213

సీ. చిలువమేపరిపుల్గుబలుచట్టుపలఁ బుట్టుగాడ్పుచే నొదవినకాళ్లవడఁకు
గొంటుబంగరుఁగంటికంటువేలుపువింటిగుణరవంబున నంటుగుండెవిగులుఁ
దొలివేల్పుఁ జింపుఁదోరంపురవళిచేఁ గర్ణరంధ్రములందుఁ గవియుచెవుడు
వేయియంచులవాలు మ్రోయు చుద్ధతి డాయునపుడు పైకొనినభయజ్వర్యంబు
తే. నేటితోఁ బాసె రాక్షసానీకమునకు, వీరహోమంబుచే నీవు వేల్పుఁబెద్ద
వెఱఁగుపడఁ జేసి లోకైకవిజయహేతు, వరములొందుటఁ బొల స్త్యవరకుమార. 214

మ. పరిపూర్ణోజ్జ్వలకార్తికీకుముదినీప్రాణేశ్వరజ్యోత్స్నవై
ఖరి నీకీర్తిరమావిలాసము పొసంగఁ సొంపుఁ గాంచెఁ నిశా
చరవంశాబ్ధి మదీయహృత్సరసిజోత్సాహైకసంపాదన
స్ఫురణఁ మించె భవత్ప్రతాపరవి రక్షో నాథ నిక్కంబుగన్. 215

మ. పరమాన్నాజ్యసమిస్తుఖాహుతులచే బ్రహ్మార్పణం బంచు న
ధ్వరముల్ సేయుదు రందఱుఁ వసుమతిఁ ధైర్యోన్నతిఁ నీగతిఁ
శిరముల్ పాణిఁ గృపాణిఁ జేర్చి యనలార్చిఁ వేల్చి నీయద్భుతా
ధ్వరకర్మం బొనరింప రెవ్వరును సత్యం బాసుర గ్రామణీ. 216

తే. మిగులఁ గోపించి తన్నిన భృగుమహర్షి, యడుగుపట్టినవేల్పురాయిడికి వెఱచి
యడుగుపట్టినదైత్యులయాపదబ్ధి, కధిప యుష్మత్ప్రతాప మౌర్వాగ్ని యయ్యె.

క. బలియుఁడ వన్యాయకర్తవు, కలిగితి వీక నేల డాఁపఁగా మనకొఱకే

తొలుతఁ మత్ప్రేరితుఁ డై, లలితస్థితి విశ్వకర్మ లంక యొనర్చెన్. 218

వ. అట్టిపట్టణం బిటు లేల విడిచి పెట్టితి రందు వేని వినిపించెద నాకర్ణింపుము 219

మ. త్రిజగద్ద్రోహి మొనర్చుచుఁ సమదవృత్తిఁ గూడి క్రీడించుమా
భుజగర్వంబు సహింప లేక చని వేల్పుల్ దెల్పికొన్నఁ జతు
ర్భుజుఁ డభ్రంకషశంఖరాజనినదంబుల్ మీఱు సంగ్రామకే
ళిజయోత్పాదనశాలి మాలి మును కూల్చెఁ గెల్చె మమ్మందఱున్. 220

ఉ. అడ్డము వచ్చి వేల్పురి యూఁగెడుమ మ్మిటు లావరించి మా
యొడ్డనముల్ దెరల్చి హరి యుద్ధతిఁ జూపిన గొల్ల వెల్చినఁ
దొడ్డికిఁ బాఱునాపసులతో సరియై పురిఁ బాసి యాంధ్రునఁ
బిడ్డలఁ వెంటఁ బెట్టుకొని భీతిని చేరితి మూర్వక్రిందటన్. 221

తే. అది మొదలు లంక పాడైన నసురనాథ
యంత మీయన్న నడుమఁ దా నాక్రమించె
దానమున నైన సామభేదముల నైన
బలిమినైన గ్రహింపు మప్పట్టణంబు. 222

తే. ఒరులపాలైనతమసొమ్ము మరలఁ గొనుట
యార్తిఁ జెందినచుట్టాల నరసికొనుట
నిజకులోచితధర్మంబు నిలిపికొనుట
బలియుఁ డగుటకు ఫల మంద్రు పంక్తివదన. 223

తే. కరముచేఁ గంకణమ్ము గంకణమువలన, గరముఁ గర మొప్పుకరణి లంకాపురాధి
పత్యమున నీవు వెలయు దప్పట్టణంబు, వెలయునీచేతననితాత దెలుపుటయును.

మ. దశకంఠుం డనుఁ దాత నీనుడి యథార్థం బైనచో నెంతబా
లిశుఁ డైనఁ నయ మేది యగ్రజుని బల్మిఁ ద్రోచి దుర్వృత్తిఁ ద
ద్వ్యశ మూని ల్లెటు లాక్రమించు మఱి లేవా యింట్లు పెద్దల్ భవా
దృశులే యి ట్లన నస్మదాదులకు బుద్ధిస్థైర్యముల్ గల్గునే. 225

క. అని తాత బోధ నేసిన, పనికిఁ సమ్మతిల కతఁడు ప్రత్యాఖ్యానం
బొనరించె నంత నొకనాఁ, డనువగుసమయంబుఁ గని ప్రహస్తుం డనియెన్. 226

శా. పౌలస్త్యాన్వయచంద్రశూరులకు సౌభ్రాత్రంబు బాంధవ్యముఁ
వాలాయ్యం బన వచ్చునే బలిమి యెవ్వాఁ డొందు వాఁడే కదా
త్రైలోక్యంబున మేటి యానడతయే ధర్మంబు యశ్శేషుపై
నేలా యీ మొగమాట మాతనిపురంబే లంక శంకింపఁగన్. 227

ఉ. ఏల బహూక్తు లప్పురి మహిఁ సృజియించినయట్టివారు వీ
రేలినవారు వీ రతని కే డది గా దతఁ డేలి కంటివా
యేలఁడె యింతకాల మిఁక నేలఁగ నీ కగుఁ బాలివంతునఁ
బాలికి లంకె లెయ్యడల భ్రాతలు గారె పులస్త్యనందనా.

ఉ. అన్నను ద్రోచి యెంతచెడు గైనఁ దదీయగృహంబుఁ జేరునే
యన్నది వింటి మీావలన నారయఁ గశ్యపునాంద్రు దైత్యులఁ
గన్న నెలంత వేలుపులఁ గన్న నెలంతయుఁ దత్సుత వ్రజం
బున్న తెఱంగు వారలసహోదరమైత్రి జగం బెఱుంగదే. 229

ఉ. ఎక్కువ లాడఁగా వెఱతు నింద్రుఁడు భ్రాత లటంచుఁ గాచెనే
యెక్కడనైన దైత్యుల మహోద్ధతి గల్గిన నొంచుఁ దక్కినఁ
దిక్కయి కావు మంచు హరిఁ దెచ్చి వధింపఁగఁ బంపుఁ జూడమే
యెక్కడియన్న లేటితగ వేటివిచారము శూరకోటికిన్. 230

మ. దయయుఁ ధర్మము సత్య మార్జవము శాంతం బెప్పుడుం బూని స
త్క్రియలఁ సౌఖ్యము లొందువేలుపులె దైతేయచ్ఛటఁ ద్రుంపఁగా
భయ మేలా మనవంటివారలకుఁ దద్భంగిఁ బ్రవర్తింప నె
ట్లయినఁ మేలగు దాయ గెల్వ మసురేంద్రా యంచు బోధించినన్. 231

దశగ్రీవుఁడు లంకఁ దన కిమ్మని ధనేశునితోఁ జెప్పఁ బ్రహస్తునిఁ బంపుట

శా. ఆకర్ణించి యతండు రెండుగడియల్ ధ్యానించి మీాభాషితం
బే కర్తవ్య మటంచుఁ దాతవదనం బీక్షించుచుఁ లేచి బా
హాకాక్షేయకు లై యమాత్యులు ప్రహస్తాదుల్ భటుల్ గొల్వ లం
కాకాంక్షఁ జని నిల్చె దండధరదిగ్రాజత్రికూటంబునన్. 232

వ. నిలిచి యచ్చట. 233

చ. అతులవచఃప్రశస్తునిఁ బ్రహస్తునిఁ జూచి దశాస్యుఁ డీ విధఁ
బితృసము నస్మ దగ్రజుఁ గుబేరుని శీఘ్రిమ చేరి నాయభీ
ప్సితమును లంక మున్నసురశేఖరు లేచినకార్యభంగియుఁ
జతురతఁ జెప్పి యప్పుర మొసంగఁగ వే చని యాడి రమ్మనన్. 234

చ. అతఁడు హసా దటం చతిరయంబున లంకకుఁ బోయి కిన్నరీ
శతమణికంకణక్వణనచారుకరోదరచామరానిల
ప్రతిహతకుంతలుం డయి సభాస్థలి నోలగ మున్న దేవతా
పతినిభునిఁ ధనప్రభుని భక్తిఁ గనుంగొని మ్రొక్కి యిట్లనున్. 235

ఉ. దానదయాదిసద్గుణనిధాన పరాకు భవత్ప్రియానుజుం
డైనదశాననుండు వినయంబున మీా దగుసేమ మారయం
గా ననుఁ బంచె మీాపదయుగంబునకుఁ నతు లాచరించి మీా
తో నొకమాటఁ దెల్పు మనేఁ దోరపువేడ్క వినుండు తెల్పెదన్. 236

మ. మనమాతామహు లాదికాలమున నిర్మాణంబు సేయించి యుం
డినగేహంబఁట లంక యెవ్వ రచటఁ లేనుండినఁ మీారు గై
కొని పాలించితి రిప్పు డద్దనుజముఖ్యుల్ వచ్చినా రందఱుఁ

నన్నుఁ గొల్వ్క బుర మేను మీవలెనె కొన్నాళ్లేలఁ గాంక్షించితిన్. 237

మ. అని మీకూరిమితమ్ముఁ డాడు మనినాఁ డామాట యట్లుండె యో
జనయుక్త దెల్పెదఁ బంక్తికంధరుఁడు భాషానాథదివ్యద్వారం
బునఁ దేజంబున మేటి నెయ్యమె తగుక మూర్ఖుల్ విరోధంబు సే
యన యున్నా రమితంబుగా నచట నయ్యా నీదుచిత్తం బనన్. 233

శా. ఆయక్షేశుఁడు పంక్తికంధరునమాత్యగ్రామణిక జూచి యే
మో యం చుండితి నింతమాత్రమున కోహో యింతసంకోచ మే
లా యీప్రో లొకఁ డెంత నాధనము నాయైశ్వర్యముక బ్రోవఁ దా
నే యర్హుం డగు టేమి మీ రెఱుఁగరే యి మ్మేది భేదోక్తికిన్. 239

క. నేనై చేయఁగ వలసిన, దాని నెఱింగించె మేలు తమ్ముఁడు నెమ్మిం
దా నిప్పట్టణ మేలుట, నే నేలుటకంటె వేడ్క యిబ్బడి గాదే. 240

వ. అని కలయం బలికి 241

క. కాఁపురము సేయ కిఁక లం, కాపుర మెడఁబాయ వలసెఁ గా యనుబలు వౌ
తాపము దోఁపఁగ నీక ప్ర, తాపము గలయనుజుఁ దలఁచి ధనదుఁడు మరలన్.

క. రమ్మను మా తమ్మునిఁ దన, సొమ్మనుమా లంక రాక్షసులతో మేల్ గై
కొమ్మనుమా వల దనుమా, నమ్మనుమా యనుచు దండనాథునిఁ బనిచెన్. 243

వ. ఇవ్విధంబున మనుష్యధర్ముండు దుర్మదుం డగుదశకంధరునకుఁ బ్రత్యుత్తరంబు
వచియింప దూతక బంచి తత్క్షణంబ. 244

విశ్రవునిర్దేశంబువలన ధనేశుండు కైలాసంబు సేరుట

మ. నవరత్నోజ్జ్వలదివ్యపుష్పకవిమానం బెక్కి వేవేగ వి
శ్రవసుక జేరి నమస్కరించి యనుజప్రారంభ మాదయ్యంతముక
సవిశేషంబుగఁ దెల్పి యెయ్యది నివాసం బెందు వర్తింతు మీఁ
దివిచారం బిఁక నేమి తండ్రి కృప నిర్దేశింపవే నావుడున్

మ. ధనదుక గన్నొని దండ్రి యిట్లనియెఁ బుత్రా నేఁడు గా దద్దురా
త్తుని దౌనప్పని యల్లనాఁడె విని యీదుర్బుద్ధి యేమూర్ఖు దె
ల్పె నయో యగ్రజుప్రోలు గావలెనె బల్కి గైకొనక జోటు లే
దె నయం బేల పరిత్యజించె దని సూక్తి నీతి నేఁ జెప్పినన్ 246

క. చిలువకు బదనికఁ జూపిన, చెలువున నాపలుకు వాఁడు నేకొన కలుకక
బలుకక మొగములు జేగుఱు, లొలుఁకగ వడి లేచి యిచట నుండక చనియెన్.

ఉ. వాఁడు మదాంధుఁ డార్య్య లగువారలు వల్కినవాక్యపద్ధతిక
రాఁడు పయోజగర్భనివరంబున లోకవిభుండుఁ దాన యై
నాఁడు రురాత్ము లై సదితినందనులక బలుమందిఁ గూడుకొ
న్నాఁడు శపించినక గినిసినక బని సేయదు వానిపై నిఁకన్. 248

చ. తగనికుమారుఁ డైన మమతారహితస్థితి యొప్పుఁ దండ్రికిఁ
దగనిసహోదరుం డయినఁ దానును బాయుట యొప్పు నన్నకుఁ
దగ దని నిగ్రహించినను దాదృశు లౌదురు గాన వానితోఁ
దగ దిఁకఁ బొత్తు నీ కొక హితం బెఱిఁగించెద విన్ము పుత్త్రకా. 249

శా. లీలోద్యానలతాకుడుంగవిహారల్లేఖాంగనాహాసరు
జ్జాలప్రస్రవదిందుకాంతలహరీసంబంధమందాకినీ
నాళీకోత్పలవాసనాజనితకాంతాయుగ్మలోల్లాస మా
కైలాసంబు వసింప నీకుఁ దగు నింకఁ జేరు మచ్చోటికిన్. 250

ఉ. అచ్చటికేళికావనము లచ్చటికల్పితభూధరోచ్చయం
బచ్చటియచ్చపుంగొలఁకు లచ్చటిబంగరుఁజాయతమ్మిపూ
లచ్చటిరత్నమందిరము లాత్మకు మెచ్చినగూర్చునే కదా
యచ్చటికాఁపురంబునఁ బురారి సఖుం డగుఁ బొమ్ము సాపుకున్. 251

చ. జనకునియాజ్ఞ మాళి నిడి సమ్మద మొప్ప ధనేశుఁ డప్పుడే
ధనమణివస్తువాహనకదంబము నేకొని యాశ్రితుల్ హితుల్
దనయులు సైనికుల్ గొలువఁ దక్కక లంకఁ బరిత్యజించి శం
భుని శరణంబుఁ జేరి ప్రియపూర్వముగా శరణంబు వేఁడినన్. 252

క. శరణాగతసులభుం డగు, హరుఁ డాతని నాదరించి యలకాహ్వాయ మా
పుర మిచ్చి మెచ్చి మచ్చికఁ, బరమాప్తునిఁగా నొనర్చి పరిపాలించెన్. 253

క. అనయము వినయము నయమును, దనసొమ్ముగ మెలఁగుకీర్తిధనుఁ డెచ్చటి కే
గిన నిష్టార్థముఁ జేకొనుఁ, గన రామ ధనేశుఁ డిటుల కాంక్షిత మొందెన్. 254

రావణుఁడు మొదలగురాక్షసులు లంకలోఁ బ్రవేశించుట

మ. జనలోకేంద్ర కుబేరుఁ డిట్లరుగఁ ద్రింశద్యోజనీదీర్ఘుఁ డై
కనకోద్భాసితసౌధ మై సుగృహ మై కన్పట్టునాలంక ని
ర్జన యయ్యెఁ జెలువొందె నొక్కవిభుఁ డాసఁ గూడి వీడొక్కఁ డ
య్యన వేఱొక్కనిరాకకుఁ దనరు వైశ్యాకాంతచందంబునన్. 255

ఉ. అంతఁ బ్రహస్తుఁడుఁ జని దశాస్యున కెంతయు వేడ్కఁ నంతవృ
త్తాంతము విన్నవింప దరహాసముతో సభవారిఁ జూచినఁ
వింతయె నీభుజామహిమ వీఱిఁడి యై పగఁ బూన రాజరా
జింతకు గాసి గాఁడె పుర మీయక యుండిన నంచు వారనన్. 256

క. అది నిజ మూనని పలుకుచు, మదిలోన ముదంబు వొదల మంచిముహూర్తం
బిది యని భార్గవనందను, లదురుగడఁ వచ్చి తెలుప నద్దశముఖుఁడున్. 257

సీ. తనపురోవీథి మాతామహుల్ మదమత్తమాతంగములమీఁదఁ బ్రీతిఁ జనఁగఁ
దనతల్లి కైకసీధవళాక్షి ముత్యాలపల్లకిపై వారిపజ్జ నరుగఁ

దనయిరుదెసల నిద్దఱుతమ్ము లపరిమితానీకినీయుక్తు లగుచుఁ గొలువఁ
దనవెంబడినె ప్రహస్తమహోదరసుపార్శ్వమారీచముఖమంత్రిమణులు నడువ
తే. దివ్యరథ మెక్కి శంఖవాదిత్రవేణు, కాహళాదులరవము లాకాశ మొరయ
ఛత్త్రచామరకేతనచ్ఛాయ లొలయ, వింశతిభుజుండు లంకఁ బ్రవేశమయ్యె.258

మ. అరుసం బొందుచు మాల్యవత్ప్రిముఖపూర్వాదిత్యు లవ్వేళ బం
గరుపీఠంబునఁ బంక్తికంఠు నిడి లంకాపట్టణాధ్యాసి వై
పరిపాలింపుము దైత్యపాళి ననుచుఁ బట్టాభిషేకం బొన
ర్చిరి శుక్రాత్మజదత్తలగ్నమున భేరీశంఖముల్ మ్రోయఁగన్. 259

శా. ఆపాలస్త్యకులేశ్వరుం డిటుల లంకాధీశ్వరుం డై హిత
వ్యాపారజ్ఞుల బంధులఁ సఖుల మిత్రామాత్యులఁ మాన్యభా
షాపూర్వంబుగఁ దత్తదర్హపదవీసంభావ్యులఁ జేసి వి
ద్యాపాండిత్యతపోబలాన్వయవయోహంకారముల్ మీఱఁగన్. 260

శూర్పణఖను విద్యుజ్జిహ్వున కిచ్చి పెండ్లిసేయుట

మ. అనవద్యస్థితి నుల్లసిల్లు చొకనాఁ డాత్మానుజఁ నిండుజ
వ్వని నాశూర్పణఖాఖ్యఁ గన్యఁ గని యుద్వాహంబు గావింప బం
ధునికాయాన్వితుఁ డై తలంచి యలవిద్యుజ్జిహ్వుఁడఁ కాలకే
యునకుఁ బెండ్లి యొనర్చెఁ దల్లిహృదయం బుత్సాహమగ్నంబుగన్. 261

వ. ఈప్రకారంబున శూర్పణఖకు వివాహం బాచరించి యావిరించిపౌత్రజుఁ డొక
శరత్సమయంబున మృగయావినోదం బొనరింపఁ దలంచి సమంచితమణి
మయస్యందనారోహణంబు గావించి ధనుర్బాణంబులు ధరియించి యొక్క
రుండ పోయి యమితాగమసమన్వితం బయి పులస్త్యజనకాననంబునుం బోలె
నున్నయొక్కనిర్జనకాననంబుఁ బ్రవేశించి యచ్చట. 262

రావణుఁడు మయుఁకూఁతురగు మందోదరిని పెండ్లియ్యాఁట

క. సురమృగముల నీఁక నిటువలెఁ, హరియింతు నటంచుఁ దెలుపుననువున నయ్యా
సురశార్దూలుఁడు వనభా, సురమృగముల వేఁటలాడుచుఁ జని యెదుటన్. 263

క. మయునిఁ బ్రశాంతకృపారస, మయుని హతాభ్యాసనియమమహిమాపహృతా
మయుని గుణముదితనరసుర, మయునిఁ దొలుతఁ గైకసీకుమారుఁడు సూచెన్.

వ. చూచి తదనంతరంబ. 265

సీ. హరినీలములకప్పు నళిజాలములయెప్పుఁ గలకొప్పురహి మెప్పు గులుకుదానిఁ
గలువజేకులయేపు ఖంజనంబులరూపు నిరసించువాల్చూపునీటుదానిఁ
దళుకుబంగరుగిండ్లు దులకించువిరిచెండ్లు నడఁగించుపాలిండ్ల నమరుదానిఁ
గండచక్కెరదీవి దండకెంపులతీవి మొలపించుచెంగావిమోవిదానిఁ

తే. దళుకుఁజెక్కులదాని సి గ్గొలుకుదాని
నొఱపు గలదానిఁ దొలుకారు మెఱుపుఁజాయ
హెచ్చుజిగిదాని మయువెంట వచ్చుదాని
బాల నొక్కతెఁ జూచె నప్పం_క్తిముఖుఁడు. 266

క. చూచి తలలూఁచి యెటు లని, యేచినతమిఁ దలఁచె నౌర యీయెయ్యాగం
బీచిన్ని పాయ మీచెలు, వేచెలువలయందుఁ గంటిమే లోకమునన్. 267

సీ. ఈనాతికౌనుతో నెన గాక కాఁబోలు సింగముల్ గుహలలోఁ జిక్కఁజెల్ల
నీబాలనడలతో నెన గాక కాఁబోలు నేనుంగు లడవిలో నీఁగుఁజెల్ల
నీచెల్వచూడ్కితో నెన గాక కాఁబోలు సారంగములు పొదల్ దూఁటుఁజెల్ల
నీకన్యఘనవేణి కెన గాక కాఁబోలు నహుషులు పుట్టలు సొచ్చి యడఁగుఁజెల్ల
తే. నీనెలఁతఁ జేరికాఁబోలు నించువింటి, చెం చతనుఁడయ్య జగముజయించుఁజెల్ల
నీలలన సృష్టి నేసి కాఁబోలుఁ బంక,జాసనుఁడు విశ్వమున స్రష్ట యగుటయెల్ల.

సీ. ఎలదేఁటివిహరణం బెపుడు నొందనిపుల్లకమలంబు దొరసె నిక్కలికిమోము
రాచిల్క ముక్కుఁ జేర్పనిపక్వబింబంబు ప్రతిబింబ మెనసె నిప్పఁడతిమోవి
గండుఁగోయిలకు దక్కనిమావిచిగురుల ఘ్లెసఁగె నీలతకూనమృదుకరములు
నవభుజంగాలింగనమ్ము నేకొననిగేదఁగితావిఁ దెలిపె నీతరుణివలపు
తే. వన్నెగలక్రొన్ననకటారిమన్నె వాఁడు, చిన్న వాఁడు వహించినచికిలికలువ
తూపులన మించె నీచెల్వచూపు లవుర, పెండ్లి లేనట్టు లున్న దిబ్బిసరుహాక్షి.

శా. ఈపద్మేక్షణజాతి యెయ్యదియొ పే రే మందురో యీఘనుం
డీపూఁబోఁడికి నేమిగా వలయునో యే నర్థి నిమ్మన్న చో
నీపూర్ణేందునిభాస్య నియ్యఁడొ కదా యీకున్న నిం తేల సం
తాపం బప్పటి కీతనిఁ గెలిచి యైనఁ దీనిఁ బెండ్లాడెదన్. 270

క. అనుసాహసంబు మది నిడి, వినయము గలవాఁడపోలె వింశతిభుజుఁ డా
యన పోవు త్రోవ కడ్డము, చని వినతి యొనర్చి పలికెఁ జతురత్వమునన్. 271

ఉ. ఓమహితాత్త యీవిపిన ముగ్రమృగాకుల మిప్పు డిందు మీ
రేమిటి కేగుదెంచితిరొ యెప్పుడు నెచ్చట నుందు రేమి మీ
నామము లానుపూర్వ్యగ వినఁ వలతుఁ వినిపింపుఁ డన్న వీ
తామయుఁ డామయుం డను దశాస్యునితోఁ గలరూప మేర్పడన్. 272

క. దానవశిల్పాచార్యుఁడ, నేను మయుం డనెడువాఁడ నిందువదన యీ
మ్మానిని మందోదరి యనఁ,గా నొప్పు మదీయపుత్రి గాంభీర్యనిధీ. 273

ఉ. నామహనీయశిల్పమును నాసుగుణంబులు మెచ్చి దేవతల్
హేమ యనఁ బ్రసిద్ధి వహియించిన యచ్చెర లేమ నిచ్చి రా
హేమకుఁ గా మనోజ్ఞ మగు హేమపురంబు సృజించి యచ్చటన్

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D.P.R I.
Acc. No.

హేమను గూడి యేను సుఖియించితి పంచశతాబ్దముల్ రహిన్. 274

శా. ఏమో యీశ్వరమాయ యే నెఱుఁగ తండ్రీ హేమతో నున్నచో
వ్యామోహంబునఁ బెద్దకాలము ఋణంబై తోఁచు నాచెల్వనె
మ్మో మొక్కించుక చూడకున్న నిమిషంబున్ గల్ప మా వేయు నే
లా మే లెట్టిదొ దాని యిల్లు పెడఁబాయఁ లే నహోరాత్రముల్. 275

శా. ఆయెఁ బోయెను నాఁటిజోలి యిఁక నేలా యీవలఁ వింటివే
యోయయ్యా యటు గొన్ని నాళ్లు సన నాయోగంబునఁ దొహృద
శ్రీ యప్పద్మపలాశలోచన ధరించెఁ గాంచె మాయావి యీ
మాయావిఁ మఱి దుందుభిఁ బిదప నిమ్మందోదరీకన్యకన్. 276

చ. అనిమిషు లంతటఁ బిలువ నంపిన న న్నెడఁబాసి హేమ వో
యిన నది లేనిచోట వసియింప సహింపక సంసృతిప్రవ
ర్తనము జుగుప్స గాఁ గని విరాగుఁడ నై తప మాచరింపఁ బో
వనె సమకట్టి యీసుత వివాహము సేయఁ దలంచి యిమ్మెయిన్. 277

క. తగువాని నెందుఁగానక, జగతిఁ గ్రుమ్మరెద రాత్రిచరశేఖర నీ
దగుకులము నామ మే వినఁ,దగుదుఁ ననుచుఁ దోఁచె నేనిఁ దగు వివరింపన్.278

ఉ. నా విని పంక్తికంఠుఁడు మనంబున సంతస మంది యో మహా
త్మా విను నాకు బ్రహ్మ ప్రపితామహుఁ డేను బులస్త్యపౌత్రుఁడఁ
బావనమూర్తి విశ్రవుఁడు మజ్జనకుండు జగంబునఁ దశ
గ్రీవుఁడు నాఁ బ్రసిద్ధుఁడ నరీణపరాక్రమధైర్యధుర్యుఁడన్. 279

మ. లవణాంభోధిగభీరఖేయవృత మాలంకాపురం బేలుదుఁ
స్వవయోరూపకులానురూప యగుకన్యఁ గోరుచున్నాఁడ లే
దు వివాహం బని పల్కినఁ మయుఁడు సంతోషించి యర్హ్యం డితం
డవు మత్పుత్రిఁ బరిగ్రహించుటకు నూహాపోహా లింకేటికిన్. 280

క. అని కృతనిశ్చయుఁడై య,ద్దనుజమణికి దారవోసెఁ దనపుత్రి మయుం
డనలునిసన్నిధి నతఁడుఁ, దనరుచుఁ బాణిగ్రహణముఁ దగ నొనరించెన్. 281

శా. మాణిక్యోజ్జ్వలకంకణస్ఫురిత మామందోదరీకన్యకా
పాణిఁ బట్టిన సాత్త్వికోదయము సూపట్టఁ దశగ్రీవుమై
క్షోణీనాయక యెంతతామసగుణస్థుం డైనచో సద్గుణ
శ్రేణిఁ మించినవారిపొం దొలసినఁ జేకూరుఁ దదాభ్యుదయమున్. 282

ఉ. రాక్షసరాజ్యలక్ష్మి యన రంగు వహించినయప్పయోజపు
త్రేక్షణ నిట్లు పెండ్లి యయి యెంతయు వేడ్కఁ దశాస్యరాక్షసా
ధ్యక్షుఁడు మాఁపకుఁ బహువిధార్చన లిచ్చిన నాతఁడుఁ లలా
టాక్షుని నైన నొంచునొక యద్భుతశక్తి యొసంగి ప్రేముడిన్. 283

క. ఇది పరమఘోరసాధన, మెదిరించిన నెట్టిపగతు నేనిఁ జెఱుచు బె
ట్టిదుమిూఁదఁ గాని వైవకు, మద రొందెడువారిమిూఁద నని వీడ్కొనియెన్.

తే. రామయాశ క్తిఁగొనికాదె రావణుండు, మున్ను మనలక్ష్మణునినొంచిమూర్ఛవుచ్చె
నదియుఁబెనులోభిఁ బ్రార్థించునర్థియాశ,వలె నిరర్థక యై చన్న వగలఁ బొగిలె.

కుంభకర్ణ· విభీషణుల వివాహము

మ. అవి యెల్ల ఁ రఘువీర నీవెఱుఁగవే యాగాథ లట్లుండె ని
ట్లు వివాహోత్సవ మాచరించి దశకంఠం డంత సౌదామనీ
చ్ఛనిమిూ టౌబలిపుత్రికాదుహిత వజ్రజ్వాల యఁ దాని బాం
ధవు లౌరా యనఁ గుంభకర్ణునకు నుద్వాహం బొనర్చెఁ రహిన్. 286

మ. సరమఁ గేసరమంజుసౌరభవతిఁ సౌందర్యలీలావిలా
సరమఁ భాసురమన్మథాస్త్రతులితఁ శైలూషగంధర్వ్యఁ
ఖరుకన్యామణిఁ జిన్నతమ్మునకు వేడ్కఁ బెండ్లి సేసెఁ నిశా
చరవంశాగ్రణి యద్దశాననుఁ డెదఁ సౌభాగ్యపాత్ర ముప్పొంగఁగన్. 287

మేఘనాదునిజననము

ఉ. ఆదటఁ గొన్ని నాళ్లకు దశాస్యునిపట్టపుదేవి యైనమం
దోదరి గాంచె నొక్కసుతు నుద్ధతు నాతఁడు పుట్టినప్పుడే
రోదసి భేదిలఁ సురవరుల్ బెగడఁ ఘనలీల మ్రోయఁగా
నాదృతి మేఘనాదుఁ డనునాఖ్య యిడెఁ జనకుండు వేడుకన్. 288

చ. చిదుగుల వృద్ధిఁ బొందుశిఖిచెల్వున నద్దశకంఠపుత్రుఁ డ
భ్యుదయముఁ జెందుచుండెఁ బిత్రపోషణపెంపున నక్కమారుఁడే
కద మఱి యింద్రజిత్తనఁ బ్రకాశిలె నత్తెఱఁ గెల్ల జానకీ
హృదయసరోజమిత్ర వివరించెద మిూఁద గథాక్రమంబునన్. 289

కుంభకర్ణునకు నిద్రింప దశగ్రీవు డొకయిల్లు గట్టించుట

చ. వినుమటమిూఁద బ్రహ్మ యొదవించిననిద్దురమబ్బు కుంభక
ర్ణునిమొగ మూని జాగ్రదవరోధ మొనర్చినఁ బవ్వళింపఁగాఁ
దనకొకయిల్లు గావలయు దానవనాయక యంచు నన్నతో
ననుటయు నాతఁ డప్పనికి నప్పుడ పంచె ననేకశిల్పులన్. 290

వ. వారును దదాజ్ఞ శిరంబున ధరియించి తత్క్షణంబ. 291

సి. చిలికిప్రాఁగెంపుటిట్టికలగోడలు వెట్టి వజ్రంపుగారలపను లొనర్చి
మూలతొరాకంబములు పెక్కుజతసేసి జాళువాప్రతిమలచా లమర్చి
తులకించుపవడంపుదూలముల్ పయి నుండి పచ్చతొపలకలు పాదుకొలిపి
పులుదిండిరామొ త్తములలోవ లమరించి స్ఫటికసోపానముల్ సంఘటించి

తే. పుష్యరాగవితర్దికల్ భూరిచంద్ర, కాంతజగతులు గోమేధికపుఁదలుపులు
కళుకుముత్యాలసోరణగండ్లు వేడ్క, నేయఁ బడకిల్లు గట్టి రాశిల్పివరులు. 292

క. ఆమడనర వెడలుపు మూఁ, డామడ నిడివియును గలిగి యతిరమ్యం బై
రామ ఘటకర్ణుపటుని, ద్రామందిర మలరు మృదులతల్పతతులతోన్. 293

వ. అటుల ధవళప్రభాపహసితకైలాసం బగుతన్ని వాసంబున. 294

సీ. కిన్నరాదులఁ గిట్టి గెలుచునాందోళంబు మించఁ బల్మఱుఁ గల్పరించుకొనుచు
దిక్కరుల్ సెవు డొంద దేవతల్ వెఱ సెంద బెట్టుగా గుఱుకలు వెట్టుకొనుచుఁ
గలలోన దిక్పాలకులమీఁదఁ జని మాఱుకొనువారిఁగని పండ్లు గొఱికికొనుచు
నెలవుల లాల చిప్పిల నప్పటప్పటి కించుకించుక చప్పరించుకొనుచు

తే. మరలుచును బొర్లుచును మేను మఱచి మిగులఁ
జెమ్మటలఁ దొప్పదోఁగుచు నిమ్మళించు
నిబిడతామససుఖ మిచ్చు నిద్రఁ గలిసి
కాలముఁ గ్రమించె నకుంభకర్ణుఁ డధిప. 295

దశగ్రీవుండు గరుడప్రముఖుల బాధించుట

క. క్రూరుఁడు దశముఖుఁ డంతఁ బ, యోరుహభవదత్తవరమదోద్రేకమునఁ
మేర దలంపక దుష్ట, ప్రారంభమునందె బుద్ధి యలవఱిచె నృపా. 296

వ. అది యెట్లనిన. 297

సీ. గరుడుల గరుడులకంబంబులనె కట్టి గంధర్వగంధర్వగతు లడంచి
యక్షులఁ బక్షులయటుల పాఱఁగఁదోలి ఖచరులఁ గుచరులఁ గా నదల్చి
కిన్నరు లెన్నరు తన్నని నొప్పించి సిద్ధులఁ బద్ధులఁ జేసి కలఁచి
సాధ్యులు సాధ్యులై శరణుఁ బొందఁగఁ జేసి యమరులఁ జమరులయండ కనిచి

తే. భోగుల విభోగుల నొనర్చి యోగితతి వి, యోగితతివలె బలువెత నొందఁజేసి.
చారణానిలతుషితభాస్వరుల నొడిచి, యిచ్ఛతేజంబుఁ జూపె లంకేశ్వరుండు. 293

మ. హవనంబుల్ భువనంబులుఁ జెఱుచు మాయఁ దాల్చుఁ గూల్చుఁ సుధా
శివనంబుల్ పవనంబులీల ద్విజులఁ ఛేదించి భేదించుఁ ద
ద్భవనంబుల్ భువనంబు లున్నతటినుల్ బంధించి మ్రందించు స
త్పవనంబుల్ ప్లవనంబుఁ జెంద గిరు లుద్యన్మృష్టి నొంచుఁ వడిన్. 299

ధనాధిపుఁడు దశగ్రీవునకు నీతిఁ దెల్ప దూతను బంపుట

ఉ. ఆతఁడఁ గొన్ననాళ్లకు ధనాధిపుఁ డంతయు నాలకించి దు
ర్నితి వహించుతమ్మునికి నీతియు ధర్మ్మవుఁ దెల్పుకూరిమిఁ
దూత నతిత్వరఁ బనుప దుశ్శకునంబులతోడ లంకకుఁ
భీతిల కేఁగి వాఁడును విభీషణు ముందఱ కాంచెఁ గాంచినన్. 300

ఉ. అన్నయశాలి వానిహృదయం బలరంగ బహూకరించి మా

యన్నకు నేమమే పదిన హర్షముఁ గాంచునె పుత్త్రు లెల్ల సౌ
ఖ్యోన్నతులే కదా కుశలయుక్తులె యాప్తులు మంత్రు లాశ్రితుల్
ని న్నిట కేల యంపెఁ బతి నేఁ డన నంతయు వాఁడు దెల్పినన్. 301

తే. కొంత చింతించి మనహితోక్తులు సగౌర,వముగ వినసేర్చునే పంక్తివదనుఁ డేల
యన్నయిప్పనిఁ దలపెట్టె నైన నేమి, వచ్చితివికద రమ్మని వానిఁ గొనుచు 302

మ. గణనాతీతనిశాచర స్తవము లాకర్ణించుచుఁ గంకణ
క్వణనంబుల్ దగఁ జామరంబు లమరీవారంబు వీవఁ సభాం
గణసమ్మర్దము వేత్రహస్తు లుడుపంగా నిండుకొల్వున్న రా
వణునిఁ జేరి విభీషణుం డెఱిఁగి క్రేవఁ దూతఁ గాన్పించినన్. 303

క. ధనదునిదూతయు వినయం,బున నించుక చేరి మ్రొక్కి ముకుళితకరుఁ డై
దనుజులబహుసమ్మర్దం,బున నొదుఁగుచు నిలిచి బంధ్తిముఖుతో ననియెన్. 304

ఉ. స్వామి పరాకు దైత్యకులచంద్ర త్వదగ్రజుఁ డైనకిన్నర
గ్రామణి వంశవిత్తగుణగౌరవయుక్తి సమానుఁ డౌట మీ
సేమము వేఁడి మీకొకవిశేషహితం బెఱిఁగింపు మంచు న
న్నీ మెయిఁ బంచె నెయ్యము వహించి వినుం డది విన్నవించెదన్. 305

చ. సమతఁ బరోపకారకృతి సల్పుటయే సుకృతంబు ఘోరపా
పము పరపీడ సేయుటయె బ్రహ్మకులంబునఁ బుట్టి దేవతా
ప్రముఖవిరోధములఁ నెరపఁ బాడియె ధర్మముచేతఁ గాదె యీ
సమధికసంపదల్ దొరసి సంతత మందఱమున్ సుఖించుటల్. 306

ఉ. నాస్తికుఁడున్ శఠుండుఁ గులనాశకుఁడున్ గను దుష్టవర్తనం
బాస్తికతాధురంధరున కర్హ మె యద్భుతనిష్ఠచే నజో
పాస్తి ఘటించినాఁడవు కృపాగుణపూర్ణుఁడ వై భుజాబల
ధ్వస్తులఁ జేయ నేల సురవర్యుల నార్యుల ధర్మధుర్యులన్. 307

ఉ. నందన మాది యాసురవనంబులఁ గూల్చితి వప్సరోవధూ
బృందము బల్మిఁ బట్టి చెఱఁ బెట్టితి వాగ్యులు సేయుయాగముల్
ధ్వందఁగఁ జేసి తార్తు లగుమౌనులఁ జంపితి వస్మదాదు లే
మందురొ యఁట భయం బెఱుఁగ వైతివి తెల్పెడి దెట్టు నీ కికన్. 308

ఉ. గొట్టుతనానఁ దఁ వెడలఁ గొట్టినఁ దిట్టను రట్టడంచుఁ దో
బుట్టువనౌట నొం డనక పోయితిఁ బల్మఱు బెట్టు సూపినఁ
జుట్టము లైనఁ దాళుదురె శూరతయే జడదారిపెద్దలఁ
బట్టి వధించుటల్ వెడఁగుభావము మానఁ గదయ్య తమ్ముఁడా. 309

మ. హిమవత్పర్వతతుంగశృంగమున నే నిన్నాళ్లు శైవవ్రతం
బమితశ్రద్ధ నొనర్చి వచ్చి భవదీయాజ్ఞత్య మాలించి ధ
ర్మము గా దంచుఁ బ్రబోధ సేసితి ననుఁ బాటించి వంశోచిత

క్రమమున్ గైకొను మంచుఁ దెల్పు మనె యక్షస్వామి రక్షోధిపా. 310

మ. అదిగా కన్యలకల్మిఁ గన్గొని యసూయామగ్నుఁ డౌవాని కా
పద సేకూరు నవశ్య మట్టియశమున్ బ్రాపించె మీ మాయన్న యే
యది తా రాక్షణగ విన్నవింతు వినుఁడం చద్భూత కేల్గోయి నె
న్నుదుటఁ జేరిచి పల్కెఁ గ్రమ్మఱి మదాంధుండౌ దశగ్రీవుతోన్. 311

మ. దితిజాధీశ్వర యొక్కనాఁడు తుహినాద్రిఁ జేరి మీ మాయన్న యం
దతిసౌభాగ్యనిరూఢి శంకరునియర్ధాంగంబునఁ మించుప
ర్వతరాట్కన్యక నట్టె చూచి నెటు సంప్రాప్తించె నీభాగ్య మీ
సతి కంచుఁ దనసవ్యనేత్రమున నీర్ష్యారోషమగ్నాత్ముఁ డై. 312

ఆ. ఇటుల కుటిలబుద్ధి నీక్షించుయక్షేశు, సవ్యలోచనంబు క్షణములోన
దివ్యయోగమహిమ దేవి దగ్ధము సేయ, నేమి సేయుఁజాడ నింక ననుచు. 313

క. విత్తవిభుఁ డడిలి యగ్గిరి, యుత్తరశృంగమున నియమయుక్తి నిలిచి య
ష్టోత్తరదశశతవర్షము, లుత్తమశైవవ్రతంబు లొనరించునెడన్. 314

ఉ. భూరిజటల్ ప్రవాళములపొల్పుఁ గనఁ ఘనబాహుశాఖలఁ
మీఱి యపర్ణ పర్ణరుచి మేకొనఁ గ్రొన్నెలరేక కోరకా
కారముఁ బూన నీలగళకాంతులు తేఁటులనీటుఁ జెంద మం
దారములీల శూలి ధననాథునకుఁ గనుపించి యిట్లనున్. 315

ఉ. మెచ్చితి నీతపంబునకు మీ టగునిష్ఠకు నిర్మహావ్రతం
బచ్చపుబత్తి నెవ్వరుఁ బ్రయత్నముతో నిటు సంఘటింప లే
రచ్చుగ మున్ను నే సలిపినట్టులె సల్పితి వీ వొకండవే
యిచ్చితి నాసఖిత్వము వహింపుము మత్తులితప్రభావమున్. 316

తే. దేవి నేదృష్టి గంటి వాదృష్టి యొకటి
యును ధరారేణుపరివృతజ్యోతిగతిఁ బి
శంగరుచిఁ గాంచు నేకపిశంగనయనుఁ
డనఁగ నందున వెలయుదు వనఘ నీవు. 317

చ. అని వర మిచ్చి శూలి రజతాద్రికి నెచ్చెలికాని వెంటఁ దో
డ్కొని చనుదెంచె న ట్లగుట గోప మసూయయుఁ గీడు ధర్మవ
ర్తనము సమస్తబాంధవహితం బగునగ్రజుబుద్ధిమాటఁ జే
కొనుము శుభంబు మాన్పుచెడుగుందన మేలని దూత దెల్పినన్. 318

దశగ్రీవుఁడు ధనేశ్వరునిదూతం జంపి యలకాపురిపై దండెత్తుట

మ. పదిమోమున్ ప్రళయార్కబింబములరూపం బూనఁ గోపంబునఁ
రదసంఘట్టన మాచరించుచు నదభ్రభ్రూకుటుల్ మీఱు ని
ర్వ్యసికన్నుల్ జ్వలితాగ్నికుండములయుగ్రత్వంబు సూచింప మూ
ర్ఖ దశాస్యుం డలదూతఁ జూచి మిగులన్ గ్రూరాత్ముఁ డై యిట్లనున్. 319

తే. మంచితనమున నీతి బోధించువాఁడ, పోలెఁ దనయు గ్రతపమును శూలితోడి
చెలిమియును గల్మిబలిమియుఁ దెలుపఁబంచి,నాడె మీదొర నాచెంత నానలేక.

ఉ. రొక్కముఁ గన్న కల్మియును రుద్రునిచెల్మియు నమ్మి కొన్నిదు
ర్వాక్కుల వాఁడు దెల్పి యిటు రమ్మన నీ వెటు లాడ వచ్చితే
యిక్కడ మూర్ఖ యం చడిదమె త్తి వధింపకుఁ డంచుఁ దమ్ముఁడున్
మ్రొక్క నదల్చి దూతశిరముఁ దెగవ్రైసె వివేకశూన్యుఁ డై. 321

మ. అలకాధీశునిదూత నిట్లతఁడు ప్రాణాఁతంబు నొందించి యా
తలయుఁ మొండెమును గొల్వులో మెలఁగుభృత్యశ్రేణిపాల్ సేసెఁ బ్ర
జ్వలితాత్యుగ్రదవాగ్ని నే విడిచినం జల్లారునే నీతివా
క్కుల మూర్ఖుండు శమించునే కినుకఁ గాకుత్స్థాన్వయగ్రామణీ. 322

క. చెనఁటి యని దశముఖుని ననఁ, బనిలే దతనికి హితోక్తిఁ బ్రకటింపఁ దలం
చినధననాయకు ననవలె, జనవర విను మంత నద్దశగ్రీవుండున్. 323

తే. తనయమాత్యులఁ గనుఁగొని ధనదుమాట,వింటిరే యిప్పుడెంత గర్వించినాఁడు
మాకుఁ దనకున్న పాటివివేక మున్న,దే ప్రబోధింపఁ దాఁ గాక యెవ్వ రింక.324

ఉ. పట్టణ మాక్రమించి తనుఁ బాఱఁగఁ దోలిన నోర్చి తాను దో
బుట్టువు గాన పోయె నఁట పోవక నిల్చిన నేమి సేయునో
గట్టిగఁ జూత మిప్పు డలకాపురి ముట్టడి చేసి గట్టువిల్
పట్టినదిట్టఁ గూడి మనపై భుజశౌర్యముఁ జూపుఁ గా కిఁకన్. 325

ఉ. మాన్యుఁ డటంచు నెందు బహుమాన మెఱుంగక యక్షుఁడే యసా
మాన్యవిరోధకృద్వచనమార్గణపంక్తుల నొంచె నింద్రము
ఖ్యాన్యులు నన్ను గెల్వఁగఁ బ్రయత్నముసేయుట యుగ్గడించె నీ
హైన్యము దీఱ నింక ధనదాదిదిగీశుల గెల్వఁ బోఁ దగున్. 326

ఉ. లెమ్ము ప్రహస్త తోల్త నవలీల ధనేశుని గెల్వఁ బోయెదఁ
బొమ్ము బలంబుఁ గూర్వ మన ప్రోలను గల్గినవీరదైత్యులఁ
దెమ్ము జయానకార్భటులు దిక్కులఁ బిక్కటిలంగ నాబడిఁ
రమ్ము రయమ్ముతో నన భరంపడి యాతఁడు నట్ల చేసినన్. 327

సీ. శాతమన్యవశిలాచక్రఘుర్ఘురదీర్ఘ రావంబు దిక్కుల వ్రక్కలింప
గారుత్మతద్యుతిస్ఫారసైంధవఖురోద్ధురసముద్ధతుల నిద్ధర చలింప
సారసారసరాగచారుకేతనకాంతు లాకాసమణివీథి నపహరింప
ఘనఘంటికాఘణంఘణనాదమున ధరాధరగుహాళులు ప్రతిధ్వను లొసంగ
తే. శరశరాసనముసలముద్గరకృపాణ, తోమరగదాదిసాధనస్తోమపూర్తి
మిక్కుటంబై నయొక్కతేరెక్కి వెడలె, వింశతిభుజుండు త్రిలోక్యవిజయకాంక్షఁ.

క. మారీచమహోదరశుక,సారణధూ మ్రాక్షముఖ్యసచివులలోఁ బెం
పారఁ బ్రహస్తుఁడు ముంగలి, యై రాక్షససేన నడపె నప్పుడు నృపాలా. 329

క. మల లూటాడ నదీనద,ములు గలఁగఁగఁ జండవిపినములు గూలఁ బురం
బులు బెదర ముహూర్తంబునఁ, బలలాదబలంబు లలకపజ్జకుఁ జనియెన్. 330

సీ. చరనీలగిరిశంక సవరించుమదమత్తకరులదంతురదంత కాండరుచులుఁ
దనువు లొందినగాడ్పు లననొప్పును త్తమాశ్వములముత్యాలకళ్లెములరుచులు
బలుమేరువులతీరు గలతేరులను మీఱుకళుకున జ్రప్పుబండికండ్లరుచులుఁ
గలనైన భయమెఱుంగనిభటోత్కరమెత్తువిచ్చుకత్తుల నిచ్చ హెచ్చురుచులు

తే. ధవళకేతనరుచులు ఛత్త్రములగుచులుఁ, జామరంబులరుచు లొక్కసారి నిగిడి
మెండుకొని వెండికొండపై నిండ నాప్ర,చండభుజబండుఁడాతఁడుదండువిడిసె.

క. అని కుంభజుఁ డెఱిఁగించిన, విని నవ్వుచు రాముఁ డవల వింశతిభుజుఁడుర్
ధనవిభుఁడును బోరినవిధ, మనఘూ విన వలతుఁ దెల్పు మని యడుగుటయున్.

ఆ శ్వా సా ం త ము

ఉ. నందకుమార మారద సనందననారదమానసాంతరా
ళిందవిహారి హరిమురళీమృదుగానవిలోలగోపికా
నందనిదాన దానవఘనాఘనభిన్నరదుల్లలద్ధరు
ద్బృందతురంగ రంగదమరీజనరంజన రాసఖేలనా. 333

క. వనదారుణశిఖివారణ, వనదా మదవారణేంద్రవరద జగత్పా
వనదాపజననిరూఢా, వనదాక్షిణ్యాదిసుగుణవరరత్ననిధీ. 334

పంచచామరము. సనాతనప్రసిద్ధిపూరుషత్వకీర్తిభాజనా
జనాదిలోకసంగిమౌనిసంఘసౌఖ్యసాధనా
ధనాధినాథనందనాత్మతాపహృత్కృపాఘనా
ఘనాత్మరూపదర్శనోత్సుకత్సరోరుహాసనా. 335

గద్యము. ఇది శ్రీమదనగోపాల కృపాలలితకటాక్షవీక్షాసమాసాదిత చతుర్విధాన వద్యకవిత్వవిద్యావధానాధునాతన భోజరాజ సకలవిద్వజ్జనాభివర్ణితోదీర్ణ వితీర్ణవైభవాధఃకృతరాజరాజ రాజయోగసామ్రాజ్య లక్ష్మీవిలాస ధురంధర ధరాధిప సభాంతర స్తవనీయ నయకళాయుగంధర బంధురమనీషావిశేషమంథాన వసుంధరాధర శోధితాగణిత గణితశాస్త్రరత్నాకర వినయాదికగుణరత్నాకర కంకంటివంశపయఃపారావార పరిపూర్ణసుధాకరాప్పయామాత్య సంక్రందన నందన విజ్ఞానవిభవ విజితసనందన విష్ణుమాయావిలాసాభిధాన యక్షగాన నిర్మాణప్రవీణతానిధాన పాపరాజప్రధాన ప్రణీతం బైన శ్రీమదుత్తరరామా యణం బనుమహాకావ్యంబునందుఁ ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు

శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః.

శ్రీమదుత్తరరామాయణము

తృతీయాశ్వాసము

వనితానిభనీళా

దేవీకుచమృగమదాభదేహరుచిఝరీ

గోవర్ధనలీలాధృత

గోవర్ధనశిఖరి వేణుగోపాల హరీ. 1

తే. అవధరింపుము కుంభసంభవమహర్షి, చంద్రుఁడిట్లను శ్రీరామచంద్రుఁ జూచి
జానకీనాథ యిటు లద్దశాననుండు, విత్తవిభుపీటిపై దండు విడిసినపుడు. 2

మ. భటకోలాహలముల్ మహారథికశుంభచ్ఛంఖఘోషంబు లు
ద్భటదంతావళబృంహితంబులు హయప్రత్యగ్ర హేషార్భటుల్
పటహోద్యద్భుతవాద్యభేదరవముల్ బ్రహ్మాండభాండచ్ఛిదా
పటిమన్ మించె విరోధిరాడ్యవతిగర్భభ్రూణముల్ భేదిలన్. 3

కుబేరుడు దశగ్రీవునిమీఁదికి యక్షులను బంపుట

వ. అప్పు డప్పర్వతప్రదేశంబున నుక్కళం బున్న యక్షకింన్నరు లన్నరువాహానున కిది
విన్నవింపకయ మించి మన మొక్కించుక శరపరంపరల ముంచిన మాట వచ్చు
నని కొంచి కొంద అందుఁ దరలక కొంద అలకాపురంబున కరుదెంచి యుదం
చిత్ప్రాభవంబు మెండుకొన నిండుకొలు వున్నకిన్న రేశ్వరున్ బొడగని. 4

క. వందనములు సేసి పరా, కిందుకళామౌళిమిత్ర యిదె నేఁడు చమూ
బృందముతో దశవదనుఁడు, నందాతీరమున విడిసినాఁ డని తెలుపన్. 5

తే. ఆకుబేరుఁడు నవ్వి బళా మఱేమి, దశముఖుఁడు మంచిపనిసేయఁ దలఁచె హితవు
దలఁచినఁ మజీమిక్కు-కోఁతలనుమాట, నేఁడునిజమయ్యె నిఁక నేల నెవరు దలఁప.

ఆ. మొగముఁ బొడువ లేనిముంగోప మిఁక నెప్పు, డలకఁజొచ్చె నేనిఁ జులుకనగుదు
మటుల చేయ నీయ కాఁగి భండన మాచ,రింపుఁ డనుచు వారిఁ బంపుటయును.

యక్షరాక్షసులయుద్ధము

ఉ. యక్షవరాజ్ఞ మాళి నిడి యక్షులు నక్షుల నిప్పు లుర్వ్ల హ
ర్యక్షములో యనఁ గపికపార్భటు లభ్రము నిండఁ జేయుచుఁ

రాక్షససేనఁ డాఁకి రల రాక్షసులుఁ నలిరేఁగి మార్కొనఁ
ద్రక్షధరాధరం బదరె నంబుజపత్రగతిఁ దదుద్ధతిన్. 8

మ. అసిఘుర్ఘోదితవిస్ఫులింగమయ మై యస్త్రానలాభీలకీ
లసముజ్జృంభిత మై గదాముసలకూలప్రాససంప్రేరణా
వసరానోన్యకృతాభినందనవచోవ్యాపార మై యక్షరా
క్షససంగ్రామము సూచుఖేచరులకుఁ గల్పించె దృక్పర్వముల్. 9

శా. దోరుత్తుంగతరంగముల్ నిగుడఁ దద్ఘోచాసిమీనప్రభల్
మీఱఁ సైనికచంద్రు లుబ్బొసఁగ గాంభీర్యం బవార్యంబుగా
భేరీభాంకృతిరావ మొప్పఁ గరిభూభృత్తోఁటి మీ టొందఁగాఁ
బోరాడెఁ వడి యక్షరాక్షసబలాంభోరాసు లొండొంటితోన్. 10

11

వ. అప్పుడు.

ఉ. కూలెడు నేనుఁగుల్ దెరలుగుఱ్ఱములుఁ వడి ద్రెళ్లు తేరులుఁ
ద్రాలెడి యెక్కములు దునిసి వమ్మగుఁ చత్త్రము లాడునట్టులుఁ
దూలెడి రూపులుఁ దొరఁగుతోరపునెత్తురు టేఱు లందుపైఁ
దేలెడుపీనుఁగుల్ గలిగె ధీరతఁ బోరెడు రెండుసేనలన్. 12

ఉ. రాక్షససేనముందటఁ దిరంబుగ నిల్చి రణం బొనర్చు న
య్యక్షులఁ జూచి పం క్తిముఖుఁ డక్షముఁ డై నిజసైన్యరక్షణా
ధ్యక్షుల మార్కొనఁ బనిచి తానును నిర్వదిచేతులఁ గదా
సిశూరికాదిసాధనవిశేషవిజృంభము గానుపించినన్. 13

చ. చెదరక యక్షులుఁ దనుజశేఖరు బి ట్టెదిరించి భీకర
ప్రదరపరంపరల్ గురిసి పైపయి నైకవిధాయుధచ్ఛటల్
గుదిగొన నించి బీరమునఁ గో యని యార్చినచో మహోదరుం
డుదురున నొక్కఘోరగద యూని కృతాంతునిలీల సుగ్రుఁ డై. 14

క. వాయువు బలువడిఁ గుజములఁ ద్రోయు తెఱంగున గదాహతులచే క్షితిపాల్
గా యక్షసేనఁ గూల్చె భళి యని శుకసారణాదు లెల్ల నుతింపన్. 15

క. శుకసారణధూమ్రాక్షు,దికసేనాధీశు లొక్కఁ డెస దశకంఠుం
డొకఁ డెస యక్షుల జమువీ,టికి నతిథులఁ జేసి రోహటింపక యధిపా. 16

ఆ. అపుడు పఱచుయక్షు లతిభీతులై పూరి, మఱచుయక్షు లొడలు పఱచుయక్షు
లఱచుయక్షు లై మహావాతధూతజీ,మూతరీతిఁ జని రరాతు లలర. 17

ఉ. విచ్చిన నొచ్చినఁ వెఱచి వేఁడిన నోడిన వారిఁ బోవ నీ
కచ్చెడుగుల్ దయారహితు లై యలకాపురిఁదాఁక గోటలోఁ
జొచ్చినదాఁక వెంటఁబడి శూలములఁ బలితంపుటేఁటెలఁ
గ్రుచ్చిరి మోచ్చి వచ్చి రదిగో యని పౌరులు దల్లడిల్లఁగన్ 18

సంమోహకంటకుం డనుయక్షవరేణ్యుఁడు యుద్ధము సేసి పాఱి పోవుట

మ. ప్రకటక్రోధమునఁ ధనాధిపతి పంపఁ వేగ సంమోహకం
టకుఁ డఁ యక్షవరేణ్యుఁ డొక్కఁ డపు డడ్డం బై పురద్వార ము
త్తునకతం జొచ్చునిశాటకోటిపయి శక్తుల్ దోమరంబుల్ శర
ప్రకరంబుల్ గురియించి నిల్చెఁ దనశౌర్యం బందఱుఁ మేలనన్. 19

శా. ఆరక్షోబల మాతనిఁ గడవలే కాకంపముఁ జెందఁగా
మారీచుం డెదిరించి శాతశరసంపన్నత్వముఁ జూప న
వ్వీరుండుఁ గద యెత్తి వానిశిరముఁ ద్రెయఁ వెసఁ గూలె స
త్వ్వారంభం బుడి వోవ నేలఁ బడుపుణ్యభ్రష్టుచందంబునన్. 20

ఉ. కూలి ముహూర్తమాత్రమునకుఁ దెలివిఁ గని తాటకేయుఁడుఁ
వాలుమెఱుంగుఁదూపు లనివారణ యక్షునిమేన గ్రుచ్చి యా
భీలతఁ జూపినఁ సమరభీతి జనించి యతండు దాళఁగాఁ
జాలక వీఁగి పోయిన నిశాచరు లార్చిరి సంభ్రమంబునన్. 21

వ. ఇవ్విధంబున సంమోహకంటకుం డా మోహనంబు విడిచి మోహధర్మంబు దల
కడచి పాఱిన మీఱినకౌతుకంబునం బడిమొగంబులఁ గుతుకం బగుమంద
స్మితంబుతో నలకమొకంబు దాఁటి మేటికిరీటి పచ్చఁజాజంతులఁ గనుపట్టుకోట
వాకిటిరచ్చపట్టుకొట్టంబున నట్టనడితెరువుం బట్టుకొని నూర్తొనలపట్టెంబు వట్టు
వేల్పుఁజలుపలఁ గట్టిన గోపురంబు డాసి వాసిగలచిగురుఁదొగరులం దెగడుపగ
డంపుద్వారబంధంబు లురలం ద్రోచి మగఁజాలబోరుతలుపులు వీడఁ దన్ని
పదాఱువన్నెహొన్నుపనులఁ జూడఁ జూడవేడుక యగునగరిముందరి
వైడూర్యతోరణస్తంభంబుకడకఁ స్తంభసంరంభమునఁ జొచ్చి వచ్చునక్కుంభ
కర్ణాగ్రజుఁ గనుంగొని.

దౌవారికుం డగుసూర్యభానునిఁ దుత్తమురై పడ దశగ్రీవుండు గొట్టుట

తే. అచటిదౌవారికుఁడు మహాహసితతీవ్ర
భానుఁ డగుసూర్యభానుఁ డప్పుంక్తిముఖున
కడ్డ మై యెందు వచ్చెద వనుచు నతని
జుట్టు నరుదెంచుదైత్యుల బిట్టదల్చె. 23

ఉ. సింధువు మించి రా విడనిచెల్లెలికట్ట లెఱుంగునఁ సురా
బంధుబలంబు నిల్పి నిలుపఁ నిల కేఁగెడుపంక్తికంఠు గ
ర్వాంధునిఁ జూచి పోకు నిలుమా చలమా ఫలమా బలాప్తి కీ
బంధుల నొంప వచ్చు టని పల్కి మహోగద వూన్చి వైచినన్. 24

శా. కుంభీంద్రంబు మృణాళముఁ దునుములాగున్ దోఁప దానిఁ భుజా
కుంభల్లీల సురారి ద్రుంపఁ గని యక్షుం డుగ్రుఁడై తోరణ

స్తంభంబుఁ బెకలించి వైవ నతఁడుఁ దానఁ ధరఁ గూల క
య్యంభోజాసనదత్తదివ్యవరమాహాత్మ్యంబునఁ గ్రూరుఁ డై. 25

క. అత్తోరణంబు కొని నడు, నెత్తివగుల సూర్యభానునిఁ మొత్తినచోఁ
దుత్తుమురై వాఁ డిలఁ బడె, నత్తఱిఁ బరువెత్తె నచటియక్షగణంబుల్. 26

మాణిభద్రుఁడు పోరి ప్రేటుపడి పార్శ్వాళి యని పేరు వడయుట

క. అలబలము లిటుల పఱచిన, నలబల మెసఁగఁ దశాస్యుఁ డసురావళితో
నలకఁ గలఁపంగ నది గని, పలికె ధనేశుండు మాణిభద్రునితోడన్. 27

క. నొచ్చిరి మనయక్షులు పురిఁ, జొచ్చిరి రాక్షసులు బాలిశుని దశేముఖునిఁ
జెచ్చెర నెటర్చి నీవా, రిచ్చ నలర విక్రమింప నిది దఱి నీకున్ 28

తే. అనిన సామి హసాదని యమితసమర, దోహళంబున నతఁడు చతుస్సహస్ర
యక్షవీరులు దనతోడ నరుగుదేరఁ, గల్పకాలాంతకునిలీలఁ గదలి వచ్చె. 29

ఉ. వచ్చినమాణిభద్రుబడి వచ్చినసైనికకోటి గోటలోఁ
జొచ్చినరాక్షసోత్తములు స్రుక్క గదల్ గొని మోఁది తూపులఁ
గ్రుచ్చి కటారులఁ నఱికి కుంతములం బడగ్రుమ్మి యార్చినఁ
విచ్చిరి నొచ్చి యప్పారము వెల్వడి రుక్కులు దక్కి రక్కసుల్. 30

వ. ఇవ్విధంబున. 31

ఉ. నాలుగువేలయక్షులును నల్దడఁ గొల్వఁగ మాణిభద్రుఁ డ
వ్వేళ దశాస్యసైన్యముల వెనొక్కని నొంపఁగఁ దద్వరూథినీ
పాలకుఁ డాప్రహస్తుఁ డురుబాహుబలంబున యక్షివాహినీ
పాలుని బిట్టుదిర్చె ముసు పాఱెమసేనల కు బ్బొనర్చుచున్. 32

క. దళకర్త లిరువు రిటువలెఁ, దలపడి పోరాడ రెండుదళములఁ గలయో
ధులు నుద్భటు లగుభటులును, గలయంబడి పోరి రుత్సుకత వెలయంగన్. 33

శా. కైలాసాద్రిగుహల్ ప్రతిధ్వను లొసంగఁ దివ్యనందాలకా
కూలత్కారుహపాళి మూలములతోఁ గూలఁ భుజాస్ఫాలనో
ద్వేలధ్వానము లంఘ్రిఘట్టనము లెంతే మీఱఁగాఁ బోరి ర
ప్పాల స్తద్వ్యయసైనికప్రవరు లభ్యామర్దబద్ధస్పృహన్. 34

వ. తత్సమయంబున. 35

చ. కరము చలంబు మీఱ దశకంఠనిమంత్రి ప్రహస్తుఁ డుగ్రుఁ డై
కరముసలంబునం గడపె గ్రక్కున వేవురుయక్షులఁ మహో
దరుఁడు మహోదరుం డయి గదాహతి వేవుర నొంచెఁ దాటకా
వరతనయుండు ద్రుంచెఁ గరవాలమునఁ ద్విసహస్రయక్షులఁ. 36

వ. ఇప్పురుసున నిజపార్శ్వచరు లయిన చతుస్సహస్రయక్షప్రవరులం బరిమార్చి

పేర్చిన ప్రహస్తాదులఁ గనుంగొని నిర్నిద్రరౌద్రంబున మాణిభద్రుండువానిపై
నురవడించిన. 37

శా. ధూమ్రాక్షుం డెడ చొచ్చి శాతశరవిద్ధుఁ జేసి పెల్లార్చినఁ
దామ్రాక్షుం డయి యక్షుఁ డారిపు గదఁ దాటించినఁ వాతధూ
తామ్రంబుఁబలె వాఁడు మూర్ఛిల స్వకీయాంఘ్రిస్ఫురద్ఘట్టనఁ
నమ్రత్వం బహిరాజు సెంద ఘటకర్ణ జ్యేష్ఠుఁ డతుగ్రుఁ డై. 33

క. ఆమాణిభద్రుఁ గదిసి శి, తామితశరవృష్టి గురియ నతఁ డతికుపితుం
డై మూఁడుతూపు లసుర, గ్రామణిపేరురము నాటఁగా నేయుటయున్. 39

ఉ. అందున నొచ్చి పంక్తిముఖుఁ డల్గి గదాహతి మాణిభద్రుమా
ళిం దిలకించి కొట్టినఁ జలించి యతం డలమాళి మోరపా
టొందెఁ దదాదిగా రఘుకులోత్తమ యాయన పార్శ్వమాళి నాఁ
జెందె నభిఖ్య యంత వెఱచేఁ బఱచెఁ బరసేన లార్వఁగన్. 40

వ. ఇత్తెఱంగున దళవాయి తొలంగి పోయినఁ గనుంగొని 41

ధనదుఁడు యుద్ధరంగమునకు వచ్చి దశగ్రీవునకు బుద్ధులు సెప్పుట

సీ. పిడుగుఁజప్పుడులతోఁ బెడిదంపుటడిదముల్ జళిపించుచును భటావళులు గొలువ
జయజయ నవనిధీశ్వర మహేశ్వరమిత్ర యనుచుఁ జారణకోటు లభినుతింప
జవనకంఖాణరాజము లెక్కి కిన్నరగ్రామణు లుభయభాగములఁ గొలువ
నుద్భటాహంపూర్వికోక్తులు వెలయఁ గింపురుష యోధులును గ్రిక్కిఱిసికొలువఁ
తే. బద్మశంఖాదనిధులు రూపంబు లూని, కొలువ బంగారుఁ దేరెక్కిఁ గురుగదాది
సాధనములొప్పఁ గిన్న రేశ్వరుఁడు వచ్చి చుఱుకుఁజూపులదశకంఠుఁజూచిపలికె.

ఉ. తమ్ముఁడవంచు నీ కొకహితం బెఱిఁగింపఁగ దూతఁ బంచినఁ
బమ్మెనరించి నాపలుకు వానిని జంపి నగుఁ జయింప రే
ద్రిమ్మరిగుంపుతోడ నరు దెంచితి నిన్న న నేల నీకు డెం
దమ్మున మేలు గాఁ దలఁచు నన్నె యనఁ దగుఁగాక దుర్మతీ. 43

ఉ. రోగికి భక్ష్యభోజ్యముల రోగము హెచ్చుగతిఁ బటుక్రుథా
యోగికి నీకు మాదృశహితోక్తులఁ గ్రోధము మించు మాటికిఁ
నీగుణచర్య లేటి కివి నింద యొనర్పఁగ నీకె తెల్లమా
రాఁగలమృత్యువుం బొరసి రౌరవబాధలఁ బొందుచున్నెడన్. 44

ఉ. ఆపద లావహించుదురహంకృతి నీగతి మూర్ఖుఁడుగ్రపుం
బాపము లాచరించి విషపాన మొనర్చి శరీర మంతయుఁ
వ్యాపక మైనఁ జింతిలుజడాత్మువలెఁ యమపాశబద్ధుఁడై
పాపఫలంబుఁ జెందునెడఁ బాపముఁ జేసితి నంచు వందురున్. 45

ఉ. అన్నకుఁ దండ్రికిఁ గురున కాపద యెవ్వఁ డొనర్చు వానిఁ గ
న్నొన్న మహోగ్రపాతక మగుఁ దను వస్థిర మృత్యు వెప్పుడుఁ
సన్నిహితస్థితిఁ మెలఁగు సంపద పుణ్యవశం బటంచు లో
నిన్నియు నెంచి ధర్మము వహించుజనుండు కృతార్థుఁ డెయ్యెడన్. 46

చ. కలఁగక బుద్ధిపూర్వకముగా జనుఁ డేక్రియఁ జేయుఁ దత్క్రియా
ఫల మనుభూతిగా నిది శుభం బశుభం బిది యంచు రెంటినిఁ
దెలిసి సుకర్మముఁ సలుప దేవత లందఱు మెత్తు రందునఁ
గలిమియు బల్మి యిచ్చటనె కల్గు సుఖంబె లభించు నచ్చటన్. 47

చ. ధనమణివస్తువాహవనితాజనతాదులు బల్మి సంతరిం
చిన యవి యంచు ధర్మములు సేయక యుండిన నేమి యంచు న
య్యనిమిషు లందఱుఁ బగతు రంచు మహోపద లొంద నున్నని
న్ననుజుఁడ నన్నఁ గల్గు నిరయంబు రయంబున రమ్ము పోరికిన్. 48

దశకంఠుఁడు ధనదుని మాయాయుద్ధమున గెల్చి యతనిపుష్పకంబుఁ గొనుట

క. అని తమదొర దూతెఱు ధన,దుని మారీచప్రహస్తధూమ్రాక్షశుకా
ద్యనిమిషరిపుమంత్రులు మా,ర్కొని నిలువఁగ లేక చనిరి కోఁచతనమునన్. 49

చ. అని నిటులాత్మమంత్రులు ధనాధిపుకో ల్తల కోర్వలేమి న
ద్దనుఁజవరేణ్యఁ డుగ్రనిశితప్రదరంబుల వాని ముంచినఁ
గనలుచు డాసి కిన్నరశిఖామణి వానికిరీటపం క్తి ఖం
గున రొద సేయ భూరిగదఁ గైకొని బెట్టుగ మోఁది యార్చినన్. 50

మ. కడుఁ గోపించి దశాననుం డతనివక్షఃపీఠముఁ జొచ్చి పో
యెడు న ట్లుగ్రశరంబు వేయుటయు యక్షేశుండు ధీరత్వ మే
ర్పడఁ గోదండగుణారవం బఖిలదిగ్భాగంబులఁ నిండ న
ప్పుడు వహ్న్యస్త్రము వైవ వాఁ డడఁచె నంభోబాణవేగంబునన్. 51

మ. శరసంధానదృఢాపకర్షణకృతుల్ జ్యాఘోషణంబుల్ పర
స్పరధిక్కారము లొక్కచందమున మించఁ విశ్రవఃపుత్రు లి
ర్వ్వురుఁ గ్రొన్నెత్తుటఁ దోఁగుచుఁ గెరలుచుఁ రోషించుచుఁ డాయుచుఁ
హరియుగ్మం బన నిద్ద ఱొద్దఱయి శౌర్యస్ఫూర్తిఁ బోరాడఁగన్. 52

క. రణమున వివిధాయుధధా, రణమున సరి పోరుయక్షరాక్షసవరులఁ
బ్రణుతించిరమరులసురా,గ్రణియుఁ మాయఁగొని న్యాయ్యరణవిముఖుండై. 53

సీ. ఒకసారి మేఘుమై యుడుసీథిఁ గనుపించుఁ గనుపించిపిడుగు లుగ్రముగఁగురియు
నొకతేప సింహమై యుదగ్రోత్తిఁబఱు తెంచుఁ బఱు తెంచి కహకహార్భటివహించు
నొకతూరి కొండయై యురులీల నెదిరించు నెదిరించి యెగసి బిట్టుదరఁ జేయు
నొకమాటు వార్ధియై యూర్మ్యులతో మించు మించి రోదసియెల్ల ముంచివైచు

తే. నొక్కపరివ్యాఘ్రమైవచ్చునొక్కసారి, దంష్ట్రియైతోఁచు నొకమరి దారుణాహి
కరణి గనిపించు నొకమాఱు గానిపింప, కడఁగు మాయానిరూఢినయ్యసురవ

చ. ఇటువలెఁ బెక్కుమాయల ధనేశ్వరునిఁ బ్రమియించి విక్రమో [రుఁడు.
ద్భటగతి మించి నిష్ఠురగదఁ దల మోఁదినఁ గ్రొత్తనెత్తురుల్
జొటజొటఁ గాఁఁ బూచినయశోకము గాలికిఁ గూలుచాపునఁ
దటుకున వ్రాలెఁ దేరిపయి దానవసైన్యము లుల్లసిల్లఁగన్. 55

మ. ధనదుం డీగతి మూర్ఛఁ జెంది పడ నంతఁ సూతుఁ డత్తేరు గ్ర
క్కున నందాతటినీసమీపమునకుఁ గొంపోయె యక్షుల్ భయం
బున వృక్షంబులు వ్రాఁకియుఁ గిరిబిలంబుల్ సొచ్చియుఁ విచ్చి కా
ననముల్ దూఱియుఁ గోనలఁ బడియు ధైన్యం బొంది రెంతేనియున్. 56

తే. మూర్ఛనుఁగినధనదుసమ్ముఖముఁ జేరి, శంఖపద్మాదినిధులు విశ్రాంతి మాన్పె
నంత దశకంధరుఁడు నిట్టులన్నఁ గెలిచి, సొలయ కాతనినగరంబుసొచ్చియచట.

సీ. ఘాతకుంభస్తంభసాహస్రములు గల్గి వైడూర్యతోరణావళులు గల్గి
నవ్యమౌక్తికవితానవితానములు గల్గి శశికాంత వేదికాచయము గల్గి
సొగసైనమగఱాలసోపానములు గల్గి కప్పుఱాలోవలయొప్పు గల్గి
కామితార్థము లిచ్చుఘనవృక్షములు గల్గి వికచకహ్లారదీర్ఘికలు గల్గి

తే. మానసజవంబు గల్గి కామగతి గల్గి
కామరూపంబులు వహించుగరిమ గల్గి
ప్రబలు పరమేష్ఠిరజతపుష్పకముఁ గాంచి
యందుపై నెక్కి యతఁడు తారాద్రి కరిగె. 58

మ. తరళోత్తుంగతరంగఘుంఘుమరవోద్యద్దివ్యనందారవిం
దరజోబృందమరందతుందిలమిళిందధ్వానసంబంధగం
ధరమాబంధురమంథరానిలునిచేతఁ శ్రాంతి వాయఁ ధనే
శ్వరుఁడుఁ దెప్పిఱి భీతి నేనఁగొని లజ్జఁ జేరె వీడయ్యెడన్. 59

దశవదనుఁడు సపరివారంబుగాఁ గైలాసంబున కేఁగుట

ఉ. ఆజతనూజ వింటివె దశాననుఁ డిట్టులఁ బుష్పకంబుతో
నాజి జయంబునుఁ బొదసి యావలఁ బోవుచుఁ జూచె ముందటఁ
రాజతశైలముఁ దపనరథ్యనిరోధకృదత్యుదగ్రతా
రాజితసాలముఁ దటచరత్కరిసింహతరక్షుకోలమున్. 60

తే. చూచియచ్చోటివింతలుచూడవలసి, బలసియిరువంకలనుదైత్యభటులుగొలువఁ
జెలువ మొలికెడునమ్మహాశిఖర మెక్కి, యక్కడఁజరింపఁ మారిచుఁ డతనికనియె.

మ. కలధౌతాచలదీధితిప్రచయమో గంగాప్రవాహాంతరో
జ్జ్వలడింఫీరనికాయమో శబరయోషాధన్వముక్తాస్త్రని
ర్ధళితప్రాంచితచామరవ్రజమొ నా రంజిల్లు రెండాఱుచే

తులతేఁ డుండినఁ దెల్లుటిల్లుఁ గనుమా దోషాచరగ్రామణీ. 62

సీ. శైలజాసహచరోజ్జ్వలరుద్రకన్యకాచరణలాక్షాపంక మొరసినదియొ
యిది నగం బనుపేర నింపొందుఁ గావున విపులంబుగాఁ బల్లవించినదియొ
తనగిరిశత్వ మందఱకుఁ దోఁప నభంబు మించు పెంజడలు వహించునదియొ
సానుభాగచరద్బుజంగభోగమణీసమంచితప్రభ నాక్రమించినదియొ
తే. లేక ధననాథు గెలిచి త్రిలోకవిజయ, వాంఛ నరుదెంచు దేవరవారిదోర్ల్లప్ర
తాప మిట నుండినదియొనాఁ దరుణతరణి, కిరణగతిగైరికముల నిగ్గిరి వెలింగె. 63

చ. తిరముగ జైత్రయాత్ర చనుదెంచిన నిఁక గని యీకుభృత్తు ని
ర్ఝరములఁ బాద్య మిచ్చి రవిసంజ్వలితార్కమణీవిభాపరం
పరల నివాళి సేసి వనభవ్యశుకాదివిహంగమో క్తివై
ఖరి నుతి సల్పెడిఁ రజతకాంతుల వెల్లదనంబుఁ జూపుచున్. 64

సీ. చిగురుజొంపముల రంజిల్లె నీయెలదోఁట చెలు వపర్ణకు వేడ్కసేయు నేమొ
విరిగల్వవిరులచే వెలసె నికొ్కల నిందుఁ జంద్రజూటుఁడు గేళి సల్పు నేమొ
సంతానకుసుమవాసన లూనె నికొ్కన దేవకన్యకలు వర్తింతు రేమొ
పువ్వోఁబుప్పొడిదుమ్ము పొదలె నిప్పొదలలో విద్ధాళు లెపుడు వసించు నేమొ
తే. తనరె బహుబిల్వరుద్రాక్షతరువు లిచటఁ
బ్రమథవర్యుల కివి రచ్చపట్టులేమొ
యనుచు మారీచుఁ డెఱిఁగింప నచట నచట
నయ్యసురభర్త విహరించునవసరమున. 65

సీ. చిమ్మచీఁకటి గ్రమ్ము క్రొమ్మావిగుమి నల్లి బిల్లి రుద్రాక్షపందిళ్లనడుమ
వడిఁ బాఱువిరితేనెవాఁకలదరులవెంబడి ఘుమ్ము మనుమృగమదముతావిఁ
బొలుపొందువిరవారిపొదలలోఁ గుప్పలు వడుసురపొన్నపుప్పొడిదుమార
మొలసినలేఁదెమ్మెరలయెమ్మె గనుకమ్మ బంగరుఁబూఁదోఁటపజ్జ నమరు
తే. మరకతనిబద్ధభూముల మలయు రేవె,లుంగుతాతిన్నియలఁజెన్నెసంగుపొగడ
మ్రానినీడలఁ దగునొక్కకోనలోనఁ, బుష్పకవిమాన మటు సాగి పోక నిలిచె. 66

చ. నిలిచినఁ బంక్తికంధరుఁ డు నివ్వెఱఁ గంది యిదేల యిచ్చటఁ
నిలిచెను శక్తుఁడే యొకఁడు నిల్పఁగ దీనికి దుర్గమస్థలం
బులు గలవోటు చూడుఁ డటఁ బొండని మంత్రులఁ బంప వార ల
క్కొలఁదుల సంచరించి పరికించియు హేతువు గాన కయ్యెడన్. 67

మ. అలమారీచుఁడు దేహ వించె యిది యయోధ్యాధీశునిఁ గాని య
న్యులఁ బైనూని చరింపదో యతఁడు క్రోధోద్రేకి యై నిల్వెనో
తెలియుం డం చనునంతలో వికటుఁ డై దీప్తాస్యుఁ డై కుబ్జుఁ డై
బలధుర్యుం డగునంది యందుఁ గని యప్పాలస్త్యుతో ని ట్లనున్. 68

చ. నిలిచె విమాన మంచు రజనీచర నివ్వెఱఁ గంద నేల యీ

నెలవున దేవితో హరుఁడు నేఁడు విహారము సేయుచున్నవాఁ
డలగరుడోరగామరవియచ్చరు లోడుదు రీడఁ జూడ నిం
దుల కరుదెంచి నీబలముతోఁ జెడి పోక తొలంగు నావుడున్. 69

చ. పటపట పండ్లు గీటుకొని పంక్తిముఖాసుకభర్త పుష్పకం
బటు డిగి శంభుఁ డెవ్వఁ డహహా నను నిల్పెడునంత వచ్చెనే
యిట నిను నీశివుఁ నిలువ నిచ్చిన నట్టుల కాదె యంచుఁ ద
త్తటమునసుండి యగ్గిరివతంసము క్రిందికి వచ్చి చెచ్చెరన్. 70

క. ఉరుశూలముఁ గొని రెండవ, హరునివలెను దీప్తవిగ్రహము మీఱఁగ వా
నరముఖ మొందిననందిని, బరికించి దశాననుండు పకపక నగియెన్. 71

తే. ఇవ్విధంబునఁ దనుఁజూచి నవ్వుచున్న, యతివిమూఢుని దశకంఠు నట్టి చూచి
యపరశివుఁ డైననందీశుఁ డాగ్రహమున, హించి కటతటమదరఁగా నిట్టులనియె.

నందికేశ్వరుఁడు దశగ్రీవుని శపించుట

చ. కపివదనుండ నైననసుఁ గన్గొని నీవవమానదృష్టితో
నిపుడు హసించినాఁడ విట నీదృశవక్త్రముఖుల్ నఖాయుధుల్
కపు లిఁక నీకులం బడపఁ గల్గెద రంతటఁ గండగర్వముఁ
దపమునఁ బుట్టుబెట్టిదముఁ దా మె యడంగెడు రాక్షసాధమా. 73

శా. శాపోక్తుల్ పచరింప కున్న నెదిరించఁ రాదె యంచేని నిం
దాపారంపరి మున్నుగా మృతుఁడవే నా కిట్టిపీనుంగుపై
నేపుఁ జూఁపగ నర్హ మౌనె యిదిగా కీచేయుపాపంబుచే
నాపద్వార్ధి మునింగి పోవఁ గల వేలా యింక నిఁ కొంచఁగన్. 74

క. అని యానంది శపించిన, విని యానందించి సురలు విరులు గురిసి ర
వ్వినువీథి దేవదుందుభు,లును మొరసెఁ బెరసె సుఖములోకము లెల్లన్. 75

ఉ. అంత దశాననుండును మదాంధుఁడు.గావున శప్తుఁ డయ్యు నో
క్కింతయుఁ జింత లేక మఱి హెచ్చినభీషణరోషవహ్ని నే
త్రాంతరశోణకాంతులు బయల్పఱుపఁ గలధౌతశైలరా
డంతికవర్తి యై పలికె నగ్రమునఁ నిలుచున్ననందితోన్. 76

ఉ. పెక్కులు ప్రేల నిచ్చినను బ్రేలవె నీపశుబుద్ధి మాటలఁ
దక్కునె చక్కఁగా నెదిరిఁ దన్ను నెఱుంగ వటుండు పుష్పకం
బిక్కడ నాఁగి మీయధిపుఁ డింక సుఖంబున నుండుఁ గాని లే
యెక్కినవెండికొండ నిదె యేఁ బెకలించి రజంబు సేసెదన్. 77

దశగ్రీవుఁడు కైలాసము నెత్తఁగా శివుఁడు పాదాంగుష్ఠముచే నదుముట

వ. అని దురాగ్రహంబునఁ బలికి యద్దశగ్రీవుండు రవిగ్రహంబు నొరయునుదగ్గ
విగ్రహంబుతో నమ్మహాగ్రావంబుశిఖరాగ్రం బనర్గళలీలఁ బట్టి యిట్టట్టుఁ గద

లించి బెట్టు గదలినయగ్గట్టుచుట్టుఁ గనుపట్టు నెఱయ విరియ బదఘట్టనంబు
గావించి గీర్వాణగణప్రాణనిర్వాణప్రవీణతాధూర్వహ దుర్వార గర్వాకర
దర్వీకరభీకరంబు లైనవింశతికరంబులు సారించి హుంకరించి యహంకరించి
పదిమొగంబులు జేగుటంప వేగురించుసాహసోత్సాహసంపదలతో నిజభుజా
గదంబు లొండొంటితో నొరయ నిజాట్టహాసంబున గుహాకుహరంబులు మా
ర్మొరయ నిజవిలోకనంబుల మిడుంగుఱులు గురియ నిజదంతసంఘర్షణంబున
దిగ్గజంబులు సెవుడు వొరయ నిజప్రతాపంబు మెఱయ నిర్నిమిత్త మీమహీ
భృత్తు హత్తి మత్తవృత్తి జూప నేల యని తద్బలంబులు దన్నపై నురవడిం
చెనో యన శరభసింహశార్దూలమదేభ ప్రముఖవనజంతువులు క్రేళ్లుఱక
మహోరగంబులు సరగ నరుగఁ గూడక చూడ గొప్ప లగుపిప్పలాదితరువులఁ
జుట్టుకొని బుసకొట్టుచు నవియునుఁ జాపకట్టు వడ నొడళ్లు నలఁగి పడగ
లవిసి సమసినఁ దదగ్రజాగ్రన్మణులు ఫణిభూషణున కద్దురవస్థ నుడువఁ బరువు
లిడుచున్నవడువున దవ్వుల మిడిసిపడ గడగడ వడంకుచు నుడుగనిజడుపునఁ
దమఁ గౌఁగిలించుచెంచుమించుఁబోడులకౌఁగిళ్లఁ ననంగి పెనంగి వారియనుంగు
మగ లడుగు నోపఁ గూడక దబ్బునం గూలి నెత్తంబుపట్టులఁ బొర్లిగింతలు
వెట్ట నట్టివింతలుగని యెట్టివింతలుపుట్టెనని రచ్చపట్టుచెట్టుల క్రీనీడలఁ గ్రీడలు
సాలించి యన్నెలపున నిలువ లేక వేల్పుఁగలువకంటులు క్రొమ్ముడులు వీడఁ
గీలుగంటు లంసంబులపై జీరులాడఁ దళుకుఁజెక్కులు సెమరింపఁ గులుకు
గుబ్బలు పులకింప నెన్నొసళ్లు ముంగురులు నెఱయఁ జిగురుఁగెమ్మోవుల నిట్టూ
ర్పులు దొరయ నిజాధిపభుజాస్తంభంబు లూతఁ గొని తద్ప్రయంబునఁ జెంగటి
విమానంబు లెక్కికొని తమ్ముఁ గ్రమ్మఱఁ బుట్టినవారిఁగాఁ దలంప నిలింపహృ
దయంబు గలంపఁ జాలునారభటులతో వీరభటు లిరువంకల నిలిచి పెక్కుచం
దంబుల నభినందింప నందికేశ్వర గణేశ్వర చండికేశ్వరప్రముఖమహాప్రమథ
గణేశ్వరులు శరశరాసనపట్టిసప్రాసకరవాలభిందిపాలతోమరముద్గరగదాకుంత
తూరికాదిసాధనంబులు గైకొని సర్వజ్ఞునియనుజ్ఞ వడయుటకై యతనియగ్రభా
గంబున నలబలంబులు సేయుచు నిలుచు గొలువు సేయఁ బార్వతీపరమేశ్వర
క్రీడోచిత మణిఖచిత సౌధప్రాకార గృహకుడ్య గోపురతోరణస్తంభాదులు
బ్రద్దలు వాఱి తద్దయుఁ బ్రకంపనంబు వహింప సహింప రానిదరంబునఁ గరం
బులు పిసికికొనుచుఁ బదకంజమంజీరసంజాతశింజారవంబులు సెలంగ నలుగడ
లఁ దిరుగుచు రుద్రకన్యక లనన్యశరణ్య లయి చైన్యంబు నొంద నరవింద
బాంధవాదిగ్రహంబులు క్రోవలు దొలంగ నింద్రాదిలోకపాలకలోకంబులు
హాహాకారంబులతో బట్టబయల నిలిచి చూచుటకు బెట్టులికి యిట్టలం బగుమొ
గుళ్లఁ తెట్టువలలో మఱుఁగుపడి యాకట్టిడిపొట్టక్రొవ్వున నిట్టిబెట్టిదంబు గావింప

గట్టువిల్లు వట్టినదిట్ట యెట్టు మట్టువెట్ట కున్నవాఁడో యని యొక ళ్లొకళ్లతోఁ
బలుకుచుఁ గనుంగొనఁ బ్రత్యంతపర్వతంబు లున్నూలంబు లై పొడ వడంగఁ
బెద్దపెద్దగండోపలంబులు పైపైనుండి పెళపెళమనుచప్పుళ్లతో డుల్లిచఱుల
నురలి పడఁ బడలు వడక బాతాళంబులోఁతుగనుపాఁ తగలించి పుండరికంబుఁ
బెకలించుమదవేదండప్రకాండంబుడంబున ఝరీమండలహారిపరంపరలు నలు
వంకలఁ దొరంగ ఖనిస్థలీవినిర్గతనీలమణీరమణీయమధుకరంబులు నలుగడలఁ
జెదరఁ గనకవకుళకేతకీకురంటకాశోకమధూక కేసరప్రముఖభాసురకుసుమవిసృ
మరపరాగవిసరంబు నలుదెసల నొరసికొన నవ్వొండికొండ పెకలించి కందుక
క్రీడ గావింపగఁ గడంగె నయ్యవసరంబున. 78

మ. అసురాధీశకరావధూతకలధౌతాద్రి బదం బూన లే
క సఖుల్ గొల్వ వనంబులో మెలఁగునగ్గౌరిసకోజాక్షి మే
ను సెమర్పఁ దనుమధ్యముఁ బడఁక నాందోళింప నేత్రప్రభల్
వెస నేతెంచి కవుంగిలించుకొనియెఁ విభ్రాంతమై శంభునిన్. 79

వ. ఇవ్విధంబున. 80

ఉ. బంగరుఁదళ్కుఁజెక్కులను బంజులకమ్మలడాలు చిందుద్రో
క్కుంగ మెఱుంగు జన్నిఁగవకంచుకపుస్తుడి వీడఁగా హతా
లింగసుఖం బొసంగినచెలిం గవుఁగింటనె యుంచి యల్లఁడ
యెయ్యం గఱకంఠుఁ డద్రి నతఁ డెత్తఁగఁ గామునకు లెగ్గు లెంతురే. 81

శా. శంభుం డద్రికుమారికాస్ఫురదురోజద్వంద్వశుంభత్పరీ
రంభ బెట్టుడుపంగ వచ్చు నయినఁ గ్రౌర్యంబు దీఱఁ భుజా
రంభం బీగతిఁ జెంది యెంతసుఖ మూరా నెమ్మదిన్ వీనియా
స్తంభోజ్జృంభ మొకింత మాన్పి పిదపఁ సౌహార్దముఁ జూపెదన్. 82

క. అని తలఁచి లేతనగ వా,ననమునఁ దగ శంభుఁ డాసనము డిగ్గక ముఁ
తనవామపదాంగుష్ఠం, బున నదిమె దశాస్యహస్తములు క్రిందుపడఁ. 83

తే. ఇటుల యదిమినభుజశౌర్య మెడలిబడలి, యడలియొడలిమదోద్వృత్తిసడలిశూలి
కాలిపెనుబ్రేలు దెమలించి కరము లెత్తు,కొన సమర్థత లేక రక్షోవిభుండు. 84

మ. కులశైలంబులపెఁబిలంబులు బదుల్ ఘూర్ణింప శేషాహి మూ
ర్ఛిల భూచక్రము దిర్దిరఁ దిగుగ జేజేపెద్ద భీతిల్లఁ జు
క్కలు రాలఁ దివి పెల్లగిల్ల సుర లాకంపింప నంభోనిధు
ల్లలఁగఁ దిక్తటు లొడ్డగిల్లఁ బడినోళ్లఁ బెట్టు వాపోవఁగన్. 85

క. తలఁచిరి మనుజు లకాండ, ప్రళయం బిది యనుచు దిగులుపడి రమరేంద్రా
దులు యక్షసిద్ధసాధ్యులు, కలఁగిరి తొలఁగిరి పదంబు గ్రహరాణ్ముఖ్యుల్. 86

శా. ఈరీతిఁ జగముల్ దలంకఁగను వేయేం డ్లార్తుఁడై కూయఁగా

నారఁజోవిభుఁడైన్యపాటుఁ గని దైత్యశ్రేణి కన్నీరు ము
న్నీ రై పాఱఁగ నేమొనర్తు మనుచుఁ నిర్విణ్ణతఁ జెంద న
మ్మారీచాదికు లాతనిఁ గని యసామాన్యప్రబోధంబునన్. 87

తే. పలికి రవథారు డై తేయపట్టభద్ర, భద్రగజచర్మధారిపై భక్తి యుంచి
యంచితోక్తుల నతని నుతించితేని, నీవిరోధంబు నెడఁబాపు నీక్షణమున. 88

క. హరుఁ డున్నతకరుణానిధి, శర ణన్నఁ బరిగ్రహించు జగతి నతనికిఁ
బురు డున్నఁ దె యజకునకాం,బరు లెన్నఁగ లేరు తత్ప్రభావం బనినన్. 89

దశగ్రీవుఁడు శివుని నుతించి యతనివలన వరములు లోనైనవి వడయుట

శా.ఆపన్నుం డగుపం క్తికంధుఁ డిది యూనంచుఁ లలాటేక్షణ
శ్రీపాదాంబుజముల్ మనోంబుజమునఁ జింతింపుచుఁ వేదవి
ద్యాపాండిత్యము సర్వశాస్త్రకుశలత్వంబుఁ మహాసాహితీ
నైపుణ్యంబును గానుపింపఁ బొగడెఁ గంగోర్మితుంగాభ్రటిన్. 90

శా.ఆస్తోత్రంబున కామనోద్రథిమ కాథ్యానాప్తి కాయాశ్వరుం
డస్తోకప్రియ మావహించి పెనుప్రే లావేళఁ బైనెత్తినఁ
హస్తంబుల్ వెడలంగఁ బాపికొని దైత్యస్వామి ఫాలస్థల
న్యస్తప్రాంజలి యై నుతింపఁ దొడఁగెఁ గంభీరవాగ్గుంభనన్. 91

రగడ.జయజయ శంకర సాధువశంకర, జయజయ రిపుభటచయనాశంకర
శరణు నిరంజన సజ్జనరంజన, శరణు ప్రభంజనజవగజభంజన
పాహి పురాహవబంధురవిక్రమ, పాహి యవిద్యాపంకరవిక్రమ
యచ్చుగ నినుఁ దెలియఁవు తొలిచదువులు, మెచ్చిననిత్తువు మేలగుపదవులు
నీ కెవ్వరిపై నిలువదు కోపము, లోకుల కెంచఁ దెలుపుదు ప్రతాపము
పరుఁడు స్వజనుఁ డనుభావవి భేదముఁ, లోకుల బొరయదు నీమది పూర్ణామోదం
బభవుని భవు ని న్నమితదయాపరు, నభినుతింప బ్రహ్మాదులు నోపరు
ఖలుఁడ మదాంధుఁడఁ గలుషోత్కృష్టుఁడ, జలచిత్తుఁడ గడుజడుఁడ నికృష్టుఁడ
నే మిముఁ బొగడఁగ నెంతటివాఁడను, స్వామీ మద మతి శర ణన్నాఁడను
నీదాసుడఁ నిఁక నేరము లెంచకు, నాదుర్వృత్తి మనంబున నుంచకు
మెఱుఁగక చేసితి నిపు డపచారము, శరణన్నను గడ సనదె విచారము
వలసితి నీసేవకులమహత్త్వము, దెలిసితి నియ్యెడ దేవరసత్త్వము
నీకను దెఱచిన నెగడును జగములు, నీకను మూసిన నిలువవు జగములు
యిట్టినీకు సరి యే నని పోచ్చితిఁ, బొట్టక్రొవ్వు సనఁ బొగడఁగ వచ్చితి
నాగుణ మెంచకు ననుఁ బాలింపుము, నీగుణ మెంచెద నీ వాలింపుము. 92

చ. అని తనుఁ బ్రస్తుతించినదశాననుఁ జూచి పురారి నవ్వుచుఁ
దనుజవరేణ్య నీస్తుతికిఁ దద్దయు మెచ్చితి ధైర్యశాలి వౌ

దనుమతి యిచ్చితిఁ జను ప్రియం బగుచోటికి నీభుజాబలం
బనితరసాధ్య మంచు విని యాఁపయ నిల్పితి నింతె యియ్యెడన్. 93

తే. మత్పదాంగుష్ఠపరిపీడ్యమానరజత, పర్వతముక్రిందఁ జేతులు పడినయపుడు
జగము లద్రువ విరావంబు సలిపి తందు,వలన రావణుఁడనుపేర వెలయు మనిన.

ఉ. ఆదశకంఠుఁ డీశ్వరున కానతుఁ డై శివ నన్నుఁ బ్రోవ నా
హ్లాదము గల్గెనేని నిసుమంతకొఱంతయు లేనియాయువున్
నీ దగుచంద్రహాసమును నెమ్మి నొసంగు మటన్న శంభుఁ డ
క్కైదువు నిచ్చి పిమ్మట నఖండతరాయువు నిచ్చి యి ట్లనున్. 95

మ. దితిజాధీశ్వర నీవు గోరినక్రియ దీర్ఘాయువున్ నీకు ని
చ్చితి నీక్రొవ్వున నీతిఁ జేకొనక దుశ్శీలుండ వై మమ్మనా
దృతి నొందించితివేని మావరము మమ్మే చేరుఁ బొమ్మన్న చో
నతఁ డాకూలికి మ్రొక్కి వీడ్కొని విమానారూఢుఁ డై యుబ్బుచున్. 96

క. తనపరివారము గొల్వఁగ, జనియెఁ రజతాద్రి డిగ్గి స్వచ్ఛందగతిఁ
మనుజేశ్వర యని కుంభజుఁ, డినకులునకుఁ దెల్పి మఱియు ని ట్లని పలికెన్. 97

రావణునిచర్యలు

మ. ఇనవంశోత్తము వింటె పంక్తిదనుం డీలాగు కైలాసవా
సునిచే మన్ననఁ గాంచి పొంగుచుఁ బ్రహస్తుం డాది యాసైనికుల్
దనుఁ గొల్వఁ జని హేమకూటహిమవత్పార్శ్వాంతంబులఁ గంధమా
దననీలాచలపారియాత్రములమీఁదఁ గ్రీడ సల్పెఁ రహిన్. 98

వ. మఱియును. 99

సీ. చరియించు నొకవేళఁ జంబూనదీతీరసౌవర్ణ వాలుకాస్థలములందు
విహరించు నొకపూఁట వేల్పుఱాతోఁటల బొదలుగొజ్జెఁగపూవుఁబొదలయందుఁ
గ్రీడించు నొకతఱిఁ గేసరశ్వేతాంజనాద్యద్రిరాడధిత్యకలయందు
నలను నొక్కొడఁ గేళి నరుణోదమానసప్రముఖవివ్యసరోవరములయందు

తే. నన్నెలవులందు మెలఁగెడునమరఖచర, యక్షకిన్నరసిద్ధవిద్యాధరాప్స
రోభుజంగాదికులు మహోక్షోభ మొంది, తన్నుఁగనుఁగొనిపాఱ నద్దశముఖుండు

సీ. పట్టణం బన రాదు కట్టాయితంబు గా నట్టె ముట్టడి చేసి చుట్టు విడియు
బలవంతుఁ డన రాదు బలియుఁ డై యెంతదవ్వుల నున్నవడి నేఁగి గెలిచి వచ్చు
సురజాతి యన రాదు కర మల్లి యెటు సన్నఁ జననీక శస్త్రాస్త్రసమితి నొంచు
ధరణీశుఁ డన రాదు తనకు నోడితి నన్న దాఁక నీరసమునఁ వీఁకఁ జూపుఁ

తే. బాయపునెలంత యనరాదు పాపమునకు, భయపడక యెట్టులైనను బట్టికలయు
నర్హావస్తువు లటఁ గల వనఁగ రాదు, దుడుకుమైఁజొచ్చికొని తెచ్చుదుష్టుఁడతఁడు.

వేదవతిసి జూచి రావణుండు మోసించుట

వ. ఇచ్చెలువునఁ దనయిచ్చకు వచ్చినమచ్చున నచ్చటచ్చట నచ్చఁలుండు నిచ్చలు మెలంగుచు నొక్కనాఁడు హిమవత్పర్వతంబునకు నుత్తరదిగ్భాగంబున నొక్క సుందరోద్యానంబు సందర్శించి యచ్చట. 102

సీ. ఘనమండలము సుధాకరమండలము నిండునటుల మోమున జటాచ్ఛటలునెఱయ
వలఁజక్కనలు చిక్కువల నొప్ప మృదువల్కలంబున గుచలికుచంబు లొరయ
బెళుకుఁజూపుల లేడి గెలిచి కైకొనియెనో నాఁ గ్రింకఁ గృష్ణాజినంబువెలయ
నఖపాళిబెడఁగుమాన్పకు మంచు నుడులు గైవ్రాలె నా స్ఫటికాక్షమాలికదగఁ

తే. గౌసుమకజంబు దొరసినకల్పలతిక, బాగున విభూతిచేత మైతీఁగ వెలుఁగ
నొంటి గిరికన్యవలెఁ దపం బున్నతపసి, కన్నెనొక్కతెఁ జూచె రాక్షసవిభుండు

తే చూచి యాచెల్వాచెల్వంబులోచనముల, కబ్బురంబును గాంక్షయు నుబ్బినవ్వఁ
బుష్పకము డిగ్గి సరభసంబుగఁ దదగ్రభాగనున నిల్చి పలికె నప్పుంక్తిముఖుఁడు

సీ. నీకులం బెయ్యది నీనామ మే మందు రెవ్వరిదానవే యిందునదన
కలికి నీ బ్రాయంబుఁ గానపాల్ గావించి యేల కృశించెదే యిగురుఁబోడి
నీ పాణినాథుఁ డై నిను నేలుభాగ్య మెవ్వానికిఁ గల్గెనే వన్నెలాఁడి
యేతపం బొనరించి యీచెల్వుఁగంటివో యింకఁ దపం బేల యేణనయన

తే. కాఁకఁ జెందినహసిఁడిసలాకవంటి, తనువు వెండియుఁ గళఁ గాంచు నని తలంచి
చూపఱులయిచ్ఛ వేఱుఁ దాప ముంచె, దేమి నీచర్య లెఱిఁగింపవే లతాంగి

ఉ. నీబిగిగుబ్బచన్నులకు నీనెఱిపెన్నెఱు లున్నతీవికిఁ
నీబటువుంబిఱుందులకు నీయెలప్రాయపుఁగల్మి కింతికో
యీబసుమంబు కప్పురమె యీతిరివేశియె పట్టుఁజీరలే
యీబిఱు సైనవజ్రాలము లీతప మిట్టనుభోగమే. 106

సీ. అణుమధ్య నీమధ్య మణిమంబు వహియించు మహికటి నీకటి మహిమ గాంచు
గిరికుచ నీకుచగిరు లొందు గరిమంబు నలినాక్షి నీచెక్కు లలరు లక్షిను
ఘనవేణి నీవేణి మను ఘనశ్రీప్రాప్తి నతివ నీమెయి ప్రకాశ్యతకు నెక్కు
నంగన నీభర్త యఖిలేశతకుఁ దగుఁ జెలి నీకు వశి యగుఁ జెఱుకువిల్తుఁ

తే. డిన్నివైభవములు గల్గి యిగురుఁబోడి, బేలతనమున నీతపం బేలచేయఁ
గొదవయొదవిన దిది యంచు మృదులఫణితిఁ, జెప్పులకీయెడఁ బండువుసేయుమనిన.

క ఆనెలఁతయు నప్పులుకులు, వీనుల కెడఁ జేసి వాని విశదపుసుతుఁ గాఁ
దా నెఱిగి హీనుఁ డనక య,హీనత నాతిథ్య మొసఁగి యిట్లని పలికెన్. 108

మ. దనుజాధీశ కుశధ్వజుం డనుతపోధనుఁడుం బు న్నొప్పు నా
యన వేకంబు పఠియించువేళ నుదయం బై నేను వాపోవఁగా
ననుఁ బ్రేమంబునఁ జూచి వేదవతి యన్నామంబుఁ గావించి పెం

చిన లేజవ్వన ముప్పతిల్లుటయు జేజేలుక మునుల్ రాజులున్. 109

క. నను వలచినధిషణసుతుం, గని వేఁడిన హరికి నిత్తుఁ గాని యొరున కి
వ్వనితామణి నీ నని యొ,వ్వని కైన నొసంగఁ డడుగవచ్చినవేళన్. 110

వ. ఇవ్విధంబున. 111

శా. ప్రత్యాఖ్యానముఁ జెంది యంగఱుఁ జనక బాపాత్ముఁ డౌదంభుఁ డక
ష్టైతుర్యం డొక్కఁడు వచ్చి మజ్జనకునిక డా వేఁడి యీ నన్ను చో
నత్యంతక్రుధఁ బూని ఖడ్గమున నిద్రాసక్తు ఖండించి యీ
హత్యక వాఁడు నశించె నత్తపసియిల్లా లగ్నిఁ జొచ్చెక వెతన్. 112

తే. తల్లియును దండ్రియును జన్నఁ దనయభాగ్య
మునకుఁ గలఁగియుఁ గలఁగక పూర్ణనిష్ఠ
జనకునిప్రతిజ్ఞఁ గడతేర్తు ననితలంచి
వెన్ను నిగుతించి యిటఁ దప మున్న దాన. 113

క. కంటివ యిచ్చటివింతలు, వింటివ నాపూర్వకథ సవిస్తరముగఁ జే
కొంటిన యాతిథ్యము దడ, వుంటివ యిటఁ జనుము రాఁకసోత్తమ యనినన్.

చ. తన కిది దక్కె నంచు భ్రమదంబునఁ బంక్తిముఖుండు మీనకే
తునిచిగురాకుబాఁకు మదిఁ దూఱినఁ దాలిమి మాలి చేరఁగాఁ
జని యిది యేమి వెట్టి యెలజవ్వనమున్క బొలివోవ విష్ణుఁ డం
చునె కలకాలమున్క దపసిచొప్పున డాఁచెదు వృష్ణకాంత వై 115

ఉ. వెన్నున కిత్తు నంచు బలువేదుఱు నేకొని తండ్రి యీల్గుటక
గన్నులఁ జూచియున్క హరియె కావలె నంచుఁ దపించె దూరకే
కన్నెతీకంబు కాఱడవిఁ గాచినవెన్నెల సేసి యయ్యయో
నిన్నును మించె నీజనకునిక గుదియించినవెట్టి యియ్యెడన్. 116

మ. హరి తానే బలవంతుఁ డైన మును మీ యయ్యక విరోధించి యొ
క్కరుఁ డుగ్రాసి వధింప నడ్డపడి దోర్గర్వంబు గాన్పించెనే
హరి యన్నామము గప్పుకున్క బెరయు నేలా యీవృథాభ్రాంతి యిం
తిరొ యింకక నసుఁ బొందు మే లగు వయస్తేజగిప్రభావాఢ్యుఁడన్. 117

చ అన విని కర్ణముల్ చిగురుటాకులఁ గేరెడుకేలుదోయి న
వ్వనజదళాక్షి మూసికొని వాని ననాదరదృష్టిఁ జూచి యీ
చెనఁటివివాదముల్ విడువు శ్రీహరి నేఖలుఁ డైన నింద స
ల్పునె తగుబ్రహ్మవంశమునఁ బుట్టియు మూర్ఖత మాన వక్కటా. 118

సి. అన్యాయంబుల కెల్ల నాదికారణభూతుఁ డగునాతఁ గనినాతఁ డతఁడె కాఁడె
జపతపోమఖముఖాచారసారఫలంబు లరసి యిచ్చుప్రదాత యతఁడె కాఁడె
నీయందు నాయందు నిఖలాత్మలం దంతరాత్మగాఁ గనునాత్మ యతఁడె కాఁడె
పముఁ డయ్యి దుష్టశిక్షయు శిష్టరక్షయుఁ బ్రతియుగంబునఁ జేయునతఁడె కాఁడె

తే. యాగమాంతరహస్యాస్థ మతఁడె కాఁడె
యన్ని జగముల కధినాథుఁ డతఁడె కాఁడె
యట్టిహరి నెంచ నేక కహంకరించి
నిర్ని మి త్తంబ నిందింప నీకుఁ దగునె. 119

మ.పలుకుల్ వేయును నేల లెస్స వినుమా పౌలస్త్య నా మేను నా
యెలప్రాయంబును నామనోగతులు నాయిచ్ఛాభిమానంబు లా
జలరుద్ధారికె థారవోసినవి దుష్కాంక్షల్ విసర్జించి పె
ద్దలు వ ర్తించుపథంబునఁ మెలఁగు మద్దైవంబు తో డయ్యెడున్. 120

తే. అనిపలికి యందు నిలక భయంబు దొలఁకఁ, గలఁకఁ బిల్లికిఁ దొలఁగు రాచిలుకపగిది
నావలికిఁ బోవఁ దేఁటులయావళికిని, నతనునిశ రావళికిఁ దాళ కసుర గదిసి. 121

చ. చెలి నునుమోవిపానకముచే వడ దేఱక మోము మోమునఁ
బలుమఱుఁ జేర్చి ము ద్దిడక బాహులతాపరిబద్ధుఁ జేసి న
న్నలమియుఁ గౌఁగిలింపక రహస్యముగా బహుబంధవైఖరుల్
దెలుపక పోవ నేల యని తెంపున వేణికఁ బట్టి యీడ్చినన్. 122

చ. కలఁక దొలంగ వేదవతి గ్రక్కున బెత్తిలి యొత్తి వ్రేయుడున్
మలచపువేసి నట్టనడుమన్ దెగి చేతికిఁ దున్క చిక్కె నం
దుల కళ్ళు ఱొంది కైకసిసుతుం డిది దీనితపగ్ర్పభావ మం
చలవడి యున్న నచ్చెలియు నవ్వలికిఁ జని క్రోధమూర్తియై 123

మ.ప్రళయాగ్ని జ్వలితేక్షణప్రభల నపౌలస్త్యునిఁ గాల్చున
ట్లుల వీక్షించి దురాత్మ ని న్నపుడె దుష్టుం డంచుఁ జింతించియున్
దెలివిఁ విశ్రవసుం దలంచుకొని యాతిథ్యంబుఁ గావించి మా
ర్వలుకుల్ వల్కిన నింతయున్ గలిగె నోర్వఁ గూడునే యిం కిటన్. 124

శా.ఘోరస్ఫారమదీయకోపదహన క్రూరార్చులఁ నీఱుగా
నీరూపంబు దహింప కోర్చితిఁ దపోనిష్టార్థలోభంబుచే
నోరి నీ విపు డంటుకొన్న మెయి నే నొల్లఁ జ్వలద్వహ్నిలో
నీ వైరినిఁ దునిమించుపూనికను జన్మింతుఁ ధరఁ గ్రమ్మఱిఁ. 125

తే. అని మహోగ్రతఁ బలికి క్రోధాగ్నితోడ
నచట యోగాగ్నియును మండునటుల చేసి
యయ్యెదుట నిల్చి శ్రీహరి నాత్మ నునిచి
యేపు నెడి వైత్యుఁడును విన నిట్టు లనియె. 126

ఉ. ఏను నిజంబుగా హరిపయిఁ మది గల్గినదాన నేని నా
పై నలినాక్షుఁ డాత్మ యిడి పత్నిఁగఁ జేకొనుమాట తథ్య మా
నేని నయోనిజత్వమున నిద్ధరఁ బుట్టి దశాస్యుఁ బుత్రమి
త్రానుజయుక్తిఁ ద్రుంప నెప మయ్యెదఁ గా కని వహ్నిఁ జొచ్చినన్. 127

క. వేదవతిమాట నిజ మగు, వేదమువలె ననుచు బ్రోనె వినువీథి మహా
మోదమునఁ గుసుమవర్షము, లాదిత్యులు గురిసి రప్పు డవనీనాథా. 123
తే. యతిసుతయు నిట్లు కైకసీసుతకృతావ,మానపవమానజాజ్వల్యమానకోప
దహనసంయోగ యోగాగ్నిదగ్ధ యై వి,దగ్ధతాస్నిగ్ధదై వయత్నంబుకతన 129

వేదవతియే సీత యైనదని రామున కగస్త్యుఁడు చెప్పుట

సీ. తనపద్మ వాసినీత్వముఁ జూపునహి లంకఁ దోయజాంతరమునఁ దొల్తఁ బుట్టి
నిదె నీకు మిత్తి నై యేఁగుదెంచితి నన్నగతిఁ బంక్తిముఖునకే కానఁబడియె
నతఁడు పెట్టియఁ బెట్టి యబ్ధి వేయించిన నబ్ధికిఁ బుత్రి యకా టచటఁ దెల్వె
బహుళోర్మ్యవశమున బయలు దేఱి విదేహరత్నగర్భగర్భరత్న మయ్యె
తే. జనకజననాయకుఁడు యాగశాలఁ గట్టు,చోట దున్నింపఁ నాఁగేటిసరసఁ దోఁచి
సీత యనుపేరు వహియించి చెలువుగాంచి,ప్రేమశ్రీహరివగునిన్నుఁ బెండ్లియాడె.
తే. శంఖచక్రగదాఖడ్గశార్ఙ్గగరుడ,వాహనాదులు మాని యిక్ష్వాకుకులము
ఖ్యాతి నైకొన మానవాకార మూని, నట్టి ని న్నాశ్రయింతుఁ బట్టాభిరామ.
క. సాకేతనగరరాజము, వైకుంఠము నీవె హరివి వైదేహి రమా
కోకస్తని యీకపు లా, నాకపులు యథార్థ మిది ఘృణాగుణజలధీ. 132
క. కృతయుగమున వేదవతీ, సతి యై తప మొంది త్రేత జనకజ యై తా
మతిఁ దలఁచినటుల పట్టిన, ప్రతినయు నెఱవేర్చెఁ దత్ప్రభావం బసదే. 133
ఉ. నా విని రాముఁ డద్భుతమునఁ గలశోద్భవుఁ జూచి యీసతిఁ
రావణుఁ డట్లు దొల్లియును రాయిడి వెట్టెనె గ్రోధమూర్తి యై
పావకులోపలఁ బడిన బాలికఁ గన్గొని చేష్ట దక్కి వాఁ
డావల నెందుఁ బోయెఁ దెలియఁ వలయుఁ వినిపింపుఁ డింపునన్. 134
మ. అనినఁ గ్రమ్మఱుఁ గుంభజుం డనియె రామా యెయ్యెడఁ నీ వెఱుం
గని దే మున్నది యైన మాఘనత లోకంబుల్ ప్రశంసింప న
జ్ఞానిచందంబున నాలకించెదవు ప్రాజ్ఞుల్ నిచ్చ లోచూపులఁ
గనునానందము నీవె కావె విను రక్షశ్చర్య లామోదటన్. 135
తే. అటుల వేదవతీకన్య యనలశిఖలఁ
జొచ్చి మ్రగ్గుటఁ జూచి యచ్చోటు వాసి
చపలుఁ డప్పుంక్తిముఖుఁడు పుష్పకవిమాన
మెక్కికొని భూమిఁ దిరుగుచు నొక్కనాఁడు. 136

మరుత్తుని యజ్ఞశాలకు వచ్చి రావణుఁడు యుద్ధము సేయుట

క. ఒకచో స్వాహాస్వరపూ,ర్వకవివిధాజ్యాహుతిప్రవర్ధితకీలా
ప్రకరానలధూమవ్యా,పక మగునొకసవనమండపము గనుఁగొనియెన్. 137
క. కని యెవ్వరిముఖమో క,న్గొని రమ్మని శుకుని సారణునిఁ బనుప హసా

దని పోయి తెలిసి క్రమ్మఱి, వినిపించిరి యిట్టు లనుచు వింశతిభుజుతోన్. 138

సీ. అవధారు జయరమాయత్తుఁ డైనమరు త్తసర్వంసహాభ ర్త సవనకర్త
యమరేజ్యననుజుఁ డుగ్రమహా త్త్వశాలి సంవ ర్తకుండు క్రతుప్రవ ర్తకుండు
బలభేదిశమనాంబుపతిముఖ్య లనువేల్పు మన్నె వారు వహించుకొన్నవారు
ఋశ్యపాత్రివసిష్ఠకౌశికాదులు పుణ్యభాజనమ్ములు తత్సభాజనములు

తే. హైమమణికాంతిఁ దగుశాల యజ్ఞశాల
మెచ్చినాఁడు హరుం డర్థ మిచ్చినాఁడు
విప్రయోగంబు ముసులచే సుప్రయోగ
మైన దని వారు దెల్పఁగా నాలకించి 139

శా. ఆహా నాయెదుటఁ మఖం బొకటి సేయఁ బూనెనే వెట్టి యా
బాహాజస్తుఁడు విఘ్ను మె ట్లొదవదో భాగంబు లె ట్లిందఁ గా
నూహఁ జేసిరొ చూత మీసుర లటం చుగ్రాహవక్రీడనో
త్సాహశ్రీ వహియించి యచ్చటికి దైత్యస్వామి యేతేరఁగన్. 140

సీ. నమ్మియున్నను గ్రమ్మి దొమ్మి సేయు నటంచు నెమ్మిరూపు సురాధినేత డాల్చి
నాఁకొన్నహరిఢాక చేకొన్న వాఁ డంచుఁ గాకవైఖరి దండధరుఁడు పూనె
మించినాఁ డితఁడాక్రమించి యే మెంచునోయంచు నంచవిధంబుఁగాంచెవరుణుఁ
డొండుచూడండుమార్కుండుమండునటంచుఁ దొండవైగండాటియుండెధనదుఁ

తే. డితరు లాతుమ లై జాతహీనరూప, థారు లై పాసి రంత నద్దశముఖుండు
దారుణాకారుఁడై మరు త్తతీతింద్ర, కట్టెదుట వచ్చి నిలుచుండి యిట్టు లనియె.

క. ఓయి మరు త్తతీతివర, యే యుద్ధాపేక్ష నిచటి కేతెంచితి నా
తో యుద్ధమైనఁ జేయుము, నే యేటికి వెఱచితేని వెఱచితి ననుమా. 142

మ. ననుఁ నీరాజులలీలఁ జూడవల దన్నఁ నవ్వుతో నమ్మరు
త్తనృపాలాగ్రణి శత్రుకోటికులగో త్రప్రాభవాచారముల్
వినకే యుద్ధము సేయ నెవ్వఁడవు నివృత్తాంత మాద్యంతముఁ
వినఁ గాంక్షించెదఁ దెల్పు నావుడు మయద్వేషి గర్వంబునన్. 143

మ. వినుఁ మూర్ఖేశ్వర నేఁ బులస్త్యకులుఁడఁ వేధోవరోదగ్రతా
పనిరూఢుఁడ దశాస్యనామకుఁ డ మద్భాగ్యాతఁ ధనాధిపు ము
న్ననిలో గెల్చి విమానముఁ గొని త్రిలోకాతీతమాహాత్మ్యశ్రీ మొం
దినవాఁడఁ రణభిక్షి యి మ్మనినఁ బృథ్వీనాయకుం డి ట్లనున్. 144

చ. అవుర మ జేమి నీమహిమ యన్నను గెల్చితి నన్నమాట వి
న్న విశద మయ్యె నాయనధనం బగుపుష్పకమున్ గ్రహించినాఁ
డవు భళి యింట గెల్చికద డయ్యక రచ్చల గెల్వఁ బోవలెఁ
భువనములందుఁ గీర్తియును బుణ్యము దిన సమృద్ధిఁ జెందవే. 145

ఉ. ఇంతటిధర్మశాలి నిఁక నెవ్వ రెదుర్కొని గెల్చువారు ర
మ్మంత ప్రియంబు గల్గినటు లైన రణం బొనరింప నేనె ని
న్నంతకుచెంతకుఁ బనుతు నంతకు నేఁ దగువాఁడ నంచు నం
తంతకు రోస మీసు బెరయఁ ధరణీశుఁడు లేచె చెచ్చెరన్. 146

మ. శరచాపంబులు పూని వజ్రకవచస్ఫార ప్రభల్ భూనభో
తరముల్ నిండ నజాండఖండనసముద్యచ్ఛాజినీనిస్వన
స్ఫురణఁ రాజు దశాస్యుపైఁ జనఁగ నచ్చో నడ్డ మై థారుణీ
శ్వరచూడామణి పోకు పోకు మని సంవర్తం డుదాత్తధ్వనిన్. 147

చ. పలికె బళా మఱేమి మని భాసిల దీక్ష వహించి శత్రుపై
నలుగుట న్యాయమే యిది మహాక్రతు వించుక విఘ్న మైనచో
గులము నశించు నద్దశముఖుండును దుర్జయుఁ డేల వీనితోఁ
జల ముపసంహరింపు పరుషత్వము నా విని యమ్మరుత్తుఁడున్. 148

శా. ఆసంవర్తునిమాటఁ జేకొని పరిత్యక్తాస్త్రకోదండుఁ డై
యీసుఁ రోసము నుజ్జగించి చన వై త్యేంద్రుండు వీక్షించి నా
తో సంగ్రామము సేయ నోపక మరుత్తుం డోడెఁ జుండీ యటం
చాసన్నాద్రిగుహావళుల్ బదులు మ్రోయఁ బెట్టు చాటింపుచున్. 149

ఉ. అమ్మఖశాలఁ జొచ్చి కుపితాత్మకుఁ డై మునికోటిఁ ద్రుంచి యూ
పమ్ములు పెల్లగించి పశుపంక్తి హరించి ఘృతంబు వహ్నికుం
డమ్ముల నించి హోతల నడంచి యహో తల మంచు యాజకుం
డమ్మెయిఁ బల్క నొక్కగతి నక్కడఁ బాసి చనెఁ బలంబుతోన్. 150

క. హరిహయముఖ్యులు భయములు, గిఱికొన శిఖికాకహంసకృకలాగతుల్
ధరియించి యమ్మహోపదఁ, దరియించి తదీయహితము దలఁచి ప్రియోక్తిన్ 151

సీ. కన్ను లీ కలచంద్రకములు గా ఘనవేళ నెమ్మిగా బలువైరి నెమ్మి కొసఁగెఁ
బెద్దకాలమునిక్కి ప్రేతాత్మకతభక్తి గలుగఁగా జముఁడు కాకమున కొసఁగెఁ
బాలును నీరు నేర్పఱుచునేర్పుఁ బయోవిహారంబు నుదధీశుఁ డంచ కొసఁగెఁ
దల వెండివలెనుండఁ దనువుబంగరుఁజాయఁదులకించ ధనరాజు తొండ కొసఁగె

తే. నివ్విధంబునఁ దమతమయెలమికిఁ దగు
వరము లజ్జంతువుల కిచ్చి వారు సవన
భాగములఁ గొనిపోయి తప్పార్థివుఁడును
మఖము నెఱవేర్చె సంవర్తమౌనికరుణ. 152

చ. అటుల మరుత్తభూవిభునియజ్ఞ ధరాస్థలిఁ బాసి యూర్ధ్వచుఁ
బటహమహార్భటుల్ దిశలు బ్రద్దలు సేయ నజయ్యుఁ డై ధరా
వీటులఁ బరాక్రమాద్భటుల వీఁక నెదుర్చుచు నోప మన్న చో
నటుఁ దనగెల్పుఁ దెల్పుచు దశాస్యుఁడు ద్రిమ్మరె భూమి యంతయున్. 153

సీ. పరిపంథిమదతమగపంకజిన్వాధిభూవిభుం డైనదుష్యంతభూవిభుండు
వైరిరాజప్రాణవాయుభుగ్భుజభుజంగాధిరా జైమించుగాధిరాజు
హరిశౌర్యఘటితాఖిలారివీరమృగాపహరణాజిమృగయుఁ డై యలరుగయుఁడు
శత్రుహృద్భేదనటీమచక్రదీప్తఘుర్ఘురఘోషసురథుఁ డై క్రాలుసురథుఁ
తే. డహితనుతచారుగౌరవుం డగుపురూర
వుండు మొద లైననృపపుంగవులు మహో గ్రు
డౌదశాస్యునితోడఁ బోరాడలేక
నోడితి మటంచు వచియించి రోహటించి. 154

రావణుఁ డనరణ్యమహారాజుతోఁ బోరుట

తే. ఏమి దెలివెద నింక శ్రీరామచంద్ర,యొక్కనృపుఁ డైననెదిరింప నోపఁడయ్యె
రావణాసురుపై ననరణ్యనృపవ, రేణ్యఁ డొకరుండు దాఁకె నిర్భీకుఁ డగుచు.
ఉ. ఆవివరంబుఁ దెల్పెద దశాననుఁ డిట్టుల నెల్లరాజులఁ
లావు దొరంగఁజేయు చొకనాఁడు బలాన్వితుఁ డై యయోధ్య కెం
తేవడి నేగుదెంచి పటుతే మ్మనరణ్యనృపాల పోరికిఁ
నీవిపులప్రతాపము గణింతురు దిక్కుల శూర లందఱున్. 156

క. అనుమాన మేల వెఱచిన, ననుమా యోడితి నటంచు ననుమాట చుఱు
క్కున మానవపతిచెవి సొర, ఘనమానము రోస మాసుఁ గనఁబడ ననియెన్.157

ఉ. ఏల దురుక్తులాడె దసురేశ్వర మ మ్మెదిరించి పోరఁగాఁ
జాలుదు వేని ద్వంద్వమునఁ జక్కఁగ నిల్వ్ము పిల్కమా ర్చెదఁ
బేలతనంబుతో ఘనులు పెద్దఱికంబు గణించుకొందురే
యాలములోపలఁ తెలియు నందఱుబీరము లంచుఁ బల్కుచున్. 158

సీ. పృథ్వీస్థలం బెల్లఁ బెల్లగింపఁగఁ జాలఁ బెం పొందునరదముల్ పెక్కువేలు
ఘనగాత్రమహిమ నాకాశ మెత్తెడుభంగి బెడ గైనయేనుఁగుల్ పెక్కువేలు
చక్రవాళము నైనఁ జక్కదాఁ బెడుతాటి బెరయుగుఱ్ఱమ్ములు పెక్కువేలు
కల్పాంతభైరవాకారులై శూరు లై బిరుదు లందినభటుల్ పెక్కువేలు
తే. మిక్కుటపువీఁక దిక్కులఁ బిక్కటిల్ల
నొక్కమొగిఁ దన్నుఁ గొల్వఁగా నుక్కుమీఱి
కదనమున కాయితం బయి కదలిపోయె
రావణునిమీఁద మనయనరణ్యనృపతి. 159

క. ఆవిభునిసైన్యపతులకు, రావణుసైనికుల కుగ్రరణ మయ్యెఁ ద్రిలో
కీవిస్మయావహోద్ధతి, దేవాసురయుద్ధ మైన తెఱఁగున నధిపా. 160

మ. దనుజుల్ నీలశిలోచ్చయోచ్చతను లుద్యద్బాహు లుగ్రాశని
ధ్వను లొక్కుమ్మడిఁ జుట్టు ముట్టి భటము స్తంబుల్ రథాంగంబు ల

శ్వనికాయోదరపార్శ్వముల్ కరటిహస్తంబుల్ విదారించి య
య్యనరణ్యాధిపుసేనగాడుపు లరణ్యానిక బలెఁ గూల్చినన్. 161

సీ. పడగలు గొడుగులు పావడల్ వీచోపు లొండొంటిపై వ్రాలి యుండు నెడలుఁ
దొడలును మెడలు చేతులుగాళ్లు వ్రేళ్లుప్రక్కలుడొక్కలొక ప్రోఁగుగన్న యెడలు
నరము లెమ్ములు క్రొవ్వునంజుడు మెవడు ప్రేవులు నెత్తురొక్కటై కనయు నెడలు
హారకుండలకిరీటాంగుళీయకకంకణాంగదాదులు చూర్ణమైనయెడలు

తే. బహువిధాయుధశకలముల్ పడినయెడలుఁ, గలిగిపలలాశనోత్సవకారియగుచుఁ
దనబలము నేలపాలైనయునికిఁ జూచి, యలిగియనరణ్యభూపాలుఁ డొడమగఱచి.

చ. కరమున విల్లు పూని లయకాలకృతాంతునిలీల మార్కొటం
కరణము దిక్కరిశ్రవణఘట్టనముల్ ఘటియింపఁ దేరు స
త్వరముగ సూతుఁడుక నడుపఁ ద న్నెదిరించినఁ జూచి పంక్తికం
ధరుఁ డనరణ్యనిక బెలుచ నవ్వుచు నీసు వహించి యి ట్లనున్. 163

తే. ఆఁకలియు డప్పి గొన్న నరాదు లాహ,రింత నరసేన దెచ్చి యర్పించినటుల
చటులమామకశరశిఖజ్వాలికలకు, ని న్నొసఁగ వచ్చితే యన్న నృపుఁడు గదిసి.

చ. దనుజుఁ గిరీటముల్ పడియుఁ దాఁక ననేకశరంబు లేసి యా
ర్చిన శతఖాతబాణములచే దశకంధుఁడు రాజు నొంచి యా
తనివిలు ద్రుంచి సారథివధం బొనరించి హయాంగముల్ దళిం
చిన రథహీనుఁ డయ్య గదఁ జేకొని శత్రుని మోఁదె మోఁదినన్. 165

తే. దండతాడితఫణిరీతి దశముఖుండు, పుడమి కుద్ధతి లంఘించి పిడుగుఁబోలు
కఱకుటఱచేతఁ దనమస్తకంబు వ్రేయ, వాయుహతసాలలీల భూవరుఁడుగూలె.

ఉ. అగ్గతి నేలఁ గూలినధరాధిపుఁ గన్గొని పంక్తికంధుఁడుక
బెగ్గిలఁ గేక వేసి నగి బీరము లాడితి విప్పు డింతలో
డగ్గఱె నోటు మృత్యు వెచటక నను గెల్వఁగ నెవ్వఁ డోపు నీ
సిగ్గిటు నేసె నోటమి వచించిన నీదురవస్థ వచ్చునే. 167

చ. అని తనుఁ దూల నాడిన జనాగ్రణి కన్నులు విచ్చి చైత్యునిం
గనుఁగొని నన్ను నీవిపుడు కాతియుఁ బెట్టిన నేమి మోఁదటక
నిను వధియించు నొక్కమహనీయచరిత్రుఁడు మత్కులంబునక
జననము నొందు నిట్టిపరుషంబులు వల్కకు పొమ్ము రావణా. 168

చ. పురుషుఁడు కర్మసంగమునఁ బొందు సుఖంబును దుఃఖ మెవ్వ రె
వ్వరికి విరోధముల్ సలుపు వా రిది దైవవశంబు దీనఁ గా
తరత వహింప నేఁ గనకదానమఖాధ్యయనాదికర్మముల్
వొరసితి నేనిఁ బల్కఁ బొలి వోవక న ట్లగుఁ గాక యం చనన్. 169

క. మించినతమిని సురల్ గురి,యించిరి మందారవృష్టి యిది నిజ మని మ్రో

యించిరి పణవాదులు నుతి, యించిరి యనరణ్యనృపసతిధృతివిభవంబుల్. 170

చ. అది సహియింప కచ్చెడు గహంకృతితో నిటువంటిసత్త్వమే
కద నిను నింత సేసెఁ దుది గాంచియు వైరము మాన వంచు బ
ల్లదఁ గొని మస్తకంబు వగులఁ బడి నొంచి జయంబుఁ గాంచి స
మ్మదము వహించి యేఁగె నన మానికి నవ్వుచు రాముఁ డిట్లనున్. 171

క. అరి నోర్వఁ జాలువీరులు, ధర నెక్కడ లేరొ వీరధర్మము సెడెనో
నరపతులశౌర్యధైర్య, స్ఫురణ లిటుల నేల గలసి పో నేమిటికిన్. 172

వ. వని పలికి యంత నిలువక. 173

మ. అకటా సూర్యశశాంకవంశ్య లగుబాహాసంభవుల్ నొచ్చిరే.
స్వకరాస్త్రంబులు హానిఁ జెందెనె మనస్సంపన్నతల్ గుందెనే
యొకఁ డైనఁ రిపు నొంప కున్నకత మేమో విన్న విం తయ్యెడిఁ
సకలస్తుత్యతపఃప్రభావనిధి యీసందేహముం డీర్పవే. 174

క. నా విని లోపాముద్రా, జీవితనాయకుఁడు నగుచు ఋతికన్యాదృ
గ్జీవంజీవహితానన, జైవాతృకుఁ డైనరామచంద్రున కనియెన్. 175

మ. తనచే నిర్జితుఁ డైనశాత్రవునిదోర్దర్పంబుఁ గీర్తించినఁ
విని సంతోషముఁ జెందు నెట్టిఘనుఁడుఁ విశ్వావనీశాగ్రణీ
హననం బొర్వక వానియోటములె నీవాలింపఁ గాంక్షించె దెం
తని వర్ణింతును నీగుణస్ఫురణ రామా రాజచూడామణి. 176

అగస్త్యమహర్షి కార్తవీర్యార్జునునిప్రతాపము రామునకుఁ దెలుపుట

క. అశ్రమమున ధరఁ దిరుగుచు, విశ్రవసుసుతుండు కార్తవీర్యార్జునవా
ర్ధిశ్రవసాదుల కోడిన, విశ్రుతకథలు గల వవియు వినుమని పల్కెన్. 177

శా. ఆహాంసోన్నతవజ్రసోదరుచిసౌధాంభోధిదివ్యాపగో
ద్వాహోపక్రమసూచకోపరిచరత్పాండుచ్ఛవగ్రామణీ
సాహస్రచ్ఛవనిస్సితాంబుకణచంచత్సోక్తికస్తోమ మై
మాహిష్మత్యభిధానపత్తనలలామం బొప్పు భూమీశ్వరా. 178

శా. ఆప్రో లర్జునచక్రవర్తి కృతవీర్యక్ష్మోణిభృత్పిరవా
ర్ధిప్రత్యక్షశశాంకమూర్తి నతదారిద్ర్యోర్తవిచ్ఛేదనో
ద్దీప్రక్షీప్రదయానువర్తి ద్విచతుర్దిగ్దంతిరాడ్దంతికాం
తిప్రద్యోతితకీర్తి యేలు నెపుడుఁ దేవేశ్వరస్ఫూర్తితోన్. 179

సీ. అనవద్యబాహాసహస్రములఁ దనచక్రభావ మంతయు బట్టబయలు సేయ
ననిమాదివిభవంబు లల్లదత్తాత్రేయగురుకృప దనుముంచుకొనుటఁ దెలుప
సంతతౌదార్య మష్టాదశద్వీపంబు లేలెడితనకల్మి నెఱుకపఱుప
దక్షిణానాయకత్వ మనేకసతులతో విహరించుతననేర్పు విస్తరింప

తే. సార్వభౌమలలామముఁ డై జగతి యేలె, నప్రతిహతప్రతీపబాహాప్రదీప్త
దావపావకకీలికాదగ్ధదుర్జ,నార్జునుం డగుకార్తవీర్యార్జునుండు 180

క. ఆసార్వభౌముఁ డమితవ, శాసంగతసార్వభౌముచందమున బహు
స్త్రీసంయుతుఁ డై యొకనాఁ, డాసన్నసరిద్విలోకనాదృతిఁ జనియెన్. 181

మ. చని వింధ్యాచలసార్వభౌమనికటాంచన్నర్మదాతీరభా
గ్వనసౌభాగ్యము మెచ్చి హైహయధరావజ్రాయుధుం డంగనా
జనతానేకవిధాంగసంపదలతో సామ్యంబు గా వసువుల్
గనుఁగొంచుక లతకూనలక దొరసి వేడ్కక సెందెఁ జైత్రుక బలెన్. 182

శా. తత్కాలంబున రావణాసురుఁడు దైత్యగ్రామణుల్ గొల్వ ను
ద్యత్కౌబేరవిమాన మెక్కికొని యుద్ధాపేక్ష రా సర్వభూ
భృత్కోటీరకుటీరరత్నికరాభీలద్యుతి ప్రస్ఫుర
త్పతత్కంజద్వయుఁ డర్జునుం డనెడివార్తల్ భూమిలో మించినన్. 183

క. అతిరోషంబున మాహి,ష్మతికిక జని రావణుండు సమరస్పృహ వ
చ్చితి నాయాగతి మీయధి,పతికిక దెల్పుఁ డన సార్వభౌమునిమంత్రుల్. 184

వ. అతనితో ని ట్లనిరి. 185

సీ. బలువేసడములపై బండ్లపై బ్రబలోష్ట్రసంక్తిపై ముందుగా బరువు లేగఁ
దదనువర్తనలీల దారుణాయుధరుచుల్ దిలకింప సుభటముఖ్యులు సనంగ
రథికహస్తిపకతౌరంగికుల్ వలగొని మేడ మై కనుఁజూపు మేర నడవఁ
జెంతల నెవ్వారిఁ జేర రానీయక బహుకంచుకులు బరాబరులు సేయ

తే. నవ్యపల్యంకికారోహణము లొనర్చి, రాణివాసంపుసతులు పార్శ్వములఁగొలువ
భద్రగజమెక్కి మారాజు ప్రాభవమున, నర్మదాతీరవని కేగినాఁడు నేఁడు. 186

శా. నేఁడే వచ్చునొ రేపె వచ్చునొ వనిక స్త్రీయుక్తిఁ గ్రీడించుచుక
రాఁడో రాజులచిత్తముల్ దెలియునే రక్షింపకుల్ధ్యక్షి యై
వ్యాఁడుక మాపురిఁ జేరి నీకరణి గర్వస్ఫూర్తి ని ట్లాడ గా
లేఁ డుగ్రుండవతండు వచ్చినను బాళిక రమ్ము మే లౌ ననన్. 187

శా. ఆమాటల్ విని నవ్వి పంక్తివదనుం డారారా యిబూమె లే
లా మీయేలిక నాప్రయాణకథ లెల్లక విన్నవాఁడై వధూ
స్తోమంబుం గొని డాఁగ నేగె రణభీతుక జేరి పోరాడు నే
భూమిక రావణుఁ డంచు వారి నగుచుక బోయెక మదోద్రేకియై. 188

తే. ఇటుల మాహిష్మతీపురాధీశు గాన
కసుర యచ్చోటు వాసి సైన్యముల డాసి
యలప్రహస్తుండు మొదలైన యఖిలమంత్రి
పుంగవులు గొల్వ నవ్వలఁబోయి పోయి. 189

దశగ్రీవుండు వింధ్యాచలంబున కేగుట

మ. అవలోకించె దశాననుం డెదుట దివ్య సై ణవీణారవ
శ్రవణోల్లాసరసోన్న మత్ఫణిఫణారత్న ప్రభావా త్తభీ
తవిధాన త్తటకుంభిఘీంకృతిరటద్దీవ్యద్దుహాయాతమా
నివరార క్తజటాంశుకింశుకఘృణిక వింధ్యాచలగ్రామణిన్. 190

వ. కని యక్కొండచక్కటికిఁ జక్క నరిగి సురగరుడగంధర్వాదిదేవతాసిథునం
బుల నిధువనంబులకుఁ దగుపృథువనంబులోఁ దరలనియిరుల కిర వగుతోరంపు
టీరంపుగుంపులఁ బెంపు గనుమవ్వంపుదివ్వెలవలె నివ్వటిల్లుగనగనని మణులకై
కెరలుమధుకరనికరంబులగతుల తెమ్మరలవలనఁ జలనంబు నొందునలరుల
యందుండియుఁ దొరంగుమరందధారాబృందంబువాఁకలం కలసి ప్రవహించు
సెలయేటినీటితుంపరలఁ దొరసి మందగతులం దిరుగుమందపవనంబులఁ
దారొక్కని యాపటించుసానుచరద్భుజంగసంఘుంబులఫూత్కారంబుల్ బెగ
డువడి వడి నిగుడఁ బరువు లిడుతమపడుచులజడుపుదీర్ఘుట కెదురువచ్చుతపసి
పెద్దలకటితటీరమణీయతరవ్యాఘ్రిచర్మంబులడంబులఁ గని తల్లడంబునఁ గ్రేళ్లు
అకుకన్నె లేళ్లకు మొల్లంపుఁబచ్చిక లనుమచ్చిక లెచ్చరించుపచ్చతాగనులచెం
గటఁ గనుపట్టునీలరత్నాకరంబులవిభాకదంబంబు లంబుదనికురుంబంబు లని
యుఁ దదుపరిప్రద్యోతితజ్యోతిర్లయవితానంబులు తటిల్లతాప్రతానంబు లని
యు నెంచి యాఁ గా దని పన్నిదంబులు సఱచి పఱతెంచి పరికించి మృష
యైన నోడినవారిఁ గేరడంబు లాడుచెంచుమించుఁబోడులకరాంచలశరాసనో
న్ముక్తదురాసదశరాసారంబులఁ బగిలినవేణువులనుండి రాలుమెఱుంగుముత్తి
యంపుఁజాలు దందశూకాండంబు లని ఖండింపఁ దివురుశిఖండిప్రకాండంబుల
విప్పుగలకప్పుఁబించెంబుల నొప్పుసాంద్రతరచంద్రకద్యోతము లింద్రచాపద్యుతు
లని చరించురాయంచలచంచూపుటచరణారుణప్రభాస్ఫురణంబులఁ గౌఁగి
లించుజేగురులతోఁ గరంబు మీఁ టగుకూటఘూటంబులఁ గ్రీడించుచు
నప్పుంక్తికంధరుండు. 191

రావణుఁడు నర్మదయొడ్డున జేరి శివపూజ సేయుట

మ. అచలోపాంతమునం గనుంగొనియెఁ దుంగాభంగభంగానిలా
భ్రచరత్ఖేచరబాలికాతిలకభాక్పాలస్థలీఘర్మదఁ
బ్రచురస్నాతకశర్మదఁ స్వమహిమప్రధ్వస్తనానాసరి
త్ప్రచయాంతర్మద నర్మదఁ జలగళద్ధంతావళోచ్చైర్మదన్. 192

మ. కని కోయష్టికచక్రసారసబకక్రౌంచాదినానాఖగ
ధ్వనులఁ వీనులుఁ జంచదూర్మిలులితావర్తేక్షులం గన్నులుఁ
వనజాతోత్పలసారసౌరభములఁ నాసల్ తదీయానిలం
బున మేనుల్ సఫలత్వ మొంద దితిభూమూర్ధన్యఁ డుత్సాహి యై. 193

క. అత్తటినిఁ జేరఁ బోయి వి,యత్తటినికి సాటి యైన దారా యనుచుఁ
బ్రోత్తుంగం బగుతటమున, హత్తివలె వసింపఁ గని ప్రహస్తుఁడు వలికెన్. 194

చ. జలశకునాకులచ్ఛకులజాలవిలోలవిలోకనంబులఁ
జళు కెఱిఁగింపుచుఁ గమలషండచలత్కలహంసికాగరు
చ్ఛలవసనాంచలంబునఁ గుచాయితకోరకపాళిఁ గప్పుచుఁ
బలియుఁడ వైననీయెదుట నర్మద సాధ్వితెఱంగు పూనెడిన్. 195

చ. తనవిమలోదకంబుల సుధామధురత్వము ఫేనయుక్త మా
తనసికతాతలంబున సితప్రభయుఁ దను నాశ్రయించుచా
డ్పున ననవద్యశైత్యమును బొల్పుగ నిన్నది తండ్రిపోలికల్
గనియు నడంచెఁ గ్రిందనె కళంకము కర్దమకైతవంబునన్. 196

మ. జలపానాగతసింహభీతసలిలస్తంబేరమస్తోమసం
చలనోపద్రవథావదుగ్రకమఠీశంక్వాణికేతస్తతో
వలనానచ్ఛఘనప్రవాహ యగురేవఁ దోఁచుమాలిన్య మీ
జలజాప్తప్రతిబింబ మొందెఁ జనునే సంసర్గదోషం బిలన్. 197

మ. అరుణాబ్జద్యుతి నీముఖద్యుతులచే నత్యున్నతోర్మిచ్ఛటా
గరిమఁ నీకరపంక్తిచే శకునరేఖల్ నీయశశ్ఛాయచే
హరియింపం బడె నంచు నిన్నుఁ బొగడెఁ హంసాళిఁ వార్ధిరా
ట్తరుణీరత్నము వింటివే యసురచంద్రా యన్న లేనవ్వునన్. 198

చ. అవు నని మంత్రితోఁ బలికి యందఱఁ జూచి యహస్కరుండు నా
యవిరళకాంతికిఁ వెఱచి యంబకమధ్యగుఁ డయ్యెఁ జల్ల నై
కువలయబంధుపోల్కిఁ గనుఁగొంటిరె యిన్నదిఁ గ్రుంకి యందఱుఁ
బువ్వు లిఁకఁ గోసి తెండు శివపూజ కటంచు దశాస్యుఁ డంచినన్. 199

ఉ. స్వామి హసా దటంచు శుకసారణముఖ్యసమస్తసైనిక
గ్రామణు లమ్మహానదితరంగము లుద్ధరు లావరింపఁగా
సామజపుంగవస్ఫురణస్నానము లాడి దుకూలధారు లై
యామహనీయవన్యల సుమాపచయం బొనరించి రందఱున్. 200

సి. తొగలు గెందమ్ములు దుమ్మిపూ లబ్బెండపువ్వులు పొన్నలు పొగడవిరులు
సన్నజాజులు సురపొన్నలు గలిగొట్లు మల్లెలు సంపఁగెల్ ! మొల్లవిరులు
బొండుమల్లె లశోకములు మంకెనలు నందివర్ధనంబులు విరవాదివిరులు
గోరంటలును గొండగోఁగులు దేవకాంచనకుసుమములు గొజ్జంగవిరులు

తే. మాచిపత్రియుఁ గురువేరు మరువకంబు, దవనమును గర్గెరయు బిల్వదళములాది
యైన పూజాద్రవ్యవస్తువులపుడు దెచ్చివం,తులకుఁగొండపొడపుగా వైచుటయును.

మ. పరితోషించి శివార్చనాకుతుకసంబద్ధాత్ముఁ డై లేచి యా
శరమార్థన్యుఁడు నర్మదాతటినిలో సంకల్పపూర్వంబు గా

స్మరవైరిఁ స్మరియింపుచుఁ మునిఁగి తన్మంత్రంబు వేమా ఱభం
గురనిష్ఠఁ జపియించి వెల్వడి మడుంగఁల్ గట్టి నేమంబునన్. 202

క. ఏకతమున శుచి యగునొక, నైకతమున నధివసించి స్మరణప్రాప్తం
బౌకాంచనమయలింగముఁ, జేకొని ప్రాణప్రతిష్ఠ సేసి సునిష్ఠన్. 203

సీ. ఆవాహనము వృషభాధివాహనునకు నాసనం బద్రిశరాసనునకు
నర్ఘ్యంబు విషధరానర్ఘ్యభూషణునకుఁ బాద్య మాగమశిఖావేద్యనకును
గలితామృతాభిషేకం బమృతాత్మున కంబరం బతులదిశాంబరునకు
యజ్ఞోపవీతంబు యజ్ఞాభియాతికి గంధంబు విషగమ్యగంధునకును

తే. హరిధవళాక్షితలు సంగరాక్షితునకు, నర్పణ మొనర్చి తత్సహస్రాభిధాన
ములను బంచాక్షరీమంత్రమునను నవక,మునను రుద్రియమునవిరుల్ పూజచేసె.

తే. అమ్మహాపూజ గొనసాగి నట్టులైన, సాగరంబున గెల్చు నేశత్రు నైన
విష్ణు మొండిన నోడు నవ్విధముమ త్త,చిత్తుఁ డౌట గణింపక చేయఁ దొడఁగె.

క. ఇరువదిచేతుల శంభునిఁ, బరిపూజన సేయుచుండి పం క్తిముఖుం డోం
హరహర హరహర హర ఓం, హర యని పదినోళ్లఁ బలుకు నంబర మద్రువన్.

క. కదలనిగాత్ర మొకించుక, వదలనిపద్మాసనము శివానాథునిపైఁ
జెదరనితలఁపును జలనము, గదురనిచూడ్కులును బం క్తికంధునికె తగున్. 207

తే. ఈవిధంబున నమ్మహాశైవతిలక, మలికనయనుని నయ్యేటికెలన నుంచి
యంచితప్రీతిఁ బూజ గావించుచుండె, నంత నక్కడఁ గార్తవీర్యార్జునుండు. 208

కార్తవీర్యార్జునుఁడు స్త్రీలతో వనవిహారము సల్పి జలక్రీడ సేయుట

సీ. చిగురులు గిల్లుచోఁ జిగురులు దమకేలుఁ జిగురులఁ కితోఁ జెలిమిసలుపఁ
బువ్వులు గోయుచోఁ బువ్వులు దమనవ్వుఁ బువ్వులఁ తెలివితోఁ బొత్తుసేయ
లతికలు సేరుచో లతికలు దమతనూలతికలమృదురీతులను బెనంగఁ
దేనియల్ వడియుచోఁ దేనియల్ దమమోవితేనెలచులపొందికలఁ జెంద

తే. మాటలాడుచుఁ బాడుచు మందమంద,గమనములఁ గామినీమణుల్ గలిసిమెలసి
వనవిహారంబు గావింప వారిఁ గూడి, యలరె నవమన్మథునిలీల నర్జునుండు. 209

మ. పరితస్సన్తులతాప్రతానము బృథగ్భగ్నప్రవాళచ్ఛదో
త్కర మారాన్నిపతత్సమంబు యుగపద్ధావత్ఖగం బంజసా
చరదిందీవర మగ్రతగిప్రవిచలచ్ఛాఖానికాయంబు నై
ధరణీనాథవధూవిహారముల నుద్యానంబు గాసింబడెన్. 210

వ. అట్టిసమయంబున. 211

మ. శ్రమతోయార్ద్రికపోల మంసగళదంచన్మాల్య మాస్రూనగా
త్ర మసహ్యాకృతకంచుకం బలికమధ్యస్థాలకం బానతా
స్య ముదారోచ్ఛ్వసనాకులంబు నగుస్వాస్థ్యనిణంబుతో హైహయుం

డమరియుక్తబలారియట్లరిగె రేవాంభోవిహారస్పృహన్. 212

తే. అరిగి పశ్చిమవాహిని యైనయమ్మ,హితంగిసి బాహుసహస్రమునను
గార్తవీర్యార్జునుం డడ్డకట్టి శశిను,ఖీసహస్రంబుతో జలక్రీడ లాడె. 213

లయగ్రాహి. పొంచుచు వయస్యల గ్రహించుచుఁ దదంగముల
వంచుచు దరంగముల ముంచుచుఁ జలంబుల్
వెంచుచు నొక ళ్ళొకరి మించుచు సరోజములు
ద్రుంచుచు ముఖాబ్జముల నించుచుఁ దొగల్ ప్రా
పించుచు రథాంగులఁ గలంచుచు నురాళములఁ
గాంచుచుఁ దనింబొదువ నెంచుచుఁ బతిఁ బ్రా
ర్థించుచు జలేభులకుఁ గొంచుచు ఖగాళి బెద
రించుచుఁ జెలంగిరి హసించుచు లతాంగుల్. 214

సీ. సార్వభౌముని నొక్కసతి పద్మముల వైచి పద్మముల్ దగు నని పరిహసించెఁ
జక్రవర్తి నొకర్తు సక్కనికువలయంబుల ముంచి యివి నీకుఁ బోలు ననియె
రాజున్నై నొకతె కైరవిణీముఖోదారమధుధారఁ జిలికి నర్మంబు లాడె
నర్జునుమే నొక్కయతివ బాహాకల్లికలఁ జుట్టి యాచిత్యగరిమ దెల్పె
తే. గట్టివా యొక్కతె సహస్రకరునిమీఁదఁ
దఱచు గారొక్కనుశై వాలతమము నించి
తలఁప నిది యొక్కటియె యయుక్తం బటంచు
విభుఁడు చిఱునవ్వు నవ్వి నవ్వించె సఖుల. 215

క. మాహిష్మత్యధినాయకు, బాహాసేతువునఁ జిక్కువడి కరతోయా
వాహిని కడు సుడినడియొక్క, సాహసిచేఁ బట్టువడినసతిచందమునన్. 216

మ. పతనభ్రంకషతీరభూమిరుహ యై ప్రాదుర్భవత్ఫేన యై
హతనాళీకమృణాళనాళ యయి భీకాంభశ్చర వ్రాత యై
కృతవీర్యాత్మజుబాహురోధమునఁ బైకిం బొంగి రేవాసర
స్వతి ప్రాగ్వారిధిచాయకుక్ మరలెఁ జంచత్తుంగభంగాళిన్. 217

మ. గిరినైనం దెగఁగోసి మత్తహరిమాడ్కిం బాహునయ్యేఱు భూ
వరదోస్తంభవిజృంభముం గడచి పోవ బల్మి లేకట్టె స
త్వర యై క్రమ్మఱ వచ్చి పంక్తిముఖక్ష్మాస్పర్శ లింగాఢ్యనా
స్ఫురితద్రవ్యము లెల్ల ముంచుకొనియెక్ బ్రోద్యత్ప్రవాహోద్ధతిన్. 218

మ. తను రోధించె నృపాలకుం డతనిపై దండెత్తి పొమ్మేటి పూ
జన లిచ్చోఁ చని చంచదూర్మి నిసదచ్ఛత్రంబునం బల్కుచున్
వినకున్నన్ నది మించి ముంచెనొ యనన్ విఘ్నంబు పూజావిధిన్
మొనయన్ దానవచంద్రుఁ డద్భుతరసాంభోరాశిమగ్నాత్ముఁ డై. 219

మ. చరమాంభోనిధిచెల్లి యేల యనుచుఁ జాలించి పూర్వాంబుధిఁ
దొరయం బోయెడినో తరంగిణి యి దెందుఁ గాన మంచుఁ మహే
శ్వరపూజానియమంబు మానక కరత్వానంబునఁ జెంతమం
తురులఁ బిల్చి ప్రవాహకారణముఁ దోడ్తో నారయం బంచినన్. 220

క. వారలలోఁ జతురులు శుక,సారణు లభ్రగతు లగుచుఁ జరమదిశకుఁ ద
త్తీరమున నరయ నామఁడ,దూరము సన వినిరి మదవతులకలకలముల్. 221

మ. విని యక్కాంతలచెంతఁ గన్గొనిరి ప్రావృట్కాలకాలాంబుము
గ్ధనలీలాలకవిస్తృతాళికు నురగ్రస్వ్రగ్బాహాసహా
స్రనిరుద్ధాబ్ధికళత్రు నిద్ధమదసంరక్తాంతనేత్రుఁ సుమో
హనగాత్రుఁ గృతవీర్యపుత్రు జలఖేలాయత్తచిత్తాబ్జునిన్. 222

క. కనుఁగొని నివ్వెఱపడి చ, య్యన మగుడి దశాస్యుఁ జేరి యంజలిబంధం
బొనరించి నిలిచి దేవర, వినుఁ డొకవింత యని యనిరి వేగరు లంతన్. 223

మ. ఘనసాలోన్నతిఁ గాంచినాఁడు మరు సింగారంబునఁ మించినాఁ
డు నదిఁ స్వీయభుజాసహస్రముల నాటోపించి బంధించినాఁ
డు నవీనాంబువిహారతత్పరత నాంధ్రుఁ దా విజృంభించినాఁ
డు నరగ్రామణి యెవ్వఁడో యొకబలిష్ఠుం డాసురగ్రామణీ. 224

క. తనకరములవలె నివ్వా,హినితరఁగలు నుంచె ననెడియీసునఁ గాఁబో
లు నతండు గట్టినాఁ డం,దునఁ బడమర సనక తటిని దూరపుఁ బట్టన్. 225

క. దేవరకంటెను మించునొ, దేవరకు సమానుఁ డౌనొ తెలియఁబడదు మే
మీవఱ కావిభుఁ బోలిన, భూవరుఁ గని యెఱుఁగ మనిన బుద్ధి చలింపన్. 226

మ. శివపూజానియమంబు మాని తొలిజేజేపెద్ద మాహిష్మతీ
ధవుఁ డాతండు బళీ కనంబడెను యుద్ధక్షోణి మాతారత
మ్యవిశేషంబులు గానుపింతుఁ జనుదెం డంచుఁ వడిఁ లేచి దా
నవయోధుల్ రథదంతివాహముఖనానాసేనలుఁ గొల్వ్యాఁగన్. 227

వ. కదలిమదాధికపదాతిపదాఘాతధూతధరాతలపరాగపటలంబుతోఁ గలిసి మలసి
ప్రతికూలమారుతంబు లెదురుకొన సరకుగొనక పశ్చిమోన్ముఖుం డై పం క్తి
ముఖుండు తత్తటినీతటంబుఁ జని చని. 228

శా. రంభోరూశతగీతనృత్యరసనిర్మగ్నాత్తుఁ డై యాత్మదో
స్తంభస్తంభితనర్మదాహ్వయసరిత్కల్లోలజాలంబులోఁ
గుంభీంద్రుఁ బలెఁ గేళిసల్పునృపముఖ్యుఁ దవ్వులఁ జూచి ర
క్తాంభోరుట్ప్రతిమానవింశతిదృశుం డై రావణుం డిట్లనున్. 229

శా. చేరఁ బోవఁ బ్రథాను లడ్డ మయి యాఁ కేపించి యి ట్లేఁగఁగా

మీరా నీ వెటఁ బోయె దెవ్వఁడవు నెమ్మిక గొమ్మలక గూడి నేఁ
డీరా జిన్నగహాస్య మెన్న విది యేమీ యన్న మీరాజుతోఁ
బోరక వచ్చితి రావణుండఁ బిలువ బొం డాతనిక జెచ్చెరక. 230

క. ఊరక పోవఁడు చూచినఁ, బోరక దశకంఠుఁ డనిన భూరికృపాణ
స్ఫారప్రభ లినుఁ బొదువఁగ, వార లతని కనిరి ధైర్యవైభవ మెసఁగన్. 231

క. సమరమున కనుచు నొప్పని, సమయంబున వచ్చి పిలువఁ జనునే నీమా
త్రమున కతఁ డేల యే మో,పమె ర మ్మెరిఁపఁ బంపు బలముల ననినన్. 232

చ. విని సహియింప కద్దనుజనీరునిమంత్రులు రాజమంత్రులక
గినుక నెదిర్చి శస్త్రచయకీలితగాత్రులఁ జేసి వారిఁ గొ
ల్చినభటకోటి భక్షణము సేయుచు రక్తము లానుచుక ముదం
బునఁ జెలరేఁగి యార్వ నుడివోవక హేహయసైనికాగ్రణుల్. 233

మ. బహునారాచపరంపరల్ గురియుచుక బైపైఁ బ్రహస్తాది దు
స్సహులక మించిన రావణుం డలిగి హస్తన్యస్తశస్త్రచ్ఛటా
ప్రహతిక సేనలఁ జెక్కుచుక నఱకుచుక భంజించుచుక ద్రుంచుచుక
గహనం బగ్నిసఖుండు గూల్చుక్రియ ప్రగ్గక జేసె నొక్కుమ్మడిన్. 234

వ. ఇవ్విధంబున. 235

చ. హళహళితో నెదిర్చి దనుజాగ్రణిచే బహుసైనికోత్తముల్
గలన నడంగఁ జూచి చని కంచుకు లప్పుడె రాజుముందటక
నిలిచి పరాకు సామి రజనీచరుఁ డొక్కఁడు పెక్కురక్కసుల్
గెలఁకులఁ గొల్వ నొండు పరికింపక మీకడ కేఁగుదేరఁగన్. 236

క. అడ్డను వోయినమంత్రుల, జడ్డిగములు ద్రుంచె భటులసందడి మాన్పెక
దొడ్డచలంబున నీ కెదు, రొడ్డి విజృంభించె నవలియొడ్డున నధిపా. 237

తే. పేరు రావణుఁడట యే మొ వీరివారిఁ, గొందఱఁ జయించినాఁ డటయందఱఁబలె
మిమ్మును జయించుట కుపక్రమించినాఁడు,మించినాఁ డిప్పు డదె విక్రమించినాఁడు.

మ. అనుమాటల్ పెనుగాడ్పులై నిగిడి రోషాగ్నిక బ్రవృద్ధం బొన
ర్చినధూమం బన భూరికుటిస్ఫురణ మించెక దంతఘుష్ణంబునక
గనుపించెక విపులస్ఫులింగములు దృక్కంజంబులక జ్వాలలుక
జనియించెక నృపుఁ డంత నన్యబలవన్యాప్తోషసంరంభి యై. 239

తే. ఒనవుపరవాహినీరోధ ముజ్జగించి, యిటు వృథావాహినీరోధ మేల చేయ
ననుచు నవరోధకాంతలయళుకు మాన్చి, తటినిరోధంబు వాపి రోధంబు సేరి.

ఉ. భూధవమౌళి ధౌతపటముల్ ధరియించి విశేషదివ్యభూ
షాధవళాంశులేపముల స్రక్కుల మిక్కిలి పెక్కుఁ జెందియుక
గ్రోధము మూర్తిఁ గైకొనినకోపునఁ గాంచనవేష్టనోజ్జ్వలో

త్నేధగదాధరుం డగుచుఁ జెచ్చెర రావణుమీఁది కేఁగఁగన్. 241

ఆ. ఆసహస్రకరుని నడ్డగించెఁ బ్రహస్తుఁ, డతనితోడ మూఁక లావరించె
ఖరకరాయుధాంశుకలన నమ్మూఁక పెం, జీఁకటులను విరియఁ జేసె నతఁడు. 242

చ. అలిగి ప్రహస్తుఁ డుద్ధవడి నైహాయుపై ముసలంబు వైచినఁ
బలువడిఁ దప్పఁ ద్రొచ్చి గదపై కెగ నెత్తి పలాశి నెత్తి సం
చలనముసొంద వ్రేయఁ గులిశప్రహతాచలరాజశృంగముఁ
బలె నతఁ డొల్లఁబోయి యిలపైఁ బడియెం జడియ న్నిశాచరుల్. 243

ఆ. వానిపాటుఁ జూచి వడి గలతన మెల్ల, మంటఁ గలియ నున్నమంత్రివర్యు
లొకఁడు సనినత్రోవ నొక్కఁడు వోవక, బీటువోయి పదరి పాఱుటయును. 244

రావణకార్తవీర్యార్జునులగదాయుద్ధము

శా. మోములో జేగుఱుఁజాయ మించ దితిభూమూర్ధస్థ్యఁ డత్యగ్రుఁడై
యామూర్ధన్య నెదిర్చి భూరిగద బాహాగ్రంబునఁ బూని య
భ్యామర్ధస్పృహ సింహముఁ గదియుసింహంబుఁ బలెఁ విక్రమో
ద్దామక్రీడనతత్పరుండు నృపునిఁ దాఁకెఁ సురల్ మే లనన్. 245

వ. ఇత్తెఱంగున నకార్తవీర్యదైత్యవర్యు లుదాత్తధైర్యస్థైర్యధుర్యు లయి
యహార్యయుగళంబుడంబున నుత్తుంగమాతంగపుంగవద్వయంబుభంగి నభం
గురప్రళయకాలమార్తాండమండలద్వితయంబు మెండున నుద్దండలయదండధర
ద్వంద్వంబుగండున సఖండకాండప్రచండచండీశ్వరయమళంబుభాతి విలయ
సమయసమున్నిద్ర సముద్రయుగంబు నుద్రేకంబున నొండొరుల నెదురొక్కని
మండలాకృతిం బెఱయ బిఱబిఱ గదాదండంబులు ద్రిప్పుచు మండలభ్రమణం
బులఁ బరిభ్రమించుచు దిట్టతనంబునెట్టుకొన మండె వెట్టుచు బెట్టుగా వ్రేయు
వ్రేటుల కొగ్గినటువలె నుండి యొక్కింత యోసరించుచు బదులు వ్రేయం గమ
కించుచుఁ దప్పించుకొనునేర్పునఁ దర్పించి పైపడఁ గుప్పించుచు మర్మంబు
లెఱిఁగి నొప్పించుచు నుప్పరంబున కెగసి యన్యోన్యగదాప్రహారంబుల మేఘ
మాలికలఁ జీలికలు సేయుచు దిగ్గజంబులు మ్రొగ్గ నగ్గలికతో నుర్వికి లం
ఘించుచు నాలీఢాదిపదవిన్యాసంబుల బిత్తరంబుతో నొత్తరించుకొని యెర
యుచు నొకరొకరిఁ జూచుకోపంబు చూపుల నిప్పులు గురియుచు నొండొరుల
నొప్పిదప్పులకు మురియుచుఁ బ్రతిహతులకుఁ బాయుచు నప్రతిగతులడాయుచు
నుప్పతిల్లు గొప్పనెత్తురువరదలఁ దొప్పదోఁగుచు నొండొరులగదాహతు
లాఁగుచు నొడ్డారంబున మడ్డులు వెట్టి యొండు దెసం జూచి యొండుదెస
మసలం గొట్టి బడలికలు పుట్టించుచుఁ గట్టల్కతో మట్టు మీఱి దట్టించుచు
సకలభూతంబులు భయాద్భుతరసోపేతంబు లయి నలుదెసలకుఁ బఱవ నార్చుచు

బెట్టిదంపుసాదనవెనఁకువలఁ జేర్చుచు హుంకారంబు లొనర్చుచు నహం
కారంబున నెదుర్చుచు నొల్లంబోయి యొక్కింతతడ వూరక నిల్చుచు నొక్కొ
క్కఁడు జేరుకొని పిల్చుచు నిదిగో వ్రేసెదఁ దప్పించుకొనుమని హెచ్చరించుచు
నితరేతరబాహుబలంబులు సహింపక మచ్చరించుచుఁ బెల్లుమించినఁ బొగడుచుఁ
దల్లడించినఁ దెగడుచుఁ గాలసర్పంబులవలె బుసగొట్టుచు నేటిదరిచెట్టులు
నుగ్గునూచంబుగా మెట్టుచు భుజాస్ఫాలనంబు లాచరించుచుఁ గార్చిచ్చుల
హెచ్చునఁ గోచరించుచు ఖేచరులు మెచ్చ గ్రద్దతేతనంబులఁ బెద్దతడవు గదా
యుద్ధంబు సేసి రయ్యవసరంబున. 246

తే. అలుక వహియించి కార్తవీర్యార్జునుండు
బాహుగదఁ బూన్చి గర్జించుపంక్తిముఖుని
యుర మెరయ నేయ నది మొప్పె నుఱుముకాల
మేఘమున మించఁ గనిపించుమించుఁబోలె. 247

క. దనుజుఁడును గార్తవీర్యార్జునుచురమున గద మిడుంగురులు నెరగ వై
చిన నది పర్వతమధ్యం,బున నూల్కొనుసుజ్వలోల్కపోల్కి వెలింగెన్. 243

వ. ఇవ్విధంబున. 249

ఉ. కొమ్ముల గ్రుమ్ములాడుమదఘోరవృషంబులమాడ్కిఁ బోరుచో
నమ్మనుజేంద్రుఁ డుగ్రతి మహోగద వైచినఁ బంక్తికంధర
క్షమ్మది తాఁకి త్రుంగె వరశక్తి నడంగక వింటిపెట్టుదూ
రమ్మతఁ డేగి మూర్ఛ యడరఁ బుడమిఁ బడె వీతచేష్టుఁ డై. 250

వ. అప్పుడు. 251

చ. గరుడుఁడు సర్పముఁ బొదువుకైవడి రావణు రాజు డాసి ముఁ
హరి బలిఁ గట్టివైచినక్రియఁ బటుపాశనిబద్ధుఁ జేసి ఖే
చరులు సుమావళుల్ గురియ సైన్యముతోఁ బురి కేఁగె నంత న
య్యరదముచుట్టు ముట్టిరి ప్రహస్తముఖాసురరాజసైనికుల్. 252

చ. ఇటువలేఁ జుట్టు ముట్టుకొని యొక్కఁడి కేగెదు రాజ నిల్వు మెం
తటిపని కైనఁ బద్మభవునాలవవాని గ్రహింపఁ గూడునే
తటుకున నీతనిఁ విడుము దర్పమునఁ విడవేని నేఁడు నీ
పటుభుజముల్ శరావళుల బ్రద్దలుసేయక రిత్త వోదుమే. 253

మ. అని కాలాభ్రము లభ్రముఁ బొదువున ట్లయ్యర్జునుఁ గ్రమ్మి యు
క్కున నొక్కుమ్మడిఁ బ్రాసపట్టిసగదాకుంతాదిశస్త్రంబు లే
సిన నాతం డవి యెల్లఁ జే నొడిసి సుస్థిరాస్యుఁ డై వారిమీఁ
దనె వైవఁ గడు నొచ్చి విచ్చి చని రాత్మస్వామి చింతిల్లఁగన్. 254

కార్తవీర్యార్జునుఁడు చెఱఁబెట్టినరావణునిం బులస్త్యుఁడు విడిపించుట

వ. అప్పుడు. 255

సీ. దశకంఠదర్పవేదండకంఠీరవ జయ జయ యని వందిజనులు వొగడ
రోదసీకుహరంబు భేదిల్ల సేనాముఖంబునఁ దూర్యఘోషంబు లెసఁగ
జంభారిస్త్రీల నచ్చగలట్లు గణికాంబుజాస్యలు దండలాస్యములు సలుప
ఫలముఖోపాయనంబులు దీవనలు నిచ్చి యెడనెడ బ్రాహ్మణు లెదురుకొనఁగ

తే. నఖిలశృంగారములు మించు నాత్మనగర, మంచితైశ్వర్యమునఁ బ్రవేశించి సౌధ
చారణస్త్రీలు ముత్యాలఁ జల్లుచుండఁ, గొలువునకు నేఁగె జననాథకుంజరుండు.

తే. ఏఁగి పేరోలగమున దేవేంద్రవిభవ, మెసకమెసఁగంగ వసియించి యెల్లజనులు
వెఱఁగుపడ దైత్యుఁ జెఱసాల వేయుఁబంచి, యంతిపురము ప్రవేశించెనజ్జనుండు.

క. చెట్టితనంబునఁ బెద్దలఁ, బట్టి చెఱిఁ బెట్టినట్టిపాపంబున నే
డిట్టి గతి వచ్చుఁ బొరులకు, దిట్టఁగఁ జెఱ నుండె నతఁడు దీనముఖుండై. 258

ఉ. అంతటఁ గొన్ని నాళ్లకు వియచ్చరు లంతయుఁ దెల్పఁ బౌత్త్రు వృ
త్తాంతము లెస్సగా విని దయాబ్ధి పులస్త్యమహర్షి సంయముల్
చెంతలఁ గొల్వ నింద్రపురి జేరెఁ బథాతవిధాన నద్ధరా
కాంతునివీటి కేఁగి కుతుకం బెసఁగఁ జెఱసాల నిల్చినన్. 259

మ. జనపాలుఁ గని ద్వారపాలురు పులస్త్యబ్రహ్మ విచ్చేసినాఁ
డని విజ్ఞాపన మాచరించుటయు నర్ఘ్యాదర్శించితద్రవ్యముఁ
గొని ప్రాగ్భాగమునఁ బురోధ నడువఁ గోధిస్ఫురత్ఫాణి యై
గని యమ్మానికి మ్రొక్కి యర్హాగతిఁ బూజల్ సేసి భక్త్యున్నతిన్. 260

శా. ధన్యంమన్యహృదబ్జుఁ డై యతని నాస్థానస్థలిఁ జేర్చి మూ
ర్ధన్యం డున్నతభద్రపీఠి నిడి యుద్యత్ప్రీతిమఁ బల్కి స
మ్మాన్యం బయ్యెఁ గులంబు శ్రీలు వెలసెఁ మాహిష్మతిఁ నే నసా
మాన్యప్రాభవశాలి నైతి మిము సంభావించి సేవించుటన్. 261

ఉ. వీరు తనూభవుల్ హితులు వీర లమాత్యులు వీరు బాంధవుల్
వీరలు వీరు సచ్చటులు వీరలు నేనును నిక్కువంబుగా
నీరు గణించినట్టిపను లెల్లను జేసెద మానతియ్యరే
కారుణికాగ్రగణ్య యని గౌరవ మేర్పడ విన్నవించినన్. 262

పంచచామరము—

పులస్త్యమౌని సంతసిల్లి భూతలేంద్రుతో ననున్
బలీ నృపాల నీప్రియోక్తి భక్తి యుక్తి శక్తియున్
దలంప నద్భుతంబు లత్యుదాత్తభోగసంపదన్
నిలింపనాథు మించి తీవు నీకు సామ్య మున్నదే. 263

చ. బలియునిఁ బంక్తికంధరునిఁ బట్టితి వం చొకవింత గాఁగ నీ
బలము నుతింప నేల ప్రతిపక్షుఁడు ని న్నెదిరించి క్రమ్మఱ
గలఁడె మహానుభావుఁడ వగణ్యగుణాకర మాకుఁ బ్రీతిగాఁ
బలికినయట్ల యద్దనుజు బంధవిముక్తునిఁ జేయవే యనన్. 264

క. జనపతి యలరుచు మీపని,చినపని గావించుకంటె శ్రేయము గలదే
యని దశముఖు విడిచి ప్రియం,బున నాతని సత్కరించె భూషాదులచేన్. 265

ఆ. సత్కరించి వహ్నిసాక్షికం బగుసఖ్య, మాచరించి పనుపు నధిపు నెంచి
పౌత్రు నూఱడించి పరమేష్ఠిసుతుఁ డేఁగెఁ, బంక్తిముఖుఁడు నెలవుఁ బాసి చనియె.

క. చని తనసేనల మున్నిడు, కొని యెదురుగ వచ్చుమంత్రికోటుల హర్షం
బున నాదరించి వా రి,చ్చినపుష్పక మెక్కి దనుజశేఖరుఁ డవలన్. 267

వాలి రావణాసురునిగర్వం బణంచి పరిభవించుట

శా. దుష్కాంక్షల్ వివరింపఁ గ్రమ్మఱి మదాంధుం డై నృపాలచ్ఛటా
శుష్కారణ్యదవాగ్ని తేజమున నెచ్చో నైనఁ గ్రీడించుచున్
నిష్కారుణ్యమునన్ ధరాజనుల హానిన్ జెందఁగాఁ జేయుచున్
గిష్కింధాపురి కొక్కనాఁడు వడి నేఁగెన్ వాలితోఁ బోరఁగన్. 268

క. వీఁగి పురద్వారము బి,ట్టూఁగి నిలిచి తన్నుఁ జూడ నడవిదిరుగుడుల్
మూఁగికొన గగన మట్టిటు, గాఁగ లయాంబుదములీల గర్జించుటయున్. 269

క. ఆరవము విని యశోజిత,తారుఁడు తారుఁ డరుదెంచి దశముఖుఁ గని యే
మీ రావణ నీవచ్చిన, కారణ మెఱిఁగింపు మనిన గర్వమున ననున్. 270

క. వాలి మహాభుజవిక్రమ,శాలి యనఁగ నాలకించి సమరక్రీడా
భీలతఁ జూపఁగ వచ్చితి, నాలస్యం బేల పనుపు మగచర యతనిన్. 271

ఉ. నా విని తారుఁ డిట్లనియె నవ్వుచు నీ విది యేమి వెఱ్ఱి వే
రావణ వాలితోడ బవరం బొనరింపఁగ నెవ్వఁ డోపుఁ బొ
మ్మీవొకరుండ వేల పరమేశ్వరుఁ డైన నెదిర్చి నిల్వ లేఁ
డీవఱ కాతనిన్ దొడరి యెందఱు నొచ్చిరొ నీ వెఱుంగుదే. 272

చ. వనచరనాథునిన్ దొడర వచ్చిచశూరులకీకసావళుల్
గను మదె ప్రోవు లై గిరులకైవడి నున్నవి దానవేంద్ర నీ
వును జనువాలిమీఁద నసువుల్ భరియింపఁగ నొల్ల వేని నా
యన యిపు డేఁగినాఁడు చతురబ్ధుల స్నానము లాచరింపఁగన్. 273

వ. అని యంత నిలువక. 274

సీ. మహితాహిగుణవేష్ట్యమానోరుమంథానమహిధరోన్నథితోర్మిమాలి వాలి
మాయావిముఖదైత్యమాయాననప్లోష కేళిభీషణదావకీలి వాలి
పదఘట్టనోద్భగ్న పాదపాదపశిలోజ్జ్వలశృంగశతస్తశైలి వాలి

వజ్రధ్వజోత్తాలవాలవిక్షేపణోత్పాతితనక్షత్రపాలి వాలి

ఆ. యట్టివాలిఁ దొడరి యమృతంబు ద్రావిన,వారి కైనబ్రతుకవచ్చునోటు
కాదు కూడ దతనికయ్యంబు వలెనన్న, నిపుడె దక్షిణాబ్ధి కేఁగు మనిన. 275

క. అత్తారుని భర్జించుచుఁ, గ్రొత్తలు వింటిమి మఱేమి క్రోతులపురి నం
చెత్తినమదమున దనుజకు,లోత్తమఁ డాక్షిణమ దక్షిణోదధి కరిగెన్. 276

వ. అరిగి తత్ప్రదేశంబున. 277

సీ. అతులితానంతపథాక్రాంతిశాంతుఁ డై ధరణికి దిగినమార్తాండుఁ డనఁగ
నుత్తరదిశ మాని యొకవేడుకకు దక్షిణాశఁ జేరినకాంచనాద్రి యనఁగ
ననవరతాంబుపానాయాసమునఁ దీర మాశ్రయించినబాడబాగ్ని యనఁగఁ
గరచరణాదికాంగములతోఁ గపిరూపు దాల్చినయామ్యప్రతాప మనఁగ

తే. దుర్నిరీక్ష్యప్రభావంబుతో నుదగ్ర,తనువుతోఁగీలికాభీలతరలవాల
వల్లితోశోణముఖవైభవంబుతో న,వంధ్యగతి సంధ్యవార్చునవ్వాలిఁ గనియె. 278

మ. కని శాఖామృగమాత్యఁ గాఁ దలఁచి రక్షస్స్వామి యయ్యింద్రపు
త్రుని వంచించి గ్రహింప నెంచి తమమంత్రుల్ దవ్వునఁ నిల్చి క
న్గొనఁ దా నొక్కఁడ పుష్పకంబు డిగి యందుఁ సద్దు గాకుండ నో
యన పాదంబులు వెట్టుచుఁ వెనుకయ్యె యంతంత నేతేరఁగన్. 279

చ. పదముల చప్పుడింత చెవిఁ బాఱినఁ గన్నులు విచ్చి వాలి గఁ
తుదలనె వానిఁ గన్గొని ననుం గపటంబునఁ బొంచి పొంచి ప
ట్టెద నని రావణుండు నిగిడెఁ వడి వీనిభుజాంతరంబునఁ
బొదివి చతుఃపయోధులను ముంచెద నంచు జపించు చున్నెడన్. 280

మ. చరణాగ్రంబుల దిన్నగా నడిచి పశ్చాద్భాగముఁ జేరి యా
శరుఁడుఁ మస్తము లోరఁ జేసికొని హస్తంబుల్ పయిఁ జూఁచినఁ
హరి దంతిఁ గ్రహియించునట్లు ప్రబలుం డవ్వాలి బల్సంటఁ
శిరముల్ ప్రక్కలు బాహుపంక్తు లిఱికించెఁ జండసత్త్వంబునన్. 281

ఉ ప్రక్కలఁ జక్కగా నదిమి బాహుశిరఃప్రముఖాఖిలాంగముల్
మిక్కిలి నొవ్వఁ జేయుచు నమేయబలంబున వాలి మింటికిఁ
గ్రక్కున నుద్గమించెఁ దనుఁ గన్గొని వేల్పులు సిద్ధసాధ్యుల
మ్మక్కఁ మహాపరాక్రమసమగ్రుఁ డితం డని సంస్తుతింపఁగన్. 282

ఆ. ఇటుల యుద్గమించి యింద్రుని గారాబు,పట్టి చిలువ నొడిసి పట్టి పఱచు
పన్నగారిదారిఁ బశ్చిమాంబుధిఁ జేర, నరగ నంతలోన నద్భుతముగ. 283

శా. ఆకాశంబున కడ్డి మేఁగిన ప్రహస్తాద్యాసురామాత్యుల
ప్పాకారిప్రియసూతివాలజనితప్రత్యగ్రఘుంఘూనిలో
ద్రేకం బోర్వక తూలికల్ చెదరురీతిఁ మేఘముల్ విచ్చి చీ

కాకై పోయెడుజోక నొచ్చి చని రాకంపింప సర్వాంగముల్. 234

క. తోయదముక్ గొనిపోయెడు,వాయువువలె వాలి పంక్తివదను నిటుల కొం
పోయి వడిఁ బశ్చిమాంబుధి,తోయముల మునింగి నియమధూర్వహామతి యై.

చ. ఇరవుగ నిప్పయోధి ఘటియింపఁ గలట్టిక్రియల్ ఘటించి యు
త్తరజలరాశికిక్ జని యథావిధిఁ దానముఁ జేసి పంక్తికం
ధరు నలవోక సందిటను దాల్చియె తూరుపువార్ధిఁ జేరి యం
దురుజపనిష్ఠ లెల్ల నియమోన్నతిఁ దీఱిచి యివ్విధంబునన్. 236

మ. కృతకృత్యం డయి యింద్రనందనుఁడు కిష్కింధాపురోద్యానప
ద్ధతిఁ బ్రాపించి భుజాంతరంబున మహోద్వైన్యంబుతో వ్రేలున
ద్దితిజాధీశ్వరు నందు వైచి నగుచుక్ దేవారి హా యెప్పు డం
చతనిక్ జూడనివానియ ట్లడుగ వీతాహంక్రియూద్ధత్యఁ డై. 287

మ. తను వాగ్యంతము చెమ్మరింప భయగాద్గద్యంబు గాన్పింపఁగ
న్గొనలక్ బాష్పము లావరింప వడఁకుక్ దోడ్తోఁ బ్రవర్తింప బో
రున నిట్టూర్పులు మించ లేచి దనుజేంద్రుం డంతఁ డాఁ గ్రమ్మఱక్
జననం బొందితి నంచు నెంచి యనియెక్ శాఖామృగస్వామితోన్. 288

చ. బలియుఁడ వైన నీవె నిరపాయదయాఢ్యుఁడ వైన నీవె ని
శ్చలమతి వైన నీవె విలసద్ధృతి వైనను నీవె కాక నీ
కిల నొకరుండు సాటి యగునే సురనాథకుమార నిన్ను నేఁ
దెలిసితి నేఁడు నిక్కముగఁ దీఱె మదీయమదాంధకారముల్. 289

శా. కైలాసం బగలించి శంకరునిచే ఖడ్గంబుఁ బ్రాపించి
క్ష్వేలశ్రేణిఁ గలంచి మించిన ననుక్ గక్షాంతరాళంబునక్
దూలంబుక్ బలె వ్రేలఁ జేసితివి నీదోశ్శక్తివైర్యాలక్ వృథా
స్థూలం బయ్యెశ్ మదీయశౌర్యశ్ మఖిలస్తుత్యప్రభావోదయా. 290

చ. గరుడురయంబు మానసము గాంచినవేగము చండమారుత
త్వరయు భవజ్జవంబున లవంబున కైనను సాటి వచ్చునే
సురగరుడోరగాసురులఁ జూచితి నీదృశ బాహువిక్రమ
స్ఫురణ లెఱుంగ సత్యమిది స్తోత్రము గాదు ప్లవంగపుంగవా. 291

ఉ. అన్నవు నీవు భాసుసుతు నట్టుల నేనును గూర్మితమ్ముఁడక్
ననుఁ గృపక్ గనుంగొనుము నాథన మంతయు నీది నీవు నే
నెన్నఁటి కిట్లు చెల్మి వహియించియె యుండుద మన్న నింద్రజిం
డన్నరభోజితోడ నపు డట్టులె సఖ్యము సేసి వేడుకన్. 292

క. బాంధవుఁ డగునాతనిఁ గిష్కింధకుఁ, దోడుకొని పోయి స్నేహమున జగ
ద్బాంధవసుతుఁ జూచినగతి, బంధురమతిఁ జూచి మిగుల బహు నుతిసేసెన్.293

క. మాసముదాకత నచ్చట, మాసము వసియించి మిగుల మైత్రియుఁ గని య
యా్యసురపతి సత్కృతుఁడై, యాసురపతిసుతుఁడు వనుప నరిగె నృపాలా. 294

వ. అని పలికి యగ స్త్యమునిశేఖరుండు రఘువీరశేఖరునకు వెండియు ని ట్లనియె. 295

మ. చతురంభోధుల దైత్య ముంచిన భుజాశౌర్యాఢ్యనవ్యాసవి
హతుఁ గావించితి వొక్కతూపున సమిత్రామాత్యసుత్రంబుగాఁ
గృతవీర్యాత్మజుఁ ద్రుంచివైచినత్రిలోకివర్తితుక రేణు కా
సుతు నిర్జించితి వెంచ శక్యమె నినుఁ ద్రోణీసుతాధీశ్వరా. 296

క. విను మవ్వలికథ యిటువలె, దనుజుఁడు కిష్కింధ వెడలి తనసహాజమదం
బున మునుపటివలె నృపతుల, ననినెంచుచు ధరఁ జరించు నక్కాలమునన్. 297

రావణునకు నారదసందర్శనం బగుట

శా. సర్వాంగీణవిభూతికాంతులు శరచ్చంద్రస్ఫుటచ్చంద్రికా
నిర్వాహంబుఁ గనఁ జటల్ భుజగమాణిక్యచ్ఛటల్ నాటఁగా
సర్వజ్ఞత్వము సార్వకాలము రహించఁ మించుదేవర్షి యం
తర్వాణిస్తవనార్హోర్తి యెదురైనఁ దైత్యుఁ డుప్పొంగుచున్. 298

ఉ. దండము వెట్టి నేమమెకదా యనిమేషరియయ్యవారి కెం
దుం డిపు డెందుఁ బోయెదరొ యోజన లేమి విశేష మెద్ది బ్ర
హ్మాండమునందు మీకుఁ దెలియఁ బడ కుండునె సర్వముఁ ధరా
మండలనాథులఁ గెలుచుమద్భుజశౌర్యము మెచ్చ వచ్చునే. 299

వ. అనినఁ జతురవచనరచనావిశారదుం డగునారదుండు నీరదపథంబునఁ జను
పుష్పకంబు నిలుపు మని నియమించి యతనితో ని ట్లనియె. 300

మ. యశముఁ దేజము బాంధవప్రియము ధైర్యస్థైర్యముల్ గన్ననీ
కుశలం బేదలఁతుఁ శుభంబె కద నీకుఁ రాక్షసాధీశ యీ
దృశశౌర్యాఢ్యుఁడ వీవు మానవులతో నేవేళఁ బోరాడఁగాఁ
గృశతఁ బొందె మదీయకౌతుక మ దేమీ యన్న వాక్రుచ్చెదన్. 301

క. పిచ్చుకపయి బ్రహ్మాస్త్రము, విచ్చలవిడి నిగుడఁ జేయువిధ మింతెకదా
మచ్చరము మనుజతతిపైఁ, దెచ్చుక పోలియింప నీవు దిరుగుట లెల్లన్. 302

మ. అకటా విష్ణుని గెల్చుటో జమునిబాహాశక్తి మాయించుటో
సకలాదిత్యవినాశముల్ సలుపుటో శక్రుఁ నివారించుటో
వికటవ్యాధిజరావికారకృశులఁ విభ్రాంతులఁ మర్త్యులఁ
బ్రకటక్రోధమునఁ జయించిన వికారం బందరే మాదృశుల్. 303

క. సామజరాజము దోమల,తో మార్కొని పోరునటుల తోఁచెఁ మనుజ
స్తోమముతోఁ దార్కొని సం,గ్రామము నీ వాచరింపఁగాఁ గనుఁగొన్నన్. 304

మ. వరయజ్ఞాసను వేఁడినప్పుడును దేవశ్రేణులఁ గాని నే
నరులఁ వానరులఁ గణింప ననవే నాయంబె భీతాత్తులఁ
బరివేధించుట మార్కొనఁ వలసినఁ బాతాళవాసుల్ ఘణా
దరులుఁ దైత్యులు లేరె వా రసదులే దైతేయవంశాగ్రణీ. 305

వ. అని మనుజహితార్థియై రావణునకు రసాతల జయోద్యోగంబునందు బుద్ధి
పుట్టించి యన్నలువపట్టి యంత నిలువక. 306

తే. ఇది హితంబుగ నూహించి యింక మనుజ,కోటిపై థాటి చూపక నేఁటినుండి
చనుము పాతాళవాసుల సంహరింప, నీగెలుపుగెల్పు గాదు త్రైలోక్యేంద్రయనిన. 307

ఉ. నారదుమోముఁ జూచి యెలనవ్వునఁ బంక్తిముఖాసురుం డనుఁ
మీరు మనుష్యకోటులకు మేలు దలంచితి రేమొ మంచిదే
శూరులు భీరులఁ దొడరి శూరతఁ జూపిన శూరుఁ డందురే
భూరిగుణాభిరామ తగుబుద్ధి గణించిన మాన వచ్చునే. 308

మ. బలిసద్మంబున కేఁగి తొల్త బలిశుంభద్గర్వముఁ మాన్చిదై
త్యులయూథత్వ మడంచి భోగివరులఁ దూలించి వత్తుఁ రసా
తలయాత్రానుమతిప్రదానము ముసీంద్రా యిచ్చితే యన్న నం
దుల కానందముఁ బొంది పద్మజునిపుత్రుం డిట్లనుఁ గ్రమ్మఱిన్. 309

మ. అల వుప్పొంగ రసాతలాధిపులబాహాటోపములో మాన్పఁగా
వలతేనిఁ దొలుతొల్త సంయమనిత్రోవఁ బొమ్ము నీ రాక కు
మ్మలికఁ జెంది జముండు మార్కొనిన సమ్మర్దంబుగా నచ్చటఁ
గలుగుఁ బో రతనిఁ జయించి యశముఁ గైకొమ్ము నా మెచ్చుచున్. 310

ఉ. దేవమునీంద్ర మంచియుపదేశ మొసంగితి రంతకాదిది
గ్దేవతలఁ దురంబునను గెల్వఁ బ్రతిజ్ఞ యొనర్చినాఁడ ము
న్నావిధ ముచ్చరింప హిత మయ్యె జయింతు నవశ్య మాతనిఁ
దీవన లిచ్చి మీ రిపు డతిప్రమదంబున వీడుకొల్పుటన్. 311

క. పనివినియెద ననినారద,మునికిఁ వినయోక్తియుక్తి మ్రొక్కి దశాస్యుం
డనుమతిఁ గొని జము గెల్వఁగఁ, జనియెఁ బలకలకలంబు చదలఁ బొదలన్.

నారదుఁడు యమునిఁ జూడఁ బోవుట

ఉ. నారదుఁ డంత నిట్లని మనంబున నెంచె దశాస్యుఁ డెంతయున్
గ్రూరుఁడు మూఁడులోకములకున్ వెత సేయఁగ బూనుకొన్నవాఁ
డీరస మెక్కు డంతకుఁడు నింతట నంతట రిత్త వోవునే
వీరలు వోరుపోరు గని వేడ్క యొనర్చెదఁ గన్నుదోయికిన్. 313

చ. యమునకుఁ దానె పెద్దయముఁడై భయ మొంపక రావణుండు సం
యమనికిఁ బోయె నింక నెటు లైనను మంచిది మర్త్యకోటిబ

న్నము గడతేఱె నింతటఁ గనారిలి వేల్పులమీఁదఁ జూపుని
క్రమ మది మేలు గా దయినఁ గన్గొని మెచ్చుక పోవ వచ్చునే. 314

ఉ. ఇచ్చట దామసింపఁ దగ దిప్పుడె యాతని కివ్విధంబు వా
క్రుచ్చెద నంచు నారదుఁడు గొబ్బున సంయమనీమహాపురిఁ
జొచ్చి చిరత్న రత్నమయశోభితదివ్యసభాంతరంబులో
నొచ్చెము లేనికల్మిఁ గొలు వున్న జముఁ గని చేరఁ బోవఁగన్. 315

సీ. కణ్వగార్గేయమార్కండేయు లొకవంక సముచితస్మృతివివాదములు సలుపఁ
దమరు దెచ్చిన ప్రాణితతుల ముందట నుంచి యెడనెడఁ గింకరుల్ హెచ్చరింప
నెవ్వరెవ్వరి నొంతు మెందెందుఁ బోదు మంచాకృతుల్ గనియామయములువ
గవిలెలో నున్న ప్రకారానఁ బ్రజపాపపుణ్యముల్ చిత్రగుప్తుండు దెలుప [లుకఁ
తే. ధర్మపీఠంబునను గాలదండమృత్యు
సహితుఁ డై నిండుకొలు వుండి సకలలోక
వంద్యుఁ డాతండు సురమౌని వచ్చురాకఁ
గాంచి యెదురేఁగి ప్రొక్కి యర్ఘ్యం బొసంగి. 316

ఆ. ఉన్న తాసనమున నునిచి పూజలునేసి, కుశల మడిగి ప్రియముఁ గూర్చి యిచట
కేగుదేర నేమి హేతువు మునినాథ, తెలుప వలయుననినఁ బలికె నతఁడు. 317

మ. నిఖలస్తుత్యభుజప్రతాపనిధి వౌనీమీఁద దండెత్తి వ
చ్చె ఖలుం డైనదశాననుం డతనితో సిద్ధంబు యుద్ధం బగుఁ
శిఖరిఁ మేషము డాఁకి కుందుగతి నీచే నందురుఁ సంగరో
న్ముఖభావంబు వహింపు మన్న నగి యంభోజాప్తపుత్త్రుం డనున్. 318

ఉ. మేలు మఱేమి మాపురముమీఁదికి రావణుఁ డేగుదెంచినఁ
జాలు భవత్ప్రసాదమున శౌర్యగుణంబు ఫలింపఁ జేసెదఁ
గాలునికాలదండ మెఱుఁగండొకొ మృత్యువుఁ జెంద వానికిఁ
గాలము డగ్గఱించె నది గానియెడఁ బది నిట్టు లెంచునే. 319

క. మంచిది రానిం డంతయుఁ, గాంచెద రీమునులు మీరు గర్వోక్తులు భా
షించఁ బనియేమి యంచు స,మంచితధైర్యమున నుండె నట దశముఖుఁడున్.

రావణుఁడు సంయమనిపై దండెత్తుట

చ. హాలహాలతీక్ష్ణభంగులు లయాంబుధరప్రతిబింబరూపముల్
ప్రళయసముద్రఘోషములు బాడబకీలల నేలు తేజముల్
వెలయ మహోగ్రరౌద్రములు వింతలుఁ గాఁ దగువీరరాక్షసుల్
గొలువఁ బరేతరాజపురగోపుర ముద్ధతిఁ జూచి వేడుకన్. 321

ఉ. ఆయతదివ్యపుష్పకమహాప్రభ లానిరయాంధకారముఁ
ద్రోయ దశాస్యుఁ డయ్యెడఁ గనుంగొనియెఁ భటకోటి గత్తులఁ

గోయఁగ వ్రేయఁగాఁ గశలఁ గొట్టఁగఁ దిట్టఁగ బెట్టువేదనల్
సేయఁగఁ జిక్కఁ స్రుక్కఁ వెతఁ జేష్టలు దక్కఁ తపించుప్రేతలన్. 322

సీ. ఉక్కుకోఱలకుక్క లొక్కింతమర్మముల్ వట్టి తీయఁగ మొఱల్ వెట్టువారి
గొప్పనిప్పులయేటఁ గూల్చి పో నీయక పొదివి యమ్ములనేయఁ బొరలువారి
నెత్తుఱు చీము నిండినకూపములవ్రాలి పురుగు లంగముఁ దొల్వఁబొగులువారిఁ
గత్తులఁ గోసినకాయముల్ తఁకారవాహినుల ముంపఁగ బెట్టు పనవువారి

తే. బిట్టుగాలినవెనములఁ బెట్టి వేఁప, మిట్టిపడి యట్టె మూర్ఛిల్లునట్టివారిఁ
దప్తతైలకటాహపాతమున శోక,తప్తు లగువారిఁ జూచె నద్దశముఖుండు. 323

సీ. పక్షపాతులు: గూటసాక్షులు నన్యతోక్తిపరులు రౌరవబాధ పడెడువిధము
కులహంతలును భ్రూణగోఘ్ను లుచ్ఛ్వాసనిరోధకంబునఁ బడి రోఁజువిధము
బ్రహ్మహంతయు సురాపాని స్వర్ణస్తేయి సూకరంబునఁ బడి స్రుక్కువిధము
స్వగురుతల్పగుఁడును స్వసృగామి నృపహంత తప్తకుంభికఁ బడి తలఁకువిధము

తే. కూఁతునుం గోడలిని బట్టుకొన్న చెడుగు
లురుమహాజ్వాల వ్రాలి బిట్టొఱలువిధము
దగనిమగువలఁ గపయుపాతకులు లవన
యాతనలఁ గూలువిధ మతఁ డచటఁ జూచె. 324

సీ. భృతికి వేదంబు సెప్పెడి దూబ వేదనిందకుఁడు వివేహపాతంబు గనుట
నతిథుల వృద్ధుల నరయ కన్నముఁ దిన్న పాపకర్ముఁడు కృమిభక్షి యగుటఁ
గ్రతువు సేయఁగ నాసకతన నసద్గాహి యగువాఁ డధోముఖియై యొఱలుట
బ్రాహ్మణుం డయ్య బేరము లాడుదుర్జాతి యంధకూపంబున నవశుఁ డగుటఁ

తే. బర్వగామియు గృహదాహి బంధురోధి
వైతరణిఁ గూలి కాలుట వనము నటకి
వైచినదురాత్ముఁ డసిపత్ర వనిఁ దొరఁగుటఁ
జూచి దశకంధరుఁడు దల లూఁచి మఱియు. 325

సీ. నవరత్నమయభూషణములఁ బూనినవారి దివ్యయానము లెక్కి తిరుగువారి
వికచమందారమాలికలు చుట్టినవారిఁ దెలిగొడుగులనీడ వెలయువారి
మృగమదశ్రీగంధమిళితాంగు లగువారి వీణాదిగానముల్ వినెడివారి
నచ్చరల్ గొలువఁ గొలై వ్వ చెల్వగనువారి మేలిమచ్చులమీఁద మెలఁగువారిఁ

తే. జంద్రసౌమ్యంబు తపను తేజంబు మరుని, చెలువ మింద్రునిభోగంబు శివునివిభవ
మూని భద్రాసనస్థు లై యున్నవారి, ధార్మికులఁ జూచె నొకవంకదశముఖుండు.

ఆ. చూచి నేను మొదటఁ జూచినవారి క,య్యడ లొనర్చి వీరి కధికసౌఖ్య
యుక్తిమెలఁగఁజేసె నోహో జముఁడు పక్షపాతియనుచుఁబలికి పంక్తిముఖుఁడు.

చ. పురుషుఁడు కర్తయే దురితమ్ము సుకృతంబు నొనర్పఁ గర్త యొ

క్కఁడు డది నీవు సేయు మనఁగా గద కర్తఁ డౌ స్వతంత్రతా
విహితులఁ వృథా పరిభవించెద రీఖలు లంచు యామ్యకిం
కరుల నదల్చి రావణుఁడు గాఢకృపఁ విడిపించెఁ బ్రేతలన్. 323

క. భయపడునిరయస్థులఁ గని, దయ యనుపే రెఱుఁగనట్టిదశకంఠునకే
దయ పుట్టె నన్న వారల, దయినవిపద్దశఁ దలంప నలవియె యధిపా. 329

రావణుఁడు యమునిభటులఁ బరిభవించుట

ఆ. ఇటుల నిరయగతుల నెల్లవిముక్తులఁ, జేసి వారు హాయి నెంది పొగడ
విక్రమింపఁ గడఁగువింశతిభుజుఁ జూచి, శమనభటులు నీరసమునఁ గెరలి. 330

మ. పరిఘాసిభుశుండికాపరశ్వధగదా ప్రాసాదినానాయుధో
త్కరముల్ ఘూని దశాస్యపుష్పకమువిూఁదఁ బెల్లు గావించి హుం
కరణంబుల్ కఠినాట్టహాసములు టంకారధ్వనుల్ మీఱ భీ
కరు లై యొక్కటఁ జుట్టు ముట్టుకొని మార్గంబున్ నిరోధించినన్. 331

మ. దనుజాధీశునిమంత్రు లజ్జమునిభృత్యశ్రేష్ఠులఁ బిట్టు మా
ర్కొని తత్సాధనముల్ దలించుటయు సక్రోధాత్ము లై శూలముల్
గొని వారుఁ బ్రతిపక్షనైనికులవక్షోదేశముల్ గ్రుమ్మియా
ర్చిన నీలాచలనిర్ఝరం బులనఁ బాఱెఁ గ్రొత్తపెన్నెత్తురుల్ 332

క. నెత్తుట జోత్తిల్లియుఁ బలు, మొత్తము లై రాక్షసులు జమునిభృత్యులకుఁ
జిత్తమ్ముల నుత్తలముఁ, దత్తఱమును హాత్తుకొన రణంబులు సేయన్. 333

చ. సచుముగఁ బోరునద్దనుజనైనికులఁ దెరలించి కింకరో
త్తములు పయోదముల్ సలిలధారలఁ గాటుకకొండఁ గప్పుచం
దమున దశాస్యమేను శరధారలఁ గప్పిన ఫుల్లకింశుక
క్రమమున రక్తసిక్తుఁ డయి క్రౌర్యము శౌర్యము ధైర్యముఁ దగన్. 334

చ. ఇరువదిచేతులఁ వివిధహేతితతుల్ గొని యొక్క పెట్టి కిం
కరులపయిఁ నిగిడ్చినఁ గకాపిక లై లొకకొంద అందు నొ
చ్చిరి యొకకొంద అంత హతశేషులు క్రమ్మర డాసి పంక్తికం
ధరుమెయి ముంచి రస్త్రములఁ దమ్మతఁ డద్భుత మంది చూడఁగన్. 335

క. ఇనైక్కవడి రక్కసునకు, వెక్కసమునఁ దొడరుజమునివీరభటులతో
నుక్కున మారొక్కని పోఁగ, నొక్కరుఁడుఁ గలుగఁ డసుర యోధులలోనన్.

ఉ. అప్పుడు రావణాసురుఁడు యామ్యభటాస్త్రపరంపరల్ దనుఁ
గప్పినఁ గంకటం బవిసి గాత్రము ఖేపెల నొచ్చి కన్నులఁ
నిప్పులు కుప్ప లై తొరఁగ నేలకు డిగ్గి తదీయశౌర్యముల్
డెప్పర మైన సైఁపక వడిఁ విలు ఘూని గుణంబు దీటుచున్. 337

మ. తపనాదిగ్రహముల్ కదధ్వగతిఁ జెందఁ వేలుపుంబెద్ద మి

ట్టిపడక భోగినరుండు డీలుపడ దండ్రి స్వామియుక్ర్రైల్లస
ప్తపయోధుల్ గలఁగక గుంద్రులు చలింపక నారకుల్ డుల్లఁ బా
శుపతాస్త్రం బరివోసి యంతకభటుల్ స్రుక్కఁ బ్రయోగించినన్. 333

మ. బహుశక్తుల్ బహుతోమరంబులు బహుప్రాసాదిశస్త్రంబు ల
మ్మహనీయాస్త్రమునఁ జనించి పొగలుఁ మంటల్ సెలంగఁ మహా
గహనంబుఁ దహియించుదావశిఖిరేఖఁ మిత్రభూభృత్కులఁ
దహియించెఁ నిమిషంబులో భువన మత్యాశ్చర్యముఁ బొందఁగన్. 329

తే. ఇటుల యమభటకోటుల నే పడంచి
చటుల మగుతచ్ఛరం బుపసంహరించి
పురము లేర్చినఫాలాక్షుఁ బోలి యట్ట
హాస మొనరించె నతఁడు సంయమని బెదర. 340

ఉ. ఇంతయుఁ జూచుచున్నభటు లేఁగి కృతాంతునితోఁ బరాకు దు
ర్దాంతపరాక్రమక్రమధురంధరుఁ డద్దశకంధరుఁడు నేఁ
డెంతయు మించి పాతకుల నెల్ల విముక్తులఁ జేసి యుద్ధవి
భ్రాంతులు గానికింకరులఁ బాశుపతంబునఁ ద్రుంచినాఁ డనన్. 341

క. కటతటు లదరఁ బటుభ్రూ, కుటి నిటలస్థలి నటింప గొప్పమిడుఁగుఱుల్
చిటచిటఁ గన్నులఁ జెనరఁగ, గిటగిట రదనములు బెట్టు గీటుకొని క్రుధన్. 342

క క్రూరుండై శమనుఁ డుఱుక, తేరకు మద్వీరభటులఁ దెగటార్చినయ
వ్వైరి నిఁకఁ దెగఁ జూచెద, సారథి మనరథముఁ దెమ్ము చయ్యన ననఁగన్. 343

యముఁడు రావణునిపై యుద్ధమునకుఁ బోవుట

క. తోరపులత్తుకచాయల, వారువములు గట్టి మహిషపరకేతువు నె
ల్వార సమకట్టి తేరా, సారథి గొని తేర నెక్కి సంరంభమునన్. 344

సీ. క్రోధపావకుఁ డుండుకుండంబు లన నేత్రగోళముల్ మంటలఁ గ్రుస్మరింపఁ
గులిశంబుచతురాకృతులఁ గాంచె నా మించుదంష్ట్రలఁ గలిసి వక్త్రంబు వెలుఁగ
ద్వాదశాదిత్యాత్మకతేజ మొక్క టైనగతి దుర్నిరీక్ష్యప్రకాశ మెసఁగఁ
బ్రళయకాలాభీలపాథోధరములీలఁ తాళమహోత్తాలతనువు గ్రాలఁ

తే. గాలదండంబు పాశంబుఁ గాలమృత్యు
వగ్నిమయముద్గరముఁ దక్కునాయుధములు
మూర్తులు ధరించి నిజరథంబున వెలుంగ
దళముఖునిమోఁది కరుదెంచె దండధరుఁడు. 345

వ. అప్పుడు. 346

సీ. ప్రళయార్కబింబంబుపగిది భూరిప్రభారాజితం బగునివ్యరథముఁ జూచి
సంవర్తసమయప్రచండానలజ్వాలలం బూను కాలదండంబుఁ జూచి
కాలపాశంబు ముద్గరముఁ గైకొనిమ్రోలఁ దులకించుకాలమృత్యువును జూచి

కల్పాంతభైరవక్రౌర్యం బకాలంబునందెచూపఁగఁ బూనుయమునిఁ జూచి

తే. యతనియాకారమును జూచి యదరిబెదరి, చెదరి పదములుఁదడబడ నుదరిపాటు
గదురఁ బదరుచునెదఁదాల్మి గుదురు వఱుపఁ,జాల కసురులు పఱచి రిక్ష్వాకుతిలక.

చ. సహచరహుంక్రియోగ్రమహిషప్రవరోత్కరకంఠఘుంటికా
బహుళఘుణంఘుణధ్వనులు పార్శ్వసమాగతకింకరాగ్రణీ
కహకహఘోషముల్ తురగకల్పితహేషలు చండమారుతో
పహతపతాకికార్భటు లభంగురచక్రరవంబు లొప్పఁగన్. 348

రావణుండు యమునితో యుద్ధము సేయుట

చ. నిమిషములోన నిట్లు రజనీచరముఖ్యునిఁ జేరవచ్చి సం
యమనివిభుండు శూలమునలాసిగదాప్రముఖాయుధంబు లొ
క్కమొగి నిగిడ్చి వేరలుక గన్పడ నార్చిన రావణుండు ధై
ర్యమహిమ నోర్చి వజ్రనిశితాశుగకోటుల మించె నాతనిన్. 349

శా. ఆయస్త్రింధతమిస్రమర్కజుఁడు మధ్యాహ్నార్కచందంబునన్
బాయ ద్రోచి సహస్రబాణముల నప్పాలస్థ్యు నొప్పించినన్
గాయం బంతయు నెత్తుటన్ దడియ నాకంపించియున్ గిన్క వై
తేయస్వామి పితేండికిన్ జనక యుద్వృత్తిన్ జనుల్ జూచుచున్. 350

శా. బాహాస్ఫాలన మాచరించి దశచాపజ్యాళి మ్రోయించి శౌ
ర్యాహంకారత మించి హుంకృతుల బ్రహ్మాండంబు భేదించి యు
త్సాహశ్రీ వహియించి తూపు లరిమీఁదన్ నించి నొప్పించి స
ప్తాహోరాత్రము లొక్కచందమునఁ బోరాడెన్ సమానోద్ధతిన్. 351

వ. ఇవ్విధంబున 352

మ. తనతో జోడయి పోరురాక్షసుని దోర్దర్పంబు సైరింప క
య్యినజుం డేకశరాసుఁ డయ్యెఁ బదివే లేనెన్ శితాస్త్రంబు లం
దున మే నంతయుఁ గ్రంతలైన దశవక్త్రుం డంత మూర్ఛిల్లి యం
తనె తెప్పిర్లి యుగాంతకంతుహరదుర్దాంతక్రుధావంతుఁ డై. 353

చ. శమనుఁడ వౌదు వీనిశితసాయకముల్ శమియింపు మంచు న
య్యమరవిరోధి యాతనిహయంబుల సూతుని నాలుగేడుబా
ణములఁ గలంచి వేయిబలునారసముల్ మెయి నాట నేసి వి
క్రమమున నార్వఁగా జమునిఁడు గన్నుల మంటలు గ్రమ్మఁ జూచినన్. 354

చ. దనుజబలంబుపై నడరి తచ్ఛిఖి వేఁడిన కాన నేర్చుచె
న్నున నలిరేఁగి కాల్పఁగఁ గనుంగొని యంతకు మున్నె వచ్చి య
య్యనిలెఱఁ గెల్లఁ జూచుచతురాస్యగిరీశసురేశముఖ్యు ల
య్యినసుతుతోషశక్తి నుతియించిరి యెంచిరి రాక్షసేంద్రునిన్ 355

ఉ. అయ్యెడ మృత్యు వి ట్లనియె నర్కజుతో ననిఁ బూనిఁ యేడునా

ళ్లయ్యె సురాభియాతియెదు రై నిను నొంచుచు నున్నఁ జూడ సి
గ్గయ్యెడు నింత యేల నను నంపు మొకించుకలోన వీని ను
గ్గయ్యెడునట్లు సేసెద సురాసుకు లింపును ఖేద మొందఁగన్. 356

మ. నను దాఁటఁ గ వశ మే విధాత కయినఁ గా చేతఁగా శంబసా
దనవై తేయుఁడు జంభపాకమధునృత్రవ్యాఘ్రినాగాసురల్
కనకాక్షుండు హిరణ్యఁ డాదియగుకఁ శ్లేఖకుల్ మ్రగ్గుటల్
సన దాలస్యము పంపు మన్న జముఁడుఁ గ నై రింపు మం చాత్మలోన్. 357

ఉ. మృత్యువుఁ బంపినఁ దనయహీనబలంబు తొలంగు ముగ్గరా
ద్ధత్యను పాశముఁ గ రిపువధం బొనరింపఁగ లేపు సర్వలో
కాత్యయ హేతుపావకమహోగ్రచిరఖండము కాలదండముఁ గ
ద్వైత్యనివీఁద వైవ నుచితం బిపు డంచుఁ దలంచి శూరతన్. 353

బ్రహ్మయాజ్ఞచే యముఁడు రావణునితోడియుద్ధంబు మానుకొనుట

చ. బ్రతుకుదు గాని లేర యిఁకఁ బంక్తిముఖా యని కాలమేఘుని
ప్పతదమితాశనిస్ఫురణ శాంభవఫాలదృగగ్నికీలకా
ప్రతినిధికీలలఁ భువనపంక్తిఁ గలంచెడుకాలదండ ము
ద్ధతిఁ గొని వైవఁ బూనినఁ బితామహుఁ డడ్డము సొచ్చి యిట్లనున్. 359

చ. నిలునిలు కాలదండ మతినిష్ఠుర మీతనివీఁద వైవఁగా
వలవదు సంహరింపు మనవద్ధ్యవివేకతపం బొనర్చి న
న్నలరఁగఁ జేసి యందున సురాసురకోటి కజయ్యఁ డై ప్రవ
ర్తిల వర మొందినాఁ డిపుడు ద్రెళ్లిన నావచనంబు దప్పదే. 360

తే. కాలదండం బమోఘుంబు గాఁగ నేన
యాచరించితి దీన దశాననుండు
నొచ్చినను నొవ్వకున్న నానొడువు బొంకుఁ
జెందు నటువలెఁ గా కుండఁ జేయు మనిన. 361

శా. ఆవైవస్వతుఁ డబ్జగర్భవచనం బాలించి సద్భక్తితో
దేవా దేవరయాజ్ఞఁ గాదె జగముల్ దీపించు మీపల్కు స
ద్భావం బొందెడు నట్లు లైననసురఁ బ్రాణంబుతోఁ గాచితిఁ
లావుఁ జేవయుఁ గల్గియుఁ విముఖులీలఁ బోయెదఁ బీటికిన్. 362

క. మాటికి మీయానతి జవ, దాఁటక నడచుటయె గెలుపు దనుజునిచే నా
కోటమి గలిగెఁ గదా యన, నేటి కని రథంబుతోఁ నదృశ్యం డయ్యెన్. 363

శా. కీనాశుం డిటు లేఁగఁ బద్మభవుఁడుఁ గీర్వాణసంఘంబుతోఁ
దా నంతర్ధవహించె నారదుఁడు యుద్ధం బెంచుచుఁ బోయె లం
కానాథుండును శత్రుఁ డోడె ననుచుఁ గౌతూహలం బొంది వై
శ్యానీకాన్వితుఁ డై రసాతలజయేచ్ఛాయత్తచిత్తంబునన్. 364

రావణుఁడు భోగవతీపురంబునకుఁ బోవుట

చ. చని చని చూచె ముందట నిశాచరచంద్రుఁడు తోయబాలికా
జనఘనడోలికాయితవిశాలవిలోలతరంగకేళికా
కనదహిచూళికామణిశిఖాసఖివిద్రుమపాలికావినూ
తనరుచిమాలికాపిహితతాపనసారథి క్రూరనీరథిన్. 365

క. కని గాంభీర్యము సంశో,ధన సేయఁగఁ బోవునటుల తద్గర్భముఁ జొ
చ్చి నిశాటమౌళి యాలోఁ, జనియెఁ నిజయూనకాంతి సరణి గణింపన్. 366

వ. ఇవ్విధంబునం జని చని. 367

మ. దివిషద్ద్వేషణచక్రవర్తి గనియెఁ దేవేంద్రలోకాగ్రభో
గవతిఁ గైరవపద్మసద్మపరిఖాకారాధికాగాధభో
గవతిఁ రాజితసాలభోగివరశృంగప్రోజ్జ్వలాభోగభో
గవతిఁ వాసుకి యేలుభోగవతి నాగస్త్రీణలీలావతిన్. 368

క. కనుగొని యప్పురిచుట్టును, దనబలములు విడియఁ బంచి దారుణభేరీ
ధ్వను లడరఁ దాను ద్వారం,బున నెలకొని యనికి భుజగముఖ్యులఁ బిలువన్.

ఉ. వారిగి విన్నవింప విని వాసుకి బంధులఁ గూడి వచ్చి బల్
వారణమిల్ రథాశ్వము లవారణఁ గానుక లిచ్చి మేము మీ
వారము మాపయిఁ జనదు వైర మటంచు హితోక్తు లాడ దే
వారియు వారి వీడుకొని యప్పురిఁ బాసి చమూసమేతుఁ డై. 370

రావణుండు నివాతకవచులపైకిఁ బోవుట

చ. మణిమయసౌధసాలగృహమండపశిల్పములఁ యథార్థ మౌ
మణిమతి యన్పురంబున కమర్త్యవిరోధి జయస్పృహాపరా
యణతఁ జనఁ నివాతకవచాభిధు లక్కడివారు రాక్షసా
గ్రణులు పయోజగర్భవరగర్వితు లాతనిరాక కుబ్బుచున్. 371

చ. రణమున కేఁగుదెంచె బలి రా దశకంఠుఁ డటంచు శత్రుభీ
షణపరుషోపలోచ్ఛకవచప్రభలుఁ శితదంష్ట్రికాప్రభల్
ఫణినిభహస్తనిస్తులకృపాణమహాప్రభలుఁ జెలంగ రా
వణుని యమాత్యులఁ దొడరి హారొనరించిరి పోరు క్రూరతన్. 372

వ. ఇవ్విధంబున. 373

శా. ఖడ్గాఖడ్గి భుజాభుజిఁ దొడరి గక్కసై నికుల్ వాహినీ
రాడ్గంభీరరవం బడంచుఘనగర్జల్ మీఱఁ గాలానల
త్వీడ్గాఢప్రకటప్రతాపములు వర్ధిల్లఁ మరుత్వత్సరో
రుడ్గర్భాదిమనోభయంకరముగా రోషించి పోరాడఁగన్. 374

ఉ. ఆలమునఁ నివాతకవచాసురవీరులవీఁక ఖోర్వఁగాఁ
జాలనిమంత్రిపుంగవుల సైన్యములఁ గని పంక్తికంఠుఁ డా
భీలభుజాప్రతాపమును బెంపును మీఱఁగఁ బోరె వారితో
రేలుఁ బగల్లు నాక నలి రేఁగి మొగిఁ బది రెండుమాసముల్. 375

శా. బద్ధస్పర్ధలతోఁ నివాతకవచుల్ పౌలస్త్యుఁడుఁ గాఢస
న్నద్ధత్వంబున నిట్లు వోరఁగ శతానందుండు వేంచేసి యీ
యుద్ధం బేటికి మీర లిందఱు నజయ్యుల్ పంక్తికంఠుం డతి
క్రుద్ధుం డెవ్వనిచే నసాధ్యుఁ డిఁక మీకుఁ సంధి సేయఁ దగున్. 376

చ. సమబలుతోడఁ జేయఁదగు సంధి బలాఢ్యునితోడ సంధియుఁ
సమరముఁ గాదు హీనునెడ సంధికి నియ్యకొనంగఁ జెల్లు దీ
యమరవిరోధి మీకు సముఁ డౌట సఖిత్వము మే లటంచుఁ గ్రౌ
ర్య మడఁచి పద్మజుం డరిగె నట్లు యొనర్చిన వార లయ్యెడన్. 377

ఆ. ఆనివాతకవచు లధికసఖ్యంబుతోఁ
దను బహూకరింప దశముఖుండు
గొంతకాల మచటఁ గూర్మిమై వసియించి
వలయుమాయ లెఱిఁగి వారివలన.

రావణుండు కాలకేయులతో యుద్ధము సేయఁబోవుట

క. వారల వీడ్కొని వరుణజ, యూరంభముతోడఁ గదలి యప్పథమున దే
వారివరుఁ డశ్మపుర మను, పేరటి దొకపురము సూచి పృథుశౌర్యమునన్. 379

ఉ. అప్పురివాకిటఁ నిలిచి యూగ్పు లొనర్పఁగఁ గాలకేయు లా
చప్పుడు లాలకించి రభసంబు వెల్వడి పంక్తికంఠుపై
నప్పుడు దారసిల్లి తమయగ్గలికల్ గనిపింప మీకుఁ గా
నిప్పతి గత్తి వట్టునె హిహీ యిటు రం డని మంత్రు లాఁగినన్. 380

శా. కల్పాంతాంబుదగర్జితంబు లెసఁగంగాఁ గాలకేయాసురుల్
కల్పాగ్నిప్రథమాన తేజములతోఁ గల్పక్షయాక్షయ్యసం
కల్పప్రోద్భవవిద్విషద్భయదవీక్షాకీలికీలచ్ఛటా
కల్పానల్పశరాళి వృష్టి గురియఁ గంపించి రాసైనికుల్. 381

మ. తనసేనాధిపు లొందుదీనదశయుఁ దత్కాలకేయుల్ వహిం
చినబీరంబునుఁ జూచి పంక్తిముఖుఁ డాత్మోపించి రోషాగ్నిక
ర్ణోనలఁ జ్వాలలు మించ నద్దనుజులఁ గ్రూరాస్త్రజాలంబునఁ
దునుమఁ జేసలు విచ్చి పోవఁ గని విమ్మజ్జిహ్వుఁ డత్యుగ్రుఁ డై. 382

ఉ. ఏఁ గలుగంగ మీకుఁ దగునే బెగ డొందఁగ నంచు సంగరో
ద్యోగనిరూఢి నందఱును నొక్కటఁ గోల్తలఁ జేసి యొండు ది

కే్కఁగఁగఁ వారిలోఁ గలిసి యే డ్తెఱ సూపఁగఁ బం క్తికంఠ బి
ట్టాఁగిరి నీలశై లము ఘనావలి యొక్కటఁ గప్పుచాడ్పునన్. 383

క. ఆసందడిజగడంబున, నాసురపతి మఱఁది యనుచు నరయక తనపై
డాసిన నీసునఁ గ త్తిక, వ్రే సె నడుమ రెండు గాఁగ విద్యుజ్జిహ్వున్. 384

ఉ. ఉద్ధతి రావణుండు దన యోధులు మెచ్చఁ జతుశ్శతాసురుల్
బద్ధవిరోధు లై కదియఁ బట్టిసముక్త గొని బెట్టు ద్రుంచినన్
యుద్ధధరాతలంబు చరణోదరబాహుగళాదియు క్తమై
బుద్ధికిఁ జూడ్కికిఁ వెఱఁగుఁ బూన్చెఁ గృతాంతునివంటయిల్లనన్. 385

క. శరనిధితరఁగల తెఱఁగున, గిటికొని పఱతెంచుగాలకేయుల నెల్లన్
గరచంద్రహాసధారా,స్ఫురణన్ బరిమార్చి యార్చి భుజబల మలరన్. 386

చ. తనవిజయంబుఁ జేరొ్కని ముదంబున నెంచుప్రహస్తముఖ్యులన్
గని యిది యేటిమెప్పు గడఁకన్ జలధీశుని గెల్చినన్ గదా
ననుఁ గొనియాడఁ జెల్లు నని నవ్యవిమానగరాధిరూఢుఁ డై
చనియెఁ విరోధిపట్టణము చక్కటి కుత్కటగర్వసంపదన్. 387

రావణుఁడు మణిమత్యశ్మపురంబుల గెల్చుట

మ. చని కైలాసనగాధిరా జతులితస్వచ్ఛప్రభాదీప్త మై
ఘనవప్రంబు వెలుంగఁ జూచి యిదియే గాఁబోలుఁ గాండాధినా
థునిప్రోలంచుఁ దదీయగోపురమునందున్ జేరి తద్రక్షకుల్
వినలంకాపురనాయకుం డనియెఁ బ్రావృట్కాలమేఘార్భటిన్. 388

ఉ. ఏ దశకంఠనామదనుజేంద్రుఁడ సంగరకాంక్ష వచ్చితిన్
మీదొరతో గణింపు డిది మీరలె మ మ్మెదిరింప నోపినన్
గా దన నేఁగు దెం డనుచు గ్రక్కున లోపలి కేఁగి యందు శ్రీ
రోదధిఁబోలు వెల్ల మొద వొక్కటి గన్పడఁ జూచి మ్రొక్కుచున్. 389

సి. కల్పకసురరత్నకమలాసుధాకరాదికులతోఁ బొడమినదివ్యమూ ర్తి
వాఁకలి గొన్న దేవాళికిఁ దృప్తిగా నమృతంబు గురియుసౌహార్దమతివి
స్తనవిస్రవత్పయోధారఁ బుట్టినయిల్లు పాలవెల్లిగఁ జేయుభాగ్యవతివి
కోరినవారికిఁ గొరొ్క లవ్వారిగా దయ నిచ్చునసమానదానవతివి

తే. ఇన్నిట జనించుకీర్తి పైఁ గొన్నలీల
ధవళరుచి మించు మొదవులతల్లి విట్టి
నిన్నుఁ గనుఁగొంటి శుభములు నేను గంటి
ననుచు సురభికి వలగొని యసురవిభుఁడు. 390

ఉ. అచ్చటిద్వారపాలకుల నందఱ మ్రందఁగ జేసి వీటిలోఁ
జొచ్చి రణేచ్ఛ రా వరుణసూను లెఱింగి యభంగురక్రుధన్

వచ్చి విరోధినైనికుల వాలికతూపుల ఖడ్గధారలన్
ద్రచ్చి రథాశ్వదంతిభటవర్గముతో వెసఁ బేర్చి యార్చినన్. 391

శా. ఆధూమ్రాక్షమహోదరప్రముఖులై తాశ్మాతుశ్మ లత్యుగ్రబా
హాధిన్యస్త కృపాణముద్గరకుఠారాద్యాయుధశ్రేణిఁ బా
థోధిశాత్మజదంతివాహభటులన్ దున్మాడి కాలాభ్రగ
ర్జాధిక్కారిఘనాట్టహాసముల దిక్చక్రంబు భేదించినన్. 392

రావణుండు వరుణసుతులతో సమరంబు సేసి గెల్చుట

మ. ఉపలక్షించి పయోధినాథసుతు లోహో నిల్వుఁ డం చాసురా
ధిపసేనానుల నిల్వారించి యసిపంక్తిన్ నొంచి తేరుల్ పయో
దపథం బంటి చరింపఁ జేసి బహుమార్తాండప్రభల్ మీఱఁ దో
రపుఁగోపంబునఁ బంక్తికంఠనిశరీరం బమ్ములన్ ముంచినన్. 393

శా. ఆశౌర్యంబు మహోదరుండు గని యీర్ష్యన్ మించి విన్వోధికెం
తే శిక్షింబున నుద్ధమించి పటుశక్తిన్ స్ఫారసర్పోగ్రబా
హాశుంభత్పరిఘప్రహారపరుషవ్యాపారముల్ సూపె న
ప్పాశిప్రోద్భవసూతరథ్యరథముల్ భగ్నంబు లై కూలఁగన్. 394

చ. అరదములున్ హయంబులు నియంతలుఁ గూలఁగ బీఱు వోవ క
వ్వారుణసుతుల్ ప్రభావమున వాయుపథంబున నిల్చి భూనభో
తరములు మ్రోయఁ గార్తకగుణంబులు దీటుచు నమ్మహోదరున్
శరముల నొవ్వనేసి వివశత్వము నొందఁగఁ జేసి రీసునన్. 395

వ. మఱియును. 396

చ. అశనిసమూహముల్ గురియునంబుదసంఘములో మహోష్ణక
రకిశకరముల్ నిగుడ్చులయకాలవిభాకరమూర్తులో యనన్
నిశితతరప్రకాండము లనేకము లొక్కట నించి నొంచి ర
ద్దశముఖు నాతఁడున్ బ్రకటితభ్రికుటీకుటిలేక్షణోగ్రుఁ డై. 397

శా. జ్యాభూరిధ్వను లాకసంబుఁ బగిలించన్ బాహహస్తప్రజల్
క్షోభించన్ శరశూలముద్గరగదాకుంతాదిశస్త్రోత్కరం
బాభీలోగ్రతిఁ బైపయిన్ నిగుడఁ జేయన్ మర్మముల్ గాడ నెం
తో భీతిల్లి పదాతు లై ధరణి కావ్యోమాధ్వగుల్ డిగ్గినన్. 398

మ. అవలోకించి హసించుచున్ దశముఖుం డాహా ననున్ మించి పో
వ వశంబే సుతహీనుఁ జేసెద నిఁక వార్ధిశుఁ గల్పాంతవా
యువు బారిన్ బడినట్లు లై తిరిగదా యొఁ డేల ప్రాణంబులా
స విసర్జింపుఁ డటంచు వారలపయిన్ సైన్యంబులన్ బంచినన్. 399

తే. ఆబలంబులు శస్త్రాస్త్రహతుల నొంప
బడలి వరుణునికొడుకులు పుడమిఁ బడిరి
అనుచరుల్ గొనిపోవ గేహాములు నేరఁ
జూచి యార్చుచు రావణాసురుఁడు వలికెఁ. 409

క. శరధులు గలిగియుఁ, గాండ, స్ఫురణకు దొరయైనవానిపుత్రకు లయ్యో
బరసేనలు వెనుచఱచుచుఁ, బఱతేరఁగఁ బాఱిపోవఁ బాడియె మాకున్. 401

క. బలను చెడి నీళ్లకంపెను, బలుచన యైతి రిఁక మిమ్ము బాధింపఁగ రా
దిలు సేరి తండ్రి నైనఁ, గలనికిఁ బనుపుఁ డని బెట్టుగా నతఁ డనఁగన్. 402

క. ఆమాటలఁ బఱచుచు వరుణామాత్యుం డగుప్రభాసుఁ డాలించి పటు
స్థేమమున నిలిచి దనుజ,గ్రామణి విన నిట్టు లనియె ఘనవాక్ప్రౌఢిన్. 403

మ. అసురాధీశ్వర యీడ లేఁడు వరుణుం డబ్జాసనుఁ గొల్వఁ బో
యె సమానుం డగునేనియుఁ దొడరు నీవీరేడులోకంబులం
దసమానుండవు నీప్రతాపమున కీయంభోధిరాట్పుత్త్రపౌ
త్త్రసుహృత్పుంగవు లోడి రాతఁ డిఁక వేఱా బుద్ధి నూహింపుమా. 404

క. వరుణసహస్రము వచ్చిన, దరమే నిను గెల్వ ననిన దశముఖుఁ డుత్సా
హరసోన్నతి నార్చుచు న,ప్పురి వెలువడి చనియెఁ దూర్యములరొద లెసఁగన్.

క. అని కలశజుఁ డెఱిఁగించిన, విని రామస్వామి యవల వింశతిబాహుం
డని గోరి యెచటి కరిగెనొ, యనఘూ నే వినఁగ వలతు నని యడుగుటయున్.

ఆశ్వాసాంతము

చ. అనఘుజనావనైకచతురా చతురాననచంద్రశేఖరా
ద్యనిమిషరాజమానసచరా సచరాచరవిశ్వలోకవ
ర్తనమహనీయరూపమధురా మధురాపురకామినీవిలో
చనకువలాబ్జదాస్యవనజా వనజాతవహాంబుదోపమా. 407

క. భద్రాహృదయేశ్వర బల,భద్రావరజాగ్రగణ్య భక్తశరణ్యా
భద్రార్తిహరణకరణ సు,భద్రాధిపభద్రకరణపారీణమతీ. 408

సుగంధివృత్తము.—

పన్నగాధిరాజతల్పపాదసేవనాపరా
పన్నగామరేంద్రచంద్రపారదాభకీర్తిసం
పన్నగాలవాదివంద్యమాన బాణధోరణీ
పన్నగాధదేవశత్రుపార్శ్వహస్తమస్తకా. 409

గద్యము. ఇది శ్రీమదనగోపాల కృపాలలితకటాక్షవీక్షాసమాసాదిత చతుర్విధాన వద్యకవిత్వవిద్యావధానాధునాతన భోజరాజ సకల విద్వజ్జనాభివర్ణితోదీర్ణ వితీర్ణవైభవాధఃకృతరాజరాజ రాజయోగసామ్రాజ్య లక్ష్మీవిలాస ధురంధర ధరాధిప సభాంతర స్తవనీయ నయకళాయుగంధర బంధురమనీషావిశేషమంథాన వసుంధరాధర శోధితాగణిత గణితశాస్త్రరత్నాకర వినయాదికగుణరత్నాకర కంకంటివంశపయఃపారావార పరిపూర్ణసుధాకరాప్పయామాత్య సంక్రందన నందన విజ్ఞానవిభవ విజితసనందన విష్ణుమాయావిలాసాభిధాన యక్షగాన నిర్వాణప్రవీణతానిధాన పాపరాజప్రధాన ప్రణీతం బైన శ్రీమదుత్తరరామా యణం బనుమహాకావ్యంబునందుఁ దృతీయాశ్వాసము.

శ్రీరస్తు

శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః.

శ్రీమదుత్తరరామాయణము

చతుర్థాశ్వాసము



రమణీరమణీయ

ద్వారవతీనర్మహర్మ్యవాసివధూహృ

త్సారంగనివహమోహన

నీరదసంకాశ రుక్మిణీతరుణీశా. 1

రావణుండు బలిచక్రర్తిని జయించునిచ్చనే సుతలంబున కరుగుట

తే. అవధరింపుము కుంభసంభవమహర్షి, చంద్రుఁడిట్లను శ్రీరామచంద్రుఁ జూచి
రఘుకులాధీశ యీరీతి రావణుఁడు జ,యంబు నేకొని వరుణాలయంబు వెడలి. 2

క. అతులనుతుల్ సలుపుచు దితి,సుతులు గొలువ నవల నరిగి సురుచిరవిభవో
న్నతుల సురథానిఁ బోలిన, సుతలము గని మెచ్చి సొచ్చి సొంపున నచటన్. 3

సీ. కలకంఠశుకశారికారవంబులచేత వలనొప్పునుద్యానవనులచేతఁ
బద్మకైరవచారుపరిఖాంబువులచేత భాసిల్లుకనకవప్రములచేత
మంజులోజ్జ్వలసాలభంజికావళిచేత రాణించుమణిగోపురములచేత
గారుడోపలబద్ధతోరణంబులచేత గనుపట్టువిపణిమార్గములచేత

తే. నవ్యమౌక్తికమయవితానములచేత, ధవళ మగుతుంగసౌధయూథంబుచేత
భవ్యశశికాంతసోపానపంక్తిచేతఁ, బొలుపుమీఱెడునొకదివ్యపురముఁ గాంచె. 4

తే. కాంచి యచ్చోటిబహుశిల్పకల్పనలకు, నద్భుతంబంది నగరబాహ్యమున నిలిచి
దనుజవిభుఁడీనివాస మెవ్వనిదొ వేగ, మరసి రమ్మని సేనాని నంపుటయును. 5

చ. అతఁడు మహాప్రసాద మని యత్తలివాకిలి సొచ్చి యచ్చటఁ
వెతకి మఱెవ్వరిఁ గనక వేఱొకవాకిటి కేఁగి నిర్జన
స్థితి నదియుఁ గనంబడినఁ జెచ్చెర నవ్వలికొన్ని వాకిళుల్
జతనము మీఱ దాఁటి చని సప్తమసంఖ్య వహించువాకిటన్. 6

మ. అరుణుఁ బోలినకాంతితో నవపయోదానీలగాత్రంబుతో
నరవిందంబులఁ గేరునేత్రములతో నాజానులంబోన్నతో
ద్ధురబాహాద్వయితోఁ గటీతటలసద్రుక్మాంబరస్ఫూర్తితో
నరుదై చూడ్కుల కొక్కదివ్యపురుషుం డచ్చోటఁ గాన్పించినన్. 7

ఉ. ఆసురమంత్రి సేకఁ జని యంతటిలో నతఁ డట్టహాసముఁ
జేసిన గాసిఁ జెంది వెఱచేఁ బరువెత్తి దశాస్యు డాసినఁ
ద్రాసముఁ బొంది వచ్చినవిధం బిది యేమి ప్రహస్త యన్నచో
నాసురవైరిశేఖరున కక్కడిచోద్యము వాఁడు దెల్పినన్. 8

ఉ. ఔర విచిత్రమైనది మహాపురుషుం డతఁ డెవ్వఁ డొక్కొక
న్నారఁగ నేను జూచెద నటంచు విమానము డిగ్గి నిల్వక
వ్వీరుఁడు ద్వారపట్కమతివేగమునఁ గ్రమియించి సప్తమ
ద్వారము సేరఁగాఁ జని ప్రధానుఁడు దెల్పినయట్ల యచ్చటన్. 9

సీ. కీలికీలారుణాభీలజిహ్వికవాని దంష్ట్రాకరాళవక్త్రంబువాని
బభ్రుబర్బరకేశపాశంబు గలవాని సముదీర్ణశంఖకర్ణములవానిఁ
గుప్పగా నిప్పుకలొ గురియుకన్నులవానిఁ జటులబింబారుణోష్ఠంబువాని
సంరక్తకర్కశశ్మశ్రుజాలమువాని మస్మణారుణోర్ధ్వరోమములవాని

తే. భూరిరోషాభిసూచకభ్రికుటివాని
నున్నతోన్నతఘనబాహాయుగళివాని
నుక్కుగద యూనుకొని నిలుచున్న వాని
నొక్కపురుషునిఁ జూచి దైత్యోత్తముండు. [వెఱచి

తే. చూచి యాదివ్యపురుషుండు సూచువేఁడి, చూపులకు జంకెనకుఁ జెంత సుడియ
వెఱఁగుపడి యట్టె నిలుచున్న వింశతిభుజుఁ, బలికె నమ్మేటి గంభీరభాషణముల. 11

చ. కదసము నేయ వచ్చి భయకంపితగాత్రుఁడ వై వితాకుఁ జే
సెద విది యేమి రాత్రిచరశేఖర ధీరులు ధీరవృత్తిఁ ద
ప్పుదురె బలీంద్రునిఁ దొడరి పోరఁగ వచ్చితొ నన్ను మార్కొనం
గఁ దలఁచి వచ్చితో సమరకాంక్షితశూరునిఁ దెల్పు నావుడున్. 12

క. తలఁగినధైర్యముఁ గ్రమ్మఱ, నిలుపుకొని దశాననుండు నిర్భయుఁ డగుచున్
బలిఁ దొడరంగ వచ్చితి నని, పలికిన నప్పురుషవరుఁడు పకపక నగుచున్. 13

సీ. త్రైలోక్యవర్ణితౌదార్యశౌర్యాదితోజ్జ్వలకీర్తి బలిదైత్యచక్రవర్తి
ఖలజనానీకనిగ్రహవిగ్రహోద్యోగ్రసమవర్తి బలిదైత్యచక్రవర్తి
యవలోకమాత్రనేత్రానందకరనిరంజనమూర్తి బలిదైత్యచక్రవర్తి
జగదీశ్వరార్పణేచ్ఛాప్రకల్పితయజ్ఞశతపూర్తి బలిదైత్యచక్రవర్తి

తే. స్వవశచక్ర పరిచ్ఛిన్న సకలశత్రు, చక్రవిసూర్తి బలిదైత్యచక్రవర్తి
యమ్మహాత్మునిఁ దొడర నీ కలవి యగునె, యైనఁ బో వలతేనిఁ బొ మ్మసురనాథ

రావణుఁడు బలిచక్రవర్తికడకుఁ బోఁగా నతఁడు వానికి విష్ణుప్రభావంబుఁ దెలుపుట

క. అని యవరోధము మానినఁ, జని యవరోధమున నసురచంద్రుఁ గనియెఁ
వినయాదికగుణసాంద్రుఁ, బనితవిభోగామరేంద్రు బలిదైత్యేంద్రున్. 15

చ. కనుఁగొని యట్టహాస మెసఁగఁ జని బాహువు లప్పళించి ని
ల్చిన దశకంఠునిఁ గని బలిత్రిదశారి పుల స్త్యవంశవ
ర్ధిన యిటు రమ్ము ర మ్మని కరమ్మునఁ జెంతకుఁ జేరఁ దీసి చ
య్యనఁ దొడమీఁద నుంచుకొని యాదరపూర్వము గాఁగ ని ట్లనున్. 16

ఉ. నేమమె నీకు బంధులకు శ్రేయమె పుత్త్రులకున్ శుభంబె నీ
వేమిటి కిందు వచ్చి తసురేశ్వర కోరినకార్య మంతయున్
బ్రేముడి నే నొనర్తు వినిపింపుము నాఁగఁ దదంకవర్తి యై
యామనుజాశియున్ బలికె నక్కడిమాట మఱుంగు వెట్టుచున్. 17

చ. హరి నినుఁ గట్టివేసె ననియందఱు దెల్పఁగ నాలకించి నే
హరి నెదిరించి నొంచి భువనైకవదాన్య హతాన్యసైన్యునిన్
స్థిరమతి బంధముక్తునిఁగఁ జేసెద నంచుఁ దలంచి వచ్చితిన్
హరి యిపు డేడ నుండు నన నల్లన నవ్వి బలీంద్రుఁ డి ట్లనున్. 18

క. కడపటివాకిట నీ విప్పుడు గని మాటాడినట్టిపురుషుఁడె విష్ణుం
డుడుగక యొకచో నుండియు, నడఁగక యెల్లెడలఁ దోఁచు నత, డసురేంద్రా.

మ. మును నారాయణుఁ డేడ నుండు ననిమాముత్తాత యాత్మీయపు
త్రుని వేథింపఁగ నాతఁ డెల్లయెడలందున్ బూర్ణుఁడై యుండు నం
చన నాతీరున నుండఁ గోరినఁ దదీయాస్థానగ స్తంభసీ
మ నృసింహాకృతి నుద్భవించి విమతున్ మర్దింపఁడే రావణా. 20

మ. విను మవ్విష్ణునిచేతఁ గాదె శుకుఁడున్ వృత్రుండు సంహ్లాదుఁడున్
దనువున్ శుంభనిశుంభశంఖముచుకుందవ్యోమధూమామళా
ర్జునవైరోచనకాలనేమికనకాక్షుల్ గూలుటల్ కాలకే
యనిఘాటుల్ మధుకైటభాదికులు ను గ్గౌటల్ సురారీశ్వరా. 21

క. మనవంటిదైత్య లెందఱు, వనజాక్షునితోడ నిటుల వైరము గావిం
చిన వా రవ్విభుచే నొ,చ్చినవారును బలియుఁ దొడరి చెడ మన కేలా. 22

తే. న న్నొకనిశౌరి బంధించినాఁ డటుంచు, నెంచెదవు గాని తెలియలే వెల్లజనులఁ
జటులసంసారమోహాపాశమునఁ గట్టి, ప్రాభవంబున వెలయుటఁ బంక్తివదన. 23

సీ. చెలఁగి ప్రపంచంబు సృజియించు నొకవేళ నొకవేళ సృజియింప కూరకుండు
విభుఁడు దా నై ప్రోచు విశ్వంబు నొకవేళ నొకవేళ సాక్షి యై యూరకుండు
నామరూపములతో నటియించు నొకవేళ నొకవేళ నని మాని యూరకుండు
దుష్టరాక్షసశిక్ష దొరకొను నొకవేళ నొకవేళ సుబుద్ధి నూరకుండు

తే. నెటుల తోఁచిన స్వేచ్ఛతో నటుల యుండు
నెఱిఁగి భజియించువారల నెఱిఁగి యుండు
నమ్మహాత్ముఁడు గట్టినయట్టికట్టు
లన్న విడిపింప నీకు నా కలవి యగునె. 24

చ. అని బలి దెల్పఁ బంక్తిముఖుఁ డౌర భయంకరమృత్యయుక్తుఁ డై
ఘనతరకాలదండమును గైకొనివచ్చుకృతాంతునంతవీ
రుని నొగిలించి వెండిమల రుద్రునితోఁ బెకలించి మించునఁ
జెనకఁ గలండె విష్ణుఁడు వచింపు మతం డెటువంటివాఁ డనన్. 25

మ. బలిదై త్యేంద్రుఁడు గ్రమ్మఱఁ బలికె నోపాలస్త్య వేఁకాంతవే
త్తలకుఁ గానఁబడం డనాదిలయుఁ డేతద్విశ్వసృష్టిస్థితి
ప్రళయాపాదకుఁ డవ్విభుం డతఁడె పో బ్రహ్మాదిరూపంబులఁ
వెలయుఁ దన్మహిమంబు లిట్టి వని వర్ణింపఁ సమర్థుండనే. 26

సీ. యాగంబు యజ్ఞయు యాగైకఫలము నహూ్యగార్హ్యమంత్రంబు లతఁడెసుమ్ము
దానంబు దాతయు దానసాధనము లద్దానార్హ్యకాలం బతండె సుమ్ము
యోగంబు యోగియు యోగోపదేష్ట యోగానందమహిమంబు లతఁడె సుమ్ము
థ్యానంబుథ్యాతయుథ్యాననైశ్చల్య మాథ్యానార్హ్యమూ ర్తియు నతఁడె సుమ్ము

తే. తన్ను వినఁ దన్నుఁ జేరొక్కన్నఁ దను నెఱిఁగిన
వారియఘములు గడతేర్చి వాంఛితములఁ
గరుణ నొనగూర్చు బంధమోక్షముల కతఁడె
కర్త సుమ్మని బలిదైత్యభర్త యనిన. 27

క. వైరోచనుమాటలు నెవిఁ, దూఱక యరుదెంచి మున్ను తోఁచినయలదా
వారికు నచ్చోఁ గానక, యాకా హరి యోడిపోయె నని గర్వమునన్. 28

ఆ. అట్టహాసంబు సేయుచు నచట నిలక
పర్వతగుహాంతరము లెడఁబాసి వచ్చు
కేసరివిధాన నవలివాకిళ్లు గడచి
పుష్పకం బెక్కి దైతేయపుంగవుండు. 29

మ. బలి నిర్జించితి విష్ణుఁడుఁ వెఱచె మద్బాహాబలస్ఫూర్తికిఁ
బలియుఁ గన్గొన మిాస్థలంబున నిఁక బద్దాప్తపద్ధారులఁ
గెలువఁ బోవలె నేగుదెం డనుచు మంత్రిశ్రేణితోఁ బల్కుచుఁ
బలుమాఱుఁ దను వారు ప్రస్తుతు లొనర్పఁ సంతసం బొందుచున్. 30

వ. చని యుదగ్దిశాభిముఖుండై యద్దశముఖుండు హిమవద్గంధమాదనకైలాసాది
పర్వతంబు లతిక్రమించి యవ్వల.

రావణుఁడు బంగరుకొండ కేఁగుట

సీ. వీచోపుగుమివీచువిధమున నునువెల్ల జల్లుల మెకములు సఱులఁ దిరుగఁ
బావడ లిడునట్లు పతులచెమ్మటఁ బయ్యెదలమాన్పుసతులు నెత్తముల మెలఁగ
దీపికావళి మించుతెఱఁగున జ్యోతిర్లతావితానము లుపత్యకల వెలుఁగఁ
జూపఁ జెంగట నిల్పుసొబగున హారులును గరులును బాదాంతికముల నొలయ

తే. భవ్యమందాకినీక్షౌమపటము గట్టి, గైరికద్యుతికుంకుమగంధ మలఁది

వేడ్క-గంధర్వగానముల్ వించు మించు, కాంచనావనిభృన్మౌళిఁ గాంచె నతఁడు.

తే. కాంచి రజతాద్రిఁ బెఱికినకరణిఁ దన్నుఁ
బెఱుక వలదని గిరి కాన్కఁ బెట్టె నీకుఁ
దటచరత్కుంభికరపత్ర్రత్నపాళిఁ
గొను మనుచు మంత్రి యన నవ్వికొనుచు నచట. 33

శా. ఆనాఁ డెల్ల వసించి తద్గిరివినోదారామలీలావిలో
కానందామృతవార్ధిమగ్నుఁ డయి దైత్యస్వామి కల్యంబునఁ
స్నానాదిక్రియ లాచరించి మణిచంచత్పుష్పకం బెక్కి చా
యానీరేజదళీకణాధిపజిగీషాయత్తుఁ డై యయ్యెడన్. 34

రావణుఁడు సూర్యునిమీఁదికి యుద్ధమునకై పోవుట

మ. అమరక్రూథరతుంగశృంగగతదివ్యధ్వంబునఁ వారివా
హామరుద్భూతనివాసముల్ గడిచి సాధ్యస్థానగంధర్వలో
కములుఁ సిద్ధపదంబు మున్నగునెడల్ గన్గొంచుఁ దల్లోకులఁ
సమరక్రీడకుఁ బిల్చుచుఁ వెఱతు మన్నఁ వారి మన్నించుచున్. 35

మ. దనుజగ్రామణి భీతి లే కిటుల యుద్యద్వేగి యై లక్షయో
జనముల్ వోయి ప్రభాకరార్చకులకుఁ ఛాయాధినాథావలో
కనదీక్షోధ్యల కర్ఘ్యమానతులకుఁ గాలోచితార్ఘ్యంబువ
ర్జనసంసక్తులకుఁ నివాస మగుభాస్వల్లోకముఁ గన్గొనెన్. 36

వ. కనుంగొని నిరవధికాలోకదురవలోకం బగునాలోకలోచనులోకంబు దఱియఁ
జొచ్చి యచ్చట. 37

సీ. అరుణచోదితఫణాధరబంధబంధురచ్ఛందోమయాశ్వహేషలు సెలంగఁ
గనకదండోద్దండకరదండమాతర ప్రముఖసాహోనినాదము లెసంగ
వాలఖిల్యాదికప్రతిముఖ్యపరితబుగ్యజుషోక్తసారమంత్రార్భటి దగఁ
జామరగ్రాహిణీఛాయాసఖీమణీకరమణీకంకణక్వాణ మడర

తే. నేకచక్రరథారూఢుఁ డై కిరీట
హారకుండలకటకకేయూరముద్రి
కాద్యభూషణఘృణులతో నమరునుగ్ర
భానుఁ గనుఁగొని పౌలస్త్యసూనుఁ డపుడు. 38

శా. ఆరక్తాంబరగంధమాల్యములతో నత్యుష్ణతేజంబుతో
హైరణ్యాంగముచేల్వుతో యుగపదూర్ధ్వాధోఖిలాశాస్ఫుర
ద్ఘోరస్ఫారసహస్రభానువులతోఁ దోతెంచునబ్భానునిఁ
ధీరత్వంబున నింత నైకొనక పంక్తిగ్రీవుఁ డుగ్రాకృతిన్. 39

మ. తనసేనాపతిమోముఁ గన్గొని ప్రహస్తా నీవు శీఘ్రంబె యీ

యనఁ జేరఁ జని పంక్తికంఠుఁ డని సేయఁ వచ్చెఁ బోరాడ ర
మ్మనుచుఁ బిల్వ్యాము భీతిఁ జెందిన 'జితో ఒహం నూన' మిత్యుక్తి యై
నను వాక్రువ్వఁగఁ జేసి రమ్మనిన యన్నా కారివాక్పద్ధతిన్. 40

చ. అతఁడును బేర్చి చండకిరణావళివేఁడిమి కోర్చి పద్మినీ
పతినికటంబు సేరునెడఁ బార్శ్వగు లడ్డము సొచ్చి యేల వ
చ్చితి విట కన్న రావణుడు సెప్పినవాక్యము లెల్లఁ జెప్పి మీ
పతి నీక మాపతిఁ దొడరఁ బంపుఁడు నా విని వారు సెచ్చెరన్. 41

చ. తపనునిఁ జేరి మ్రొక్కి యవతాస త్రయీమయదివ్యమూర్తి శౌ
ర్యపరుఁడు రావణుండు సమరం బొనరింపఁగ వచ్చినాఁడు తో
రపుభుజశక్తి యొప్పుసమరంబె యొనర్చెదవో యి దేల యం
చిపుడు 'జితోఒస్మి' యంచు వచియించెదవో యిది యేమి నావుడున్. 42

ఉ. ఆహరిదశ్వఁ డిట్లను దశాస్యునితో మన కేటి పోరు మం
దేహనిశాటులఁ దొడరి నిత్యముఁ బోరెడిపోరు సాలదే
యూహ లిఁ కేల యిప్పటికి నోడితి మన్నను దప్పు గాదు పొం
డాహవకేళి నోడె రవి యం చనుఁ డాయనతోడ నావుడున్. 43

తే. వారిలో దండుఁ డనువాఁడు వచ్చి పంక్తి
కంఠుఁ గని యయ్య నిను డాసి కయ్య మాయఁ
జాల కోడితి నన్నాఁడు చండభానుఁ
డిచట నందఱి గెల్చితి వేఁగు మనిన. 44

శా. ఆడై తేయకులేశ్వరుం డపుడు బాహాస్ఫాలనధ్వాన మ
య్యాదితాశ్యానుచరాళి గుండియలు వ్రయ్యఁ జేయఁ గాలాభ్రమో
నా దిక్కుల్ వగులంగ నార్చుచుఁ బ్రథానశ్రేణి యాత్మప్రతా
పాదుల్ వేర్కొని యెంచఁ బుష్పకవిమానారూఢుఁ డై యవ్వలన్. 45

క. తుహినాంశుని గెల్చెద ననిఁ, మిహిరోపరిలోకములు క్రమించి రయమునఁ
బహు యోజనములపొడ వగు, మిహిమలతుదఁ జేరి విశ్రమించినయంతన్. 46

క. అచటికి వీనామానిస, హచరుం డగుపర్వతాఖ్యఁ డరుదెంచిన రా
త్రిచరేంద్రుఁ డుపచరించి స, ముచితస్థితి మాట లాడుచుండెడివేళన్. 47

{ తపస్సు మొదలగు పుణ్యకర్మములచే భోగంబు లనుభవించువారిని
రావణుఁడు పర్వతువలనఁ దెలిసికొనుట }

సీ. తిలకంబు దిద్దుముద్దులగుమ్మ యద్దంపు నిద్దంపుఁ జెక్కులనీడఁ గనుచు
నలరుదండలఁ జుట్టు చెలి లేనగవుఁ జూచి యీవింతపూదండ యేడ దనుచుఁ
గలపంబుపూయుతో యల్లిమేనికమ్మవాసనలుపై ఁబొలయమూర్కొనియలరుచుఁ
గపురంపువిడె మిచ్చుకలికిముచ్చట విన వేడ్క యై మాటాడ వేఁడుకొనుచు
తే. నింద్రభోగంబు పరిపూర్ణ చంద్రకాంతి, వెలయ బంగారుఁదేరెక్కి వేలసంఖ్య

లచ్చరలుగొల్వఁదనమ్రొ్రలనరుగు నొక్క,దివ్యపురుషునిఁజూచె దై తేయవిభుఁడు.
తే. చూచి తనులెక్క సేయక సొగసు మీఱ
పొలఁతులనుగూడి పోవునిప్పురుషుఁ డెవ్వఁ
డమరమునిచంద్ర వివరింపు మనిన దనుజ
పట్టభద్రున కనియె నప్పర్వతుండు. 49

సీ. ఒకనాఁడు జలపాన మొనరించి బహుకాల ముపవసించిన మేటితపసి యితఁడు
దళ మొకించుక మెక్కి తలఁకక పెక్కేండ్లు జపము సేసినకీమాళాలి యితఁడు
దిగువ రాలినపండ్లు దిని యనేకాబ్దముల్ ధ్యానంబు సేసినధన్యుఁ డీతఁ
డనిలభక్షణ సేసి యమితవత్సరము లుగ్రసమాధిఁ బూనినఘనుఁ డితండు
తే. దనుజవర యీతఁ డమృతంబు ద్రావి కల్ప
పృథులములనీడ నీవేల్పువెలఁదిమంది
యధరములు నొక్కికొనుచుఁ జిరాయు వంది
వెలయఁ బోయెడు నితనిపై నలుగ వలదు. 50

మ. అని యవ్హాని గణింపఁగా వినుచు నున్నంత మణిస్యందనం
బునఁ జండాంశుసమప్రచండరుచి వేల్పుంగొమ్మలుఁ గొల్వఁగా
జనువేఁ జొక్కినిఁ జూచి యెవ్వఁ డితఁ డో సన్హోని నా సంగరో
ర్వని స్వామిప్రియకాంక్షిఁ గూలినమహావీరుండు దైత్యాగ్రణీ. 51

వ. అని కొండపేరిపాఱుండు నుడివిన నూ కొనుచు నయ్యసురమండలాఖండలుండు
వెండియు నిజాగ్రభాగంబున. 52

సీ. ఉభయభాగంబులయం దుండి కొమ్మలు వీచువెలిచామరములు వెన్నెలలు గాయఁ
బద్మరాగవిమానభాసమానద్యుతుల్ కపటసంధ్యారాగకాంతి నింప
వీణెలు వాయించువెలఁదులు గాంధర్వకలనఁ జట్టుల నెల్లఁ గరఁగఁజేయ
హైమకుండలకిరీటాదిభూషణరుచుల్ నింగికి బంగారునీరు వోయఁ
తే. దనువుదాల్చినమరునిచందమున నంద
మొంది యుడువీథిఁ జనుచున్నయొక్కపురుషుఁ
గాంచి వీఁ డెవ్వఁ డనఁ బాత్రకనకదాత
యితఁ డని తపస్వి దెలుప దైత్యేశ్వరుండు. 53

క. ఆఋషిఁ గని యతిశేఖర, వీరులలో నెవ్వఁ డైన విసువక నాతోఁ
బోరాడఁగఁ గలవారు గ,లారె తెలుపు మనఁగ నతఁడు లలితోక్తి ననున్. 54

ఉ. ఆయతధర్మకర్మజనితాంచితసౌఖ్యరసానుభూతికై
పోయెదువారు వీ రసురపుంగవ వీరల డాసి కయ్యముల్
సేయఁగ రాదు వీరు నని సేయఁగ రారు కృతార్థు లౌట నీ
కీయెడఁ బోరఁగా వలసెనేని గణించెద నొక్కశూరునిన్. 55

మ. అతఁ డెవ్వాఁ డని యంటివే విను మయోధ్యాపట్టణాధ్యాసి యై
చతురంభోధిపరీతభూభరణదీక్షాదక్షబాహాబలో
న్నతి మించుఁ యువనాశ్వనందనుఁడు మాంధాత్రకీతీశుండు నీ
ప్రతి యీవీరుఁడు నిక్క మిప్పటినరేంద్రశ్రేణిలో రావణా. 56

క. నా విని రావణుఁ డౌనౌ, నీ వెఱిఁగించినటు లంద యెంచెద రతనిఁ
దేవర్షీశ్వర యిపు డ,బ్భూవరుఁ డెం దుండు నిపుడ పోయెద ననినన్. 57

దశగ్రీవుండు మాంధాతతోఁ బోరి సంధిసేయుట

మ. అజభూమిత్రుఁడు వల్కఁ నీవు సన నేలా రాక్షసాధీశ ది
గ్విజయారంభముఁ బూని నేఁ డిదె యుదగ్రేశంబుమీఁదఁ బహు
ధ్వజినీసంగతి నేఁగుదెంచు క్షణమాత్రం బోర్చినఁ దద్ధరా
భుజుతో నీకు రణంబు గల్గు నన నుప్పొంగెఁ దశగ్రీవుఁడున్. 58

ఉ. అంతట గొంతసేపటికి నచ్చటికిఁ వినవచ్చె థారుణీ
కాంతురథాంతరస్ఫురితకాంచననిర్మితఘంటికాధ్వనుల్
స్వాంతమరుజ్జవప్రథితసైంధవమేదురకింకిణీధ్వనుల్
దంతిఘటాపరిప్రకటితధ్వజచిత్రపటీపటుధ్వనుల్. 59

క. ఆరవములు విని దశముఖుఁ, డీరసమున నట్టె లేచి యిదె చనుదెంచెఁ
ధీరుం డగుయువనాశ్వకు,మారుం డని వడి నెదిర్చె మంత్రులతోడన్. 60

చ. ఎదురుగఁ బోయి పంక్తిముఖుఁ డింపును సొంపును దెంపుఁ బెంపుఁ జ
క్కఁదనము రాజసంబు భుజగర్వము గల్గినయాన్నృపాలునిఁ
గదిసి నరేంద్ర నేను దశకంఠుఁడ సంగరకాంక్షి వచ్చితిఁ
బెదరక నన్ను మార్కొనుము భీతుఁడ వైనఁ దొలంగు నావుడున్. 61

సీ. నిడుదకన్నులక్రేవ నడరుకెంజిగి కర్ణసాంకవమతముతో సంధి సేయఁ [మెనయఁ
గనుబొమల్ ముడి నొందుకంపె ముందుగఁ గరంబున నున్నచాపంబు గొనయ
బెనుగాడ్పు సోఁకఁ గంపించుకెంజిగురు నాబెట్టుహుంక్రియ లాని పెదవి యదర
రమణీయరత్నహారచ్ఛలంబున మనగిప్రకటరోషజ్వాల బయలు పడఁగఁ

తే. జూఱుకుచుఱుకున దశకంఠుఁ జూచి యీర
యోరి పౌలస్త్య నాతోడనారణంబు
సేయ వచ్చితి మంచి దేమాయె నెదుటఁ
జక్కఁగా నిల్వరా యంచు జనవిభుండు. 62

క. పిడుగులకుఁ దోడు వోయిన, కడిఁదిశరము లసురఁ బొమ్ము గాడఁగ నేయన్
జడియక యీయయుధములకా, పడె నిపుడీచినుకు లనుచుఁ బంక్తిముఖుండున్. 63

మ. పదికోదండము లొక్కసారి గొని దర్పం బొప్ప మాంధాతపైఁ
బ్రదరాసారము నింపఁ దద్విశిఖవర్షంబుఁ నివారించి తఁ

గదియఁ వచ్చునిశాటమంత్రిమణులఁ గారించి భూభర్త బె
ట్టిదపుందూపుల నొంప నంతకునిమాడ్కిఁ రావణుం డుగ్రుఁ డై. 64

మ. తనబల్జోదుల నెల్ల నొక్కట నయోధ్యానాథు రోధింపఁ బం
చిన వా రందఱుఁ జుట్టుముట్టుకొని యాఁ జేపించి కోపించి మిం
చి నిశాతాస్త్రపరంపరల్ గురిసినఁ సింగంబు మాతంగభం
జనముఁ జేయఁ గడంగినట్టు నృపుఁ డుత్సాహంబు రెట్టింపఁగన్. 65

సీ. శుకునిఁ బండ్రెండుసాయకముల నొప్పించి సారణు నేడింట జడియ నేసి
ధూమ్రాక్షు నెనిమిదితూఁపుల నొగిలించి మారీచునిఁ బదింట మద మడంచి
జంబుమాలిని మూఁడుశరముల బడలించి యూపాక్షు నాల్గింట నుదుటుమాన్చి
త్రిశిరునిఁ బదియేను తీవ్రాస్త్రముల నొంచి దుర్ముఖు నైదింటఁ దూల నేసి

తే. వెండియుఁ బ్రహస్తముఖుల నుద్దండచండ
కాండముల భండనము సేయ కుండఁ దటిమి
తరమె ననుఁ గెల్వ నీ కని దశముఖాసు
రాగ్రగణ్యుని మాంధాత యపుడు పొదివి. 66

ఉ. క్రౌంచవిభేదశాలి యగుస్కందునిచందముఁ జెంది ముండె న
క్తంచరరాజుపేరురము గాడఁగ ముద్గర మెత్తి వ్రేసి నొ
ప్పించిన సొమ్మసిల్లి ధృతిపెంపునఁ దెప్పిఱి వాఁడు రాజ ని
న్నంచెద నేఁడు దండికడ కం చతిరోషకషాయితాక్షుఁ డై. 67

ఉ. అక్కనకాద్రి బిట్టదర నంటి యదల్చి యెదిర్చి యవ్విభుం
డెక్కినతేరు సెక్కలుగ నేసి హయంబులఁ ద్రుంచి సారథిఁ
దక్కక నొంచి కేతనము ధారుణిఁ గూల్చిన నాగ్రహించివే
ఱొక్కరథంబుపై రవికులోత్తముఁ డెక్కి లయాంతకాకృతిన్. 68

చ. పటుతరఘుంటికాక్వాణనబంధుర మామహనీయశక్తి యొ
క్కటి గొని పంక్తికంఠ తుదిఁ గంటివి పొమ్మని యేసి యార్చినఁ
దటుకునఁ గేలిశూలమున దాని నడంచి దశాననుండు భూ
కుటు లెసఁగఁ నృపాలుపయిఁ గుంతము లిర్వది వూన్చి వైచినన్. 69

మ. అవి ఖండించి యఖండకాండములు చండాంశుప్రభోచ్చండముల్
యువనాశ్వప్రియసూనుఁ డేయ దనుజవ్యూహంబు భేదిల్లె నం
త వివస్వత్సుతదత్తదివ్యశర మాపై తేశ్వరుం డేసినఁ
వివశుం డయ్యె నరేశ్వరుండు దివిజుల్ విభ్రాంతిఁ జింతింపఁగన్. 70

వ. తదనంతరంబున. 71

చ నిమిషములోపలఁ దెలిసి నీరజబంధుకులాగ్రగణ్యుఁ డ
య్యమరవిరోధిమీఁద జలదాశుగ మేసిన వాఁడు మారుతా

స్త్రమున నడంచె భూపతి కృశానుశరం బరివోసి వైచినన్
విమతుఁడు రౌద్రబాణమున నిల్పెఁ దదీయశిఖాపరంపరల్. 72

శా.మాంధాతృక్షితినాథుఁడుఁ గెరలి భీమస్ఫూర్తి బ్రహ్మాస్త్రమున్
సంధించెఁ దనవింట రాక్షసభటుల్ సంత్రాసమున్ జెంద గ
ర్వాంధుం డద్దివిజారి పాశుపత మేయఁ బూనె నయ్యుగ్మలిన్
గంధిశ్రేణి గలంగెఁ గ్రుంగెఁ ధర యాకంపించె స్వర్ణాద్రియున్. 73

శా.ఆయుత్పాత మెఱింగి యాడకుఁ బులస్త్యబ్రహ్మ వేంచేసి యే
లా యీయాయుద్ధము దీన లోకముల కెల్లన్ భీతి వాటిల్లె మీ
రాయుష్మంతుల రై చెలంగఁ గల రుగ్రాస్త్రోపసంహారముల్
సేయుం డన్నఁ దదాజ్ఞఁ జేసి రటులే చిత్తంబు లుప్పొంగఁగన్. 74

దశవదనుండు చంద్రునిమోఁదికి దండెత్తి పోవుట

క. మునిపతి లోకహితంబుగ, మునుకొని తమ కిటుల సఖ్యముఁ జేసి చనన్
జననాయకుఁడు యథేచ్ఛన్, జనియె దశాస్యుండును జనియెఁ చంద్రునిమోఁదన్

వ. ఈచందంబున దశకంధరుండు మాంధాతృవసుంధరావరునితో సంధి గావించి సౌగంధికబంధుమదనిర్దళనోత్సాహంబు వహించి మహనీయ పుష్పకారూఢుండయి యమ్మహాగిరివరోపరిభాగంబున కుద్గమించి యవల విడంబితాడంబరంబునన్ బోయి పోయి పదివేల యోజనంబులపొడవునన్ బ్రథమభూమిక యనన్ దగి యగణితాధర చరణారుణ ప్రభాపహసితాభినవహంసమండలం బగుహంసమండలములోఁ జని మరుత్పథంబు గడచి యవతల నంతదూరంబు నడిచి పుష్కలజలావిష్కృతపుష్కలావర్తకాది బహువిధజలధర ప్రకాండంబు లకు నుండ నిర వగు రెండవమండలంబు నతిక్రమించి యవక్రవిక్రమాసాధ్యులగుసిద్ధచారణసాధ్యులకు వీడుప ట్టగుమూఁడవచోటు దాఁటి యమ్మీఁదట నవనాయకధీరతోదగ్రవినాయక భూతప్రేతపిశాచ నిశాచరగోచరం బగునాలవ కక్ష్యాంతరంబు దరలి తరళీకృతవిసృతపాథోనికరశీకరంబుల నధోగతవలాహకగర్భంబులు నించుచు నుదంచితామరతరంగిణీ తుంగతరంగరంగత్కమల కుముదాపహృతులన్ బొలుపు మీఱుగుముదాదినేదండకాండంబుల విలాసంబులకు సదేశం బగుపంచమప్రదేశంబు వాసి వాసవాసిధారానివారణోదార దారుణ కఠోరగరుజ్జాతసంచలన సముజ్జాతవాతావధూత సకలగ్రహమండలుం డగునండజమండలాఖండలునకు బిడారగునాఅవతావున వెడలి కడలిన్ బోలినగంభీరత్వంబు ధరించి నిత్యసత్యసంపదలన్ బెంపు సని నిర్దోషలిల గ్రాలుజమదగ్ని ప్రముఖమునిరత్నంబులకు నిదానం బగుసప్తమస్థానంబునన్ బయలునేఁతి యవారితమందారకోరకామందమందాకినీసరిజ్జలబిందుబృందంబున జెలువంది చలువల కెల్ల నెల్ల యగునెనిమిదవనెల వొరసికొని తదూర్ధ్వమార్గంబున బడలువడక దశసహస్ర యోజనంబు లరిగి యవ్వల నయుతయోజ

నాయతం బగుసుధాకరలోకంబు విలోకించి తన్మధ్యభాగంబున. 76

సీ. తనమనోహరమూ ర్తి ధరణిఁ జక్కని వారి కుపమేయపాత్రమై యొప్పు మిగులఁ
దనయంచితకళాభ్యుదయ మాశ్రయించిన విబుధుల కుత్కంత వెలయఁజేయఁ
దనవిలాసములు చెంతల నున్న రోహిణీప్రముఖకాంతల వింతబాళి ముంపఁ
దనచంద్రికామహ త్త్వంబు బ్రహ్మాండకరండంబునకు గప్పురంబు గాఁగఁ

తే. దనరుహిమధాము సౌజన్యధాము సోముఁ, జేరఁ బోయినయంతట శిశిరకిరణ
పాళి పైపైనయెలసినఁ బంక్తిముఖుని, మంతురుల మేనులెల్లఁ గంపంబు నొందె. 77

క. చలిఁ జనఁ గాక వడంకుచు, నలజడిఁ బడి మంత్రులెల్ల నయ్యా యిచటఁ
నిల లేము దొలఁగి చనుటకు, సెలవీ వలె ననుడు దనుజశేఖరుఁ డలుకన్. 78

శా. ఆహా తావకదేహముల్ వడఁకఁ జేయఁ జొచ్చె నీమూర్ఖుఁ డీ
నీహారాంశుఁడు దాళుఁ డించు కని యాగ్నేయాస్త్రరౌద్రాస్త్రసం
దోహంబుల్ శశిమీఁద నించుటకు నుద్యోగించినఁ బౌత్రభూ
బాహాశౌర్య మెఱింగి వచ్చె నటకుఁ బద్మాసనుం డయ్యెడన్. 79

చతురాననుండు చంద్రునిపై దండెత్తిన రావణుని వారించుట

తే. వచ్చి యిది యేమి వత్స భవత్సమగ్ర, బాహువిక్రమ మీసితభానుమీఁదఁ
జెల్లునే చూప నీతఁడు చల్లనిదొర, వీవ వల దగ్ని బాణముల్ విడువు మలుక. 80

మ. అని వారించి విధాత వెండియును వత్సా నీమహాసాహసం
బున కే మెచ్చితి మంత్ర మొక్కటి దయాపూర్వంబుగా నిచ్చెదఁ
గొను మమ్మంత్రజపంబు సాంగ మయినఁ ఘోరాహవక్రీడ ని
న్నెనయుఁ గెల్పది విఘ్నమైన నశుభం బేతెంచు శీఘ్రంబునన్. 81

మ. అది మృత్యుంజయ మాపదల్ వొడమి త్రోయఁ రానివేళఁ జపిం
చఁ దగుఁ నీ కని శక్తికీలకబుషిచ్ఛందోధ్రువంబులుఁ
దుది హోమంబును దర్పణంబు విధియుఁ దోడ్తో నెఱింగించి పూ
ర్ణదయఁ మంత్ర మొసంగి వెండియును గీర్వాణమాధవుం డిట్లనున్. 82

తే. అసురవల్లభ ప్రాణాత్యయంబునందు
నీశివాష్టోత్తరశతాఖ్య మేకతమున
నేజనుఁ డవిఘ్నముగ జపియించు వాని
కొదవు విజయంబు హాని యఁ గొదవ యైన. 83

సీ. దేవదేవుఁడు మహాదేవుఁ డీశుఁడు భూపభావనుఁ డభవుఁడు భవుఁడు శివుఁడు
భుజగభూషణుఁడు శంభుఁడు నీలలోహితుఁ డఱుఁడు జఱుఁడు వైయాఘ్రిచర్మ
ధరుఁడు జగత్కర్త హరుఁడు లలాటాక్షుఁ డంతకాంతకుఁడు యుగాంతకరుఁడు
పశుపతి శూలి కపాలి కాలగ్రీవుఁ డుగ్రుండు భీముఁ డాద్యుఁడు గిరీశుఁ

తే. డతులుఁ డవ్యయుఁ డకలంకుఁ డప్టమూర్తి

యచ్యుతుఁ డనాదిలయుఁడు బ్రహ్మణ్యుఁ డచలుఁ
డష్టిహోరుఁడు హరిసఖు డభ్రకేశుఁ
డాశ్రితులఁ బ్రోచు నని చెప్పి యజుఁడు సనిన. 84

మ. శశి నిర్జించితి నంచు నన్నెలవునఁ జాటింపఁగాఁ బుచ్చి నల్
దిశలున్ ఘూర్ణిలఁ జేయుతూర్యములతో దేవాచలాధిత్యకా
విశదేందూపలభూమికిఁ దిగి కదుఁ విభ్రాంతితో నచ్చటఁ
దశకంఠుండు వసించె నంబరసరిద్వ్యాతంబు పై జాఱఁగన్. 85

వ. ఇవ్విధంబున నాఁటిరేయి యెల్ల నచ్చోట విశ్రమించి మఱునాఁ డరుణోద
యంబునఁ గాలోచితకృత్యంబులు నిర్వర్తించి 86

క. అలరుచు లంకకు నిఁకఁ బో,వలయు నని యమాత్యభృత్యవర్గము వినఁగాఁ
బలికి నలుగడల విడిసిన, బలములఁ దివియించి దైత్యపతి పయనం బై. 87

చ. మణిమయదివ్యపుష్పకవిమానరుచుల్ దివి నిండ సైనికా
గ్రణు లిరువంకలఁ భటపరంపరతో నడువఁ శుకుండు సా
రణుఁడు ననేకభంగులను బ్రస్తుతి సేయఁగఁ బోవుచుండి రా
వణుఁ డొకఁడున్ విహార మొదవఁ దనవారలఁ జూచి యి ట్లనున్. 88

మ. ఎలప్రాయంబును జెల్వమున్ జతురతల్ హేలావిశేషంబులున్
గలకన్యామణు లెవ్వరొక్కొ బలిమిన్ గాంక్షానుకూలంబుగాఁ
బలుమంచిన్ జెఱఁ దెత్తు నా విని మహాపార్శ్వప్రహస్తాదిమూ
ర్ఖులు మోములో వికసిల్ల ని ట్లనిరి రక్షోనాథుఁ డిం పొందఁగన్. 89

సీ. ముదిమి యెన్నఁడు లేనికొదమ ప్రాయపుఁజెల్వునేర్పులు వేల్పుఁగన్నియల కమరు
సొలపులబెళుకుఁజూపులతళుకుఁ జెక్కులొయ్యారములు మనుజకన్యకల కమరు
నిడువాలుజడలు పెందొడ లంచనడలు నెన్నడుములు నాగకన్యకల కమరు
బాటలమేలిమి మాటలతియ్యఁదనంబు గంధర్వకన్యకల కమరుఁ [వగల

తే. మఱియుఁ దక్కినజాతులమందయాన, లొఱపులు వహించియుందు రొక్కొక్క-
వీరిలో మెచ్చు వచ్చినవారిఁ బట్టి, తే వలయు నన్న నిందఱఁ దెత్తు ననుచు. 90

మహాస్రగ్ధర. కరుణాలేశంబు ధర్మక్రమము కలుషశంకాకలంకంబు లాత్మ
జ్ఞుర నీ కమ్మూర్ఖు డేవాసురనరవరచక్షుశ్శ్రవస్సాధ్యవిద్యా
ధరసిద్ధాదిత్యరక్షోదనుజగరుడగంధర్వయక్షాదికాంతగ
పురకాంతాశ్రేణి బల్మి బొదివి బెదరి వాపోవఁగాఁ బట్టి తెచ్చెన్. 91

స్రగ్ధర. చొచ్చుక గేహాంతరంబుల్ సుడిసినమగలక జుట్టులక బిట్టు పొట్టల్
వ్రచ్చుక శాతాసిధారక వనితలతల లవ్వగ్రుఁ డై పట్టి యీడ్చుక
దెచ్చుక యానంబుఁ జేరక దెస చెడి తను నిందించినక బీరముల్ వా
క్రుచ్చుక సైరించి నన్నుక గొలువుఁ డెటకుఁ బోఁగూడు మీకంచు నవ్వున్. 92

సీ. సీమంతమాత్తికశ్రేణి జల్లన రాల దట్టించి మందలల్ వట్టి యాడ్చి
వలుదచన్నులహారవల్లికల్ దెగివోవ బయ్యెదల్ బలిమిమ్మె బట్టి తివిచి
కమ్మక్రొవ్వారిసరుల్ గాసి గ్రై యసియాడ బలుకీలుగొప్పులఁ బట్టి యాడ్చి
కడియమల్ గాజు లుంగరములు బి ట్టూడఁ బల్లవహస్తములల్ వట్టి తిగిచి

తే. మాలమాలల నొదిగిన క్రొక్కి వేడు,కొనిన మాయన్న కావవే యనినవృద్ధ
జనులమాటుల కేగిన సకియ లెంత, పారలి యేడ్చినఁ బోనీక చెఱలు వట్టె. 93

వ. మఱియు నగ్గుణహీనుండు గుఱి మేర యెఱుంగక తల్లిదండ్రులమఱుంగున
నున్న మెఱుంగుఁబోడుల నత్తమామలక్రింద నున్నయుత్తమాంగనల మగల
తోఁ గలిసి కాఁపురంబులు సేయుమహాపురంధ్రిలఁ బురోపవనంబులఁ దోడి
చేడియలతోడఁ గూడి క్రీడించుకాంచనాంగుల జలకేళిఁ దేలుబాలికల
ద్యూతాదివినోదక్రియలఁ జిక్కిన చక్కెరబొమ్మలఁ బెక్కువగల నలంకరించు
కొనుచంచలాక్షుల విమానంబు లెక్కి హరిపదమధ్యంబున విహరించుహరి
మధ్యల గిరికందరంబులయందు వేడుకలఁ జెందుకుందరదనల సౌధమందిరా
ళిందంబులఁ దిరుగుమందగమనలఁ బరాంగన లనక బాలిక లనక నానా
జాతులమానవతులఁ బలాత్కారంబునఁ బట్టి తెచ్చి పుష్పకంబుపై నుంచు
నప్పుడు హాహాకారంబుతో విలపించువారును బలికినది వలుకుచుఁ దపించు
వారును నేమి సేయుద మని పలవించువారును నింత దురవస్థ వచ్చునే యని
తల్లడించువారును నుఱుమని పిడుగువలె నిచ్చెడు గెక్కడనుండి వచ్చె ననువా
రును నిట్టికష్టునకు సృష్టికర్త యెట్టివఁడంబు లిచ్చె ననువారును నింక నెక్కడ
ధర్మంబు లోకంబు లన్నియు నధర్మోపహతంబు లయి చెడుకాలం బరుదెంచె
ననువారు నయోధ్య యింత యరాజకం బై దిక్కు లేక పోవునే యనువారును
హోహో యింద్రచంద్రాదిదేవతలారా మీ రైన మా యాపద నివారింపరే
యనువారును నీక్రూరునిచేతులు వెండికొండక్రిందఁ జిక్కినానఁ డట్టె యడంగఁ
ద్రొక్కి నుగ్గునూచంబు సేయక మరల వరంబు లిచ్చి హరుండు దమ
గోడుఁ బోసికొనె ననువారును హరుఁ డేమి సేయుఁ దొలిపుట్టువుల నేమి
పాపంబు సేసితిమో యది యనుభవింపక పోవునే యనువారును జనసీజనక
గురుబాంధవప్రాణేశ్వరసఖీప్రముఖసుహృజ్జనంబులఁ దలంచుకొని కన్నీరు
నించువారును నిట్టూర్పులు నిగిడించువారును రావణా యింతదురాగతంబు
గొఱ గాదు మదిమది నుండి యిట్టిపాపంబుల కేల యొడి గట్టిద వనువారును
దమవారి నందఱం బట్ట పట్టిసంబునం దెగఁ గొట్టినట్టు మమ్ముం దెగఁగొట్టి
పుణ్యంబు గట్టుకొ మ్మనువారును నాఁడువారియుసురు గొంచెంబు గాదు
నిన్నును నీవారిని నీఱుగావించుఁజుమీ యనువారును నిన్నివగలం బొగులు
మగువలం బట్టి తెచ్చి వీరివలన నేమి సుఖం బనుభవించె దనువారును

బహుసంసారచ్ఛేదనంబులు సేసి యీసడియును దోసం బెన్నినాళ్లకు వీడు
కొనం గలవాఁడ వని వేమఱు వినఁ దిట్టువారును నై వానిచుట్టును నెరసిన
యపయశంబు గమనింపఁ జేయుకైవడి వీడిన కేశపాశంబులతో వానికీర్తిప్ర తా
పంబులు విరూపంబు లయి పొడ వడంగువడువునఁ దెగిపడుమా క్తికహారమణి
హారంబులతో వానిపాలిటిరాక్షససామ్రాజ్యలక్ష్మి సౌమనస్యంబు వాడినతెఱం
గెఱింగించుభంగిఁ దుదిమొట్ట వాడినప్రసవదామంబులతో వాని ముంచు
కలుష జలరాశి యిట్టి దని తెల్పునట్టుల యిట్టలంబుగఁ బుట్టి ప్రవహించు
నేత్రకజ్జలప్రవాహంబుతో వాఁ డెక్కినవిమానంబుతో వాని భస్మంబు
సేయం జాలు రోషజ్వాలికాభీలకటాక్షజాలంబులతో గడగడ వడంకుకౌను
లతో జడుపుఁ జెమ్మటలు దొలంకుమేనులతో నిట్టూర్పు సెగలఁ బొగులు
వాతెరలతో నశ్రుజలధారలఁ దేలుకన్నుఁదామరలతో ముంగురులమొగిలు
తెగల మఱుంగుపడి మెఱుంగు దొఱంగుమోముఁజందురులతో డెందంబుల
సందడించుచింతాపరంపరలతోఁ బొరలుచుఁ దెరలుచు నలఁత నొందుచు
వ్రాలుచు సోలుచు మూర్ఛిల్లుచుఁ గార్చిచ్చు సుట్టు ముట్టిన నొల్లంబోవు లేళ్ల
వలె నప్పల్లవపాణులు వెల్ల వెల్ల నై ధైర్యంబుపెల్లున నుల్లంబు లొక్కింత సేసి
కొని తమయంతవట్టుం గూడుకొని యేకవాక్యంబుగా రావణు నుద్దేశించి
యి ట్లని శపియించిరి. 94

దేవాదిస్త్రీలు రావణుని శపించుట

ఉ. ఏము పతివ్రతాత్వము వహించినవారల మేని నిన్నినా
ళ్లేమికొఱంత లేక చరియించితిమేని మదీయమానముల్
కామవశాత్తుఁ డై చెఱుపఁ గాఁ బనిఁ బూనినయీదశాస్యుఁడుఁ
గామినివంకనే యడఁగుఁగాక సుతానుజబంధుకోటితోన్. 95

వ. అని శపించి యంత నిలువక. 96

సి. మనవారి వీఁడు ద్రుంచినచందమున వీని వారి వైరులు వట్టి చీఱి వలదె
యనదల మై చిక్కి మునము గుందెడులీల వీనియాండ్రును బలవింప వలదె
మనవంటిసతుల బల్మిని బట్టి యీడ్చె నీతులువహ స్తము లెల్లఁ దునియ వలదె
వనితలు సుట్టు నేడ్వఁగ నవ్వుచున్నాఁడు వీనితలల్ గొట్టివేయ వలదె [య

తే. యనుచుఁ బ్రాణేచ్ఛలుడిగి యయ్యలరుఁబోండ్లు, తన్నుఁదిట్టుచుబిట్టురోదనము సే
నాలకించుచు నిస్తేజుఁ డయ్యె నెగ్గు, సిగ్గు లెంచక తనప్రోలు సేరె నతఁడు. 97

వ. ఇవ్విధంబున. 98

తనభర్తం జంపినరావణుని శూర్పణఖ దూఱుట

చ. విమతజయంబు గాంచి చని వీడు సొరంగనె పుష్పకస్థిత
ప్రమదలయార్తనాదములు వాటిలె వారికిఁ దోడు వంత డ

య్యు మనముతోడ శూర్పణఖయుఁ విలపించుచు వచ్చి యన్నపా
దములఁ బడెఁ దృగశ్రుజలధారలు గాల్వలు గట్టి పాఱఁగన్. 99

ఆ. పడినయనుజ నెత్తి బాష్పాంబుధారలఁ, దుడిచి యాదరణ దోఁప మాట
లాడఁ దొడఁగునద్దశాస్యుకర్కశచిత్త, మెఱిఁగి చెలియ లళికి యిట్టు లనియె.

ఉ. వీరులు లేరె యొందుఁ బ్రతివీరులపైఁ జనరో జయింపరో
యీరస మెత్తి నీవలె నికృష్టతఁ జెంది మఱంది నొంచిరో
శూరత నీకుఁ జూపఁ దగుచోటులు లేవె మహోగ్రపాపముల్
దూఱును సైఁచి నాబ్రదుకు ద్రుంగఁగఁ జేసితి వేమి సేయుదున్. 101

చ. పరు లొనరించుపాపములఁ బాపి హితాశ్రితబంధుకోటిఁ ద
త్పరమతిఁ బ్రోవ నోపు దని బాంధవు లందఱు నమ్మియున్నచోఁ
గరుణ దొఱంగి నీతియును గాంచక వారల నీవ త్రుంప నె
వ్వారు నిను నౌను గా దనెడువారు నిశాచరచంద్ర యీయెడన్. 102

క.బలియు రగుదొరలు తమగా,దిలిచెల్లెండ్రకు ధనంబుఁ దెత్తురు నా కి
ట్టుల మఱఁదిం బొరిగొని నీ,వలె వైధవ్యంబుఁ దెచ్చువారలు గలరే. 103

క. అనిదూఱెడుచెలియలిఁగనుఁ, గొనియతఁడనుఁదుములమునను గుఱు తెఱుఁగకడా
సిన నీపెనిమిటిఁ దునిమితి, వెనుక నెఱిఁగి పొక్కి పడితి వెలదిరొ యచటన్. 104

క. చేదప్పినకార్యములకు, వేదనఁ బొందుదురె జాలి విడువు మింక మనగ
ఖేదము విధి దప్పింపం,గాఁ దరమే నీకు నాకుఁ గామిని చెపుమా. 105

రావణుండు వగచుశూర్పణఖను ఖరాదులతో జనస్థానమున కంపుట

ఉ. ఏమికొఱంత నీకు జలజేక్షణ కోరినయొల్లవస్తువుల్
ప్రేముడి నే నొసంగెద దపింపకు నాయనుజాత వైనని
న్నీమహిఁ దేఱి చూడఁ గలరే సురమానవదైత్యదానవ
గ్రామణు లిచ్చ వచ్చినప్రకారమునఁ జరియింపు మెయ్యెడన్. 106

చ. మనపినతల్లిపట్టి ఖరమానవభోజివరుండు దండకా
వనమున దూషణాద్యనుజవర్గముతో వసియింపఁ బోయెడిఁ
జను మతఁ డాదరించు నిను సర్వధనంబును నేను బంచెదఁ
వనజదళాక్షి నాకడకు వచ్చుచుఁ బోవుచు నుండు మెప్పుడున్. 107

క. నే నొకటియు నతఁడొకటియు, నే నీకు మృగాక్షి యని యనేకగతుల స
న్మానించి ఖరుని రక్షు, స్సేనాన్వితుఁ బిలిచి దనుజశేఖరుఁ డనియెన్. 108

చ. కవి వచియించె రాక్షసనికాయ్యము గాఁ గల దంచు దండకా
టవి యటు గాన నిల్వు మచటఁ బదునాలుగువేలరక్కసుల్
భవదనుజస్తులుఁ గొలువఁ బాళెముప ట్టొకచో రహింప నీ
యవరజ దీని శూర్పణఖ నారసికొంచు సమాదరంబునన్. 109

చ. త్రిశిరుఁడు మంత్రి దూషణుఁడు ధీరుఁడు నీదళవాయి యంచు న
ద్దశముఖుఁ డాతనిఁ బనుప వారును నేఁగి బలంబుతోఁ జతు
ర్దశభువనంబులుఁ దలఁక దారుణవృత్తి ఖరుండు దండకా
ప్రశములపాలిమృత్యు వయి రాజ్యము సేయుచు నుండె నయ్యెడన్. 110

ఉ. ఆదశకంఠుఁ డంత దనయంతిపురం బొకయింత సొచ్చెనో
లేదొ నిజాగ్రపుత్రుఁ డట లేమి నికుంభిల నధ్వరక్రియో
ద్యాదనకాంక్షఁ నున్కి విని తానును నేఁగెఁ దదాననేక్షణా
హ్లాదపరీతబుద్ధి యయి యచ్చటి కందఱు వెంబడింపఁగన్. 111

ఇంద్రజిత్తు మాహేశ్వరక్రతు వొనర్చుట

మ. దశకంఠుం డిటుల న్నికుంభిల కుదాత్తప్రీతితో నేఁగి యం
దు శుచిప్రోద్ధతహోమధూమకలితాస్తోకార్చిరుద్దీప్తయూ
పశతాకీర్ణ మఖార్హమండపగతుఁ బ్రత్యగ్రయజ్ఞోపవీ
తశిఖాకృష్ణమృగాజినాన్వితు సుతుఁ దర్శించి ప్రేమంబునన్. 112

మ. అవలోకంబున కుత్సవం బడర డాయఁ బోవునాలోన భా
ర్గవకల్పాహుతివర్ధమానదమునగ్నిక్రాంతిఁ బ్రకాశించునా
హవదీక్షావిధి మేఘనాదుఁ డనుమోదాయత్తునిఁ తండ్రిఁ జూ
చి వినీతిఁ బ్రణతోత్తమాంగుఁ డయి మ్రొక్కెఁ దొండుహస్తంబులున్. 113

వ. అప్పుడు. 114

చ. ఇరువదిచేతులఁ గొడుకు నెంతయుఁ గూర్మిని గౌఁగిలించి వే
మఱు నడునెత్తి మూర్కొనుచు మై పులకింపు ముదశ్రువర్షముల్
గురియుచు మోము సారెఁ గనుఁగొంచు సెగఁ దను వెల్ల గాసిగాఁ
జిరముగ నీడ నేమిపని సేసెదు వత్స గణింపు నావుడున్. 115

మ. దితిజాచార్యుఁడు వల్కఁ నాతనికిఁ బంక్తిగ్రీవ నీపట్టి దీ
క్షితుఁడై మౌనముఁ దాల్చినాఁడు మును పగ్నిష్టోమముఖ్యంబు లౌ
క్రతువుల్ పెక్కొనరించె నీశ్వరుని నారాధించి మాహేశ్వర
క్రతువుఁ జేసిన శంభుఁ డీతనికి సాక్షాత్కార మయ్యెఁ దుదిన్. 116

మ. తన కీరితిఁ బ్రసన్నుఁ డైనశివుచే దంభూతవామాంగుచేఁ
గనియెఁ గామగ మానదృశ్యరథ మక్షయ్యాస్త్రతూణీరముల్
ధనువుఁ దామసిపేరిమాయయుఁ దదస్త్రంబుఁ రణాజయ్యస
ర్తనముఁ నీసుతుఁ డీముఖం బయిన నిఁ దర్శించి మాటాడెడిన్. 117

ఉ. ఈతరుణాగ్నిహోత్రి కృతకృత్యతఁ జెంది సమస్తశత్రుసం
ఘాతము నుగ్గు సేయు దశకంఠ యదృశ్యరథాధిరూఢుఁ డై
ఖాతశిలీముఖంబు లురుచాపముఁ జేకొని మింట నిల్చినఁ

నీతనయాగ్రణిక బొదువ నేరఁడు శూలియు నంచుఁ దెల్పినన్. 118

చ. అరుసముఁ జెందియుక హృదయ మచ్చటివారి కెఱుంగ నీక యా
సురవిభుఁ డాభృగూర్వహునిఁ జూచి యిదెల్లను మంచి కైన న
ధ్వరములు సేసి శత్రు లగువాసవముఖ్యుల గెల్చె నాసుతుం
డరిభజనంబు సల్పఁ దగునయ్య సురారుల కంచుఁ బల్కుచున్. 119

విభీషణుండు రావణునకుఁ బరాంగనాపహరణము గూడదని నీతి సెప్పుట

ఉ. అచ్చటఁ బాసి సానుచరుఁ డై దశకంఠుఁడు మున్ను తాఁ జెఱల్
దెచ్చిన కామినీమణుల దివ్యవిమానము డించునంతలో
వచ్చి విభీషణుండు దగవా పరకాంతల బల్మిఁ బట్టఁగా
వొచ్చెనె దీన శౌర్య మిది యేల యొసర్చితి రాక్షసేశ్వరా. 120

ఉ. అంగన లిందు నీకుఁ గొదువా త్రిదివాంగన లేమిభాతి పు
ణ్యాంగనలక బతివ్రతల నార్యలభార్యలఁ దెచ్చి గాసి సే
యంగ నఘుంబు వాటిలు మహోపయశంబును నగ్గలించు దా
నం గడతేఱు నాయువు ఘనద్యుతియుక సిరియుక బ్రతాపమున్. 121

ఉ. అంటిన మండుచుండుట మహానలకీలలు సేరఁ బోయినక
గంటు వహించి యూరుపుసెగల్ నిగిడించుటఁ గాలభోగినుల్
జంట వహింప నాయువు వెసక గొనుటక గనిపించుమృత్యువుల్
గంటికి లెస్స యున్నఁ బరకాంతలు మేలని కోర వచ్చునే. 122

ఉ. ఏనరుఁ డెప్పు డేమి ఘటియించును దత్ఫల మప్పుడే కదా
వానికిఁ బ్రాప్త మౌ ననెడివార్త యథార్థతఁ జెందె నియ్యెడక
దాని వచింతు దృష్టముగ దానవనాయక విన్ము సీమలోఁ
జానల నెల్ల బట్టి రభసంబున నీ విటఁ దెచ్చునంతలోన్. 123

ఉ. మానక మాల్యవంతుని కుమారికకూరిమిపట్టి యైనకుం
భీనస బల్మిఁ గైకొని యభీతిమెయిక మధుఁ డేఁగె నిప్పరిక
దానవు లడ్డమైన నసిధార నడంచి పరాంగనేచ్ఛ నా
త్మానుజఁ గోలు పోయితి గదన్న విరోధులు చుల్కఁ జేయఁగన్. 124

ఉ. అమ్మధుఁ డేఁగుదెంచునపు డబ్ధి మునింగి సమాధి నుండి నే
నమ్మెయి మేఘునాదుఁడును యజ్ఞవిధిక జలియింపకుండె నీ
తమ్ముఁడు సుప్తుఁ డై యెదిరిఁ దన్ను నెఱుంగఁడు గాన వానికిక
గ్రమ్మఱ పోవఁ గల్గె నలుగక దగ దాతనిమీఁద నిం కిటన్.

తే. ఏల యని యంటి వేని వైత్యేంద్ర మించి
మనసహోదరిఁ గొని పోయి మధుఁడు వానిఁ
బట్టి చంపిన నపకీర్తి బంధుహాని

యగు నుపశమింత మని తెల్పుననుజుఁ గినిసి. 126

ఉ. మంచివివేకి వెంతనయమార్గము దెల్పెద వే వసించుస్రో
లించుక యైన భీతి వహియింపక యొక్కఁడు సొచ్చి దైత్యులఁ
ద్రుంచి సహోదరిఁ బలిమితోఁ గొని పోయి చెలంగుచున్కఁ యా
లించి సహింప వచ్చునె బలీ మధుదానవుఁ డింత హెచ్చునే. 127

ఉ. చి చ్చొడిఁ గట్టినట్లు చెడుసింహసటాచ్ఛట లూడ్చువూన్కిఁ
జొచ్చుమదాంధుపోల్కి తనశూరత రావణుఁమీఁద జూపఁగా
వచ్చెఁ గదా మధుండు బహువాక్కులకుఁ బని యేమి యిప్పుడే
యచ్చెడు గున్న చోటికి రయంబునఁ నేఁగి మదం బడంచెదన్. 128

వ. అని దురాగ్రహగ్రహావేశంబున నొడ లెఱుంగక కనుఁగొనల మిడుంగుఱులు
నెదర నదరిపడి యప్పదిమొగంబుల పొలదిండిమన్నెవాఁడు తనసన్నిధి నలిక
స్థలన్యస్తహస్తుం డగుప్రహస్తునిఁ గనుంగొని యి ట్లనియె. 129

రావణుఁడు మధుం డనురాక్షసునిమీఁద దండెత్తుట

సీ. సంగరోచితగజస్యందనాశ్వపదాతివితతి సన్నద్ధమై వెడలఁ జేయు
హితమంత్రిసైన్యాధిపతులు మున్నుగఁ గలవారిఁ బిల్వఁగఁబడవాళ్లఁబనుపు
నేఁ డింత దెలిసి యున్నాఁడఁటె మనకుంభకర్ణు రప్పింపు మిక్కార్య మెంచి
యావిభీషణుఁ గొల్చి యేమఱి కీలంక గావఁగాఁ దగునేన గాపుఁ బెట్టు

తే. మనకుఁ దోడుగ మయపుత్రితనయుఁ డేఁగు
దేర నీ వేఁగి పయనంబు దెల్పు మాజి
మధుఁ దొలుత గెల్చి మఱి మీఁద మఘువు గెల్వ
స్వర్గమున కేఁగ వలె నన్న సరగ నతఁడు. 130

క. దొర సెల విచ్చినక్రమమునఁ, బరివారము నెల్లఁగూర్చి పణవహుండుక్కా-
మురజజయానకఢక్కా, ద్యురువాద్యరవంబుతోఁ మహోద్ధతి వెడలెన్. 131

వ. అప్పుడు. 132

సీ. వెసఁ బేర్చి నలువదివేలయక్షౌహిణుల్ నడచువేగంబున బుడమివడఁకఁ
గరిహరిరథభుజంగఖరాదిగతయోధజనులహుంకృతి నాకసంబు వగుల
ఛత్ర చామరకేతుసంతతచ్ఛాయల మార్తాండబింబంబు మఱుఁగుపడఁగ
సైన్యరజోజాతసాంద్రాంధకారంబు భటకృపాణప్రభాపటలి నడఁగ

తే. నగ్రమున నుగ్రబలశాలియగ్రసుతుఁడు, కుంభకర్ణుండు నడుమ నుజ్జృంభలీల
నేఁగుదేరఁగ దశకంఠుఁ డేఁగి మధుని, పట్టణముమీఁద విడిసెఁ దత్సైరు లడర.

క. మధుదైత్యునిపురమున కి, వ్విధమునఁ జని కోటచుట్టు విడిసి మహోగ్ర
క్రుధ యోధు లడర దశముఖుఁ, డధికోద్ధతి వానివీటి కరిగెఁ బెలుచన్. 134

ఆ. అరిగి మధుని నంతిపురమునఁ బొడగాన, కచట నిచట సరయునంతలోన

నావిధంబు విని భయభ్రాంత యై తమ, యన్నరోష మడఁతు నని తలంచి. 135

క. మానితవేణీజితకుం,భీనస యనలాభిధానప్రియనందన కుం
భీనస యెదురుగ వచ్చి ద, శాననుచరణముల వ్రాలి యూర్తి నడలినన్. 136

క. అడలార్చి పంక్తిముఖుఁ డ,ప్పడఁతుక వడి లేవ నెత్తి బాలా నీకున్
జడు వేల యేఁడి మధుఁ డె,క్కడ నున్నాఁ డనినఁ బడుచు గళవళపడుచున్.

ఉ. కన్నుల శోకబాష్పములు గ్రమ్మఁగఁబల్కి మధుండు బల్మిమై
నన్నిటఁ దెచ్చుకొన్నపుడు నావిభుఁ డయ్యె నతండు క్రూరుఁ డై
నన్ననుఁ జూచి తాళుటయె నాయముగా దని త్రుంచితేని నో
యన్న సహింప నేర్తునటె యన్న మహావిధవాత్వదుఃఖమున్. 138

ఉ. ఏదొకకార్యముం బదర కించుక తాల్మివహించి చేసినన్
ఖేదము సెంద దానృపతికిన్ ననుఁ సోదరి గారవించి ము
త్తెదువ జేయ నిం పొదవి న ట్లయినన్ మధుఁ గావు మంచు నా
గాదిలితోడు వేఁడ దశకంఠుఁడు నవ్వుచుఁ బల్కెఁ గ్రమ్మఱన్. 139

ఉ. నెమ్మది వంత మాను తరుణీ మధుఁ గాచితి నిన్నుఁ గూర్చి నీ
కమ్మల కెగ్గు నేఁ దలఁప గ్రక్కున నారజనీచరాగ్రణిన్
రమ్మను మింద్రుమీఁద బవరం బొనరింపఁగ నేఁడె పోవలెన్
నమ్ము మదీయభాష లనినన్ వనితామణి సంతసించుచున్. 140

మ. చని యభ్యంతరకేళికాగృహమహాశయ్యాస్థలిన్ నిద్రవో
వునిజాధీశు వినిద్రుఁ జేసి పటుసత్త్వం బైనమాయన్న యిం
ద్రునిపైఁ బోవుచు నుండి నిన్నుఁ దన కెంతో కూర్మిమైఁ దోడు ర
మ్మని ప్రార్థింపఁగ వచ్చె నా విని మధుం డానందముం బొందుచున్. 141

ఉ. ఆదశకంఠుఁ జేరఁ జని యర్చన లిచ్చి యథోచితంబుగా
సాదరభాషలన్ బడసి యందఱికున్ తగ విందుఁ జేసి యా
మోదము నెయ్యమున్ వినయమున్ గనిపించిన హృష్టచిత్తుఁ డై
యాదినశేష మాతనిగృహంబున నిల్చి క్రమించి వేకువన్.

మ. మధురాలాపములన్ సహోదరిని సమ్మానంబు గావించి ప్రే
మధురాంచన్మతి నామె వీడుకొని సమ్యగ్బాహుశౌర్యంబునన్
మధునిన్ బోలుమఱింది దోడ్కొని మహామాత్యుల్ భటుల్ బంధు ల
మ్మధునిన్ గూడి పలాశు లాదటఁ జనం బొలస్త్యుఁ డుప్పొంగుచున్. 143

రావణుఁడు మధుసహితుఁ డై యింద్రునిమీఁదికి యుద్ధమునకు వెడలుట

మ. వెడలెన్ వాజిఖురాగ్రఘట్టనల నుర్వీ దాల్చు శేషాహియున్
బడగల్ వంపఁ జమూసమూహజరజఃపారంపరిన్ వేల్పుఁటే
ఱడుసున్ జెంద భటార్భటీపటహశంఖాభీలఘోషంబులన్

జడధిథ్వాన మడంగ స్వర్గపురజిగీషాబద్ధచేతస్కుఁ డై. 144

వ. ఇవ్వాడువున వెడలి యక్కడిందిరక్కసిపిక్కలజేఁడు త్రోక్కుడు లేనినిడుదపయనంబులఁ జని చని. 145

సీ. పూరియుఁ గట్టియల్ నీరును గలపథంబున సేన నడిపించుభూరిశక్తి
పాళెంబు డించుచోఁ బయనంబు సేయుచో నెందులఁ గ్రందు గానీనినేర్పు
పనికిరాఁ గలవీరభటులకు నాడాడ బహుమానము లొసంగు ప్రాభవంబు
వలసినవస్తు లవ్వారిగా శిబిరంబునందె కల్పించుమహావిభూతి

తే. యడవు లేఁటులు పల్లంబు లనక నుద్ద,విడి రథాదులతోఁ జొచ్చువిపులథాటి
దనకె చెల్లు ననంగ నద్దశముఖుండు, వెండిమలదండ కపు డేఁగి దండు విడిసె146

క. ఈలీల వెండిమలకడఁ, బాళెము డిగి వేల ముడిగి పరిసరవరకం
కేళీపనసాళిఘన, కేళీవనదర్శనేచ్ఛ గిఱికొన మెలఁగెన్. 147

ఉ. వాసవుమీఁదఁ బోవుదశవక్త్రుఁడు గెల్పు వహింప విక్రమో
ల్లాసిపలాశిసంగతిఁ జెలంగులతాంగన లిం పొసంగుభృం
గీసముదారగానములఁ గ్రేవలఁ దెమ్మెర రాల్చుకొవ్విరుల్
సేసలు వెట్టి రొక్క మొగి శ్రీకరపల్లవరాగముల్ దగన్. 148

సూర్యాస్తమయవర్ణనము

మ. తరుణాదిత్యుల నిగ్రహించుటకుఁ గా దం డెత్తె నాదిత్యభీ
కరుఁ డిప్పుడక్షిముఖాసురుం డితనిరంగద్భోగిప్రతాపంబు నే
జరఠాదిత్యుఁడ నోర్వ నేర్తునె వృథాచండత్వ మింకేల యఁ
కరణిఁ భానుఁడు మందరశ్మియగుచుఁ గాన్పించెఁ దోడ్తోడుతన్. 149

సీ. హంసాఖ్యఁ గనుట దివ్యశ్రేణిసృణపంకిలనభోనదిఁ గ్రీడ సలిపెనేమొ
యాకాశమణి యాట నాత్తారుణప్రభాశ్రేణి గన్పడఁ బ్రకాశించెనేమొ
ప్రతిసంధ్యల నెదుర్చుప్రబలమందేహదైత్యులఁ దాఁకి నెత్తుటఁ దోఁగెనేమొ
యపరదిక్పతి మిత్రుఁ డనుమైత్రిఁ గెంబట్టు దనకొసంగినఁ గప్పుకొనియెనేమొ

తే. సప్తసప్తిరథాంగతచరమశైల, కటకగైరికధాతురాగముల నెరసి
తనువునిండినరక్తి గైకొనియెనేమొ, యనఁగనరుణిమజరఠార్కుఁడపుడు మెఱసె.

మ. అపరత్రస్తధర మెక్క వచ్చుసరసీజాప్తుఁ బిలోకించి భీ
తిపరీతం బయి తద్దుహోకుహరవర్తిష్ణుత్వముఁ మాని తూ
రుపుగ జొక్కుఁగఁ బోవుచీఁకటులబారుఁ బోలి నీడల్ సుదూ
రపథాక్రాంతి వహించె భానుతనయాప్రస్థితకుల్యారుచిన్. 151

సీ. అబ్జనీకాంతశోకాంధకారము నిజోదరసంగిభృంగకైతవ మనంగఁ
జక్రవాకీజాతిస్మరశాతశరహేతిశోణపక్షప్రభాశ్రేణిఁ దెల్ప
ఖగపంక్తి దనవియోగమునఁ గాంచువిరాగ మహిఘోరతరుకోటరాప్తి నుడువ

దినలక్ష్మి తుదను జెందినవివర్ణత్వంబు వికచకైరవకాంతి విస్తరింప
తే. నచలసంఖ్యాశ్వములె కాని యమితవాజి
వితతి లే దని కాండాధిపతిని వేఁడు
కొనెడుతలఁపున నరిగెనో యనఁగఁ బశ్చి
మాంబునిధి వ్రాలె రుచి మాలి యంశుమాలి. 152

మ. ఇనుఁ డస్తంగతుఁ డైనఁ బాంథజనులక్ హింసింప మారుండు గూ
ర్చిన కెందామర మొగ్గగుంపులో జగాచెంగల్వపూములుక్కులో
యనఁ జండాంశునిపాతనిస్సహనతావ్యాసంగబాహ్యప్రవ
ర్తనభాగ్యాబడబకీలికీలరుచి సంధ్యారాగముల్ రాజిలెన్. 153

తమోవర్ణనము

చ. అలసి పతంగదేవుఁ డపరాంబుధి వ్రాలిన వేడ్కతో రసా
తలముననుండియుక్ వెడలి దారణకాలభుజంగసంఘముల్
గలయఁగ నెల్లదిక్కులను గ్రమ్మెనొ శత్రుఁ డనంగ రాహు వ
గ్గలికఁ దమోగతిక్ జగముఁ గైకొనెనో యన మించెఁ జీకటుల్. 154

తే. ఉప్పరముపేర నొప్పెడుకప్పుటనఁటి, నుప్పతిలి చుట్టు రావున కప్పురంపుఁ
గప్పలో యన మందారకోరకాభఁ, దారకావళు లంబరస్థలిని నెరసె. 155

సీ. రతిచన్నుమిట్టల రాణించుకస్తూరికాపంకమునఁ దిలకంబు దిద్ది
కేళినీభూమియుగశ్రీలఁ బోలెడునల్ల చెఱుకుసింగిణివిల్లు చే ధరించి
మోహంపురాణిక్రొమ్ముడుయెమ్మె కెన యైనబలునారి పలుమాఱుఁ బట్టి దీటి
లచ్చికోడలికన్నులకు దీటు వచ్చునీలోత్పలశరపంక్తి లొనరఁ దాల్చి
తే. లలితకలకంఠకోలాహలంబు లెసఁగఁ, దళముకొని రెండుగెడలఁ గాదంబకోటి
గొల్వరాచిల్కసాంబ్రాణిగుజ్జుమెక్కి, దర్పకుఁడు పాంథజనులపై దండువెడలె.

ఉ. కోరినమంచితేనియలు గ్రోలఁగ నిచ్చి సుగంధసంపదల్
చూఱలు గొన్న నోరిట రజోగుణయుక్తి దళంబు లొందఁగా
జేరిక సేయుపద్మినులశ్రీ దొలఁగక్ గుము దిన్యపాంతముల్
సేరె మదాళు లాశ్రయవిశేష మెఱుంగుదురే మలీమసుల్. 157

మ. తొలియిక్కల్ పరికించుఁ గన్గొలుకులందుక్ నీరు నించుక్ జలిం
చు లసత్పంకజకోరకాగ్రముల నస్తోకార్తిఁ బ్రాపించు పె
క్కులు ముక్కుల్ దుద నప్పళించు సరసిక్ గాన్పించు నాత్మాంగమే
తిలకించుక్ బతి యంచుఁ గోకి యొక టెంతేఁ గంతుసంతప్తయై. 158

చంద్రోదయవర్ణనము

క. కలువలకు మేలు దెలుపఁగ, నలయుచు కోరికలవనట లడఁపఁగఁ దొలుతక్
నెల పనిచిననెచ్చెలి యనఁ, దొలిదిక్కున ధవళకాంతి తోరం బయ్యెన్. 159

సీ. యామినీ ప్రాణనాయకురాక విని వానియడుగుల కిడినట్టిమడుఁ గనంగ
శ్రీసహోదరుని గర్భికరించిన పూర్వదిక్కాంతనెమ్మోము తెలు పనంగఁ
దొలినెలదాల్పు రేదొర విడియింప నిర్మించినమగఁటాల మేడ యనఁగఁ
గొడుకురాఁగలఁడంచుఁగడుఁబొంగువాహినీవరునియూర్మలమించునురుఁగనంగఁ
తే. దూర్పుదిక్కునఁ బొండిమ దోఁచె నంత, లోనదోడ్తోడ సమయాభిధానమౌని
విష్ణుపదము నివాళింపవేడ్కనెత్తు, కప్పురపుదివ్వె యన సుధాకరుఁడు వొడమె.

భుజంగప్రయాతము—

క్రమించెఁ బ్రగాఢాంధకారంబు పెల్లా
క్రమించెఁ దివిఁ జంద్రికల్ దారకాభల్
శమించెఁ భ్రమించెఁ వెసఁ గోకి పేరా
శ మించెఁ జకోరద్విజశ్రేణి యాత్మన్. 161

చంద్రికావర్ణనము

మ. నవచంద్రాతపకాంతిలక్ష్మి దొలుతఁ రాణించె దిక్కుడ్యభా
గవిరాజన్మృదుశోణమృత్కలనరంగచ్చక్రచక్రచ్ఛద
చ్ఛవిదాయాదసమేధమానరుచిఁ జంచత్ఫుల్లసౌగంధికా
టవిసంబంధివిభాధురంధరపటిష్ఠత్వంబు వాటిల్లఁగన్. 162

వ. ఈక్రమంబునఁ గ్రమక్రమప్రవర్ధమానంబై నెగడునియ్యగణితసాంద్రచంద్రి
కానికరంబు హరిహరిదంత దంతావళ చతుర్దంత దంతుర ప్రభాసముల్లాసంబున
నుల్లసించి యుల్లసితగిరిమల్లికాప్రసవవల్లికామతల్లికల మొల్లంపుఁగాంతు లెల్లం
గొల్లలాడి ప్రథమకుథరాధిత్యకాస్థలచరత్ననటీశ్వరసటాచ్ఛటాస్వచ్ఛతరవిభాగు
భుచ్ఛంబుల నాచ్ఛాదించి జల్లిమెకంబుల వెల్లజల్లులతో నల్లబిల్లియై భిల్ల
పల్లవాధరలు భల్లపరంపరలఁ బగిలించినముదురువెదుళ్లనుండి జల్లున రాలి
నలుదెసల నెరసిన క్రొత్తముత్తెంపుమొత్తంబుపై నత్తమిల్లి చిత్తజక్రీడాయత్త
చిత్తంబుతో నెత్తంబుపట్టుల హత్తి మరులెత్తి వేడుకకాండ్రతోఁగూడి క్రీడిం
చుఖచరమత్తకాశినుల బిత్తరంపుగుత్తంపుగబ్బిచన్నులపైఁ జిక్కువడువెల
యొక్కుడుమగఁటాలసరులనిగన్నిగల కగపడి విమానంబులెక్కి యుప్పరంబునఁ
దమయిచ్చగాఁదిరుగునచ్చరయొప్పులాఁడుల కప్పుఁగొప్పులం జుట్టినవేల్పుఁజెట్టుఁ
బూదండలదండితనంబున మెండుకొని పురోపవనసరోవరపరిసరంబుల నొప్పెడి
పుప్పొడిదుమారంపుఁదిప్పల కుపనాథులఁ దెచ్చుకొని మచ్చికలఁ గలిసి విహా
రించునెడఁ జీమ చిటుక్కునఁ గళవళించి మోములు వెలవెలంబోఁగ బెదరి
పదరెడివారిం జూచి కిలకిలనవ్వుజవ్వనంపుటివ్వలాఁడులమవ్వంపునవ్వులతోఁ
జివ్వలకునివ్వటిల్లి యింటిముంగిళ్లం దెల్ల నిచల్వాపాన్పులపైఁ బవ్వళించి పెందల
కడనె వచ్చెద మని వాక్రుచ్చి ప్రొద్దు వోయి వచ్చిన ననుపుకాంద్రఁ గటా
క్షింపక మొగంబు లవలం బెట్టుకొని నిట్టూర్పులు నిగుడించి మించిన వలపున

నిట్ట ట్టన నేరక యూరక యున్న నీనేరంబు కావఁ దగు నని తమయడుగులపై
వ్రాలినం గెరలి పదతాడనంబు గావించుకించువెలయాండ్రచరణనఖకాంతులపై
దొంతరలు గొని యింతలింతలబుడుతలతో నింతులతో బంతులు సాఁగి
పరమాన్నాదిపదార్థంబులు భుజియించుకలవారి వెండిపళ్లెరంబులకు నించక నించిన
సమంచితక్షీరధారాపూరం బయి కలధౌతమయసౌధోపరిపరిచితమృదులశయ్యా
తలంబులం బొరలువిరహిణీజనంబులవిరహపాండురశరీరంబులకుఁ బూయక
పూసిన ఘనసారం బై యుబుసుపోకలకు నెలదోఁటలో మెలంగుమెఱుంగుఁ
బోఁడులు చిన్నిపొన్నగున్నలం గని పూవక పూచె నన ననవింటి మన్నెవాని
కీర్తి మూర్తిభవించి భువనంబుల వ్యాపించె నన ముజ్జగంబులం బ్రవహించు
గంగాతరంగిణీజలంబులకెల్లఁ బావనత్వంబు సంఘటిల్ల నొక్కటియై యిటువలె
వెల్లివిరిసిన దన నటురనిరూపణక్రియాధురీణం బై ప్రజ్ఞానందకరం బగుసుజ్ఞా
నంబు తెఱుంగునం జెలంగి యిల్లటపుటల్లుం డై యెల్లప్పుడు రమావల్లభుండు
దనలో నుల్లసిల్ల నతని సర్వవ్యాపకత్వంబు సత్త్వసమగ్రం బగుటఁ దానును
వహించి పాలవెల్లి ప్రపంచంబునం దెల్ల వ్యాపించెనో యనఁ జకోరికానీకతృష్ణా
తరంగంబుల కాకరం బై కరంబు మెఱసి సితసరసీరుహాముకుళంబులవికల
త్వంబు పరిహసించులీలఁ దోరసి మరాళకులాధ్యక్షవలక్షపక్షంబులకు వన్నియ
పుట్టించి గుహాకుహరంబులు వెడలి నిలువం దగుకోనలలోఁ జెలువగుచలువ
తాతిన్నియల నెలకొన్నతమవెనుకదిక్కుల కొదిఁగి యేమఱించి కన్నులుమూసి
పలుకకున్న నెచ్చెలులపేరులు నొడివి తము మెచ్చి చేమూఁతలు సడలించువారిం
బెఱమఱలిచూచి కెరలి నవ్వుచిలువరాచపడుచులక్రే గన్నులతళుకులం దులకించి
కిలికించితవతు లగుయువతులం గలసి యలసిన కాముకులఘర్మకణజాలవిలా
సంబుల నపహరించి హాలారసపానలీలామదలోలాత్మకత్వంబునం బరిత్యక్తచేల
లై బయలుదేఱి బహువికారంబులం బొదలుశబరాభీరమ్లేచ్ఛాదిజాతులనెలఁ
తలభ్రాంతిపరిధానధారణంబునకుఁ గారణం బగువైఖరి ధరించి శరధితరంగ
మాలికాడోలికాకేళికాలోలజలబాలికాపాలికలతనురుచులదండ నిండికొని
పాండురడిండీరఖండంబుల మెండునఁ గండుమీఱి గండుమీలజఠరవిశాల
థాళథళ్యప్రకాశంబులకు సంకాశం బగువిధం బావహించి వేలావననవైలా
లతామందిరాళిందంబుల నింపొందెడి గంధర్వమిథునంబు లొండొరులకుఁ
మొనపంటసగంబు గొఱికి యిచ్చు తెల్లనియాకుమడుపుల కనుంగువలె ననంగి
పెనంగి సంక్రందనచందనగంధ్యలికఫలకంబునం గులుకుకర్పూరతిలకంబుతోఁ
దులఁదూఁగి వేఁడివేల్పువెలందిమిన్న వేనలి నలవరించుకొన్న సన్నజాజి
విరులసరులసిరులం గడలుకొని యంత కాంతగృహకాంతామణిసీమంత
ముక్తామణిసంతతులకు వింతకాంతులు సంతరించి పుణ్యజనాగ్రగణ్యలావణ్య

వతీకరముకురదీధితిప్రకరంబువలె సుకరం బగుతెఱంగు గైకొని రత్నాకరాధీ
శ్వర వధూభయపార్శ్వప్రద్యోతమానధవళచామరద్యుతులకుఁ బెన్నుద్దిప
ద్దునం బెద్దయు రహించి గంధవహగంధసింధురగమనావతంసశ్రవణావతంస
కైరవశ్రీలం గీలుకొని ధననాయకనాయికాంగుళీకలితవజ్రమణిముద్రికాను
కారిత్వంబున డంబు మీఱి కుమారజనకప్రియకామినీవక్షోరుహాక్షోమపటాం
చితకంచుకచ్ఛాయలచాయల మెలంగి యంగజభసితాంగరాగసంగతగంగా
ధరాంగరంగద్విభావిభవంబుతోఁ రవణంబు గని శరవణస్ఫురణంబునం బొంపిరి
వోవుకైలాసశైలంబుపై దండు విడిసినదశేముఖునివీరభటుల చేతివిచ్చు
కత్తులతళ త్తళల హత్తుకొని యతనివెలిగొడుగులపడగలబెడంగులనుడుగనికడి
మిం దొడరి ఘనసారవిభాసితంబు గా కుండియు ఘనసారవిభాసితం బై
తారకాభిఖ్యారామంబుఁగాకుండియుఁ దారకాభిఖ్యాభిరామం బై చక్రరం
జనకరంబు గా కుండియుఁ జక్రరంజనకరం బై హంసప్రకాశదూరంబు గా
కుండియు హంసప్రకాశదూరం బై వదాన్యవదనంబువలె సుప్రసన్నతాస
న్నంబై కౌముది గావున సకలపదార్థపరిజ్ఞానంబునకు నిదానం బయి యనూనం
బయ్యె నయ్యెడ.

దశగ్రీవుండు కైలాసోద్యానమందు విహరించుట

తే. అట్టివెన్నెలబైట దశాననుండు, తనబలంబుల కెడ గాఁగ దలఁగి వెండి
కొండపై నొక్కసెలయేటిదండనలరు, నలరుఁదోఁట బ్రవేశించి యన్నెలవున.
మ. అవలోకంబులకున్ బ్రియం బడరఁ జేయన్ మల్లికామాధవీ
లవలీముఖ్యలతాగృహోజ్జ్వలరసాలప్లక్షజంబీరనిం
బవటాశ్వత్థకపిత్థహేమకదళీపాటల్యశోకాదిభూ
జవిశేషంబులడంబు మెచ్చుచు యథేచ్ఛన్ గ్రీడఁ గావింపుచున్. 165
శా. ఆకప్రపుటనంటిమూఁక నడిచాయన్ మించుపన్నీటికే
ళాకూళిన్ దిలకించి యాదరిని జెల్వం బైనచెంగల్వరా
జాకట్టుం దెలిచల్వదిన్నెఁ గని యీరా యెంతసౌఖ్యప్రదం
బై కన్పట్టిన దీస్థలం బనుచు దైత్యస్వామి యం దుండఁగన్. 166
సీ. గేదంగివాసనల్ గిలుబాడి నునుసురపొన్నపువ్వులవలపులు గ్రహించి
పొగడలపరిమళంబులు గొన్ని లంకించి మొల్లలనెత్తావికొల్లలాడి
పాటలీసుమసౌరభము మూఁటగొని మల్లియలసుగంధ శ్రీలనపహరించి
విరవాదుల నెసంగుసురభిళత్వము గాంచి చంపకామోదతస్కరత మించి
తే. పరిసరసరశ్చరమరాళపక్షచలిత, లలితజలబిందుబృందతుందిలతఁ జెంది
మెట్టచెంగల్వపుప్పొడుల్ మెట్టిమెలఁగు, చలువ తెమ్మెరయమ్మేటిశ్రమమునూన్చె.
శా. ఆమందానిలువెంబడిన్ స్మరధనుర్జ్యాబంధపుష్పంధయ
స్తోమధ్వానము మించె నంచితశుకీసూక్తుల్ రహించెన్ బిక

శ్యామాగానము మించె నంత నలకాసౌధాంతరస్థ్రీణవీ
ణామాధుర్యసువాద్యముల్ దశముఖానందం బొనర్చెం దగన్. 168

వ. ఇవ్విధంబున. 169

మ. పలుతావుల్ వెదచల్లు తెమ్మెరలు పైపై డాయ రేరాజు వె
న్నెల గాయ మధుపాళిస్రోయఁ గలకంఠీపాళి గూయ మరు
ల్లలనల్ గానము సేయ నొంటి నిశివేళ దోఁటలో నైందవో
పదివేదిక వసియించుపాంథుని స్మరాపస్మారముల్ నేరవే. 170

ఉ. చక్కెరతిండితత్తడి వెసఁ దుమికించుచు బంక్తికంఠుఁడా
చిక్కితి వంచు నించువిలు చేకొని యొక్కడి కల్వతూపుచా
లెక్కడుకిన్కతోఁ దొడిగి యేసి మనోభవుఁ డార్చె నందునఁ
జిక్క నితాల్మకత్తళము చిన్నిన స్రుక్కి సురారి యాత్మలోన్. 171

సి. చక్కనిచెలి చెక్కు నొక్కునప్పుడు గదా యీచందురాతిన్నె యింపొనర్చుఁ
గలికిపొక్కిలిసారు గాంచునప్పుడు గదా యీపొన్నపూఁదోఁట యింపొనర్చుఁ
జానవాతెఱఁతేనె లానునప్పుడు గదా యీతేనెసెలయేఱు లింపొనర్చుఁ
సుదతిముచ్చట చెవి సోకునప్పుడు గదా యీచిల్కగునిపల్క లిం పొనర్చు
తే. నతినచిఱునవ్వు వీక్షించునప్పుడు కద, యీశారచ్చంద్రచంద్రిక యింపొనర్చుఁ
బెక్కులేటికి నిందొక్కటక్కులాఁడి, యిపుడుదొరకినఁగద యిన్నియింపొనర్చు.

తే. అనితలంచుచు నుస్సురుమనుచుఁ బట్ట, పగలుగావెన్నెలలుగాయఁ దొగలఁజేసి
నట్టచూచుచువిరహార్తుఁడగుచుముద్దు, గుమ్మయొక్కతెరాఁగోరుకొనుచునుండె. 174

వ. అయ్యవసరంబున.

సి. కులిశాయుధునినిండుకొలువులో గుజరాతిమేలుకోపులఁ గొంతమెప్పు వడసి
యనిమొనఁ దెగివచ్చినట్టివీరుల నెదురొక్కనఁ దోడచేడెలఁ గూర్చిపనిచి
యిదుగొ మీవిడిదల కేనె వచ్చెద నంచుఁ దమకించుయజ్వలఁ దాళఁ బలికి
చెలిమిచే వెంటవచ్చిన మేనకాదిపూర్ణేందుబింబాస్యల నిండ్లకనిచి
తే. ప్రాణపద మైనధనరాజుపట్టిమీఁది, బాళి త్వర నేయ రంభ లోపలికిఁ బోయి
కాసె చనుకట్టు బంగరుగజ్జె లాది, గా వదలి శీఘ్రమున జలకంబు లాడి. 175

సి. ఎలమాదళపుమేలిజిలుగుపావడ చూచి వల దని చలువపావడ ధరించి
చంద్రికపనివన్నెచేల యే లని హొన్ను జిగిబుసాపనిచీరఁ గట్టి
కస్తూరికాచర్చ సిస్తు గా దని నీటుగాఁ దావికుంకుమగంధ మలఁది
జంటము త్తెపుకుట్టుజంటరవిక మూని రహియించుమొగ్గలరైక దొడిగి
తే. కపురతిలకంబు ముత్యాలకమ్మదోయి, తారహారము మగతాలదండ రెంట
పేట పాపటబొట్టును నీటు గులుక, నాత్మ కింపైనసింగార మవధరించి. 176

క. ఎడ లేక కపురవాసన, లడరెడిబొగాలు కొన్ని యాకుమడుపులుఁ

బడఁతుక వడి నిడుకొని వెం,బడిఁ బడి రా రంభ సంభ్రమంబున వెడలెన్. 177

వ. ఇవ్వాడువున నిల్లు వెలువడి యప్పల్లవాధర నలకూబరోపగూహానోల్లాసంబునఁ బయలుదేఁ మేలినలివెసరిగంచువలువపై శాణిశాలున మేలముసుంగిడి శరద్ఘనంబులో వెలింగెడునెలరేఖం దృణీకరించి మగతాలపంజరంబునఁ జెలరేఁగు వలరాయనిపట్టంపురాచిల్క కనుంగుచుట్టం బై దిట్టతనంబుతో నవనిధిపట్ట భద్రునిపట్టణపథంబు వట్టి పదంబులం బెట్టినమెట్టియలు కటకటంబులతో బిట్టుగా మెరయ రజతగిరి కరుగుదెంచె నట్టిసమయంబున. 178

క. అరుదెంచి తోడిచేడియఁ, బరికించి సమీప మయ్యెఁ బడఁతిరొ యలకా
పుర మిదె యదె యాచక్కని, దొరబంగరుమేడ యనుచుఁ దొయ్యలి యపలన్.

మ. కనియెన్ మత్తగజోత్కరోత్కరజఘాత్కారోత్కటాంభఃకణా
ర్ద్రనభఃప్రాంచితతారముక్తసురనదీరంగత్తరంగాబ్జరం
గనటద్ధాతృతురంగసంఘుఘునశంకాక్రద్విసీలాంశుకే
తనదీవ్యద్రథఘూరముక్తదశముఖోద్యద్వాహినీవారమున్. 180

క. కని యివి రావణసైన్యము, లని తెలిసి వయస్యఁ జూచి యస్రులు మార్కొల్
చనరా దీ తెరువున నిఁకఁ, జనఁ దగు గిరిమీఁద మనకు సకియరొ యనుచున్.

క. ఆలలనామణి యసురుల, పాలెమునకుఁ గొంత తొలఁగి పావననంద్రా
కూలంకషయవ్వలిదరి, కేళీవనిఁ జొచ్చె నిజసఖీకల్పముతోన్. 182

రంభ నలకూబరునికడకుం బోవుచు రావణుం డున్నయుద్యానవనంబునకు వచ్చుట

తే. ఇవ్విధంబున దశకంఠుఁ డేకతమున, నున్నయెలదోఁటయే దైనయోగమునను
లేమపులియున్న పొగసొచ్చు లేడిపగిది, జొచ్చియచ్చోటు మెచ్చుచువచ్చునపుడు.

సీ. అప్పద్మనయనకీలొక్కప్పునఁ జుట్టినవిరిమల్లెసరములపరిమళంబు
లకొమ్మనుదుట సోయగముగా దిద్దినగర్పూరతిలకంబుకమ్మతావి
యబ్బోటిబిగిగబ్బిగుబ్బల నలఁదినకుంకుమగంధంబు క్రొత్తవలపు
లచ్చెల్వచెవినంది నమరుసంపెగపువ్వుచాయలజవ్వాదిసౌరభంబు [పంక్తి

తే. లమ్మెఱుఁగుఁబోఁడి పుక్కిటతమ్ములమున, బుగులుకొనువాసనయుఁ గొనిపోయి
ముఖునియాసలు సఫలత మెనయ నెదురఁ, బెట్టెఁ జలపాదితెమ్మెరపిన్నవాఁడు.

శా. అయ్యామోదము నాసికాపుటగతం బైనఁ దశాస్యాసురుం
డయ్యారే పరమాద్భుతం బయినదివ్యామోద మేతెంచె నే
యెయ్యారంపుమిటారి చేరినది యీయుద్యానభూభాగమున్
వెయ్యేలా యటు లైన భ్రాంత నిపుడే వేనోళ్లఁ గీర్తింపనే. 185

వ. అని తలంచుచు నిజాగ్రభాగంబున. 186

క. కరకంకణపదమంజీ,రరవంబులు దిశల నొరయ రశనయు మెరయన్

మరుగజ్జెలగుట్టుమువలె, సరభసమున వచ్చువేల్పుసానిం గాంచెన్. 187

క. కని నివ్వెఱపడి భ్రమఁ గొని, తనువు మఱచి కొంతవడికిఁ దనుఁ దెలిసి దశా
ననుఁ డవ్వనితతనూవిల,సనములు పలుమాఱుఁ బొగడసాగెఁ దనలోన్. 188

సీ. మించి దృష్టికి మిఱుమిట్లు గొల్పెడునిది తెలియఁ గారుమెఱుంగుఁదీఁగెయేమొ
కాఁకైఱుంగున కిట్టికళ గలదే యిది సొబ గైనవెన్నెలసోగ యేమొ
వెన్నెలసోగ కీచిన్నె లున్నవె యిది మరునిరాచిల్కసాంబ్రాణి యేమొ
చిలుకసాంబ్రాణికిఁ జెలువంపునడ లుండునా యిది కలికిరాయంచ యేమొ

తే. కలికిరాయంచ కీసోయగంబు గలదె, యిమ్మెగల దిది జాళువాబొమ్మ యేమొ
జాళువాబొమ్మ కీవిలాసములు గలవె, మెచ్చ నగునచ్చరవెలందిమిన్న యేమొ

మ. మదనుండే సృజియించె దీని నజుపై మా యొడ్డి లే కున్న నీ
యుదుటుంగుబ్బలపొంక మీమొగములో నొయ్యార మీమేనిలో
కుదు రీకన్నులబెళ్కు లీతళుకుకీల్గొ ప్పున్నశృంగార మీ
పదియార్వన్నెపసిండిచాయ మఱి యేపద్మాక్షికిం గల్గునే. 190

సీ. కలువ లీ డనవచ్చుఁ గలువల కిటువంటిసొగసుఁడాలు మెఱుంగుచూపు లున్న
జక్కవల్ సాటి నాఁ జను జక్కవల కిట్టియెడ లేనిపొందిక లెపుడు నున్నఁ
దేంట్లు ట టనఁ దగుఁ దేఁటు లీసీటున గుంపుఁ బాయక జత గూడి యున్న
జిందంబు సరిపోల్పఁ జెల్లుఁ జిందమున కీయందంపుఁ జెలుఁగుచె ల్వంది యున్న.

తే. నెఱుల సాధర్మ్య మించుక యేని లేని, వాని నెటువలెఁ బ్రతిసేయ వచ్చుదీని
జళుకువాల్గన్నులకు గుబ్బచన్నులకును, గప్పుకీల్గొప్పునకు మెడయొప్పునకును.

ఉ. పచ్చలకంకణమ్ములును భాసిలుదాపలికేల జాళువా
కుచ్చెలకొంగు దాల్చి తళుకుందెలిచెక్కులు చెమ్మరింపఁగా
హెచ్చుపిఱుందుభారము సహింపక నెన్నడ లింత కొంచఁగా
నెచ్చటనుండి యొచ్చటికి నేఁగెడునో యిది యొంటిపాటునన్. 192

మ. సునువాలూఛ్పుల బెళ్కునెమ్మొగమునందుం దెల్ల మా తెల్వి గు
ల్కునడల్ గిలుకునుత్తరంబు పలుకోర్కుల్ సంతసంబుం బెనం
గొనుభావంబు సఖీహితోక్తులపరాకుఁ మీఱు నిక్కమ్మ యొ
క్కనిపై మేల్పడి యేఁగుచున్నసొలపుం గాన్పించె నాచూడ్కికిన్. 193

సీ. ఏమోహనాంగుఁ డీయెలనాగముచ్చటల్ వించుఁ గౌఁగిట గారవించునొకొ
యేయెమ్మెకాని కీయింతి వాతెఱతేనె లిచ్చి పైకొని రమియించునొకొ
యేమనోహరుఁ డీవధూమణీమణితంబుచేఁ బారవశ్యంబుఁ జెందునొకొ
యేవన్నెకాని కీలావణ్యవతిగోటిచెనకులు కళ లూరఁ జేయునొకొ

తే. యీవెలఁదిజన్మనామంబు లేమియొకొ, మేలుగొని నన్నురతికేళినేలదొకొ
యేలకుండిన దీని నే నేల విడుతు, ననిదశాననుఁ డుద్భ్రమత్తి నట్టె లేచి. 194

ఉ. బావురుగానిఁ జూచి వెఱ పైకొనఁ దల్లడ మందుమారుతో
జీవలె గుండె జల్లు మనఁ జేడ్పడి వేల్పు వెలంది పోవ నా
త్రోవకు నడ్డమై నిలిచి తొయ్యలికేల్గనఁ బట్టి నిల్పి సొం
పావహిలంగ దానిమొగ మట్టెఁ కనుంగొని రావణుం డనున్.
195

రంభారావణసంవాదము

ఉ. ఎవ్వరిదానవే జలరుహాక్షణ యెయ్యది పేరు దెల్పవే
జవ్వని యెవ్వనిం దలఁచి చయ్యనఁ బోయెదవే మిటారి నీ
జవ్వనమున్ విలాసమును జక్కఁదనంబును నీటుఁ జూచినన్
బువ్విలుకానికైన భ్రమ పుట్టు గదే భువనైకమోహినీ.
196

సీ. కురులు నున్నఁగ దువ్వి కొప్పుఁ బెట్టిననీటుఁ గనుఁగొన్న మోహాంధకార మొదవు
నైకలోఁ గుల్కుతోరంపుగుబ్బలకుంకుమపుఁబూఁతఁ గనుఁగొన్న మలయు రక్తి
చెవిసంది హొయలుగాఁ జేర్చినతొగరేకు దిలకింప నామోదములు జనించు
సొగసుకుచ్చెలముడి జోక శోభిలునాభిఁ జూచిన మరునడి సుళ్లు వొడముఁ
తే. గప్పురపురేఖ దగునెమ్మొగంబుచందు, రహివిలోకింప మరిచందురా గరంగు
నింతసింగార మూని యీయింతిఁ గూడి, యెందుఁబోయెద వీవేళయందుబాల.

సీ. దినము ఫలాహారమునఁ దపింపఁగఁ గదా చిలుకలు నీలాగు పలుక నేర్చెఁ
దలిరుటాకులు దిని తప మూనఁగాఁ గదా పైకంబు నీపాటి పాడ నేర్చె
నలరుతేనియ లాని యడవినుండఁగఁ గదా యళులు నీచూపుల ట్లలర నేర్చె
జలము గ్రోలి తటాకముల వసింపఁగఁ గదా యంచ నీనడలసోయగము నేర్చె
తే. నెలఁత యిటువంటినీమాట నీదుపాట, నీసొలపుచూపు నీనడల్ నెమ్మి వినఁగఁ
గనఁగఁ ధీరకునెసామాన్యకామికులకుఁ, బలుతపంబులుగావించిబడలకున్న.198

ఉ. కొప్పాకచేతఁ బట్టి మదిఁ గోరిక లీరిక లెత్తఁ దేనియల్
చిప్పిలుమోవిఁ గ్రోలి నునుచెక్కిలి నొక్కుచు గుబ్బ లంటుచుం
గప్పురవీడె మిచ్చి తమకంబున నీవి వదల్చి యంత నీ
గొప్పపిఱుందుపై నొలసి కూడినమేటికి స్వర్గ మేటికిన్.
199

చ. పలుకులు వేయు నేల నిను బాల కనుంగొనినంతనుండియుం
జిలుకపటాణిరాతు త్వర సేసె నిఁకం దమి నిల్పఁ జాల నీ
మొలకమిటారితేటనగుముద్దుమొగం బొకయింత యొత్తి తొం
గలినును తెప్ప లార్చి గడకంటఁ గనుంగొని కౌఁగిలింపవే.
200

ఉ. లోకము లేలువేల్పుదొరలున్ సురలున్ నరులున్ భయస్థులై
చేకొను మంచు నన్ను నుతి సేయుచు మ్రొక్కుదు రట్టివాఁడ నే
నీకు నిజంబుగా వలచి నేఁ డిదె యంజలి చేసి మ్రొక్కెదం
జేకొని మోవితేనె దయ సేయఁ గదే తగదే కలంపఁగాన్.
201

మ.అనుమానింపకు నన్నువంటిపురుషుం డాశించినం ద్రోచిరా
జని వేఱొక్కని డాయ నాయమఁటె నాయందుఁ విమర్శించి చూ
చిన గోరంత కొఱంతయుం గలదె నీచెల్వంబు సాఫల్యముం
గన నాముచ్చట దీర్పవే యని బలాత్కారంబు గావించినన్. 202

క. గడగడ వడఁకుచు నుడువులు, తడఁబడ సి గ్గడర నెడఁద దడదడ మనఁగా
జడుపుంజెమ్మట నొడలుం, దడియ దశాస్యుఁ గని రంభ తడయక పలికెన్. 203

ఉ. వేడుకకాండ్రకై తిరుగువేశ్యల నాడినజాడ నన్ను ని
ట్లాడఁగఁ బాడి యాానె దనుజాధిప మామువు నీవు నీకు నేఁ
గోడల వావి దప్పుదురె కోవిదు లన్యులు మోహదృష్టిపై
నాడిన మాన్పు నీవె కలియం దమకించెద వేమి సేయుదున్. 204

చ. పొలు పగు బ్రహ్మవంశమునఁ బుట్టి శ్రుతుల్ పఠియించి ఘోరని
ష్ఠలఁ దపముల్ ఘటించి బహుసత్క్రియ లూఁదినమిమ్ముఁవంటి పె
ద్దలె తగువావియుఁ వరుసఁ దప్పి చరించిన నమ్మచెల్లగా
ఖలు లిఁకఁ బాయ నేరుతురె కాపథముల్ దనుజేంద్ర నావుడున్. 205

క. పకపక నగి దశకంఠుఁడు, సకి నాతనుజునకు నీవు సతివై కోడం
డ్రిక మెపుడు చేసితివి నీ, మొకమే నే నెఱుఁగఁ దెల్పుము నిజం బనినన్. 206

శా.అంభోజానన పల్కఁ దావకసుతుం డౌనేకదా యంచితా
రంభుం డానలకూబరుం డతఁడు భార్యం గా ననుం జేకొనెఁ
రంభానామము దానఁ గోడలిని గానా నీకు నీపట్టితో
సంభోగించినయప్పుడే తెలియు మీచందంబు దైత్యేశ్వరా. 207

ఉ. నీకొమరుండు మెచ్చుటకె నేఁ డిటువంటిమనోజ్ఞ వేషముఁ
జేకొనిపోయెదఁ విడువు శీఘ్రమె పోవలె వేచియుండు నా
రాక కతండు విక్రమధురంధరుఁ డించుక యల్లెనేని చీ
కాకువడుఁ జగంబు లదిగాక తపోధనవఁతుఁ డారయన్. 208

క. నన్నుఁ గని కోడ లనుచును, గన్నులఁ గప్పుకొని ప్రియము గావింతురు మీ
యన్నయు వదినెయు నటువలె, మన్నింపఁగఁ దగదె నీవు మామువు గావే. 209

చ. కొమిరెలు నీకు లేరె పదికోటులు వత్తురు కోరితేని నీ
తమకము మేర గాదు సుతుదారను బట్టి దశాస్యుఁ డెంత య
క్రమ మొనరించెఁ జూడు మనరా సరివా రపకీర్తి హేతువౌ
నిమిషసుఖంబుఁ గోరి జననిందలఁ బొందుదురే భవాదృశుల్. 210

మ. తగదయ్యా దశకంఠ వంశగుణవిద్యాశ్రీలఁ బోకార్చుచేఁ
త గదయ్యా యిది తాల్మి నఁ విడిచి పెద్దల్ పన్న త్రోవఁ మెలం
గి గురుత్వంబు వహింపవయ్య యని యగ్గీర్వాణి ప్రార్థింపఁగా

నగుచుఁ దైత్యుఁడు రంభవా తెలసెఁ గాంతా నీతొడల్ చూచినన్. 211

సీ. పొండరీకనిరూఢిఁ బరఁగువారికిఁ గాక కలికి నీకనుదోయిఁ గాంచఁ దరమె
హరిమేతికలనఁ బాయనిధన్యులకుఁ గాక పడఁతి నీలేఁగౌను పట్టఁ దరమె
తెల్లికైదువులఁ దారసిలుశూరులకుఁ గాక చెలి నీకటాక్షంబుఁ జెందఁ దరమె
ధర్మసంగతి మీఱఁ దగుధీరులకుఁ గాక చెలియ నీకనుబొమల్ తెలియఁదరమె

తే. రాజసూయక్రియాలీల రహి వహించు
సుగుణులకుఁ గాక నీనుద్దు మొగము దొరయఁ
దరమె యితరుల కతనుండు తఱిమె నన్నుఁ
దర మెఱిఁగి చన్నుఁగవఁ జేర్చి తరుణి ప్రోవు. 212

చ. కులిశముచేతఁ గానిపని కోమలి నీనునుసోగకల్కివాల్
తళుకుమిటారిచూపులె కదా నెఱవేర్చు బలారికొల్వులోఁ
గలవెలయాండ్ర కెల్లను శిఖామణి వీవె కదా ముఖక్రియ
సలిపెడివారి కంచితఫలంబు గదా నినుఁ గూడి యుండుటల్. 213

చ. వెడవిలుకాఁడు నఁ బరిభవించె నీకఁ నిను మానఁ జాల నె
క్కడిపెడవావు లెన్నెదవు కామిని యొక్కడ నేను మామ నె
క్కడికొడు కేటి కోడలవు కంటిమె యచ్చరమచ్చెకంటి కై
క్కడ నొకరుండె భర్త యనఁగా విని యుంటిమె తక్కఁ లేటికిన్. 214

మ. అలివేణీ పదిలోపలం బదునొకం డై యుండెనో లేదొ జ
క్కులరేరాయలపట్టి యంతటనె నీకఁ వాఁడు నిక్కంబుగాఁ
జెలువుండే కద నీకు మామ నగుదఁ జేజేలకుఁ నీకునుం
గలవే వావులు నన్ను మాత్రము వితా కారింతురే మాటలన్. 215

సి. జనకుండు సుతుఁడును జన్నంబు సేసిన వనిత వా రేమి కావలయు నీకు
నన్నదమ్ములు సోమయాజులై వెలసిన వనిత వా రేమి కావలయు నీకు
భావయు మఱఁదియు బవరానఁ గూలిన వనిత వా రేమి కావలయు నీకు
నల్లుఁడు మామయుఁ ననిఁ ద్రెళ్లి వచ్చిన వనిత వా రేమి కావలయు నీకు

తే. వావి వరుసలు గణియింప వచ్చితేని, వనిత మాతోడ మాటాడ వశమె నీకు
జాలు నీక నేల ర మ్మని కేలు వట్టి, బాలఁ గొనిపోయి చెంగల్వపాన్పుఁ జేరి.

సీ. తమకించి యొడినుంచి తమ్మిఁబోలినమోము జిగి దక్క మోములు చేర్చిచేర్చి
యెలతూండ్లనగుబాహువులుగుందబెడిదంబు లగుసందిళ్లులసందినదిమి యదిమి
లవలీదళములట్ల సవ్వరై నచెక్కులు వాఁడువాఱఁగ ముద్దులాడియాడి
చిగురుఁ గేరెడుమోవి నొగిలించి పలుగెంపు లడరఁ జేయుచుఁ దేనె లానియాని

తే. కుసుమమంజరు లన మించుగుబ్బచన్ను,లగడుపడ బెట్టు కరముల నలమియలమి
నీవి సడలించి బడలించి నెలఁత నపుడు, కఠినరతుల నలంచె రాక్షసవిభుండు.

మ. అక్కృతాశ్లేష మవీక్షితాన మయుక్తాలాప మవ్యంజిత
భ్రుకుటీకప్రణయం బకల్పితసక్కత్పుంభావ మవ్యక్తబం
ధకళామగ్న మలబ్ధకూజిత మసందష్టాధరం బయ్యె దై
త్యకులేంద్రుం గరఁగించె దానిరత మాహా వానిమే లెట్టిదో. 218

మ. కటిచక్రంబు చలించె హారగతముక్తాతారకల్ గా లె నం
తట మో మ్మదొగజేనిఁ గుంతలవిభా ధ్వాంతంబు వ్యాపించె ను
త్కటవక్షోజగిరుల్ వడంకె నవలగ్నవ్యోమముక్త మేఖలా
ర్భటి మ్రోసెఁ దనుజుండు బల్మి మెయి రంభం బట్టి భోగింపఁగన్. 219

సీ. రాజహంసవిహారరమణీయతార్హ్మ మా కొలని లులాయంబు కలఁచినటులు
సింధునాయకుపొందు సేయఁ బోయెడితరంగిణి మదేభము గలఁగించినటులు
పున్నాగసంశ్లేషమున కెక్కు నెలతీఁగెఁ జెనకి గాడ్పు చలింపఁ జేసినటులు
వలరాజుచే మించువహిఁ గాంచి దులకింప నలయంచఁగిటి నొంచి యలఁచినటులు

తే. ధనవిభునిపట్టి గనునట్టితలఁపు ఘట్టి, యేఁగురంభను బలిమిమై నిటుల పట్టి
బెట్టిదపుకేళి నలమటఁ బెట్టి విడిచి, పెట్టె దశకంఠుఁ డామేలు కట్టి వెట్టి. 220

వ. ఇట్లొక్కవడి నమ్మొక్కలినగరక్కసిచుక్కలరాజుచేత నొక్కవడువున విడువంబడి
వెంబడిం బడి నిబ్బరంబుగాఁ దఱుముగబ్బి బెబ్బులివాతికిం జిక్కియుం జిక్కక
మగుడినహరిణికరణి రాహుముఖగహ్వారంబునం బడి బయలుదేఱిన చంద్రకళ
చందంబున నుద్దండగ్రహతుండాగ్రనిహతిఁదప్పి వెలువడుచిలువచెలువచెలువునఁ
జెదరినముంగురులతో బెదరినబెళుకుచూపులతోఁ బ్రిదిలిన నీవీబంధంబుతో
వదలినకేశపాశంబుతోఁ బగిలినబింబాధరంబుతో నొగిలినచెక్కుటద్దంబులతోఁ
గరఁగినకపురంబుతిలకంబుతోఁ బెరిగినతారహారములతో బడలిన నెమ్మొగంబుతో
వెడలినయశ్రుజలధారలతో సొలసినకన్నుఁదామరలతో నలసినకోమలాంగ
కంబులతో వాడినవిరిసరులతో వీడినభూషణంబులతో నసియాడుచిన్నియడు
గులతో వసివాడు నెన్నడుముతో నలఁగినగబ్బిగుబ్బలతోఁ గలఁగిన నెమ్మనం
బుతో గాసివడినజఘనంబుతో వాసి చెడినతనుకాంతితో వ్రీలినకంచుకంబుతో
రాలినచేర్చుక్కముత్యములతోఁ బొలుపులేనియంగరాగంబుతోఁ దలఁప
రానిదీనభావంబుతోఁ గసిగందినబాహులతలతో వెసఁ గుంది న పెంకొడ
లతో నెడలేనిగోటిచెనకులతోఁ గడలేనిచింతాభరంబుతో నాకారంబుఁ దాల్చి
వచ్చినశోకరసాధిదేవతవలె నద్దైన్యయువతీమణి మ్రోవ కెదురువచ్చియూఁతఁడించి
మచ్చికమాట లాడునెచ్చెలికైదండ గొని యలయుచు సొలయుచు నిట్టూర్పు
నిగుడించుచుం జని చని 221

మ. అలకాపట్టణరాజమధ్యమున నీ టౌనీలపుంగోటలో

పలిబంగారుహజారముక గడచి నుక బ్రాఁగెంపుతామేడలో
నలుక గీల్జడ గొట్టుకేళికిని జోహారిడ్డ కెందమ్మిబొం
దళపుక రౌతును వ్రాసినట్టిపడకింటక మించుపూఁబొన్పునన్. 222

సీ. హెచ్చువాసనవక్క లిచ్చి చుట్టినయాకుమడుపు లీఁ దివిరెడునడపదాని
వినికివేళ యి దంచు వీణె మెచ్చుగ మేళవించి తెచ్చినగానవిద్యదానిఁ
బొలివోనినేర్పుతోఁ బూవుఱెత్తులుగట్టి వేడ్కఁ గానుక లిచ్చువిరులదానిఁ
బరిహాసకులు నటుల్ బయకాండ్రు మొగసాలఁ గాచినా రని తెల్పుకటికదాని

తే. నించుకయుఁ దేఱి చూడక నెందుమోఁది
హాళియును లేక యింత ప్రొద్దాయె రంభ
రాక యున్న దదేమికారణమొ యనుచు
దలఁచు నలకూబరునిఁ జేరి తలిరుబోఁడి. 223

క. అడలుచుఁ గాటుకకన్నీ, రుడుగక జడివట్టి కురియ నొడలు గడగడక
వడకఁగ నిట్టూర్పులసెగ, లడరఁగ దీనగతి నతనియడుగుల వ్రాలెన్. 224

వ. ఇవ్విధంబున. 225

చ. అడుగుల వ్రాలి యేడ్చుజవరాలి విరాళియు వింతత్తఱిం
బడరఁగ లేవ నెత్తి యొడియం దిడి చేలకొనం గనుంగవక
జడిగొనునశ్రువుల్ దుడిచి జాఱెడి క్రొమ్ముడి చక్కఁ బెట్టి యా
బిడ మొగ మట్టె కన్గొని కుబేరునికూరిమిపట్టి యిట్లనున్. 226

సీ. కవజక్కవలఱెక్కఁ గాంచునీచనుదోయి కలికి యేకతినుండు గాసిపఱిచెఁ
గొదమతుమ్మెదలట్లుపొదలునీనెఱికురుల్ చెలియ యేమలినుండు చిక్కుపఱిచె
వెలలేనికళలతో వెలయు నీనెమ్మోము వనిత యేవికలుండు వాడుపఱిచె
నంటినఁ గందుపూవంటినీనును మేను మగువ యేదుర్జాతి యగడుపఱిచె

తే. నెలఁత యేచలచిత్తుండు నీపిసాళి, కలికివాల్గన్నులను నీరు గ్రమ్మఁ జేసె
దరుణి వివరింపు మేనీచతముఁడు మోఁది, చెఱుంగక ని న్నింతఁ జేసె ననిన.

ఉ. కోమలి వంత నుస్సు రని కుందుచు మేను సెరుర్వఁ గేలుకెం
దామరదోయి మోడ్చి ధననాయకనందనుఁ జూచి పల్కె నో
స్వామి నినుం గనుంగొనెడివాంఛ దివంబుననుండి యీవయ
స్యామణితోడఁ గూడుకొని చయ్యన నే నిట కేఁగుదేరఁగన్. 228

మ. ననుఁ ద్రోవం దిలకించి పంక్తిముఖుఁ డన్యాయంబునం గేలుప
ట్టినచోఁ బట్టి రమించినట్టితెలిగంటిం బట్టి భోగింప వ
చ్చునె మామా తగ దంచుఁ గోడల నటించుక జాలఁ బ్రార్థించినక
వినఁ డద్దుష్టుఁడు బల్మిఁ బట్టి చెఱచెక వేమాట లిం కేటికిన్. 229

చ. తగవును ధర్మ మూఁగొననిదైత్యునికిం బలుకాన దిక్కులే

కగపడి గాసిఁ బొందు మని యంబుజగర్భుఁడు వ్రాసి యుండఁగా
వగ లిఁక నేల యైన బలవంతుఁ డొకం డిటు చేసె నంచు నీ
మొగమునఁ దెల్పి నీహృదయముఁ నొగిలించుట కార్తిఁ జెందెదన్. 230

చ. అగముల వ్రక్కలించుకులిశాయుధునంతటివానివీటిపై
జగడము సేయఁ బోవునెఱసాహసి పట్టిన నాఁడుదాన నే
వగ విడిపించుకోఁ గల నవారణ మానము పోకముందరఁ
దెగువకుఁ జొత్తు నన్నఁ గువిధిఁ విధి చేసె నమర్త్యకాంతగాన్. 231

నలకూబరుండు రావణుని శపించుట

క. నలకూబరుబిగికౌఁగిట, నలరుచు సుఖియించు రంభయఁట యిరువదిచే
తులరక్కసిబలుసందిటఁ, గళవళ మందునఁట దైవగతి కే మందున్. 232

మ. అనుమాటల్ విని గుండె దిగ్గు మనఁగా నాస్యంబు కెంపమ్మితో
నెన గాఁ గన్నుల మంట లంటికొనఁగాఁ నీర్ష్యాభిమానంబులఁ
బెనుగాయంబుల నాత్మ నొప్పికొనఁగాఁ బేరల్క శాంతిక్షమల్
సనఁగా నన్నలకూబరుండు దనుజుఁ శాపింప నుద్యుక్తుఁ డై. 233

మ. తనలో నొక్కముహూర్త మయ్యసురకృత్యం బెల్లఁ జింతించి వీ
ని నిరోధించుట మంచికార్య మనుచుఁ నిష్కర్ష గావించి ది
గ్దనఁ బూఁబౌనుపు డిగ్గి దోయిటను గంగాతోయముం బూని బు
ద్ధి నిరూఢస్థితి మించి రావణుని నుద్దేశించి సక్రోధుఁ డై. 234

ఉ. ఈదనుజుండు కోరిక వహింపనిరంభను బల్మిఁ బట్టిన
ట్లాదట నింక నొప్పనిమృగాక్షుల బల్మిని బట్టెనేని స
మ్మోదము దీఱి నంత శిరముల్ పదియుం బదినూఱువ్రక్క లై
మేదిని గూలుఁ గావుత నిమేషములో భువనంబు మెచ్చుఁగన్. 235

మ. అని శాపోదకముల్ విసర్జనము సేయఁ దేవతల్ మెచ్చి బో
రన వర్షించిరి పుష్పవర్ష ము లవార్యస్ఫారధారాధర
స్వనగంభీరమృదంగఘోషముల దిక్చక్రంబు భేదిల్లె నం
దునఁ గౌఁబేరి నుతించుచుఁ సతులు సంతోషించి రెంతేనియున్. 236

క. ఆపౌల స్త్యకుమారుని, శాపము విని పంక్తిముఖుఁడు సంతాపించెఁ
బ్రాపించె నాఁటనుండియుఁ, గోపనలమనోంబుజానుకూలత్వంబున్. 237

వ. తత్సమయంబున. 238

శా. అన్నాళీకభవప్రదత్తవరమాహాత్మ్యంబునం గ్రూరుఁ డై
యెన్నం డెవ్వరి రావణుం డతనిదుష్టేచ్ఛల్ నివారించె నే
డన్ననా నలకూబరుండె ప్రబలుం డంచుఁ సుధాంధుల్ నుతుల్
పన్నఁ సాగిరి కారణం బడినబాలల్ వొంది రానందమున్. 239

క. అలప్రియురాలికి నిటువలె, నలకూబరుఁ డుత్సవం బొనర్చి తదీయా
విలభావ మడఁచి యిచ్చకు, వలసినటుల మెలఁగె రామ వసుధాధీశా. 240

ప్రభాతవర్ణనము

వ. అని పల్కి యగస్త్యమహాముని చంద్రుండు వెండియు రామచంద్రున కిట్లనియె.

సీ. పొండరీకసమృద్ధిఁ బాపఁగా శశికీర్తి మలఁగె నా వెన్నెలల్ కలఁక బాఱెఁ
బతివివర్ణత స్రుక్కుసతులకన్నులపోల్కి రాజు చెన్నుఁ జకోరములు బడలెఁ
బద్మినుల్ వెతఁజెందఁ బరిహసించినదోషమున నాఁగఁ గుముదిను ల్మురువువోఁగెఁ
బొంథసంహారపాపమున మూర్ఛిలె మారుఁ డన రతికుచముల నలసి తూఁగె

తే. నిదుర లుడిగి పునారతి కెదల వ్రాలు, వాలుగంటులయూనెముత్యాలసరుల
శైత్యమున నుల్కిపడి రభసమునలేచు, తత్పతులనవ్వె దీపికల్ ధవళరుచుల. 242

ఉ. కంతురణాంతతాంతవిటభుగ్నకణాపనయప్రవీణసౌ
ధాంతరభామినీవ్యజనతాంచితవృత్తకుచోత్తరీయచే
లాంతమృగీమదాగురుసితాభ్రపటీరవిశేషవాసనా
క్రాంతము లై దిగంతములఁ గ్రమ్మె నిశాంతమరుత్కిశోరముల్. 243

క. మునికొని వేకువఁ దనగిరి, దినమణి గనఁ దివురుపూర్వదిశకుం గొనఁ జూ
పిన ముంగరము త్తెమువలెఁ, గనఁబడియెఁ వేగుచుక్క కలధౌతరుచిన్. 244

ఉ. కాయజుబారి కోడి మును గౌతమికై తమకోడిజాతివాఁ
డాయె సురేంద్రుఁ డట్టిదొర నాఁగి జయింప దశాస్యుఁ డీయెడం
బోయెడు ని త్తెఱుంగు వినుప్రోలికిఁ దెల్పుద మంచు బెట్టుగాఁ
గూయిడుచున్నవో యనఁగఁ గుక్కుటముల్ రొద సేసె దిక్కులన్. 245

క. తమి విధుఁ గలసినయంబర, రమపులకాంకురపరంపరలు దోడ్తోఁ ద
త్సమయశిశిరానిలునిచే, సమసెనొ యనఁ దారకావ్రజంబు లడంగెన్. 246

క. చెలిమికి నినుండు బలుకర, ములతోఁ జనుదేర మిన్నుముట్టినయుదయా
చలపతికి వేళ వీచిన, తెలివీచోపుజిగిఁ దూర్పు తెలతెల నయ్యెన్. 247

తే. ఎందు ద్విజరాజునామించుచందమామ, మనలనిద్రాంధకారాబ్ధిమునుఁగఁజేసె
మేలుకొలిపె నినుం డెంతమిత్రుఁ డనెడి, భాతిఁ బులుఁగులు కలకల పలికె దిశల.

చ. లలితమరందకాంక్షి ముకుళంబులఁ జిక్కినకైతవంబునం
బిలుకల నాంధ్రసూక్తి విడిచిపెట్టి నిశం బ్రతిపక్షబంధు లౌ
కలువల కొద్దికై యవియుఁ గందినఁ గ్రమ్మఱఁ జేరుతేటులక్
గలకల నవ్వెఁ బద్మినులు కమ్రతరాచ్ఛవిభాచ్ఛలంబునన్. 249

మ. గిరిభృద్వక్షముఁ బాసి తావి కిర వౌ కెందమ్మి పూమించుటు
ప్పరిగ శ్రీవెలయ సరోవరసభాభాగంబున మించె బం
భరభామామృదుగానములో కవివరప్రత్యగ్రపద్యార్భటుల్

తరళోత్తుంగతరంగరంగవిలసత్కాదంబినీలాస్యముల్. 250

చ. అలయక యెల్లెడ మెలఁగి యం దొకచో నితరేతరాననం
బులు దిలకించి యొండొకటి మూర్కొనుచుఁ దమిఁ జేరి చంచువుల్
గళముల నుంచి నిల్చి యెఱికల్ తనువుల్ గదియించి చొక్కుచూ
డ్కులు నిగుడం బయోహకుడుంగములఁ విహరించె జక్కవల్. 251

శా. ఆందోళింపఁగఁ జేసె ముందు రజతాహార్యంబు లంకేశ్వరుం
డెందుం దుర్జయుఁ డింద్రవీ డొరయుచో నే మెంచునో వాఁడు సొం
పొందం గానుక యిత్తు నంచుఁ దొలిగట్లుత్కంఠతో నెత్తుమేల్
చందాకెంపు లెఱుంగునఁ దనరె భాస్వద్బింబముం దూర్పునన్. 252

శా. పద్మంపుఁ బలుచిల్వరాపడగనుఁ బ్రాఁగెంపుఁజాచాయలఁ
డిగ్గం ద్రావి నవారుణాబ్జగృహవాటీభాగ్రమాసంచల
ద్దిగ్గాథస్తనకుంకుమద్యుతులతో రెట్టించి భాసిల్లెఁ ద
త్ప్రాగ్దిగ్వ్యతతథాతురాగరుచులఁ బాలార్కశోణాంశువుల్. 253

ఉ. అంతకు మున్నె రావణనిశాటకులేంద్రుఁడు వీతనిద్రుఁ డై
యంతికవాహినిఁ వెలయ నాహ్నికకృత్యము లాచరించి దు
ర్దాంతరణోత్సవంబునఁ బ్రథానసహోదరపుత్రమిత్ర సా
మంతసుహృద్భటోత్తములమన్ననఁ దోకొని సేన లుబ్బగన్. 254

స్రగ్ధర. కదలెం గంఖాణరింఖాగ్రనిహతి రజతగ్రావపాదాళి నుగ్గై
చెదరఁ హస్తీంద్రహస్తాంచితవమథుల జేజేలపెంద్రోవ లెల్లఁ
జొదు గొందఁ స్యందనప్రస్ఫురితగతులచే క్షోణి వ్రీలం బతాకల్
గదియఁ వ్యాపించుబల్‌చీఁకటుల రవిరథక్షత్త యంధత్వ మూనన్. 255

రావణుఁ డమరావతీపట్టణము ముట్టడివేయుట

చ. కదలి దశాననుండు లయకాలఘనాఘనగర్జితాభ్రము
ప్రదభటసింహగర్జన లపారగుహాకుహరంబు లానినఁ
బదులుగ మ్రోయువేల్పుమలపజ్జకుఁ బోయెఁ దదీయపాదముల్
చిదురుపఁ లై ధరం గలయఁ జేయుచు సేనలు గొల్వ నుద్ధతిన్. 256

ఆ. పోయి తత్సమీపమునకుఁ గానఁగ వచ్చు, వేల్పుపురము చూచి విస్మయపడి
చేరి యుపవనముల సేనలు విడియించి, యలప్రహస్తుఁ గని దశాస్యుఁ డనియె.

మ. కనుఁగొంఁ యమరావతిపురము గంగాఖేయతోయావగా
హనసక్తామర రాజితామరసపత్త్రాక్షీవిహారోత్థి ప
త్కనదంభఃకణమాలికాతులితముక్తారత్నశిల్పప్రక
ల్పనభాగ్యప్రవిభావలక్షితనభోభాగంబు భాసిల్లెడిన్. 253

సీ. ఈపట్టణలలామమే కదా శతమన్యు రాజసం బొందించురాజధాని
యీనగరీరత్న మే కదా బహుపుణ్యులు సేయు ప్రజ చేరుపుణ్యలోక
మీపుటభేదనంబే కదా యెల్లసౌఖ్యము లిచ్చు ననుఖ్యాతిఁ గన్నపదవి
యీపుర గ్రామణియే కదా రణరంగహతులు ప్రాపించు ప్రాప్యస్థలంబు
తే. కల్పవృక్షము లున్నశృంగారవనము, లీనివాసంబుననె కదా యెసక మెసఁగుఁ
గామగవిఁ గట్ట నిది గదా గాడిపట్టు, దీని వర్ణింపఁ బరమేష్ఠికైనఁ దరమె. 259

సీ. వీచాయఁ గన్న రేరాచఱావాకిళ్లఁ గొమరు మీఱినదివ్యగోపురములె
యేవీథిఁ గనుఁగొన్నఁ హీరవారప్రభాసాధారణోత్సేదసౌధమణులె
యేతోఁట లరసినఁ గేతకీపున్నాగసుమనోమనోహారిసురభిళములె
యేయిండ్లు చూచిన హీరతారచిరత్నరత్నసంపన్నతారాజితములె
తే. యెందుఁ జూచినఁ బలుకోర్కు లిచ్చుతరులె
యేడఁ జూచిన వేడుక లిడుకొలఁకులె
యెచటఁ జూచినఁ బ్రతి లేనికృతకగిరులె
యిటులఁ గా కున్నఁ బ్రఖ్యాతి యెటుల గాంచు. 260

మ. పరిఖాకారసురాపగాలహరికాపాండుద్యుతుల్ వజ్రభా
స్వరవప్రాచ్ఛతరప్రభల్ విధుశిలాసౌధాంశుయూథంబు లి
ప్పురిపైఁ గప్పినఁ జూడ నొప్పెఁ ద్రిజగత్ప్రాకార్యవైభవంబుఁ జయిం
పఁ రహిం బైకొనుకీర్తివైఖరిఁ బ్రహస్తా చూచితే నావుడున్. 261

చ. అది విని మంత్రి యి ట్లను సురారికులేశ్వర కీర్తి గాదు గా
యిది భవదీయవిక్రమసమృద్ధి నిజేశ్వరు నేమి సేయునో
త్రిదశుల కేమిచేటొ యని దీనత వెల్వెల నౌ పురీందిరా
సుదతివివర్ణ భావ మనుచుం గన నయ్యెడు నాదుచూడ్కికిన్. 262

మ. అసురాధీశ భవత్ప్రితాపశిఖి పై వ్యాపించె నాఁ బద్మ రా
గసముజ్జృంభితగోపురప్రభ యుదగ్రం బయ్యెఁ దద్ధూమజా
లసమశ్రీల విశాలనీలవలభుల్ గాన్పించెఁ దజ్జ్వాలల
న్లెసఁగెఁ ద్వారకవాటవిద్రుమరుచుల్ వీక్షింపు మీప్రోలునన్. 263

మ. తను రోధింపఁగ నేఁగు దెంచినమిముఁ దర్కించి ఖేచంబుఁ జెం
దినస్వర్గష్మిదృగశ్రుతోయకణపంక్తిం బోలె కేళిసరగ
కనదాభీలమరాళపక్షియుగరుక్చంద్రాతపశ్రీద్రవ
ద్ఘనచంద్రాశ్మ సువేశ్మజాలకగళద్వాగపూర మొప్పారెఁజిన్. 264

ఉ. ఈవఱ కిప్పురిఁ దివిజు లేలఁగఁ జూచినయట్టితప్పు చా
ల్దేవర నన్నుఁ బంపు మవలీలఁ ద్రివిష్టప మాక్రమించి యై
రావణదంతితోడ సురరాజును బల్విడిఁ బట్టి తెచ్చెదఁ

నా విని రావణుండు సిఱునవ్వున నాతనిఁ జూచి యి ట్లనున్.
265

ఉ. అంతటివాఁడ వౌదువె కదా యయినఁ మధుమేఘునాదదే
వాంతకకుంభకర్ణుల నరాంతకముఖ్యులఁ గూడి యిప్పురం
బంతయు నాక్రమించి చతురధ్వము లానుక నిల్వ్వఁ డంత జం
భాంతకుఁ డేమి సేయునొ యటన్న హసా దని యా ప్రహస్తుఁడున్.
266

సీ. కుంభనికుంభముఖ్యులతోడ నలకుంభకర్ణుండు దూరుపుగవనియందు
మాల్యవంతుండు సుమాలియు బలయుక్తిఁ దగ మేఘునాదుఁ డుత్తరమునందు
ధూమ్రాక్షరుధిరాక్షదుర్ముఖాదులఁ గూడి మధునికుంభుఁడు పశ్చిమంబునందు
మారీచముఖులతో నారావణాసురాగ్రణిఁ గొల్చి తాను దక్షిణమునందు

తే. నిలుచునట్లుగ నియమించి నిఖిలబలము
పంచి యందందు విడియంగఁ బంచి నాల్గు
గడల నాల్గుసముద్రముల్ గ్రమ్మినటులఁ
జెలఁగి పటువాద్యముల్ మ్రోయఁ జేయుటయును.
267

268

వ. అప్పుడు.

మాలిని—

ముగజపటహఢక్కాముఖ్యవాద్యస్వనంబుల్
పరదితిసుతసేనాపాలిఁ బల్మాఱు మించెఁ
సురలు చెవులు సోఁకఁ స్రుక్కి భీతిల్లి రాస్వ
పురి నలుదిశలందుం బుట్టె నుత్పాతకోటుల్.
269

సీ. నిండినగేహాముల్ నిండినట్లనె యుంచి బలువిమానము లెక్కి పఱచువారు
దగినవస్తువులతోఁ దమవారిఁ గొని భీతి నెగిరి మహర్లోక మెక్కువారు
నొకరితో నొకరు దెల్పక యథాయథ లయి యేడ కేడనుఁ బరువెత్తువారు
నెందుఁబోఁ గాల్గాడ కిండ్లలో మూలమూలలఁ జొచ్చివడఁకుతో నలయువారు

తే. నెచటఁ జూచినఁ బోనిత్తురే నిశాటు, లదిగొ లగ్గలువట్టి రిం కేటిస్వర్గ
మనుచుస్వర్లోకమునసా రెకఱచువారు, నగుచునడలొందిరమరాలయంబువారు.

సీ. రణశూరులకు నప్సరఃస్త్రీలతోఁ గూడి వీథి సరాళంబు వెడలఁ బాసె
సోమయాజులకు రంభామేనకలఁ గూడి శృంగారవనము వీక్షింపఁ బాసెఁ
బరమథార్మికులకు బసిఁడిమేడలనుండి వెలఁదులగానముల్ వినఁగఁ బాసె
సకలదివ్యోపపాదకులకు సఖులతో నలదేవనది నీఁదులాడఁ బాసె

తే. నున్న సురలకు నిండ్లలో నుండి యైన, సొరిది నటు నిక్కి తలలెత్తిచూడఁబాసె
నలబలంబులతోఁ గూడి యలబలంబు, లమరపురిఁ జుట్టుకొనునట్టియవసరమున.

చ. తలఁకునఁ గోటనల్లడలఁ దల్పులు వేల్పులు మూసి డాసి కొ
త్తళములపై నలంగములఁ దారొక్కని మారొక్కని విక్రమింపఁగాఁ
గలరణశూరు లైనయవికారుల వీరుల హెచ్చరించి పై

బలములరాకఁ దెల్ప సురపాలకుపాలికిఁ బోయి యయ్యెడన్. 272

సీ. శచిముద్దుమోమునఁ జూచుచు నాగకన్యానవీనగానము వినుఁ వింతహాయలు
వేల్పులమనవులు వినుచు నచ్చరమచ్చెకంటులనటనంబుఁ గాంచుమురుపు
ధనదాదిహితమంత్రిజనులతోఁబల్కుచు మునులవాదులకు నవ్వినయుహారువు
మ్రొక్కువారలకుఁ గేల్ మోడ్చుచు గురుఁడానతిచ్చుయుక్తులెఱుంగు హెచ్చరిక
తే. దనకుఁ జెల్లు ననంగ సంతస మెసంగ [యుఁ
వైజయంతంబుపైఁ గొలు వై జయంత
ముఖులు బర్హ్యర్ఘ్యులు చంద్ర ముఖులు గొల్వ
నిండుకొలు వున్న దేవతానేతఁ గనిరి. 273

మ. కని జోహా రిడఁ గోటనల్లవనులం గాపున్న వా రేఁగుదెం
చినవా రిం దవథారు దేవ యనుచుం జేమోడ్పుతోఁ గంచుకుల్
వినిపింపం దొలునాఁడె వేగరులచే విన్నట్టివృత్తాంతముఁ
దనలోఁ దోఁచి బలారి మీర లిటకుఁ రాఁ గార్య మేమో యనన్. 274

ఉ. వారు వినీతు లై యనిరి స్వామి దశాస్యుఁడుఁ గుంభకర్ణ దే
వారియు మేఘనాదుఁడుఁ బ్రహస్తమధుప్రముఖుల్ మహోచమూ
వారము గొల్వ వచ్చి యిదె స్వర్గమునల్లడ లావరించి యు
న్నా రని విన్న వింప సురనాథుఁడు రోషకషాయితాక్షుఁ డై. 275

శా. జొరా రావణుఁ డబ్జగర్భవరగర్వాయత్తుఁ డై నాపురిం
గారింపం జనుదెంచెనే తనభుజాగర్వంబు నాచెంతనా
వారిఁ వీరిఁ దలంచినట్లనె ననుఁ వాఁ డెంచెఁ గాఁబోలుఁ గా
నీ రక్షో బలవార్ధినస్త్రబడబాగ్నిఁ నేఁడె యింకించెదన్. 276

వ. అని పలికి కొలువు గలయం గనుంగొని. 277

సీ. కోటవాకిళ్లు బల్‌కొ త్తళంబు లలంగములు నేమఱక కాచి మోహరింప
దారుశిలాయంత్రతతి కొమ్మకొమ్మలఁ దోరంబుగా నించి దురుసు సేయఁ
దలబొమిడికము క త్తళము కేడెము క త్తి యాదిగాఁ గలవి ముస్తీ దొనర్ప
నరదములఁ ద్వీరదంబు లశ్వముల్ మొద లై నసకలవాహనముల సంఘటింపఁ
తే. దగినవారి నియోగించి తనసమీప,మున వసించుపులోమజాముఖ్యసతుల
మఱియుఁజనువారిఁ బ్రచ్ఛన్నమార్గమునను,స్వర్ణగిరిశృంగమునకంపి శతమఖుండు.
ఉ. కామగవీసుధాకలశకల్పకదివ్యమణీవిభూషణ
స్తోమము మాటు చేసి తనతోడిదె లోకముగాఁ జరించుసి
ద్ధామరసాధ్యరుద్రతుషితానిలభాస్వరముఖ్యదేవతా
గ్రామణులఁ రణోత్సుకులు గా సెల విచ్చి యొకండు చెచ్చెరన్. 279

కమలవిలసితవృత్తము—

వనజనయనుఁ గరివరదునిఁ జేరం. జని ముకుళితకంజలజయుగుం డై
తనువునఁ బులకలు తఱుచుగ మించఁ, వినయముగను సురవిభుఁ డిటులెంచెన్.

కవిరాజవిరాజితము—

జలజదళేక్షణ శాత్రవశిక్షణ శౌర్యవిచక్షణ చక్రధరా
కలితరవిగ్రహ కాంతిసువిగ్రహ కల్మషనిగ్రహ కంబుకరా
విలసితకేతన విశ్వనికేతన విస్మితచేతన వేషయుతా
సలిలభవాసన సమ్యగుపాసన శార్ఙ్గశరాసన సాధునుతా. 281

మ. అవధారయ్య దశాననుండు సబలుం డై నేడు నాపట్టణం
బవరోధించినవాఁడు తమ్ముఁడును దో డైనాఁడు తత్పుత్రకుం
డు వృషాంకప్రియహోమనిష్ఠల బలిష్ఠుం డై విజృంభించినాఁ
డు విశేషించి మధుండు బంధుఁ డయి వాఁడుం గూడినాఁ డియ్యెడన్. 232

ఉ. ఇందుల కేమిబుద్ధి గణియించెదొ వైరుల నెట్లడంచెదో
ముందును వెన్కఁ దోచఁక యమోఘదయానిధి వంచుఁ జేరితిఁ
ముందు బలాదిశత్రుజయముఁ భవదుక్తిన కాదె కల్గె గో
విందఁ ముకుంద నీవె కదవే గతి వేగతులఁ దలంచినన్. 283

ఉ. ఆరయ సర్వభూతముల కాప్తుఁడ వయ్యును మమ్ముఁగూర్చి వై
తార్యరిసమాఖ్యఁ గాంచితి తదాఖ్య యథార్థము సేయు మోదయా
నీరధి పాల ముంచినను నీళ్ళను ముంచిన నీవ దిక్కు నీ
వారము నీదుచిత్త మనువాసపుఁ జూచి జనార్దనుం డనున్. 284

చ. అమరవరేణ్య యిట్టిసమయంబున రావణకుంభకర్ణులఁ
సమరములోపలఁ గెలువ శక్యము గాదు తదీయనందనుం
డమితపరాక్రమక్రమసమగ్రుఁ డజయ్యుఁడు మీఁద గొంతకా
లమునకు మానుషాకృతిఁ జెలంగి వధించెద వారి నందఱన్. 285

చ. హరి యరుదెంచి యూరక దశాస్యునిఁ దాఁకి వధింప లేక క్ర
మ్మఱె ననునట్టిలాఘవముమాత్ర మె నే నిపు డేఁగుదెంచినఁ
హరిహయ నీవె పోయి పలలాదుల మార్కొని తోఁచినట్లుల
దుర మొనరింపు మిప్పటికిఁ దోడ్పడి మీఁద శుభం బొసంగెదన్.

శా. దేవత్వంబున నుండియే యరిని మర్దింపంగ లే నంటివే
నీ వేలాగు నరత్వ మొంది పగవానిఁ గెల్చె దం చేని రా
జీవప్రోద్భవుమాట నిల్పుటకుఁ గాఁ జేకొంటి శాంతం బిఁక
భావిప్రాంచితరామరూపమున నిప్పాలస్త్యుఁ బో నిత్తునే. 287

దేవదానవుల యుద్ధము

మ. అని వీడొక్కల్పిన వజ్రి వచ్చి రణవాంఛాకల్పులఁ వేల్పులఁ

గని హర్షించి జయానకార్భటుల ఢక్కాశంఖఘోషంబులన్
దనుజస్తోమముగుండె దిగ్గు మన రత్న ప్రస్ఫురచ్చక్రశం
ఖనిజాశ్వధ్వజఘంటికాఘణఘణో గ్రస్యందనారూఢుఁ డై 288

సీ. ద్వాదశద్వాదశాత్తులతోడ నడిఁ బదుమ్గురు విశ్వాలు ముందు నడువ
నురులీల ముప్పదార్గురుతుషితులతోడ నెనమం డ్రునసువులు నెనసి కొలువ
మెఱయు నర్వదినలుగురుభాస్వరులతోడ నలువదితొమ్మండ్రనిలులు గొలువ
రూఢి నేకాదశరుద్రులతోఁ బదునిద్దఱుసాధ్యు లుద్వృత్తి నడువ

తే. గరుడగంధర్వచారణఖచరసిద్ధ, యక్షకిన్నరకింపురుషాహిగుహ్య
కాదితేయమహారాజికాదిదేవ, సమితి నలుగడఁ గొలువ వాసవుఁడు వెడలె. 289

చ. వెలువడి యెప్పు డెప్పు డరివీరులఁ బాఁకుద మంచు విచ్చుక
త్తులబెడ గుందళ త్తళలతోఁ దనముందట వచ్చుదేవవీ
రులకును జేయి వీచుటయు రోసముతోఁ జని దైత్యవీరులన్
దలపడి రాసురాసురులు దారొక్కని రుగ్రతరాగ్రహంబునన్. 290

వ. అప్పుడు గొప్పచప్పు డుప్పతిల్ల బాహువు లుప్పళించుచు ధరారేణువు లుప్ప
రంబునన్ బొరయఁ గుప్పించుచుఁ దమచేతిహేతుల నరాతుల నొప్పించుచుఁ
దమదొరల మెప్పించువేల్పులును రోషారుణితలోచనముల నిప్పు లురులన్
బరుల నిలు నిలుం డని యెలుంగెత్తి నిలిచి పిలిచి యెదిరించియు ధిక్కరించియు
ఖడ్గాఖడ్గిన్ దలపడి యడిదంబును పొడి పొడి గ్రై పుడమిన్ బడినఁ జిడిముడివడి
వడి నడరుపడి మగుడన్ గచాకచిన్ బెనంగురక్కసులు ననుంగుచెలికాండ్రకు
సహాయు లై యీరసంబునన్ దారసం బైనపోరునన్ బేరువాఁడి మెఱసి
మున్ను తమవారల నొప్పించినపరవీరులన్ గడచి పోనీక డయ్యన్ జేసి
కయ్యంపుటురువడి గనంబడఁ జేయుదేవతలును బంతంబు మెఱసి కుంతంబులఁ
బడఁ గ్రుమ్మిన నెమ్మేనినొప్పి దప్పు లెంచక కరాంచితపట్టిసంబులఁ దత్ప్రతి
పక్షహస్తప్రసారితకుంతంబు లానుకొని యట్టె నట్టనడిమికిన్ దెగఁగొట్టి కట్ట
లుక బిట్టెగసి జగజట్టితనంబున నెనుటివారి యుదుటుమాన్పుదానవులును గఱి
కఱిన్ బెకయ మెఱయ సురియ లురంబునఁ గ్రుచ్చి వీఁపున నుచ్చి పాఱునం
తలో మరలమరలన్ దివియువారలలా వెఱంగి యూఁపు గఱచి సురియతొడి
కరంబు కరంబు చలంబుతో బిగఁబట్టి వలకేలికరవాలంబునన్ దలలు కఱు
క్కున దెగ నఱుకుసురవీరులును బెడిదంపుకటారులన్ మెడిచినఁ గడుపుల
నుండి బొసబొస వెడలుప్రేవులప్రోవు లదిమి దిట్టతనంబుతో నడుమఁ జుట్టినట్టి
దట్టిచెఱంగుల నడంచి కట్టుకొని తము నొంచినవారిన్ బట్టికొని యట్టిబెట్టిదం
బులే యాచరించుమనిశాచరులును నిష్ఠురగదాఘాతంబులన్ దలలు వగిలి నొగిలి
బుడబుడ నెత్తురు గ్రక్కుచుండియున్ బెండువడక కడిందిరిపులవక్షస్థలంబులు

శూలంబులఁ గ్రుచ్చి పడఁ ద్రోచి యేడ్తెఱఁ జూపు వినువీటిపోటుబంట్లును
గఠోరకుఠారధారల భుజశాఖలు నటికివైచినఁ గఱకు చెడక యరులఁ జు
ఱుకు చుఱుక్కునఁ గనుంగొనుచు మొఱకుతనంబున మీఁది కుటికి బెట్టుగాఁ
బదఘట్టనంబులు బరఁగించురట్ట దనుజులు నెదురుగ నుండి చూచు తమయేలి
కలతో మార్తుర నిదె యిందఱ మ్రుందించి వచ్చెద మని నొడివిన వడువునఁ
గడిమి మెఱసి ప్రతిజ్ఞ లీడేర్చుకొని సొంపు లొందునిలింపులును బెడబొబ్బ
లిడుచు నెదురుగా నడుచు వెక్కుమందిపగతుఱ్ఱై రోషంబునఁ దారొక్కని
తోమరముద్గరభిండివాలశూలక్షురికాది వివిధాయుధంబులసాధనంపు మెరవ ల్లై
తీంగించున క్తంచరులును నడికలన నింటివారిఁ దలంచుకొని కేడించి వచ్చి
యచ్చటచ్చట మచ్చరంబుల నెదిరిబలంబు నొచ్చి వ్రచ్చి నొచ్చువారిఁ జచ్చు
వారిఁ జూచి నిజకులస్థానపౌరుషంబులు దలంచుకొని ముంచుకొనునభి
మానంబుతోఁ గ్రమ్మఱఁ దొడర వచ్చువియచ్చరులును జనకాగ్రజానుజతనూ
జాదిబాంధవులును క్రుందినఁ బొలివోనిబంటుతనంబునఁ గంటకులపై నుర
వడించి యెంటిపాటునఁ దమయింటిప్రతిష్ఠలు నిలుపుకొను తొలివేల్పు
లును నూఱుఱుగాయంబులఁ బడియుఁ గాయంబులనొప్పిఁ దలఁపక నేలినవాని
కార్యంబునకుఁ బాటుపడునమర్త్యభటకోటులుఁ గలిగి యుభయబలంబుల
వీరభటు లారభటులతో నుబ్బి గబ్బిబెబ్బులులవలె నుదుటు గలబొబ్బమెకం
బులవలె నుఱుమునిపిడుగులవలె నుడుగనికార్చిచ్చులవలె నుడివోనికాలసర్పం
బులవలె నురవడింపనిరుదహత్తువలె నోలమాస గొనక యొక్కచందంబునఁ
బోరు చుండి రట్టియెడ. 291

క. పడుతలలు తఱుచు నఱుకుడు, వడు చేతులు జడిసి బెండువడుగుండెలు చే
డ్పడు మేనులుఁగడుత్రొక్కుడు, వడునడుగులుఁబం క్తిముఖునిభటులకుఁగలిగెన్.

సీ. అపుడు రావణుఁ డంప యజ్ఞకోపసుపార్శ్వధూమ్రాక్షయూపాక్షధూమకేతు
జంబుమాలిసుమాలిశతమాయరుధిరాక్షఖరమహోదరమహాకాయదూష
ణత్రిశిరోనరాంతకసురాంతక మహాపార్శ్వమారీచసుప్తఘ్న సూర్య
శత్రువృశ్చికరోమసర్పరోమాభేద్యకవచవిరూపాక్ష కాలనేమి

తే. దుర్ముఖశుకాదివీరదైత్యులు ప్రహ స్త
సహితులై తీవ్రహస్తప్రశస్తశస్త్ర
ధాళధళ్యంబు లఖిలదిక్తటుల మెఱయ
నామరచమూజిగీషులై యడరుటయును. 293

చ. అసురుల మార్కొనఁ మఘువుఁ డంపినసిద్ధులు సాధ్య లశ్వ్యులుఁ
వసువులు భాస్వరుల్ దుషితవహ్న్యలు రుద్రులు విశ్వ లుగ్రసా
హసమున నొక్కఁటై యల్రప హస్తుఁడు మున్నగుసైన్యనాథులఁ

మసలక తాఁకి రద్రులను మార్కొను నద్రులపోల్క నయ్యెడన్. 294

చ. అడరుచు హుంకరించుచు నహంకృతి జూపుచు నస్త్రధారలన్
సుడివడఁ జేయుచున్ దెగడుచున్ బెగడించుచు నిల్వరించుచున్
గడఁగుచు నోసరించుచు ముఖాముఖి నిల్చుచు బి ట్టనల్చుచున్
జడియక పోరి రయ్యభయసైన్యములన్ గలయోధు లుగ్ధతిన్. 295

చ. హరులు మదేభయూథముల నాఁగినకైవడి దేవవీర ల
య్యరుల నెదిర్చి శస్త్రముల నస్త్రములన్ నిగిడింప ర క్తని
ర్ఝరములతోడిజంగమధరాధరపంక్తులఁ బోలి వార లం
దఱు వెనుతియ్యఁ గాంచి యెలనవ్వు వహించి సుమాలి యిట్లనున్ 296

చ. నిలగదరోయి దేవరథినీవరులార యటంచు నుజ్జ్వల
జ్జ్వలనరుచిప్రకాశ మగుసాందన మెక్కి గుణంబు దీటుచున్
బలరిపుసైన్యపాలకులపైఁ బ్రళయాశనితుల్యసాయకం
బులు నిగుడించి యార్చి పొలివోనిపరాక్రమవైభవంబునన్. 297

చ. వసువుల బి ట్టదల్చి పితృవర్గములన్ బెగడించి విశ్వులన్
వసమఱఁ జేసి సాధ్యులజవం బడరించి శరాళి రుద్రులన్
దొసఁగులఁ బెట్టి చారణులదోహళముల్ సడలించి యమ్మరు
ద్వసరము నొంచి భాస్వరులబీరము మాన్చి పరాక్రమించినన్. 298

ఆ. ఈసుమాలి సుకల నిటులఁ జిక్కులఁ బెట్ట, నీసుమాలి చూడ నేల యనుచు
వసువు డాయుపేదవలెను సావిత్రాఖ్య, వసువు విక్రమించి వానిఁ దాఁకి. 299

శా. నీవీరత్వము గానిపించితివి మేల్ నేఁ డింక నాశౌర్యమున్
నీవున్ గన్గొన వల్వదే యనుచు నిర్ణిద్రాస్త్రధారాహతిన్
సావిత్రుండు సుమాలి నొంచుటయు రోషభ్రూకుటీరాజితుం
డై వాఁ డేసినబాణముల్ నటకి పూర్వాదిత్యుఁ డత్యుగ్రతన్. 300

శా. ఆకాశం బవియింపునార్పు లెసఁగన్ జ్యావల్లి మ్రోయించుచున్
బాకారిప్రముఖామరుల్ బెగడ శుంభద్వ్రజ్ఞాతాశుగా
నీకం బవ్వసుగాత్రపంజరమునన్ నించెన్ సటోత్కాటన
వ్యాకీర్ణక్రుధ మైన కేసరివలెన్ వాఁ డల్లి దేవారిపైన్. 301

మ. పడినారాచను లేసి మైకుఱువు నిర్భగ్నంబు గావించి యి
ర్వదిబాణంబుల ఱొ మ్మగల్చి కరరారాజచ్ఛరాసంబు ము
ప్పదివాల్తూపులఁ ద్రుంచి సారథిశిరఃపాతంబు రథ్యధ్వజ
చ్ఛిదనున్ నల్వదిసాయకంబుల నొనర్చెన్ వేల్పు లుప్పొంగఁగన్. 302

వ. ఇవ్విధంబున. 303

మ. విరథుం డైనసుమాలిపై నడరి సావిత్రుండు వృత్రారి భూ

ధరశృంగంబు శతారపాతమున విధ్వస్తంబు గావించువై
ఖరి నుద్దండభుజాగ్రమండితగదాఘాతంబునన్ వానిబల్
శిరముక్ గాత్రము నుగ్గుఁ జేసె దివిజశ్రేణుల్ ప్రహర్షింపఁగన్. 304

ఆ. ఆతనిపాటుఁ జూచి యశ్రుధారాపూరి, తాము లగుచు నెల్లరాక్షసులును
దలలు వీడ నాయుధంబులఁ బడవైచి, రణము విడిచి గనిరి రఘువరేణ్య. 305

చ. ముదిపొలదిండిచేటు తమమూఁకల కొందలపాటు వేల్పుమ
న్నెదొరలగెల్పునీటుఁ గని నెవ్వది నీసును రోస మెచ్చుఁ గెం
పొదవెడిచూడ్కితో దనుజయోధుల నిల్పుచు మేఘునాదుఁ డా
త్రిదశులఁ బిట్టెదిర్చె దనతేరు శిఖద్యుతి నుల్లసిల్లఁగన్. 306

క. ఎదిరించి శిఖిశిఖాభ, ప్రదరపరంపరల నమరబలవనము దహిం
పఁ దొడఁగె జగతీస్థలి గ్ర,క్కదల రథము దుర్నిరీక్షగతిఁ జరియింపన్. 307

క. అక్కడిఁదిజోదుముందరఁ, జక్కఁ నిలిచి తేజి చూడఁ జాలక దివిజుల్
దిక్కమెకంబులవలె నలు దిక్కులకుఁ బఱచి రేమిదెలివెద నధిపా. 308

తే. ఇక్కరణి దేవతలలోన నొక్కఁడేని, రావణాత్మజు నెఱింగి రణము సేయఁ
జాల కతిభీతిఁ జనఁ జూచి శతమఖుండు, పేరెలుంగెత్తి వారలఁ బిలిచి పలికె

ఉ. ఆమరశూరులార తగవా పగవారలు సూచి నవ్వ సం
గ్రామము డించి పోవ భుజగర్వము ఖర్వము నేసి యూరకే
యేమిటి కిట్లు పాఱెద రొకించుక నిల్వుఁడు మేఘునాదుఁ బా
హామహిమం బిఁక మనజయంతుఁడు మాన్పు నటంచుఁ బల్కఁగన్. 310

ఉ. అంతకు మున్నె రావణి రణావనిఁ గెల్వఁగ నుత్సహించి కా
లాంతకశౌర్యవంతుఁడు జయంతుఁడు సారథిఁ జూచి దేవతా
సంతతి నొంచురావణనిశాచరసూతి నెదిర్చి పోర నే
డెంతయు వేడ్క, యయ్యెఁ జన నిమ్ము రథంబు రయంబుతోఁ ననన్. 311

జయంత మేఘనాదుల యుద్ధము

చ. స్వామి మహాప్రసాద మని చయ్యన నాతని తేరిసూతుఁ డౌ
గోముఖుఁ డాగతిఁ బఱప గోముఖనాదము లుల్లసిల్లు సు
త్రామసుతుండు రావణి నుదగ్రత మార్కొని భూరిబాణధా
రామయగాత్రుఁ జేసె నమరప్రకరం బది చూచి క్రమ్మతెన్. 312

ఉ. పకపక నవ్వి రావణి నెబాసుర మోరి జయంత దేవతా
నికరములో బలాఢ్యుఁడవు నీవె యొకించుక నేపు పాటి పో
వక నిలు నిల్చినఁ బొగడవచ్చును ని న్నని పల్కి శాతసా
యకముల సారథిఁ హయచలంబుల నొంచి యహంకరించినన్. 313

చ. శతమఖనందనుం డతని సారథి నొంచి నిశాతసాయక

ప్రతతుల నించి మేను రుధిరంబున ముంచిన నొచ్చి దండతా
డితభుజగంబుమూడ్కి భ్రుకుటీప్రకటీకృతరోషుఁ డై దశా
స్యతనయుఁ డాజయంతునిసహాయుల నొవ్వఁగ నేసెఁ దూపులన్. 314

వ. ఇచ్చెలువున జయంతునికిఁ దోడుపడ వచ్చినవియచ్చరులమేను లుచ్చిపాఁ శరో
చ్చయంబులు నిగుడించి యచ్చిఱుతకక్కసుండు వెండియు. 315

చ. అరదముమీఁద నుండియు బయల్పడ కుగ్రతమంబు పన్ని యం
బరగతుఁ డై శరాసనకృపాణపరశ్వథభిండివాలము
ద్గరపరిఘాస్త్రతోమరగదాముసలశూరికాదిసాధనో
త్కరములు, శైలశృంగములు గాటముగాఁ గురియించె నొక్కటన్. 316

ఉ. అందున భీతిఁ బొంది సుర లందఱు నిల్చినచోట నిల్వ కెం
దెందొ చనంగ నాత్మభటు లెంతయు వంత గనంగఁ జూచి సం
క్రందననందనుండు దశకంధసుతోత్తతమగిసరంపరఁ
గుందియు దేవసైన్యములఁ గోల్తలఁ జేయఁ గడంగుచున్నెడన్. 317

తే. ఆమహేంద్రకుమారుమాతామహుండు
మనుమఁ డలయుట గని తనమాయవలన
నెత్తికొనిపోయె జలరాశి కెవ్వ రతని
పోక తెలియక యద్భుతాంబుధి మునుంగ. 318

క. పతిలేనిచానవలె నై,వతసేన గలంగి దానవప్రభసుతుచే
నతిదైన్య మొందఁ గని సుర,పతి మాతలిదిక్కు చూచి పటుమతిఁ బలికెన్. 319

చ. అలజడిఁ జెందెఁ సేనలు జయంతుని నెక్కడఁ గాన నైతి వే
ల్పులకు నజయ్యుఁ డై సమరభూస్థలి రావణి మించె వీనితో
గలహ మొనర్ప కున్న నిఁక గార్యము గాదు రథంబు వేగ మా
తలి యటు పోవ ని మ్మరివధం బొనరించెద నేఁడు నావుడున్. 320

సీ. కమనీయశతకోటిఘంటికాఘణఘణారవముచే దిక్కరుల్ సెవుడు వొరయ
దశసహస్రోద్యత్తరమణీమయచక్రచంక్రమణస్థితి జగతి వడఁక
సకలలక్షణవిచక్షణలక్షహయఖురోత్థరజోహతుల సముద్రములు గలఁగ
శరదభ్రవిభ్రమస్ఫురదదభ్రధ్వజోద్భటభటార్భటి నభస్తటము వగులఁ

తే. జక్రచాపగదాఖడ్గశక్తిశూల, కుంతతోమరపరిఘాదిఘోరసాధ
నాంశువులు శత్రుదృక్కాంతులపహరింప, నమరవిభుతేరుమాతలియపుడునడిపె.

చ. నలుగడలఁ మరుద్వసుగణంబులు సాధ్యులు రుద్ర లశ్వ్యులుఁ
గొలువ వరాప్సరోయువతికోటులు ముందు నటింప శంఖమ
ర్దళమురజాదివాద్యనినదంబులు బోరుగొనంగఁ జారణుల్
పలుమఱు నెంచఁ గా ననికిఁ బాకహరుం డరుదుంచుచున్నెడన్. 322

చ. అభిముఖుఁ డై దశాననుఁ డుదంచితకాంచనకింకిణీక్వణ
ద్విభితదిశాకరిశ్రవణకోటర మా రథ మెక్కి వాహినీ
ప్రభు లిరువంకలఁ గొలువ బంధురతూర్యరవంబు లొప్ప స్వ
ర్విభు నెదిరింప మాన్చి రణవీరుఁడు రావణి తానెదుర్కొనెన్. 323

ఉ. అత్తఱిఁ గ్రొత్తగా బవర మయ్యె సురాసురయోధకోటికిఁ
గత్తులబల్‌తళ త్తళలు కత్తళపుఁమగతాతళ త్తళల్
మొత్తము లై నభోమణిని ముంచె నభస్థటినీవిహారోర్మిలఁ
జొత్తిలఁ జేసె సైన్యయుగశోణరజఃపటలంబు లొక్కటన్. 324

ఉ. అందును నిందుఁ బేరు గలయట్టిదొరల్ నెఱయోధు లుగ్రు లై
యందఱు నంద లై పెలుచ నార్చుచు నొండొరుఁ దాఁకి పోరి రా
క్రందునఁ గుంభకర్ణుఁ డధికత్వర ముందుగ నన్న డెంద మా
నందముఁ జెందఁగా రణ మొనర్చె మహోన్నతశూలహస్తుఁ డై. 325

మ. పదఘాతంబుల జానుఘట్టనములఁ బాశ్లిప్రహారంబులఁ
ద్రిదశానీకిని నొంచుచుఁ గలఁచుచుఁ దీనత్వ మొందించుచుఁ
రథసంఘ్నములఁ నభంబు వగులఁ రౌద్రాకృతిఁ మించఁగా
నెదిరింపఁ వసపోక భీతిలిరి దేవేంద్రాదు లుర్వీశ్వరా. 326

ఉ. అద్రితెఱంగునఁ సురబలార్ణవముఁ మథియించుశాత్రవో
పద్రవకారి నయ్యసురభర్తఁ గనుంగొని రౌద్రమూర్తు లౌ
రుద్రులు వచ్చి తాఁకిరి మరుత్తులు బిట్టెదిరించి యద్రిశృం
గద్రుమసంఘముల్ గురిసి కాతియ పెట్టిర యొక్కపెట్టునన్. 327

శా. ఆదిత్యుల్ చెలరేఁగి యయ్యసురమే ఘస్త్రప్రవర్షంబులఁ
భేదింపఁ గిరినిర్ఝరంబులరహిఁ బెన్నెత్తుగుల్ వాఁ యా
చ్ఛాదింపఁ రణభూమియెల్ల నపు డీర్ష్యాగ్రస్తు లై యాప్రహ
స్తాదుల్ సేనల నెల్లఁ గోల్తలను జేసిఁ మాఁతఁ బో రయ్యెడన్. 328

చ. కరిమకరాహికర్కటకకచ్ఛపమీనవరాహఖడ్గకా
సరచమరితరక్షుహరిశల్యకురంగతురంగగండకా
ద్యారుతకనైకవాహనము లుద్ధతి నెక్కి సురారివీరు లా
సురల నెదిర్చి రొక్కమొగిఁ జూపరు లచ్చెరువంది చూడఁగన్. 329

క. ఆసంకులసమరంబున, వాసవుఁ డా మే లనంగ వసువులు తుషితుల్
డాసిరి యసిధారలఁ దెగవ్రేసిరి రోసమున నసురవీరులశిరముల్. 330

వ. అప్పుడు. 331

సీ. తెగుభుజంబులు తుము రగుధ్వజంబులు కూలఁబడుగజములనడ రెడురజములు

ప్రీలునెత్తములు నేల రాలుసొత్తులు చిక్కు లొందుకా ళ్లురవడి ద్రుందుజోళ్లు
సడలుచత్రములు కీలెడలుగాత్రములు ద్రుగ్గెడుకరములు దునిఁగెడుశిరములు
పొరలురౌతులు భీతిఁదెరలుసూతులు ద్రస్సి యెఱుగుబంట్లును బెట్టువిఱుగువిండ్లు
తే. పాఱునెత్తురుటేఱులుఁ దీఱుశస్త్ర, థారులును మీఱుగాములబారు గల్గి
పేరుగలవేల్పుదొరలచేఁ దీఱునాత్మ, బలము వీక్షించి రోషించి పంక్తిముఖుఁడు.

మ. అమరాధీశచమూసమూహముల దివ్యాస్త్రానలజ్వాలల
సమరక్షోణిఁ గలంచినఁ దెరలి యాసైన్యంబు సైన్యంబుతో
నముచిధ్వంసిరథంబుమాటునకుఁ జన్నఁ గిన్క నేత్రారవిం
దము లారక్తసరోరుహద్యుతులఁ జెందఁ జిష్టుఁ డత్యుగ్రతన్. 333

క. అరదము దశముఖుమీఁదఁ, బరువడి నడిపింపు వేగ మాతలి యనుచున్
గురుకార్ముకమార్వీటం, కరణముతో వచ్చునింద్రుఁ గనుఁగొని యతఁడున్. 334

ఉ. సారథి నెచ్చరించి రభసంబున నిర్జరరాజుతేరికిఁ
జేరువ యై తనుఁ బొదువుచిల్లరవేల్పుల వాఁడితూపులఁ
భీరులఁ జేసి మాతలి ననేకశరంబుల నొవ్వ నేసినఁ
బేరలుకఁ శతక్రతుఁడు పేర్చి దశాస్యు నెదిర్చి శూరతన్. 335

మ. శతకోటిప్రతికోటిశాతవిశిఖాసారంబులఁ సైంధవ
ప్రతతిఁ నొంచి ధ్వజంబు మించి మనుటీభాగంబులఁ నించి సూ
తతనుత్రాణముఁ జించి మించినసురాధ్యక్షుఁ నిరీక్షించి యు
ద్ధతి మై రావణుఁ డాగ్రహించి దశకోదండీకరోద్దండుఁ డై. 336

మ. పదిహస్తంబుల నస్త్రముల్ దొడి నభోభాగంబు భేదిల్ల వే
ల్పులొరల్ నొవ్వఁగ నేసి యార్చిన మరుల్లోకేశ్వరుండుఁ శిత
ప్రదరాసారము నించె నింద్రదనుజేంద్రస్ఫారబాణావళుల్
గదిసెఁ భానుని భానుఁ గ్రమ్మె దిశలఁ గాఢాంధకారచ్ఛటల్. 337

శా. ఆపెంజీఁకటిలో స్వకీయపరకీయానీకినీభేదధృ
గ్వ్యాపారేతరు లై సురాసురులు తారన్యోన్యముఁ బోరుచో
దీపించెఁ భుజఖడ్గకాంతు లఘు డుద్రేకించి పౌలస్త్యు నే
నాపంక్తిఁ దశమాంశముఁ బొదివి ద్రుందఁ జేసి రద్దేవతల్. 338

శా. ఆసేనాతృణబిందు గన్గొని దశాస్యాదిత్యవిద్వేషి రో
షాసూయావిలమానసుం డగుచు సింహస్ఫూర్తి గర్జించి వీ
రౌసంఘంబుల నిప్పు లుప్పతిల నుగ్రభ్రూకుటుల్ మోమునఁ
భాసిల్లఁ దనసారథిఁ గని యనుఁ బ్రాకృట్పదోదార్భటిన్. 339

క. ఇదె నందనమున నుండియు, నుదయశిఖరిదాఁక నిండి యుండెడునైక
త్రిదశానీకినినడుమఁ, బదరక మనరథము నడుపు ప్రావీణ్యమునన్. 340

మ. వసురుద్రానిలభాస్వరప్రముఖదేవశ్రేణితో నేఁడు జి
ష్ణుసమీపంబున సంహరింతుఁ బొలియింతుం దోడుగా వచ్చురా
క్షసపాశాయుధయక్షరాజశమనస్వాహావధూనాథులన్
వెసఁ గైకొందుఁ దదీయలోకములు దోర్వీర్యంబుతో నావుడున్. 341

మ. అతఁ డాలాగె రథంబు దోలఁగ సహస్రాక్షుండు వీక్షించి య
ద్దితిజాధీశ్వరునిశ్చయం బెఱిఁగి యాదిత్యాదులన్ బల్కి నేఁ
డతిశౌర్యంబున బ్రహ్మదత్తవరగర్వాయత్తుఁ డౌ రావణున్
మృతిఁ బొందింపఁ దరంబు గాదు గద బల్మిన్ బట్టి తెత్తున్ జుఁడీ. 342

మ. అవలోకింపుఁడు మీర లిందఱు మదీయం బైనశౌర్యం బటుం
చు విజృంభించి బలారి దక్షిణపదస్థుం డై చరించెన్ సురా
రివరుం డుత్తరభాగవర్తి యయి మీఱెన్ గొంతనే పంత న
ద్దివిజేంద్రుం డెదిరించె దైత్య నతఁ డద్దేవేంద్రుఁ దాఁకెన్ వడిన్. 343

వ. ఇవ్విధంబున. 344

క. కుడియెడమలుగాఁదిరుగుచు, నెడనెడమార్కొనుచుఁ దలఁగియేఁగుచు శరముల్
జడిగొన నిగుడించుచు బడి, బడి నడరుచుఁ దొడరి తెంపుసనికిఁ దివురుచున్. 345

మ. పలుచందంబులఁ బోరుచున్న యెడ జంభద్వేషి యాదిత్యరు
ద్రులతో ముప్పదిమూఁడుకోటులసురల్ దోడ్తో విజృంభించి కో
ల్తలు సేయన్ దశకంఠునిన్ దొడరి రథవ్రాతమున్ నొంచి చే
తుల విండ్లన్ దెగ వ్రేసి పట్టికొన నుద్యోగించి ధైర్యంబునన్. 346

చ. అరదముచుట్టు ముట్టుకొని యాఁగి దశాస్యుని బిట్టదల్చి పై
కుఱికి తెమల్చి పట్టుకొని యుద్ధవిడిం దనతేరిమీఁదికిన్
సురపతి గొంచుఁ బోవుటలు సూచి నిశాటులు స్రుక్కి దానవే
శ్వరుఁ డడె చిక్కె దైత్యులకు వచ్చె నుపద్రవ మంచుఁ గూయిడన్. 347

ఉ. ఆరొద లాలకించి తమయయ్యయుపాధియుఁ గాంచి సంగర
క్రూరుఁడు మేఘనాదుఁ డతికోపముతో శిఖిఁ బుట్టినట్టిబల్
తేరును గేతువున్ హరులు దివ్యధనుశ్శరధుల్ వెలుంగ గౌ
రీరమణీమనోహరవరిష్ఠవరాగతశౌర్యధుర్యుఁ డై. 348

చ. కడువడి నేఁగుదెంచి దశకంఠునిచుట్టును నిండి యాఁగి యుం
డెడితెఱగంటిమూఁకలఁ గడిందిబలంబున డాసి యంపపెం
జడి నిగుడించి వర్మములుఁ జర్మములున్ బగిలించి నెత్తురుల్
మడువులు గట్టఁ జేసి బలుమచ్చర మెచ్చగ నుచ్చరింపఁగన్. 349

సీ. అరదంబు లెగలించి ద్విరదంబుల నడంచి దరదమ్ములగునాయుధములఁ ద్రుంచి
పడగలగుమిఁ జీల్చి గొడుగులగమిఁ గూల్చి వడి గలతేజీలఁ బుడమి వ్రాల్చి

శిరములఁ బగిలించి కరముల నొగిలించి నరముల విశిఖసంతతులఁ ద్రుంచి
హనువులు నొప్పించి ధనువులు దప్పించి తనువులు నిశితశస్త్రముల ముంచి
తే. భటుల బడలించి యాశ్వికార్భటులమాన్చి,సారథుల నేసి రథికులఁ జదియఁ జేసి
హస్తిపకకోటి నలయించి యభవదత్త, తామసీవిద్యఁ దాల్చి యద్దనుజసుతుఁడు.

మేఘనాథుం డింద్రజిత్తగుట

మ. అలుకఁ దేరును దా నదృశ్యఁ డయి మాయాధ్వాంతముఁ దిక్కులఁ
బలియఁ జేయుచు నింద్రునిఁ బొదివి తత్పార్శ్వస్థు లౌదిక్పతుల్
తలఁకఁ మాతలిపైఁ బతాకపయి రథశ్రేణిపైఁ దేరిపై
బలుతూపుల్ నిగుడించి యార్చిన బలప్రత్యర్థి విభ్రాంతుఁ డై. 351

మ. అరదం బయ్యెడ డిగ్గి యగ్గలికతో నైరావతారూఢుఁ డై
పరునిఁ గానక నాల్గుదిక్కు లరయఁ బౌలస్త్యపుత్త్రుం డగో
చరుఁ డై గోచరచక్రవర్తి సొలయఁ శస్త్రాస్త్రముల్ నించి బం
ధురమాయాతిమిరాంధుఁ డౌనతని బద్ధుఁ జేసెఁ బాశావళిన్. 352

మ. తనమాయాబలలీల నీగతి సుధాంధస్వామి బంధించి య
ద్దనుజాధీశసుతుండు నవ్వుచు రథస్తంభంబుతో నంటఁ గ
ట్టి ననుఁ గన్నదశాననుఁ ద్రిదశకోటిఁ గూడి బంధింప నెం
చిననీవే యిటఁ జిక్కితింద్ర యనుచుఁ జిందంబుఁ బూరించినన్. 353

ఉ. అత్తెఱఁ గెల్లఁ దెల్లముగ నారసి యుబ్బుచు దైత్యసత్తముల్
మత్తిలి మేఘనాదుఁ బలుమాఱు నుతించుచుఁ గేక వ్రేయుచుఁ
నృత్తము సేయుచుఁ జెలఁగి రింద్రునికొందలపాటు చూడ లే
కత్తఱి రుద్రసాధ్యమరుదశ్విను లార్చుచు ధీరచిత్తు లై. 354

చ. చలమున రావణుఁ బొదివి సాయకజర్జరితాంగుఁ జేసి త
ద్బలముల నొవ్వ నేసి గుమిఁ బాయక పైపయిఁ గ్రమ్ముకొన్న బి
ట్టలసి దశాననుండును బ్రయత్నముతో నని నేయ నంబర
స్థలమున నుండి చూచి రభసంబున రావణి వచ్చి యార్చుచున్. 355

మ. ప్రళయాభ్రం బమితాశనుల్ గురియుదర్పం బెర్పడఁ వారిపై
శిలలుఁ బర్వతశృంగముల్ శరములుఁ జేయారఁ వర్షించి ద
వ్వులకుఁ బాఱఁగఁ దోలి తండ్రిఁ గని దివ్యుల్ పాతి రింద్రుండు దు
ర్బలుఁ డై నాచెయిఁ జిక్కినేల యిఁక సంగ్రామంబు లై త్యేశ్వరా. 356

చ. మగఁటిమి నీడు గానిసురమండలితో ననిసేయ నేల ము
జ్జగముల కీవు నాథుఁడవు సైన్యములఁ మరలింపఁ బంపు నీ
కగపడె వీఁడె వాసవుఁ డటంచును జూపిన మేఘనాదునిఁ
బిగియఁ గవుంగిలించి కడుఁ బ్రీతి వహించి దశాస్యుఁ డి ట్లనున్. 357

చ. వెలసెఁ గులంబు నీవలన విక్రమధైర్యనిధాన పోరిలో

బలరిపునంతవానిఁ జెఱుఁ బట్టఁగ నెవ్వరి కైన శక్యమే
తెలిసిరి నీప్రతాప మదితిప్రియపుత్త్రులు మజ్జగంబులక్
వలసినయట్ల కొంటి నినువంటికుమారుఁడు గల్గి యుండుటన్. 358

ఉ. అందఱిలోనఁ బెంపును జయంబును జెందితి గాన ముందు నీ
స్యందన మేఁగనిమ్ము వెనుచక్కిన వచ్చెద నేను సేనతో
నిందఱుజోదులుక్ గొలువ నియ్యెడ నంచుఁ గుమారుఁ బంచి మి
న్నంది బలంబుతో వెనుక యై దశకంధరుఁ డే.గె వేడుకన్. 359

వ. ఇవ్విధంబున. 360

చ. సుతుని బురస్కరించుకొని సూరెల మంత్రులు సంస్తుతింపఁగా
శతమఖుగుండె దిగ్గుమన సర్వనిశాచరసేన గొల్వఁగా
నతులమహావిభూతి మెఱయక్ దనప్రోలికిఁ బోయి సోదరా
న్వితుఁ డయి పొర లుల్లసిల వేడుక నొందుచునుండె రాఘవా. 361

క. అని కుంభజుఁ డెఱిఁగించిన, విని యింద్రుం డెటుల మరల విడిపించుకొనెన్
వినిపింపుఁ డవలికథ యని, మనువంశనృపాలమౌళిమణి యడుగుటయున్. 362

ఆశ్వాసాంతము

మ. నతరక్షోభరణా రణార్థిరిపుసేనావారణా వారణా
ర్తితమోహాపహృత్తపనా పనాయితగుణశ్రీధారణా ధారణా
న్వితచేతోభ్యుదయా దయామృదితకుంతీనందనా నందనా
యతథాత్రిజహారా హారాదికసపర్యాభాసితా భాసితా. 363

క. అమరార్చితపదకమలా, కమలారమణీసమీపగతహరమణీ
రమణీయదయైకమనా, కమనాకృతిముషితగోపికామానధనా. 364

పృథ్వీవృత్తము. ఫణాభృదరుణాధరా ప్రణుతికర్ణసంతర్పణా
రణాయితఘృణారసప్రవిలసత్కటాక్షేక్షణా
క్షణాధ్యశరణాగతోచ్చయగృహార్చనాకారణా
రణాశనకణాదపర్వతముఖార్యసంరక్షణా. 365

గద్యము. ఇది శ్రీమదనగోపాల కృపాలలితకటాక్షవీక్షాసమాసాదిత చతుర్విధాన వద్యకవిత్వవిద్యావధానాధునాతన భోజరాజ సకల విద్వజ్జనాభివర్ణితోదీర్ణ వితీర్ణవైభవాధఃకృతరాజరాజ రాజయోగసామ్రాజ్య లక్ష్మీవిలాస ధురంధర ధరాధిప సభాంతర స్తవనీయ నయకళాయుగంధర బంధురమనీషావిశేషమంథాన వసుంధరాధర శోధితాగణిత గణితశాస్త్రరత్నాకర వినయాదికగుణరత్నాకర కంకంటివంశపయఃపారావార పరిపూర్ణసుధాకరాప్పయామాత్య సంక్రందన నందన విజ్ఞానవిభవ విజితసనందన విష్ణుమాయావిలాసాభిధాన యక్షగాన నిర్మాణప్రవీణతానిధాన పాపరాజప్రధాన ప్రణీతం బైన శ్రీమదుత్తరరామా యణం బనుమహాకావ్యంబునందుఁ జతుర్థాశ్వాసము.

శ్రీరస్తు

శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః.

శ్రీమదుత్తరరామాయణము

పంచమాశ్వాసము



మత్సత్రాజిత్తన

యామంజులచరణతలసమాసాదితలా

క్షౌమోహాకరణచణ వ

క్షోమధ్యస్ఫురితరత్నశుభకాంతినిధీ. 1

దేవతలు బ్రహ్మయొద్దకుఁ బోయి యింద్రునిపరాజయము సెప్పుట

తే. అవధరింపుము కుంభసంభవమహర్షి, చంద్రుఁ డిట్లను శ్రీరామచంద్రుఁ జూచి
రఘుకులాధీశ యీరీతి రావణాత్మ, జుండు సురపతిఁగొనిలంకఁజొచ్చుటయును. 2

శా. ఆశ్చర్యార్తిభయాత్తు లయ్యి వసురుద్రాదుల్ సుధాశిష్వి
ష్వప్కాచ్ఛాభ్రగముఁ జేరి కొంతవడి బద్ధస్పర్ధఁ బోరాడి త
ద్దిగ్దోశ్చక్రాసిగదాపరశ్వథముఖా స్తోకాయుధ స్తోమముల్
నిశ్చేష్టత్వముఁ జెందఁ జేయుటయు శ్రాంతిఁ బొంది వా రందఱుఁ. 3

మ. ఒకచో గుంపులు గూడి దీనముఖు లై యుచ్ఛ్వాసముల్ నించుచుఁ
వికలత్వంబున వైరిఁ గాంచుచు నయో వృత్తాదిదైత్యచ్ఛిదా
ధికతేజోనిధి కింతవంత నొడమెఁ దేవత్వముఁ రాక్షస
ప్రకరాధఃకృత మయ్యెఁ గాలగతి మాన్పఁ గూడ దెవ్వారికిన్. 4

తే. ఏమిసేయుద మింతకు హేతు వలవి, ధాతగద యమ్మహాత్మున కీతెఱంగు
విన్నపము సేసి తద్వచోవృత్తిమెలఁగనన్నిటికి మేలని తలంచి యపుడ కదలి. 5

సీ. ఎదురుగా వచ్చి దేవేంద్రునిఁ బొడగాన కల్లస్వర్గమువారు తల్లడిల్ల
నింద్రునంతటివాని కెంత వచ్చె నటంచు వనట సువర్లోకవాసు లడర
జేజేలు తండ్రిఁ బాసినప్రజ లైరయో యని చూచి జనలోకజనులు వగవ
శతమన్యుఁ జెఱఁ బట్టఁ జాలిరే బగవార లని తపోలోకంబుమునులు బెగడ

తే. వాసవుం డెందుఁ జనెనొ వివర్ణ లగుచు, నమరు లేటికి వచ్చిరో యనుచు సత్య
లోకమునఁ గాపురంబున్న లోకు లరయ, జలజగర్భునిసభఁ జేరఁ జనిరి సురలు. 6

మ. చని నానావిధదివ్యరత్నమయభాస్వన్నవ్యశిల్పంబుల

గన నై నైకవిధావతారకమలాక్షశ్లాఘ్యచిత్రాతిచి
త్రనవస్ఫాటికకుడ్యహారిరుచులఁ దళ్కొంది యాత్మప్రకా
శనిరూఢోన్నతి దివ్య మౌనొకమహాసౌధాగ్రభాగంబునన్. 7

సీ. కపిలమార్కండేయకణ్వాదిమునిశిఖామణులతో నొకమోము మాటలాడ
నిఁక జేయఁదగుసృష్టి యిదిసేయుఁ డని యుపబ్రహ్మలకొకమోము బదులువలుక
భావగర్భము లాడు భాషావధూటితో నొకమోము నగుచు నర్థోక్తి నుడువ
నప్సరఃకమలాస్యలాడులాస్యము లొక్క మొగముసూచుటకాభిముఖ్య మొంద

తే. సర్వతోముఖచాతుర్యధూర్వహత్వ, మొంది డెందంబు చెలువొంద నున్నతాబ్జ
రాగసింహాసనస్థుఁ డై రాజసమునఁ, బెద్దకొలు వున్న జేజేలపెద్ద గనిరి. 8

మ. కని యాదిత్యమరుద్వసుప్రముఖలేఖశ్రేష్ఠు లాపెద్దవే
ల్పునకుఁ జాఁగిలి మ్రొక్కి మోడ్చినకరాంభోజాతయుగ్మంబు లా
త్మనిటాలంబులఁ జేర్చి నిల్చిన దయాధౌరేయుఁ డై మీరు వ
చ్చినకార్యం బది యేమి తెల్పుఁ డని రాజీవాననుం డాడినన్. 9

మ. అమరుల్ స్వామి పరాకు నేఁడమరలోకారాధ్యుఁ డౌనింద్రునిఁ
సమరక్షోణి నెదిర్చి రావణతనూజాతుండు బంధించి దు
ర్దమశౌర్యంబునఁ గొంచుఁ బోయె బురికిఁ దద్ఘోరమాయామహా
త్మ్యమునఁ మేమును దూలి వచ్చితిమి మాతాపంబు వారింపవే. 10

ఉ. గట్టుల మట్టుపెట్టుబలుకైదువుఁ బట్టినయట్టిదిట్టఁడుఁ
దిట్టతనంబు వాసి పొలదిండికి లోఁబడి గాసిఁ జెందఁగా
నెట్టు సహింప వచ్చు జగదీశ యశక్తునిచందఁ మొంది చూ
పెట్టుక యుండ నేల విడిపింపఁ గదయ్య యమర్త్యవల్లభున్. 11

మ. అని ప్రార్థించుదివాటకోటిఁ గని యూహా యెంతకార్యంబు వ
చ్చె నిలింపాగ్రణి కంచు ధాత కరుణాస్ఫీతాత్ముఁ డై లేచి కొ
ల్వున నున్నందఱుఁ గొల్వ వెల్లజిగిపుల్లుందేజిపై నెక్కి గ్ర
క్కున లంకాపురి కేఁగెఁ జారణముఖుల్ గైవారముల్ సేయఁగన్. 12

బ్రహ్మదేవుఁ డింద్రజిత్తునకు వరం బొసంగి యింద్రుని విడిపించుట.

ఆ. ఏఁగి తనకుఁ బూజ లిచ్చుమిత్రాత్మజ, భార్గృయుక్తుఁ డైనపంక్తిముఖుని
నాదరించి మింట నధివసించి విరించి, యంచితోక్తి దనుజు లలరఁ బలికె. 13

ఉ. వత్స దశాస్య యెందు నిటువంటిబలాఢ్యునిఁ గాన వేల్పులక్
మత్సర మొప్ప గెల్చితివి మారొక-ని జిష్ణునిఁ బట్టి తెచ్చె యు
ష్మత్సుతుఁ డింతకంటె భుజశౌర్యము లున్నవె యింక దేవతా
హృత్సరసీజముల్ పొగుల నీతఁడు మే టగు నింద్రజిత్తనన్. 14

చ. అమరులఁ బ్రోవ ముజ్జగము లారయ నిందుఁ బ్రతిష్ఠ సేసి నా

డ మొదల వాఁడు కారలఁ బడఁ దగఁ డింకిట నానిమిత్త మ
య్యమరవరేణ్యునిఁ విడువు మంచుఁ బయోరుహగర్భుఁ డాడువా
క్యములు దశాస్యసూతి విని యంజలి సేసి వినీతి నిట్లనున్. 15

మ. జగదారాధ్యపదాబ్జ మీర లిపు డాజ్ఞాపించినట్లే జయం
తగుఁగ వీడెద నా కొసంగు మమరత్వం బన్న వాణీశుఁడుఁ
నగి యటాసురకిన్నరప్రముఖనానాప్రాణిరించోళికిఁ
జగతిఁ లే దమరత్వ మిం కొకటిఁ గాంక్షఁ వేఁడుమా యిచ్చెదన్. 16

చ. అన విని మేఘనాదుఁ డను నట్టిదయేని మహోత్మ వైరితో
నని యొనరింపఁగా వలసినప్పుడు ప్రేల్మి యొనర్చి హోమవ
హ్నిని జనియించుదివ్యరథ మెక్కినచో నమరత్వ మొంద ని
మ్మనుపమహోమవిఘ్న మయినప్పుడు నాశము సమ్మతించితిన్. 17

చ. తపములు పెక్కు సేసి కద తాత యమర్త్యత గందు రందఱుఁ
విపులపరాక్రమంబుననె వేఁడెద నీయభిలాష మియ్యవే
కృప నని పౌత్రజుం డడుగ నిచ్చితి నట్లగు నందుఁ బద్మజుం
డపుడు విముక్తుఁ డైనదివిజాధిపుఁ దోడ్కొని వేడ్క మీఱఁగన్. 18

క. వారల నట వీడ్కొని తన,వారలతో గగనమార్గవర్తి యయినచో
గౌరవహానిజలజ్జా,భారంబున శిరము వంచి బలరిపుఁ డంతన్. 19

సీ. వీడినసిగ జాఱువిరిపువ్వులసరులతో మురువు డించినవాడుమోముతోడ
దండడిఁ దెగి రాలుతారహారములతో వదలినభూషణవ్రజముతోడ
బలుకట్లదద్ది లేర్పడుభుజార్గలలతో నలఁగినచలువదువ్వలువతోడ
నరిశరజర్జరితావయవములతో బడలికఁ బొడముచేడ్పాటుతోడ

తే. నడుగు లెడనెడఁ దడఁబడ నశ్రుజలము, లడర నడలుననడ తెంచి యంఘ్రికమల
యుగళి వ్రాలినబలవైరి నూఱడించి, యంచితప్రేమ మించి విరించి యనియె. 20

దోదకవృత్తము. బాలిశుఁ డైనను బండితు నైనఁ, గాలవశంబునఁ గర్మఫలంబుల్
మే లయి కీ డయి మేకొన కున్నే, యేల మనోవ్యథ నింకెద విం(ద్రా. 21

మ. తొలిజన్మంబునఁ జేయుకర్మములు చెందఁ గొందఱఁ గొందఱఁ
గలఁచుఁ దప్పక నాశరీరమున నౌకర్మంబె కర్మస్థితుల్
తెలియఁ శక్యము గావు మాదృశులకుఁ దేవేంద్ర నీకర్మ మే
కలఁగించెఁ నిను నిట్లు పూర్వకథ యాకర్ణింపుమా తెల్పెదన్. 22

వ. అని పల్కి శతానందుండు పురందరున కిట్లనియె. 23

ఇంద్రున కహల్యాప్రాణనాథుండు శాపమిచ్చినవిధంబు

శా. నే నిర్మించినకామినీమణులలో నీ టొందునీలాలకఁ
నే నింకొక్కరితఁ సృజింతు ననియుఁ నిష్కర్ష గావించి యీ

నానాదివ్యవిశేషవస్తువులసౌందర్యాంశముల్ గూర్చి లో
కానందాకృతిగా సృజించితి నహల్యానామభామామణిన్. 24

తే. హలమునాఁగలిరూపమాహలముభావ,మరయ హల్యంబు నాఁజను నట్టిహల్య
మన్నెలంతకు లేమి నహల్య యనుచు, నేను బలికితి నెఱుఁగవే యింద్ర నీవు. 25

సీ. కమలవైఖరిసుధాకరకళావిభవంబు లొకటి యై చెలువొంది యుండుటకును
భ్రమరసంపదలు సంపఁగెపువ్వువిలసనం బొకటియై చెలువొంది యుండుటకును
దాడిమీబీజసంతతి శుకమణిముఖం బొకటి యై చెలువొంది యుండుటకును
శంఖసౌభాగ్యంబుఁ జారువీణాస్వరం బొకటియై చెలువొంది యుండుటకును

తే. నేఁ బ్రయత్నంబు సేసి యన్నెలఁతకన్నుఁ
గవ మొగము చూపుగుమి నాసికయు రదములు
మోవి కంఠంబు సుస్వరమును సృజించి
కాంచితి సురేంద్ర యఘటనాఘటనపటిమ. 26

సీ. పూర్ణేందుబింబ మెప్పుడు నిల్వలేదాయె ననుదూఱు దీనియాననమువలనఁ
గవజక్కవలఁ బాయఁగాఁ జేసె నౌ ననుసడి దీనికుచలికుచములవలనఁ
బగలు కల్వలచెల్వు ప్రబల నీయం డనుదూషణ దీనికందోయివలన
మించు నించుకసేపు మించ నిర్మించ లేఁ డనురట్టు దీనిదేహంబువలనఁ

తే. బాపుకొని లెస్స సృజియించె బ్రహ్మ యనుచుఁ, గొలువవచ్చినదేవతాకోటిదలఁప
నీవెలఁది నిమ్మనుచు నన్ను నీవు వచ్చి, వచ్చి యడుగుదు మఱచితే వజ్రపాణి. 27

చ. పలుమఱు నీవు వేఁడిన నభశ్చరు లెందఱు వచ్చి వేఁడినఁ
గలికి నొసంగ కెవ్వరికి గౌతమమౌనికి దాని నిచ్చినఁ
గళవళ మంది నీవు రతికాంతకృతాంతలతాంతకుంతముల్
బలువిడి మానసాంబుజము బ్రద్దలు సేసిన దైన్యమూర్తి వై. 28

క. నను దూఱుచు గౌతమమును, వనిఁ దూఱుచుఁ గుసుమలసితవల్లీవిలస
ద్వనిఁ దారుచు నచ్చెలిఁ బెనఁ,గొనఁగోరుచుఁ బొంచి ప్రొద్దు గ్రుంకినయంతన్. 29

ఉ. ఆనడిరేయి కోడివలె నార్భటి సేసి ముసీంద్రునిఁ నదీ
స్నానము సేయఁ బంచి కుహనామునివై చని గౌతమాంగనా
మానరతోత్సవాంబుధి మునుంగుచు నుండితి వంతలోన న
మ్మానియు వచ్చి నిన్నుఁ గని మచ్చర మల్కయు నిచ్చ హెచ్చుఁగన్. 30

మ. కపటాకారముఁ బూని మౌనిసతులఁ గాంక్షించి యీలాగు గా
నిపనుల్ సేయఁ గడంగినాఁడవె బళా నీకండగర్వంబు దే
వపతీశత్రుఁడు పట్టి కట్టికొని పోవఁ దీఱుఁ బొమ్మంచు నిఁ
శపియించెఁ దగ నాఁటిశాప మిదిగో సంధిల్లె నీనాఁటికిన్. 31

క. నినుఁ గలసిననిజకాంతఁ, బెనుఁజట్టి యుండు మని శపించి జగతిఁ జ

క్కనిసతులు తఱుచు గలిగెద,రని మునియనె నటుల కలిగి రది మొదలుప్రజల్.

వ. కావున. 33

చ. వగవకు మీయఘుంబు చన వాసవ వైష్ణవయాగ మంచితం
బున నొనరింపు నీయనుఁగుఁబుత్త్రుఁ బులోముఁడు వార్ధి వైరిచే
నగపడకుండ దాఁచె వల దాతనికై వెతఁ జెంద నంచు న
న్నగరిపు నూఱడించి నలినప్రభవుం డపు డేఁగె వీటికిన్. 34

చ. కమలజుఁ డానతిచ్చినప్రకారమునన్ గ్రతు వాచరించి ఖే
ద ముడిగి వాసవుండు నిజధామము సేరె నృపాల రావణ
ప్రముఖులకంటె రావణిపరాక్రమ మెక్కువ యన్నమాట ని
క్క మవుఁ గదా యటం చలయగ స్త్యమహాముని యానతిచ్చినన్. 35

తే. ఆపురావృత్తమున రావణాత్మజున్ము, విక్రమము పెద్ద యనుమాట విని రఘుప్ర
వీరుఁ డరుదంచె సభ నున్నవార లెల్ల, నింద్రజిద్వైరి లక్ష్మణు నెంచి రపుడు. 36

ఉ. శ్రీరఘురాముచెంగట వసించి విభీషణుఁ డగ్రజక్రమం
బాఋషి చెల్వఁగా విని ప్రహర్షముతో నృపుఁ జూచి మున్ను క
న్నారఁగఁ జూచినట్లు ముని యానతి యియ్యఁగ నేఁడు వింటి న
య్యారె యగస్త్యుఁ డెంతమహిమాధికుఁ డంచు నుతించె నయ్యెడన్. 37

క. మైత్రావరుణి ధరిత్రి, పుత్త్రివరునిఁ గని యనియెఁ బుంభావకళా
ధాత్రానందకరోక్తిసు,గాత్రిపదపుటితకటకఘటితార్భటులన్. 38

చ. జడధిమదాంధకారహరశౌర్యదినేశ్వర రామ మున్ను నీ
వడిగినమాట కింక నొకయద్భుత మున్నది యాలకింపు మి
వ్వీడువున రావణుండు బలవంతుల మాగ్కొనువేడ్క నొక్కనాఁ
డెడపక పశ్చిమాబ్ధిదరి కేఁగి తదంతిక కాననంబునన్. 39

రావణుండు కపిలమహాముని చే భంగపడుట

చ. పరిచరు లూడిగంబు సలుపఁ సచివులో హితభాష లాడఁగా
శరధితరంగరంగదురుసైకతసీమల సంచరించుచుఁ
బరిసర థారుణిఁ దుహినపర్వతమో యన మించునొక్కభూ
ధరమణిఁ జూచి చేరఁ జని దానవుఁ డం దొకకోనలోపలన్. 40

సీ. నికటావనీజపంక్తికిఁ గడారజటాంశు లాక్రమ్మెడితదళంబు లై వెలుంగ
నాసన్నఝరములం దాననశోణాబ్జ ముమితారుణాంభోరుహముల నింప
సవిధకుంజాలిపుంజముల గ్రీవాలగ్నపద్మమాలిక సౌరభములఁ బిల్వఁ
బరిసరపల్లవప్రతతిఁ బల్లవమంజుపాదముల్ నఖకాంతిఁ బరిహసింప

తే. బద్ధపద్మాసనస్థుఁ డై పరమనిష్ఠఁ, గన్నులఁగవ మూసికొని పాణికమలసముది

తాటిమాలికచెవి వ్రేల నాత్మ యోగ, పూర్ణసుఖమొందునొకమహాపురుషుఁ

ఉ. కాంచి సమీపభూమి దశకంఠుఁడు నేరఁగఁ దత్పిశంగనే [గాంచె.
త్రాంచలవీథి నుప్పతిలె నగ్నిశిఖల్ భ్రుకుటీకరాళ మై
మించె ముఖంబు బాహుల నమేయశితాయుధయూథముల్ విజృం
భించెఁ దనూరుహాళిఁ గనిపించె మరుద్వసురుద్రసంఘముల్. 42

చ. గ్రహముల భానుఁడుఁ గిరులఁ గాంచనశైలము వేల్పులందు వృ
త్రహుఁడు నిభంబులందుఁ జవుదంతియుఁ జెట్టులఁ గల్పథారుణీ
రుహము వెలుంగునట్టు లజరుద్రముఖామరమూర్తులందు దు
స్సహ మగుమూర్తిఁ జేకొని యొసంగెడునాఘనుఁ జూచుచున్నెడన్. 43

సీ. ఉరమున శ్రీదేవి యూరుల ధర్మంబు తలఁపున మదనుండుఁ దపము దమము
మూఁపునఁ బితృసంఘమును శల్యముల మరుద్గణములుఁ గుక్షి సాగరచయమ్ము
వసువులునడుమఁబార్శ్వములదిక్కులకన్నుఁగవసూర్యచంద్రుల గ్రమునరుద్ర
లాశ్వినుల్ సెవుల బాహాదండములను ధాతయు విధాతయు ననుదైవతములు

తే. రమ్యమణిబంధమున భిదురంబు పాణి
తలములను భగభూషులు తగ నఖముల
భుజగతతి రోమముల దానవులు తనువున
వివిధదివ్యులు దివములు వెలయుటయును. 44

శా. ఆవింతల్ గని యూర నాయెదుట మాయల్ నేయఁగాఁ జొచ్చినాఁ
డీవాచంయమి యంచు రావణుఁడు వహ్నిజ్వాలికాభీలలీ
లావేలాస్త్రచయంబు నాఘనునిపై నందంద వర్షించి వీ
రావేశంబునఁ బేర్చి యార్చిన నతం డాటోప మేపారఁగన్. 45

క. బెడఁగుంజూపుల నిప్పులు, జడిగొన వడి లేచి నన్ను సాధింపఁగ ని
క్కడకుఁ వచ్చితె యోరీ, చెడుగా యని యలఁతిముష్టిచేఁ దాటించెన్. 46

ఉ. ఆయనముష్టిఘాతము మహాకులిశాయుధలీల మించినఁ
వాయుమహోద్ధతిఁ ధరణి వ్రాలుమహాకుజమో యనంగ నై
తేయుఁడు గూలెఁ గూలినపతిఁ గని మంత్రులు దాఁక వచ్చినఁ
బాయఁగఁ జేసె హుంక్రియనె బల్లిదుఁ డప్పురుషుండు భూవరా. 47

ఆ. అలఁతిముష్టిఁ బొడిచి యమరారి నొగిలించి, యతనివారి హుంక్రియనె కలంచి
యమ్మహానుభావుఁ డంతికగిరిగుహా,భ్యంతరంబు సొచ్చె నతిరయమున. 48

ఉ. ఆయెడ మూర్ఛ డేఁటి దనుజాగ్రణియుఁ దనవారిఁ జూచి న
న్నీయెడ ముష్టినొంచినతఁ డెక్కడ కేఁగె నటన్న వార ల
య్యా యిఁక నేటి కాతఁడు భయంపడి యగ్గుహ సొచ్చి చెచ్చెరఁ
బోయెఁ బరాఙ్ముఖుఁ దొడరఁ బోవుదురే మిమువంటిబల్లిదుల్. 49

క. అది గాక బాహువిక్రమ, మదనం బితనికి మహోత్సుఁడని తోఁచుచు ను
న్నది పాఱెడుబండ్లకు వల,నదు పదములు సాఁప దనుతవల్లభ యనినన్. 50

చ. అలిగి బళా యతండు ప్రళయాంతకుఁ డైనను బోవ నిత్తునే
నిలువుఁడు మీర లీడ నని నిర్భఁముఁ డై నిబిడాంధకారముల్
దళముకొనంగ మూఢుమదిలాగున నున్నగుహాంతరంబులో
పలికి దశాననుం డరిగె బాణకృపాణరుచుల్ వెలుంగఁగన్. 51

వ. అరిగి తత్ప్రదేశంబున. 52

సీ. అతిభీషణాకారులై ఘోరశస్త్రాస్త్రధారు లై విలసిల్లువీరవరుల
నఖిలలోకైకమోహనవిలాసాగణ్యలావణ్యవతు లైనదేవసతుల
నవలోకములనె బ్రహ్మాండంబు భస్మంబు సేయఁ జాలినమహాసిద్ధవరుల
శంఖచక్రగదాసిశార్ఙ్గముల్ గలచతుర్భుజములఁ దాల్చినపురుషవరులఁ

తే. జూచి వారలతేజంబు సొంపు పెంపు, గరువతనమును దను భీతుఁగా నొనర్ప
నుప్పతిలుత్తఱమున నందుండ వెఱచి, పఱచి దశకంఠుఁ డగ్గుహాభ్యంతరమున.

సీ. దివ్యచందనమాల్యభవ్యసౌరభములు ఘుమ్మని గుహయెల్లఁ గ్రమ్ముకొనఁగ
మహానీయకోటీరమకరకుండలమణిద్యుతు లంధకారంబు తొలఁగ ద్రోయ
గగనభాగమున నక్షత్రపంక్తులఁ బోలి యురమున మౌక్తికరసము లలరఁ
జామరగ్రాహిణీచటులకంకణనిస్వనంబులు సెవుల కానంద మెసఁగఁ

తే. దగుశరచ్చంద్రచంద్రికాధవళశయ్యఁ
బవ్వళించి పదాబ్జముల్ బాల యొకతె
దొడల నిడుకొని యొత్తఁ గందోయి మోడ్చి
నిదుర వోయెడియొకసౌఖ్యనిధినిఁ జూచి. 54

తే. చూచి యాయనచెంగట సొబగువాలు, బెళుకుఁజూపులవెలయునచ్చెలియనట్టి
తెప్పవేయక కనుచు దుర్వృత్తుఁ డగుచుఁ, జెంతకొకయింతఁ జేరినయంతలోన.

తే. ఎఱఁగి యమ్మేటి తా ముసుఁగిడినజిలుఁగుఁ, జలువవెలిపట్టు దొలఁగించి సరగలేచి
సరభసంబున నట్టహాసంబు సేయ, వింతెఱుఁగుజుండు భీతిల్లి వివశుఁ డయ్యె. 56

క. వివశుఁ డయి కొంతవడి క, ద్దివిజారిప్రభుఁ డొకింత తెప్పిఱి యతనిఁ
సవినయముగఁ గని యెవ్వం,డవు నీవు మహోత్మ యేర్పడఁగఁ దెల్పుఁ గదే. 57

సీ. రుద్రునిఁ గనుగొంటి రుద్రున కిటువంటిదారుణోన్నిద్రరౌద్రంబుఁగాన
జేమునితో మారొక్కఁంటి జేమునకు నిటువంటి కర్కశోదగ్రవిగ్రహముఁ గాన
దపసునిఁ బొడగంటిఁ దపసున కిటువంటి ప్రతిమాతిగ్రతాపంబుఁ గానఁ
గనకాద్రిపై నుంటిఁ గనకాద్రి కిటువంటియతిదుర్ని వారధైర్యంబుఁ గాన

తే. నింద్రచంద్రాదిదివ్యుల నెల్ల, గంటి, వారియం దీప్రభావ మెవ్వరికిఁ గాన

నిగురులోనిప్పుతీరున నీచరిత్ర, మెఱుఁగఁబడదన్న నగి యతఁ డిట్టు లనియె. 58

తే. ఇప్పుడెల్లను నన్ను నీ కెఱుఁగవచ్చు,నే దశానన యిఁకమీఁద నీవ యెఱిఁగె
దింతలోపలఁ బదరి నే నింతవాఁడ, ననుచు వివరింపఁ బో నది యట్టులుండె. 59

శా. బ్రహ్మేశానవరంబులఁ భువనములో బాధించి బ్రహ్మణ్యు ల
బ్రహ్మణ్యంబులు వెట్టఁగా మెలఁగినఁ బ్రహ్మోక్తి సైరించితిఁ
బ్రహ్మఘ్నుఁ నిను నింకమీఁద నసిలో బాహాబం బేర్పడఁ
బ్రహ్మేశాదిసురేంద్రు లడ్డపడినఁ భంజింపుదుఁ రావణా. 60

కపిలముని యైన నారాయణుండు రావణునకు స్వస్వరూపంబుఁ జూపుట

క. నే నెవ్వఁ డని తలంచితొ, నానిజరూపంబుఁ జూచి నామహిమంబుఁ
నానామ మెఱిఁగికొ మ్మని, యానన మొకయింత దెఱచినంతటిలోనన్. 61

సీ. జ్వాలనకీలాసహస్రము లగ్గికరలఁ జైందవరుచికోటు లచటఁ దోఁచె
నరసురాసురవియచ్చరసిద్ధసాధ్యరుద్రాహిగుహ్యకత తులచటఁ దోఁచె
నఖిలసముద్రంబు లఖిలాంతరీపంబు లఖిలసరిద్వన్య లచటఁ దోఁచె
నభము భూమియు గాడ్పునక్షత్రములు గిరులామ్నాయముఖవిద్యలచటఁదోఁచె

తే. నట్టిముఖములు పెక్కువే లమితకర్ణ
నయననాసాపుటంబు లనంతపదము
లమితబాహువు లమితభూషాంబరాదు
లమితశస్త్రంబు లమ్మూర్తియందుఁ దోఁచె. 62

క. ఆయద్భుతతేజోనిధి, చాయఁ గరియొద్దిదోమచందంబున నై
తేయుండు హీనుఁ డై తన, కాయము గంపింప వెఱచి కన్నుల మొగిచెన్. 63

వ. ఇవ్విధంబున. 64

తే. కన్ను లన్నియు మొగిచి నక్తంచరేంద్రుఁ, డమ్మహామూర్తి కానతు లాచరించి
యంజలు లొనర్చి దేవ నీవని వధించు, నంతకంటె శుభంబేది యనుచుఁ బలికె.

క. ఆదట గిరితోగుహతో, నాదేవుఁ డవ్వశ్యఁ డయ్యె నద్భుతభయస
మ్మోదములు వెలయ మారీ,చామలతో నచటు వాసి యతఁ డరిగె నృపా.

తే. రామ గుహతోన గిరిచెంత రావణునకుఁ, గనఁబడిన దేవు డెవ్వఁడో యనఁగనేల
యత డె కపిలావతారుఁ డౌనాదివిష్ణుఁ, డాయనకు నీకు భేద మింతైనఁ గలదె.

వ. అని పల్కి యగస్త్యమునిచంద్రుఁడు వెండియు రామచంద్రున కిట్లనియె. 68

సీ. స్నానసంధ్యాజపస్వాధ్యాయముఖముల నెవ్వాని స్మరియింతు రెల్లఋషులు
జగదుద్భవస్థితిసంహారకృత్యంబు లెవ్వానిక్రీడ లై నివ్వటిల్లు
బ్రాఁబల్కుకల్కిపాపటకు సిందూరమై యెవ్వానిపదకాంతి యెసకమెసఁగు
దేశికోచ్చరితోపదేశమంత్రంబు లై యెవ్వారినామంబు లింపొనర్చుఁ

తే. బ్రహ్మేంద్రాదిదేవతాప్రభువు లేమ,హావహనమేయమాయాబ్ధిలో మునింగి

దరియుఁ దాపును గానక తల్లడింతు, రిట్టిహరి నీవె కావె పట్టాభిరామ. 69

సీ. పదపంకజరజఃప్రభావంబుచే కాతి నతివఁగా నొనరించినందువలన
సాకొన్నిటాలకటాఘుండు దాల్చువి ల్లవలీల విఱిచినయందువలన
ధనువు నైకొనునెపంబున జామదగ్న్యబాహాళ క్తి హరియించినందువలన
నినజుతోఁ బ్రతిన చేసినలీల నొకకోల నమరేంద్రసుతుఁ గూల్చినందువలన
తే. నబ్ధి బాణాగ్రమున నిల్పినందువలన, ననినజయ్యాసురులఁ ద్రుంచినందువలన
నాదినారాయణస్వామి వగుట దెలిసె, నరయ నరుఁడవె నీవు పట్టాభిరామ 70

మ. పదిమోమున్ గలదండిరక్కసు ననిఁ భంజింప నీలాగు నీ
వుదయం బొందిన నీపనుల్ నడుప నుద్యోగించి రుద్రాబ్జగ
ర్భదినేంద్రాబ్జముఖామరుల్ పవనభూభల్లూక రాడ్భానుజాం
గదముఖ్యాగచరత్వముల్ గనిరి గా కాకుత్స్థవంశాగ్రణీ. 71

శ్రీరామాగస్త్యులు హనుమంతుం బ్రశంసించుట

ఉ. అందఱు నంద లొనె కద యందఱలోఁ బవనాత్తజుండు నీ
యందుఁ బ్రపత్తి గల్గినమహాత్ముఁ డుదాత్తగుణోత్తరుండు సం
క్రందనజిద్దశాస్యముఖరాక్షసముఖ్యుల నొక్కరుండె పో
రం దెగఁ జూడ నోపుబలరాశి నుతింపఁ దరంబె యీతనిన్. 72

మ. అకలంకాత్మఁ డపాయశూన్యుఁ డఖిలోపాయధికుం డం చెఱిం
గి కదా యెవ్వరి లెక్కసేయక లతాంగిఁ జూచి రమ్మంచు ము
ద్రిక యీమారుతిచేతి కిచ్చితివి భూరిస్తోత్ర పాత్రంబుగా
సకలజ్ఞుండవు రామ నీవెఱుఁగవే సోమారిమాహాత్మ్యముల్. 73

సీ. కదలఁ డీతఁడు వజ్రకఠినవిగ్రహుఁ డంచుఁ బోలఁగా మైనాకశైల మెఱుఁగు
వెఱవఁ డీతఁడు మహావీరశేఖరుఁ డంచు శోధింప వచ్చినసురస యెఱుఁగుఁ
గలఁగఁ డీతఁడు భూరిగాంభీర్యనిధి యని వడిఁ బాయ యిచ్చినవనధి యెఱుఁగు
బలిమి నీతఁడు మహాబలునంతవాఁ డని కెరలి మార్కొనినలంకిణి యెఱుంగు
తే. జీవదాయకుఁ డితఁ డని సీత యెఱుఁగు, రాక్షసాంతకుఁడితఁడనియక్షు డెఱుఁగు
నధికుఁడితఁడనిరావణియస్త్ర మెఱుఁగు, సిద్ధ మిది యని రామ నీచిత్త మెఱుఁగు.

సీ. అవనిజాహృదయశోకాంధకారము మాన్పఁ గపిరూపుఁ గనినభాస్కరుఁ డితండు
దశకంధరోద్యానతరువులు గూల్ప మైఁ దాల్చురుంధూమారుతం బితండు
సైన్యేశపంచకసప్తమంత్రిజగిషల్ వ్రాల్పఁ బ్రాణము లొందువజ్ర మితఁడు
పరపలాశికులంబు భస్మంబు గావింప వాల మూనినదవజ్వాలి యితఁడు
తే. రావణునిధైర్యలతఁ ద్రుంప అంప మితఁడు
దైత్యుల కకాలమునఁ దోఁచుమృత్యు వితఁడు
సకలకపిలోచనచకోరచంద్రుఁ డితఁడు

ఖరకరాన్వయ మీ కేడుగడయు నితఁడు. 75

ఉ. రావణపుత్త్రుకంటె నలరావణుకంటెను వాలికంటె ని
ప్పావని బాహువిక్రమవిభాసితుఁ డించుక యల్లెనేని లో
కావళి హావళిం గను మహర్షులశాపముచే స్వకీయ మా
లా వెఱుఁగండు మత్తకరిలాగున నుండు నితండు రాఘవా. 76

తే. అని ప్రసంగవశంబున ననిలసుతునిఁ, బ్రస్తుతించినకుంభసంభవునిమాట
లమృతధారలవలె వీనులార నలరి, యెలమితో జానకీజాని యిట్టు లనియె. 77

మ. కలశీసంభవ నీవు వల్కినది నిక్కం బంజనాపుత్త్రుఁ డ
బలుతెప్పం గొని కాదె దాఁటితి విషత్పాథోధి యీభానుజా
దుల నఁ గొల్వ నొనర్చె నీతనిమృదూక్తుల్ గావె యిమ్మేటి కే
వలభ క్తిఁ ననుఁగూర్చి చేసినపనుల్ వర్ణింపఁగా శక్యమే. 78

సీ. తనవాగమృతధార ధరణిజప్రాణముల్ నిలిపి నామదిలోనినెగులు దీర్చె
శరణుసొచ్చినవిభీషణుఁ గూర్చుకొమ్మని తెలిపి మాకుఁ బ్రతిష్ఠ గలుగఁ జేసె
బవరంబులోఁ జేర్చి పం క్తికంఠునియురస్థ్నలి ముష్టిహతి నొంచి సగము సంపెఁ
బరులచే హతు లైనప్లవగో త్తములకు జీవము లిచ్చి మాప్రాభవంబు నిలిపెఁ
తే. బడినలక్ష్మణు బ్రదికించి భానుకులము, నిలిపె నంతటఁ జననీక నిర్వహించె
వేయు నిఁక నేల నాకొఱకై యనేక, దనుజవీరులఁ ద్రుంచె నీయనిలసుతుఁడు.

ఉ. తమ్ముల బంధులఁ గలిసి తల్లులనుఁ గని నేను సీతతోఁ
గ్రమ్మఱ నీయయోధ్య కధికారము గాంచి సుఖించుటెల్ల స
త్కర్మము సమీరసూనునిసహాయతఁ గాదె ముసీంద్ర యెన్నిజ
న్మమ్ములకైన నీతనిఋణం బెదఁ బాపుకొనంగ నేర్తునే. 80

చ. అది యటులుండె నీయన మహోమహిమఁ డర్కజుచెంత నుండి బ
ల్లిదుఁ డగువాలి నేల విడళింప కుపేక్ష యొనర్చె నాత్మశ
క్తి దెలియ కుండుఁ గాక యని కిన్క వహించి మహర్షు లేటి కీ
సదమలమానసాబ్జునకు శాప మొసంగి దెఱుంగఁ దెల్పవే. 81

మ. జననం బాదిగ నీమహోత్మునిభుజాశౌర్యప్రభావోన్నతుల్
వినఁ గాంక్షించెదఁ దెల్పుఁ డంచుహనుమద్వీరావతంసంబుమూఁ
పున నాత్మీయకరంబు సాఁచి జగతీపుత్రీమనోభ ర్త నేఁ
డినఁ బల్కెఁ ముని నానటద్భవజటాటీకాభ్రగంగార్భటిన్. 82

హనుమంతుని జననము

ఉ. చండకరాన్వయాంబునిధిచంద్ర రఘూద్వహ యీసమీరపు
త్రుండు మహోత్ముఁ డౌనె కద తొల్లిటిపుట్టుక నేకపాదరు
ద్రుం డితఁ డంచుఁ గొందఱు బుధుల్ గణియింపుదు రారహస్య మే

వ్యాం డెఱుఁగుఁగ జరాచరభవంబు లెఱింగిన నీవు దక్కఁగన్. 83

శా. సాహసోచ్ఛంభుఁడు గాక యున్నఁ గలవే చర్చింప నీశౌర్యధై
ర్యసహాంతిప్రతిభాప్రభావములు రుద్రాంశంబునఁ బార్వతీ
కుటిల వృద్ధి వహించి పావకునిలోఁ గొన్నాళ్లు వర్తించి యీ
యపరీయద్యుతి పిమ్మటఁ బవనగర్భాంతస్థుఁ డై భాసిలెన్. 84

చ. అనిలువరంబుచేఁ బిదప నంజనకుఁ జనియించి జన్మ మె
త్తినపుడె భానునిఁ బొదివె దేవత లిచ్చువరంబు లొంది యం
దున శిశు వౌట గర్వికలేఁ దోఁచిన మానులు శాప మిచ్చి రి
తని కొకరుండు పేరొక్కనినదాఁక స్వశక్తి యెఱుంగ కుండఁగన్. 85

తే. దానఁ దనలా వెఱుంగఁడు గాన నితఁడు
వాలి వధియింపఁ డది గాక వాలిభాను
సుతులఁ గొన్నాళ్లు సరి గాఁగఁ జూచి కొలిచి
యుండెఁ గావునఁ బగఁ బూన నొల్లఁ డయ్యె. 86

క. లేకున్న హనుమ కెదురే, పాకారికుమారుఁ డితఁడు ప్రభవించుట సీ
తాకాంత లెస్స దెలిపెద, నాకర్ణింపు మని మజీయు నమ్ముని యనియెన్. 87

సీ. తనధైర్యశమ కోడి కనకాచలేంద్రంబు సిగ్గుతోఁ దనభర్తఁ జేరికొనఁగఁ
దననామమున కుచితంబుగాఁ దనుఁ దాఁకి శంబసాదనసామజంబు గూలఁ
తనతపోనియమంబు గనుభరద్వాజాదివాచంయములకు నేవలు జనింపఁ
దనబాహుశాఖలు దై తేయభీతావరులకును నిలువ నీడలు ఘటింపఁ

తే. దనరుఁ గేసరి యనుపేర వనచరేంద్రుఁ, డతని కంజన యనెడికన్యక నొసంగె
నతనిమాతులుఁ డురువిక్రమాతులుండు, కుంజరుం డనువానరకుంజరుండు. 88

క. రంజిల్లఁ జేసెఁ గేసరి, యంజన నిది వింత యనుచు నంద అనఁగ న
క్కుంజరసుతతో నక్కపి, కుంజరుఁ డొకకొన్ని యేండ్లు కూడి సుఖించెన్. 89

శా. సంసారోత్సవకారణం బగుతనూజాతోదయం బెంచి యా
హంసీగామినితో బవిత్రతపరుం డై దాన నవ్వానరో
త్తంసుం డిష్టముఁ జెంద నేరక మరుద్దైవంబుచే దైన్యవి
ధ్వంసం బొ నతనిఁ భజింపు మని కాంతారత్నముఁ బంచినన్. 90

క. పతియనుమతి గౌరీసతి, ప్రతి యగునయ్యనతి నియమభవ్యమతి సదా
గతియ సదా గతి యని యు, గ్రతపం బొనరించెఁ బెక్కుకాలం బధిపా. 91

ఉ. ఆయమ నేయుఘోరతప మంతట మెచ్చి సదాశివాజ్ఞ న
వ్వాయువు స్వోదరస్థితశివస్థిరతేజముఁ దెచ్చి యిచ్చినన్
దోయజగంధి గర్భ మయి తోరపువేడుక నొక్కవర్ష మి

యా్యయత తేజుఁ దా ల్చె మతి యంచిత మౌనొక వాసరంబునన్. 92

మ. అమరుల్ దివ్యసుమానళుల్ గురియ రంభాద్యప్సరఃకాంత లా
డ మరుద్వైరులగుండియల్ బెదర మింటఁ భేరికాగోముఖ
ప్రముఖథ్వానము లుప్పతిల్ల దిశ లొప్పఁ గుంజరీగర్భ వా
సమునం దుండియు నిర్గమించె నితఁ డంచద్బాలభానుప్రభన్. 93

వ. అప్పుడు. 94

సీ. లలితసౌదామనీతులిత దేహాములవాని నరుణారుణాంబుజాస్యంబువాని
రత్నకుండలభాసురకపోలములవాని రంగత్పింగనేత్రములవాని
నాజానుదీర్ఘ బాహాదండములవాని ధవళయజ్ఞోపవీతములవాని
హార ప్రభామనోహారివక్షములవానిఁ గమనీయకరకంకణములవాని [ని

తే. మంజురుచిపుంజిఁగనుహొన్ను ముంజివాని, బసిమి గనుపట్టు నునుఁబట్టుపంచెవా
వాసవధ్వజనిభ వాలవల్లివాని, నక్కమారునిఁ గని తల్లి యాత్మ నలరె. 95

ఆ. అలరి చెక్కు నొక్కి యక్కునఁ జేర్చి ము, ద్దాడి నీకు ఫలము లారగింప
వలసినన్ని దెత్తు వాపోవకుండు నా, యన్న యనుచుఁ దల్లి యడవి కరిగె. 96

హనుమంతుఁడు ఫల భ్రాంతిచే రవిరాహుల మ్రింగ నుద్యోగించుట

ఉ. అంతటిలోన నీతఁ డుదయాద్రిపయిఁ బొడ తెంచుపద్మినీ
కాంతు జపాప్రసూనరుచికాంతుఁ గనుంగొని పం డటంచు వి
భ్రాంతి వహించి యాఁకటితోరఁ రవిపై కెగసెఁ సమీరనా
గాంతకబాణవేగపరిహాసిసమిద్ధమహాజవోన్నతిన్. 97

తే. ఎగసి చనుచున్న యాతనితెగువఁ జూచి, గగనచరు లైనగంధర్వగరుడయక్ష
సిద్ధసాధ్యులు నివ్వెఱఁ జెంది యిమ్మ,హామహిం డెవ్వఁడో యనునంతలోన. 98

తే. భానుకడ కేఁగునప్పిన్న వానిమేని, కెండ దాఁకక యుండ నుద్దండవృత్తి
నుడిగి మిన్నేటితమ్మిపుప్పొడిదుమార, మెనసివలిగాడ్పు వెనువెంటఁజనుచునుండె.

సీ. పదతాడనములచే బ్రద్దలై పాథోధిపాలికల్ తూలికాభంగిఁ జెదర
నూరుఘట్టనలచేఁ నూర్ధ్వగంధర్వాదినగరముల్ ఛిన్నభిన్నములు గాఁగ
బాహువేగంబుచేఁ బఱతెంచువై మానికులవిమానంబులు కూలఁ బడఁగ
వాలవిక్షేపంబుచే లాజలను బోలి తూలి నక్షత్రముల్ నేల రాల

తే. దేహకాంతులు చక్కగాఁ దేఱి చూడ, లేక ఖచరులు బెగడి చీకాకుఁ జెంద
నేదియును జూడ కీజగద్ధితచరిత్రుఁ, డిట్టి చని బాలభానునిఁ బట్టె నపుడు. 100

సీ. ఒద్ద సేవలు సేయుచున్న ఛాయాదేవి భీతిల్లి కరములఁ బిసికికొనఁగ
భయనివారణమంత్రపరతంత్రు లై వాలఖిల్యాదిమౌనులు క్రేవ నొదుఁగ
జడుపుతోఁ గైదువుల్ విడిచి మాతరముఖ్యపారిపార్శ్వకు లెల్లఁ బాఱిపోవ
హతశేషమందేహు లట్లు గావలయుఁ బ్రోయ్యాభానున కటంచు నిచ్చ నలర

తే. నలరునాపద్మహితుఁ బట్టి యాననమునఁ
బెట్టుకొను బెట్టు వేఁడి గా నట్టె విడుచు
నడచుఁ జేతులు సెగ యైనయది యటంచుఁ
గినిసి యాఁకటికడిమి నయ్యనిలసుతుఁడు. 101

చ. జగదుపకారి యాప్లవగచంద్రుఁ డటంచుఁ దలంచి భానుఁడుఁ
దగదగ మండుచుండుకిరణంబులవేఁడిమిఁ జూపఁ డయ్యె రెం
డుగడియ లేఁగ నంతఁ దపనుఁ గ్రహియింపఁగ నాఁడు పర్వ మా
టఁ గదియ వచ్చె రాహు పచటఁ గలవా రరు దంది చూడఁగన్. 102

ఉ. ఆగ్రహరాజుఁ బట్టినమహామహు నీతనిఁ జూచి రాహు వ
ర్ష్మాగ్రహవృత్తితోఁ గహకహార్భటిఁ జేయుచు డాయ నంత సూ
ర్యగ్రహణంబు మాని యవురా యిది నల్లనిపండు వచ్చె నం
చుగ్రలయోగ్రవిగ్రహత నొక్కఁట నాతని మ్రింగఁ బోవఁగన్. 103

చ. జడిసి విధుంతుదుం డితనిఁ జక్కఁ గనుంగొన లేక యయ్యెడఁ
వడిఁ బరు వెత్తి యత్తెఱఁగు వాసవుతో నెఱిఁగింప నాతఁడుఁ
గడు వెఱఁ గంది నీక్రమము గైకొనునంతటివీరుఁ డెవ్వఁ డం
చడుగుచు నాల్గుకొమ్ములమహాకరి నెక్కి శతారహస్తుఁ డై. 104

చ. నలుగడలఁ వియచ్చరగణంబులుఁ గొల్వఁగ నేగుదెంచి య
జ్జలరుహబంధుచెంతఁ బ్రతిచండకరుం డన దుర్నిరీక్షకాం
తులఁ దులకించునీఘనుఁ గనుంగొని యెవ్వఁడో వీఁ డటంచుఁ బే
రలుక వహించి మత్తకరి నట్టె పయిఁ గవియించి యార్చుచున్. 105

క. పాండురుచి మించినది యీ, పండు హరింతు నని తీవ్రపడి కడుఁ బసిపా
పం డగుటఁ దెలియ కీతఁడు, చండాంశుని విడిచి యలగజముపైకుఱికెన్. 106

వ. ఇవ్విధంబున. 107

తే. కేసరికిశోర ముద్భటక్రీడ మీఁది, కుఱికినంత భయభ్రాంతు లొంది చండ
పవనహతిఁ దూలుశారదాభ్రంబులిల, నభ్రవిభుండు దెరల జంభారి గెరలి. 108

ఉ. భద్రగజంబుపై నుఱుకుపావని నొండొకటఁ జయింప లే
కద్రులవ్రక్కలించుకులిశాయుధ ముద్ధతిఁ బూని వైవ న
య్యద్రిచరుండు వామహనువందున నొచ్చిన మూర్ఛఁ జెంది పూ
ర్వాద్రిపయిఁ బడెఁ గహకహార్భటిఁ జేయుచు రాహు వుబ్బఁగన్. 109

{ హనుమంతుం డింద్రుని వజ్రహతిచేమూర్ఛిల్లఁగా
వాయుదేవుం డాత్మమూర్తి నుపసంహరించుట }

చ. పడినకుమారునిఁ గని ప్రభంజనుఁ డార్తిఁ దపించి యింద్రుపై
నడరెడుకిన్కతో జగము లన్నియు నిండిన యాత్మమూర్తిన

యొ్కడ నుపసంహరించి ప్రజలెల్లను జేష్టలు దక్కి మిక్కిలిన్
జడిమ వహింపఁ బుత్రుఁ గొని శైలగుహాకుహరంబు సొచ్చినన్. 110

సీ. యాజకుల్ వహ్ని హావ్యములువ్రేల్వ్యాఁగజూఁచుహ స్తముల్ సాఁచినయటులనుండె
దివిజులు ప్రే రేప దివి కెగిరినదేనయానంబు లెగిరినయటుల నుండె
మునులు నవీతోయములఁ దోఁగ ముంచినయంగముల్ ముంచినయటుల నుండెఁ
బశుమృగనరముఖప్రాణు లుర్వినిఁ బెట్టునడుగులు పెట్టినయటుల నుండె

తే. భానుమండల మొక్కచోఁ బాదుకొనియెఁ,గాలగతిదప్పెసత్క్రియల్గడచెవేద
పాఠ ముడివోయె బాహ్యాభ్యంతరంబు, గాడ్పుబంధించి చనిన యక్కాలము

ఉ. ఆవిపరీతముల్ గని భయంపడి కొందఱు తాపసోత్తముల్ [నను.
దేవవరేణ్యుఁ డాదియగుదేవతలుఁ బరమేష్ఠిచెంతకుఁ
బోవఁ దలంచి యుబ్బుకడుపుల్ నదువఁ వడి లేనిపాదముల్
లావఱి యున్న మేనులు గలంగినచిత్తములుఁ గనంబడన్. 112

తే. ఒకవిధంబునఁ జతురాస్యునొద్ద కేఁగి
కడుఁ బ్రయత్నంబుతోఁ మ్రొక్కులిడి ప్రయాస
మునఁ గరంబులు ముకుళించుకొని మొగంబు
లెత్తి దగ దొట్టికొన వార లిట్టు లనిరి. 113

శా. వాణీనాథ జరాయుజప్రముఖజీవశ్రేణులఁ దొల్లి ని
ర్మాణం బీ వొనరించి వానికి జగత్ప్రాణుఁ గదా సర్వథా
ప్రాణప్రాయునిఁగా సృజించి తతఁ డీపట్లఁ విరోధించి త
త్ప్రాణిక్షోభ మొనర్చె నేమిటికొ యీబన్నంబు వారింపవే. 114

మ. వనజాతాసన దేవనామసదనద్వారావరోధంబు నే
య నితాంతవ్యథ మాయసుప్రతతి శుద్ధాంతాంగనాశ్రేణితో
నెన యై వేదన జెందె నీయడరు నీవెఱ్ఱిన వారించి య
య్యనిలుఁ స్వస్థునిఁ జేసి ప్రోవఁ గదవయ్యా లోకములో నావుడున్. 115

చ. వనరుహసంభవుం డనియె వారలతో వినుఁ డంజనాఖ్య యా
వనితకు వాయుతేజమున వానరవీరుఁ డొక్కండు పుట్టి చ
య్యన నినమండలంబుఁ గని యాఁకటి పెల్లునఁ బక్వ మౌఫలం
బని కబళింపఁగా నపుడె యాడకు రాహువు వచ్చి యుగ్రతన్. 116

సీ. తనపాలిదాయయై తపనుని గ్రహియించునాంజనేయునిఁ జూచి యాగ్రహించి
వెఱపింపఁ బోయి తా వెఱచి శీఘ్రింబునఁ బఱతెంచి యాదివస్పతినిఁ గాంచి
భానునిఁ బొదువ స్వర్భాను వేఱొక్కని నియమింపఁ దగవగునే యటంచు
దూఱిన నీమీఁద నారాహు విడియేమి యద్భుతంబని యింద్రుఁ డలుకనొడమి

తే. యపుడె రాహువుతో వచ్చి యర్కచెంత
నున్నకపిబాలుఁ గని నిజాయుధము వైవ
హనువు భగ్నంబుగా నతఁ డవశుఁ డైనఁ
బట్టి గని గాడ్పు శోకంబుఁ బట్టలేక. 117

తే. ఈబలారాతి చేసినయెగ్గు దలఁచి, యలిగి యాతఁడు పాలించునఖిలజనులఁ
దనసుతునిలీలఁ జేష్టలు దక్కఁ జేసె, నింక నగ్గాడ్పుఁ బ్రార్థింప నేఁగవలయు. 118

తే. వాయు వధికుండు సకలదేవతలలోన, వాయువాథార మఖిలజీవంబులకును
వాయువెబలంబు ప్రాణాదివాయులీల, వాయువెచరించుచుండునిక్కాయములను.

క. ఆయన లేకున్న శవ, ప్రాయం బై యుండు జగము పటి తెం డిఁక న
వ్వాయువుఁ బ్రార్థింపుద మని, తోయజసంభవుఁడు వారితోఁ జనుదెంచెన్. 120

క. చనుదెంచి మారుతాశ్రిత, ఘనశైలగుహాంతరంబుకడ నిల్చిన న
వ్వానజభవురాకఁ గనుఁగొని, యనిలుఁడుగొడుకుఁగొనివచ్చియజునకుమ్రొక్కెన్.

తే. మ్రొక్కినసమీరుఁ గని యేల యిక్కడింది, పని యొనర్చితి వత్స నీపట్టి యేఁడి
వీఁడెకద యని పవిథార వివశుఁ డైన, యక్కుమారునిఁ గనుఁగొని యాదరమున.

తే. పలుకులవెలందితళుకుఁజెక్కుల విచిత్ర,పత్త్రముల వ్రాయ నేర్చినపాణి ననిల
సుతునినెమ్మేను నిమిరిన శోష దీఱి, వాఁడు లేఁబైరు వానచేవలేఁ జెలంగె.

తే. మార్చఁదెలిసినయంజనముద్దుపట్టి, నంకమునఁ బెట్టి యజుఁడు ముద్దాడుచుండఁ
గాంచి హర్షించి తనవక్రగతి యడంచి, గాడ్పుజగముల కుత్సాహకారియయ్యె.

చ. అనిలున కిం పొనర్చి మది నంబుజసంభవుఁ డెల్ల వేల్పులక్
గని సురలార యీకపిశిఖామణి లోకహితార్థి మీఁదటన్
మనకుఁ బ్రియం బొనర్చు మదమత్తనిశాటుల నుక్కడంచుఁ గా
వున నితఁ డుగ్రశౌర్యవిభవుండుగ మీరు వరంబు లిఁ డగున్. 125

బ్రహ్మేంద్రాదులు హనుమంతునికి వరంబు లొసంగి పవనుని సంతుష్టుఁ జేయుట

తే. అనిన సుర లెల్ల మే లని రఘుడు వజ్ర
తనశరీరంబు దాఁకియు హనువు వెలయు
కతన హనుమంతుఁ డనువేరు గాంచు నతఁడు
వజ్రహతి నొవ్వఁ డిక నని వర మొసంగె. 124

సీ. బ్రహ్మదండంబున బ్రహ్మాస్త్రమున హోని నందనిదీర్ఘాయు వజుఁ డొసంగె
శూలరౌద్రాస్త్రపాశుపతాదికములచేఁ జెడనిప్రభావంబు శివుఁ డొసంగెఁ
దనకాలపాశంబు దండంబు మృత్యు వీయన నొంచ లేవని యముఁడు వలికె
నాత్మతేజమున శతాంశ మిచ్చితి విద్య లిచ్చెద నిఁక నని యినుఁడు వలికెఁ

తే. బాశమున నీటఁ బడఁ డని పలికె వరుణుఁ, డగ్ని దనచేత నశియింపఁడనియె ధనదుఁ
డొసఁగెఁ దనగద నొగలనియునికి యెల్ల, కైదువుల నొవ్వఁ డని విశ్వకర్మ వలికె.

క. తక్కినదేవత లొక్కొక, రొక్కొక్కవరమ్ము నొసఁగి రుత్సాహముతో
నక్కమలగర్భుఁ డనిలుని, దిక్కు గని గణించె నెల్లదివిజులు వినఁగన్. 128

పంచచామరము. సమీర నీకుమారుఁ డుగ్రశౌర్యధైర్యధుర్యుఁ డ
ప్రమేయశక్తి రామకార్యభార మూని రావణా
ద్యమిత్రభీకరప్రతాపుఁ డై చరించు లే దసా
ధ్య మీజగంబులందు వీని కంచుఁ బల్క పోయినన్. 129

క. సంతసమున నంత నభ,స్స్వంతుం డక్కొడుకుఁ గొంచు వచ్చి ప్రచింతా
క్రాంత యయి వగచుకేసరి,కాంత కొసఁగి యతనిమహిమ గణియించి చనెన్.130

తే. రామయాపిమ్మటనకా దెయీమహాత్ముఁ,డంతికాశ్రమములుసొచ్చియచటిమునుల
వల్కలాజినములుప్రచ్చి వారిమాన,సములు గలఁచినఁ గోపించి శాప మిడుట.

క. శాప మొసంగినఁ బశ్చా,త్తాపము ప్రాపించి దోర్ధప్రతాప ముడిగి య
త్తాపసులకు సేవకుఁ డై, యీపవనజుఁ డుండి పిదప నినజునిఁ జేరెన్. 132

ఉ. బోసున నున్నమత్తహరిపోలిక బ్రాహ్మణశాపయుక్తి నెం
తేనియు శాంతిఁ జెందె నితఁ డీతనిబాహుబలం బెటేంగి స
స్నానము చేయు భానుజుఁడు మంత్రులలోపల నెల్ల వాయువై
శ్వానరులట్ల వీరు రఘువల్లభ పాయక యుందు రెప్పుడున్. 133

చ. విను మిఁక నొక్కవింత రఘువీర యినుండు వరంబు లిచ్చువే
ళ ననినమాట నెమ్మదిఁ దలంచి శ్రుతుల్ పఠియింప నెంచి యీ
యన యొకనాఁడు భానుకడ కద్భుతవేగముతోడఁ బోయి మ్రొ
క్కినఁ గరుణార్ద్రదృష్టిఁ దిలకించి పయోరుహబంధుఁ డి ట్లనున్. 134

మ. చదువుల్ నేర్చుకొనంగ వచ్చితివొ వత్సా త్రోవ నె ట్లభ్యసిం
చెదు నాముందట నిల్వఁగూడదు గదా శీఘ్రంబునఁ బోయినఁ
మదియేకాగ్రతఁ జెందునే నుడువు మన్నఁ నవ్వి యవ్వీరుఁ డ
య్యుదయాస్తాద్రులఁ నిల్పెఁ బాదయుగళం బుత్సేధదేహోగ్రుఁ డై. 135

క. మును హరి త్రివిక్రమాకృతిఁ, గనిపించినయటుల నూర్ధ్వకర్పర మెల్లఁ
దనమయముగ నిండిన, నీ, హనుమత్కపిఁ జూచి వెఱచె నఖిలజగంబుల్. 136

హనుమంతుఁడు సూర్యునొద్ద వేదశాస్త్రాదులు సదువుట

శా. భానుం డద్భుత మందె నంత నిజరూపం బూని యీవానరుం
డానీరేరుహబంధుతేరి కెదురై యాకాశమార్గంబునఁ
దా నెంతే వడిఁ బోవుచుఁ శ్రుతులు శాస్త్రంబుల్ పఠించెఁ బరి
జ్ఞానగ్రాహకలావిశేషములకుఁ జండాంశుఁ డుప్పొంగఁగన్. 137

తే. కుడిచి చల్లనినీడలఁ గూరుచుండి, గురువు సెప్పినఁ జదువ రీధర వడుగులు
నిరశనుండయి పఱచుచునింగిఁగఱుకు, లెండకు సహించిచదివె నీతండు ఘనుఁడు.

క. ఈశాఖామృగశేఖరు,తో శతధృతికవిబృహస్పతులు మృదుభాషా
కౌశలి శ్రుతిముఖవిద్యా, వైశారద్యమున సాటి వత్తురె తలఁపన్. 139

సీ. వైరాగ్యమహిమ కీవడుగు నివాసంబు వినయంబునకు నీతఁ డునికిపట్టు
శమదమోన్నతుల కీచతురుఁ డాథారంబు దాక్షిణ్యమునకు నీతండు చోటు
సౌశీల్యమున కీప్రశాంతశాలి బిడారు పరహితక్రియ కీప్రసన్నుఁ డిక్క
విక్రమస్ఫురణ కీవీరవర్యుఁడు తావు గాంభీర్యగరిమ కీఘనుఁడు ప్రాపు

తే. బ్రహ్మవిద్యకు నిమ్మేటి పట్టుఁగొమ్మ, ఘనతపోధనమునకు నీయన నిధాన
మతులధైర్యంబునకు నీమహత్త్వుఁ డిమ్ము, రామ నీభక్తి కీపుణ్యరాశి నెలవు.140

సీ. గుటిమిూఱు రోదసీకుహర మొక్కటి ముంప నుప్పొంగుప్రళయపయోధికంటె
జగము లన్నియు నొక్కసారి భస్మము సేయ నడరెడుకల్పాగ్నికంటె
బహుపర్వతారణ్యపటలిఁ జూర్ణము సేయఁ గడఁగుసంవర్తాశుగంబుకంటె
బ్రహ్మాండభాండంబుఁ బట్టి బ్రద్దలు సేయఁ దివిరెడువిలయభైరవునికంటె

తే. నధికగాంభీర్య మతులితం బగుప్రతాప, మనవధికవేగ మద్భుతం బైనరౌద్ర
మియ్యనిలపుత్త్రునకె కల దితనిమ్రోల, వాలి గీలియు నిలుతురే వసుమతీశ. 141

క. ఇనసుతుకడ నితఁ డున్నాఁ, డని యెఱిఁగియె వాలి గొంతయళుకుచునుండున్
దన కేమి యితఁడు గలఁ డని, యినసుతుఁడును వెఱవకుండు నింద్రసుతునకున్. 143

తే. అని యగస్త్యమహాముని హనుమమహిమ, లద్భుతంబుగఁ దెల్పిన నాలకించి
సభ్య లనిలజుఁ బదివేలచందములను, బ్రస్తుతింపఁగ శ్రీరామభద్రుఁ డలరి. 143

ఉ. ఆవిపులప్రభావనిధి కంజలి సేసి మునీంద్ర వింటి నీ
చే వివిధేతిహాసములు శ్రీహనుమత్కథ లాలకించితిన్
దైవతనాథుఁడున్ రవియుఁ దండ్రి యనన్ వినినాఁడ వాలి సు
గ్రీవులజన్మ మెట్టు లెఱిఁగింపఁ గదే యన మౌని యిట్లనున్. 144

వాలిసుగ్రీవుల జననము

తే. రామభూపాల తొల్లి నారదమహర్షి, యేఁ దపం బున్నవనంబున కేఁగుదేర
వాలిసుగ్రీవు లేయింతివలనఁ బుట్టి, రన నతఁడు దెల్పె నవ్విధం బవధరింపు. 145

చ. అమరనివాస మై మణిమయాంచితసానువు లొంది యెల్లలో
కముల ధరించి పర్వతశిఖామణి నాఁ దగు కాంచనాద్రిమ
ధ్యమశిఖరంబునందు నియమాన్వితుఁ డై యొకనాఁడు భారతీ
కమలముఖీమనోహరుఁడు గాఢసమాధి వహించి యున్నెడన్. 146

ఉ. తారకయోగనిశ్చలతఁ దాల్చినయప్పరమేష్ఠికన్నులన్
జాఱె మరందబిందువులు సారసపత్త్రవినిర్గతంబు లౌ
దారి ముదశ్రుబిందువు లతం డవి హస్తములన్ ధరించినన్
శూరవరుండు ఋక్షవిరజుం డనునందనుఁ డయ్యె నందునన్. 147

క. ఆనందను సజ్జననిచ,యానందనుఁ జూచి బ్రహ్మ హైరణ్యధరో
ద్యానమ్ముల గలఫలముల, దేనెలఁ దను వోమికొనుచుఁ దిరుగు మటన్నన్.148

ఉ. ఆవిధియాజ్ఞ మస్తకమునందు ధరించి యతండు కాంచన
గ్రావవనాంతరంబుల నిరంతరముఁ జరియించుచుఁ బ్రసూ
నావళిఁ దెచ్చి తెచ్చి గురు నర్చన సేయుచు నంపఁ గ్రమ్మఱిఁ
బోవ్రుచుఁ గందమూలఫలముల్ భుజియింపుచు ఱుత్తు మాన్పుచున్. 149

మ. ఒకనాఁ డుత్తరశృంగముఁ గదిసి యయ్యోర్వఁ శతానందపు
త్రకుఁ డీక్షించెఁ బ్రఫుల్లహల్లకసముద్యద్దీపికఁ షట్పద
ప్రకరప్రాంచితధూపధూమములు మీఱఁ రాజహంసచ్ఛటల్
వికచాంభోరుహసౌధవీథిఁ దగ శోభిఁ జెందుకాసారమున్. 150

క. వీక్షించి యతఁ డలరఁగ నాక్షణమున ఱుక్కువిరజుఁ డట డిగ్గి తను
ప్రక్షాళనవిధిఁ దీరిచి, సాక్షాదమృతంబు, బోలుజలములు గ్రోలెన్. 151

తే. క్రోలి తననీడ తేట యాకొలని నీటఁ, గనఁబడినఁ జూచి యమ్మహావనచరుండు
సహజజడబుద్ధిఁ బ్రతివనచరుఁడు వీని, బట్టెద నటంచు సరసిలోపలికి నుఱికె.152

తే. ఉఱికి యం దెవ్వరినిఁ గాన కురక నీటఁ, బడితి ననివ్రజ్రఘటితసోపానపంక్తి
జేరినంత సరోవరశ్రీస్వరూప, మిచ్చె నన నొక్క చక్కనియింతి యయ్యె. 153

సీ. తనశోణకమలాంఘ్రితలరుచుల్ మగఁటాల తెలిమెట్లఁ గెంపుమెట్టుల నొనర్పఁ
దనసోయగపువాలుననుబెళ్కుఁజూపులు కొలనెల్లఁ గలువలై వెలయఁజేయఁ
దనకుందనపు మేనితళుకులు తటధరారూహఘనావలిఁ గ్రొమ్మెఱుంగు నింపఁ
దనగబ్బివలిగుబ్బచనుదోయి చక్రదంపతుల సజాతివిభ్రాంతి ముంపఁ

తే. దనవెదవి సాంధ్యరాగంబు దళముకొలుపఁ
దనకచభరంబు తిమిరసంతతి సృజింపఁ
దననగవు వెన్నెల ఘటింపఁ దరుచరమణి
రమణి యై యందు విహరించుసమయమునను. 154

చ. కమలజుఁ గొల్చి యత్తెరువుఁగా జనుచున్నసురాధినాథుఁడుఁ
గమలహితుండు నచ్చెలువఁ గన్గొని దర్పకుఁ డేయుపద్మశో
శములఁ దలంకి దానిబిగిచన్నులు దానివెడందకన్నులుఁ
దమి వెలయింప నిర్వ్వరును దత్తఱి మందుచుఁ బోక నిల్చినన్. 155

చ. మరు లధికంబు గాఁగ శతమన్యుని తేజము నిర్గమించి య
త్తరుణిశిరంబుపై నొలికెఁ దత్సమయంబునఁ బట్టినీమనో
హరునకు నింద్రియస్ఖలన మై యది చయ్యనఁ బోయి తద్గళాం
తరమున వ్రాలె,నందువలనఁ దమకంబులు దీఱె వారికిన్. 156

ఆ. శిరముమీఁద బడినజిష్ణుతేజము జూచి, వాల మున్నచోట వచ్చి నిలిచె

నట్టిచోటఁ బుట్టినట్టివాసవుపట్టి, వాలి నాఁ జెలంగె వసుమతీశ. 157

క. ఉగ్రకరుతేజ మక్కుం,బుగ్రీవగళాంతరమున ము న్నొలికెఁ గదా
యాగ్రీవ నుద్భవించుట, సుగ్రీవుఁ డనంగ సూర్యసుతుఁడు సెలంగెన్. 158

చ. తనమెడ హేమమాలిక ముదంబున వాలి కొసంగి పాకళా
సనుఁ డరిగెఁ దివంబునకు సప్తహాయుండును గూర్మి పుత్త్రునిఁ
గని హానుమత్సఖత్వ మధికద్యుతియుఁ గని వృద్ధిఁ బొందు మం
చని చరమాబ్ధిఁ గ్రుంకఁ జనె నాత్మజుఁ డుద్భవ మాటనో యనన్. 159

ఉ. ఆదినశేష మెల్లఁ దనయద్వయితో నటటుఁ వసించి సూ
ర్యోదయ మైనఁ గాంత యయి యుండుట మాని వనాటమూర్తి యై
యీదృశపౌరుషంబు సెడి యేటికి భామిని నైతినో యటం
చాదిమవానరుండు వెఱఁ గందుచు నచ్చోటు వాసి యయ్యెడన్. 160

చ. తనవలె వానరాకృతులు దాల్చినపుత్త్రులు గొల్వఁ బద్మగ
ర్భునికడ కేఁగి మ్రొక్కుటయుఁ బుత్త్రయుగాన్వితు నాత్మపుత్త్రునిఁ
గని ముద మంది నీవు తెలిగంటితనంబునఁ గన్నవీరిఁ దో
డ్కొనిధర కేఁగి యెల్ల కపికోటులఁ బ్రోవు మటంచుఁ బల్కినన్. 161

తే. విని హాసా దని యాబుుక్షివిరజుఁ డయ్య, యలసరస్సు మునిఁగిన నతివరూప
మేల ప్రాపించె వేగిన నేల యడఁగె, నానతియ్యఁగదే యన్న నజుఁడు వలికె. 162

ఉ. అచ్చటఁ దొల్లి పార్వతి వయస్యలతో జలకేళిఁ దేలఁగాఁ
గుచ్చితు లైనరక్కసులు గొందఱు కామిను లై జలంబులోఁ
జొచ్చిన నిందుఁ జొచ్చి పురుషుల్ నిజ మిట్టులె యీదు రంచు లో
హెచ్చినకిన్క నట్లు శపియించి తిరోహిత యయ్య నయ్యెడన్. 163

తే. అవ్విధము నేను వినియుండి యంతఁ గొంత
కాలమున కమ్మహాదేవిఁ గాంచి వేఁడ
నచట మునిఁగినమగవాని కాఁడురూప
మొక్కనాఁ డుండు మఱునాఁటి కుండ దనియె. 164

తే. కావున దినంబు చనిన నీకామినీత్వ
మడఁగె నిఁక నేల తామసం బవని కేఁగి
మించురహి విశ్వకర్మ నిర్మించెఁ జెలువ
మొందఁ గిష్కింధఁ బాలించుచుండు మనుచు. 165

క. నిష్కర్ష చేసి దివ్యప,రిష్కారము లొసఁగి పనుప బుుక్షివిరజుఁ డ
ప్పుష్కరభవు వీడ్కొని చని, కిష్కింధను సుతులతోఁ సుఖించెఁ బ్రభువై. 166

క. జనని యయి తానె కనియెఁ, జనకుం డై తానె పిదప సంరక్షించెఁ
దనయుల వనచరకులనిధి, యనఁగాఁ జనుబుుక్షివిరజుఁ డర్కకులేంద్రా. 167

తే. వృద్ధుఁ డై పిమ్మటను ఋక్షవిరజుఁ డింద్ర,సుతునిఁ దనరాజ్యమున కధిపతినిఁజేసి
భానుసూనుని యువరాజుగా నొనర్చి, చనియె నవ్వలికథ మీరు వినినయదియ

తే. అధిప యీపుణ్యకథ యెవ్వరైన భక్తి
వినిన వ్రాసినఁ జదివిన విపులభోగ
భాగ్యములు గల్గి బహుపుత్ర పౌత్ర యుక్తిఁ
దనరుదురు భూమిఁ దామరతంప రగుచు. 169

మ. అని వింధ్యారి వచించి వెండియును రామాధీశుతో ని ట్లనుఁ
విను ముర్వీశ్వర దైత్యుఁ డట్లు కపిలుఁ వీక్షించి విభ్రాంతుఁ డై
తనలో నాఘనుమూర్తినే తలఁచుచుఁ దైర్యారి గాఁబోలు నీ
యన గాకున్నను నున్నె యన్యులకు నీయంచత్ప్రభావోన్నతుల్. 170

రావణుఁడు బోధార్థియై సనత్కుమారుని యొద్దకుఁ బోవుట

వ. అని తలంచి వెండియు

మ. పగవారై నగధారితోఁ దొడరి తద్బాహాబలక్షీణు లై
తెగి హేమాటిముఖాసురాగ్రణులు ముక్తిం జెందరే యగ్గతిఁ
బగ గోవిందునియం దొనర్చి సుగతిఁ బ్రాపింతు నంచుఁ గడం
గి గురుప్రజ్ఞ సనత్కుమారకడ కేఁగెఁ వాఁడు బోధార్థి యై. 172

తే. వీఁగి చలిగట్టుపై నొక్కయెడ సనత్కు
మారు జితమారు బ్రహ్మకుమారుఁ గాంచి
హర్షపులకితగాత్రుఁ డై యతని కెఱిఁగి
హస్తములు మోడ్చి యసుర యి ట్లనుచుఁ బలికె. 173

మ. అమలజ్ఞాననిధాన యీజగములం దవ్యక్తనానారహ
స్యములుఁ మీకుఁ గరస్థలామలకముల్ సర్వజ్ఞు లౌమిమ్మువం
టిమహాత్ములు నతు లైనశిష్యుల నకోటిలాక్షత వీక్షించి ని
క్కముగా దాఁపక యానతిత్తురు గదా కాంక్షానుకూలార్థముల్. 174

మ. అనఘూ యెవ్వఁ డనాదిమధ్యలయుఁ డై యవ్యక్తుఁ డై యుండు నె
వ్వనిచే నయ్యె నధీశయుక్త మగువిశ్వం బెల్ల నెవ్వానిఁ జే
ర్కొనిన బంధవిముక్తి యీ విబుధవర్యుల్ బుద్ధినెవ్వానివ
ర్తన మూహింపఁగఁ జాల రట్టిఘనునిఁ దథ్యంబుగాఁ దెల్పవే. 175

క. నా విని సనత్కుమారుఁడు, రావణునకు ననియె వినుము రక్షోవర స
ద్భావముతో నీ వడిగిన, దేవునిమహిమంబు నీకు దెలిపెదఁ దెలియన్. 176

మ. అనఘుం డవ్యయుఁ డచ్యుతుం డమలుఁ డవ్యక్తుం డనిర్వాచ్యుఁ డం
జనదూరుం డఖిలేశ్వరుం డచలుఁ డిట్టియ్యం డమేయుం డటం
చు ననాదిశ్రుతు లుగ్గడింప నుతి గాంచుఁ బ్రహ్మ మా బ్రహ్మమే

విను నారాయణకృష్ణవిష్ణుహరిగోవిందాఖ్యలఁ జెల్వగున్. 177

సీ. అంతటఁ బరిపూర్ణుఁడై నిండి యుండియు జలధిలో శేషాహిశయ్య నుండు
నఖిలలోకేశ్వరుం డనుఖ్యాతిఁ జెందియు వైకుంఠపతి యనువార్తఁ గాంచు
ధవళనీలాదివర్ణవియుక్తి నొందియు నానీలఘనదేహుఁ డనఁగ వెలయు
సకలజీవులయందు సమబుద్ధి మెలఁగియు ఖలశిక్ష సాధురక్షయు నొనర్చు

తే. నభవుఁ డయ్యు వినోదార్థ మవతరించు
మాయఁ బాసియు మాయచే మహిమఁ గాంచుఁ
బోషకుం డయ్యు నుగ్రుఁడై పొడ వడంచు
నట్టిహరి నెంచ శక్యమే యసురనాథ. 178

సీ. కన్ను విచ్చినయంతఁగలుగు బ్రహ్మాండముల్ గన్ను మూసిననవి గాంచు లయము
మదిఁదలంచినమాత్రనొదవు నేక్రియయైన మదిఁదలంపకయున్న మాయయడఁగుఁ
జేపట్టిన ఖలుండు శిష్టుఁడై వెలయుఁ జేపట్టకున్న బుధుండె పామరుఁ డగు
వలసిన నేరూపముల నైన వర్తించు వలవ కున్న నభంబువలె వెలుంగు

తే. నాదిమధ్యాంతరహితుఁ డవ్యక్తుఁ డఖిల
భువనసృష్టిక్రియాహేతుభూతుఁ డతని
సంస్మరించిన సకలదోషములు వాయు
హరియ సేవింపఁ దగుఁదైవ మసురనాథ. 179

సీ. విధుదర్శనంబుచే విబుధబోధానందపాథోధిహృదయాభ్రపథము ముంచు
హరిప్రభావంబుచే నాశ్రితషడ్వర్గభద్రదంతావళప్రతతు లడఁగు
మాధవప్రాప్తిచే మననశీలాంచితప్రజ్ఞావనంబులు పల్లవించుఁ
జక్రిసమ్ముఖముచే జన్మమృతిక్లేశమారుతోద్రేకముల్ మలయు టుడుగుఁ

తే. బాయు నాధ్యాత్మికాదితాపత్రయంబు
తలఁగుఁ గలుషాంధకారముల్ మలఁగు నహిత
జాతిదుర్వృత్తిమూషికసమితి గలఁగు
నరయు మింతయుఁ గ్రమముతో నసురనాథ. 180

చ. అన విని రావణుం డను మహోత్త ముకుందునిచేత సంగరం
బున హతు లైనశాత్రవులు వొందెడిసద్గతి యానతియ్యవే
యన హరిచేత నొచ్చినసురారులు శ్రీహరిలోక మంది యం
దనయము విష్ణురూపధరు లై విహరింతురు రాక్షసేశ్వరా. 181

వ. అని పల్కి సనత్కుమారుండు వెండియు ని ట్లనియె. 182

సీ. ప్రణవంబు జపియించుఫలము కేశవుఁ జేరి యట్టహాసముఁ జేసినంతలోన
భాగీరథీస్నానఫలము శ్రీధరుఁ డేయు నస్త్రాళి మునిఁగినయంతలోన
బహుకాలచింతనాఫలము నారాయణు నలుకమై వీక్షించినంతలోనఁ

బ్రాఁబల్కులఁ నుతించుఫలము నందకపాణి నదలించి తిట్టినయంతలోనఁ
తే. దనువు కృశియింప శాంతితోఁ దపము సేయు
ఫలము బహుమత్సరంబుతోఁ బద్మనాభు
నాఁగి మెయి వొంగ మార్కొన్నయంతలోనఁ
గలదు హరితోడిపగకంటెఁ గలదె మేలు 183

చ. చపలత లేనిచూడ్కులను సారెకు శౌరిముఖంబు సూచుచున్
విపులరణోత్సవంబులను విష్ణుని బేరులు పెట్టి పిల్చుచున్
గుపితమనస్కులై యొగసికొంచు ముకుందునిమ్రోలఁ గూలుదై
త్యపతులభాగ్య మెంతసుకృతాత్ముల కైనను గల్గ నేర్చునే. 184

ఉ. ఆయుధధార ముంచి రుధిరారుణచందనకర్దమంబునన్
గాయము నించి శాతవిశిఖప్రసవావళి పై నిగిడ్చి దై
తేయులు శౌరిచేత నతితీవ్రముగాఁ గయికొండ్రు ముక్తి స్వా
ర్థాయతపోమఖక్రియలు దాల్చినధన్యులకంటె ముందఱన్. 185

చ. పలుకులు వేయు నేల మధుభంజనుకిన్క తపఃఫలంబు శ
త్రుల కని యమ్మహామునివరుం డెఱిఁగించినఁ బంక్తికంధరుం
డలరి ముకుందుతో సమర మబ్బునె యవ్విభుచేతఁ జచ్చి ని
శ్చలపద మొందఁగాఁ గలనె శాంతినిధీ వివరింపవే యనన్. 185

క. సనకావరజుండిట్లను, గనకాచలధీర పంక్తికంధర వినుమా
ఘనకాయునితో నని మా,ర్కొని కాయము విడువఁగలవు కుందకు మదిలోన్.
తే. అనిన ముద మంది దశకంఠుఁడమ్మహాను, భావుఁ గనియెన్ని నాళ్లకప్పనియెనర్చు
హరి యన నతండు వెండియు ననియెఁ గృతయు, గాంతమున మానవేంద్రుఁడై
వ. అత్తెఱం గెఱిఁగించెద నాకర్ణింపుము. [హరి జనించు.

సీ. వేల్పులు గావించువిన్నపంబులు వించు హరి నిన్ను వధియించు నాత్మమించు
రవికులాబ్ధిజనించు రామనామము గాంచుఁ దపసిజన్నము బెంచు రిపులనొంచు
శిలఁ జెల్వ నొనరించు శివునిచాపము ద్రుంచు జానకి వరియించు సంతసించు
జామదగ్నిఁ గలంచు జనకాజ్ఞఁ బాలించు మునివృత్తి ధరియించు వనిఁ జరించు
తే. నీసహోదరిముక్కు ఖండింపఁ బంచు, సరగ ఖరదూషణాదుల సంహరించు
నవనిసుత నీవు గొనిపోవనా గ్రహించు,నది నిమిత్తంబు నినుఁ జాముఁడనివధించు.

సీ. మణి కిరీటమువాఁడు మకరకుండలకాంతి దళుకొత్తుచెక్కుటద్దములవాఁడు
నిడుదకన్నులవాఁడు నీలమేఘచ్ఛాయఁ గర మొప్పుదివ్యవిగ్రహమువాఁడు
కంబుకంఠమువాఁడు కౌస్తుభశ్రీవత్సలక్ష్మీయుతోరస్థలంబువాఁడు
కనకాంబరమువాఁడు ఖడ్గాదిపంచాయుధముల మించుచతుర్భుజములవాఁడు
తే. చిలువదిండిహుమాయిపై మెలఁగువాఁడు,లీలఁ బెనుపాముపైఁబవ్వళించువాఁడు

నీమనోరథ మిఁకఁ జేర్చు నిక్కముగను, సంశయింపకు మన్న రాక్షసవిభుండు.

ఆ. అతని బెక్కుగతుల నుతు లొనర్చుచు భక్తి, నతు లొనర్చి దేవతతులరుతుల
నతులభీతు లొదవ నచ్చోటుఁ బెడఁ బాసి, చనియె సైన్యరవృత్తి జనవరేణ్య.

ఉ. రామన్నపాల వింటి గద రావణుబుద్ధి సమృద్ధి జానకిఁ
గామకుఁడై హరించె ననిఁ కానక పల్కుదు రామె యిండిరా
శ్యామ యటంచు నీవు హరి వంచు నెఱింగియె యుద్ధభూమి నీ
చే మృతిఁ బొందఁగా వలసి సీత నొగిఁ గొనిపోయె లంకకున్. 193

క. అని పల్కి మరియుఁ గలశోజ,మునిధూర్జటి యనియెఁ గమలసుకుళనసమయా
గ్రనటన్నిటలతటీలో, చనరటదంఘ్రిపుటకటకచటులార్భటులన్. 194

మ. రవివంశంబున వెన్నుఁ డెప్పు డవతారం బొనొ యమ్మేటితో
బవరం బెప్పుడు గల్గునో యెపుడు తద్బాణాహతిఁ గూలి దు
ర్భవమున మృత్యువు లేనిదివ్యపదమున బ్రాపింతునో యంచు నెం
చి విరాగస్థితి సంచరించు నసురశ్రేష్ఠుండు సీతాధిపా. 195

చ. నెమకి సనత్కుమారుఁ గని నీమహిమంబులు విన్న దాదిగా
నమరవిరోధి నీమదికి నల్క జనింప సురాలి నొంచు లో
కముల నలంచు జన్నములు గాంచిన విఘ్నము లాచరించు సం
యములఁ గలంచుఁ బుణ్యసతు లన్న గ్రహించుఁ జరించు నెయ్యెడన్. 196

చ. అలయక యిట్లు ద్రిమ్మరుచు నద్దశకంధరుఁ డూర్ధ్వలోకముల్
నలఁకువఁ బెట్ట నెంచి యొకనాఁడు మణీమయపుష్పకద్యుతుల్
నలుదిశ లావరింపఁగఁ జనంగ ననంగహరుం డనంగ ని
ర్మలరుచి నుల్లసిల్లుసురమౌనివరుం డెదు రయ్యె నయ్యెడన్. 197

క. ఎదురైనపోరుదిండికిఁ, బదిశిరములపొలసుదిండి ప్రణతుండై నా
రద యొచటనుండి యొటఁ జని,యెద వెఱఁగింపుము విశేష మేమి యటన్నన్.198

చ. ఎలనగ వంకురింప ముని యిట్లను రావణ యింక నేమివిం
తలు వివరింతు నీవిజయథాటికి భీతిలి యూర్ధ్వలోకముల్
వలసలు దీయసాగె బలవంతుఁడ వన్నను నీవె కాక నీ
కిల నొకరుండు సాటి గలఁడే యన బెట్టుగఁ గేరి నవ్వుచున్. 199

మ. బలుమీసల్ వడిఁ గొల్పుచుఁ బిగువుతోఁ బొలస్త్యుఁ డేమంటి వౌ
వలసల్ దీసెనె యూర్ధ్వలోకములు దేవర్షీంద్ర యట్లైన నం
దుల కేగఁ బని యేమి శౌర్యమున నన్నుఁ దాఁకి పోరాడఁగాఁ
గలవాఁ డొక్కఁడ నుండు నిక్కముగ వక్కాణింపవే నావుడున్. 200

ఉ. ఆమునిగొంతసేపు హృదయాబ్జమునఁ దలపోసి యాసుర
గ్రామణిఁ జూచి పల్కె సురకంటక కయ్యము నేయఁ గోరినఁ

దీమస ముప్పతిల్లఁ దెలిదీవికిఁ బొ మ్మచటఁ జతుర్భుజుల్
తామరసాయతాక్షులు సితప్రభ లుందు రజయ్యఁ లందఱున్. 201

శా. చండాంశుప్రతిమానతేజములతోఁ సౌవర్ణభూభృన్నిభా
ఖండాత్యున్నతదివ్యదేహములతోఁ గౌమోదకీచక్రతో
దండాద్యాయుధపాళితోఁ దనరు శ్వేతద్వీపగుల్ త్వద్భుజా
కండూచండిమఁ బాప నోపుదురు లంకానాథ పొమ్మం చనన్. 202

క. ఆరావణుండు క్రమ్మఱ, నారదుఁ గని యేతపం బొనర్చిన వా రా
వారాశియోఁడు బుట్టుదు, రారూఢజ్ఞాన తెల్పు మన నతఁ డనియెన్. 203

మ. హరిసేవాపరు లచ్యుతాంఘ్రికమలధ్యానాన్వితుల్ మాధవ
స్మరణాసక్తులు విష్ణుమంత్ర జపితల్ చక్రాయుధార్చారతుల్
గరుడారూఢకథాశ్రుతిప్రియులు రక్షశ్శ్రేష్ఠ యం దుద్భవిం
తురు నారాయణచక్రనిర్దళితగాత్రుల్ మింతు రద్దీవిలోన్. 204

రావణుఁడు నారదప్రేరితుఁ డై శ్వేతద్వీపమునకుఁ బోవుట

ఉ. నావిని పంక్తికంధరుఁడు నారదు వీడ్కొని వేడ్క మీఱ న
ద్దీవి గనుంగొనన్ దలఁచి తీవ్రముగాఁ జనుచుండి వార్ధులున్
దీవులుఁ బర్వతంబులు నదీప్రతతుల్ విపినాంతరంబులున్
ద్రోవను జూచుచున్ గడచి దుగ్ధసముద్రముఁ గాంచె ముందటన్. 205

తే. కాంచి చెంగటి మంత్రిపుంగవులఁ గాంచి
కాంచితిరె యీయకూపారకాంచికాస
మంచితక్షీరనిధిహీరమణివిరచిత
కాంచిరుచిఁ గాంచి చెలువు వహించె నెపుర. 206

సి. శకులవాలోత్థితప్రజలశీకరంబులు మెఱుఁగుముత్యము లేరుపఱుప రాదు
కలికిరాయంచతెక్కలమించు తెలిచాయ తెరల తేటయు గుఱు తెఱుఁగరాదు
జలబాలికాపాలికలపొక్కిళుల వర్తులావర్తముల భేద మరయ రాదు
తఱుచుగా గిఱికొన్ననురుఁగులకుప్పల నిసుకతిప్పల నిర్ణయింపరాదు.

తే. కనుఁగొనుఁ డుదాత్తదాతృత్వజనితకీర్తి,ముంచుకొనె నన సహజమైమించుధవళ
కాంతి దిక్కుల నెల్లఁ బిక్కటిల వెలయు, పాలమున్నీరు కన్నులపండు వయ్యె.

సి. వలయు కోరిక లియ్యఁ గలపెయ్య గలిగి ముట్టింపచుల్ పరితుష్టిఁ జెందు నెల్ల
మెడఁగెంపుతాళి నిడుకొని వనమాలి లిబ్బిగుబ్బెతఁ బ్రబ్బి యబ్బు నెల్ల
వింటితెర్వరిమేటి వెల్లగౌరును నిక్కచెవుల నీలని నెక్కుచెలఁగు నెల్ల
గటికిచీఁకటికి నగ్గం బైనదేవన్నెలాఁడి పెన్నెలగీము గూడు నెల్లఁ

తే. గూటిచవివేలుపు లెఱింగికొనుట యెల్ల, నమరవనమీవి మ్రాఁకుల నమరు నెల్ల
హరుఁడు శ్రీకంఠ్ర డనుపేర్ల నలరు నెల్లఁ, దలఁప నీక్షీరవారాశిపలవఁ గాదె.

మ. వలమానాంబుకరీంద్రహస్తచలనావర్తభ్రమత్తోయదా
వలి మంథానమహీధరభ్రమణభావం బూన శంఖాబ్జశై
వలకూర్మాదులు తత్తదంగముల తేవల్ గుల్కఁ జెల్వయ్యె ని
క్కలశాబ్ధిఁ బునరప్సరోజననశంకాహేతువుల్ చంచలల్. 209

చ. అనుపమబాడబానలశిఖావలిపైఁ గనిపించెనో యనఁ
దనరెఁ బ్రవాళవల్లికలు దానవులాఁ కసుం డటంచు వ
ర్ణన మొనరించుచుఁ దనుజనాయకుఁ డవ్వనరాశి దాఁటి చెం
దినకుతుకంబుతోడఁ దెలిదీవుఁ గనుంగొని చేరఁ బోవఁగన్. 210

చ. స్థలమహిమంబు పెంపున నిశాచరనాథువిమాన రాజ మ
వ్వలఁ జన లేక వాయుహతవారిదముక్త వలెఁ గ్రమ్మఱింగ మం
త్రులు భయ మంది యిన్నెలవు దొడ్డది మేనులు కంప మందెడిఁ
నిలిచెద మేము పుష్పకము నిల్చినచో నసురేంద్ర నావుడున్. 211

చ. నగుచు దశాస్యుఁ డట్టు లయిన నిలువు డని పుష్పకంబు శీ
ఘ్రగతిని డిగ్గి సాహసము గాఢపరాక్రమధైర్యసంపదల్
మఁగటిమియుఁ దగఁ దురభిమానముతోఁ దెలిదీవిఁ జొచ్చి పో
యె గరుడ కేతుగర్వనసమిద్ధమనోరథదుర్ని వారుఁ డై. 212

వ. ఇత్తెఱంగున వైతేయద్వీపంబు శ్వేతద్వీపంబు ప్రవేశించి తత్ప్రదేశంబున. 213

సీ. ఘనసారసితవాలుకాప్రదేశంబులు శశికాంతవేదికాసముదయములు
మరకతప్రవిభాసమానసోపానముల్ పద్మరాగోల్లసత్పర్వతములు
సౌవర్ణకమలభాస్వరసరోవరములు హరిచందనాంచితోద్యానములును
వివిధవిభ్రమలతావృతలతాగృహాములు బహువర్ణశుకపికభాషణములు

తే. బంధురానేకవిధదివ్యపరిమళములు, మహితవజ్రోపలనిబద్ధమార్గములును
నిర్మలోదకపరిపూర్ణనిర్ఝరిణులు, గలయెడల్ సూచి దనుజుఁ డక్కజము జెంది.

మ. ఒకశృంగారవనంబులో సఖులతో నొయ్యారముల్ మీఱు ను
త్సుకతఁ గ్రీడ యొనర్చుభామినుల రక్షోభర్త వీక్షించి చెం
తకుఁబోవఁ జెలి యోర్తు పట్టి యఱచేతఁ బెట్టి యెవ్వాఁడ వే
టికి నిచ్చోటికి వచ్చి తీవనినఁ గుంఠీభూతగాంభీర్యుఁ డై. 215

క. జడసియు జడియక విశ్రవు,కొడుకఁ దశముఖుఁడ రణము గోరి యిచటికిఁ
నడతెంచితి ననుఁ మార్కొని,యెడువీరుని నొకనిఁ గాన నేమందు ననన్. 216

చ. కిలకిల నవ్వి యచ్చెలి సఖీమణులఁ గని యమ్మలార విం
తలు గనుఁగొంటిరే యిదిగొ తా నఁట యిక్కడ నున్న వారితోఁ
గలహ మొనర్చి వచ్చెనఁట కా దని పట్టిన వీఁడు చేతిలో
నిపలికిని లేఁడు నేఁడు బహుసంభ్రమంబులఁ బ్రేలెడు నంచుఁ జూపినన్, 217

ఉ. వారలలోన వేఱొకతె వచ్చి రయంబున దానిచేతిలో
బీరము దక్కి-యున్న యతిభీతుని రావణుఁ బట్టి పాణిపం
కేరుహసీమఁ బెట్టుకొని క్రేవలఁ బొర్లినఁ బొర్లనీక యా
కారవిచిత్ర్రమైనపురు గబ్బె నటంచుఁ జెలంగు చున్నెడన్. 218

ఆ. దానిపాణి నున్న వాని వేఱొక్క-తె, బలిమిఁ దిగిచి తలలు పదియుఁ జేతు
లిరువదియును గల్గి యీపురు గెంతవిం, తాయె ననుచుఁ బట్టి యాడఁదొడఁగె.

ఆ. ఒకతెచేత నతని నుండనీయక సతు, లొకతెచేతివాని నొకతె యొడిచి
బూచి బూచి యనుచుఁ బోనీక పిడికిళ్లఁ, బట్టి పట్టి గాసి పెట్టుటయును. 220

క. ఆయిందుముఖులచేఁ బడి, రాయిడిఁ బడి నలుఁగుదునడి రావణుఁడు వడిన్
గాయము నొచ్చినఁ దొలఁగు ను,పాయము మఱిలేక యొకతెపాణిఁగఱచినన్.

ఆ. చేయిఁ గఱచె నమ్మచెల్ల నీచెడుపురు, గేడనుండి వచ్చె నీడ కంచు
జడిసి కెలన నున్నసకియపై వై చిన, నదియు నతనిఁ బట్టి యాగ్రహమున. 222

క. మాచెలిని గఱవ వచ్చితి,వే చెడుపురుగ యని మింటి కెగసి రయమునన్
డాజేత నున్నరక్కసు, నాచక్కటివార్థి విసరి యది పడవై చెన్. 223

క. వై చినఁ బవిధారానిహ, తాచలముల్ బోలి దైత్యుఁ డంబుధిఁ బడినన్
జూచి సురమౌని గంతులు, వై చుచుఁ దెలిదీవి నున్న వనితలఁ బొగడెన్. 224

శా. శ్వేతద్వీపముకొమ్మ లీగతి తనున్ జీకాకు గావించినన్
దైతేయాగ్రణి భీతివిస్మయపరీతస్వాంతుఁ డై యింతయున్
జేతోజాతగురుప్రభావ మనుచున్ జింతించుచున్ లేచి ల
జ్జాతాపంబులు ద్రోచి లంక కరిగెన్ సామంతసంఘంబుతోన్. 225

చ. వనితలచేత గాసిపడి వచ్చితి విష్ణునితోడ నెట్టు మా
ర్కొనఁ గలవాఁడ నంచు మది గొంకఁడు రావణుఁ డెట్టులైన ని
న్నని నెదిరించి నొంచెద నటంచు గణించు వచించు వాక్కులన్
దన కెదు రెవ్వరం చది మదం బని తోఁచును విన్నవారికిన్. 226

ఉ. కాంచనగర్భదత్తవరగర్వమునన్ గడు మించి యున్న రా
త్రించర రాజు నట్లు తెలిదీవినధూటులచేత గాసి సే
యించినవాఁడ వీ వెఱుఁగవే యది యేల యొఱుంగనట్లు లా
లించెద వబ్జబాంధవకులీనతఁ జెంది సరోరుహేక్షణా. 227

చ. సబలు నశక్తుఁ జేయుదు వశక్తు బలాఢ్యునిఁ జేయు దజ్ఞునిన్
విబుధు నొనర్తు వవ్వీబుధునిన్ జడుఁగా నొనరింతు వె ల్లిఱుం
గఁబడు భవత్ప్రభావ మజకంతుహరాదు లెఱుంగ లేరు వే
డబమలు గాక యైహికజడత్వము లున్నవె నీకు రాఘవా. 228

మ. ధరణీదైవతశాపవాక్యమున నీద్వారస్థులే దేవతా
పరులై మూఁడుభవంబులఁ నినుఁ గనఁ బ్రార్థించినఁ ఘోణివై
హరి వై తొల్లటిదైత్యరూపములు సంహారంబు గావించి తీ
కరణిఁ రావణకుంభకర్ణు లయినఁ ఖండించి తీరూపునన్. 229

క. శాపవశమ్మున నీరిపుఁ, డై పౌలస్త్యుండు కోరినటువలె నీచే
నే పడఁగెను ద్వాపరమున, నీపరిభవ మంది మ్రంది యొనయు విముక్తిన్. 230

వ. అని పలికి కలశజుండు వెండియు. 231

తే. రాముఁ గనుంగొని శ్రీరఘురామ తపన, ధామ శుభనామకారుణ్యధామ నృపల
లామ దశకంధరవిరామ నీమహత్త్వ, మెఱిఁగి నుతియింపనేర్తునే యించుకైన.

అగస్త్యాదిమునులు రాముని వీడ్కొని స్వస్వనివాసంబులకుఁ బోవుట

నిరోష్ఠ్యసీసము. జయ దశరథరాజజలరసాగరచంద్ర జయ తాటకాకరంజకకరీంద్ర
జయ ధరాదికజగజ్జాలరక్షోదక్ష జయ దయారసనిరంజనకటాక్ష
జయ ఘనాహల్యాఘులయదాంఘ్రిసరసీజ జయ సహస్రాదిత్యసదృశతేజ
జయ చంద్రధరశరాసనధరాధరశక్ర జయ నిరీక్షాసక్తజటిలచక్ర
తే. జయఖరాదినిశాటశిక్షానిధాన,జయ కిరాతీకృతార్చనసన్నిధాన
జయ నిశాతశరాహతజలనిధాన, జయ జనకకన్యకాధీశ జయనిధాన. 233

చ. త్రిదశులచింత జాఱె నమరీతతివంతలు తీఱె మానిస
మ్మదములు మాఱె నీవలన మార్తురఁ ద్రుంచి జయంబు గాంచి యే
కొదవయు లేనినిన్నుఁ గనుఁగొంటిమి వేడుక యయ్యెఁ బోయి వ
చ్చెద మిఁక మమ్ముఁ బంపు రఘుశేఖర నిన్ను శుభంబు లొందెడున్. 234

తే. అనిన నానందకందళితాంతరంగుఁ
డై రఘుస్వామి కలశజుం డాది యైన
మునులకుఁ గరాంబుజంబులు మొగిచి సూక్తి
వినయము వహింప నిటు లని విన్నవించె. 235

చ. అతులతపోమహత్త్వనిధులార భవత్కరుణాకటాక్షసం
గతులకు నెల్లసౌఖ్యములు గల్గుట వింతయె మిమ్ముఁ గన్న దు
ష్కృతములు నిల్చునే తలఁప నేటికి నిష్కృతు లైనమీఁదటఁ
గ్రతువులు నే నొనర్చునెడ రావలయున్ గృప మీర లిందఱున్. 236

శా. వీనుల్ సౌఖ్యముఁ జెందె మీవచనముల్ విన్నందునఁ మిమ్ము స
న్మానం బొప్పఁగఁ జూచి లోచనము లానందించె యుష్మత్పదా
ధీనుఁ నఁ గృపఁ జూపుఁ డం చని సభక్తిఁ మ్రొక్కఁ దీవించి య
మ్మౌనుల్ వీడ్కొని పోయి రంత రఘు రామస్వామి హృష్టాత్ముఁ డై. 237

ఉ. వారిగుణించి కొంతవడి వర్ణన సేయుచు నుండి విప్రులఁ
బౌరుల నిష్టబాంధవుల భానుకుమారవిభీషణాదులఁ

గూరిమితమ్ములఁ సఖులఁ గొల్చినభృత్యుల సాదరాంచితో
దారమృదూక్తులఁ బనిచి తానును లోపలి కేఁగె నయ్యెడన్. 238

చ. చరమదిశానుర క్తి రవి జాతెఁ గుముద్వతి మాతెఁ బద్మి నీ
స్ఫురణలు దాతెఁ జక్రములభోగము దీతె ద్విజాళి సంధ్యకున్
సరసులఁ జేరె నీడములచక్కిఁ బశువులు పాతె వేఁటకున్
దురుసుగఁ మారుఁ డస్త్రములు నూతెఁ దమంబును బేరు దిక్కులన్. 239

ఉ. అంతకు మున్నె రామవసుధాధిపుఁ డంతిపురంబునందు సా
యంతనసత్క్రియానిచయ మంతయుఁ దీఱిచి కేళికాగృహా
భ్యంతరసీమ భూమితనయాకృతసేవల స్వాంత మెంతయున్
సంతస మంద నవ్వా మగుచందమునన్ నిదురించె నయ్యెడన్. 240

చ. ఫలుఁగుల నెచ్చరించి తొగపున్నాల నిద్దురపుచ్చి తమ్ములన్
గలకల నవ్వఁజేసి నునుగాడ్పుల దిక్కుల నించి తారకా
విలసనవైభవం బడఁచి వేకువవేళ రహింప రాము మే
ల్కొలుపఁగ వందిమాగధముఖుల్ చనుదెంచి యుదంచితార్భటిన్. 241

సీ. చోఅవై వారాశిఁ దూతీ చోరునిఁ జీరి మాఱుచారువిహార మేలుకొనుము
మేటిదాఁబేటిబూమెలు పూని మంథానశైల మెత్తినధీర మేలుకొనుము
ఘోణి వై సంభృతక్షోణివై రిపు యుద్ధకేళిఁ గూల్చినశూర మేలుకొనుము
భక్తుమాటలఁబట్టి బలుకంబమునఁ బుట్టి మెఱసిననరసింహ మేలుకొనుము

తే. లీల వటువృత్తిఁ గనుధన్య మేలుకొనుము, మేదినీశ ప్రవర్ధన మేలుకొనుము
శూలికోదండఖండన మేలుకొనుము, నీలనీలాంబుదశ్యామ మేలుకొనుము. 242

చ. మునుకొని దేవనీవు కనుమూసిన లోకము లస్తమించు నీ
కనుఁగవ విచ్చి చూచిన జగత్తయి మేల్కను విష్ణుమూర్తి వౌ
ననుఁ గొనియాడఁగాఁ దరమె నిద్దుర మాని జగంబుఁ బ్రోవవే
మనుకులనాథ యంచుఁ బలుమాఱును వారు నుతుల్ ఘటింపఁగన్. 243

క. విని మేల్కని తనకంటెక, మును మేల్కని చెలువుఁ బూని ముందట నిలుచుం
డినసీత మొగము గని పతి, వెనుకక మణిదర్పణంబు వేడుకఁ గనుచున్. 244

సీ. వాడినవిరులతో వాసుధేయానేత్ర కజ్జలకలితాలికంబుతోడఁ
జిటులుమైపూఁతతో సీతాద్ధ్వోరోజకాశ్మీరచారువక్షంబుతోడఁ
జారుకైశికముతో జనకజాతాంబూలరసరాగలసితనేత్రములతోడ
బడలునెమ్మొగముతోఁ బంక్తిరథస్నుషాగల్లహారిద్రాంకగళముతోడఁ

తే. గేళిగృహసీమ వెడలిభగీరథార్క, కన్యకాదినటతో యకలితకనక
కలశములు సీతసఖు లూని కాచియున్న, యల్లమజ్జనశాలకు నధిపుఁ డరిగి. 245

చ. జలకము లాడి క్రొంజిలుగుచల్వలు దాలిచి పుణ్యవేదిపై

నెలకొని సంధ్యవార్చి జపనిష్ఠలు దీర్చి కృతాగ్నిహోత్రుఁడై
వలయుధరామరేంద్రుల కవారిగ దానము లిచ్చి పంచి మా
తలకు నమస్కరించి కులదైవము గాంచి భజించి పిమ్మటన్. 246

రాముండు కొలువుకూటంబునఁ జేరోలగం బుండుట

సీ. మణిసహస్రముల ద్యోమణిసహస్రంబులడంబు మెచ్చనికిరీటంబుఁ దాల్చి
మొగముచంద్రునిగెల్వ మొనయుకీర్తి యనంగ దెలివిగాఁగపురంపుఁదిలక మూని
నిజగుణావలిలీల నిర్మలశ్రీ మించు తళుకుముత్యాలచౌకలి ధరించి
బలిమికేళికిఁ బూనుబలుబిరుదములు నాఁ గరముల వజ్రాలకటకము లిడి

తే. పొసఁగఁ గుంకుమగంధంబుఁబూఁతరత్న, హారములుగానరాముత్తియంపుటంగి
రహిఁ దొడిగిపెద్దపీతాంబరంబువెలయఁ, గొలువుసింగారమయ్యె రఘుప్రభుండు.

వ. ఇట్లైఅంగునఁ గొలువుసింగారంబై యప్పతంగకులపుంగవుండు నిజాంగనమే
ణుంగువాలుఁజూపులతో నివాళించి మేలికపురంపుబాగా లొసంగినఁ గైకొని
సీతయనుంగునెచ్చెలి దెచ్చి యుంచినకాంచనపాదుకాయుగళంబు వెట్టుకొని
తనగండపెండెరంబుకవళి ననుసరించుగిలుకుటందియరవళితో వెంట వచ్చి పుడమి
పట్టియిచ్చుమడుపు లందుకొనుచుఁ ద్రిచతుర్గకక్ష్యాంతరంబులు గడచి యయ్యిం
తిని మఱల ననిచి ముదంబున నొదురొక్కని పవననందనుం డొసంగినకైదండఁ
గొని తనయిరుగెలంకుల నకలంకముకురముఖులు పట్టుహొంబట్టుజిగి గచ్చు
టరిగలనిగనిగలతో నొరయుమణిమకుటప్రభలకు నికటంబు లగుపద్మరాగమణి
ద్వారదేహళీవిటకంబులఁ బొంకంబై మీఱుహజారంబుఁ జేరి యంతమున్నె
యచ్చటికి వచ్చియున్నవసిష్ఠాదిమునిశ్రేష్ఠుల కభివందనంబు లొనరించి తదంచి
తాశీర్వాదపురస్సరంబుగాఁ గాంచనమయోచ్చాసనంబున నెలకొని కాంచన
గిరిశిఖరంబుపై నిండోలగం బున్న యన్నలు మొగంబులయన్న విన్నాణంబు
వహించి తలంపు రామిన్న గద్దియపై నెలకొన్న వేల్పుమన్నె వానిచెన్నున నున్నతి
గని తిన్ననగునడలు నున్ననగుతొడలు మిన్ను నగుకౌనులు హొన్నుజిగిమేనులు
బెళుకుతెలిగన్నులుఁ గులుకువలిచన్నులుఁ దలిరనునుమోవులు నలరుపెను
తావులుఁ గలయొప్పులాఁడులు తమకప్పుపెన్నెఱులకు జోడుగా కివి వెలవెల
నయ్యెఁ జూడుం డని తెలిపెనువడుపున వెలిచామరంబులు వైవఁ జెందురు
నగుమొగంబులు గలకొందఱు కుందరదనలు తమ తెలినగవువెన్నెలలచెలువం
బున నలవడుచలువపావడలు వీవఁ జిలుకలవలెఁ బలుక నేర్చినకొందఱు కులుకు
లాఁడులు తమకులుకుగుబ్బలం బోలనున్న నీళ్లో మోయించి రనఁ జాలుజాలు
వాగిండ్లు పూని కెలంకులఁ గొలువుసేయఁ గాయజుదీనుంబు లనం గొను
రగుకొమరుప్రాయంపుముద్దుగుమ్మలు కొందఱు తమతమమేవితావులకుఁ దావ
లంబగు వట్టివేళ్లు సురటులకమ్మనెత్తావులు తాళవృంతానిలంబుల నొలయింప

సంపెంగముక్కులం డెక్కులు గలచక్కెగబొమ్మలు కొందఱు కర్పూరవీటికా
పేటికాదులు గైకొని యంతంత నిలిచి తమతమయూడిగంబులపు సమయం
బరయఁ గొఱనెలతో నెదురునుదురులు గలచదురాంధ్ర గొంద ఱంబురుహాకరం
బులఁ దంబుఱలు వీణెలు డక్కలు బిల్లనఁగ్రోవులు గిన్నరలుఁ జెంగు లుపాం
గంబులుఁ దాళంబులు మొదలగుజంత్రంబులు గొని తత్తదుచితలయస్వరతాళ
మేళనంబులఁ దానంబులు విస్తరించి యనురాగంబుతోఁ గాలోచితరాగంబులు
సేయుచు మనంబు లలరం బాడుచు సభారంజనం బొనరింప నిలింపపతికొలువు
వెలచెలువలచెలువంబులు మెచ్చునిమెచ్చులాఁడులు గొంద ఱాళపతాకతామ్ర
చూడ సూచీముఖ కటకాముఖ త్రిముఖ సర్పశీర్షార్ధచంద్రముఖహస్తవిశేషం
బులు విలోకనీయంబులుగాఁ గమనీయముఖవిలాసంబులు భాసిల మధ్యమ
ద్రుతవిలంబితంబులు డంబు గులుక సూళాదితాళంబులమేళంబుల రంగగురక్తి
లెసంగ నభినయించుచు జదురుపదము దేశీయము మొదలగులాస్యవిధంబులు
వినిపింప బ్రహ్మక్షత్త్రియవైశ్యశూద్రాదిజనంబు లుచితప్రదేశంబు వసియింపఁ
గురు కరూశ ఘూర్జర సింధు గాంధారసౌవీరకాశ్మీరచేదితుందిరపాండ్యద్రవిడ
బర్బరచోళపాంచాలమగధమాళవమత్స్యమళయాళనేపాళ కొంకణకొంకణయ
వనబంగాళకళింగప్రముఖవివిధదేశాధినాథు లలికస్థలవిన్యస్తహస్తులై భజియిం
పఁ "గోసలరాజకన్యకాగర్భపయఃపారావారపరిపూర్ణచంద్రోదయ! దయా
దాక్షిణ్య తారుణ్య నైపుణ్య లావణ్యప్రముఖనిఖిలగుణగణాలంకార! లంకా
రక్షణదక్షరక్షఃకులాధ్యక్షశిక్షాదీక్షాధురంధర! ధరాకుమారికారమణీరమణీయ
మనఃకమలకమలాకర విరాజద్రాజహంసోత్తంసవిహార! కేయూరకటకమకుట
హారకంకణాంగుళీయకముద్రికాతులాకోటికాదిభూషావిశేషాభిరామ! రామ
నృపాలలామ! జయ విజయీ భవ" యని వందిమాగధబృందంబు బహువా
రంబులు గైవారంబులు సేయ సావిదల్లకసాహోనినాదంబు లెసంగఁ బ్రసంగో
చితవచనరచనాపటు లగుకవినటగాయకపరిహాసకవిదూషకప్రముఖులు భజియింప
నింపుసొంపులతో నుబ్బుచు డెబ్బదిరెండువినియోగంబులవారు దూరంబున
నుండి సేవింప నిండోలగంబున నుండి విదేహరాజముఖ్య లగుబంధుప్రముఖుల
నుపచరించుచు భరతలక్ష్మణశత్రుఘ్నులు వచ్చి సేవించిన నాదరించి యుచితాస
నంబుల నుండ నియమించుచుఁ గామరూపంబులు దాల్చినయంగదాదివానర
వీరయోధులతోఁ దనవలపలికెలన నుదగ్రమణిపీఠంబుపై నున్నసుగ్రీవు నప్ప
టప్పటికి నుచితోక్తుల నలరించుచు మంత్రిచతుష్టయసమేతంబుగాఁ దనడాపలి
పార్శ్వంబున నున్నవిభీషణు సప్రేమంబుగా నవలోకించుచు నిజచరణపీఠాసన్న
వర్తి యగుహానుమత్కపిచక్రవర్తి యుపమాద్యలంకారకలితానవద్యగద్య
పద్యాదులఁ దనుఁ బ్రశంసించిన నవధరించి సంతసించుచు విద్వత్పరిముఖతత్త

జ్జనవిద్యాపరిశ్రమంబు లెఱుంగుచు హితపురోహితమంత్రిసామంతమిత్రసఖ
ప్రముఖుల కర్ఘాభంగిఁ బ్రత్యుత్తరంబు లిచ్చుచుఁ బౌరజానపదాదిప్రకృతిజనం
బులవిజ్ఞాపనంబు లవధరించుచు దీనానాథజనంబులు గోరినధనకనకవస్తువాహ
నాదు లిప్పించుచు నేర్పు మెఱసి పౌరాణికు లెఱింగించుసముచితపుణ్యపురాణ
కథాప్రపంచమున వీనులకు విందు సేయుచు నక్షత్రమధ్యంబునం దేజరిల్లు
రాకాచంద్రచందమున గ్రహసభాంతరంబున విలసిల్లుప్రభాకరు భావంబునం
జెలంగె నయ్యెడ. 248

శా. ఆరామక్షితినేతచెల్మి వినయం బౌదార్య మైశ్వర్యము
దారుణ్యంబును జెల్వు మెచ్చి నృపు లాత్మప్రాజ్యసామ్రాజ్యర
క్షారంభంబులు మాని దర్శనవిధాయత్తాత్ము లైయుండి ర
ప్పారుల్ జానపదాదు లొండొకపనుల్ పాటింప రెప్పట్టునన్. 249

క. థ్యానములమాత్రమునఁ బర,మానంద మొసంగు బ్రహ్మ మాకారముతో
గానంబడినను జూచిన, మానవు లానందవార్ధిమగ్నులు గారే. 250

చ. ఇనకులశేఖరుం డిటుల నెల్ల జనంబులు సంతసిల్లఁగా
దినమును బాకశాసనుగతిఁ గొలు వై తనపెద్దకొల్వునఁ
దనరుచు నొక్కనాఁడు సవిధంబున బంగరుగద్దె నున్నయ
జ్జనకనృపాలుఁ జూచి యుపచారపురస్సరభంగి నిట్లనున్. 251

శ్రీరాముఁడు జనకాదినృపవర్యుల సత్కరించి పంచుట

చ. జనకునికైవడిఁ బ్రజల సంతతముఁ దయఁ జూచి ప్రోవఁగా
జనకసమాఖ్య మీ కలరు శాత్రవశిక్ష యొనర్చు సీతతో
ననుపమసౌఖ్య మేఁ గనిన దంతయు మీకృపఁ గాదె మామగా
రనుటయె కాని మమ్ముఁ గనినయ్యకు మీకును భేద మున్నదే. 252

ఉ. పెక్కుదినంబు లాయె మముఁ బ్రీతిఁ గనుంగొన వచ్చి యెన్నినా
ళ్లిక్కడ మీర లున్న శుభమే యగు నైనఁ బ్రజాభిరక్షణల్
దక్కి వసింపరా దని కదా వివరింతురు పోయి రండు మా
దిక్కుకటాక్షముంచుఁ డని దివ్యమణీమయభూష లిచ్చినన్. 253

ఉ. ఆమిథిలాధినాథమణి యల్లుఁ డొసంగినరత్నభూషణ
స్తోమము పాణి నంది నృపసోమ యి వేటికి మామ యంచు నఁ
బ్రేమ బహూకరించుటయె పెక్కుధనంబులు సీత లక్ష్మి నీ
వే మధువైరి నీమహిమ లెంచుచు నూరికిఁ బోయి వచ్చెదన్. 254

క. అని యుచితభంగి వీడ్కొని, జనకమహీభర్త రామచంద్రుననుజ్ఞ
దనవెంట భరతుఁ డనుపఁ, జనుదేరఁగ మిథిల కేఁగె సంతస మెసఁగన్. 255

ఉ. అత్తరి రాఘవుండు వినయంబునఁ గేకయముఖ్యఁడౌ యుధా

జిత్తునిఁ జూచి పల్కె నృపశేఖర యీవిభవంబు యుష్మ దా
యత్తము మాకు మీరె కద యార్యులు మీరిటఁ దామసించినఁ
జిత్తమునందు మీగురుఁడు చింతిలు మీరును బోయి రాఁ దగున్. 256

తే. మిమ్ముఁ బనుపంగవచ్చుసౌమిత్రి యనుచు, నమితరత్నాంబరశ్రేణు లతనికొసఁగఁ
బ్రేమ నన్నియు మరల నర్పించి యవ్వ,ఘణితి నుతియించి యజ్జనపాలుఁ డరిగె.

క. శ్రీరామచంద్రుఁ డంతట హారాణశ్యధిపుఁ డగుప్రవర్ధననామున్
భూరిగుణధాము నిజసఖు, గారవమునఁ జూచి ప్రియము గనఁబడఁ బలికెన్.

ఉ. నీవు గుణాంబురాశివి వినీతుఁడ వెంతయుఁ బెద్దవాఁడవున్
భావనమూ ర్తి వాదరణఁ బాయవు నే శిశు వైనదాదిగాఁ
గావునఁ బాయఁ జాల నని గద్దియ డిగ్గి కవుంగిలించి సం
భావన సేసి వీడ్కొలిపె భానుకులేశుఁడు సభ్య లెంచఁగన్. 259

క. తరువాత నిఖిలధరణీ,శ్వరులఁ బ్రియంకరుల రామచంద్రుఁడు వెలిదా
మరశేకులు వెదచల్లిన, కరణిక దనచూపులొలయఁ గనుఁగొని పలికెన్. 260

మ. ధరణీనాయకులార మీభుజబలౌద్ధత్యంబునఁ బం క్తికం
ధరుఁ డీల్గెఁ వినుఁ డేను గారణముమా త్రం బింతె మీలోన నొ
క్కరుఁడఁ నాయెడ నెయ్య ముంచి నయమార్గం బొప్ప మీమీధరల్
పరిపాలింపఁగ నింకఁ బొం డని సుధాప్రా యో క్తులఁ బల్కినన్. 261

క. ఆయుచితో క్తుల నవనీ,నాయకు లానంద మొంది నతరక్షణసం
ధాయకు రఘునాయకు శుభ,దాయకుఁ గని యనిరి ముకుళితకరాంబుజు లై.

సీ. అఖిలభూతమయుండ వగుట నీవిజయ మందఱిజయం బనుట తథ్యంబ కాదె
యొకటికి ననేల సకలంబునకు హేతు వై యుండు దదియుఁ దథ్యంబ కాదె
యంతరాత్మకుఁడ వై యందఱలో నొక్కయాకృతి నునికి తథ్యంబ కాదె
నీయందు నెయ్యముల్ నిలుపుట నయమార్గ మా నన్నమాట తథ్యంబ కాదె

తే. విభుఁడ వయ్యును మానుషవిగ్రహంబుఁ
దాల్చి వెలుఁగొందునీయాజ్ఞ దలల మోచి
పోయివచ్చెద మించుము పూర్ణకరుణ
రాజదేవేంద్ర దశరథరామచంద్ర. 263

తే. అనినుతించిన వస్త్రమాల్యానులేప, వీటికాదులు తద్ధరావిభుల కొసఁగి
వినయమునఁ బిన్నతమ్ముని వెంటఁ బనుప, నారఘూత్తము వీడ్కొని వారలపుమ.

మ. అవనీభాగము కంప మొందఁగ ననేకాక్షౌహిణుల్ గొల్వఁగా
జవనాశ్వద్విరదాదిఘోషముల దిక్చక్రంబు మార్మ్రోయ భూ
ధవు లెల్లం జని రాత్మభూములకు దైత్యచ్ఛేదనం బాదిగా
రవివంశాగ్రణి చేసినట్టిబలుకార్యంబుల్ ప్రశంసింపుచున్. 265

తే. ఇటుల జనకాదిబంధుల నెల్లనృపులఁ, బనుప రామాజ్ఞ నరిగిన భరతలక్ష్మ

ణాదు లాయానృపాలకు లంపినట్టి, కానుకలతోడ వచ్చి రాఘవునిఁ గాంచి.

సీ. పట్టపేనుంగు లారట్టాశ్వములు హొన్నుగట్టుల మెచ్చునిఘనరథములుఁ
బట్టుచుట్ట లనేకపరిమళవేటిక లకలంకరత్నపల్యంకికలును
ధనమణిరాసులు దాసదాసీజనుల్ మణికిరిటంబులు మణిసరములు
జాళువాసొమ్ములు సరిగెదువ్వలువలు హైమమాణిక్యసింహాసనములుఁ

తే. బట్టెమంచంబు లొఱపైన పఱుపులు దిరి, బొమ్మలను బోలుముద్దులగుమ్మలాది
యైనకాన్కలు గొలువున్న యధిపుదృష్టి, పథమునంబిడి సద్భక్తిఁ బ్రణతులైన.

క. కాకుత్స్థుఁ డలరి యర్ఘ్యము,లా కొన్ని విభూషణంబు లతులాంబరముల్
చేకొని సుగ్రీవాదిమ,హాకపులకు నవ్విభీషణాదుల కొసఁగెన్. 268

తే. ఒసఁగి రఘురాముఁ డొకహార మూని భల్లు
కేంద్రుఁ గని తాత తగును నీ కిది గ్రహింపు
మనిన నన్నేల కొమ్మనె ననుచు ముసలి
కేల యన నవ్వి సభ హార మిచ్చె విభుఁడు. 269

క. ఉరముల మణిహారంబులు, కరములఁ గటకాంగుళీయకప్రముఖములున్
సిరముల మిసిమికుళాయిలు, ధరియించి చెలంగి రఖిలతరుచరముఖ్యుల్. 270

తే. వారిలోన విశేషించి వాలిపుత్త్రు, నమ్మకుత్పుత్త్రుఁ బిలిచి నిజాంకయుగళి [చ్చె.
నిలిపికొనితానెతొడవులన్నియును దొడిగి, యర్కసుతుఁజూచిపతియిట్టులానతి

క. నినుఁ గొలిచినకపు లందఱు, ఘనకార్యధురీణు లగుచుఁ గడిఁదిపనుల్ నే
సినవారు నీకుమారుం, డనిలసుతుఁడు బూజ కర్హుఁ డన నతఁ డనియెన్. 272

సీ. శాఖిశాఖల నెక్కు శాఖామృగములకు హేమాసనములపై నెక్కుఁ గలిగె
వల్కలకౌపీనవంతు లౌకపులకుఁ బట్టాంబరమ్ములు కట్టుఁ గలిగె
వనభూరజము గప్పికొని మెలంగువనాటులకుఁ జందనాదు లలందఁ గలిగె
ఫలమూలములు దిని బ్రతుకుమర్కటులకు మేలోగిరంబులు మెక్కుఁ గలిగె

తే. నొడల నేపోఁడిమియు లేక యున్నవలిము
ఖులకుఁ గటకాదికము లూనుకొనఁగఁ గలిగె
నటవిచరులకుఁ బురిఁ దిరుగాడఁ గలిగె
శ్రీరఘూత్తమ నినుఁ గొలిచినకతమున. 273

శ్రీరాముండు సుగ్రీవాదివానరులను విభీషణాదులను బహూకరించుట

క. నీనెయ్యముగల్గినఁ దృణ, మైనను మేరు వగు మేరు వైనను దృణ మౌ
నీనెయ్యము దఱిగిన నీ, వానరు లెంత యన రామవసుధేశుఁ డనున్. 274

క. నీవారి నీవు సన్నుతి, గావింపవు గాక సహజగాంభీర్యనిధుల్
నీవా రిందఱు రవిసుత, భావింపఁగ వీరిపనులు పరమాద్భుతముల్. 275

సీ. ఘనభూమిభృచ్ఛిరోగ్రము లెక్కఁ గనులకు నీచిన్నిగద్దియ లెక్కఁ బెంత
బలుకాంతిఁ బరమేశువలువలు గప్పెడిఘనుల కీజిలుగులు గట్టు బెంత

తుల లేనిశుభవాసనల మించుఘనుల కీయలఁతితావులగంధ ములఁదు లెంత
యమృతాశనులసామ్య మందినఘనులకు నిక్కా-డు చవిగొని మెక్కు- లెంత
తే. యధికగుణరత్న భూషితు లైనవీరి, కీవిభూషణతతులు వహించు లెంత
యఖిలజగముల నప్రతిహతరయమునఁ, దిరుగువీరల కీప్రోలఁ దిరుగు లెంత.276
చ. వననిధు లన్నియు గలఁచి వైవ వసుంధరఁ బెల్లగింప సూ
ర్యుని దిగమ్రింగ ఘోరలయరుద్రుని నైనను మార్కొ-నంగ నో
పినఘను లీమహాకపులు భీతి వహింపుదు రేమహోత్సుకా
సనమున కట్టియాజ్ఞ గలశౌర్యనిధి-నిను నెంచ శక్యమే. 277
మ. అని మైత్రిం గొనియాడి మంత్రిసహితుం డౌపంక్తికంఠానుజ
న్ముని లాలించి వలీముఖాగ్రణుల కెంతో వేడ్క- బుట్టించి యొ
క్క-నిమేషం బని తోఁప బెక్కు-దినముల్ కాకుత్స్థరత్నంబు మ
న్ననలఁ దేలిచె వారు నుండి రమితానందాబ్ధి నోలాడుచున్. 278

హేమంతబుతువర్ణనము

క. శిశిర మరుదెంచె నంతట, నిశ లాయతగతి వహించె నెత్తమ్మి లెగల్
కుశలత డించె దినంబులు, గృశియించె వడంకు ముంచె నెల్లజనములన్. 279
క. అంబరమణి సాంబరుఁ డ,య్యుం బరువిడుఁ జరమగిరికి నుర్వీశకుఁ డ
య్యుం బవమానసఖుఁడు మం,చంబుల క్రిందటనె డాఁగుఁ జలి యల్పంబే. 280
సీ. ముద్దుగుమ్మల మొగంబులఁ జూడనే కాని మానసింపరు చందమామఁ జూడఁ
జవరాండ్రమందహాసముల చెంతనె కాని నిలువరు పండువెన్నెలలఁబైట
సకుల కెమ్మోవిపానకముఁ గ్రోలనెకాని కాంక్షసేయరు పానకములు గ్రోలఁ
జెలువలకుచదుర్గములకుఁ బ్రాఁకనె కాని తలఁపరు కృతకభూధరము లెక్క-
తే. జెలులనాభిసరస్సులే చేరఁ గాని,యొల్లరు సరస్సులను జేరి యోలలాడ
మానినులకమ్మయూర్పులే కాని సుడఁటి, గాలిరానియ్యరధిపు లక్కా-లమునను.
సీ. దినముఁ బ్రాతస్నాన మొనరించుద్విజులకు నగుకర్మలోపభయంబుకంటెఁ
బ్రాఁచిపనుల్ సేయ లేచుకోడంద్ర కా నత్తలవలనిభయంబుకంటెఁ
గడువులో దూర మేఁగఁగ నున్నచరులకు నధిపుచే నొదవుభయంబుకంటెఁ
గర్షణంబొనరింపఁ గడఁగుకాఁపుల కారయమిఁ బైరుచెడునఁ భయంబుకంటెఁ
ఆ. గడిఁది యయ్యెసీతు ఖగమృగపశునర, ప్రముఖజంతువులకు భావములను
జూల మించె మిథునసంపర్క-సౌఖ్యంబు, శిశిరమహిమ వినుతి సేయ వశమె. 282
క. కాచె నుసిరికలు తఱుచుగఁ, బూనెం జేమంతివిరులు భూమికి బరువై
తోఁచెఁ జణకాదిసస్యము, లేచెఁ బలుమంచు చదల హేమంతమునన్. 283
తే. ఎల్లజనములఁ దలచూపనీక వెలయు, నల్ల హేమంతబుతురాజయశము దిశల
నావరించెనొ యనఁగ మం చగ్గలించె, రోదసి నతంద్ర చంద్రికారుచిరరుచులు.
ఆ. కొండ లెల్ల మంచుఁగొండ లై కనిపించె, నడవు లెల్లఁ బూచినటుల మించె

దీవు లెల్లఁ దెల్లదీవు లై రహిఁ గాంచె, మాపు రేపు మించుమంచువలన
శా. ప్రాతర్వేళల మంచుచిక్కుగుమి జొంపం బైన లేఁబచ్చికల్
శ్వేతశ్రీఁ దులకించు నెంతయు రహించెఁ సర్వభూతంబులుఁ
శీతక్రాంతి వడంకఁ దా నచల యై చెల్వొందుభూదేవికిఁ
శీతర్తుప్రభుఁ డిచ్చువజ్రములరాశిం బోలి నల్వంకలన్. 286

వ. తత్కాలంబున. 287

చ. వలపులు గ్రమ్మఁగాఁ బొగచి వండినకారపుఁగాయగూర ల
ప్పళములు దియ్యచే రొలుపుఁబప్పు రసావళు లింపుటోగిరం
బు లపుడు గాఁచి తెచ్చుఘృతముఁ బలుమాంసము లర్కపుత్త్రము
ఖ్యులు రఘురాముబంతిఁ బ్రియ మొప్ప భుజించి సుఖించి రెంతయున్. 288

శ్రీరాముఁడు వానరరాక్షసుల వీడ్కొలుపుట

ఉ. అయ్యెడ నొక్కనాఁ డినకులాగ్రణి భానుజుఁ జూచి నెమ్మదిఁ
నెయ్యముఁ జేర్చి నాకొఱ కనేకవిపద్దశ లోర్చి సేయుసా
హాయ్యముచేత నే విజయ మందితి సన్నుతు లేల పెక్కునా
ళ్లయ్యెను నీవు వచ్చి యనఘా యిఁక నూరికిఁ బోయి రాఁ గదే. 289

సీ. అంగదు నసురోచ్చయాంగదు నలరింపు హనుమంతు గుణవంతు నాదరింపు
జాంబవంతుఁ బరాద్రిశంబవంతు భరింపు నలు మహోజతదవానలుఁ దలంపు
నీలు సేనావనాభీలుఁ బాలనసేయు శతబలి నతబలి నవధరింపు
తారుఁ గీర్తినిరస్తతారుఁ గటాక్షింపు శరభు నాసురసింహశరభుఁ బ్రోవు
తే. గజగవయగంధమాదనక్రథనకుముద, పనసధూమ్రసుషేణాదిబలిముఖేంద్ర
లిందఱు మదర్థముగ మేను లిచ్చినారు, వీరి నెల్లను రక్షింపు వీరవర్య. 290

క. నిష్కంటక యై తనరెడి, కిష్కింధకుఁ బోయి యింకఁ గేవలకరుణా
విష్కృతమతి వై వాసవి, దుష్కార్యము లెంచ కంగదునిఁ బ్రోవఁ దగున్. 291

క. అని పానగపున్యముగా, నినకులపతి వాలిసుతుని నేలెడుపని య
య్యనజునకుఁ దెల్పి యుపగూ,హన మొసరిచి యొల్లకపుల నలరించి కృపన్. 292

తే. ఆవిభీషణుఁ జూచి మహోత్త నీవు, పుట్టినప్పుడె వెన్నతోఁ బెట్టుఁ దల్లి
వినయధర్మవివేకముల్ వేఱ యేల, బోధ లై నను వినుము నాబుద్ధి యొకటి. 293

చ. కొలిచినవారు రాక్షసులు క్రూరము మానస మొక్కవైఖరిఁ
నిలువదు కాలపద్ధతి ననేకవికారము లొందు నెందునఁ
దలఁకక యన్నపై నెనరు ధర్మముపైఁ బ్రియ ముంచి లంక ని
శ్చలగతిఁ బ్రోవు ధార్మికుఁడు శాశ్వతుఁడై వెలయుఁ విభీషణా. 294

క. మఱువకు నీతివినీతులు, మఱువకు మామీఁదిప్రేమ మనకపివరులఁ
మఱువకు నీతలిదండ్రుల, మఱువకు మని రఘుకులాబ్ధిమణి దెల్పుటయున్. 295

క. ఆరఘుపతివచనామృత, ధారలఁ బరితుష్టిఁ జొంది తరుచరరక్షో
వీరు లిటు లనుచుఁ బొగడిరి, సారెకు బహువార్ధ లొక్క-సరిమ్రొ్రాయురహిన్.

సి. శతబృహస్పతు లైన సవతుగా రొకబృహస్పతి యీమనీషకు సాటి యగునె
వేమందియజు లైన నేమాత్ర మో కాక యొకయజుం డీసూ-క్తికుపమ యగునె
లక్ష శేషాహివల్లభు లైన నెమొ కా కొక శేషుఁ డీబల్మి కుద్ది యగునె
కోటిమన్మథు లైన దీటుగా కొకమన్మథుం డీచెలువునకుఁ దుల్యుఁ డగునె

తే. తలఁప శతకోటి మేరుభూధరము లైనఁ, బోల్పఁదగుఁగాక యొక మేరుభూధరంబు
పోల్ప నీధైర్యలక్ష్మికిఁ బోల్క- యగునె, రవికులాంభోధిచంద్ర శ్రీరామచంద్ర.

సి. ఎన్నిదోషము లున్న నెంచక యించుక గుణ మున్న మెచ్చి చేకొందు వనుచుఁ
బాటించి పలికినపలుకు బ్రహ్మావరంబుగాఁ బ్రతిష్ఠకుఁ దెచ్చుఘనుఁడ వనుచు
హీనుఁడైన సమాశ్రయించినఁ దమ్మునిఁ జూచినచందానఁ జూతు వనుచుఁ
గొలిచినవారిని గూర్మి నాచంద్రార్క-ముగ సౌఖ్యము లొసంగి ప్రోతు వనుచుఁ

ఆ. బరులు స్వజను లనక ప్రజల నందఱిఁ గన్న, ప్రజలలీలఁ బ్రోచుప్రభుఁడవనుచుఁ
నీగుణంబు లెంచు నిఖిలలోకంబులు, రమ్యగుణసముద్ర రామభద్ర. 298

చ. అని కొనియాడుచున్నసమయంబున మారుతసూతి స్వామికిఁ
వినతు లొనర్చి పల్క- రఘువీర భవత్పదపంకజంబులఁ
ఘనతరభ-క్తి యొల్లపుడుఁ గల్గఁగ మీకథ యెంతకాల ము
ర్వీని దగు నంతకాలము శరీరము నిల్వ వరం బొసంగవే. 299

ఉ. నీకథ లెప్పుడుఁ వినుచు నీపదచింతన మాచరింపుచుఁ
నీకరుణావలోకములు నీమృదుభాషలు నీవిలాసముల్
నీకలితప్రభావములు నెమ్మది నెంచుచు నున్నఁ గాక యే
లాకపిమూ-ర్తిఁ జేకొని యిలాస్థలిఁ జెంద వృథాయురున్నతుల్. 300

క. శ్రీరామ నీకథామృత, ధారలు కర్ణాంజలులను ద్రావెడిధన్యుల్
కోరుదురే యమరత్వము, తారుదురే జన్మమరణదారుణరుజలన్. 301

సి. కౌసలేయ త్వదీయకథ లూఁగొననివాసరంబు కల్మషధూసరంబు గాదె
తాటకాంతక నిన్ను ధ్యానంబు సేయనిక్షణము నివారితక్షణము గాదె
జానకీరమణ నీస్మరణం బొనర్పనిఘటిక విషాపూర్ణఘటిక గాదె
సాకేతనిలయ యుష్మత్పూజ సలుపనిజాము మృత్యువు నిల్చుగీము గాదె

తే. శ్రీరఘూత్తమ నిన్ను దర్శింప కురక, కడచుకాలంబు గాలంబుకరణి గాదె
రామ యటుకాన నిన్ననారతము వినుట, దలఁచు టస్తోదృశుల కుచితంబకాదె.

ఉ. నావిని సంతసించి రఘునాథుఁడు గద్దియ డిగ్గి గ్రక్కునన్
బావనిఁ జేతులన్ గదియఁ బట్టి కవుంగిట నుంచి పల్కె న
న్నీవిపు డిచ్ఛయించినవి యిచ్ఛితి భూమి గలంతకాలమున్

దావకకీర్తియుఁ నిలుచుఁ దండ్రి చరింపు చిరాయురున్నతిన్. 303

ఉ. ఆపదఁబాపి ప్రాపయినయన్నకుఁ బ్రత్యుపకార మూనఁగాఁ
గాపురుషుండు గోరుఁ బ్రతికారము సేయఁ దలంపఁ డార్యుఁ డ
వ్యాపద రాఁ దలంచి నటులౌ నని ధన్యుఁడ వైననీకు లే
వాపద లేఁ బ్రతిక్రియ యొకప్పుడుఁ జేయఁ దలంపఁ బోవనీ. 304

మ. నినుఁ బూజించునతండు నాహితుఁ డగుఁ నీలోన నే నెప్పుడుఁ
గనిపింతుఁ వినిపింతు రచ్చరలు వేడ్కఁ ద్వత్కథల్ ఖ్యాతితో
మను మంచుఁ హనుమంతుఁ బల్కి రఘురామస్వామి స్వ్గీవఁ బా
యనివైదూర్యపుతాళిఁ గైకొని తదీయగ్రీవ నుంచెఁ గృపన్. 305

క. ఆహారము లోకైకము,నోహారముఁ బూనుకొని హనుమ దగె నుడుసం
దోహావృతామృతాహా,రాహార్య మొ యనుచుఁ జూప రగ్గింపంగన్. 306

చ. ఇటువలె రాముఁ డాశ్రితుల నెల్లఁ గ్రమంబున బుజ్జగింపుచుఁ
బటమణిభూషణావళు లపారముగా దయచేసి వెండియుఁ
భటసహితంబుగా ననుప భానుకుమారవిభీషణాదు లే
మెటువలెఁ బాసి పోదు మవనీశ్వర యంచును ముక్తకంఠు లై. 307

చ. వలవలఁ గన్నులఁ దొఱఁగు బాష్పకణంబులతో రఘూత్తముఁ
బలుమఱుఁ జూచుచుఁ నిలిచి పంనితివే రఘురామచంద్ర మా
స్థలముల కంచు మూఢులవిధంబున నేడ్చుచుఁ బోయి రెంతయుఁ
గళవళపాటుతోఁ గరుణ గల్గినరాజును బాయఁ గూడునే. 308

ఉ. భానుకులీనుఁ డీకరణి భానుజముఖ్యుల వీడుకొల్పి త
న్మానితశౌర్యధైర్యములు మాటికి నెంచుచు నార్యబంధుమి
త్రానుజమంత్రియుక్తి నపరాహ్ణాముదాఁక సభాంతరంబునఁ
దాను వసించి యుండెను జనస్తవనీయకళాభిరాముఁ డై. 309

ధనేశునిపంపునఁ బుష్పకంబు రాముని గొలువ వచ్చుట

చ. తదవసరంబునఁ దశరథప్రియసూతికి నొక్కదివ్యమూ
ర్తి దివి వసించి యి ట్లనియె దేవ కుబేరునిపుష్పకంబ మీ
పదములు గొల్వ వచ్చితిఁ గృపఁ ననుఁ జేకొనుఁ డన్న రాఘవుం
డిది తగునే పతిఁ విడిచి యేటికి వచ్చితి వింద నావుడున్.

ఆ. ఆవిమానరాజ మనియె దేవరయాజ్ఞ, యక్షుప్రోలిపాలి కరుగ నతఁడు
మీగుణంబు మెచ్చి మీసేవఁ గావింపు, మనుచు మరలఁ బనిచె ననుఁ నరేంద్ర.

ఉ. ఆయన పంప కున్న సుగుణాకర యూరక నేను వత్తునే
నాయెడ సంశయం బుడిగి నన్ను గ్రహింపు మటన్న జానకీ

నాయకుఁ డుత్సహించి స్వజనంబులఁ బుష్పకరాజపూజనల్
సేయఁగఁ బంచి మన్ననయుఁ జెల్మియుఁ దోపఁగఁ బల్కెఁ గ్రమ్మఱన్. 312

క. ఓదేవయానరత్నమ, నేఁ దలఁచినయపుడె రమ్ము నీకు నిలువ నిం
పొదెస కిప్పుడు పొమ్ము స,మాదృతి ముము మఱువకుండు మని పనుచుటయున్.

ఆ. అలరి సకలలక్షణాఢ్యుఁ డౌనాకృత, లక్ష్మణునకు నది ప్రదక్షిణం బొ
నర్చి దక్షిణంబునకు నాక్షణంబున, నేఁగె నీక్షణముల కెఱుఁగఁ బడక. 314

మ. రఘువంశాగ్రణి యంత సంతసిలి యర్థస్వామి యీరీతి యెం
తఘనుం డాత్మవిమాన మే యెసఁగె మత్సఖ్యంబుఁ గాంక్షించి చె
ల్మి ఘటింపఁ దగురాజరా జతఁడు బల్మి గల్మి నత్యున్నతుం
డఘదూరుం డని పల్కెఁ బల్కె భరతుం డావేళ హర్షంబునన్. 315

ఉ. దేవ భవత్ప్రితాపసముదీర్ణత నార్యవిరోధకారి యీ
రావణుఁ డీల్గెఁ గాన ధనరాజు ప్రమోదముఁ జెంది మీకు సం
భావనగా విమానమణిఁ బంపె దశాస్యు భరించుదోషముఁ
బోవునె పుష్పకంబునకుఁ బూని మిముఁ భజియింప కుండిసన్. 316

చ. ఉరుమతి మీగుణంబులకు నొక్కగుబేరుఁడె యేల యెల్లది
గ్వారులును జెల్మి సేయుటకె కాంక్ష వహింతురు నైజభోగముల్
నిరుపమశక్తి మీరు కరుణించిన వంచునె యెంతు రెప్పుడే
పరుసున మీకు వేడ్కఁ సలుపఁ గలమో యనుచుందు రాత్మలన్. 317

సీ. నిర్జరాధీశుండు నెలమూఁడువానలు కోరినధర నెల్లఁ గురియసాగె
జ్వలితప్రదక్షిణార్చులతోడ హవ్యంబు నేవేళ వహ్ని వహింపఁ దొడగె
మిక్కిలిముదుసల్లఁ దక్కఁ దక్కినవారిఁ బొలియింప శమనుండు పూనఁడయ్యె
వీచికాగ్రముల నవీనమణుల్ పూని నీరధి తటములనిండ నించె

తే. శైత్యసౌరభ్యమాంద్యసంచారియగుచు, గంధవహుఁ డెల్లప్రాణులగాసిమాన్పెఁ
బడినగింజల ననలెత్తి పండె ధరణి, రఘుకులోత్తంసమీరేలురాజ్యమునను. 318

సీ. సుతులు లేక కలంగుసుదతు లెక్కడ లేరు సుతవియోగముఁజెందుఖలులు లేరు
పతులఁ బాసినకళావతు లెయ్యెడను లేరు పడఁతులఁ బాసినపతులు లేరు
దారిద్ర్యదుఃఖసంతప్తు లెందును లేరు కలిమి గర్వముఁ జెందుఖలులు లేరు
వ్యాధుల నాధుల వగచువారలు లేరు నింద లొందినవార లెందు లేరు

తే. లేరు జారులు చోరులు లేరు దుర్వి,చారు లగ్నిజలాహితృష్ణాభుదాది
వాతదుర్భిక్షభయు లైనవారు లేరు, రఘుకులోత్తంస మీరేలురాజ్యమునను

చ. క్రతువులు దానముల్ శ్రుతు లకల్మషచర్యలు దండనీతు లం
చితపశురక్ష పణ్యము కృషిక్రియలుఁ ద్విజరాజవైశ్యసం
తతభజనంబునుఁ గలిగి నాలుగువర్ణము లుల్లసిల్లుటఁ

గృతయుగముంబలెఁ జెలఁగెఁ ద్రేత రఘూత్తమ యంచుఁ బల్కినన్. 320

క. ఆభరతుమధురభాషము, చే భావము పల్లవింప సీతాంభోజా
క్షీభర్తకుండలద్యుతి, శోభిలుచెక్కుల స్మితంబుసొబగున నలరెన్. 321

క. ఈభంగి వెలయు రామని, వైభవకథ చదువుకొనిన వ్రాసిన వినినఁ
శోభిల్లుదు రాజను లమి, తాభిమతార్థములు గలిగి యవ్విభుకరుణన్. 322

ఆశ్వాసాంతము

ఉ. సారమహోజ్జ్వలజ్వలనసారవిభాసి విభాసితాంగశృం
గారచరాచరాత్మకజగద్భరణాకరుణాకరాత్మ వం
దారుసుధీసుధీవిహరణక్రమదక్ష మదక్షపాచర
స్ఫారధరాధరాశనినిభా రవిరాజవిరాజవీక్షణా. 323

క. శంబరహరజనక జను, శ్శంబరమృగయాపులింద సతతానందా
శంబరనిధిగృహ రిపుగిరి, శంబ రమాకలితవక్ష జలజదళాక్షా. 324

తోటకవృత్తము—

కురువిందనిభోజ్జ్వలకుందరదా, దరదారుణచక్రగదాభరణా
భరణాదరకీర్తివిభాస్వర భా, సర్వవాక్ప్రథమాంచితవర్ణమయా. 325

గద్యము. ఇది శ్రీమదనగోపాల కృపాలలితకటాక్షవీక్షాసమాసాదిత చతుర్విధాన
వద్యకవిత్వవిద్యావధానాధునాతన భోజరాజ సకల విద్వజ్జనాభివర్ణితోదీర్ణ
వితీర్ణవైభవాధఃకృతరాజరాజ రాజయోగసామ్రాజ్య లక్ష్మీవిలాస ధురంధర
ధరాధిప సభాంతర స్తవనీయ నయకళాయుగంధర బంధురమనీషావిశేషమంథాన
వసుంధరాధర శోధితాగణిత గణితశాస్త్రరత్నాకర వినయాదికగుణరత్నాకర
కంకంటివంశపయఃపారావార పరిపూర్ణసుధాకరాప్పయామాత్య సంక్రందన
నందన విజ్ఞానవిభవ విజితసనందన విష్ణుమాయావిలాసాభిధాన యక్షగాన
నిర్మాణప్రవీణతానిధాన పాపరాజప్రధాన ప్రణీతం బైన శ్రీమదుత్తరరామా
యణం బనుమహాకావ్యంబునందుఁ బంచమాశ్వాసము.

శ్రీ రస్తు

శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః.

శ్రీమదుత్తరరామాయణము

షష్ఠాశ్వాసము



మహిళాత్మలలాటత
టీమృగమదసారసంఘటితరేఖావీ
థీముకురాయితజాంబవ
తీమానవతీకపోల ధీజనలోలా. 1

వసంతకాలవర్ణనము

చ. అవధరింపుము రామచంద్రావనీశ, చంద్రుఁ డీభంగి విభవని స్తంద్రుఁ డగుచుఁ
బ్రజలనందఱఁ దాఁగన్న ప్రజలకరణి, నరయుచును భూమిఁబాలించు నవసరమున.

ఉ. భాసిలెఁ జైత్రమాస మతిభాసురపల్లవక్ష్మ్యతకోకిల
గ్రాసము లోకజైత్రరతిరాజకరాగ్రవిరాజికింశుక
ప్రాసము కీరవాక్చకితపాంథజనశ్రవణాంతరాంగుళీ
న్యాసము కేసరాదిసుమనస్సముదంచితగంధవాసమై. 3

క. తనకంటె నుగ్రతేజం, బునఁ దనయుఁడు దక్షిణమునఁ బొదల నచట నేఁ
జన దత్యుగ్రత నిలువఁగ, ననినటువలె భానుఁ డుత్తరాశఁ జరించెన్. 4

సీ. తముఁ బ్రోది సేసినధాత్రికి లతకూన లర్పించువివిధవస్త్రాళు లనఁగ
మలముకొమ్మల డాసి మలయానిలవిటుండు రహి వీడ్చి వైచినరవిక లనఁగ
వనదేవతాగాత్రమునకు జైత్రుఁడు నించి కడఁగి రాలిచినచిక్కస మనఁగ
సమయవాసపుఁ డగచ్ఛదచయచ్ఛేదనం బొనరింప ధర రాలుతునుక లనఁగఁ
తే. బయనములు వోవుపథికులపానములకుఁ, బరపుగనిపింపఁబఱవనిపఱపు లగుచుఁ
బండితరుశాఖికలనుండిపడినపండు, టాకుగుమి నిండుకొనియె వనాంతరముల. 5

సీ. అలవసీలామహిళలకుఁ జైత్రునియందు రహిఁ జెందురాగాంకురములగుమియె
ప్రాంచితాగమసమాఖ్యశ్లాఘ్యజటిముఖ్యసమితి ధరించు పెంజడలగుంపా
వనము దవాభిఖ్య వహియించుఁ గావున జనియించుకీలికాసముదయంబొ
మధువశంబునఁ దేజిమాల్సేయ మరుఁ డుంచుసవిరహా ప్రార క్తశస్త్రచయమొ

తే. యిట్టలంబుగఁ గొమ్మలు గట్టుకొన్న, బెడఁగుచెంగావివలిపపావడలొ యనఁగ
నలరుఁబోడులకరచరణాధరములఁ, దొగరుపొగరులఁ జిగిరించి చిగురు లలరె. 6

ఆ. అతనుశాస్త్రరీతి నతిశోయింపఁగఁ గల, మేలిగురుల దొరసి బాళి మెఱసి
యభ్యసించెఁ గోకిలార్భకప్రకరంబు, శ్రుతిమనోహరైకసూక్తు లపుడు. 7

మ. వసుధాజంబు లగంబు లౌ టచట శేవల్ గుల్కురత్నాళి నాఁ
గిసలశ్రేణి రహింపఁ గోయిలలు భక్షింపఁ వనీలక్ష్మి యా
రస మూరఁ మఱియొండురత్నములనర్ణం బుంచె నేమో యనఁ
బస రొందెఁ దలిరాకులఁ మరకతప్రత్యగ్రజాగ్రద్ద్యుతిన్. 8

సీ. పాదపంబులపేరిపాథోదములమీఁదఁ గనిపించునక్షత్రగణ మనంగ
నవమల్లికావసంతసమాగమంబున జనియించుపులకలచా లనంగ
వనమహోక్షనిఁ బుట్టి యెనలేనిరుచులచేఁ గొమ రొందుగజాలగుమి యనంగ
వనరాశి గానఁ బ్రవాళములు మును గల్గినటులఁ దోఁచినమౌ క్తికాలి యనఁగ

తే. నలరువనదేవతలపల్లవాంఘ్రియుగము, లందుఁజెలువొందుశితనఖబృందమనఁగ
మిాఱె సారెకు మధుపకిశోరకములు, కోరికలు చెందఁ గోరకవారకంబు. 9

క. పద నెఱిఁగి చికిలి చేసిన, మదనునినునుమాపుతెగలు మధుఁ డిగురులమేల్
పొదల నిడె ననఁగ మొగ్గల, గుదులు తలిరుకొమ్మలందు గుదికొని పొదలెన్. 10

సీ. నవ్యపరాగచందనచూర్ణ పేటికల్ మదనసమ్మోహనమార్గణములు
కొదమతేఁటులు గన్నకోర్కులపంటలు వలిగాడ్పు మెచ్చువల్పులకొటారు
లామనిదొరతేనియలకణఁజంబులు వనలక్ష్మిసౌభాగ్యమునకు నెడలు
సకలదేవసపర్యలకు హేతువులు విరహివధూజనమ్ముల కెదురుచుక్క

తే. లఖిలవిషయాగ్రగణ్యంబు లనఁగఁ దగిన
యలరుగుంపులు గమకంబు లై గుళుచ్ఛ
భావము వహించి యెడలేక బటువు లొంది
యలరెఁ గొమ్మలకుచములయందములను. 11

మ. రవముల్ సేయుచు భృంగకోకిలకిశోరశ్రేణి మూఁగఁ వియో
గవతీవారము దూరదూరముల కేఁగఁ గింశుకాదిప్రసూ
నవిశేషాంశుకసంగతిఁ రజ మనూనం బై రహింపంగఁ బు
ష్పవతీత్వంబు వనేందిరారమణికిఁ బ్రాపించె నయ్యాకునిన్. 12

చ. సుమసమయాధిపుఁ గలసి సొం పెసఁగంగ శిలాటుసంతతిఁ
గ్రమమునఁ గాంచె గర్భములు గైకొనినట్టుల మంజరీస్తనా
గ్రమిళితభృంగనీలిమ దగఁ దెలిపుప్పొడి నిండఁ దెల్లఁడా
లమర మరందఘుమ్మ మొలయఁ వెలసెఁ లతకూన లయ్యెడన్. 13

సీ. మరున కర్పింప నామని సమకట్టిన పచ్చఁజాబరిణెలబాగుఁ గాంచి

ఫలము లాశించి కొమ్మల నాశ్రయించిన రాచిల్కపల్కులరహి వహించి
ధరణియాత్మ జ తరూత్కరమునొక్కటఁజూడబహురూపములనిల్చుభాతిమించి
లతికాంగనలవేడ్కలకుఁ బట్టుపచ్చమేల్పట్టుబంతులగుట్టు బైట నుంచి

తే. యసమసాయకజనకాభ నతిశయించి, పసిమి హొచ్చినపచ్చికపస నడంచి
మస్మణహరిదశ్వహరికాంతిమహిమనొంచి,పసరుచాయలకసుగాయ లెసక మెసఁగె.

క. తా నుద్యానముఁ డొటను, భానుఁడు ఛాయానిరూఢిఁ బాటించినయు
ద్యానంబున బహురూపము, లై నిలిచెనొ యనఁగ ఫలము లరుణిమ నలరెన్.

శా.సారంగప్రమదామహోన్నతి రహించ బల్లవశ్రేణికా
హారంజల్లతికాతతిద్యుతులు మీఱ గిరచంచూదిత
ద్వారస్ఫారఫలస్రవద్రసపయోధారల్ దగ శ్యామలా
కారశ్రీదళముల్ దనర్ప ఘనరేఖ మించె సాలౌఘముల్. 16

చ. లసితరసాలసాలకిసలగ్రసనవ్యసనానురాగభా
గ్రసనపికస్వరంబులు వికస్వరత వినిచొక్కి యింపునఁ
మసలుచు ఖత్తులాణము ఘనత్వరఁ బోవక నిల్చినందునఁ
శ్వసనుఁడు మందమందగమనంబు వనంబులఁ జెందె నామనిన్, 17

చ. హళిహళి నప్పు లిచ్చినక్రియఁ విరితేనియ లానుతేటులుఁ
మలయుచు దాఁచఁ బెట్టినక్రమంబునఁ బండ్లు గ్రసించుచిల్కలుఁ
దలకొని సంతరించినవిధంబునఁ గెంజిగురుల్ గ్రహించుకో
యిలలును గల్గి యామని రహించె మహీజనరంజనాకృతిన్. 18

తే. అట్టివాసంతవేళ రామావనీశ, మౌళి మున్నీటిమొలనూలిమగువచూలి
బాళితోఁ గూడి వనపాళికేళిసలుప, నుల్లము జనింప రహిమించి యొక్కనాఁడు.

శ్రీరాముఁడుద్యానవనమునకుఁ బోవుట

సీ. కలితాలికన్యస్తకస్తూరికాతిలకము ముఖలావణ్యకాంతిఁ దెలుప
నునుపాలకాయయొంటులు నవశ్రీ గెల్చు శ్రవణయుగ్మము కీర్తి నవధరింప
నవమల్లికాజైత్రనక్షత్రమాలిక హృదయస్థగుణపాలి నెఱుకపఱుప
మకుటకీలితవజ్రమణిరుచుల్ జనవీక్షణాళుల మల్లెల ట్లాసఁ గొల్ప

తే. మిసిమిబంగారుతళుకుల మేలిదుప్ప
టీచెఱంగులు లలితాంజనాచలముల
నలరునరుణాతపచ్ఛాయ నవలఁ ద్రోయ
రాముఁ డఖిలైకనయనాభిరాముఁ డయ్యె. 20

మ. పురకాంతామణు లాత్మరూపవిభవంబుల్ సూచి కందర్పగో
చరతఁ దత్తఱ మంద మందపవనాంచత్స్యందనారూఢుఁ డై
స్మరుఁ డిందిస్నుషఁ గూడి చైత్రుఁ దిలకింపఁ బోవుచందానఁ బు

షష్యరథం బెక్కి నిజావరోధసహితుం డై యంద ముప్పొంగఁగన్. 21

శా. ఘ్రాణానందకరాంగసౌరభము రంగత్కుంజరాగోపల
శ్రేణీథాగధగస్ఫురద్రదన మద్రిస్పర్ధిభూరిస్ఫుటా
రిణోరోజ మెసంగ మోహనకళారేఖామనోహారి యా
గాణిక్యం బిరువంకలఁ గదిసి శృంగారంబునఁ గొల్వ్ఁగన్. 22

క. ఒకచో నటభటపరిహా, సకగాయకవైణికాదిచతురులు సుకవి
ప్రకరంబును గొలువఁగ ది,వ్రకరాన్వయమణిపురోపవనమున కరిగెన్. 23

వ. ఇవ్విధంబునఁ దనవిలాసంబున కుచితం బైనమితపరిజనంబుతో నరిగి పురపరి
ఖాయితాయతోత్తుంగతరంగరవానుషంగ రంగద్భృంగ యుగయుగపద్విహార
ణోచిత పరాగవిసరకేసరయూథసరోరుహభాసురసరయూరోధంబునం బొదలు
కదళికరంజకవంజుళ హింజుళసరళవకుళ చందనహరిచందన పిచుమంద మందార
మాకందకందరాళసింధువార తమూలతాలసాలహింతాల నారికేళపనసఖర్జూర
జంబీరమధూకబంధూక శింశపాశోకకదంబ ప్రముఖతరుకదంబచ్ఛాయల సోయ
గంబై సాఁగి సోగ లగునేలకీఁగలతోఁ గలిసి బాగుమెఱయుమిరియంపుఁబొదల
తుదలం బొసంగులవంగలతాకుడుంగంబులతో ననంగి పెనంగి యనుంగుల తెఱుం
గున రంగైనలుంగవల్లికల నల్లుకొని యల్లిబిల్లి యగునాగవల్లికలజోకలఁ జొక్కొని
మోక లగుపోకస్రాఁకులతీఁగలబందునఁ బొందిన ద్రాక్షపందిళ్లసందునఁ గ్రందు
కొనురుద్రాక్షితరువుల తెరువుల నిండికొన్న బండిగురిగింజకీఁగచప్పరంబులచొప్పున
నుప్పరంబు నంటుకప్పురంపుటనంటి గుప్పు మనఁ గప్పుతావులకుఁ దావలం బగు
తావుల తావుకొనుగుజ్జులేమావులపజ్జల నుజ్జిలించుగొజ్జంగి యీరంబుల నంటు
గోరంటలతో జంటఁ బాయనిగెంబెనల నంటుననంటులతో గెంటనిగేదంగుల
తెగలతో బుగులుకొనునగలు వాసన డాసి వాసిఁ గన్న దాసనములయాసన్న
సరణిఁ జెన్నుఁబన్ను సన్నజాజులతో వన్నె కెక్కుహొన్నుగన్నేరులఁ దొరలు
సురపొన్నపుప్పొడిదుమారంపుఁదిన్నెల చేరువఁ బాఱుపన్నీటికాలువలదరుల
పొంత వంతుమీఱుచేమంతులచెంతల నండగొన్న బొండుమల్లియలఁ గలిసి
మొల్లంబు లగుమొల్లలతావులఁ గొల్లలాడుభ్రమరదంపతుల యింపుసొంపులు
దింపుసంపెంగలసంపదలకు నిరుగుపాయగులై పాదుకొనువిరవాదులయాదటఁ
బ్రోదిగొనుజాదులతోఁ దులఁదూఁగి కనుపట్టుకలుగొట్టుచెట్టులపట్టున నిట్టలం
బుగాఁ బుట్టు మెట్టకెందమ్ములకుఁ దోఁబుట్టువు లగుచెంగలువలచలువల నెట్టుకొను
వట్టివేళ్లకడలఁ బొగరుమీఱుకురువేరుసవురున గుబాళించు మరువంపువలవు
లతోఁ జెలిమి సలుపుసూదిమల్లెతీఁగల నాదుకొని పొగడఁ దగినపొగడలఁ
గడలుకొని ఘుమ్మను వాతపోతంబులచేఁ గదలుపారిజాతంబులకొమ్మల వ్రేలు
జాలువాతూఁగుటయ్యెలలకోళ్లఁ గీలుకొనురతనంపుమెఱుంగులఁ దుఱుంగ

లించు కృతకాచలకందరంబులక్ దిరమ్ము లగుమందిరమ్ముల మెఁచ్చి చూడ వేడుక
హెచ్చి జోడు గూడుకొని వచ్చి వైదూర్యగవాక్షంబులు చొచ్చిసోఁగూడ
కళికి వెనుకచిక్కు చక్కనయ్యె చక్కెరదిండితేజీలముక్కుల నెక్కసక్కెంబు
లాడునక్కడిసరోజాతరాగథాతురాగంబులకు సరాగంబు లగు చిగురులపొగ
రున నెగరుకోయిలలపంచమస్వరంబులఁ గరంగునెలతాయరంగులఁ దొఱఁగుజల
ధారాశీకరపరంపరలం గనుంగొని యంతరంగంబు లుప్పొంగ నటించునీలకంఠం
బులపించంబులయొప్పు తప్పక చూచి విప్పుగల కప్పుమొగు లనుదిగులునఁ గొలం
కులకెలంకుల నిలువఁ దలంకి చంచలించురాయంచలగరుదంచలథాళధళ్యంబుల
సమయచంచలాలతలసొంపు సంపాదింప నిలింపవనసంపదలఁ బొంపిరి వోవు
సయ్యెలదోఁటఁ డాయం బోవునవసరంబున. 24

సీ. సవిధపంకజనీచరమాణకలహంసగరుదంచలాంబు వర్ష్యంబు గాఁగఁ
దనయంతఁ బరిసరంబునఁ దత్క్షణమ రాలు కమ్మక్రొవ్వారిచాలు కాన్క గాఁగ
నళికుటుంబముల రాయిడిఁ జేరువల జాఱు నవపరాగంబు గందవడి గాఁగ
గాడ్పు సోఁకి చలించుకర్పూరకదళికాదళములు తాళవృంతములు గాఁగ
తే. శారికాకీరికాసమంచద్రుతంబు, వైదుషీభూమితోరుస్తవంబు గాఁగ
రమణ నారామలక్ష్మియారామవిభునిఁ, బూజకావించుచందానఁ బొల్చె నపుడు
చ. ప్రసవరజంబుగందవడి పై కెగఁ జల్లుచు భృంగఝుంకృతిఁ
బొసఁగ నుతింపుచుఁ జలజపూగమరందకణావలీముద
శ్రసమితితో నెదురొక్కనియె సొంపున గంధవహార్భకుండు దా
రసహితుఁ డై చెలంగురఘురామునియుల్లము పల్లవింపఁగన్. 26

సీ. కలకలఁ బలుకచిలకలకొల్కిఁ తమజాతి గాఁబోలు నని చిలకదుపు పొదువఁ
జెలికత్తె నెలుఁ గెత్తి చీరుతొయ్యలిఁ దమకుల మని కోయిలల్ గుంపుగూడ
వెడజాఱుకొప్పుతోఁ గదు మిాఱుచగలాఁడిఁ దమవియ్య మని తేంట్లు తారసిల్ల
నటనతో నడచుచందనగంధిఁ దమబంధు వని యంచబలగంబు వెనుకొనంగ
తే. శతసహస్రసఖీజనసహిత జనక,దుహిత గణికాసమూహంబు తొడరి గొలువ
ననుచరుల నెల్ల నట నిల్వ నానతిచ్చి, రాముఁ డభ్యంతరవనాంతరంబు సొచ్చె.
వ. అప్పుడు. 28

సీ. కుంభినీసుతగబ్బిగుబ్బపాలిండ్లతోఁ బ్రతిష్టైనగజనిమ్నపండ్లు కొన్ని
జనకకన్యపిసాళిజళుకుకందోయితో సరిష్టైన మెట్టదామరలు కొన్ని
సీతాంబుజాతాక్షి చిఱునవ్వుచాయతో సవరై నవిరిమల్లెసరులు కొన్ని
కోసలాత్మజ పెద్దకొడలినెమ్మేనిజిగిఁ బోలుమేలుసంపెఁగలుకొన్ని
తే. మైథిలీదేవిదంతసంపదలసొంపు,నకు సమం బైనకుందబృందములు కొన్ని
యేర్చికొనితెచ్చియినకులాధీశ్వరునకు, నెలమివనపాలకులు కాన్క-నిచ్చుటయును.

శ్రీరాముఁడు సీతాదేవితో నర్మోక్తు లాడుట

తే. అవి కటాక్షించియుడిగంపుటలరుఁబోండ్లు, చేకొనిన రాముఁ డావేళ సీతఁ జూచి
వనిత నీయంగములఁ బోలువస్తుసమితి, చేకొనక మాకు నిల్చునే చిత్త మనిన.

మ. దరహాసద్యుతి జిల్కువెన్నెలచందం బొంది నెమ్మోమచం
దురునందుక్ దులకింపఁగాఁ గలికి కాంతుం డాడునరో కిక్
శిర మొక్కించుక వంచి క్రేవలఁ గటాక్షింపక దదీక్షాపరం
పరలే తూపులుగా మరుండు రఘురామస్వామి నేసెఁ వడిన్. 31

చ. అలికులవేణి లేనగ వొయారపుచూపులు ముద్దుమోము క్రొం
దళుకుకడానిబంగరపునక్కులచెక్కులఁ జెక్కు చెక్కులున్
పలుచనిమోవికెంజిగురుఁ బల్మఱుఁ జూడనె కాని తోఁటలోఁ
గలిగినవింత లెవ్వియును గన్గొన నొల్లఁడు రాముఁ డయ్యెడన్. 32

క. తరుణీతరుణాంగుళములు, కరమునఁ దెమలించి యహిమకరకులజశిఖా
భరణము తనుపునఁ బులకలు, దొరయఁగ వనవీథిఁ బ్రియముతో విహరించెన్.

వ. ఇత్తెఱంగున విహరించుచు నత్తరణికులగ్రామణి జనకకన్యామణితో నిట్లనియె. 34

సీ. ముదిత నీపదపద్మములఁ బోలనిచిగుళ్లఁ పాళిఁ బికశ్రేణిపాలుఁ జేసి
బాల నీయవయవశ్రీలతోఁ బ్రతి గానిప్రసవాలి యళిపంక్తిపాలుఁ జేసి
పద్మాక్షి నీమోవిపంటితోఁ సరి రానిఫలరాజి శుకకోటిపాలుఁ జేసి
వనిత నీతావితోఁ నెన గానిబహువిధపరిమళంబులు గాడ్పుపాలుఁ జేసి

తే. యుపవనశ్రీవధూటి నీయొప్పిదంబు; చిలుకపలుకుల నభినుతి సేయ సాగె
నవనిజవు గావునను సహజానురాగ, మవనిజావలి చూపెఁ బల్లవమిషమున. 35

మ. జఘకుంగన్నులఁ డెక్కెముక మధుగభాషగీరతుక్కారముక
గలితభూర్వియుగళీవిలాసమున సింగాణిగచశ్రేణికాం
తుల మార్వీవిభవంబు జూఱగొనియుక దోడ్తోడ నీబోటు లిం
దులఁ గంటే మరుతూపులక జిదుమ నుద్యోగించి రబ్జాననా. 36

చ. కనుఁగొని పల్కి యంటి నగి కౌఁగిటఁ జేర్చి మొగంబుఁ జూపి మా
ర్కొనిపద ముంచి పాడి ముఖగుంభిత మా రస మొల్కి చెట్టులక
నన లొదవించి నీచెలు లొనర్చు ప్రసూనవిరామ మివ్వనిక
గనఁబడనీక నించితివి కామిని యెంతప్రవీణురాలివే. 37

సీ. గోరంట నెద నుంచి కొమ్మ యశోకంబు తన్నితి విది యేమి తప్పానర్చె
సఖి గోఁగుతోడ ముచ్చట లాడి సురపొన్న నవ్వితి విది యేగుణంబు దప్పెఁ
గలికి ప్రేంకణముచెంగటఁ బాడి పొగడపై నుమిసితి విది యేదురుక్తు లాడెఁ
జాన మామిడి నంటి సంపెంగకును మోము చక్కఁజూపన దేమి తక్కువయ్యెఁ

తే. దిలకభూజంబు కారుణ్యదృష్టిఁజూచి, సింధువారంబు చెంగటఁ జేరి యుసురు

మంటి వది యేమియపరాధ మాచరించె,నువిద యీపక్షపాతహేతువుగణింపు.

సీ. ఈద్రాక్షఫలముల కెక్కుడో నీమోవి యీసారి చవిఁజూడనీవె చెలియ
యీమంజకులతోడ నీడేమొ నీచన్ను లింకొకపరి పట్టనీవె సకియ
యీయనఁటులకంటె హెచ్చొనో నీతొడ లీసారిపట్టనీవే లతాంగి
యీకప్పురపుఁజెల్వ కెనయు మిక్కుటమొ నీపల్కు లింకొకసారి పల్కుమతివ
తే. ముదిత యీలవలీదళంబులకు జోడొ, పెద్దయో తళుక్కుచెక్కిలి ముద్దులాడ
నీయవే యని సమవస్తువీక్షణమున, రాముఁ డనునిజఁ బల్కునా రామమునను.

చ. అఱవిరితేనెపానకము లానెడితేఁటు లదాటు రేఁపఁ జె
చ్చెఱ నలిరేఁగి ఝుంకృతులు సేయుచు డాయుచు మీఁద మూఁగినన్
వెఱచి కవుంగిలించుధరణీసుత నక్కున నుంచి మోమునన్
జిఱునగ వంకురింప రఘుశేఖరుఁ డిష్టఫలాప్తి రంజిలున్. 40

ఉ. నాయక తావకీనశుభనామము నచ్చెలి పల్కఁ గంటినే
కోయిల పల్కకున్న దని కోమలి పల్కినఁ జాన దానఁ గా
దీయెడ నీయెలుంగు విని యీగతిఁ బల్కఁగ లేనిలజ్జ న
క్కోయిల మూకవృత్తిఁ గయికొన్న దనెన్ రఘురాముఁ డొప్పుగన్. 41

చ. భ్రమకసమూహ మల్లపుడు పైకొనినన్ హృదయేశ యేయుపా
యమునను బాఱఁ దోలితి వటంచు ధరాసుత వల్క రాముఁ డో
రమణి యుపాయ మేఁటి కిక రంగగునీనునుముక్కు చంపక
భ్రమ మొదవింపఁగా నవియ పాఱె నటంచును బల్కు వెండియున్. 42

చ. పరిసరచంపకప్రసవపంక్తులఁ బుట్టినవెట్టివాసనల్
గరళము లై పయిన్ బొరయఁ గాసిలి వచ్చుమదాళినీపరం
పరలు భవత్పదాబ్జములపై నొలసెన్ దము నొంచుచంపకో
త్కరముల నీజిగిన్ గెలిచి కావఁ గదే యని మ్రొక్కు కైవడిన్. 43

ఆ. తేఁటు లానుపువ్వుతేనెవాఁగును బవ్వ, ఫలరసస్రవంతి పైకగీతిఁ
బొరయుశశిశిలాంబుధునియుఁ ద్రివేణిగా,మగువ యిచట నుండుమాధవుండు.

తే. ఇట్టలపుఁబువ్వుగుత్తులనట్టనడుమఁ, గలికి దులకించె దాడిమీఫలయుగంబు
కంటె కెంబట్టురవికఁ బిక్కటిల యుబ్బ, నీబటువుగబ్బిగుబ్బలనీటుఁ బూని. 45

తే. తరుణి కన్ వింత నీముఖదర్పణమునఁ
బ్రతిఫలించెను శుకదష్టపక్వబింబ
ఫల మనుచు భర్త భావగర్భముగఁ బల్క
ముదిత ముసిముసినగవుతో మొగము వాంచె.

చ. పొనపొన పొన్నగున్నపయిఁ బోటిరొ మల్లిక ప్రాకి మాటికిఁ
నునువిరితేనెఁ జిందుచు మనోహరభృంగరవం బెసంగ గా

లి నొరయుచుఁ రతిఁ నినువలెఁ జెలు వొందెడి నన్న నల్లడల్
గనుచు లతాంగి నవ్వుచు మొగం బదిమెఁ బతిపేరురంబునన్. 47

మ. ఎదపై వ్రాలినబాల మై నదిమి పోనీ కంగ ముప్పాంగఁగా
సుదతీ చిక్కితి వెందుఁ బోయెద వటంచుఁ గంచుకంబుఁ వద
ల్పఁ దొడంగఁ నికటంబునఁ జిలుకవల్కఁ గల్కిప లక్కించు జ
ళ్కొదవఁ బోవఁ గడంగుసీత నదె రామోర్వీశ్వరుం డయ్యెడన్. 48

ఉ. కోమలులఁ మనోహరులఁ గూర్చుమనోజునితేజి యయ్యె నా
రామశుకంబు విష్ణు మడరఁ బలికెఁ గలకంఠి దీనినిం
కేమణిముద్ర జూపి బ్రమయించెద నంచు స్వరత్నముద్ర శ్రీ
రాముఁడు చూప బింబ మని వ్రాలె శుకం బవసీజ మెచ్చుఁగన్. 49

చ. శ్రీరఘువీరశేఖరుఁడు చిత్తము రంజిలఁ బల్కుచిల్క ముం
జే రహియింప సీతఁ గని చెల్వొదొ నీయధరంబు బింబికా
శ్రీరస మొల్కు రాచిలుక చేరెడు నంచునొ జిల్గునవ్వులఁ
వారక మాటు సేసెవవు వంచన సేతురె యాశ్రయించినన్. 50

మ. హరినీలాలక చిల్క నీపలుకుతో డై యుండఁగా ముద్దుచ
క్కెర యైనఁ దయసేసి పంపఁ గదె నీ కెంగేలఁ గీలించి నీ
సరసాలాపసుధారసం బయినఁ గాంక్షఁ గ్రోలఁగా నియ్యవే
తరితీ వేల యటంచు రాఘవుఁడు సీతఁ ముంచె రాగాంబుధిన్. 51

మ. తనతేజిఁ గ్రహియించినార మని కందర్పప్రభుం డల్కతో
మనపై నేసినతూపుచా లనఁగఁ గొమ్మా యల్లకొమ్మావిచా
యనె రాలేఁ విరిమోదుగుల్ పవనబాలాందోళనక్రీడలఁ
గనుఁగొంటే యని దత్సమీపమునకుఁ గాకుత్స్థుఁ డేఁగెఁ రహిన్. 52

వ. ఏఁగి తత్ప్రదేశంబున. 53

చ. కరమున మెట్టదమ్మివిరిఁ గైకొని రాఘవుఁ డందుకోవె సుం
దరి యని యాసఁ జూపి వనితామణి యించుక నిక్కి పాణిపం
కరుహము సాఁచినఁ బొడవుగా మఱియుఁ గర మెత్తు బాహుమూ
లరుచులు జూఱుపయ్యెదఁ జెలంగుకుచంబులుఁ జూచువేడుకన్. 54

సీ. నిగిడి నిక్కిన జూఱునీవి గన్గొనునాస వెలఁది కందనితీఁగ వికులఁ జూపు
వలువ యొత్తిన నూరువులు చూచుతమిఁ దలోదరికిఁ బన్నీ రేటిదారిఁ జూపు
నళిపంక్తి కళికి కౌఁగిలి యిచ్చు ననుకోర్కిఁ బొలఁతికి విరిపువ్వుఁబొదలఁజూపు
బడలి పై నొఱగు నఁబాళి నాతికిఁ గప్పురపుదిప్ప లొప్పునరంట్లు చూపు
తే. నధరబింబంబుపైఁ గాంక్షనడరుకలికి,చిలుక నదలించఁ జక్కెరల్ చిలుకుపలుకు
విన్నప్రియంబున నెలమావివనులఁ జూపు, సీత కవ్వేళ రఘువీరశేఖరుండు. 55

మ. ఎలదీఁగఁ సుమకాంక్షఁ జేకకు లతాంగీ తీఁగకుఁ మేనికిఁ
దెలియఁ రాదు విభేద మంచకొఱ కింతీ పోకుమా రాకపో
కల నీకంచకు వేఱులేదు చిలుకఁ గై నుంచకే చిల్కఁప
ల్కులొ నీపల్కులొ కాంచలేమనుచుఁ బల్కఁ రాముఁ డాయాయెడన్. 56

ఉ. అంటితివేమె పుష్పవతియౌలతకూన నటైన నంటు న
న్నంటకు మున్నుదాఁక నని యవ్వలి కేఁగిన సీత నవ్వుచుఁ
వెంటనె పూపొదల్ దిరిగి వేసరి చెమ్మటఁ దొప్పదోఁగినఁ
బంటువలంతియల్లుఁడు కృపానిధి కౌఁగిటఁ గ్రుచ్చె నంతటన్. 57

తే. అలరుపుప్పొడిదుమ్ముకుచ్చెలల నెఱయఁ, జెంతఁ దనుఁడాసి నడయాడుసీతఁజూచి
యధిపుఁ డౌనెరజోవతి వైతివనుచుఁ, బలికి విభ్రాంతి గనునంతఁ బరిహసించె.

వ. ఇవ్విధంబున వివిధవినోదంబులఁ దగిలి విహరించుచు విపులపరిమళమిళిత
లలిత ప్రసూనవల్లరులు హరించుచుఁ గమ్మవిరితేనియలు గ్రోలుచు రసానుభవో
ల్లాసంబున సోలుచుఁ జిమ్మచీఁకటులు గ్రమ్ముపువ్వుటీరంబులలోఁ దూఱుచు
గొజ్జంగిపువ్వుసెజ్జలఁ జేరుచు డోలికాకేళికలఁ జొక్కుచుఁ గేళికాశైలంబు
లెక్కుచు నెలమావిక్రేవలనీడల నిలుచుచుఁ గల్కిచిల్కలఁ బిలుచుచుఁ
గిసలయకుసుమలసితతరుశాఖ లూఁపుచు భ్రమరసముదయంబులఁ జోపుచు
మత్తమయూరంబుల నదలించుచు మరాళదంపతుల బెదరించుచుఁ బన్నీటి
యేటికెలంకుల మెలంగుచుఁ గ్రొన్నెలతాలతిన్నెలపైఁ జెలంగుచుఁ బ్రణయ
కలహంబులు పూనుచుఁ బ్రణతికల్పనలచే. మానుచుఁ దరులతాదులకుఁ బరిణ
యంబు లాచరించుచు విచ్చలవిడిఁ జరించుచు సీతారాము లారామకేళిఁ దేలి
రయ్యవసరంబున. 59

క. తిలకించుచున్నపతిచూ,పుల కింపుగ మెలఁగుజనకపుత్రిక నెరితో
నలరించుచు నాయముతోఁ, జెలిగుంపు సుమాపచయము సేయుచు వేడ్కన్. 60

రగడ. అతివ మరుశరములకు నళిభటావళికాపు
ప్రతి లేనివనసస్యపాళి కామని కాపు
పోకముడి వీడఁ జెలి పొగడ కేటికి నిక్కఁ
బోకమ్రాకులయొద్దిపొదచీఁకటికి నిక్కఁ
గలిగొట్టుచుట్టుఁ బొడగట్టిరదె చెలు లక్క
నెలచట్టుఁ గెంపయ్యె నీపాదములలక్కఁ
దళుకుజంగరువిరులు దాఁచినావఁటె మూల
నళు కేల బాలరుద్రాక్షతరువులమూల
నలివేణి చంగటనె యలరి కాచెను నిమ్ము

యలమొల్ల లడుగ నియ్యవె కాని కానిమ్ము
ననలబదు లమ్ము నీనవ్వు లతలను ముంచెఁ
బనిఁ బూని చేమంతిబంతి నది ప్రియ ముంచెఁ
గలికి కను తేనెవాఁకల మించు నియ్యలలు
తెలిగంటి మన కిచటఁ దీఁగలే యుయ్యెలలు
తరుణి యీమల్లికకుఁ దగును సహకారంబు
వఱలుమంకెనవిరులె వని కలంకారంబు
కొమ్మ యిక్కడ బుగులొక్కనియె నేలాలతలు
నెమ్మి విను కలకంఠి నేర్చువాచాలతలు
మాకేడుపంటికై మగువ కడుగో రేల
చేర రాఁగదె యిప్పుచెంత నదిగో రేల
యింతి దివితో నొఱసె నిదిగొ హింతాళంబు
వింత విరవాదివిరి కేల కాంతాళంబు
మదవతులతావి గొనె మందవాతూలంబు
సుదతి కంటివె వృథాస్థూలంబు తూలంబు
మగువ పరుగెత్తకుమ మరువంపుతావులకు
ముగుద పోద మశోకములు వెలయుతావులకు
మెట్టి కెందొగవిరుల మెట్టకుమ లతకూన
వట్టివే రన నేల వంచెదవె లతకూన
పాలఁతి యది చన సాగెఁ బొనపొన్ననీడలకుఁ
జిలుకపలుకులు తఱచు చేరినవి నీడలకుఁ
జెలియ కెంజిగురు కేల్ జిగురుసరి గిల్లకుము
తలఁప బలుమాఁకు గేదఁగికి రాగిల్లకుము
చెలియ దీనికిని దయసేయవే వదనంబు
నెలఁత కురువేరు వేణిని గన్నదవనంబు
వూఁచి మోదుగులీల బోటి దగె వారిజము
నీచరణములచాయ నెగడె స్థలవారిజము
హరిణాక్షి జాతె నదె యవతంసకువలంబు
పరికించెద వదేమె పలుమాఱు కువలంబు
వలుదయూడలజడల వఱలె జటిజాలములు
వలదు వెలఁగలకుఁగా వనిత యీజాలములు
లేమ బలువిరులఁ బొదలెడిదేవకాంచనము
నీమేనికాంతి యింతిరొ మించెఁ గాంచనము

మావి మును చేరితిమి మగువ మాదిఫలంబు
కావలసెనేనిఁ గొను కాన్క మాదిఫలంబు
కనకాంగి కనుగొంటె కర్పూరకదళములు
పెనుపొందెఁ గదలుచును బిప్పలై కదళములు
బెడఁగు కెంజాయఁ గనిపించెను గదంబములు
సడలె సఖినడల కివె హంసీకదంబములు
తనుమధ్య దగె నారదమున నీనఖరములు
ఘనకురంటకకంటకములు చాన ఖరములు
వెల్లియై తొఱఁగెఁ గురివెందల మరందములు
చెల్ల విరులనె కనిరి చెలులు తమ రందములు
హేమాంగి నీకందు నేమె యీఫలకుచములు
భూమిజకుఁ జెమరించెఁ బో కపోలకుచములు
తఱుచైన విచట సుందరి కందరాళములు
కరవీరముల కేల గైకొనె దరాళములు
పువుఁబోఁడి యేమిటికిఁ బోయె దుత్కళికలకు
నవలా యలరెఁ గేకినర్తనోత్కళికలకుఁ
బాటీరతరు లొరసి పదగదవె గణికలకు
బోటి మిక్కిలి యలఁత పుట్టెఁగదె గణికలకు. 61

క. అని సరసోక్తులఁ గమలా,ననలు నన ల్చిదిమి బడలి నగునెమ్మొగముల్
నునుఁజెక్కులుఁ జెమరింపఁగ, జనకజకడ నిల్చి రట్టిసమయమునందున్. 62

సీ. చిగురు లన్నియు హరించితి రింతె మీకరశ్రీలచే నైనఁ బొషింపుఁ డనుచుఁ
దతి తేనెలెల్లఁ గ్రోలితి రింతె మీవచోమధువైనఁ గరుణించి మనుపుఁ డనుచు
ఫలము లన్నియుఁ గొల్లఁబట్టితి రింతె మీబింబోష్ఠముల నైనఁబెనుపుఁడనుచు
గమ్మర్కొవ్వీరులెల్లఁ గైకొంటి రింతె మీతావు లైన నొసంగి ప్రోవుఁ డనుచు
తే. వేఁడుకొనవచ్చుగతిఁ బికవితతితేంట్లు, చిలుకగుంపులువలికరువలియుఁ గరము
ళాధరాంగసుగంధాప్తి కనుసరింప, బడలి యూడాడ నిలిచిరి పడఁతు లపుడు. 63

చ. లలనలు బాహులత బదములత బిగిచన్నులఁ గప్పుకొప్పులత
బలుకులఁ బాటలత లతలఁ బల్లవగుచ్ఛమిళిందకీరకో
కిలముల నెప్పటట్లు కలిగించ వనేందిర మించెఁ బూర్వభం
గుల నవనీజయుక్తి మనుకొమ్మలచే వని సేగిఁ జెందునే. 64

చ. చెదరినముంగురుల్ తఱుచు చెమ్మటఁ దోఁగినతళ్కుఁజెక్కులున
వదలినగప్పుఁగొప్పు వసివాడినమే నొకయింత జాఱుప
య్యెద యసియాడులేఁగవును నిట్టటుఁ దొట్రిలుపద్మ్యంబుఁ బె
ల్లొదవెడియూర్పులున గలతలోదరిఁ గన్గొని రాముఁ డి ట్లనున్. 65

చ. అలసిత విందుబింబముఖి యక్కట యంగము చెమ్మరించె గు
బ్బల రవి కేల మాన్పు కటిభార మిఁకఁ గయిదండ గొమ్ము నె
చ్చెలులును మేము నొక్కపరి సేసెద మేపని యైన నూడిగం
బులు గణియింపు మన్న సతి మో మరవంచిన బోఁటి యిట్లనున్. 66

చ. ఘనరసగుంభనంబు లెసఁగఁ భువనాధికరాగ మొప్పు మీ
రనుపమితామృతస్ఫురణ నాడితి రందున వేడ్కఁ జెంది నై
న నురువనౌఘపుష్పహరణంబునఁ బుట్టిన శ్రాంతి బాయ నెం
చినయది మేఘపుష్పములు సీతరఘూత్తమ యంచుఁ దెల్పినన్. 67

ఆ. స్వామి నగుచుఁ జెలువ సరసులు గాంక్షింపఁ, బలుక నీవె నేర్తు పద్మనయన
గగనకుసుమమధ్యగామింప మేఘపు, ష్పమ్ము లరుదె యనుచుఁ బలికికొనుచు. 68

క. వనితాసహస్రములు గొలు, వ నితాంతప్రేమ రామవసుధాపతి జ
వ్వనితో నవ్వనిలోపలఁ జనియెఁ జలిగాడ్పు సెలఁగుచల్లనిత్రోవన్. 69

క. చని ముందరఁ గనె నిందిర, ఘనమందిరముల కమందకలితమరందా
శనసంగు లైనభృంగుల, స్వనభంగుల రం గెసంగుజలజాకరమున్. 70

క. కనుఁగొని రాఘవుండు వలిగాడ్పున రేఁగిన తేఁటిగుంపుస
ద్దునఁ దమి నిద్దిరల్ విడిచి తోయజమండలి నంచ లార్వఁ బ
ర్వినతెలితెక్కచాలు జిగివెన్నెల లంచుఁ జలించుచక్రపం
క్తినెగులు మాన్ప భానుఁ డరుదెంచెనఁ దరి నిల్చె వేడుకన్. 71

సీతారాముల జలక్రీడాభివర్ణనము

చ. జనకజఁ జూచి యాసరసి శైవలకేశిని పద్మకోరక
స్తని బిసబాహకంబుగళ సైకతచారునితంబ మీనలో
చనయును గాన నీసకియచాడ్పున శ్రాంతి హరించె రాజహం
సనికరపక్షిచామరజచందనశైత్యమరుత్పరంపరన్. 72

సీ. కలిక జక్కవలు నీవలిగుబ్బలకు నుబ్బి పఱి తెంచెఁ బారువపట్టె నేమొ
వెలఁది తుమ్మెదలు నీవేనలి నీక్షించి యరుదెంచె గుఱి తెఱి కాయె నేమొ
చెలువ రాయంచ నీచిన్ని నెన్నడలకై మలసెఁ జిట్టటికంబు దెలిసె నేమొ
చెలి జలేభములు నీచిలికితొడల్గూర్చి చెయ్యెత్తెఁ జెలిమి గాక్షించె నేమొ

తే. పొలఁతి నీచెక్కు వాలుచూపులకు మేని
తళుకులకు నోడి నునుఁబెడిసలు నివాళి
యిచ్చెఁ దమజాతిపెద్దలం చెఱఁగి యేమొ
యువిద సిరు లున్న భాంధవ్య మొదవు ఱెంత. 73

సీ. ఈయూర్వ్య లికమీఁద నీవు వినోదింప నా మ్రేడితంబు లై యడర కున్నె
యీకల్వ లికమీఁద నీవు ద్రుంప గణింప విగళితమధువు లై నొగల కున్నె

యీాయంచ లిఁకమీాఁద నీవు పట్టఁ దలంపఁ దొలఁగి శైవలములఁ దూఱుకున్నె
యీా తేఁటు లిఁకమీాఁద నీవు రాయిడి నేయ సవిధకుంజములకు జరగకున్నె
తే. యీారథాంగంబు లిఁకమీాఁద నీవు దఱుము, నెగసి కమలవనంబుల నీఁగకున్నె
యీాయిసుకతిప్ప లిఁకమీాఁద నీవుకొలను,సొచ్చినప్పుడె పెందడి సోఁకకున్నె. 74

క. శకులములకు దుమికెడులకు, ముకులగరుత్కలన నలినములపుప్పొడి జా
నకి యిచ్చట నెఱనెఁ దటా, కకమల నీమీాఁదఁ జల్లుగందవడి యనన్. 75

చ. సకి యకలంకతోయకణసంగతపద్మపలాశమధ్యహా
ల్లకరుచు లొప్పెడిఁ గొలఁకులచ్చి నినుఁ గని చెల్మి హెచ్చుఁగా
మకరతపాత్రలో విమలమౌక్తికములొ జత గూర్చి రత్నదీ
పకలన నిచ్చునారతులభావమునఁ గనుఁగొంఁకె యిచ్చటన్. 76

మ. చెలి యబ్జంబు భవన్ముఖాకృతి రహించెఁ గానఁ జం దబ్జుఁ డై
యలరె న్నీముఖవైకరిఁ గువలయం బై తత్కళంకంబు నీ
తళుకుంగన్నులపోల్కి రేఁబగలు చెందఁ లేక విన్నందనం
బొలయంగా నపకీర్తి మించె మధుపవ్యూహాప్తిఁ గన్గొంటివే. 77

మ. అని వర్షింపఁగ నంత జానకి వయస్యల్ రత్నపున్నామ్ములఁ
మినుకుంబంగరుజిల్లు వ్రాఁతపనులఁ మేలైనవల్వల్ నడ
ల్చి నునుండందురు కావిపావడలు బాళిఁ బూని కేల్దమ్ములఁ
ఘనవక్షోరుహపాళి మాటుకొనుచుఁ గాసారముఁ జొచ్చినన్. 78

సీ. పద్మాయతాక్షులప్రపదసంపదలచేఁ గూర్మ్ములఁ కొకవింతకొమరు గలిగెఁ
బడఁతులతళుకుపెందొడలచే జలదంతికరముల కొకవింతగరిమ గలిగెఁ
దరుణీమణుల మేలితఱులచేఁ దఱుచైనతరఁగల కొకవింతయొఱపు గలిగెఁ
గిసలయాధరలపొక్కిళ్లచే వర్తులావర్తాళి కొకవింతవన్నె గలిగెఁ
తే. గొమలయూరుల నళు లొందెఁ గ్రొత్తసిరులు
సఖులగుబ్బలఁ దులకించె జక్కవకవ
నతివలముఖద్యుతుల మించె నంబుజములు
సుదతులు క్రమంబునఁ గొలంకు సొచ్చునపుడు. 79

సీ. నీవు కొండొక యీాఁదనేర్తువో నేరవో పొలఁతి లోఁతటు మించిపోకుమనుచు
నీత నేర్తు నటంచు నెఱుఁగవా నామీాఁద నోలఁ బెట్టిటువోయెదుండుమనుచు
మనయుద్ధిముద్దుగుమ్మను గొమ్మయడిమించె నెందుబోయెడినొపోనీకు మనుచు
వలదు రాకుము మించియలనాఁటినాథాటి యెలనాఁగ మఱచితివేమె యనుచుఁ
తే. జెంతఁ జేరిన నీ వేమి నేయుదాన; వాయె నీవట్టిపగ్గె లేలమ్మ యనుచు
సరససల్లాపములఁ గేలి సలిపి రంబుజాకరంబునఁ బూర్ణచంద్రాస్య లపుడు. 80

సీ. మొగములు గానరా నిగిడి కామినులీ దఁ గొలనెల్ల జంద్రమండలములయ్యెఁ
గుచములు గానరాఁ గొమ్మ లీఁద సరోవరంబెల్లఁ గమలకోరకము లయ్యెఁ
గ్రొమ్ముడుల్ గానరాఁ గొమిరె లీఁదఁగఁ దటాకంబెల్ల గాఢాంధకారమయ్యెఁ
బిరుదులు గానరా బిసరుహానన లీఁద దీర్ఘి కాంతర మెల్ల దీవులయ్యె
తే. బాహువుల్ గానరాఁబద్మపాణు లీఁద, సరసి యెల్ల మృణాళైకసదనమయ్యె
నంగములు గానరాఁ గాంచనాంగు లీఁద, సారసాకర మెల్ల బంగారమయ్యె. 81
తే. కుచగిరులు నీటితోరాయఁ గొమ్మయొకఁ తె, మునిఁగి లేచిన నెమ్మోమువురువు చెందె
శైలమథనంబునను దొల్లిపాలవెల్లి, జనన మొందినపరిపూర్ణచంద్రుఁ డెగడి. 82
మ. జవరా లొక్కఁ తె దొల్లఁ దన్ను సరసీజాతంబులఁ నొంచిన
ట్టివధూటిఁ మరలఁ బయోజములఁ దాటించంగ నంకించి యం
బువులఁ దోఁచు నిజస్తనంబు లరుణాంభోజాతకోశంబులం
చు వెసఁ బాణులు చాఁపఁ జూచి నగి రచ్చో నున్నకన్యామణుల్. 83
మ. సరసిఁ దోఁచినముద్ధరాంద్ర మొగముల్ సత్యంబుగా మించుతా
మరలంచుఁ బరువెత్తఁ బోయెడు మదోన్మత్తద్విరేఫంబు లా
సరసీజాతులవాలుఁజూపులు సరోజాతాటవిఁ వాలినఁ
బరరోలంబకదంబకంబు లనుచుఁ బైనెత్తి పోనుండునే. 84
మ. కరియూనామణు లూనుసంకుమదముల్ కాశీరముఁ దావిక
స్తురియుఁ గంధము సంగ్రహించి యరిసందోహారుణాంభోజబం
ధరహంసాదులగాసి కోరిచె సరఃపద్మాఖ్యపద్మాటి యి
ద్ధర నాత్మీయధనంబు లెంచరు విన్మాత్మద్రవ్యవాంఛాపరుల్. 85
ఉ. ఆవనజేక్షణల్ జలవిహార మొనర్చుచు దర్వ మొంది యిం
దీవరపత్రభంగము లుదీర్ణతఁ జేయఁగ లూటి యేల యిం
దీవరపత్రభంగముల నేఁ గొన నేరనె యంచుఁ దత్సర
శ్రీ విరుతిఁ వచించి యలచేఁ గొనె వారలపత్రభంగముల్. 86
వ. తత్సమయంబున. 87
ఉ. వారివిహారముల్ గని యవారితవారివిహారవాంఛ లోఁ
గూరిన సీత వేడ్క కనుకూలుఁడు గాన మెఱుంగుఁ బోలున
వ్వారిజగంధితో మొగలువైఖరిఁ గేళికి నర్హమైన యా
కారముతో ధరావరశిఖామణి గద్దియ డిగ్గె నయ్యెడన్. 88
సీ. ప్రతిలేనితనమోము పరిపూర్ణచంద్రబింబమొ యంచుఁ జక్రదంపతులు గలఁగ
ఘన మైనతనకొప్పు కాదంబినియొ యంచు రాజహంసకుటుంబరాజి బెగడఁ
గన రానితనకౌను కంఠీరవమొ యంచు జలకరేణుకరీంద్రసమితి దెవులఁ
దులకించుతనతనుద్యుతి సంపెఁగయొ యంచుఁ జంచరీకచయంబు చంచలింపఁ

తే. జగణకాంతులు సంజకెంజాయ లనుచుఁ, బద్మవనలక్ష్మి తల్లడపాటుఁ జెంద
హేళికులరాజమాళికెంగేలు వట్టి, కలికితలమిన్న కొలఁకులోపలికి డిగ్గ. 89

క. డిగ్గినయగ్గజగామిని, నగ్గలిక సరసిలోని కధిపుఁడు తివియ
బెగ్గడిలి కరయుగ్మున, బిగ్గర మెడ కౌఁగిలించి బెగడఁగ నగుచున్. 90

ఉ. జానకిఁ జూచి యొక్కకలశంబు భరించినవార లెంతలోఁ
తైనను జొచ్చి యీఁదఁగ మృగాక్షి యురోరుహకుంభయుగ్మమున్
బూనియు నీటికిక వెఱచి పోయెద నంచు రఘూద్వహుం డనం
గా నగియెక లతాంగి పతికాయమునక లతయై పెనంగుచున్. 91

చ. మొగముబిటారమున్ సుదుటిముంగురులున్ దళుకొందుచూపులున్
జిగిచనుదోయి చెమ్మగిలుచెక్కుల తేటలు ముద్దుమాటలున్
బెగడును నవ్వుఁ దత్తఱము వేడుకలున్ గలసీతచెయ్వులన్
దగిలి విభుండు లోమఱచెఁ దత్పరసిక విహరింప వచ్చటల్. 92

సీ. పతిదీర్ఘ బాహువుల్ పరికించుఁ బరికించి జలదంతిహస్తముల్ దెలియఁ జూచు
విభునికన్నుల తెల్వి వీక్షించు వీక్షించి తెలివమ్మిరేకుల తెలివిఁ జూచుఁ
జెలువునిమైచాయఁ దిలకించుఁ దిలకించి నీలోత్పలంబులనీటుఁ జూచుఁ
బ్రాణేశుగళరేఖ భావించు భావించి శంఖసౌభాగ్యంబు సారెఁ జూచు
తే. నధిపుదరహాసచంద్రిక లరయు నరసి, సరసిజమరాళఖగగరుచ్ఛాయఁ జూచు
నతనియవయవములకు జోడౌనొకాదొ, యనుతలంపునఁ గొలనిలో నవనికన్య

సీ. తొడలబం టిటు రమ్ము జడియక యని యింత యంతలోఁతున నడయాడ నేర్పుఁ
జెలు లీఁదులాడఁ జూచితె యంచుఁ జేయిచ్చి యల్లనల్లన నీఁదులాడ నేర్పు
నలయంచఁ బట్టి తెమ్మని కోర్కి రేచి నిబ్బరపుటీఁతల నీటఁ దిరుగ నేర్పుఁ
బాణిఁ బూనిన తమ్మి బల్మిఁ దాఁ గొనివైచి చనినఁ బోనీ కంటిగొనఁగ నేర్పు
తే. తొలుత నెలనాఁగఁ దనకరతోయధార, ముంచి కరవారిధారల ముంచ నేర్పు
శ్రీరఘుస్వామి యంభోవిహారనేళ, ధరణికన్యక కన్నిచందముల నేర్పు. 94

ఉ. అంచల నంచఁ బోలి కమలాటవి నిందిరఁ బోలి నాచుమ
బ్బించుల మించుఁ బోలి తెఱ యఱతెఱులో మణిపుత్త్రిఁ బోలి య
క్కాంచనగాత్రి రాఘవునికన్నుల కిం పొనరించుచుఁ జలా
భ్యంచితకేళిఁ దేలె సరసాళులు సమ్ముఖ మాశ్రయింపఁగన్ 95

తే. దశరథాత్మజుకరవారిధార ధారు,ణీకుమారికకురులపై నెఱసి చెక్కు
లొరసి కణలీలమొగమాని మెఱసెముఖసు,ధాకరునిఁ గొల్వవచ్చినతారలనఁగ.96

మ. అలివేణీమణి సీత యాత్మకరశోణాంభఃకణాసారపం
క్తులు కౌసుంభరసప్రవాహరుచి నెంతో మించెఁ గాంతల్ హళా
హళి నెంచఁ బతి మాళి నించ రఘువీరాంచత్కచశ్రీల న

జ్జలముల్ సేకొనెఁ బాకశాసనశిలాస్పర్ధిద్యుతిస్నిగ్ధతల్. 97

సీ. కొదమజక్కవగోటఁ గ్రుచ్చిన పద్మకోశముఁ బోలె కనుఁగొంఁ బె సకియ యనుచు
బర్హినిపై నెక్కి భ్రమరంబు మధుపసంబాసుచంచమునఁ గంఁ బె చాన యనుచు
జలదంతియావర్తసగణి హాస్యాగ్రంబుఁ జొనిపినతని గంఁ బె సుదతి యనుచు
నుత్పలినుద్యాభసితోర్మడోలిక నంచ నిదురించునగ గంఁ బె నెలఁత యనుచు

తే. ధ్వనులెసఁగఁబల్కుచుఁ ఖగధ్వనులువినుచు, సీతతోఁగూడిరఘునీరశేఖరుండు
బాలలు స్వపక్షమున సీతపక్షమునను, జల్లుపోరాడఁ గనుఁగొంచు సరసిఁదేలె. 98

క. తనతెగమగువలు రఘురా,మునితెగకామినుల ముంచి మించిన నగున
జ్జనకజనగవుల దీర్ఘిక, యనిమిషదీర్ఘికవిలాస మయ్యెడఁ గాంచెన్. 99

మ. తనకుఁ దవ్వగుపత్నిఁ వలచి సీతాదేవి ప్రార్థించినఁ
మనువంశాగ్రణి యన్యకాంతను స్పృశింపఁ మా కనర్హంబు గై
కొను మీవే నినుఁ దెత్తు నాడ కనుచుఁ క్రోణీజ బాహాంతరం
బునఁ బూనెఁ గమలావధూటి నెదపై ము న్నుంచుకొన్నట్టులన్. 100

ఉ. కామినికేలుఁదమ్మికవ క్రమ్రపదాబ్జయుగంబు మోము కెం
దామర నేత్రపద్మము లుదగ్ర కుచాంబుజకోరకంబులుఁ
రామనృపాలశేఖరు నురంబున మించెఁ బయోజమాలికా
శ్రీమహిమఁ గచద్యుతులు చె ల్వొసఁగెఁ మధుపాళిపోలికన్. 101

ఉ. ఓలలు వెట్టి గెల్చినపయోరుహగంధిని బూన కుండినఁ
బోల దటంచు నీతి గలభూపతి గావునఁ దానె పూనినాఁ
డే లలితాంగి మీరఘుకులేశ్వరుఁ డంచును సితనెచ్చెలుల్
గేలి యొనర్ప రాముఁడు సఖీయుతుఁ డై విహరించె నవ్వుచున్. 102

చ. కమలమరందబిందు వుపకంబునఁ బిండి యమందచంద్రికా
క్రమమున మించె నేమి యిది కాంతుఁడ యంచు ధరాజ వేఁడినఁ
రమణి సరోజలక్ష్మి మగఁతా తెలికమ్మలు నీకొసంగె వే
గమ కొను మంచు రాముఁ డవి గైకొన బోవఁగ నవ్వె బెట్టుగన్. 103

చ. చెలియలలోన న న్నగడు నేనెదవే రఘురామ యంచుఁ జెం
గలువ వధూటి భర్తయెదఁ గ్రమ్మగ వైచినఁ బోటులందఱుఁ
వలగొని తమ్మిపూవుల నవారణ ముంచిరి రాముఁ డందునఁ
దలఁకినయట్ల చేరె వసుధాసుతమాటునకుఁ సఖుల్ నగన్. 104

ఉ. తప్పు గణించి కా దొరలు దండన సేయుదు రొద్దివారి వా
తప్పున కల్గి మండి కలదాన నటంచును మారుతూపులఁ
గుప్పితి వీవు నీచెలులఁ గూడి బళా యని మోము ద్రిప్పినఁ
దప్పు సహింపు మంచు సతి నవ్వుచుఁ గౌఁగిలి యిచ్చె భర్తకున్. 105

ఉ. కోడెమిటారిగుబ్బకవ గుబ్బెత గ్రుమ్మిన మున్ను చల్లుపో
రాడినశ్రాంతి దీఱఁ బులకాంకురములో చెలువారఁ గుంజరీ
క్రీడల నుబ్బుహాస్తిపతికిఁ బ్రతి యై జలకేళిఁ దేలియుఁ
వేడుకవెల్లిఁ దేలె రఘునీరుఁడు మారుఁడు కేక వేయఁగన్. 106

వ. అప్పుడు. 107

సీ. అమృతనామము యథార్థముగను భరియించె ననిమిషాలోకాప్తి నధిగమించి
వార్ధ్యభిధానంబు వన్నె కెక్కఁగఁ బూనెఁ గరియూనలవిలాసగతు లడంచి
శ్రీరాహ్వాయము సార్థమై రహించ వహించెఁ జెలులమందస్మితశ్రీల దొరసి
వనసమాఖ్యప్రశస్తవాచకంబుగఁ దాల్చెఁ గొమ్మలచిల్కపల్కులఁ జెలంగి

తే. కమలభావంబు నిక్కంబుగా ధరించె, లికుచకుచలకచాళిమేచకరుచి గొని
శర మనెడిపేరు నిజమంద బెరసిమెఱసె, సఖులతనువుల నొరసి తత్సరసిజలము. 108

చ అడరెడివేడ్క నొండొరుల నంటినయప్పుడు కౌఁగిలించిన
ప్పుడు జనియించు సాత్త్వికపుఁబొల్పు తనూపులకాంకురంబులుఁ
గడల మెలంగుబోటులకుఁ గానఁగ నియ్యక నోలలాడి యె
క్కుడుతమి భూమికన్యయు రఘుప్రభుఁడుఁ దనివొంది రయ్యెడన్. 109

చ. అవనిజచూపులుఁ రవికులాగ్రణి మై జిగినల్లకల్వలుఁ
గువలయనేత్రనవ్వులు రఘుప్రభుచూపులుఁ దెల్లగల్వ లె
క్కువ యయి నిండె నీట మును గోసినపువ్వులకంటె రెట్టిగా
నవురవధూవరుల్ సరసి కర్పణ సేసి రనఁ జెలంగుచున్. 110

చ. సకులు పయోదముఁ గడచుచంచలలో యన వెల్వడంగ మ
ద్వికచపయోజహల్లకతతిఁ గొని కేళి యొనర్చి నీళ్లలో
మకరులఁ జేర్చి పోయెదరు మానిను లంచు సరోవరేందిరా
ముకురముఖీలలామ వెస మ్రోసె సహోర్మిఖగస్వనంబునన్. 111

వ. ఇవ్విధంబున. 112

క. చెలువలు ముందుగ వెల్వడి, చలువలు చెలు వలరఁ గట్టి సకలాభరణం
బులు వరుసఁ దొడిగి విరులిడి, బలువుగఁ గ్రొమ్ముడులు పూని బాగొందునెడన్.

సీ. స్తనగుళుచ్ఛంబుల స్వస్తికాకృతిహస్తకమ్రపల్లవములు గప్పికొనఁగ
వర్షకాంబుదలీల వహియించుకచపాళి తటతరుస్థితకేకిపటలిఁ బిలువ
వాఁగుతేటులు రాఁగ డాఁగెనా నంసాగ్రభాగంబున నతాస్యపద్మ మొదుఁగఁ
దడిసిజిలుఁగుతోఁ దళుకుతళ్కును మేనిమించు లక్కొలనెల్ల ముంచుకొనఁగఁ

తే. గొనుగడగడవడఁకవ్రేకపుఁబిఱుందు, భారమున నెన్నడలు తొట్రుపడఁ దటాక
మవనికన్యక వెలువడి యధిపుఁ గూడి, దరిని నిల్చిన సకియ లందఱును జేరి. 114

క. కొందఱు రఘుకులభర్తకుఁ, గొందఱు మిథిలాధినాథుకూఁతున కత్యా

నందకరంబుగఁ గైసేయం దగి రిర్వ్వురుఁ జతుర్విధాలంకృతులన్. 115

వ. అప్పుడు. 116

చ. తొలకరిమించుకెందొగలతోఁ గలతోయజతారహారకాం
తులఁ దగునవ్వుచ్రొన్ననలతో నలతోరపుగుబ్బచన్నులఁ
దొలఁకెడికౌనుచంచలతఁతో లతతోఁ దగు మేనితావికిఁ
దుల యగుకొప్పుగేదఁగులతోఁ గులతోయదవేణి మించినన్. 117

సీ. ఒప్పులొలెక్కొడితళుక్కఁగొప్పులోఁ దులకించుకమ్మగేదగిఱేకు లెమ్మె గులెక్క
వలిపపై ఠాణిపావడమీఁద దగునిండుజిగిబురుసాచీర సొగసు మీఱఁ
బొసఁగుచంద్రపుబిళ్ల లొట్టుపైఁ గనుపట్టుతళుకుఁగస్తురిరేఖ సొలపు దెలిపె
అవికఁ బూన్చినలీల సవరొందు తెలిగంద మలఁదినచందంబు నందమయ్యె

తే. రత్న ఠాటంకములు బవిరలును బావి, లీలు ముత్యాలసరములు కీలుకడెము
లాదియగుసొమ్ము లంగంబు లాని యలరె, నని విభుఁడుసీతసింగారమభినుతించె.

సీతారాము లుద్యానవనంబునందలి మేడపై విహరించుట

సీ. మొకమున వ్రాలుజానకివాలుఁజూపులు కస్తూరినామంబు గడలుకొనఁగఁ
బయికొన్నసీతనెమ్మెయిడాలు కటిబద్ధకనకాంశుకశ్రీలఁ గౌఁగిలింపఁ
దులకించుకులకాంతతళుకుఁ జెక్కులకాంతులురముగందపుఁబూఁతనొరసికొనఁగఁ
గెలన మించుథరాజకెంపుఱాబొగడలజిగి చెవిజవ్వాదిచెల్మి కలరఁ

తే. గదిసి నిలుచున్నసౌమిత్రివదినెగారి, జిలుఁగునవ్వులుమగఱాలచిలుకతాళి
ననఁగిపెనఁగఁద్రిలోకమోహనవిలాస, ధాముఁడై మించెసీతాభిరాముఁడపుడు.

చ. ఓఅపు వహించి జానకియు నున్న చెలుల్ గణికాశిరోమణుల్
పరిసరభూమిఁ గొల్వ నరపాలకుఁ డాసరసీతటంబునఁ
గితికొనుగుజ్జుమామిడులక్రేవ జగాకురువిందతీఁగచ
ప్పరములనీడఁ జంద్రమణిబద్ధవితర్ది వసించి యున్నెడన్. 120

తే. అంబ కౌసల్యవనుపమహానసంబు, జనులుమానసమలరింపఁజాలుభక్ష్య [యును
భోజ్యచోష్యాదికములుగవాజ్యదధులు, మెచ్చఁగుమాంసశాకముల్ దెచ్చుట

సీ. వగవగకూరలు వరుగు లప్పడములు నొలుపుఁబప్పును మించుటోగిరములు
సదోష్మృతంబులుఁ జక్కెర లుక్కెఅల్ పచ్చళ్లు గిచ్చళ్లు పాయసములుఁ
గలవంటకము లిడ్డెనలు వడ లప్పము లతిరసమ్ములు తేనియలు ఫలములు
గారెలు బూరెలు ఛాఁపలు మోరులుఁ గమ్మనిమాంసముల్ ఘుమ్ము మనుచు

తే. వలచుపానీయములు చెలుల్ వరుసఁ బసిఁడి, పాత్రలధరించి వడ్డింపఁ బాత్రులైన
సహచరుల బంతి నిడికొని జానకీల, తాంగితోఁగూడి రఘువీరుఁ డారగించె. 122

క. మధురసగుంభనములు గల, మధురపదార్థములచవుల మరగి రసన త

స్థూరిమ సారెకుఁ బొగడ గ, నధిపతి మఖలీల నలరె నళినముఁవేళన్. 123

క. పౌలోమిఁ గూడి యమృతము, గ్రోలెడిసురరాజుఁ బోలి శ్రీనీసుతతోఁ
గ్రోలె సుధారసధారలఁ, బోలినమాహ్వీకరసము భూవిభుఁ డెలమిన్. 124

ము. అవనీకన్యకఁ గూడి యిట్లు చతురాహారంబులన్ దృప్తుఁడై
యవనీశాగ్రణి కామినీకరమణివ్యాసంగభృంగారుకాం
బువులన్ ధాతకరాననారుణపదాబ్జుం డైనచో భూమిపు
త్రి వెసన్ బావడ యిచ్చి పైఁటఁ దడి యొత్తెన్ భర్తపాదాబ్జముల్ 125

ఉ. అట్టియెడన్ నృపాలుఁడు వనాంతరకేళినగాగ్రసీమఁ జూ
పట్టెడుకెంపుటుప్పరిగ బాళి గనుంగొని చందుచట్టులన్
గట్టినమెట్టు లింతిపదకంజరుచిన్ విడికెంపుగుంపులన్
గట్టినమెట్టు లై వెలయఁ గామినికేల్గొని యెక్కి యొక్కెడన్. 126

సీ. నిలువుటద్దములతోఁ దళతళల్ వెలిగ్రమ్ము ముత్యాలజాలొత్తముల నెసంగు
బలుగోడలఁ బొసంగునులిపచ్చపగడంపుబారుదూలంబులవార మూను
పులదిండిజాకంబములడాలుగరిమంబు లనుమెఱుంగులరంగు లునుచుపసిఁడి
ప్రతిమలరూప మేర్పడఁ దోఁచుశశికాంత జగతిపేరిటిగాగఱుమదరికిఁ
తే. బచ్చిక బెడంగు లిసుమేటిపచ్చజాల, చిక్కిలిన్నెలముంగిళ్లఁ జెలఁగుచలువ
చప్పరమ్ము క్రేవ జలయంత్రజలకణంబు, లొలయవింతలుదిలకించి యుత్సహించి.

చ. విరితోగచందువా తెగలవేడుక యూనడియంగణంబులోఁ
బరచినరత్నకంబళిని బాగుగ సూరెపుటంపుగద్దియన్
వఱలుమెఱుంగుబంగరపువన్నెజగాబురుసాతివాసిపై
ధరణిజతో వసించెఁ బతి తళ్కుతలాడలఁ జేతు లూచుచున్. 128

వ. అప్పుడు. 129

సీ. నీలవేణి యొకర్తు నిలువుటద్దముఁ జూపెఁ గమలాస్యయొకతెబాగాలొసంగెఁ
గరియాన యొక్కతె కాళంజి ధరియించెఁ గీరవాణి యొకర్తు గిండి బూనెఁ
గలువకంటియొకర్తుచలువపావడవై చె సొగసులాఁడి యొకర్తు సురటి విసరెఁ
గలకంఠి యొక్కతె గైవార మొనరించె జవరా లొకర్తు హేచ్చరిక దెలిపె
తే. నతివ యొక్కతె బిరుదుపద్యములుచదివె, భామినియొకర్తు వడిబరాబరులొనర్చె
సీతవామాంకమునసుంచి చెలువుమించి, రవికులస్వామి కొలు వున్నయవసరమున.

సీ. జంటము త్తెపు గుట్టుజంటరైకల నంటి బిగిగుబ్బచన్నులు పిక్కటిల్ల
మగరాలచికిలికమ్మలడాలు నిద్దంపుఁజెక్కుటద్దములతోఁ జెలిమి చేయ
ముకుళత్కరాంభోజములు నిటాలము లాని కుంతలాలికులంబు కూడికొనఁగ
దరహాసరుచిగాంగఱురి గీలుకొన వాలు గలలీల బెళ్కువాల్ గన్ను లలరఁ

తే. గొదమప్రాయంపువెలయాండ్రగుంపు రామ
చంద్రునకుఁ గొల్వు మ్రొక్కులు సంఘటించి
యఖిలవిద్యాధికులతోడ నధివసించి
రధిపుననుమతి నవ్యాస్థలాంతరముల. 131

క. మృదుపాకంబు రసస్థితి, పదగుంభన గలస్వక్ష్మప్తపద్యశోతంబుల్
చదివి యుపన్యోకించిరి, మొదలఁ గవుల్ భానువంశముఖ్యునిగుణముల్. 132

మ. అధికాహ్లోదకర ప్రభాకలితరాకాబ్జోదయోద్యత్సుధాం
బుధిజంఘాలతరంగఘుంఘుమరవోద్భూతధ్వనిక్ వందిమా
గధు లత్యుద్భటఘోషవర్ణబిరుదాంకశ్లాఘ్యపద్యావళుల్
బుధు లౌరా యని మెచ్చుఁగాఁ జదివి రాభూమీశ్వరాగ్రంబునన్. 133

చ. గవిసెన దీసి హొన్ను జిగికాయలు చన్నులఁ దాఁకఁ దంత్రి లో
క్కవరస దీటి మెట్టు లొడికంబుగ నొత్త స్వరంబు లన్నియుక్
సఫుస వహింపఁ దాళలయసంగతి గీతములుక్ బ్రబంధముల్
ప్రవణత నొక్కలేమ నరపాలునకుక్ వినిపించె వీణియన్. 134

చ. స్వరము లయారె మేలు శ్రుతి చాగురె మూర్ఛన కంపితంబు బా
పురె బళిరయ్య డాల్ మెఱసెఁ బో నెరమీటుకులంబు తాయి య
ద్దిర స్ఫురితంబు లమ్మ యని తేనియ లొల్కెడిజిల్లుపాటతోఁ
దరుణి విపంచి మీఁటె వసుధాపతి మెచ్చుకొనన్ రసజ్ఞతన్. 135

ఉ. తంబుర మీఁటె వేఱొకతె తానము లెంతయు విస్తరించి రా
గం బనురక్తి రాలు గరఁగన్ బలుమోటులు పల్లవింప న
య్యంబుజనీమనోహరకులాగ్రణిమీఁదిపదంబు పాడినన్
స్రోంబులకల్ జనించె సభకున్ దలవాంచిరి వైణికాగ్రణుల్. 136

చ. దడముగ మర్దళధ్వనులుఁ దాళరవంబులుఁ బిక్కటిల్ల న
య్యెడఁ దెలిముత్తియంపుఁదెర యొత్త శరజ్జలదాళి పాసినన్
బడుబలుమించులో గవిసెనల్ దొలఁగించిన మించుమంచిపు
త్తడిజిగిబొమ్మలో యనఁగఁ దా రొగి వెల్వడి రంబుజాననల్. 137

ఉ. మంజుతరాంగభూషణసమంచితకాంతులు రచ్చనేల మిం
చం జనుకట్టు లోబిగువు జక్కవగుబ్బలయుబ్బుఁ దెల్పఁ బ
త్కంజయుగంబు లుర్వి సమతన్ దులకించి విలాస మొచఁ బు
ష్పాంజలు లిచ్చి యాడిరి మృగాయతనేత్రలు పెక్కుభంగులన్. 138

సీ. అభినయంబులు కోపు లరుదైనతీరుపుల్ వెలయఁగా బదచాలివిధ మొకర్తు
లాగుమై సిరియుఁ బల్లటియు కత్రియు బెళ్కు విలసిల్లుజక్కిణివిధ మొకర్తు
బురకఁడు చంకి బంగరుబుట్టి తగుజాతి వినికిఁగా గొరవంజివిధ మొకర్తు

తీవిఁ దాళము లుగ్గడింపుచోఁ దీరుచో వింతఁగా బేరణివిధ మొక ర్తు

తే. నలరి వినిపింపఁ బతి మెచ్చ నంత నేడ్వ్వా
రిరువు రెనమండ్రుఁ బదియాఱుఁగురును ముప్ప
దిద్ద అఱువదినలువురు హెచ్చుగాఁగ
బంతు లై వంతు లూని యయ్యింతులెల్ల. 139

సీ. అన్యోన్యహస్తదండావృత్తు లెసఁగ నొండొరులసామ్ముఖ్యంబు లొంది యొయ్యి
యావలావల వచ్చి యితరేతరము దొ ల్త నిలిచిన నెలవుల నిలిచి నిలిచి
కంకణమంజీరకాంచికల్ మ్రోయ సవ్యాపసవ్యస్ఫూర్తి చూపి చూపి
తాళవాద్యరవానుకూలంబుగా మందద్రుతమృదుగతులను దిరిగి తిరిగి

తే. యనుపమరసోదయంబున నభినవాతి,చిత్రనర్తనభంగులఁ జెలఁగి చెలఁగి
విడివడినమన్మథోన్మదద్విరదము లన, సఖులు హల్లీసకము సల్ప సంతసిల్లి. 140

తే. వారివారికళాగౌరవంబు లెల్ల, ధరణిజకుఁ దెల్పుచును దారతమ్య మెఱిఁగి
వలయుమణిభూషణాదులు వారి కొసఁగి, కొలువు సాలించి రఘువీరకుంజరుండు

తే. ఇతనియిరుపార్శ్వముల నింక నిరువుకొనెడి
యమితకరదీపికాద్యుతుల్ తిమిర మడఁప
నేల తా నన్నపోలిక హేళి గ్రుంకఁ
జరమసంధ్యాక్రియలు దీర్చి జనవిభుండు. 142

సీ. కుంభస్థలోజ్జృంభికుంకుమారుణదీప్తి చరమసంధ్యారాగసామ్య మూన
నింగితో నొఱయునుత్తుంగాంగకముడాలు బలుచీఁకటులజోకఁ బరిఢవిల్ల
భూరిపుష్కరసముద్భూతశీకరపాళి తారాగణశ్రీలఁ జేరఁ బిల్వ
దంతద్వ్యాత్యంతధవళకాంతిసమృద్ధి వికచకైరవిణితో విఱ్ఱ్యమంద

తే. సమయసముచితమహితచిహ్నములఁ బూనిఁ
యమరుళత్రుంజయము తోడ ననుజమంత్రి
బంధుసామంతు లుపవనప్రాంతమునకు
వచ్చుట యెఱింగి స్త్రీయుక్తి వనము వెడలి. 143

సీతారాము లుద్యానవనంబుననుండి యయోధ్యఁ బ్రవేశించుట

సీ. నలువంకలను నిండి నవనభోమణికాంతి నెడలేక దివ్వటు లెసక మెసఁగ
బటహగోముఖశంఖపణవాదిబహువాద్యరవములు రోదోంతరముల నెఱయ
సకియలు గొల్వఁ బచ్చలపల్లకీ నెక్కి పంటతొయ్యలిపట్టి వెంట రాఁగ
నెలవంకవలె వంక నొలసి వింజామరల్ వేవేలగొడుగులు వేడ్క నెఱప

తే. భద్రకరి నెక్కి శ్రీరామభద్రమూర్తి
కోటిచంద్రులకళ లెల్ల గొల్లలాడి

తమ్ము లార్యులు భటులు బాంధవులు హితులుఁ
జేరి కొలువంగఁ బురి బ్రవేశించె నపుడు. 144

చ. పలుమఱుఁ జూచుచుండియును భానుకులేంద్రునిరూపసంపదల్
తెలియఁగఁ జూచుచోఁ దనివి దీఱక పౌరవధూటు లిండ్లలోఁ
గలపను లన్నియుఁ విడిచి కాంచనసౌధము లెక్కి తళ్కుఁజె
క్కులఁ జిఱుచెమ్మటల్ తొఱఁగఁ గోరిక మీఱఁగఁ జూచి రవ్విభున్. 145

ఉ. కోమలి యోర్తు మారువిరిగోలల నేలెడువాలుఁజూపుల
రాముని జూడఁగాఁ బరిసరంబున నున్నలతాంగి యయ్యయో
యేమె వధూటి నీవు నెన రించుక యెంచవు వాఁడిచూపుల
కోమలదేహుఁ డైనరఘుకుంజరుఁ జూతురఁటే యనుఁ రహిన్. 146

తే. రాజసము మీఱఁ జనుదెంచి రాముఁజూచి
సాత్వికము నీవు పూనినచంద మేమి
తామసము సేయ కిది దెల్పు భామ యనుచుఁ
బ్రౌఢసఖి యోర్తు దనచెలిఁ బరిహసించె. 147

ఉ. జాఱిన పువ్వుదండ జడఁ జక్కఁగఁ జుట్టుక కొంత పాణిపం
కేరుహసీమఁ బూసుకొని శ్రీరఘురాముని జూచె ముత్తెపుఁ
సోరణగండ్ల నోర్తు నిసుఁ జూచిన నన్ను మరుండు నొంచెఁ ద
త్కారసుమాంబకంబు లివిగో నని చూపఁగఁ దెచ్చెనో యనన్. 148

చ. ఒకరమణీశిరోమణి కుచోపరిసీమ వెలుంగుకెంపుటా
చికిలిమెఱుంగుతాళి రఘుశేఖరరూపము గానుపింప ను
త్సుకమతి సారె గుబ్బచనుదోయినిఁ జేర్చుచు నుండి యొద్దిబా
లికనునుచెక్కులఁ బ్రతిఫలించినరాముని జూచె జంకెనన్. 149

చ. చెలువ యొకర్తు బోటి తనసిబ్బెపుగుబ్బలఁ బత్త్రభంగముల్
వలనుగ వ్రాయుచుండి యిదె వచ్చె రఘూద్వహుఁ డన్న భ్రాంతిమై
బలుమఱు రామనామము లె బంతులుగా లిఖియింప నగ్గతిఁ
వెలువడెఁ బేరు నీది యని వీథిని భర్తకుఁ దెల్పెనో యనన్. 150

తే. అతివ యొక్కఁ తె యత్తుంగహర్మ్యశ్రీ మెక్కి, రామచంద్రునిశృంగారరససుధాప్ర
వాహ మీఁదుపరంపరవలనఁ గ్రోలి, తెప్పలార్పక యచ్చరయొప్పు దాల్చె. 151

ఉ. అందఱు లీలఁ జూడ నొకయంగన తానును వచ్చి రాజసం
బ్రందనునంద మంతయు నెగాదిగఁ గన్గొని చొక్కి యట్టియా
నందమె యింద ఱొండెదరు నావలెనే యని యీసుఁ జెందె భూ
నందన కెట్టు లుండు నిఁక నాథుని నందఱుఁ జూచి చొక్కినన్. 152

వ. ఇవ్విధంబున. 153

సీ. రాకాసుధాకరశ్రీకి గీమగుమోము కళ లుట్టిపడ సారెఁ గాంచి కాంచి

యాజానులంబిబాహార్గళంబులు ప్రేమ నిగిడి తీఁగలు సాఁగఁ బొగడి పొగడి
కర్ణాంతదీర్ఘదృక్కంజాతయుగలౌల్య మిచ్చు నిచ్చలు హెచ్చు మెచ్చి మెచ్చి
బలుతల్పు నగునురస్థ్సలముపై విజీవియా తమినిల్పి యే మేమొ తలఁచి తలఁచి

తే. మెఱుఁగునీలంపుఁజామన మేనిచాయఁ,గనివిమోహతమంబులో మునిఁగి మునిఁగి
కొమలులాజాక్షతోత్పల్లకుసుమరాజి, నేస లొలుకంగ మొగసాల చేరి విభుఁడు. 154

క. వేదండము డిగ భరతుఁడు, కైదండ యొసంగెఁ బాదకమలంబులకున్
బాదుకలు దొడిగె లక్ష్మణుఁ, డాదట జలజాక్షు లిచ్చి రారతులు దగన్. 155

శా. శత్రుఘ్నుం డతిభక్తిఁ బాదస్థ మొసఁగెఁ సౌమిత్రి పార్శ్వంబునన్
ఛత్రగ్రాహకుఁడై వసింప జగతీజామాత సంప్రీతుఁ డై
మిత్రామాత్యసుహృద్భటాదికుల నెమ్మి వీళ్లకున్ బుచ్చి భూ
పుత్రీరత్నవిచిత్రసౌధమునకున్ బోయెఁ సహాప్తంబుగన్. 156

తే. పోయి యట వింత యానొకభూరిచంద్ర
కాంతగృహమున సోదర్యగణము నర్మ
సఖులుఁ గొలువంగ నొకజాము సరసగోష్ఠి
నెలమి వసియించి మఱి వారి నిండ్ల కనిచి. 157

వ. అయ్యుదాత్తగుణోత్తరుండు జానకీమత్తహంసగమనారిరంసాపరాయత్తచిత్తం
బునఁ దత్కాలోచితకృత్యంబులు నిర్వర్తించి కిలికించితవతీసమంచితకరాబ్జకార
జ్యల్లామజ్జకవ్యజనోజ్జాతశీతలవాతలహరీనివారితఘర్మవారి యై యవారితకస్తూరి
కాసారకర్పూరశకలసముదయోదయభాస్కరప్రముఖప్రశస్తవస్తువులక్ గ్రమ్ము
కొని ఘుమ్మనుతమలంపుఁగమ్మతావుల కనుంగు లగునంగరాగవాసనల డాసిన
కైశికప్రసవమాలికాపరిమళంబులకునిండుకొనుగండుతేఁటులదీటులనీటుగను మేటి
నీలంపుఁతాలనిగనిగల నెగడుచికిలిలోపలిక్రేవలవ్రేలుజాళువాపంజరంబులచిలుక
పలుకులకు మాఱు పలుకుగోరువంకలవంకఁ జెలరేఁగి కవకవలు గొనుగుచుఁ
గెరలుబకదారులయారజంపుఁటెలుంగుల నెఱుంగనీక మఱుఁగుచేయు మెఱుంగు
కెంపుఁతాసోరణగంటిచిఱుతతెమ్మెరసోఁకునన్ దనంత మొరయువిపంచికలతాన
ప్రపంచంబునన్ బ్రాణంబులు వచ్చెనో యన మెచ్చుసుప్పాణిముత్తియంపుఁ
గ్రచ్చుటోవరులఁ గ్రచ్చుకొని మచ్చికంటులు కీలెఱింగి జంత్రంబులు గదలిం
చినన్ దనకు వీచోపులు వీచుకుందనంపుగీలుబొమ్మలయొమ్మెలకిమ్మగుచుఁ జూడఁ
జూడ వేడుక యగుచు నెగడుపైఁడిమేడ యెక్కి యక్కడ. 158

సీ. రతిఁ జొక్కి కేళినీరమణిగుబ్బలమీఁద వ్రాలినవలరాచవానిసొగసు
కినిసి కీల్జడను గొట్టినరోహిణికి మ్రొక్కి మమతఁ జూపెడిచందమామవలపు
పౌరుషంబున మించి పౌలోమి నెద నుంచి యలరెడువేల్పురాయనివిలాస
మధరంబు గ్రోలని మ్మని రంభచుబుకంబుఁ బట్టి వేడుధనేంద్రుపట్టిహొయలు

తే. కలయ వ్రాసినకళుకుగోడలమెఱుంగు
మేలుముత్యంపుఁదలుపులుఁ బూలచందు
వాతెగలు ధూపధూమంబువలపు లుదిరి
గిండ్లు మొదలుగఁ గలకేళిగృహమునందు. 159

సీ. కడవన్నె బొమ్మచెక్కడపుఁజొక్కపుఁ గోళ్లు పగడంపునికరంపుఁబట్టియలును
సరి లేనిమంచిగుజ్జరి నేతపట్టయుఁ బఱిపై నరాయంచగఱులపఱుపు
వరవిరివిరవాదివిరులఁ బూన్చినపాన్పుపైఁ బఱిచినపలిపంపువలువ
కొమరొందునేకరంగుమెఱుంగుతలగడల్ బలితంపుబురుకకాల్పట్టెబటువు

తే. లమరుమగఱాలపనిచప్పరము మెఱుంగు
చాయబురుసా తెరయు రహించంగ మించు
పట్టెమంచంబుపై రామభద్రుఁ డున్న
యవసరంబున జనకకన్యలలామ. 160

చ. తిలకపురంగుతో నలకదీప్తులు నెన్నుదుర నటింపఁగాఁ
గలపపుఁదావి నల్దడల గమ్మనఁగ సరిగంచు చెల్వకు
చ్చెల లపరంజిమెట్టియలు జీరఁగ నందెలు మ్రోయ సోయగం
బొలుకఁగ వచ్చె నత్తఱి రఘూత్తముచిత్తము తత్తఱింపఁగన్. 161

క. వచ్చి కపురంపుబాగా, లిచ్చి పిదప మడుపు లొసఁగి యిం పగుసేవల్
మచ్చిక నొనర్పఁ జెలువుం, డచ్చెలువఁ గలసి మెలసి యానందించెన్. 162

వ. మఱియును. 163

సీ. బంధచాతుర్యసంబంధముల్ పణముగా ద్యూతకేళిప్రౌఢి దొరసి దొరసి
కలరవాదులకల్మి కనుటకు ఫలముగాఁ గడ లేనివేడ్కలఁ గలిసి కలిసి
యలరుపుక్కిటవిడియంబు లుంకువలుగా నధరామృతరసంబు లాని యాని
పరిరంభచుంబనస్ఫురణ లేకములుగా సొలపుతోఁ గళ లంటి చొక్కి చొక్కి

తే. సొగపుఁ జూపుల నొండొరుఁ జూచి చూచి
మెలపు లొలయంగఁ జతురిమల్ మెచ్చి మెచ్చి
పులక లెసఁగంగ మణిత మింపున విని విని
సతియుఁ బతియుఁ జెలంగిరి స్వైరగతుల. 164

చ. వలపులరాజువేడబమొ వారలయద్భుతమోహభారమో
తెలియదు నిచ్చలుఁ దనివి దీఱనిముచ్చట లోసరింత లే
కలరెడికొఁగిలింత లెడ లన్నది విన్నది లేనికూర్మిలుఁ
గలఁకలు గానికూటములుఁ గల్గి రమించిరి మించి రివ్వురున్. 165

సీ. మరునిసమ్మోహనమంత్రాక్షరము లొండొరుల నొండొరులుపల్కుపల్కులెల్ల
నించువిల్తుఁడు ప్రయోగించు వాల్తూపులు సొలసియొండొరుఁజూచుచూపులెల్ల

నతనుకళారహస్యంబులయిక్కలు సొగసి యొండొరు లంటుచోటు లెల్ల
రతిమనోహరమనోరమఖేలనము లొండొరులు మేకొని తలంచుతలఁపు లెల్ల
తే. వారిచొక్కలు రొక్కలు వారివగలు, వారివన్నెలు చిన్నెలు వారిసటలు
వారిహరువులు మురువులు వారికళలు, వారివలపులు సొలపులువశమె పొడగ.
వ. మఱియును. 167

సీ. నెరసిననుదుటిముంగురులు చక్కఁగదువ్వి ప్రియముతోఁ గిలకొప్పుఁ బెట్టునేర్పు
పన్నీట నెమ్మోముప్రక్షాళన మొనర్చి తీరుగాఁ దిలకంబు దిద్దుసొగసు
చిఱుచెమ్మటలు గ్రమ్మ మెఱుఁగు లేఁజెక్కులవలనుగా మకరికల్ వ్రాయుహాయలు
సరులు చిక్కులు దీర్చి జవ్వాజి కస్తూరి కులుకుగుబ్బలఁ బూయుకోడెతనము
తే. హెచ్చిమగఁటిమిఁ జూపుచో నొచ్చెనేమొ
యెత్తుదునె యంచు నంఘ్రిఁ గే లుంచు నెనరు
వెలఁది కొమ్మని పుక్కిట వీడె మిచ్చు
బాళి జవరాలిఁ గరఁగింప భర్త యలరె. 168

సీ. గళరవంబులు నేర్చి కలరవంబులు వల్క సిగ్గుతో వెడమోముఁ జేర్చుహాయలు
చరణలాక్షాముఖాంబుజమునఁగన్గొని నవ్వుచును మించుటద్దంబుఁజూపుసొగసు
కొసరుమాటలను బైకొన్న చిన్నెగణింపఁ గినుకతో నుదిరి జంకించువగలు
దొడనుంచి యంఘ్రి లొత్తుచుఁ జన్నుదోయిఁ గన్నుల జేర్చుకొని బాళి నలరు
తే. తమకమున మించి యే మేమి తప్పు లాచ [మమత
రించితినొ యన్నియును క్షమించు మనుచు
వినయమునఁ జంద్రముఖి మ్రొక్కి వేఁడుభక్తి
నృపతిచిత్తంబు గరఁగించె నిమిషమునను. 169

చ. చతురత వింతబంధముల సారెకుఁ గల్పన సేయుచుఁ బునా
రతులఁ బెనంగుచుఁ రతులరాయిడి సోలి నఖచ్ఛిదారద
క్షతములఁ గ్రమ్మఱి మెలపు గాంచుచుఁ గంతుఁడు పూనుసూత్రపుం
బ్రతిమలపోలిక దనర రాత్రి క్షణం బయి తోఁచె వారికిన్. 170

క. ఈలీల రేలు భూమిజ, నేలుచుఁ బగ లెల్ల భూమి నేలుచు ధర్మ
శ్రీలోలుం డై యేక, స్త్రీలోలుం డనఁగఁ బతి ప్రసిద్ధి వహించెన్. 171

వ. మఱియును. 172

సీ. ఘనలతాసుమధూళిఁ గదియు తేఁటులకేళిఁ దనరు కేళాకూళిదరులయందు
శారికాపికకీరసల్లాపములు మీఱు వల నొప్పుశృంగారవనములందుఁ
దెఱగంటిచెలిమంది నెఱిచిత్తరులఁ జెంది రహిఁజెందు మణిమందిరములయందు
దపనీయరుచి బాలతపనాంశువుల నేలఁ జాలులీలాశైలసమితియందు
తే. నందమగుచందుఱాతిన్నెలందుఁ జంద్ర
శాలలందును దూఁగుటుయ్యాలలందు

మహితనయహిత యగుమహీదుహితఁ గూడి
యహరహంబును విహరించె మిహిరకులుఁడు. 173

క. శ్వశ్రూజనగురుభూసుర, శుశ్రూషాస్నిగ్ధగతుల శుద్ధవ్రతబ
ద్ధశ్రద్ధల బరిజనవృ,ద్ధశ్రితరక్షణల సీత దగెఁ బతి యలరన్. 174

సీ. స్నానసంధ్యాహోమదానాదికృత్యంబు లర్హా కాలములందె యాచరించి
యంబరాభరణమాల్యానులేపనముల సమయోచితస్ఫూర్తి సంగ్రహించి
భోజనపానతాంబూలాదికములు దేహానుగుణమ్ముగా నవధరించి
వ్యసనంబులందుఁ గేవలశక్తిఁ జెందక నవియును దగురీతి ననుసరించి
తే. జాతిచేష్టాగుణేంగితరీతు లెఱిఁగి
సీత నేలుచుఁ బ్రజల రక్షించుచును స
హోదరులఁ బ్రోచుచును దల్లు లుత్సహింప
వసుధఁ బాలించె రఘువంశవల్లభుండు. 175

క. పదివేలకోట్లయేఁడులు, వదలక ధర రాముఁ డేలవలె నని ప్రజ లె
ల్లఁ దలంప సీతఁ గూడుక, పదివేలేఁడులు సుఖించె బహుసౌఖ్యములన్. 176

చ. జనపతి యిట్లు సీతయెలజవ్వన మంతయుఁ గొల్లలాడుచుఁ
దినములు గొన్ని దాఁటఁగ రతిప్రియుఁ డస్త్రము తూణి మాటఁగా
ననితరగర్భచిహ్న మచలాత్మజ దాలిచె రాజమౌళితో
ననిశముఁ గూడి తొల్లి యచలాత్మజ గర్భముఁ బూనుకైవడిన్. 177

సీతాదేవి గర్భంబుఁ దాల్చుట

సీ. కమ్మలమగఱాలకాంతి గ్రమ్మెనొ నాఁగఁ దళుకులేఁజెక్కులఁ దెలుపు మించెఁ
బూసినకస్తూరిపొలుపు మించెనొ నాఁగఁ గలికిచూచుకముల నలుపు మించె
రతికాంతకృశ మాతెఱుంగు దెల్పెనొ నాఁగ నలినీలవేణిదేహము కృశించె
వ్రేలునీలపుతాళిడాలు ముంచెనొ నాఁగఁ గరియూననూఁగారు గారుఁబొనియె
తే. బడలిక జనించె నూర్పుసందడి రహించె
నడుము గనిపించె మిగుల నెన్నడలు గాంచెఁ
జడిమ ప్రాపించెఁ జిట్టుములో సంభవించె
దౌహృదము జానకీదేవి దాల్చినపుడు. 178

తే. ఇటుల గర్భిణి యైనపూర్ణేందుబింబ
ముఖ యొకానొకనాఁ డాత్మసఖులు వింత
వగలఁ గైసేయ నప్సరోవనితఁ బోలి
పోచ్చి రహిఁ గాంతు చెంతకు వచ్చుటయును. 179

శా. ఆలోకించి దరస్మితం బెనయ రామాధీశుఁ డుప్పొంగి య

చూచ్చాలాల్క దొడమీఁద నుంచుకొని మించుం జెక్కు లేఁ జెమ్మటల్
బాల్క బల్మ అు గోట మీటుచుఁ గుచోపర్యల్లసత్తారహా
రాళుల్ చిక్కులు దీర్చుచుఁ బలికెఁ గాంక్షాకర్ణనా కాంక్షి యై. 180

మ. దరహాసద్యుతు లెప్పుడుఁ దొరయుటఁ దత్కాంతు లింపొందెనో
వరవీటీగతచంద్రఖండరుచిపై వ్యాపించెనో చంద్రకాం
తరమఁ గెల్చినకీర్తి నిల్చెనొ యనఁ దళ్కొందె నీచెక్కులఁ
దరుణీ పాండిమ తారహారముకురోదార ప్రభల్ మీఱఁగన్. 181

మ. స్తనశృంగారరసంబు చూచుకసముద్యన్నీలిమఁ గానిపిం
చి నవీనం బగుపూఁత కస్తురిరుచిఁ జెల్వొంది పై నిండి జా
తీనతద్ధారయొ నాఁగఁ దార్కొని మిటారించెఁ భవద్రోమరా
జి నిరూఢాంగకదీప్తిఁ దోఁచుజడ యీ సిద్ధం బనఁ జూపరుల్. 182

క. గడుసువలిగబ్బిగుబ్బల, బెడిదపుబారమున జడిసి వేదతనముతో
వడఁకెడినీనడుమున కి,య్యెడ గర్భసమృద్ధి యభయ మిచ్చోఁ గద చెలీ. 183

క. సోమునిఁ గెల్చిననీనగు,మోము ధరాదేవి మెచ్చి ముద్దిడుకొనెనో
కామిని యది కాదేనియు, నీమొగమున మంటితావి యేమిటి కొదవెన్. 184

చ. జడగతిఁ బాదముల్ గనిసచాడ్పున వాల్పుమిటారిచూపులఁ
బడలిక మబ్బు పైఁ గొనినబాగున మోమునఁ బాండురద్యుతుల్
సుడిసినలీల మంటిచవిచొక్కురసజ్ఞ వహించినట్టు లీ
యెడఁద మఱేమి యై యొకటియిచ్చ జనించినఁ దెల్పవే చెలీ. 185

క. పత్నికుల మలర నంత, ర్వత్నియయినచిన్నె లెఱిఁగి వాంఛిత మేమో
నూత్నముగ నడిగి మగఁ డడి,యత్నంబునఁ జేయవలయు నతివరొ యనుచున్.

ఉ. మాటలఁ దాటకాంతకుఁడు మాటికిఁ దేనియ లొల్క వేఁడినఁ
బాటలగంధి సిగ్గు ప్రతిభాషితచాతురి నడ్డగింపఁగా
గాటపుఁగాంక్ష యత్తరువుకత్తె మదిఁ ద్వరసేయ నల్లనఁ
మీటిన మ్రోయువీణెవలె మించునెలుంగున భర్తతో ననున్. 187

సీతాదేవి యరణ్యంబున మునిపత్నులతో మెలఁగఁ గోరుట

శా. సారంగీశిశుకోటిదప్పి పులి దీర్పఁ సింహపోతశ్రమం
బాఱఁ దంతికరాంబువుల్ నిగుడఁజేయఁ మించుభాగీరథీ
తీరారణ్యములఁ వసించుమునిపత్నీశ్రేణితోడఁ ఫలా
హారంబుల్ గొని యొక్కనాఁడు మెలఁగఁ బ్రాణేశ వాంఛించెదన్. 188

ఉ. నా విని సమ్మతించి రఘునాయకుఁ డాసతి నాదరింపుచుఁ
నీవు దలంచినట్లు తరుణీమణి రేపటిరేపటింతటఁ
భావనగాంగభూములకుఁ బంపెద నంచు మెఱుంగుఁజెక్కు లిం

పావహిలంగ ముద్దుగొని యాయమ లోపలి కన్పి పిమ్మటన్. 189

సీ. అడపంబుచోఁవాఁ డెడఁబాయ కెడనెడ మడిచిన తెలనాకుమడుపు లొసఁగ
జీరాడుదుప్పటిచెఱఁగు చేఁబూని వెంబడి గిండిగొనివచ్చుబుడుతఁ డొదుగ
ద్వారపాలకులు తత్తఱముతో వడి లేచి ముకుళితహస్తు లై మ్రొక్కు లిడఁగ
జనులసందడి నెదుర్పడినదాసీదాసజనములు జడిసి పార్శ్వముల కొదుఁగఁ

తే. గటికవారును దగునూడిగములవార
లవసరంబున నియోగ్యు లాడనాడఁ
బొడగని యథోచితాకృతుల్ వొరసి కొలువ
మధ్యకక్ష్యాంతరము చేరి మనుజవిభుఁడు. 190

తే. లలితనవరత్నపీఠ మలంకరించి
మంత్రి బంధుహితాప్తసామంతపరులు
భద్రమధుమత్తకాశ్యపప్రముఖనర్మ
సఖులు గొలువంగఁ గొలు వుండి సంతసమున. 191

సీ. శ్రుతులు శాస్త్రంబులు స్మృతులావరించి విద్వజ్జనుల్ సేయువాదములు వినుచుఁ
బ్రౌఢోక్తు లలరఁ బౌరాణికుల్ వినిపించు వివిధపురాణార్థవితతి వినుచు
నవరసాలంకారనైపుణంబుల మహాకథకులు గణియించుకథలు వినుచు
జాతీయ మేర్పడ సరసభంగులఁ బరిహాసకుల్ దులుపుహాస్యములు వినుచు

ఆ. గొంతప్రొద్దుఁ బుచ్చుకొని కొలిచినవారి, నెల్లఁ బనిచి వలయుహితులు గొల్వఁ
దగినరీతిఁ గొంతతడ వుండి హితగోష్ఠి, భద్రుఁ జూచి రామభద్రుఁ డనియె. 192

ఉ. వింతలు భూమి నేమయిన వింటివె పౌరులు నన్నుఁ గూర్చి నిం
దింతురొ యెంతురో తెలిసితే జననీగురుసోదరాదులే
కాంతమునందు నే మనుచు నాడుదురో వినకుందువోటు వి
న్నంతయు నీవు దాఁపక యథార్థముగా వివరింపు నావుడున్. 193

మ. కరముల్ మోడ్చి వినీతి భద్రుఁ డనియెఁ గాకుత్స్థవంశేంద్ర నీ
చరితంబుల్ పదివేలనోళ్లఁ బ్రజ లెంచఁ విందు నే నెందులఁ
గురునాజ్ఞఁ వని సంచరించి లవణాకూపారముఁ గట్టి యా
సురులఁ గొట్టినచర్య లెంచ కివి యెచ్చో నైన నిందింతురే. 194

చ. నరులకు శక్యమే యనిమొనఁ ఖరదూషణముఖ్యరాక్షసే
శ్వరుల జయింప వాలి నడఁపఁ గపివర్యులచేఁ బనుల్ గొనఁ
బరుషశరాగ్రబిందువుగ బల్కఁడలిఁ ఘటియింప నీతఁ డా
హరియె హరుండొ యంచు జను లాడఁగ విందు నరేంద్ర నావుడున్. 195

చ. ఎలనగ వంకురింప ధరణీశుఁడు గ్రమ్మఱఁ బల్కఁ భద్ర నీ
పలు కిది నిక్కఁ మా నయినఁ బౌరులు భూమిజనుల్ శుభాశుభో

క్తుల వచియించుచోట ననుఁ గూరిచి జానకిఁ గూర్చి నిందలక
బలుకకపోవ రత్తెఱఁ గబద్ధము లాడక తెల్పుమీ యనన్. 196

భద్రుండు పౌర లాడునిందావాక్యముల రామభద్రునకుఁ దెలుపుట

శా.ఆభద్రుండు వినమ్రుఁ డై పలికె దేవా నీవు పల్మాఱు న
స్నిగ్ధంగిఁ నిజ మేమి దెల్పు మనినఁ హీనాత్మకుల్ పల్కుఁప
లేఁభావ్యం బని విన్నవింతు నది మీ కేలా వినఁ మూర్ఖు లై
యేభూపాలుర మెచ్చి రీనరులు వీ రేపాటి పాటింపఁగన్. 197

సీ. కరుణ గల్గినరాజకంఠీరవునిఁ గన్న మెత్తనివాఁ డంచు మెచ్చ రతని
దురుసుదండనలతో ధర యేలుదొరఁ గన్న హింసాపరుం డని యెంచ రతని
ధైర్యసంపన్నుఁ డౌధరణీశ్వరునిఁ గన్న కఠినచిత్తుం డని కదియ రతని
సుజనులఁ బ్రోచుభూభుజునిఁ గన్నను బక్షపాతి యం చలఁతిఁగా జూతు రతని
ఆ. నేవివేకవంతు లే మెఱుంగుదు రట్టి, యెఱుక లేనిజనుల సరకు సేసి
మొఱకుపలుకు వినెడికొఱకు మేకొనఁగ దే,వరకుఁ దగునె యాజివరకుమార. 198

క. ఐన జను లాడుకొనియెడి, నానోక్తులు వినఁ దలంచి న న్నడిగినమీ
యానకు వెఱచి గణించెద, భానుకులాధీశ వినుము పౌరులపలుకుల్. 199

సీ. ఏకళంకము లేనియిక్ష్వాకుకులమున సంభవించియు రామచంద్రుఁ డకట
తొడమీఁద నిడుకొని దోపాచరాగ్రణి యెత్తుక చని లంక నేఁడుకాల
ముంచినయిల్లాలి నించుక కొంచక మరలఁ దాఁ గొనివచ్చి మరులు హెచ్చి
యెబ్బెఱికము లేక యేలుచు నున్నాఁడు చెఱకువిల్కా–నికిఁ జిక్కి–నాఁడు
తే. పగతురేకాంతలను జెఱ పట్టికొన్న, బలిమి విడిపించుకొని తెచ్చి కలియవచ్చుఁ
బ్రజకు రాజానుమత మె ధర్మంబుగాదె, యనుచు గుమికూడిపలికెదరవనిజనులు.
చ. విని విని నేను వేసరితి వీథుల వీథుల నిట్టిమాటలే
యనుకొనువార లూరఁ దఱ చఱ్ఱులనోరులు మూయ వచ్చునే
యినకులనాథ వారి నిఁక నేమనఁ గూడు నటంచుఁ దెల్పినఁ
విని శితశూలముల్ చెవుల వ్రేసినలా గయి జాలిఁ జెందుచున్. 201

ఆ. అధిపుఁ డొద్ద నున్నయాప్తులఁ గనుఁగొని, యీవిధంబు మీరు నెఱిఁగియుండు
దురె యటన్న వారు శిరములు వంచుచు, స్వామి యేమి దెలుపువార మనిరి.

చ. ఎడఁద గలంగ రాముఁ డొకయించుకసేపు మఱేమిమాటయున్
నొడువక మౌన మూని వెత నూల్కొన నివ్వెఱఁ గంది యంత న
క్కడఁ గలయాప్తులఁ బనిచి కంచుకి నొక్కనిఁ జేరఁ బిల్చి యి
క్కడకుఁ మదీయసోదరుల గ్రక్కునఁ దోడ్కొని రమ్మిపా మ్మనన్. 203

తే. వాఁడునతిశీఘ్రచారియై వారివారి,గృహములకుఁబోయిరామభూమీశ్వరాజ్ఞ
యెఱుకచేసినభరతాదులిపుడు పిల్చి, రేమొ యని యాక్షణంబుననేగుదెంచి.

సీ. ఉస్సని నిగిడించునూర్పులబలువేఁడి నించి కెమ్మోవి వాడించువాని
నడగక యడరెడునశ్రుధారల నడ్డగించి తెప్పల నప్పళించువాని
నాశ్చర్యరసమగ్న మగుమానసంబుతో నుఱక చేష్టలు దక్కియున్న వాని
వెలవెలనై చాల వెడనవ్వు వహియించి మురిపెంబు దఱిగినమోమువాని
తే. దైన్య మాకార మయినచందమున నున్న
వానిఁ దమయన్నఁ గనుఁగొని వారు వెఱఁగు
పడి భయంపడి తొక్కుటపడి కటకట
పడి దిగుల్పడి వడఁకుచు భక్తిఁ జేరి. 205

ఉ. ఏమిటి కింతవంత వహియించినవాఁడొ నృపాలుఁ డీవిధం
బేమియొ యెవ్వ రేమి గణియించిరొ యీవెత యెట్లు దీఱునో
స్వామి కటంచుఁ జింతిలుచు సాఁగిలి మ్రొక్కినకూర్మితమ్ములఁ
రామునిఁడు ప్రేమ మీఱఁగఁ గరంబుల గ్రుచ్చి కవుంగిలించుచున్. 206

తే. చెంత నందఱు నిడుకొని చేరెఁడేసి, కన్నులను గ్రమ్ముకన్నీరు కరతలమున
నప్పళించుచు గాద్గద్యమడఁచి యెప్ప, టెలుఁగు నూల్కొల్పి వారల కిట్టులనియె

రామభద్రుండు భద్రుండు దెల్పినపౌరవాక్యంబులఁ దమ్ముల కెఱిఁగించుట

మ. అనుజతోఽచితవృత్తిఁ బూనియును నాయర్థంబుఁ బ్రాణంబు నా
యనుఁగుంజుట్టము లాప్తులుఁ సఖులు మీరై రాజ్యథౌరేయుఁ గా
నను మీరే యెనరించి కొల్తు రటు గానఁ బూనఁ బోనెడ్డి యై
నను మీతో నన కిప్పు డజ్ఞు లనునిందావాక్యముల్ వింటిరే. 208

క. అనిన నిది యేమి నిందయె, మనుకులపతి యెన్నఁ డిట్టిమా టాడఁడు తెం
పున ననియెండొరు మొగములు, గనుచుఁ దిగులొందివినఁగఁగాకుత్స్థుఁ డనున్.

చ. చెఱగొనిపోయి యాత్మపురిఁ జేర్చి దశాననుఁ డాసరేఁగి గీ
డ్పఱిచినసీతఁ దెచ్చుకొని భావజుత్రిక్కుల కొగ్గి యెగ్గు సి
గ్గెఱుఁగక కూడినాఁ డినకులేశ్వరుఁ డక్కట క్షత్రధర్మముల్
మఱచెనొ యంచు నన్నుఁ బ్రజ మాటికి దూఱెడి నేమి దెల్పుదున్. 210

చ. పరుఁ డిపు డేవధూటిఁ జెఱపట్టిన వాని వధించి సాధ్వి యీ
తరుణి యటంచు జేకొనుట ధర్మువుగా వగ నెంచె రాఘవే
శ్వరుఁ డిఁక నేల శంక యని శ్లాఘను లాడెడిమాట లమ్ము లై
యురువడి గుండెలో మెఱుముచున్నవి సోదరులార యియ్యెడన్. 211

వ. అని తన్ను నుద్దేశించి బుద్ధిలేనిజను లాడుకొనుసుద్దులు గొన్నితద్దయు వగపుతో
నొద్దనున్న తమ్ముల కెఱిఁగించి యద్దశరథునిపెద్దకొడుకు తుందుడుకుమెండుకొన
వెండియు లక్ష్మణుఁ గనుంగొని యిట్లనియె. 212

మ. అవుఁ గా లక్ష్మణ మున్నెఱుంగవె సమస్తాదిత్యులుఁ ద్రుల్

భవనీరేజభవాదులుఁ మునులు దిక్పాలు ర్వీలోకింపఁగా
నవనీకన్యక నేను నొల్లక మహోగ్రాగ్నిఁ బ్రవేశింపు మ
న్నవిధంబుఁ సతి వహ్నిఁ జొచ్చుట రహిఁ ద్రైలోక్యముఁ మెచ్చుటల్. 214

ఉ. అప్పుడు వచ్చి వహ్ని తనయాకృతితో ధరణీజఁ దెచ్చి యీ
యొప్పులకుప్ప సాధ్వి సుగుణోన్నత నే సకలాంతరాత్మ నై
యొప్పుడుఁ గాంతు నొచ్చె మొకయింతయు లే దని యప్పగింపఁడే
యప్పలుకుల్ నిజంబు లని యూడరె యచ్చటివేల్పు లందఱున్. 214

చ. అనిమొనఁ బంక్తికంధుఁ దునుమాడినమేలు దలంచి యిచ్చకం
బునకు ధరాజ మంచి దని బొంకిరొ వేల్పులు సీతభావ మేఁ
గనియును మూఢు లిట్టు లనఁగాఁగల రంచుఁ దలంచి కాదె య
య్యనలము మండఁ జేసి చొరు మంటిని దానిని దల్పరై రిగా. 215

ఉ. పామరు లాడుమాట నొకపాటిగ నెంచి వితాకుఁ జెందఁగా
నేమిటి కంచు మీరు వచియించిన నేజను లైనఁ దిట్టఁగా
భూమిని నిందఁ జెంది మృతిఁ బొందినయయ్యపకీర్తిభాజనుం
డామిహిరేందుతారముగ నాపదఁ బొందును రౌరవాదులన్. 216

క. వివృతస్వర్గద్వారం, బవరజమణులార పుణ్యయశ మందులకై
సువివేకు లుత్సహింపుదు, రవివేకులు గాంక్ష సేతు రపయశమునకున్. 217

క. ప్రీతివిమోద బ్రతికి యుండియు, మృతిఁ బొందినవారు నింద లెనసినవారల్
మృతిఁ బొందియు బ్రతికినఘును, లతినిర్మలకీర్తిదేహు లవరజులారా. 218

క. కాన సడికోడి ప్రాణము, లైనను బ్రాణముల కెల్ల బ్రాణముల లగుమి
మైనను దక్కజింతు ననఁగా, జానకి నెడఁ బాయు టెంతచర్చింపంగన్. 219

ఉ. దీనత పాయ నెల్ల సడి దీఱఁగ నేనిఁక జానకీసతిఁ
గానలఁ ద్రోయఁ బంచుట సుఖం బని యెంచితి మంచి దైనఁ గీ
డైనను మంచి దంచు వినుఁ డడ్డము లాడితిరేని మీకు నా
యాన సుఁడీ యటంచు విభుఁ డాడినఁ గొందల మంది ఱందఱున్. 220

క. జనవిభుఁ డంతట లక్ష్మణుఁ, గనుఁగొని మీవదినె నన్ను గాంగతటతపో
వనులు గన వేడ్క- పుట్టెడి, ననివేఁడిన దట్టు గాన నదియె నెపమునన్. 221

శా. పల్మాటల్ దలపెట్ట కర్కుఁ డుదయింపఁ రేపె యీలోకనిం
ద ల్మానంగ సుమంత్రచోదితరథాథ్యాసీనఁ గావించి వ
న్య ల్మోదంబునఁ జూడ రమ్మనుచుఁ గాంతఁ నీవు గొంపోయి యా
వాల్మీకుల్ వసియించు నాశ్రమముచేర్వఁ డించి రమ్మా వెసన్. 222

తే. ఇంతిపై నింతమూర్ఖత్వ మేల యనకు
మవనిజకు నాకుఁ దీఱె ఋణానుబంధ

మదియ కాదేని జను లిట్టు లాడుకొందు
రయ్య యిఁక నేల పలుమాట లాడుకొనఁగ. 223

క. అని యానతిచ్చి భరతా,ద్యనుజుల గృహములకుఁ బనుప నానతముఖు లై
కనుఁగవల నశ్రు లొలుకఁగఁ, జని రధిపుఁడు విన్ననగుచు సదనముఁ జేరెన్.224

తే. చేరి యవ్వారి యగుబాష్పవారిధార, లరుణరుచి కన్నుఁదామర లాని నిదుర
మాన్ప రేయెల్ల వెతఁ జెంద మనుజనాథుఁ, డలఁత నట్టులె వేగించి రనుజు లెల్ల.

క. లోకాపవాదమున నా, శ్లోకన్యఁ ద్యజింప నెంచఁ గానో యేమో
యాకొంతచనినరాతిరి, కాకుత్స్థున కొక్క బ్రహ్మకల్పం బయ్యెన్. 226

ఉ. జానకి నిందఁ జేసినప్రజఁ బలుకాఁకల ముంప రోషర
క్తాననుఁ డై వెలింగె నన నబ్జసఖుం డరుణారుణాంశుసం
తానముతోఁ గనంబడినఁ దత్సమయోచితకృత్యముల్ వెస
దా నొనరించి లక్ష్మణుఁడు ధైర్యముఁ బూని సుమంత్రుతో ననున్. 227

ఉ. శ్రీరఘువంశవారినిధిశీతలధాముఁడు రాముఁ డంపఁగాఁ
గోరిక గాంగతీరవనగోటులు జానకి చూడఁ బోయెడిఁ
దేరు సుమంత్ర శిక్షితమునఁ దెమ్మని పల్క రథం బతండు సిం
గారముచేసి యశ్వములఁ గట్టి రయంబునఁ దెచ్చి నిల్పినన్. 228

శా. ఆసౌమిత్రి ధృఢాత్ముఁ డౌట వగ వైన్యంబుఁ ముఖాబ్జంబునఁ
వీసం బంతయుఁ దోఁపనీక తెగువఁ వే వచ్చి సద్భక్తి సీ
తాసీమంతినికిఁ వినమ్రుఁ డయి మాతా గాంగతీరాశ్రమే
శాసక్తిఁ నిను నందుఁ దోడుకొనీ పొమ్మంచుఁ విభుం డంపినన్. 229

క. వచ్చితి రథంబుఁ దెచ్చితి, విచ్చేయు మటన్న సీత వేడుకపడుచుఁ
బొచ్చెంబు లేనికృప సెల, విచ్చెనె పతి యనఘ పోదమే వనములకున్. 230

ఆ. అనిన నేమి యెఱుఁగ దకట యీమగ్ధ, యనదఁ జేసి యొంటి నడవిఁ ద్రోచి
యెటుల వత్తు ననుచు నెడఁదఁ దల్లడపడె, లలన యెఱుఁగకుండ లక్ష్మణుండు. 231

రామాజ్ఞచే లక్ష్మణుండు సీతను వాల్మీకాశ్రమంబునకుఁ దోడ్కొని పోవుట

ఉ. అంబుజగంధి యయ్యెడ మహార్హులపత్నుల కంచుఁ గొన్ని హే
మాంబరరత్నభూషణచయంబులు గైకొని యమ్మఱుండియుఁ
వెంబడి నెక్కఁగా రథము వేడుక నెక్కి చిరత్నరత్నపీ
ఠంబున నుండె వాజుల హుటాహుటిఁ దోలె సుమంత్రుఁ డంతటన్. 232

క. రామాజ్ఞకు వెఱఁగందుచు, సౌమిత్రి భయార్తిదైన్యసంవృతమతి యై
యేమియు సన కేఁగఁగ దో,ర్దోమహిజకు ద్రోవ నయ్యె దుస్సకునంబుల్. 233

క. ఆదుర్నిమిత్తములు గని, భూదేవికుమారి భీతిఁ బొంది మనస్సా
మ్మోదంబు డింద మది నెం,తో దైన్యము మించ లక్ష్మణునితో ననియెన్. 234

సీ. నరియఁడు దెరువాగె గరుడియుఁ బాలయు నెడమనుండియు వచ్చి కుడిని నిలిచెఁ
జెవులపో తెదురయ్యెఁ జెమరు డాదెసఁ జూపెఁ బలుమాఱునిదెవీచెఁ బైడికంటి
సుడిగాడ్పు తేరినల్చుట్టుఁ జుట్టలు వెట్టె గడిఁదిమంటలు వెల్లఁ గ్రక్కె నక్క
యడ్డమై కాలాహి యదె తుట్టతుది కెక్కెఁ గనుఁగొంచె ధ్వజముపై గ్రద్దలాడెఁ
తే. గావిరి దిగంతముల నెల్లఁ గ్రమ్ముకొనియె
ధరణి దిరదిరఁ దిరుగుచందమునఁ దోఁచె
గగనమణి మాసెఁ బగలె ఘూకములు మ్రోసె
నన్న లక్ష్మణ యిది యేమియాగడంబొ. 235

చ. మునుకొనియిట్లు దుశ్శకునముల్ గనిపించుటకుఁ మెఱుంగు వె
ట్టినగతి నామనంబునఁ గడిందిభయంబు జనించె దక్షిణాం
గనికరముల్ చలించె ధృతి గాసిలె మే నవశత్వ మొందె నే
మని వివరించుదాన జగమంతయుఁ బా డయి తోఁచెఁ జూడ్కికిన్. 236

ఉ. నాసఖు నామనోహరుని నాప్రభు నారఘురామదేవునిఁ
బాసి వనాళి నున్నమునిపత్నులఁ జూచెద నంచు నేల వే
రాస గణించి వచ్చితి హితాహితచింతలు లేనివారు గా
రే సతు లంచు మాన్ప కతఁ డేమిటికిఁ వర మిచ్చె లక్ష్మణా. 237

చ. నను మదికోర్కి దెల్పు మని నాథుఁ డనఁ బదునాలుగేండ్లు చూ
చినవను లింతె కా యని విశేషము వేఱొక టిచ్చగింప కే
మని వనిఁ జూడఁ గోరి తహహా యిటులఁ విపరీతకాంక్షపా
త్రునఁ జనుపాపజాతికిని దుశ్శకునంబులు గాక యుండునే. 238

చ. కుమతి వినాశకాలమునకుఁ విపరీతపుబుద్ధిఁ బూని య
క్రమములె కాంక్ష చేసి చెడుఁ గావున నేనును గోరరాని ది
ష్ట మని తలంచి దుర్దశఁ బడం బఱతెంచితి మీఁద దుర్దశా
సమితికి నీనిమి త్తములె సాకిరి గావె నృపాలనందనా. 239

చ. ధవు నెడబాసి వచ్చు తెగుదారికి నా కిఁక వంత యేల ని
య్యవశకునంబులఁ బొడమునాపద లన్నియు మాన్చి రామభూ
ధవునకు నీకు నత్తలకుఁ దక్కినబాంధవపౌరకోటికిఁ
వివిధశుభంబు లీవలయు వేల్పు లటంచు నమస్కరించినన్. 240

ఉ. ఆయమచిత్తశుద్ధికి నయంబునకుఁ వెఱఁ గంది లక్ష్మణుం
డీయఖిలైకమాత పతి నెప్పుడుఁ గూడి సుఖించునట్లుగాఁ
జేయక పాయఁ జేసె విధిజేష్ట గదా యని నింద సేయు నే
మో యనఁ బోవు మాను వగ నుస్సు రసుఁ దలవంచు నయ్యెడన్. 241

క. అన్నవలామిన్నయు నత్త డున్న తెఱఁగు దుశ్శకునము లుడుగక కన నా

చున్న తెఱుంగును గనియును, మిన్నకచనె దైవగతిఁ గ్రమింపఁగఁ దరమే. 242

వ. ఇవ్విధంబున సీతాలక్ష్మణు లడవులు గడచి యేఱులు దాఁటి పర్వతంబులు క్రమించి పక్కణాదు లతిక్రమించి చనిన ముందట. 243

క. గోమతి నమ్మృతరసోపమ, గోమతిఁ దరుపుంజమంజుకుంజోరుతటీ
గోమతి నుతికలితప్రతి, గోమతిఁ బ్రాపించి ప్రొద్దు గ్రుంకినయంతన్. 244

క. సరిదంతికాశ్రమంబునఁ, దిరముగ నాఁ డుండివేగ తేరెక్కి మహో
ద్ధురగతి మధ్యాహ్నములో, నరిగిరి భాగీరథీతటాంతరమునకున్. 245

ఉత్సాహ. చెంగటం గనెఁ లతాంగి శీతలానిలాహతో
త్తుంగభంగతీరసంగతుంగనాగరంగనా
రంగరంగదంబుజాంగరంగనృత్తచంగసా
రంగరంగ గంగ నంతరంగ మంతఁ బొంగఁగాన్. 246

శా. ఈచందంబున గంగఁ జూచి తనలో నింపొంది కీర్తించుసీ
తాచంద్రాస్యను లక్ష్మణుండు గని యాత్మస్వామియాజ్ఞాపనం
బాచింతాభర మాయపప్రథయు నిం తైనఁ వినఁ లేమి నెం
తో చెల్వొందెడి నీమె కావిసపు ప ల్కేలా గిఁకఁ దెల్పుదున్. 247

క. అని నిలుప రానివగపునఁ, గనుఁగవఁ గన్నీరు నించి కస్తిఁ బడెడియా
యనఁ గని వెతయు దిగులుఁ బెనఁ,గొనఁగా నజ్జనకరాజుకూఁతురు వల్కెన్. 248

ఉ. విన్నఁదనంబు మించెఁ బురి వెల్వడినప్పటినుండి నీ మొగం
బున్న తెఱుంగుఁ గాంచి దిగు లొందుచు నుందు నిదేమొ యంచు మీ
యన్నకుఁ దత్సహోదరుల కాప్తులకుఁ శుభమే కదన్న నీ
కన్నుల నేల నశ్రువులు గ్రమ్మెడిఁ దెల్ప గదన్న లక్ష్మణా. 249

చ. అడవిని దొల్లి శ్రీదొఱఁగి యన్నను గొల్చుచు వచ్చునప్పుడుఁ
గడుసరి యింద్రజిత్తునిముఖాముఖిఁ గయ్యము సేయునప్పుడుఁ
జడుఁ డగురావణాసురునిశక్తి యురంబున నాఁటినప్పుడుఁ
బొడమదు కంట నీరిపుడు పుట్టిన దేటికొ తండ్రి దెల్పవే. 250

ఉ. మానసికవ్యథల్ రుజలు మాన్పఁగ నోవనపుణ్యరాశి గం
గానదిఁ జేరియుండియును గస్తిపడఁ దగునయ్య వేడ్కతో
నీనది దాఁటి తాపసులయింతులఁ గన్గొని భూషణావళుల్
కానుక లిచ్చి దీవనలు గైకొని వత్తము రమ్ము చెచ్చెరన్. 251

వ. అని పలికి లక్ష్మణునిదైన్యంబు గని తలంకి మరల ని ట్లనియె. 252

క. కన రానిదుశ్శకునములు, గనినప్పటిసుండి మనసు గలఁగెడు నాకుఁ
వను లేల మరలి పోదమె, నినుఁ జూచిన నినుమడించి నెవ్వగ లనినన్. 253

ఉ. కన్నుల నీరు గ్రుక్కుకొని గ్రక్కున లక్ష్మణదేవుఁ డన్న ము

న్నన్నదినెమ్మదిం దలఁచి యా ర్తి యొకింపుక డించి తల్లిరో
చిన్నటిదుర్మి త్తములె నెవ్వఁగ నూర్చె నయోధ్య కేల మీ
రెన్ని నలీల నవ్వలికి నేగుద మంచు నచించి ధీరతన్. 254

చ. అరదము డిగ్గి యచ్చతురుఁ డచ్చట సారథి నుంచి యోడఁపై
ధరణిజ నెక్కఁ బంచి వెత దార్కొనఁ దానును నెక్కి తత్సరి
త్తరణ మొనర్చి వేగ తటధారుణిఁ జేరియు శోకవార్ధిలోఁ
దరళమనస్కుఁ డై మునిఁగి ధారగఁ గన్నుల నశ్రు లొల్కఁగన్. 255

చ. జనకజమోము దీనత యెసంగఁ గనుంగొని యీరెలుంగుతో
జననిరొ పాయ దీహృదయశల్యము శోకదవాగ్నిఁ గ్రాఁగుకం
టెను మరణంబు మేలు జననిందితకృత్యముఁ బూని వచ్చితిన్
నను శపియించు మంచుఁ జరణంబులచెంగట వ్రాలి యేడ్వఁగన్. 256

క. ఎదపడి పెదవులు దడుపుచు, నదవద నెదతాల్మి వదల నంగము గదలన్
దుద మొదలు లేనిదీనత, గదురఁగ జనకసుత యతనిఁ గనుఁగొని యనియెన్.

ఉ. అన్న యనేకదీనదళ లానినవేళల నైన నీవు ము
న్నెన్నఁడు నంతవంత వహియింపవు ధైర్యము డింప వేల నే
డిన్నెగు లొంది కుందెద వహీనగుణాంబుధి వంచు నీగుణం
బెన్నుదు రంద రెవ్వరికి నెగ్గు దలంచితి వుగ్గడింపవే. 258

చ. పరసతు లెల్లఁ దల్లులుగ భావన సేయుదు వెల్ల వేళలన్
బరధన మన్న హాలహాలుభంగిగఁ జూతువు బొంక వెన్నఁడున్
బరుషము లాడ వెవ్వరిని బ్రాహ్మణభక్తియు రామసేవయున్
దిర మగు నీకుఁ దండ్రి జననిందితకృత్యము లెవ్వి యియ్యెడన్. 259

క. మన్నన దొలంగి నిను మీ, యన్న నిరాకరణ చేసి యాడెనొ నీ కా
యన్నపయి భక్తిదొలఁగెనొ, కన్నాయము నేమియైనఁ గాఱించితివో. 260

క. గురునింద యాచరించితొ, పరదూషణ చేసితివొ కృపారహితుఁడ వై
శర ణన్న వారిఁ ద్రోచితొ, యరులకు వె న్నిచ్చి వేగ యరుదెంచితివో. 261

క. రామాజ్ఞ లేకయే నను, దీమసమున నిందుఁ దోడితెచ్చితొ నాపై
స్వామిమతి యెడసి యున్నదొ, యేమిటి కడలెదవు తండ్రి యొఱిఁగింపఁగదే. 262

శా. సౌమిత్రీ భయ మయ్యెడిన్ నుడువు మాత్సౌదేవిజామాత యా
శ్రీమత్పద్మదళాక్షుఁ డారవికులక్షీరాబ్ధిపూర్ణేందుఁ డా
హేమక్ష్మాధరధీరుఁ డాయసురమత్తేభేంద్రహర్యక్షుఁ డా
శ్యామాంగప్రభుఁ డామహాప్రభుఁడు లేనై న యున్నవాఁడే పురిన్. 263

క. మనుమార్గనిరతుఁ డనఁగా, మనుమానవపతి దయాభిమానచ్యుతుఁ డై
నిను మానెనొ నను మానెనొ, యనుమానము మాని తెల్పుమన మానినితోన్.

క. తెలుపుటకుఁ గొంత చింతిలి, తెలుపక పోరా దటంచు దృఢనిశ్చయతఁ
దలఁచుచు వడి లేచి కృతాం,జలి యై యలఁ డశ్రులొలుక జనకజ కనియెన్. 265

లక్ష్మణుఁడు గంగ దాఁటి రామాజ్ఞను సీతాదేవికిఁ దెల్పుట

ఉ. ఇంతకుఁ బూని వచ్చి వచియింపక పోదునె విస్మ తల్లి దు
శ్చింతులు దైత్యుచేఁ బడినసీతను గ్రమ్మఱ నేలుచున్న వాఁ
డెంతవిమోహి రాముఁ డని యెగ్గులు వల్కిన నాలకించి భూ
కాంతుఁడు నిందఁ జెంది నినుఁ గానలలోపల డించి రమ్మనెన్. 266

క. తుల్లకజనదుష్టవచో, భల్లకదంబముల హృదయపద్మ మగల భూ
వల్లభుఁ డోరిచె భవదా, యల్లకభర మేమి వినియె దమ్మరొ యింకన్. 267

చ. మునులు మహాతపోనిధు లమోఘదయాంబుధు లాశ్రయించుకా
ననములు చేరి నీ వికఁ దినమ్ములు త్రోయఁ గదమ్మ యంచు నీ
యనికి కనర్హమైనయెడ లొప్ప గణింపఁగ నొగ్గి నాల్క నీ
యనదతనంబు సైఁచె మది యమ్మరొ యెంతటి కైతిఁ జూడుమా. 268

చ. జనపతి లోకనిందఁ బడఁజాలక నిన్ వనిఁ ద్రోయు మన్న చో
విని సహియించి కానలకు వేగమునన్ గొని తెచ్చి నిల్వఁగాఁ
జనునెడ లుగ్గడించి ధృతిసంపదఁ బొంపిరివోవుచున్న వాఁ
డను ననువంటిమూర్ఖు నకటా విధి యేగతి సృష్టి సేసెనో. 269

ఉ. అంచితవామలూరుజవనాంతరభూముల నిన్ను డించి ర
మ్మంచు రఘూద్వహుం డనిచె నక్కట యెక్కడ నిల్చి యెట్లు వే
గించెద వమ్మ యెవ్వరు సఖీజను లయ్యెద రమ్మ యేమి యూ
హించి దినంబు లింకఁ గ్రమియించెద వమ్మ పతివ్రతామణీ. 270

ఉ. నీవిమలప్రభావమును నీవినయాదికసద్గుణంబులున్
దేవుఁ డెఱుంగియుండియును నిందలకున్ బుయిలోడి యోజగ
త్పావని నీవు గోరిననెపంబున నిచ్చటి కంపినాఁడు గా
కీవిరహాబ్ధి నేకరణి నీఁదఁగలాఁ డతఁ డింకమీఁదటన్. 271

ఉ. దాయల కైన నిట్టివెత దారొకొన నేగతిఁ జూడ వచ్చు ని
న్నీయటవీస్థలిన్ విడిచి యేనెటు లేగుదు నన్ను నేల భూ
నాయకుఁ డిట్టిబెట్టిద మొనర్పఁగఁ బొమ్మనె నెద్ది యైనచోఁ
జేయఁగ నోడఁ డీకథనచిత్తుఁ డటంచు నెఱింగి పంచెనో. 272

సీ. మితి లేనియీమిడిమేలంపుమెకములు సకియలబలఁగమే జనని నీకుఁ
బరికింప రానియీబలుమలల్ నవరత్నమయచంద్రశాలలే మాత నీకుఁ
గడుభీతి ముంచునీగహనముల్ విహరింపఁ దగినపూఁదోఁటలే తల్లి నీకు
ఘోరనక్రభుజంగకోటితో మలయునీహ్రదములు కొలఁకులే యంబ నీకు

తే. బంధురము లైనయీమహాప్రస్తరంబు, లిందుమణివేదికవలె జనయిత్రి నీకుఁ
గటకటా యొంటి నిచ్చోట నెటుల నిలిచె, దమ్మ నీయున్కి కేమందునమ్మ నేను.

మ. జననీ నీవు మహాపతివ్రతవు నీసౌశీల్య మిల్లాంద్ర కె
ల్లను మేల్బంతి రఘూద్వహాంఘ్రియుగళీలగ్నాత్మ వై యుండుమీ
యని నే నెవ్వఁడ విన్నవింపఁ బతిఁ బాయఁ జేసి ని న్నొంటి డిం
చినపాపాత్ముఁడ నూరి కేఁగు మనుచుఁ జెల్విచ్చెదే నావుడున్. 274

క. అల్లలన యతనివచనము, లెల్లఁ విని మొదలు నఱుక నించుకవడిలోఁ
ద్రెల్లెడికదళికవలె హా, తల్లీ యని బెట్టు సొరిగి ధరపైఁ బడియెన్. 275

వ. పడి చేడ్పడి బడిబడిఁ బొడముబడలిక నొడ లెఱుంగక రెండుగడియ లుండి
కొండొక దెలిసి వెండియు నలసి యవళ యై దీనదశఁ బొరసి యాక్పళాంగి
మరలఁ గన్నుఁదామరలు విచ్చి విచ్చలవిడి వెడలెడియశ్రుజలధారాప్రవాహం
బులు చెక్కుటద్దంబులపై జాలు వాఱి జాళువా మెఱుంగుపయ్యెదచెఱంగు
మీఁదికి దిగజాఱి యుత్తుంగతరస్తనకనకకలశంబులు నిండుకొన మెండుకొను
నిట్టూర్పుసెగలఁ దగిలి చిగురువా తెఱ తుకతుక నుడుక నుడుగణంబుల
బెడంగు నడంగఁ ద్రొక్కుచేర్చుక్కదెరలఁ దరళతరచికురనికరంబు లలికఫలకం
బునఁ జెరలాడఁ దుఱిమినవిరులసరులతో నొఱవినకొప్పుపెన్నెఱు లంసభాగం
బులం బొరలి పడ జడుపుచెమ్మటలఁ గ్రమ్ముకొని నెమ్మేను గడగడ వడంకఁ
గడంక దక్కి చిన్ని మొగంబు విన్నఁదనంబున కిమ్ము జూపఁ బరితాపదవానలం
బునఁ బడి పురపురఁ బొక్కుచుఁ దాల్మిదూలి స్రుక్కుచు లేచి కూర్చుండి శోక
రసం బాకారంబు దాల్చినచందంబునఁ జిత్రంబు గాత్రంబు గైకొన్న చెన్నున
సాధ్వసంబు సాధ్వి యైనకరణిఁ గరుణంబు కరణంబు లొందిన తెఱంగున
నూరక వెక్కివెక్కి యేడ్చుచు నేడుపు విడిచి మౌనంబు పూనుచు మౌనంబు
మాని తనలోఁ దా నగుచు నగ వుడిగి తల యూఁచుచుఁ దల యూఁచుట
విడిచి ముక్కుపై వ్రేలు గీలుగొలుపుచు జాలి గొని హాహాకారంబు సలుపుచుఁ
దలఁపనితలఁపు లివిగోఁ జూచితే లక్ష్మణా యని యతనిదిక్కు చూడ్కులు
నిగిడించి యి ట్లనియె. 276

చ. అడలకు మన్న నీకు వసుధాధిపునానతి దాఁట వచ్చునే
యిడుమలఁ జెందు మంచు విధి యీధర నన్ను సృజించి యుండఁగా
గడవఁగ నెవ్వ రోపుదురు కానల కేఁగిననాఁడె యీపదల్
గడచితి నంచు నుంటి నెఱుఁగక దుది ని ట్లగు నంచు నామదిన్. 277

క. ఆదుర్నిమిత్తములఫల, మీదుఃఖము సేయ కున్నె యీదుఃఖము లా
పాదింప విధి తలంచియె, కాదే యీకోర్కి నాకుఁ గలిగించుటయున్. 278

చ. ఎడపక పూర్వజన్మముల నేమిథునంబులఁ బాయఁ జేసి వా

రడలఁగ నవ్వుచుండితినొ యాయఘు మూరక పోనె నాఁడు కా
అడవుల రామపాదజలజాప్తి వసించితి నేఁడు నాథుపొం
దెడసి యనాథ నై యిచట నేగతి మేన భరింతుఁ బ్రాణముల్. 279

ఆ. ఏను సాధ్వి ననుచు నెల్లవారలు నన్ను, సన్నుతింతు రనుచు సంతసింతుఁ
గాని నడుమ నిట్టికటికనిందలు పుట్టి, యడవిఁ ద్రోచు రాముఁ డనుచు నెఱుఁగ.

చ. కటకట లక్ష్మణా పిడుగుకంటెను బెట్టిద మైన మాట నేఁ
డిటు విని యుండియుఁ బగుల దింతలు నింతలు గాదు గుండె యె
ప్పటివలె నున్న దీకటికభావముతో నసువుల్ భరించి యి
య్యటవినె యింక నేవలన నాపద లొందఁగ నున్నదాననో. 281

చ. కళవళ మంది తెల్పితివొ కాక పరాకునఁ దప్ప వింటివో
కల నయినఁ రఘూద్వహుఁడు కాననలలో ననుఁ ద్రోయఁ బంచునే
తెలిసి గణింపు లక్ష్మణ మతిభ్రమ యైనదొ హా సహింపు మి
ప్పలుకు లెఱుంగ కంటి వెతఁ బాటిలె నీ కొకభ్రాంతి యున్నదే. 282

ఉ. ఎన్నటికిఁ రఘూద్వహుని నేనును న న్నిఁక రామచంద్రుఁడుఁ
గన్నులఁ జూడఁ గల్గదొకొ కల్గక యుండినఁ బ్రాణ మేల పో
దన్న రఘుప్రవీరుచెవు లారఁగ నింతయుఁ దెల్పు నాదుమే
నున్నది చెంత గంగమడుఁ గున్నది యైనటు లయ్యెడుఁ దుదిన్. 283

చ. పతి మతి నెంచె నేమొ తనుఁ బాసి యశోకవనంబులోపలఁ
బ్రతుకదె పెక్కు-నాళ్లనుచుఁ గ్రమ్మఱుఁ దాఁ జనుదెంచి శత్రునిఁ
హతునిగఁ జేయు నేలు ననుఁ నాస గదా బ్రదికించె నాఁటి కా
గతి నిఁక నేమి యాస గొని కాయము నిల్పుదుఁ దెల్పు లక్ష్మణా. 284

చ. ఎఱుఁగనిమూఢు లాడుకొనునెగ్గులకుఁ భయమంది యప్పుడే
కఱకుమనంబుతో విభుఁడు కాననసీమకుఁ బంచెఁ గాక యి
త్తెఱఁ గొకసారి నఁ బిలిచి తెల్పి మనోవ్యథ తీర్చి నిన్ను నే
మఱి నని బంపఁడయ్యె నభిమానముఁ గూర్మియు నెందుఁ బోయెనో. 285

క. ఆకరుణ యాప్రసన్నత, యాకూరిమి యాప్రియోక్తి యాగారవముఁ
గాకుత్స్థుఁడు మఱిచెఁ గదా, యాకస్మికముగ జనించునపవాదమునన్. 286

శా. ఆకర్ణాయతనేత్రమై మణిమయోదగ్యత్కుండలద్వంద్వశో
భాకీర్ణాంచితగల్లమై సురదనం బై సుందరభూమియుతం
బై కమ్రస్మితచంద్రికావిలసితం బై యొప్పు శ్రీరాముమో
మీకాయంబునఁ జూచుభాగ్య మిఁక లేదేమో సుమిత్రాత్మజా. 287

సీ. అవని నయోనిజ నయి పుట్టి మిథిలేంద్రువీట నేఁ బెరిఁగినవిధము వినరొ
యంగరాగము లిచ్చి యనసూయ మొదలైనసతు లెంచుకొన్నది చాల వినరొ

యాలంకలోఁ దొల్లి త్రైలోక్యము సుతింప వహ్ని నేఁ జొచ్చినవా ర్తవినరొ
యీసీత నిర్దోషి యేలుకొ మ్మని రాము బ్రహ్మాదు లపు డన్నపలుకు వినరొ
ఆ. వినియుఁ గనియుఁ బ్రజలు నను నిందసేసిన, యంతమా త్రమునకె యధిపుఁ డులికి
యింత తెగువ సేయ నిచ్చగించుట నాయ,భాగ్య మింతె యొకరిఁ బల్క-నేల. 288

చ. వనమున కేల వచ్చితివి వల్లభునిఁ బెడఁబాసి యెంటిగా
నని మునిపత్ను లెల్ల గుమిగై యడుగఁ ధృతి మాలి వారి కే
మని వివరింతు నింత విపదంబుధి నేకరణిఁ దరింతు నే
యనుపున నీప్రతిక్షణమహాయుగముల్ క్రమియింతు లక్ష్మణా. 289

వ. అని పెక్కు-వగల నమ్మగువ వొగిలి మగని తెగువకుఁ బరితపించియు నించుకతగవు
దలంచి తెగువ వహించి బహిర్లిఖితచిత్రంబుకొమ రొందియున్న యమ్మఱఁదితో
మఱియు నిట్లనియె. 290

చ. వగపునఁ దోఁచిన్నియు నవారణఁ బల్కితిఁ గాక భర్తకుఁ
జగదపవాదమున్ గడువ శక్యమె నేను వియోగమగ్నతఁ
దెగువకుఁ జొచ్చి రాము జననిందితుఁ జేయుదునే తదాజ్ఞ యె
ల్లగతులఁ బూని కాన మెలంగెద మేను గలంతకాలమున్. 291

సీ. అన్న లక్ష్మణ యింక నాలస్య మేటికిఁ జను మయోధ్యాపురంబునకు నీవు
మువ్వుర త్తలకును మ్రొక్కితి నని తెల్పు మచటి బంధుల నెల్ల నడిగితి ననుఁ
మతికృపాళునకు రామావనీంద్రునకు నా మ్రొక్కుగా నతిభ క్తి మ్రొక్కుమీవు
తనయాజ్ఞఁ దలఁ దాల్చి జననింద తనుఁ జెందనీక కాన లఁ జరియింతు ననుము

తే. భూజనుల బాంధవుల లెస్స ప్రోవు మనుము
తలఁప నా కేడుగడయును దానె యనుము
భావ మెప్పుడుఁ దనమూర్తిఁ బాయ దనుము
నెమ్మి యొకయింత నామీఁద నిల్పు మనుము. 292

తే. పోయి రమ్ము శుభంబులు బొందు నిన్ను
ననుఁ మఱువక యుండుమా యన్న యనుచుఁ
గన్నుఁగవ నశ్రుధారలు గ్రమ్ముకొనఁగ
నన్నెలంతుక దీన యై యడలుచున్న. 293

క. చనఁ గాళ్లు రాక చన కిఁక, జన దని ధేనువును బాయఁ జాలనివత్సం
బును బోలి జాలిగొని యో, జనసీ జననాథుఁ గొలువఁ జనుదునె యనుచున్.

లక్ష్మణుండు వాల్మీక్యాశ్రమంబున సీతను విడిచి మరల నయోధ్యకు వచ్చుట

ఉ. అల్లన మ్రొక్కి కాళ్లు వడఁ కాడఁ బ్రదక్షిణ మాచరించి మే
నెల్లఁ జలింప హోరు మని యేడ్చుచుఁ బెద్దయెలుంగుతోడ మా
తల్లిని డించి పోయెదను దాపసకామినులార కూర్మి సం

ధిల్లఁగ బ్రోవరే యనుచు దీనత లక్ష్మణుఁ డేఁగె నయ్యెడన్. 295

ఆ. ఏఁగి నావ యెక్కి యెడఁద దల్లడపడఁ, దిరిగి తిరిగి సీతదిక్కుఁ గనుచు
దిక్కు కలిగి నీకు దిక్కు లే దాయెఁగా, తల్లి యనుచు నవలితటముఁ జేరి. 296

క. తేఱనివగ నం దుండెడి, తే రెక్కి సుమంత్ర యెంతదీనత వచ్చెఁ
శ్రీరామలీల మాఱెడి, శ్రీరామవధూటి కనుచుఁ జింతిలుకొనుచున్. 297

క. చనుచుండె నిచట సీతా, వనజాక్షియు నతఁడు మరలి వచ్చునొ యని యా
యనచనినత్రోవ పలుమఱుఁ, గనుచుఁ గ విధిదూఱుకొనుచుఁ గటకటయనుచున్.

తే. రమణి మఱికొంతవడిదాఁక రథముఁ జూచుఁ
దరుణి మఱికొంతసేపు కేతనముఁ జూచు
గాంత మఱిమ్రోఁది రథపరాగంబుఁ జూచు
బడఁతి మఱియంతటను వట్టిబయలు సూచు. 299

ఆ. చూచి చూచి చొక్కి స్రుక్కి తాలిమి దక్కి
వగలఁ బొగిలి యూర్పుసెగల నొగిలి
దిగులు దగులఁ గుంది వగఁ జెంది బెగడొంది
యలసి సొలసి మూర్ఛ లొలసి తెలిసి. 300

జానకి శోకించుట

వ. అచ్చెలువ తన్ను మున్ను ముచ్చట లడుగునప్పుడప్పుడమి యేఁడు చేసిన చెయ్వులఁ
దలంచుకొని. 301

సీ. ఒడిమ్రోఁది నిడికొని యురముపైఁ జేర్చుట చేరిక కది కడసారి యేమొ
చెక్కుఁ జెమ్మట చేల చెఱుఁగునఁ దుడుచుట చెలిమికి నది తుదిచీటి యేమొ
పుక్కిటితావికప్పురవీడె మిచ్చుట యనురాగమున కది యవధి యేమొ
కోరినపని కియ్యకొను టది కరుణాప్రబంధమ్మునకు ఫలగ్రంథ మేమొ

తే. మోము మోమునఁ గదియించి ముద్దు గొనుట
యదియొ మోహంపుఁబనికిఁ దీఱుదల యేమొ
యెలనగవు దేరఁ జూచి లోపలి కనుచుట
మేలుచిన్నెల కది పొలిమేర యేమొ. 302

మ. అని దుఃఖించు నపప్రథ దెలుప కాహా భూవిభుం డింతవం
చనఁ గావించునె యంచు విన్ననగు నేచందంబున దెల్పి పొ
మ్మనె మోమోడక యంచు నెంచుఁ బతిఁ బాయ జేసితే దైవమా
యను నిం కెవ్వారు దిక్కనుచ దొలఁగ వీ ప్రాణంబు లౌరా యనున్. 303

క. అమ్మా యనుఁ బలుకవు నా, యమ్మా యను జాహ్నవీ దయానిధి ననుఁజే
కొమ్మా యనుఁ గలశాంబుధి,కొమ్మాయను ఖగమృగములు గుమిగొని యడలన్.

సీ. వనవిహారమున భూవరుఁ డాడునర్మముల్ మమతఁ దలంచి కంపము వహించు
జలకేళిఁ దేలుచోఁ జెలువుఁడు గావించుపరిహాసనుల నెంచి పరితపించు

భోజనాదులవేళ రాజేంద్రుఁ డొనరించు బహుమానమాహించి భ్రాంతిమించు
ద్యూతాదికములందు దొరయెఱుంగనియట్ల కళలంటుట గణించి కళవళించు
తే. నేకళయ్యావిహారంబు లెంచి యెంచి, ప్రణయకలహాంతములవగల్ వలికి పలికి
వలపుముచ్చట లెడఁజేర్చి వనరి వనరి, యింతి విలపించెఁ గలకంఠులెల్లఁ గదియ.

క. కాంతారత్నం బిటు ల, క్కాంతారమునందు వగవఁగా ఫలముల క
చ్చెంతఁ జరియించుమునిసుతు, లంతయు విని వచ్చి చూచి యరుదంది వెసన్.

శా. ఆవాల్మీకులచెంత కేఁగి నతు లై యయ్యా విముక్తాబ్జ యా
శ్రీవామాక్షియె ధాత్రికిఁ దిగినజేజేరాజు దేవేరి యో
నా వెల్లొందులతాంగి యో ర్తు వనిలోనఁ దీన యై బెట్టు వా
పోవఁ గన్గొని తెల్ప వచ్చితిమి యప్పూఁబోఁడిఁ గానఁ దగున్. 307

చ. అని మునిబాలకుల్ తెలుప నమ్ముని యాంతరదృష్టి సంతయుఁ
గని రఘురాము దేవి జనకక్షితిపాత్మజ యంచుఁ బల్కి గ్ర
క్కున నటు లర్ఘ్యపాత్రఁ గొని కొల్చుచు వెంబడి నేఁగుదేరఁ బా
యనిదయ నెమ్మనంబు మొనయఁ జని గాంగతటంబుచెంగటన్. 308

చ. ఉడుగక తేరు చన్న దెస నూనినచూడ్కులుఁ గన్గెలంకులఁ
విడువక పాఱునశ్రువులవెల్లువ లూఱట లేనియూర్పులుఁ
గడ యిడ రానివంత యెడ గాంచనిచెక్కిలి కేలు ధూళి బ్రుం
గుడువడు మేనునుఁ గలిగి కుందెడిజానకిఁ గాంచి కూరిమిన్. 309

శా. చేరఁ బోయినఁ జప్పు డింత వినియాసీతాంబుజాతాక్షి య
క్కారుణ్యాంబుధి నత్తపోధనమణిఁ గన్నీరు లేఁజెక్కులఁ
జాఱఁ జెప్ప లొకింత యెత్తి కని విశ్వాసంబు నిశ్వాసముఁ
మీఱఁ బెట్టుగ నేడ్చుచుఁ జరణసామీప్యంబునఁ బ్రాలినన్. 310

మ. యతిమూర్ధన్యుఁడు బుజ్జగించి వగ పేలా పుత్రి నీసద్గుణో
న్నతి నీభర్త యెఱుంగియుఁ బ్రజలనిందల్ దాల్మి గుందింపఁగా
ధృతి నీతెం పొనరించె నింతయు మనోదృష్టిఁ విచారించి వ
చ్చితి నన్నుఁ బ్రియాతిథిం గనుము వైదేహీ తపోవృద్ధికిన్. 311

చ. అఱుమర యేల నే నిలుచునాశ్రమదేశము నీదె కాదె నీ
కెఱుఁబటికంబు లేక యిఁక నిచ్చట నున్నతపస్వికాంత లం
దఱు నుచితోపచారము లొనర్పఁగలారు వివేకశాలినుల్
మఱుతురె తెల్వి దైవగతి మాన్పఁగ నెవ్వరికైన శక్యమే. 312

చ. జనకుఁడు తండ్రి సద్గుణవిశాలుఁడు పంక్తిరథుండు మామ దు
ర్జనభుజగర్వవైభవవిరాముఁడు రాముఁడు భర్త నీకు నీ
వనుపమధర్మమర్మనిధి వజ్రతఁ జెందకు నాథునాజ్ఞఁ జే
కొని చరియింపు మేల వెత గుందెద వర్ఘ్యముఁ గొమ్ము మానినీ. 313

క. అమ్మా యూరక వగవక, లెమ్మా నావనము నీకు లీలావన మా
రమ్మా యివె జలములు చే,కొమ్మా నీముఖము గడిగికొమ్మా యనుచున్. 314

వాల్మీకి సీత నూఱడించి తనయాశ్రమంబునకుఁ దోడ్కొనిపోవుట

ఆ. అనునయించి యర్ఘ్య మాయమ కిప్పించి, మౌనిమణి నిజాశ్రమంబునకును
గూర్మితోడఁ దోడుకొనిపోయె నిర్వ్యాజబంధుజనులుగారె బ్రహ్మమునులు.
క. సీతాసతితో నిటుల ప్ర, చేతసునిసుతుండు వనముఁ జేరి తనకు సం
ప్రీతి మెయి నతు లొనర్చుమ,హాతాపససతులఁ జూచి యతులమతి ననున్. 316
ఉ. రాజకులాభిరాముఁ డగురాముని దేవి విదేహ థారుణీ
రాజకుమారి పం క్తిరథ రాజబిడౌజుని పెద్దకోడ లీ
రాజముఖీలలామ యలరాజసహోదరిఁ బోలు నీమెకున్
బూజలు సేయఁగాఁ దగు దపోధనకాంతలు మీర లందఱున్. 317
చ. చెడుగులు రావణాసురునిచేఁ జెఱ వోయినకాంతఁ దెచ్చి యే
లెడు నని తన్నుఁ బల్కినఁ జలించి రఘూద్వహుఁ డీమెసద్గుణం
బెడఁద నెఱింగియున్ సడి సహింపక కానల కంపినాఁడు మీ
రెడపక యీమెఁ బ్రోవుఁ డని యింతిని వారల కప్పగించినన్. 318
ఉ. వారు మహాప్రసాద మని వామవిలోచన గారవించి యెం
తోరహిఁ బర్ణశాలలకుఁ దోడ్కొని పోయి యథోచితంబుగా
సారెకు వంతు లూని యుపచారము సేయుచు నుండి రంత న
క్కారుణికుండు చెండె నతికాతుక మూఁఅడిలెక వధూటియున్. 319

సీ. రంగారుబంగారుచెంగావులు ధరించుశృంగారవతి నారచీర లూనె
భూజనంబులు మెచ్చుభోజనంబు లొనర్చుకమలాక్షి కందమూలములు నమలెఁ
జంద్రకాంతవిశాలచంద్రశాలల నుండుజవ్వని మునిపర్ణశాల నుండె
మరులుతో శ్రీరామునురమ్మునై ఁ బవళించుబాలికామణి యొంటి పవ్వళించెఁ
తే. గన్నుసన్నల శుద్ధాంతకాంత లాచ,రించుసేవలు మెచ్చునికాంచనాంగి
యొగ్గె మునిముగ్ధకాంతాకృతోపచార,విధికి నెంచ నసాధ్యంబు విధికిఁ గలదె.
ఉ. అక్కడ లక్ష్మణుండు నటులాతురుఁ డై చనుచుండి త్రోవలో
స్రుక్కుచు సద్వినీతుఁ డగుసూతునిఁ జూచి సుమంత్ర చూచితే
యక్కట నిర్నిమిత్తము ధరాత్మజ కెంతయుపాధి వచ్చెఁ దా
నెక్కటి నైతి నంచు వెత నెక్కడఁ బ్రాణము వీడునో కదే. 321
చ. అడవులఁ బెక్కునా ళ్లిడుమ లంది విభుం బెడఁబాసి దైత్యచేఁ
బడి యట నెవ్వరున్ బడనిపాట్లకు లోనయి ప్రత్యయార్థ మై
యడరెడుచిచ్చుఁ జొచ్చి యతియత్నమునన్ సుఖ మింత చెందినన్
గడపట జానకీసతికిఁ గాపురమున్ గడతేఱు దాయెఁగా. 322

మ. శివుకోదండము ద్రుంచె వాలి నడఁచెఁ జేపట్టు సుగ్రీవునిఁ
బ్లవగశ్రేణుల నేలె సారజలధిఁ బంధించెఁ బౌలస్త్యునా
హవభూమిఁ దెగటార్చె నీవనితకై యర్కాన్వయస్వామి య
ట్టివధూటిఁ బెడఁబాసి నిల్పఁగఁ గలండే తాల్మి చిత్తంబునన్. 323

క. జను లంద నాడుకొనియెద, రని కద పతి సీత విడిచె నవనిజతాపం
బున నగుపాపము జనులదొ, జననాథునిదో గణింపు సారథి యనుచున్. 324

చ. వగచుచుఁ బల్కులక్ష్మణునివాక్కులు సారథి యాలకించి కేల్
మొగిచి వచించె నేల వెత మోదము ఖేదముఁ గాలపద్ధతిఁ
దగులుచు నుండు నెవ్వరికి దైవముముందరఁ బౌరుషంబు పెం
పగునె మహాత్మ తొల్లి బుధు లాడినమాటలు విన్ము తెల్పెదన్. 325

సుమంత్రుండు లక్ష్మణునకు దుర్వాసువాక్యంబులఁ దెలిపి యూఱడించుట

తే. ధర్మనిధి యైనమీతండ్రి దశరథావ,నీశుఁ డొకనాఁడు నిజపురోహితునిఁజూడ
దలఁచిరథమెక్కి సూతకృత్యంబునేను, బూనఁగవసిష్ఠమునివనంబునకుఁబోయి. 326

ఖా. ఆసత్రంబున కేకవార్షికమఖవ్యాసక్తిమై వచ్చి దు
ర్వాసుండుఁ గురుచెంత నున్కిఁ గని దీవ్యద్వహ్నిభానుద్యుతుల్
భాసిల్లం దగువారిఁ జేరఁ జని సద్భక్తిఁ నతుల్ నేసి త
త్పార్శ్వసన్నిధంబున కుబ్బుచుఁ గొలిచి భూపాలుండు వర్తిల్లఁగన్. 327

తే. అతిథి వైతివి మాయింటి కధిప యనుచుఁ
గందమూలాదికములు వేడ్కల నొసంగి
తామును భుజించి యమ్మునుల్ తగినమాట
లాడుచు వసింప నవసరం బరసి విభుఁడు. 328

క. అలదుర్వాసోమునిఁ కం,జలిఁ జేసి మహాత్మ రామచంద్రుం డెన్నా
ళ్లిల యేలుఁ గొడుకు లెందఱు, గలిగెద రాయుగిప్రమాణగతి యెయ్యదిదొ. 329

తే. అతనితమ్ములబ్రతు కెట్టి దనఁగవంశ
మవని నెందాఁక వర్తించు ననఘుచరిత
యాన తీఁ దగు నింతయు ననినఁ గరుణ
పొడమి మీతండ్రి కయ్యత్రిపుత్రుఁ డనియె. 330

క. అనఘా నీతనయాగ్రణి, విను మీధరఁ బదునొకండువేలేం డ్లేలుఁ
మునులెంచఁ బెక్కుయాగము, లొనరించుఁ బిదపఁ బుత్రయుగ్మముఁగాంచున్.

క. అం దగ్రసుతు నయోధ్యకుఁ, బొందుగఁ బతిఁజేయు నాప్తబుధమంత్రిసుహృ
ద్బృందముతో నానందముఁ, బొందుచుఁ దుది బ్రహ్మలోకమునకుఁ బోవున్. 332

ఆ. కొదువమునురుపుత్రకుల కిర్వురిరువురు, పుత్రు లొదవి యన్యభూము లేలఁ
గలరు పెద్దకాల మిల నిల్చు నిక్ష్వాకు,వంశ మింకనొక్కవార్త వినుము.

మ. ధరణీజ బెడఁబాసి రామవసుధాధ్యక్షుండు పెక్కేండ్లు త
ద్విరహం బొండెడికారణంబు గల దావృత్తాంత మే మంటివా
పరిపాటిక వినిపింతు విన్ము దివిజుల్ భంగించినక్ దైత్య్ లా
తురు లై ముక భృగుపత్ని మర్వ్ సొర నెంతోకూర్మి నక్కాంతయున్. 334

ఆ. వారి కభయ మిచ్చి వైరుల వారింప, నసురవైరి చేరి యప్పురంధ్రి
శిరము చక్రధార ఛేదించి దైత్యుల, సంహరింప భృగువు చాలఁ గినిసి. 335

ఉ. దేవుఁడ వంచు నిన్ను వినుతింపుదు రందఱు నింత క్రూరతక్
స్త్రీవధ యెట్లు చేసితివి శ్రీధర యీకొల చెంద కుండఁగాఁ
బోవునె మానవత్వమున భూమిని నీ వికఁ బుట్టి యాత్మ ప
త్నీవిరహార్తి వందురు మనేకదినంబు లటంచుఁ దిట్టినన్. 336

క. హరి కిచ్చినయాశాపము, పొరసె నతని మరల ఋషులబోధల నతఁ డా
హరిఁ బొగడి మాన్చె శాపము, హరికథ లెఱ్ఱిన మేలె యది యేల నృపా. 337

క. ఆభృగుశాపము వారిజ,నాభుఁడు వహియించి నీకు నందనుఁ డయ్యెన్
నీభాగ్య మెంచఁ దగునె క,దా భూవర రామఁ డొందు దత్కలమింకన్. 338

క. హరి కైన హరున కైనఁ, బరమేష్ఠికి నైన విప్రభాషలు త్రోయన్
దర మగునే యని లీలా, హరుఁ డమ్మని దెలుప నృపతి యద్భుతమందెన్. 339

తే. ఈరహస్యంబు పురిఁ జేరునెడ నృపాలుఁ, డానతిచ్చిన నే వింటి నంతె కాని
యెవ్వరు నెఱుంగ రీవార్త నిపుడు పొగుల, సనఘు లెల్పితినిదినిల్పుమాత్మయంద.

చ. కతిపయవర్షముల్ చనినఁ గార్యము లన్నియుఁ దీర్చి రామభూ
పతి మిము మున్నుగాఁ బనిచి బ్రహ్మపదంబున కేఁగు సీతకై
వెత పనిలే దనక ధృతియు వేడుకయుక వహియించి లక్ష్మణుం
డతని నుతించుచుక జని రయంబున గోమతిఁ జేరె నాఁటికిన్. 341

క. మఱునాఁ డరుణోదయమున, నరదము సూతుండు వన్న నతఁ డెక్కి మహా
త్వర మధ్యాహ్నములోపల, నురవినుతాయోధ్యయగున యోధ్యకుఁజనియెన్.

వ. చని డీనాననుం డై పురద్వారంబు సొచ్చి యచ్చట నెవ్వరిక జూడక తలవంచి
కొని రాజమార్గంబునక జనుచున్నతనదైన్యంబును జానకీశూన్యం బైనరథం
బునుక గనుంగొని పురజనులు గుంపులు గూడుకొని సవసవగా నిన్న మనము
విన్నది నిజం బై తోఁచుచున్నది చూడుఁడు చూడుం డని గుసగుసలక బోవు
వారు నింత లేసిసంసారచ్ఛేదంబులు మనయూరిపుణ్యస్త్రీలవలననేక్ దా యయ్యె
నింక నేనోరుపెట్టుకొని మాటలాడుద మనువారు నింతమాత్రంబునకే రామ
భూకాంతుం డింతసాహసంబు సేయవచ్చునే యనువారు నిట్టిసాహసంబుచేయ
కున్న నిమ్మహాపవాదంబు భూపాలుం డేపగిదిక బాపుకొన నోపుననువారు నట్టి

రట్టు వినినప్పుడె చెట్టువడి పుట్టినకోపంబు పట్టఁజాలక పాపపుణ్యంబులు కట్టిఁడి
ప్రజలమొఁదఁ బెట్టి పట్టభద్రుం డిట్టిబెట్టిదంపుఁబనిసేసె నతని నట్టిట్లనఁగూడునే
యనువారు నెఱుక మాలి మొఱకుతనంబుతో నట్టిపరమపతివ్రత బలికిన వారు
చల్లగాఁ బ్రతికెద రనువారును వీరిబ్రతుకు బంగారమయ్యె నిప్పుడు బంగారు
వంటికాఁపురంబు విడిచి యాశ్యాంగారవతి కాఱడవులఁ బడి బడలికతో నడలు
చున్నది గదా యనువారును బూచినతంగేడువలె సింగారించినరథంబువలెఁ
గన్నులపండువగునిండుచూలాలి నడవులపాలుసేసితాళవచ్చునే మనజనపాలుం
డేలాగునఁ దాల్మి దాల్చి నిల్చినవాఁడో యనువారును నిందు వేవురు గలిగి
దిక్కులేనిదానివలెఁ గానలఁ బడి తల్లీ యెంత సంతాపించెదవో యని సీతా
కాంతఁ దలంచుకొని దుఃఖించువారును దైవమా యిటువంటియగచాట్లు
పగవారికైనఁ దగవు సుమీ యని కన్నీరు నించువారును నై పలుచందం
బులఁ బలుక నాలకించుచు నేనుంగుమొగసాలకడ రథంబు డిగ్గి సుమంత్రుని
సగౌరవంబుగా నింటికిఁ బనిచి నట్టడవులలో మీపట్టంపుదేవిని విడిచిపెట్టివచ్చితి
నని యీగొట్టుమాట దిట్టతనంబుతో నధిపతిఁ జేరి యింక నెట్టు విన్నపంబు
సేయుదు దైన్యరసంబునకు సదనం బగుశ్రీరామదేవునివదనంబుఁ జూచి యేచం
దంబునఁ దాళుదు నని తహతహపడుచు విన్న నై కొన్ని కష్టాంతరంబులు
గడచి రాయంచ లేనికొలంకువలె రత్నంబు లేనిపెట్టియవలెఁ బద్మంబులేనికొలను
వలెఁ జంద్రకళ లేనిగగనంబువలె సరస్వతి లేనిముఖంబువలె రామభక్తి లేని
చిత్తంబువలె సుపకృతిలేనిసంపదవలెఁ గీర్తిలేని బ్రదుకువలె వార్తలేనికవిత్వంబు
వలెఁ గాంతిలేనియద్దంబువలె శాంతి లేనితపంబువలె శాఖ లేనిచెట్టువలె రేఖ
లేనిబొందివలె సకలవైభవంబులు గలిగియు జనకనందన లేనందునఁ జెన్ను
దఱిఁగి విన్న నై యున్న యన్నగరు ప్రవేశించి తదీయగృహాభ్యంతరంబున.344

సీ. ఏకతంబునఁ దొల్లి యింతి పల్కినకూర్మిపల్కులు వాక్రుచ్చి పనవి పనవి
ప్రజలమిథ్యానిందఁ బాటించి వడి నెంత లెగువ నేసిఱి నంచుఁ బొగిలి పొగిలి
యీమాట సౌమిత్రియెఱిఁగింప సతి యేమి యయ్యెనో వనినంచు నడలి యడలి
ప్రాణేశ్వరినిఁ బాసి ప్రాణంబు లిఁక మేన నిలుచునె యని భీతిఁ గలఁగి కలఁగి
తే. యేసుఖము నింక నే లని యెంచి యెంచి
నేత్రముల శోకబాష్పముల్ నించి నించి
సారిగి పలుమాఱుఁ బాన్పుపై నొఱిగి యొఱిగి
యలయువిభుఁ జూచి లక్ష్మణుం డార్తుఁ డగుచు. 344

క. చేరి తమయన్నపాదాం,భోరుహముల వ్రాలి యశ్రుపూరము లే ఁ
పాఱ నడలంగ ధృతి సెడి, యారఘువరుఁ డతనిమస్తమ్రుల ముంచెన్. 345

ఉ. ఆయెడ లక్ష్మణుండు హృదయంబున ధైర్యము పెంచి లేచి భూ

నాయకచంద్రదీనవదనంబున సాశ్రునిరీక్షణావళుల్
డాయఁగఁ జేసి దేవరయలంఘ్యతరాజ్ఞ వహించి సీతఁ గొం
పోయి సురాపగాతటతపోవనభూముల డించి వచ్చితిన్. 346

ఉ. ఆవెత లెన్ని యైనఁ గల వర్కకులాధిప దాఁట వచ్చునే
దైవగతుల్ శరీరికి సదా కలదే సుఖ మార్తిఁ జెందినఁ
బోవునె వచ్చునాపదలు పుట్టి లయించుట కూడి పాయుటల్
జీవులకుఁ స్వభావములు చిన్మయమూర్తివి నీ వెఱుంగవే. 347

చ. వగచుట పాడి గాదు మివువంటిమహాత్ముల కాత్మతత్వముఁ
దగిలి తలంచి చూచినఁ బృథగ్విధ మెయ్యది సచ్చిదాత్మకం
బగుపరమాత్మ వీవు జగ మంతయు నీవు దలంప నయ్యె నా
దిగురుఁడ వైననీకు నుపదేశము నే నొనరించువాఁడనే. 348

చ. అవనిజలాగ్ని వాయుగగనాత్మక మైనప్రపంచ మంతయుఁ
వివిధచరాచరావళులు నీ వయి నిండి వెలుంగుచుండఁగా
నవనిజ యెందుఁ బోయినది యయ్య భవద్వ్యతిరిక్త మైనవ
స్తువొకటి యున్నదే మఱపుఁజూపునఁ జూచి తలంక నేటికిన్. 349

చ. అమలత మిమ్మెఱింగినమహాత్ములె పుత్రకళత్రమిత్రవ
రముపయి మోహ ముంచక విర కివహింపఁగ మీకుఁ జెల్లునే
భ్రమ గొని వందురఁట దరుణిఁ బాసి ధరాపరిపాలనంబు నే
య మఱచె రాముఁ డంచు ననరా ప్రజ లాశ్రితరక్షణోత్సకా. 350

మ. అని బోధింపఁ గలంక జేటి రఘువంశాంభోధిచంద్రుండు త
మ్మునినెమ్మోము ప్రసన్నదృష్టిఁ గని సమ్మోదంబు వాటిల్లె నీ
యనవద్యోక్తిహజారముఁ దొరసి యన్నా నాల్గునాళ్లయ్యె భూ
జనసంరక్షణ మెల్లి కైన ఘటియించఁ బోఁ దగుఁ వెడుకిన్. 351

వ. అని యానతిచ్చి యచ్చండాంశువంశమండనుండు వెండియు ననుంగుఁదమ్మునిఁ
గనుంగొని యి ట్లనియె. 352

మ. సుజనానీకముఁ బ్రోచుచుఁ గుజనులఁ శోధించి దండించుచుఁ
బ్రజ లాయాయెడఁ దెల్పువిన్నపము నొప్పఁ వించు భూపాలనం
బు జనాధీశుఁ డొనర్చి కీర్తి వడయుఁ భోగప్రమత్తాత్ముఁ డై
న జనుల్ దిట్టుదు రిచ్చటఁ నిరయసంతప్తాంగుఁ డౌ నచ్చటన్. 353

క. ఇల జేఁడు సుకృతి ననుచును, బలుమఱు లోపలనె యుండి ప్రజవిన్నపముఁ
దెలియ వినఁడేనిఁ గీ డగుఁ, గల దీయర్థమున నొక్కకథ విను మనఘా. 354

రాముఁడు లక్ష్మణునకు నృగునివృత్తాంతము వచించుట

చ. నృగుఁ డనురాజు తొల్లి యతినిర్మలకీర్తియు బ్రాహ్మణప్రియుం

డగణితవిక్ర మోన్న తుఁ డహంకృతికూన్యుఁడు సత్యవాది నాఁ
బొగడిత కెక్కి రత్నమయభూషణభూషిత లై సవత్స లై
తగుబహుధేనులక్ దినము దానము నేయు మహీసురాళికిన్. 355

చ. అతఁ డొకపుణ్యకాలమున నర్బుదసంఖ్యల మించునైచికీ
ప్రతతి సదక్షిణాకముగ బ్రాహ్మణకోటుల కిచ్చుచోట సు
వ్రతుఁ డగునొక్కవిప్రనిసవత్సకధేను వనేకధేనుసం
గతి నటు రా నెఱుంగ నొకకృష్ణాసురుఁ బిల్చి కృపాలుఁ డిచ్చినన్. 356

క. దానము గొని యతఁ డేఁగిన, ధేనువుఁ గలవిప్రుఁ డాత్మధేనువు నెందున్
గానక బహుదివసంబులు, దీనుం డై వెదకె నెల్ల దేశములందున్. 357

తే. గోత్రఁ గలగోత్రలం దెల్ల గోవ్ర వెదకి
గాత్ర మలయంగ నతఁ డంతఁ గనకలాఖ్య
దేశమున కేగి యం దొక్కద్విజునియింట
దూడతో నున్నతనధ్రోణదుఘను గాంచె. 358

క. కాంచి హర్షించి శబలీ, యంచున్ బిలుచుటయు నొడయఁ డరుదెంచినవాఁ
డంచు నది దూడతోఁ జను, దెంచి తనువు మారొకానంగ ద్విజుఁ డింపొదవన్.

క. తనధేనువు తనుఁ జేరెను, బని యే మెవ్వరికి ననుచుఁ బనివడి వెంటన్
జనుదెంచునావుఁ దోకొని, చన దానము వట్టినట్టికృష్ణాసురుఁ డలుకన్. 360

మ. తగునే నాయిలు సొచ్చి నామొదవు నుద్దండంబుతోఁ గొంచు బా
అఁగఁ జోరత్వము గాక యిత్తెఱఁగు ధీరత్వంబె యం చుద్ధతిన్
సిగ వీడన్ వెనుచక్కిపింజ వదలం జేపట్లకున్ వచ్చినన్
నగి యావిప్రుఁడు వెట్టి యన్యధన మైనన్ నేను గైకొందునే, 361

క. నామొద విది నిక్కువముగ, నేమందలఁ గలిసి తప్పి యిటఁ జేరినదో
యీమొదవుఁ గానకయె యీ, సీమంతయుఁ దిరిగి యలఁతిఁ జెందితి ననినన్. 352

ఉ. ఇచ్చినయట్టిదాత నృగుఁ డీమొదవున్ గయికొన్నవాఁడ నే
నిచ్చటనే వచించెదవె యీయన్యతోక్తులు రాజుచెంతకున్
జెచ్చెర రమ్ము చూత మని చేకొనినాతఁడు వల్కఁ గా దనన్
వచ్చునె యట్టు లైన నని వచ్చె నతండును గోసమేతుఁ డై. 363

ఆ. వచ్చి పెక్కునాళ్లు వసుధేశువాకిలి, గాంచి యతనిసమ్ముఖంబు లేమి
రోసి ద్విజులు నృగుని నూసరవెల్లి వై, పుట్టు మనుచుఁ దిట్టి పోయిరనఘ. 364

శా. ఆశాపంబు నృగావనీశునకు బాహ్యద్వారగుల్ దెల్ప నెం
తే శోకించి నిజాశ్రితాప్తహితమంత్రిశ్రేణి కవ్వుజ్రసం
కాశం బౌద్విజశాపముక్ నొడివి వేగన్ బుత్రు సర్వేష్టమా
ధిశుక్ జేసి నయానయంబులు హితోక్తిం దెల్పి ధైర్యంబునన్. 365

చ. వలియును మండు నెండయును వానయుఁ గాలియుఁ జేర నీనిబ
ల్కలు గటుచేయఁ బంచి యది గన్పడ కుండఁగఁ బుట్టలుక బొదల్
బలువుగ సంఘటింపుఁ డని పల్క నిజాకృతి డించి చొచ్చి యం
దలయుచు నున్న వాఁ డిపుడు నానృగుఁ డూసరవెల్లిరూపునన్. 366

రాముఁడు లక్ష్మణునకు నిమివృత్తాంతముఁ జెప్పుట

క. కావున మత్తుం డగునృపుఁ, డావిధమునఁ హానిఁ జెందు ననఘా నిమి యఁ
భూవరుఁడును గురుశాపము, చే వనరుట మత్తవృత్తిఁ జెందియ కాదే. 367

ఉ. ఆకథ యెట్టు లన్న విను మాదియుగంబున సూర్యవంశజుం
డై కొమరొందుచుండు నిమి యఁజనినాథవరుండు శత్రుశి
క్షాకుశలుం డతండు రహి గౌతమమౌనివనంబుచెంత లో
కైకమనోహరం బగుమహాపురి యొం డొనరించి దానికిన్. 368

ఆ. వల్లుసౌధవిజిత వైజయంతయు గానఁ వైజయంత మనెడివరసమాఖ్య
యమరఁ జేసి యచట నమరనాథునిఁ బోలి, యవని నేలుచుండి యాఘునుండు.

క. గురునిభుఁ డనఁ దగుతనకుల, గురునిఁ గని యొక్కనాఁడు గురుమతి నే న
ధ్వర మొకటి సేయఁ బూనితిఁ, గరుణఁ మీ రది వహించి కడతేర్చుఁ డనన్.

ఉ. ఆర్యశిఖావతంస మతఁ డాతనికి ట్లను నన్ను మున్నె య
ధ్వర్యతకుఁ వరించె మఖవంతుఁడు తన్ముఖ మైన భూమిభృ
ద్వర్య భవన్ముఖంబునకు వచ్చెదఁ దాళు మటంచుఁ బోయినఁ
గ్రౌర్యముతోఁ నృపాలకుఁడు గౌతమమౌని వరించి చెచ్చెరన్. 371

శా. భృగ్వత్రిచ్యవనాదు లైనబుషుల్ఁ బిల్పించి ప్రార్థించి ము
త్వగ్వర్గంబుగ వారిఁ జేకొని తదాదేశా ప్తి శీతాచల
ప్రాగ్వేశ్వంభరి యజ్ఞశాలఁ దగ శుంభత్సంపదఁ దద్ధరా
భృగ్వంశాగ్రణి దీర్ఘసత్రము జగంబుల్ మెచ్చుఁ జేసెఁ రహిన్. 372

ఆ. అయిదువేలయేఁడు లడిగినవారికి, లేదు నాక వరమణీదుకూల
భూషణాన్నదానములఁ దృప్తిఁ గావించె, నతనికలిమిఁ బొగడ నలవి యగునె.

ఉ. అంతకుమున్నె యింద్రుమఖ మైనఁ దదర్చితుఁ డై యరుంధతీ
కాంతుఁడు వచ్చి యంతయును గన్గొని నన్ను గురుఁ దృజించి దు
శ్చింత మఱొక్కనిఁ గురునిఁ జేసికొనెఁ నిమి వీనికండ క్రొ
వ్వింతయు నేఁ డడంతు నని యల్కను వాకిటఁ గాచి యున్నెడన్. 374

ఆ. బడలి పగలు నాక పవళించి నిమి యంతి, పురమునందు నిదుర వోవు చున్కి
నెఱుఁగఁ డవ్వసిష్ఠుఁ డే తెంచి కాచుట, యిలఁ బ్రమత్తజనుల కెఱుక గలదె.375

చ. ఇటుల ముహూర్తమాత్ర మవనీంద్రునివాకిటఁ గాచి రాక యుం
డుటకు సహింప కాయజతనూజుఁడు కాయజుమే నడంచుఁగా

ర్జటివలె మండి నఁ విడిచి జన్నము సేసియుఁ జెంతఁ జేరఁ డీ
కుటిలుఁడు వీఁ డనంగుఁ డయి క్రమ్మరుఁ గాకని శాప మిచ్చినన్. 376

ఉ. ఆయనశాప మెట్టిదొ నృపాగ్రణికాయము వీడె నప్పుడే
కాయముకంటె ముందు కడగాఁ జనె నిద్రయు నివ్విధంబు భూ
నాయకుఁ డాత్మలోఁ దెలిసి నన్ను వృథా శపియించి నాతఁడున్
గాయముఁ బాసి గాసివడుఁ గా కని క్రమ్మఱ శాప మిచ్చినన్. 377

క. ఇతరేతరశాపోక్తుల, యతియును నృపతియు విదేహు లై రప్పుడు దుగి
ఖితుఁ డయి వసిష్ఠమునిశత,ధృతికడకుఁ బోయి తన్నుఁ దెలిపికొని యనున్

మ. నిమిశాపంబున స్థూలదేహ మడఁగెఁ నే సూక్ష్మదేహంబుతో
నమరారాధ్య భవత్పదాబ్జములు డాయఁ వచ్చితిఁ స్థూలదే
హముఁ బ్రాపించునుపాయ మేమి యిఁక నెం దావిర్భవింతుఁ దయా
సుముఖత్వంబున నానతీయఁ దగు నంచుఁ దీనుఁ డై వేఁడినన్. 379

క. పరమేష్ఠి వలికె మిత్రా,వరుణుల తేజంబు సొచ్చి వారలవలనఁ
ధర నీవ యోనిజుఁడవై, భరియింపుము దేహ మనుచుఁ బంచిన నతఁడున్.

ఉ. ఆవిధి యానతిచ్చినక్రియఁ వరుణాలయ మొందె నంత మి
త్రావరుణుల్ పయోధితటధారుణిఁ గ్రుమ్మరుచుండి యొక్కలీ
లావనవీథి నూర్వశి మెలంగుట గన్గొని రందు మిత్రుపై
నావగలాఁడిచూపు లొలయఁ దమి నాతఁడు మన్మథార్తుఁ డై. 381

ఆ. చానఁ గదిసినంతఁ జరమధాతువు జాఱి, నది గ్రహించి ఘటమునందు డించి
వరుణుచెంత మెలఁగ వరుణుంగు కామించి, సంభ్రమించికదియ సకియ పలికె.

క. మిత్రుఁడు వరించె దొలుతఁ గ,ళత్రముగా నింక మీరు లక్షించుటకుఁ
బాత్ర మగునేని మామక, గాత్రము దిలకించి సుఖముగైకొనుఁ డనినన్. 383

తే. దానితిన్ననినుఁ బల్కఁ దానికుల్కఁ
దానియొయ్యారమును మెచ్చి తాల్మి నిలువ
లేక వరుణుండు గూడ స్ఖలించెఁ దేజ
మదియు మునుపటిఘటమందె యతివ యుంచె. 384

ఉ. అందుల కల్గి మిత్రుఁడు డతివా నను ముందర నెంది యుండియుఁ
నిందకుఁ దాళి యవ్వారుణునిఁ గదియఁ జన నీకు ధర్మమే
యిందున భూమియందె వసియించి పురూరవుభార్యవై సడిఁ
బొందు మటంచుఁ దిట్టి ఘటిఁ బుట్టి రగస్త్యవసిష్ఠు లిర్వురున్. 385

క. చనియె నగస్త్యుఁడు తపమున, కినవంశాంభోధిచంద్రుఁ డిక్ష్వాకుఁడు దో
కొని వచ్చె నవ్వసిష్ఠునిఁ, దన కెప్పటివలెఁ బురోహితత్వ మొనర్పన్. 386

వ. ఇది వసిష్ఠు జన్మప్రకారం బింక నిమిరాజవృత్తాంతంబుఁ దెల్పెద వినుమని రామ
భూకాంతుం డూర్మిళాకాంతున కిట్లనియె. 387

మ. నిమిదేహంబు మణీమయాభరణపంక్తిక వస్త్రమాల్యానులే
పములక మౌను లలంకరించి విధి యొప్పక యాగశేషంబు పూ
ర్ణము గావింప నిజాంశముల్ గొనుట నానందించి బృందారకుల్
గుమి యై పల్కిరి ముక్తదేహుఁ డగునాతోణీశమూర్ధన్యతోన్. 338

మ. నిమిరాజేంద్ర నిరంతరాయదశఁ జెందెక నీమఖం బాత్మభా
గములక ద్భప్తుల మైతి మందఱము నింక గోరు మేకోర్కి యై
న ముదం బొందఁగ నీ కొసంగెద మటన్నక బ్రాణిసంఘుంబు నే
త్రములక నిచ్చలు నిల్వనిం డనియె నాతం డిచ్చి రద్దేవతల్. 339

క. నిమి నిల్చుటఁ గనుఱెప్పలు, నిమిషము లనుఖ్యాతిఁ జెందె నిమిదేహము సం
యములు సురల్ మథియింపఁగ, నమితగుణాకరుఁడు జనకుఁ డచ్చటఁ బొడమెన్.

ఆ. వీతదేహ ముద్భవించిననెల వౌట, నితఁడు దగె విదేహుఁ డనెడుపేర
మథనజాతుఁ డగుట మిథి యన వర్తిల్లె, నతనిప్రోలు మిథిల యనఁగఁ దనరె.391

మ. అనిన లక్ష్మణుఁ డద్భుతం బొదవ రామాధీశు నీక్షించి దే
వ నిమిక్షోపతి సత్యధర్మకరుణావర్ధిష్ణుఁ డయ్యక వసి
ష్ఠునకుక గ్రమ్మఱ శాప మిచ్చె ఋషు యచ్చోఁ గన్నఁ బెం పొందఁడే
తనకుక గోపము చెల్లునే యనిన సీతానాయకుం డి ట్లనున్. 392

రాముఁడు లక్ష్మణునకు యయాతివృత్తాంతము చెప్పుట

ఉ. ఆంతరవైరి గాదె యనఘూ పెనుకోపము తద్విముక్తుఁ డై
క్షాంతి వహింప నొక్కనికి శక్యమె తొల్లి యయాతిధారుణీ
కాంతున కింత చెల్లినది ఖ్యాతి వహించినయన్మహాత్మవృ
త్తాంతము కొంత దెల్పెదఁ బ్రియం బెనయక వినుమంచు నిట్లనున్. 393

ఉ. ఆతతనీతి మించునహుషాధిపసూతి ప్రభాకరప్రతి
జ్యోతి కృతాధ్వర త్రిదశహూతి నిరీతి గుణాతిమానిత
ఖ్యాతి ధరాభిరక్షణచణాంచితహేతి మహావిభూతి స
ద్వ్రతవినీతి బంధువశితాతి యయాతి జితాభియాతి యై. 394

క. వృషపర్వాభిధదివిష, ద్విషదగ్రణిపుత్రి దైత్యదేశికపుత్రిక
వృషభార్వాతులితుఁ డతులిత, వృషపర్వుఁ డతండు దాఁ బరిణయమ్మయ్యెన్.395

తే. మేదినీభర్త తొలుత శర్మిష్ఠవలనఁ
బూరు సితకీర్తిగంగాంబుపూరుఁ గనియె
యానకలహంసి యగుదేవయానవలన
నవ్వెనుక శత్రుభయదునిఁ యదునిఁ గనియె. 396

చ. దయ వృషపర్వపుత్రియెడఁ దద్దయు నుంచి యయాతి భార్గవ
ప్రియసుత నాదరింపక చరింప యదుం డది చూచి తల్లి కెం
తయు నెగఁబోసి రోస మెదఁ దారొక్కఁ జేసిన నామె మందబు
ద్ధి యయి గురుఁ దలంప నరుదెంచె భృగూద్వహుఁ డుజ్జ్వలద్ద్యుతిన్. 397

క. అరుదెంచి యతఁడు సుత తన, చరణాంబురుహంబుల శ్రుజలములఁ గడుగఁ
వెఱఁగంది యేల తల్లీ, పరితాపముఁ జెందె దనుచుఁ బలుమఱు నడుగన్. 398

ఉ. కన్నులనీరు చెక్కులను గాల్వలు గట్టఁగఁ బుత్రి వల్కఁ నో
యన్న మఱేమి తెల్పెద యయాతి నదావృషపర్వపుత్రిక
మన్నన సేయుఁ గాని యొకనాఁడును నన్నుఁ దలంపఁ డింతయుఁ
విన్నప మాచరించి నిను వీడొక్కని మేను త్యజింప నెంచితిన్. 399

క. పతి సపతిఁ గూడుకొని యవ,మతి నేసిన బ్రతుకుకంటె మగువకు మేలౌ
మతిఁ దలఁప జలవిషానల, గతులఁ బ్రమృతిఁ జెందు నుపమ గాంచుటలనినన్. 400

మ. తనపుత్రిఁ గరుణించి మాను మిఁక సంతాపంబు నాతల్లి యా
వనగర్వంబున నిన్నుఁ గైకొననిభూవజ్రాయుధుం డింతటఁ
గనుఁ గా కెంతయు వృద్ధభావ మనుచుఁ గావ్యుండు శాపించి పో
యిన జీర్ణించియు మామపై నలుగఁ డయ్యెఁ రాజు సామాన్యుఁడే. 401

మ. జరతత్వం బటులఁ వహించి శశవంశస్వామి భోగస్పృహా
పరుఁ డై జన్మన మగ్రపుత్రుఁ డొసఁగఁ బ్రాపించి పెక్కేఁడు లి
ద్దఱుదేవేరులతో సుఖించి ప్రజలఁ ధర్మస్థితిఁ బ్రోచి య
ధ్వరముల్ సేసి ధనార్థులఁ మనిచి యంతఁ దృప్తి హాటిల్లినన్. 402

క. తనముదిమి తాను గొని జ,న్మనము కుమారున కొసంగి వానిఁ జనపా
లనఖేలనలోలునిఁ గాఁ, బొనరిచి యాసుకృతి సనేఁ దపోవనమునకున్. 403

ఆ. యదుఁడు తండ్రిమాట కెదురాడియతనిశా, పమున రాజ్య భరణవిముఖుఁడయ్యెఁ
గ్రూరసంతతులకు గురుఁడయ్యెఁ బిత్రనింద, చేయువాఁడు కీడుఁ జెందు టరుదె. 404

క. పూరుఁడు గురూక్తిఁ జేకొని, ధీరుండై కీర్తిఁ గని ప్రతిష్ఠానపురా
ధారుం డై యిందుకులో,ద్ధారుం డై భూమి యేలెఁ దండ్రి తెఱఁగునన్. 405

ఉ. గాత్రముఁ బాయు మంచు గురుఁ గ్రమ్మఱ దిట్టి తదుద్భవవ్యథా
పాత్రమనస్కుఁ డయ్యె నిమి భార్గవుఁ గ్రమ్మఱఁ దిట్ట నోపియుఁ
క్షత్రియధర్మ మూని గుణశాలి యయాతి శమించెఁ గ్రమ్మఱ
ధాత్రియు నేలె సౌఖ్యమయతఁ విలసిల్లె నుతింపఁ జెల్లదే. 406

ఆ శ్వా సాం త ము

క. అని యివి మొదలయినపురా, తనపుణ్యశ్లోకకథలు తనతమ్మునకుఁ
వినిపించుచు దినశేషం,బును రాత్రియుఁ గడపె రామభూవరుఁ డెలమిన్. 407

ఉ. నిడుఁగవతీశవంశనలినీదినరాజనరాజయస్పృహా
ద్వీడ్యవసచ్ఛటానలదుదీర్ణవిలోకవిలోకభూపరి
వ్రాడ్యమశుద్ధబుద్ధిగృహవర్తనభోగ నభోగథారుణీ
రుడ్యతకేళికాదనగురుక్రమసారమసార విగ్రహా. 408

క. కాళిందీహ్రదలోలుప, కాళియఫణగంగనటనఘటనావేళా
వేలార్తిమద్భుజంగమ, బాలాసంస్తవనలోల పావనశీలా. 409

మత్తకోకిల—

నారదాదిమునీంద్రచాతకనారదాభశరీర సం
సారసారసగర్వనిర్హృతిసారసారసవైర బృం
దారకాహితయోధయూథవిదారకాశుగవార నీ
హారపారదశారదాహరహారపాండుయశోనిధీ. 410

గద్యము. ఇది శ్రీమదనగోపాల కృపాలలితకటాక్షవీక్షాసమాసాదిత చతుర్విధాన
వద్యకవిత్వవిద్యావధానాధునాతన భోజరాజ సకల విద్వజ్జనాభివర్ణితోదీర్ణ
వితీర్ణవైభవాధగకృతరాజరాజ రాజయోగసామ్రాజ్య లక్ష్మీవిలాస ధురంధర
ధరాధిప సభాంతరస్తవనీయ నయకళాయుగంధర బంధురమనీషావిశేషమంథాన
వసుంధరాధర శోధితాగణిత గణితశాస్త్రరత్నాకర వినయాదికగుణరత్నాకర
కంకంటివంశపయఃపారావార పరిపూర్ణసుధాకరాప్పయామాత్య సంక్రందన
నందన విజ్ఞానవిభవ విజితసనందన విష్ణుమాయావిలాసాభిధాన యక్షగాన
నిర్మాణప్రవీణతానిధాన పాపరాజప్రధాన ప్రణీతం బైన శ్రీమదుత్తరరామా
యణం బనుమహాకావ్యంబునందుఁ షష్ఠాశ్వాసము.

శ్రీరస్తు

శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః.

శ్రీమదుత్తరరామాయణము

సప్తమాశ్వాసము



లలితమిత్రవిందా
బాలామృదులోరునిహితపదపంకజ భ
ద్రాలోలలోచనాకచ
కీలితనవహేమదామ కితవవిరామా. 1

తే. అవధరింపుము రామచంద్రావనీంద్ర,వర్యఁ డీరీతి నవ్విభావరిఁ గ్రమించి
కల్యమున లేచి సంధ్యాదికములు దీర్చి,కొలువుసింగారమై సభాస్థలికిఁ బోయి. 2

సీ. భరతాదిసోదరుల్ ప్రణతు లై యట నిల్చి కనుసన్నఁ బనిచినపను లొనర్పఁ
బ్రేమమీఱు వసిష్ఠవామదేవాదికుల్ మొనసి యాశీర్వాదములు ఘటింప
స్వామి పరాకు హెచ్చరిక హెచ్చరి కంచుసారెఁ గంచుకులు హెచ్చరిక దెలుప
మంత్రులాశ్రితులు సుమంత్రాదు లెడనెడ నెలమితోఁ బొడగని కొలువుసేయ
తే. గములుకొని మన్నెదొర లూడిగములు సలుప
హైమసింహాసనంబుపై నధివసించి
యుదయగిరి నిల్చుప్రాన్నుతో నుద్ది యగుచుఁ
బెద్దకొలు వుండె దశరథు పెద్దకొడుకు. [జూచి
తే. ఇవ్విధంబునఁ గొలువుండి యినకులుండు, మ్రోలనిలుచున్న లక్ష్మణుమోముఁ
యీవు మొగసాల కేగి యం దెవ్వరేని, మనవిగలవన్నఁదోడితెమ్మనుచుఁ బనుప.

చ. అతఁడు మహాప్రసాద మని యప్పుడె వాకిటి కేఁగుదెంచి యం
దతినిబిడంబుగా నిలిచినట్టిప్రజఁ గని రామధారుణీ
పతి యపు డానతిచ్చినసుభాషిత మందఱతోడఁ దెల్పినఁ
బ్రీతిజను లెల్ల నాయనకుఁ జేతులు మోడ్చి వచించి రింపుగన్. 5

తే. చంద్రుఁబోలినశ్రీరామచంద్రుమోము,గన్నులనుజూడఁగోరుటొక్కటియకాక
యనఘుపరిపూర్ణకాముల మైనమేము,విన్నపము చేయుమనవి యేమున్నదిపుడు.6

సీ. భద్రేభములయందె పాయనిమదవృత్తి మధుకరావళియందె మలినగుణము
చంచలాలతలందె చంచలభావంబు చెలులనెన్నడలందె యలసగరిమ

మిథునసంగతులందె మించుబంధము లెల్ల నలయర్ధచంద్రునియందె కొఱఁత
కడిఁదిపుట్టలయందె ఘనతరాహిభయంబు లపరపక్షపురాత్రులందె తమము

తే. ప్రతిపదాదులయందె తీఱనిప్రదోష
మాత్మవిదులసమాధులయందె మఱపు
గాని మఱియొందు వెదకియుఁ గానమయ్య
రఘుకులస్వామి పాలించురాజ్యమునను. 7

సీ. కాననంబులయందె కాదుగా సుమనోవిలాససంపద ప్రజలకును గలదు
గంధసారమునందె కాదుగా సంతతామోదంబు భూజనమునకుఁ గలదు
గగనాంతరమునందె కాదుగా ఘనలక్ష్మి తఱచుగాఁ బౌరసంతతికిఁ గలదు
కనకాంబరమునందె కాదుగా సుగుణసందోహాప్తి జానపదులకుఁ గలదు

తే. కలితవిక్రమధానుష్కకరమునందె, కాదుగా ధర్మ మిలనెల్లఁ గలదు రామ
చంద్రుఁ డెప్పుడుఁ బరిపూర్ణచంద్రలీల, రాజ్యమొనరింప నేమికొఱంత యనిన. 8

శ్రీరామునితో భిక్షుతాడిత మైనయొకశునకంబు తనవృత్తాంతంబుం దెలిపికొనుట

క. ఆలించుచున్న నచటికిఁ, గొలేయక మొకటి వచ్చి కడువడి నెత్తిన్
గీలాలధార దొరఁగఁగ, దూలుచు మొఱ సేయ లక్ష్మణుఁడు కని కరుణన్. 9

తే. చేరఁ జని యేల నీనడి శిరము పగలె, నిచట మొఱసేయుటకు నేమి హేతువనిన
నగతికుల కెల్ల గతి యైనయధిపుతోడఁ, గాని నేఁ దెల్ప నని భషకంబు వలుక. 10

తే. మంచి దని స్వామికడకు లక్ష్మణుఁడు వోయి
వినయమునఁ దొల్లఁ బ్రజమాట వినికిసేసి
వెనుక శునకంబు తెఱఁగును వినఁగ జెప్పి
మనుజపతి దానిఁ దెమ్మన్న మరల నేఁగి. 11

మ. పతి దొడ్డెమ్మనె నిన్ను రమ్మనినఁ గంపం బూని భూదేవతల్
యతులుఁ నిల్చుసభాస్థలంబునకు రమ్మంచుఁ ననుఁ బిల్చు టే
చతురత్వం బని సారమేయ మనినఁ సౌమిత్రి యమ్మాటయుఁ
క్షితిరాణ్మౌళికిఁ దెల్ప దానె యరుదెంచెఁ రాముఁ డచ్చోటికిన్. 12

క. అరుదెంచి నెత్తి నెత్తుటి, వఱదల జొత్తిల్ల నగరివాకిట వెతతో
నిరవుకొని యున్న శునకముఁ, బరికించి వచింపు మేల పఱతెంచి తనన్. 13

ఉ. ఆమృగదంశకం బనియె నక్కకులేంద్ర యలక్కమేమి యిం
దేమిటి కేఁగుదెంచినది యేటికిఁ గొట్టుము నాక లీల నే
డీమును లీనృపాలమణు లింపఱు గొల్వఁగ నిందు వచ్చినా
వే మని నీదయాధికసమృద్ధగుణంబులు సన్నుతింపుదున్. 14

సీ. జలధిబంధనవేళ బలవత్కపులకన్న మించఁగా నుడుత లాలించ లేదె
శుకవామదేవాదులకు సమానముఁ జేసి యెలమిఁ బట్టికి మోక్ష మియ్య లేదె

హానుమంతుచేఁజేమ మరయుచో భరతుకన్నను మున్నె గుహుఁవేఁడఁబనుపలేదె
శబరి యిచ్చినపండ్లచవి భరద్వాజుల విం దొక్కరీతి భావింప లేదె
తే. దొడ్డు కొంచెంబు లున్న వే దొరవు నీక,టాఁకుమున కెవ్వఁడైనచోనాశ్రయింపఁ
గదిసి రక్షించుటయె నీకుఁ గలగుణంబు, రఘుకులక్షీరనిధిచంద్ర రామచంద్ర. 15

చ. హరిహయవహ్ని దండిదనుజాధిపవాయుకుబేరశంభుభా
స్కరరజనీకర ప్రముఖసర్వసుపర్వులుఁ దావకాంశజుల్
హరివి పరాత్పరుండవు గృపాకృతి దుర్జనశిక్ష సేయ ని
ద్ధర నవతార మొందితివి ధన్యతఁ జెందితి నిన్నుఁ జూచుటన్. 16

చ. నృపతికి సాధురక్షణ వహించుట ధర్మపు గాన నాదువి
న్నప మిఁక నాలకింపు జననాయక యెవ్వరి కెగ్గు సేయ కే
నెపుడుఁ జరింతు నీపురి నిదేమియొ నేఁ డొకభిక్షుకుండు నఁ
గుపితమతిఁ శిరం బవియఁ గొట్టెఁ బరామరిసింపవే యనన్. 17

ఉ. అక్కరుణాబ్ధి రామవిభుఁ డప్పుడె భిక్షుకుఁ బిల్వఁబంచి యి
క్కుక్కకు నీకు నేమి పగ కోపముతోఁ దల ద్రవ్యఁ గొట్టినా
వక్కట! విప్రవంశజుఁడ వయ్య దురాగ్రహశత్రు గెల్వ లే
వెక్కడిభిక్షుకత్వ మిది యేటివిరక్తి యటంచు దూఱినన్. 18

తే. అతఁడు కరములు మొగిచి యిట్లనుచుఁ బలికె, దేవభిక్షార్థమింటింటఁదిరిగితిరిగి
యలసి నే రాఁగ నిది వీథి నడ్డమగుచుఁ, దలఁగ కున్నను గొట్టితిఁ దప్పుగలదు 19

క. దండింపఁ దగుదు నేనుఁ, దండింపుము నన్ను నీవు దండించినచోఁ
దండింపఁ డింక మీఁదట, దండి యనిన విభుఁడు దగినదండన యరయన్. 20

క. కౌలేయక మి ట్లనియెను, గాలాంజన మనెడిగిరిని గలదేవళమున్
బాలింప నితనిఁ బనుపుము, చాలు నదియె దండ మనిన జనపతి నగుచున్. 21

తే. అతని కపుడె తదాధిపత్యం బొసంగి, ప్రభుత కభిషేక మొనరించి భద్రగజము
మీఁదనెక్కించిపంచినమేదినీంద్రుఁ, గాంచి మంత్రులువల్కిరక్కజముగాఁగ. 22

ఉ. తప్పానరించి విప్రుఁడు ముదంబున దుర్గవిభుత్వ మొందెనం
చిప్పుడి నున్నవిప్రజను లెల్లను జేయుదు రింక నీగతిఁ
దప్పులె యంచుఁ బల్కఁ బతి నవ్వుచు నిప్పని కీడొ మంచిదో
చెప్పెడిఁ గుర్కురం బని వచించిన భైరవు తేజి యిట్లనున్. 23

ఉ. ఎంచఁగ నింతకంటెఁ గలదే యవమానము దేవ తొల్లి నే
నంచితవిప్రవంశజుఁడ నై యలదేవగృహాధిపత్యమున్
గాంచి తదన్నభుక్తిఁ గొని కాదె వహించితి నిట్టిజన్మమున్
గొంచెమె దేవతార్థహృతి కుక్కతనం బొనరింప కుండునే. 24

క. జనవర దేవబ్రాహ్మణ, ధనహరణమహాఘదావదహనము వంశం
బనువంశాటవిఁ గాల్పక, చనునే యెవ్వరికి దానిఁ జనునె యొనర్పన్. 25

ఉ. కోవెలపారుపత్తెమునకుఁ బనిఁ బూనియు నేను సాధుసం
సేవయు దీనపోషణము చేసితిఁ గావున నీభవంబునఁ
భూవర జాతిసంస్మరణముఁ వహియించితిఁ గ్రూరఁ డిద్ధరా
దేవుఁడు సత్క్రియాప్తిఁ గడతేఱఁ గలాఁడె తలంచి చూచినన్. 26

క. అని జాతిస్మృతి గలయా, శునకము రఘురాముఁ బొగడుచుఁ వలగొని వీ
డ్కొని కాశి కేఁగి యట నిర,శనతఁ గృశియించి పిదప సద్గతిఁ జెందెన్. 27

చ్యవనాదిమునులు రామునితో లవణాసురునివృత్తాంతంబుఁ జెప్పుట

చ. అవనిపుఁ డంత నెప్పటిక్రియఁ సభ కేఁగి వసించునంతలోఁ
జ్యవనమరీచికశ్యపదళాదపుల స్త్యబుచీకముఖ్యమౌ
నివరులు వచ్చి వాకిటను నిల్చినఁ జూచి సుమంత్రుఁ డెంతయుఁ
జవమునఁ బోయి యయ్యసురశత్రుని కంజలిఁజేసి యిట్లనున్. 28

తే. స్వామి యమునాతటారణ్యవాసు లైన
చ్యవనబుచికాదిసంయమీశ్వరులు వచ్చి
వాకిటను నిల్చినా రన్న బడిగ లేచి
వినయము భయంబు భక్తియుఁ బెనఁగొనంగ. 29

క. జడదారియుడయులకు న,ప్పుడ యెదురుగఁ బోయి పాదములకు వినతుఁ డై
తొడితెచ్చి యుచితపీఠము, లిడి పూజ లొనర్ప వార లెల్లను వేడ్కన్. 30

తే. తాము తెచ్చినపుణ్యతీర్థములఁ బావ,నోదకంబులఁ బక్వఫలోత్కరములఁ
జిత్తమలరంగ నిచ్చి యాశీర్వదింప,నెంతయు వినీతుఁ డై రాముఁ డిట్టు లనియె. 31

శా. ఆధుల్ దీర్ఘఁగ నోపుమీచరణతోయంబుల్ శిరం బూనె నా
నాధున్యంబువు లింక నేల మిము సందర్శింప నౌసత్ఫలం
బే ధన్యాత్మునిఁ జేసెఁ గావలయునే యీపండు లిచ్చినచో
సాధూత్తంసములార మీరు కరుణించఁ గా దనఁ వచ్చునే. 32

శా. నాసామంతచయంబు నాయనుజసంతానంబు నాదేహముఁ
నాసర్వస్వము మీయధీనము కృపఁ నన్నుఁ గటాక్షించి నే
దాసేయత్వముతోఁ నొనర్పఁ దగుకృత్యంబుల్ ప్రబోధింపుఁ డం
చాసర్వంకషబుద్ధి వల్కఁ మును లత్యానందమగ్నాత్ము లై. 33

ఉ. ఏనృపు లైన నీకరణి నీవినయోక్తులు పల్కనేర్తురే
మానస మున్న వైఖరినె మాటల నాడెద వార్యపోషకుల్
భానుకులీను లందఱును బ్రాహ్మణభక్తియు దుష్టశిక్షయుం
బూనియుఁ గాదె నీ విచటఁ బుట్టుట రాము యటంచు నెంచఁగన్. 34

చ. చ్యవనుఁడు వల్క రామనృపచంద్ర కృతంబున దైత్యవంశసం
భవుఁడు మధుండు నా నొకఁడు భాసిలు నాతఁడు ధర్మశాలి యై
యవనిసురుల్ సురల్ సుగుణుఁ డంచు నుతించ నుదంచితప్రభా
భువిఁ జెలువొంది పెక్కుదినముల్ శివుఁ గూర్చి తపం బొనర్చినన్. 35

ఉ. ఆతప మిచ్చు మెచ్చి శివుఁ డాత్మజటాద్యుతి సాంధ్యరాగ ము
ద్యోతితకాలకంఠరుచి తోరపుఁజీఁకటి దేహకాంతి చం
ద్రాతపముఁ సృజింప జగదద్భుతభంగి దృశింప నమ్మధుం
డాతతభక్తియుక్తి నతుఁ డై నుతియించె ననేకరీతులన్. 36

ఉ. సోమకళాధరుండు తనశూలముచే మఱియొండుశూల మెం
తే మహిమఁ సృజించి యది దివ్యకృపఁ మధుచేతి కిచ్చి సం
గ్రామమునఁ రిపుఁ గెలిచి క్రమ్మఱఁ ని న్నిది చేరునే కదా
నీమది ధర్మ మేమఱిన నిక్కముగా ననుఁ జేరు నావుడున్. 37

చ. మధుఁ డది సమ్మతించి స్మరమర్దికిఁ గ్రమ్మఱ మ్రొక్కి మత్కులం
బు ధరఁ గలంతకాలమును ముమ్మొనకైదువు నిల్పవే దయా
నిధి యన నీసుతుం డొకఁడు నీవెనుకఁ ధరియించి దీనిచే
నధికతఁ జెందు శూలధరుఁ డైనపు డాతఁ డజయ్యఁ డాజులన్. 38

క. శూలంబు మఱచె నేనియు, వాలాయము వైరిచేత వాఁడ హతుఁ డగుఁ
శూలం బెప్పటివలె మా, శూలములోఁ గలియుననుచు శూలి సనుటయున్. 39

ఉ. ఆనరభోజి యంతట దశాననుకూరిమిచెల్లె లైనకుం
భీనసి లంకఁ జొచ్చి బలిమిఁ గొని తెచ్చి హితోక్తిఁ బెండ్లి యై
యానలినాక్షియందు లవణాసురుఁ డస్కుటిలాత్మఁ గాంచె నం
భోనిధి కాలకూటవిషముఁ దొలి కాంచినలీల రాఘవా. 40

చ. కొడుకు దురాత్మఁ డౌటకు జుగుప్స వహించి మధుండు వానికిఁ
మృదునివరంబు దెల్పి యతఁ డిచ్చినశూల మొసంగి ధర్మ మె
ప్పుడు విడ కున్న మంచి దని ప్రోలికిఁ బట్టము గట్టి నెమ్మదిఁ
బొడమినతాప మంతయును పోవఁగ వారిధిఁ జొచ్చె నత్తఱిన్. 41

క. అదిమొద లమ్మధుపుత్రుఁడు, మదమత్తుండగుచుఁ గలఁచు మాదృశమునులఁ
మెదలఁగనియ్యఁడు మనుజులఁ, ద్రిదశుల బాధించు నేమిదెలుపుదు మధిపా. 42

మ. హరుశూలంబు వహించినాఁ డనినధైర్యంబేది యేథారుణీ
శ్వరులుఁ వాని నెదుర్కొనఁ వెఱుతు రస్మద్రక్షణార్థంబుగా
ధర మీ రుండఁగ నెవ్వ రేఁటి కిఁక నేతత్కార్యముఁ నేఁడు దే
వరకుఁ దెల్పఁగ వచ్చి రీమునులు ప్రోవఁ జెల్లు నాపన్నులన్. 43

చ. లవణపయోధిఁ గట్టి సబలప్రబలానుజపుత్రమిత్రబాం
ధవముగ రావణాసురు వధం బొనరించినమీకు లక్ష్యమే
లవణుఁడు వీని ద్రుంచి వికలత్వముఁ జెందినమానసంబు లు
త్సవజలరాశిఁ దేలెడివిధం బొనరింపఁ గదయ్య నావుడున్. 44

ఉ. ఆరఘువీరవర్యుఁడు కృతాంజలి యై మునులార వాని కా
హారము లెవ్వి యెక్కడ విహారము సల్పుచు నుండు నెట్టియా
చారమునఁ జరించు నది సర్వముఁ దెల్పుఁడు వానిఁ బట్టి సం
హారము సేయు నెంతపని యన్న మహర్షులు వల్క రందఱున్. 45

ఉ. నూఱుసుదావళంబు లిరునూఱుహరుల్ పదివేలుదుప్పు లా
ర్ష్ణాజినశుల్ సహస్రచమరుల్ కటిలక్షయు నొక్కపూట కా
హారము వానికిఁ మధువనాంతరమే విహరించుతాన మా
చారముఁ గ్రూర మంచితవిచారము దూర మటంచుఁ దెల్పినన్. 46

క. లవణునిశౌర్యము రఘుపతి, లవమునకుఁ గొనక మానులఁ గని యింకఁ
లవణు వధింతు నవశ్యము, భవదార్తి హరింతు ననుచుఁ బల్క ప్రియమునన్.

క. భరతుని మఱి శత్రుఘ్నుని, గరుణాకలితేక్షణములఁ గనుఁగొని మాయి
ద్దఱిలో నెవ్వఁడు లవణునిఁ, బరిమార్పం గల రటన్న భరతుఁడు వల్కెన్. 48

రఘువీరుఁడు లవణాసుర సంహారింప శత్రుఘ్నుం బంపుట

శా. ధాత్రీనాయక నన్నుఁ బంపుము మహోదగ్రద్రాత్రుఁ గుంభీనసీ
పుత్రున్ నే వధియించి వచ్చెద యతుల్ భూదేవతల్ దేవతల్
విత్రాసస్థితు లింకఁ జెంద రనిన షే లేచి భూభర్తకున్
శత్రుఘ్నుండు కరాబ్జముల్ మొగిచి చంచద్భక్తితో నిట్లనున్. 49

మ. ఇనవంశాధిప మిమ్ముఁ బాసి పదునాల్గేండ్లున్క వెత గూరలే
తిని నారల్ ధరియించి మై బడల నందిగ్రామవాసంబు సే
సినవాఁ డీభరతుండు మీచరణసంసేవాప్తి నిం దుండ నిం
డనిలో నే లవణున్ వధింపఁ గల న న్నంపింపుఁ డంచత్కృపన్. 50

క. తలఁచెద మీపదపద్మము, నిలిచెద మధుపురముచెంత నిమిషములోనన్
గెలిచెద లవణుని మీకృపఁ, బొలిచెద నన ననుజు మెచ్చి భూవరుఁ డనియెన్.

చ. అవిరళధైర్యశాలివి కృతాస్త్రుండ వాహవకోవిదుండ వీ
వవుట నిజంబకాఁ దెలిసి యంపెద వైరి వధించి భూరివై
భవముల నీవు తత్పురముఁ బాలనసేయుము ధాత్రిఁ బ్రోచుధ
ర్మువునకు సాటి లేదనిరి మున్నటి పెద్దలు రాజనీతులన్. 52

ఉ. ఆలములో రిపున్ గెలిచి యారిపురాజ్యము ధర్మసంగతిన్
బాలన సేయకున్న నగుఁ బాపము పూర్వజనాజ్ఞ యెయ్యెడన్
బాలురకున్ గ్రహింపఁ దగుఁ బల్కకు మేమియు శత్రుపట్టణ

శ్రీలకు నీవె రాజ వభిషేకమహోత్సవ మందు మంచనన్. 53

చ. అళుకుచు లక్ష్మణావరజుఁ డగ్రజుఁ డుండఁగ రాజ్యవైభవం
బులు వహియింపఁ జిన్నలకుఁ బోలునె యం చనఁబోయి క్రమ్మఱి
బలుకక క్రుక్కినఁ ధరణిపాలుఁడు లేనగ వంకురింపఁగా
లలితమనస్కు లౌ భరతలక్ష్మణులఁ గనిపల్కి నత్తఱిన్. 54

చ. తగునభిషేకవస్తువు లుదారతఁ దేఁ దగువారిఁ బంపుఁ డా
ర్యగురుపురోహితా ప్తసచివాదులఁ బిల్వుఁడు పిన్నతమ్మునిఁ
బగతునిపట్టణంబునకుఁ బట్టము గట్టెడుమాట వీటిలో
నెగడఁగఁ జాటఁ బంపుఁ డన నిల్వక వారలు తత్క్షణంబునన్. 55

ఆ. అధిపుఁ డానతిచ్చినన్నియు జతకూర్చి, గురుపురోహితాదికులను బిలిచి
సకలకార్యములను సంఘటించితి మని, విన్నవింప రామవిభుఁడు దనరి. 56

సి. శ్రీరస్తు రిపుజయశ్రీ రస్తు తే యని క్షితిసురశ్రేష్ఠు లాశీర్వదింపఁ
బటహగోముఖశంఖపణవాద్యబహుతూర్యరవములు రోదోంతరములనెఱయ
హ్వానవాగనవద్యగద్యపద్యస్తోత్రగనింప వందిమాగధులు పొగడ
నటనశాస్త్రానుగుణ్యంబుగా గణికాంబుజాస్యలు సరసలాస్యంబు సలుపఁ

తే. దల్లు లందఱుఁ గన్నులు చల్లఁ గాఁగ
జూచి కడు సంతసిల వసిష్ఠుండు మంగ
ళాభిషేకంబు గావింప ననుజునిటల
పట్టిక సువర్ణపట్టంబు గట్టె విభుఁడు. 57

చ. భవదనుజస్తు నేఁడు మధుపట్టణభర్త నొనర్చినప్పుడే
లవణుఁడు పోరిలోఁ బడియె లక్ష్మణపూర్వజ మీరు నెమ్మదిఁ
దవిలి తలంచినట్టిపని తప్పునె సిద్ధము గాక యంచు నా
చ్యవనుఁడు మున్నుగాఁ గలమహర్షులు రాముని నెంచి రయ్యెడన్. 58

చ. అనుపమరత్నభూషణమహాప్రభ బాలదివాకరుండొ నాఁ
దనరుచుఁ జేర వచ్చి ప్రమదంబున నానతుఁ డైనపిన్నత
మ్ముని దయమీఱి నెత్తుకొని మూర్ధము మూర్కొని యక్కుఁ జేర్చి గ్ర
క్కునఁ దొడమీఁద నుంచుకొని క్షోణిసుతాహృదయేశుఁ డిట్లనున్. 59

మ. అమరజ్యేష్ఠుఁడు తొల్లియొక్కమహనీయాస్త్రంబు నిర్మించె డిం
దమునఁ దా మధుకైటభాసురులు దానఁ గూలి రయ్యస్త్రరా
జము నాకుఁ లభియించె లోకములకుఁ సంత్రాస మాఁ దత్ప్రియో
గముచే నం చది యేయ నెవ్వరిపయిఁ గైకొమ్ము నీ కిచ్చెదన్. 60

మ. అనుజా నీ కిది గల్గినఁ లవణసంహారంబు దుస్సాధ్యమే
యని శత్రుఘ్ననకుఁ బ్రయోగ ముపసంహారంబు మంత్రక్రమం
బును సాంగంబుగ నానతిచ్చి విశిఖంబుఁ గూర్మితో నిచ్చి రా

మనృపాలాగ్రణి క్రమ్మఱి బలికె శుమ్భత్ప్రౌఢవాగ్గుంభనన్. 61

ఉ. ఆనిటలాక్షదత్తచటులాయతశూలము కేలఁ బూనినన్
దానవునిన్ జయింపఁ బురదానవభేకికి నైన శక్యమే
దాని గృహంబునం దిడి తుథావ్యథఁ గానల సంచరించుచో
వాని నెవిర్చినన్ జయ మవశ్యము నీ కగు లక్ష్మణానుజా. 62

ఉ. ఆలము సేయ వచ్చె రిపుఁ డం చొకయించుక వాఁడెఱింగినన్
శూలము కేల నేమఱఁడు సు మ్మది నెమ్మది నుంచి దవ్వులన్
బాళెము డించి యొక్కఁడవు బాణకృపాణధనుర్ధరుండ వై
యాలవణుండు ప్రోల్ వెడలినప్పుడె కప్పము గొప్పతూపులన్. 63

ఉ. ఘోరశరాహతిన్ నొగిలి కుత్సితుఁ డై పురిఁ దూఱఁబోయినన్
దూఱఁగ నీక యయ్యసురతో నని సల్పుము నిల్పు మప్పుర
ద్వారముచక్కిఁ గన్గొఱఁగి వాఁడు గృహంబున కేఁగెనేనియున్
బోరనఁ దెచ్చు నిచ్చలును బూజ లొనర్చుమహోగ్రశూలమున్. 64

క. అనిమిషమానసశూలం, బనఁ దగుశూలంబు లేని యవసరమున శ
త్రునిగెలువు మనుచుఁ బలుమఱు, ననుజా యెఱిఁగించినాఁడ నదిమఱవకుమీ.

సీ. క్షణములోపల నద్రిఁ జొకళించుజవంబునను మించుహయములు నాల్గువేలు
మణిహేమరుచుల రౌహిణమేరువులు మీఱి దండి యారథములు రెండువేలు
నింగితో నొఱయునుత్తుంగాంగకస్ఫూర్తి సరి లేనిమదసామజములు వేయి
విలయరుద్రుని నైన వెఱపింపఁగాఁజాలు వీరభటుల్ పదివేలమంది

తే. కొలువఁ గవినటగాయకకోటి వండి,మాగధసమూహమూరవ్యమణులదండు
వెంటరా లక్షివరహాలు వెచ్చమునకుఁ,గొని మధునిపట్టణమునకుఁ జనుము నీవు.

క. సేనాధీశుల భటులఁ బ్ర,ధానుల బాంధవుల హితులఁ దగురీతుల స
న్మానింపు మేమఱిక తఱి, యైనపనుల్ గొనుము సముచితాదరణములన్. 67

క. వడి గలవా రని భటులను, బడలింపకు మనఘ నిడుదపయనంబుల మం
డెడువేసవినిఁ విడిసిన, యెడలఁ బ్రజ డప్పినొప్పు లెఱుఁగుము కరుణన్. 68

మ. ధనలోభంబునఁ బ్రోవ కుండెదు సుమీ తండ్రీ భటశ్రేణులఁ
ధనముఁ రాజ్యము దుర్గముల్ భటులచేతఁ గాదె సంరక్షఁ జెం
దు నృపాలుండు భటేతరుం డయిన శత్రుల్ చీరికిఁ గొందు రే
జనులుఁ మెత్తురె హత్తునే విజయముల్ సంగ్రామరంగంబునన్. 69

ఉ. ఆతపతప్తు లైనసుభటాశ్వికహస్తిపకాదికుల్ ప్రమో
దాతిశయంబుఁ గాంచ సముదంచితజహ్నుసుతాతటావనీ
జాతలతాగృహాంతములచాయల నిల్చిన నీ శ్రమంబు త
చ్ఛీతలవాతపోతములచే నిఁక మీఁదటఁ బాయకుండునే. 70

మ. గగనోద్ధూ ధ్ధవాగ్ని శీలికల స్రుక్కా బాఱి వారిస్పృహా
మృగతృష్ణల్ గని పోయి పోయి మృగముల్ మేనుల్ వడంకా దగా
జగతిం వ్రాలెడిజాలిఁ గన్గొనుచు భీష్మగ్రీష్మసంతాప మిం
కఁ గడం ద్రోయఁగలారు నీభటులు గంగాతీరవనాస్థితిన్. 71

మ. భవదీయధ్వజినీప్రజోత్థితరజోబాహుళ్య మగ్రేసర
చ్యవనాదివ్రతిరాజికెంజడలతో సంధింపఁగాఁ బోయి జా
హ్నవియున్ వేగఁ గ్రమించి యద్దరిని సేనా డించి కాళిందిచే
రువ నొక్కండవె పొంచి యుండి లవణున్ రోధించి సాధింపుమా. 72

క. ఎప్పుడు లవణునిఁ గూల్చితి, వప్పుడె నీవిజయలేఖ లనుపు మిచటి కీ
వప్పనికిఁ దామసించినఁ, జెప్పెడి దే మంగకముల జీవము లున్నే. 73

క. అని పలికి పయనమునకున్, దినమును నిశ్చయ మొనర్చి తెలిపిన నతఁ డిం
పున బతి యానతి యిచ్చిన, యనువున సైన్యములఁ గూర్చి యాదివసమునన్. 74

చ. మునుకొని యవ్వసిష్ఠునకు మ్రొక్కి యతండు 'రిపుక్షయోస్తు తే'
యన ముద మంది తల్లులకు నందఱకు న్నతి సేసి వారిదీ
వనలు గ్రహించి స్వామి కభివందనముల్ ఘటియించి భక్తి వీ
డ్కొని మఱి యిద్ధఱగ్రజులకున్ ప్రణమిల్లి యథోచితంబుగన్. 75

ఉ. విఘ్నము లేక గెల్వు మరివీరుని నీ వని వారలున్ గృపా
నిగ్ను మనస్కు లై పనుప నెట్టన బ్రాహ్మణపూజ చేసి శ
త్రుఘ్నుఁడు పౌరకాంతలు విరుల్ పయిఁ జల్లఁగ తద్విషచ్ఛిరో
దగ్ను మహోజ్జ్వలద్ఘటకదంబముతోఁ గదలెన్ హుటాహుటిన్. 76

లయవిభాతి. కదలి త్రిదశేంద్రవనకదళికల వంచుకొను
కదలికలహస్తములు చదలఁ బొదలంగా
మదకరులు ముం దరుగ మది నెదుగువేగములు
గదుర హయముల్ నడలయుదుటు గనిపింపన్
జదలములు నలుగడలఁ బొదివికొనఁ దేరుగము
లుదిరిమలలో యనఁగఁ జెదర కరుదేరన్
నదులు నిధులున్ వనులు మొదలుగఁ గనుంగొనుచుఁ
ద్రిదినములలో నమరనది నతఁడు సేరెన్. 77

మానిని. చేరి దలత్సరసీజలసద్రసశీకరతుండిలశీతమనో
హారిసమీరవిహారములన్ శ్రమమాఱఁగ నన్నదియవ్వలికిన్
భూరిరయంబునఁ బోయి తదంతికభూమిఁ జమూచయముల్ విడియన్
బోరనఁ బుట్టను బుట్టినమానితపోవనమో యన చేరి రహిన్. 78

మాలిని. పరహితమతిలోలున్ బ్రహ్మవిద్యావిశాలున్
బరమమునివరేణ్యున్ భారతీకాభిగణ్యున్

సరసకవనదక్షు సత్కృపాంచత్కటాక్షు
సురుచిరగుణజాతు జూచె వల్మీకజాతున్. 79

మత్తకోకిలము. చూచి లక్ష్మణసోదరుండు విశుద్ధబుద్ధివినమ్రుడై
యాచతుర్ముఖతుల్యుఁ గన్గొని యయ్య నే లవణాసురు
ఖేచరాంతకు రామునాజ్ఞను గెల్వ వచ్చితి వేకువ
లేచి పోయెద నేటి కిచ్చట నిల్తునే యని వేఁడినన్. 80

తరల. నగుచు నమ్మని వల్కె నోనరనాథనందన నాయమే
బెగడుచుఁ బెఱవానిపోలిక భేదవాక్యము లాడఁగాఁ
దగదె నీగృహసీమ నీవు ముదంబుతో వసియింప నం
చగణితాదృతి సేమ మారసి యర్ఘ్యమిచ్చి కృపామతిన్. 81

మ. ఫలమూలాదు లొసంగి తృప్తియొనరింపఁ బ్రాలాంతర
స్థలి నాత్మశ్రమ మాఱ నిల్చి పిదపఁ శత్రుఘ్నుఁ డమ్మానిఁ కం
జలి గావించి మునీంద్ర యీవనములో జా లొంది యీపాళు ల
గ్గలమై యున్నవి యెవ్వ రిందు మఖముల్ గావించిరో నావుడున్. 82

ఉత్సాహ. ఆమునీంద్రుఁ డానతిచ్చె నయ్య తొల్లి సూర్యవం
శామృతాబ్ధిపూర్ణచంద్రుఁ డై తగుఁ సుదాసుఁ డఁ
భూమిభర్త యొక్కఁ డవ్విభుండు పుత్రకాంక్ష యెం
తే మదిఁ వహించి చేసె నెల్లధర్మకోటులన్. 83

క. మిత్రసఖుఁ డనఁగ నంతటఁ, బుత్రుం డొకఁ డుద్భవించెఁ బుణ్యవశమునఁ
ధాత్రీశుఁ డక్కుమారుని, ధాత్రీకిఁ బతిఁ జేసి తాను దపమున కేఁగెన్. 84

క. ఆమిత్రసఖుఁడు శౌర్యజి, తామిత్రసఖుం డనంగ నలరుచు మృగయా
ప్రేమ నొకనాఁడు కానన,సీమఁ విహరించెఁ బొలముచెంచులు గొలువన్. 85

వ. మఱియును. 86

లయవిభాతి. హరుల హరియించుచును గరుల విరియించుచును
గిరుల ముఱియించుచును రురులఁ బొరిగొంచుఁ
ధరణివరుఁ డెల్లెడలఁ దిరుగునెడ బెబ్బులుల
తెఱఁగునను దైత్యవరు లిరువు రలకానఁ
బఱచుమృగయూథముల నఱుగ దిగ మ్రింగుచును
బరుగు లిడఁ జూచి యెట కరిగెద రటం చ
ద్దొర కినిసి వింట నొకశరము దొడి యొక్కపులి
శిరముఁ దెగ నేసె బొలమరులు నుతియింపన్. 87

మ. హతశేషుండు నిజాకృతిఁ నిలిచి రాజా నిర్మిత్తంబు నా
హితునిఁ జంపితివే కదా మఱుతునే యిక్కార్య మంచుఁ దిరో

హితుఁ డైనఁ బెఱుఁ గంది క్రమ్మఱి యతం డిచ్చో వసిష్ఠో క్తి స
త్క్రీతుశాలల్ ఘటియించి చేసె హరిమేధంబుల్ బుధుల్ మెచ్చఁగన్. 88

క. ఆసమయంబునఁ దొల్లిటి, యాసురుఁడు వసిష్ఠరూప మచ్చుపడఁగ సా
దాసుఁ గని సామిషాశన, మాసయ్యకుఁ గలుగఁ జేయు మని యడుగుటయున్.89

ఉ. నిక్కము మాని యంచు ధరణీపతి నెమ్మది నెంచి పాచకున్
గ్రక్కునఁ బిల్వ నంపునెడఁ గన్గొని పాచకవేషధారి యై
యక్కుటిలుండు వచ్చి యతఁ డప్పని దెల్ప మనుష్యమాంసముఁ
దక్కక వండి తెచ్చి జననాథునిముందటఁ బెట్టి పోయినన్. 90

మ. మనుజాధీశుఁడు భార్యచేత ముని కమ్మాంసంబుతో నన్న మిం
పునఁ బెట్టింప వసిష్ఠుఁ డల్గి తగునే భూమీశ యస్పృశ్య మా
మనుజక్రవ్యముఁ బెట్ట నీమదికి రమ్యం బైనయీమాంసమే
తినుచున్ గ్రుమ్మరు మన్న రాజు మదయంతీయుక్తుఁ డై దీనతన్. 91

చ. కులగురుఁ జూచి మీరె మును గోరినఁ బాచకుఁ బిల్చి యర్థ్యమా
పలలము వండి తెమ్మనుచుఁ బంచితి వాఁ డది యెట్లు వండెనో
తెలియదు లెస్స చూడకయ తిట్టుట యర్థ్యమె యన్న నాతఁడున్
దెలిసె నదంతయున్ బొలసుదిండి యొనర్చినమాయగా మదిన్. 92

క. తెలిసి వసిష్ఠుఁడు భూవర, తలఁకకు నీయసురతనము ద్వాదశవర్షం
బులు సనఁ దొలఁగెడి నన నతఁ, డలిగి గురున్ మరలఁ దిట్ట నంబువులుగొనన్.93

మ. మదయంతీసతి యడ్డమై విడువు మోక్ష్మామండలాధీశ చె
ల్లదు కోపంబు వసిష్ఠమౌనిపయి నేలా యింతమూర్ఖ్యం బనన్
బదభాగంబున డించె శాపజలమున్ బాదంబు లవ్వేఁడిమిన్
గదిసెన్ గర్భ్యరభావ మందునఁ దగెన్ గల్మాషపాదుం డనన్. 94

క. ఆసౌదాసుఁడు యాగము, సేసినచో, టిది యటంచుఁ జెప్పిన జటిలా
గ్రేసరు నుతిఁ జేసె సుమిత్రాసతికడగొట్టుకొడుకు తత్సమయమునన్. 95

జానకి వాల్మీక్యాశ్రమంబునఁ గుశలవులం గనుట

మ. ధరణీపుత్రియు నాఁటిరాతిరి శుభస్థానంబులన్ సద్గృహో
త్కరముల్ నిల్వఁగ వంశదీపకులఁ బుత్రశ్రేష్ఠులన్ గాంచె ని
ర్ధ్వారఁ దత్సంభవవేళఁ బూలు గురిసెన్ మ్రోసెన్ దివిన్ దుందుభుల్
దోరసెన్ జల్లనిగాడ్పు నల్లడల సంతోషించి రచ్చో ఋషుల్. 96

క. మునిసుతులు వచ్చి రయమున, నినవంశునిదేవి సీత యిద్దఱుసుతులన్
గనియె నని విన్నవించిన, విని వల్మీకోద్భవుండు వేడుకతోడన్. 97

మ. యశమున్ విద్యయు భాగ్యమున్ బలము దీర్ఘాయుష్యముం గాంతు రీ
శిశువుల్ పుట్టినవేళ మంచి దనుచున్ శీఘ్రంబుగాఁ బోయి త
త్కుశలార్థంబుగ నమ్మునీశ్వరుఁడు రఘోనాశమంత్రస్ఫుర

తుఁ-శసంఘుంబు లవంబు నించి జటిలస్తోమంబుతో నిట్లనున్. 98

క. ఈకుశలవముల మార్జన, మాకొమరుల కాచరింపుఁ డందున రక్షో
నీకాదికభయ మడఁగును, జేకుఱు శుభ మనిన నటులఁ జేసిరి వాకల్. 99

క. కుశమార్జితుఁ డగుసుతునకుఁ, గుశనామము లవజలములఁ గుశలియయిన యా
శిశువునకు లవసమాఖ్యయుఁ, బ్రశమనిధి యతం డొనర్చెఁ బ్రఖ్యాతముగన్.

క చంద్రార్కులగతి నింద్రో, పేంద్రులవలె నాశ్వినులరహిఁ గుశలవు లా
సాంద్రతపోధనశాలిద,యం ద్రాసము లేక వెలసి రత్యుజ్జ్వలు లై. 101

క. పుత్రోదయము ధరిత్రీ, పుత్రీ క్షేమంబు నత్తపోనిధి దెలుపఁ
శత్రుఘ్నుఁడు వినియూరా, శ్రోత్రములు ఫలించె ననుచు సొంపు వహించెన్.

చ. హరిహయదిగ్వధూమణియు నంత విభాకరుఁ గాంచె లక్ష్మణా
వరజుఁడు నిత్యకృత్యను లవారితనిష్ఠ నొనర్చి యమ్మునీ
శ్వరునకు మ్రొక్కి యాయన యొసంగెడిదీవన లొంది చెచ్చెరఁ
జరమదిశాభిముఖ్యవిలసత్పదవిఁ జనియెఁ జయార్థి యై. 103

చ. చని చని యేడునాళ్లకు రసాసతి గట్టెడునీలిపుట్టమో
యన హరినీలశైవలశశాంకకళంకకురంగనాభికా
భినవవిభాప్రభావములఁ బెంపగుభానుజఁ జేరి యన్నదిఁ
మునిఁగి కృతార్థుఁడై చ్యవనముఖ్యుల నక్కడఁ గాంచి వేడుకన్. 104

క. వారికి మ్రొక్కి ప్రియంబున, వా రిచ్చుఫలాదికముల వారనికుత్తుఁ
వారించి గతశ్రముఁడై, యారాతిరి చ్యవనుతోడ నతఁ డిట్లనియెన్. 105

◆ మాంధాత లవణాసురునిచే మృతుఁడైనకథను చ్యవనుఁడు శత్రుఘ్నునకుఁ జెప్పుట ◆

మ. అనఘా యాలవణుండు మేటి యని మీ రానాఁడు మాస్వామితో
ననఁగా నేనును వింటి నైన శివదత్తాభీలశూలంబుచే
ననిలో నెవ్వరి నైన వీఁ డడఁచెనే యాచందముల్ గల్గినఁ
వినిపింపఁ దగు నన్న నాచ్యవనమౌనిశ్రేష్ఠుఁ డి ట్లంచనున్. 106

క. అన్నా యాలవణాసుర, సన్నాహముతోడఁ గదియఁ జని శూలముచే
మున్నాఁడు బడినరాజుల, నెన్నంగా శక్యమే ఫణీంద్రున్నకైనన్. 107

క. వచ్చిననృపు లీతనిచేఁ, జచ్చిననృపు లెంతటో యసంఖ్య లదేలా
మచ్చరమున లవణునిచే, నొచ్చెఁ మాంధాతయును వినుము వివరింతున్. 108

మ. యువనాశ్వుం డనురాజనందనుఁడు ధైర్యోదాత్తహేమాద్రి శా
త్రవశిక్షాక్షమవిక్రమక్రముఁడు మాంధాతృకీర్తిశుండు ము
న్నవనీనాథుల నెల్ల గెల్చి సురలోకాధ్యక్షు నిర్జించి య
ద్దివముఁ జేకొన నెంచి దండు వెడలెఁ దివ్యత్పతాపంబునన్. 109

క. వెడలి కడవన్నెగుబ్బలి, గడిచి దివికి మించి రాఁగఁ గాంచి మొగుల్త

_త్తడిజో దతని జయించుట, కదుభర మని యెఱిగి వచ్చి కపటమతి ననున్. 110

ఉ. ఇమ్ముల భూమి శా త్రవుల నెల్ల జయించి కదా సమర్థత
మమ్ము జయింప రావలయు మానవనాయక నీ కజయ్యుఁ డై
యమ్మధుపుత్రకుండు లవణాసురుఁ డుండఁగ నెట్లు వచ్చినా
విమ్మెయి వాని గెల్వకయె యిం(ద్రునిపై నన రా జు సిగ్గువన్. 111

ఆ. వానిఁ దాఁకి పిదప వచ్చెద నీవీటి, కనిన నటులఁ జేయు మనుచు నిం(ద్రుఁ
డరిగె నాకమునకు నవనీం(ద్రుఁ డలుకతో, మధువనంబుకడకు మసల కేఁగి. 112

చ. ఉపవనవీథి దండు దిగి యుద్ధతితో నొకదూత నంపినఁ
గుపితమనస్కుఁ డౌ లవణుకొల్వునకుఁ జని వాఁడు వానిచే
నపహృతకాయుఁ డయ్యె నృపుఁ డంతట నంతకుమాడ్కిఁ జేర్చి య
చ్చపలునిఁ జేకఁ బోయి దనుజాతకులాధమ పోర రమ్మనన్. 113

శా. గంధేభంబు నెదుర్చు కేసరివలెఁ గర్జింపుచుఁ వాఁడు గ
ర్వాంధత్వంబున శూల ముద్దవిడి వ్రేయఁ దచ్ఛిఖల్ గప్పినఁ
బంధు వ్రాతముతో నమాత్యతనుజా_ప్తశ్రేణితో సేనతో
మాంధాతృక్షితినాయకుం డపుడె భస్మం బయ్యె నొక్కమ్మడిన్. 114

ఉ. కావున వాఁడు ముమ్మొనలకైదువుఁ బూనినవేళఁ బోరికిఁ
బోవకుమీ నృపాలసుత మున్నె సమస్తముఁ దెల్పినాఁడు రా
మావనిభర్త దెల్పవలెనా యిఁక మేమును రే పవశ్యముఁ
నీవు జయింతు వాలవణునిఁ నిదురింపుము నేఁడు నావుడున్. 115

క. ఆశత్రుఘ్నుఁడు చ్యవనుని, వేశలభాష ముదంబు బెరయుచు నిద్రా
వేశము జెందెడి నంతఁ గు, శేశయహితుఁ డుదయశిఖరిశిఖరముఁ జేరెన్. 116

ఉ. అంతకు మున్నె లేచి యతఁ డాహ్నికకృత్యములెల్లఁ దీర్చి య
త్యంతదయాప్రసన్న లగునచ్చటిమానులకెల్ల మ్రొక్కి వా
రెంతయు వేడ్క శత్రుని జయింపు మటం చనుపఁ శరాసదు
ర్దాంతకృపాణతూణములు దాల్చి కళింగజ దాఁటి చెచ్చెరన్. 117

క. మాధవుదేవికి నిర వగు, మాధవుపుర మెదుటఁ జూచి మది ధైర్యంబుఁ
గ్రోధముఁ బెనఁగొన నుపవని, యోధాగ్రణి యతఁడు వేచి యుండెడివేళన్.

శత్రుఘ్నుండు లవణునితోఁ బోరుట

మహాస్రగ్ధర. రవి పూర్వాగ్రావముఁ జేరకయమునుపు సారంగసింహాశ్వవిద్వి
ద్గవయక్రోడాదిజంతుగ్రసనవిలసనాకాంక్షఁ గేహంబు వాసెఁ
వివిధారణ్యాళి డాసెఁ వెలయు మెకములఁ వేనవేలఁ హరింపఁ
లవణక్రవ్యాదిశాంతిఁ మసలక మరలఁ వచ్చె మధ్యాహ్న మైనన్. 119

సీ. సందిళ్ల నిరికినసమదేభశార్దూలఘోణులఁ బలుమాఱుఁ గొఱికికొనుచు

బలుపచ్చిపొలనుండి సెలవుల దిగజాఱు నల్ల నాలుక చాఁచి నాకికొనుచు
మదమత్తచిత్తుఁడై పదఘట్టనలచేతఁ జెట్టులఁ బడఁబెట్టి మెట్టుకొనుచు
దేవతల్ డయ్యంగ దిక్కులు వ్రయ్యంగ నప్పటప్పటికిఁ గిలాగ్చుకొనుచు
ఆ. నెదురులేక యూరి కేతెంచుమధుపుత్త్రు, ఘనతనూనిగుద్ధకమలమిత్త్రు
నతికరాళవక్త్రు నగ్నిజ్వలన్నేత్త్రుఁ, జూచి లక్ష్మణానుజుండు గినిసి. 120

స్రగ్ధర. తాచేతక్ మించుకోదండమున గుణవాడంబరం బొందఁ జేయక్
నీచుం డాదైత్యుఁ డల్కక్ నెగడుశిఖిశిఖల్ నేత్రకోణంబు లానక్
జూచెక్ బ్రోద్దీర్ఘ బాహుక్ శ్రుతిపథగతచక్షుఃపయోజాక్ శిఖావ
ద్రోచిస్తల్యాస్త్రపూర్ణోద్ధురశరధిని శత్రుఘ్ను శత్రుఘ్ను నంతన్. 121

ఉ. చూచి కరాళవక్త్రుఁ డగుచుక్ గడు బెట్టుగ నవ్వి త్రోవలో
వేచి కరంబునందు నొకవిల్లును దూపులుఁ బూని యున్ననిక్
జూచిన నాజికిక్ దొడరి శూరతఁ జూపఁగ వచ్చినట్లుగాఁ
దోఁచె భవాదృశుండొకొ యెదురొక్కని నన్ను జయించువాఁ డనిన్. 122

ఉ. ఈపెడబుద్ధి నీకె జనియించెనొ యేజసుఁ డైనఁ దెల్పెనో
హా విధిఁ ద్రోయ నీకు వశమా లవణాసురుబారిఁ బడ్డవా
రివటి కెవ్వరైన మనిరే యిఁక నూర్వురు బ్రహ్మ లాఁగినక్
జావక పోదువోటు కొనసాగునె నీవిలువిద్య లిచ్చటన్. 123

క. దినమును మెకములయెఱచిక్, దినయరుచి వాయ నేఁడు దినఁ గలిగెఁ గదా
మనుజాధమ నీమాంసం, బని పలికెమలవణుఁ జూచి యాడు గఱచుచున్. 124

క. కటతటము లదరఁ గన్నులఁ, జిటచిట నిప్పుకలు చెదరఁ జిలుపచిలుపచె
ప్పట లొడలఁ గడలుకొన న,క్కుటిలునకు సుమిత్రపిన్నకొడు కిట్లనియెన్. 125

ఉ. ఈ వొకపోటుబంటునలె నెన్నిదురుక్తులు ప్రేలె దోరి దు
ర్భావ మడించి మున్నటివృపాలుగయట్లనె నక్ దలంచితో
రావణుఁ బుత్త్రమిత్త్రనికరంబులతో ననిఁ ద్రుంచినట్టి రా
మావనినాథుతమ్ముఁడఁ గృతాంతుఁడ నీ వెటు వోయె దింటకిన్. 126

శా. శత్రుఘ్నాఖ్య యథార్థ మై రహి వహించక్ దేవభూదేవతల్
విత్రాసస్థితిఁ జెంద నింక సమరోర్విక్ నేఁడు ఖండించి నీ
గాత్రం బిచ్చటికంకగృధ్రములపాలొ గావింతుఁ గుంభీనసీ
పుత్త్రా దుష్టచరిత్ర నిల్వు మనినక్ భూరిక్రుధావేశుఁ డై. 127

శా. ఆరక్షోవిభుఁ డాక్షచుక్ బళిర లంకాధీశు మన్నాతులుక్
బోరక్ గూల్చినరాముసోదరుఁడవే పొమ్మైన నాకోర్కి యీ
డేఱెక్ నిక్ భవదగ్రజాప్తహితకోటిక్ గూడ నేఁ డంతకున్
జేరక్ బంచెద నిల్వు మంచుఁ బురికిక్ శీఘ్రంబునక్ బోవఁగన్. 128

మ. అలుకఁ లక్ష్మణుతమ్ముఁ డడ్డమయి యీరా యోరి దోషాట మా
ర్పలుకుల్ పల్కఁ జుణింగిపోయెదవు రారా నిన్ను శత్రుఘ్నుఁ డి
క్కలనఁ గూల్పఁ యేల పోవిడుచు బింకం బాడి భీరుండ వై
తలఁగఁ నవ్వరె లోకు లంచుఁ దెగడఁ దర్పించి వాఁ డుద్ధతిన్. 129

చ. పలికినపల్కఁ లోరిజనపాలకులాధమ యాత్మ నిల్పరా
కలిగెడిఁ దత్ఫలం బనుచు గ్రక్కున బాహువు లప్పళించుచుఁ
కిలకిల నార్చుచుఁ జెలఁగి కేరుచు నొక్కవిశాలసాల మ
గ్గల మగుబల్మితోఁ బెఱికి కైకొని వచ్చుము చూచి వైచినన్. 130

క. అదరక శత్రుఘ్నుం డది, పదితునియ లొనర్చెఁ బంచభల్లప్రహతిఁ
మద మెత్తినటుల వాఁడును, వదలనిరోషమున వృష్టివర్ష ము గురిసెన్. 131

చ. కురిసెడువృష్టివర్ష మునకుఁ వెనుదీయక భానువంశజుం
డురుతరసాయకత్రయము నొక్కఁ మొగిఁ నిగిడించి యార్చినఁ
గురిసెడి నౌర నీవిశిఖకోటులు సాలము లంచు నశ్మముల్
గురిసె విరోధి వజ్రశరకోటి నడంచె నతండు గ్రమ్మఱన్. 132

క. "తేనాభారము ద్రుంచం, గా నీభార" మనినట్లు కంటకుఁడు వడిఁ
నానాతరువులు వైచిన, మానక యతఁ డడఁచె నిమిషమాత్రములోనన్. 133

క. తుమురై నశిలలపొళ్లును, గుమిగొని తుత్తునియ లైనకుజశోకలంబుల్
సమరోర్వి నిండికొనఁ ద,త్సమయంబున సమసె నచటిసాలము లెల్లన్. 134

ఉ. చేరువచెట్టు లెల్ల సరినేసి నిశాటుఁడు భానుజాసరి
త్తీరమహీరుహావళులు దెచ్చుఁ బయిఁ బడవైచుఁ గ్రమ్మఱిఁ
దూరము పోవ నేడఁ బురి దూఱునొ వీఁడని యక్కుమారుఁడుఁ
సారెకు రామదత్తఘనసాయక మేయఁ దలంచుచుండఁగన్. 135

ఉ. అంతట నేమఱించి లవణాసురుఁ డొక్కకుజంబు దెచ్చి దు
ర్దాంతరయంబునఁ శిరము దాఁకఁగ వ్రేయ నతండు నొచ్చి వి
భ్రాంతి వహించి మూర్ఛిలె సురల్ మునులుఁ బెగడొంది రప్పరగి
కాంతలు జాలిఁ జెందిరి జగంబులు కంపముఁ బొందె నయ్యెడన్. 136

చ. అది మృతిగాఁ దలంచి రిపుఁ డార్చుచు నేటికి శూల మింక న
న్నెదిరినవైరి సచ్చె నని యెల్లమృగంబులభూరిమాంసముల్
ముదమున మెక్కుచున్నయెడ మూర్ఛ దొలంగినఁ గన్ను విచ్చిపే
రుదుటున లేచె లక్ష్మణసహోదరుఁ డుత్సవ మందె లోకముల్. 137

వ. ఇత్తెఱంగున మూర్ఛదేఱి యింద్రజిద్వైరికూరిమితోఁబుట్టువు దనకెట్టిదుట
బలుచట్టులు చెట్టులు పట్టుకొని పదఘట్టనల నిలాతలం బిట్టట్టువడఁ బఱి
తెంచుచున్నమధుదైత్యపట్టభద్రపట్టిఁ గనుంగొని వీరరౌద్రరసంబుతో నంగ

మంతంతకు నుప్పొంగఁ బ్రళయకాలాంతకు తెఱంగున నగ్గనిపించి నిటలతటంబున
వికటతరంబుగాఁ గుటిలభ్రుకుటి ఘటిల్లఁదటిల్లతాపటులచటులద్యుతులకు దండ
యగుకోదండంబు సారించి నిమిషమాత్రంబును నైరించక వైరించనహాయచం
చద్గరుదంచలచంచలావిభా ప్రపంచవంచనాచుంచు ప్రాంచితకాంచనసంఘటితపుంఖ
ప్రభాధురీణంబు నరీణతేజోవిభవాధిక మధుకైటభప్రముఖ నిఖిలబర్హ్మార్గళ
కంటకకంఠలుంఠనక్రియాచమత్క్రియాభిమత్యశైత్యసంపత్ప్రభూణంబును సకల
భువనగ్రసనవ్యసనాత్యుదాత్తలీలావిలోల కాలమృత్యుకరాళవక్త్రాభీల దం
ష్ట్రాంకురప్రమాణంబును బ్రమాణప్రభావవైభవాథగక్కృత చక్రశూలాదినా
నాదేవతాశ్రేణిపాణికృపాణంబు నగు నారాయణాంతక ప్రసాదాసాదిత నవ్యబా
ణంబు తూణంబు వెడలక దిగిచి లవణాసురప్రాణంబు లపహరించుగుణంబున
గుణంబునఁగూర్చిన శతకోటిమార్తాండమండలోద్దండతరకిరణస్ఫురణలఁ గ్రేణి
సేయుతదఖండితరుజ్మండలంబు దిజ్మండలంబు నిండుకొని చూడఁ గూడక చూపు
లకు మిఱుమిట్లు గొల్పుటయు ననల్పకల్పకీయాకీయ్యతరాశుశుక్షణిజ్వాలి
కామాలికలో యని భీతులయి గరుడగంధర్వసిద్ధవిద్యాధరాదిదేవతలు దేవతా
జ్యేష్ఠుం డగుపరమేష్ఠికడకుం జని వినతులై యిట్లని విన్నవించిరి. 138

మ. జగముల్ బ్రింగెడిరుద్రతేజమొ జగత్సంహారఘోరాగ్ని యో
జగదుద్యాపనభాస్కరప్రభయొ నా శత్రుఘ్ను బాణార్చి ము
జ్జగముల్ గూల్చు తెఱంగునన్ వెలిఁగెడిన్ సర్వేశ యిం కేవిధం
బగునో లోకము లుద్ధరింపఁ గదవే యన్నన్ విధాతృం డనున్. 139

మ. భయ మేలా సురలార తొల్లి హరి యాబాణంబుచే దైత్యరా
జ్జయముల్ పెక్కు వహించె నవ్విశిఖమే శత్రుఘ్నుఁడున్ బూని దు
ర్జయలీలన్ లవణున్ వధించు నిఁక మీసంతాపముల్ మాన్పుఁ ద
ద్దయు సౌఖ్యంబు వహించు నన్నఁ జని రుత్సాహంబుతో దేవతల్. 140

శత్రుఘ్నుండు లవణాసురుని సంహరించి తత్పురంబు నేలుట

మ. అలశత్రుఘ్నుఁడు నివ్విధంబునను దివ్యాస్త్రంబు సంధించి వే
రలుకన్ దైత్యునిఁజొమ్ము లక్ష్యముగ నేయన్ జ్వాలికల్ దిక్కులన్
వెలయన్ శత్రునిఁజొమ్మునఁ దూఱి యిలయున్ భేదించి పాతాళవా
సులకున్ భీతి యొనర్చి క్రమ్మఱఁ బొదిన్ జొచ్చెన్ సురల్ మెచ్చఁగన్. 141

క. బాణము వెడలినయప్పుడె, ప్రాణంబులు వెడలి దనుజపతి పవనహత
తోణీధ్రమువలెఁ గూలెన్, తోణీస్థలి జగము లెల్లఁ జోద్యముఁ జెందన్. 142

తోటకము. ఇలపై లవణాసురుఁ డిట్లొఱగన్, గలకాలము వానియగారమునన్
వలనొప్పెడు ముష్మొనవాల్ శివుచే, నలువొందెడుశూలమునన్ గలసెన్. 143

క్రౌంచపదము. తావులుమీఱన్ బూవులవానల్ దఱచుగఁగురియఁగఁదతఘునభేరుల్

గ్రేవలమ్రోయఁ గేవలగీతక్రియలను వనితలు గిఱికొని యాడఁ
దేవతలెల్లఁ దీవి ఘటిల్లఁ స్థిరమతిఁ గొలువఁగ దివిజవిభుండుఁ
బావకముఖ్యాశావిభయుక్తిఁ బగతుని నడఁచినప్రభుఁ గనవచ్చెన్. 144

తే. అపుడు బ్రహ్మర్షి దేవర్షు లాది యైన, ఋషులు శత్రుఘ్నుదీవించి కౌతుకమున
రావణుని సంహరించినరాముఁబొగడి, నటులఁ బొగడిరి దేవేంద్రుఁడతనికనియె.

పణవవ్యత్తము. తీఱెఁ మానులదిగు లివ్వేళఁ, జేరెఁ మాకును జిరసౌఖ్యంబుల్
దేఱెఁ లోకుల దినగండంబుల్, మీఱెఁ సీబలిమి యమేయం బై. 146

క. నచ్చితిమి నీప్రతాపము, హెచ్చితిమి భవద్దయాసమృద్ధిని నిన్నుఁ
మెచ్చితి మొకవర మియ్యఁగ, వచ్చితి మనఘాత్మ యడుగవలయు నటన్నన్ 147

మ. అలశత్రుఘ్నుఁడు శక్రముఖ్యులకు సాష్టాంగంబు లర్పించి యం
జలి గావించి మహోత్తులార భవదంచత్పాదముల్ గొల్వఁగాఁ
గలిగెఁ జాలదె యైన నిమ్మధునిప్రోల్ గన్గొన్నఁ దొల్లింటికం
బె లసత్సంపద మీఱఁ జేయుతమి పుట్టెఁ గల్గ నిం డట్టులన్. 148

మ. అనినఁ నీవు దలంచినట్టు లతిరమ్యం బై ధరాస్వర్గమో
యన నింపొందెడు నిప్పురం బనుచు వా రంతర్ధిఁ జెందఁ ముదం
బున శత్రుఘ్నుఁడు శత్రుసంహరణ మాప్రాజ్ఞే రఘుస్వామికిఁ
విసిపించఁ దగువారిఁ బంచి హితమంత్రిశ్రేష్ఠు లేతెంచినన్. 149

ఆ. వారి నాదరించి వచ్చినసేనలఁ, గలయ విజయసూచకంబు లైన
పటహగోముఖాది బహుళవాద్యంబులు, బోరుగలఁగ మధునిపురము సొచ్చె.

తే. చొచ్చి యచ్చోటిప్రజలకు సొం పెసంగ, నిర్జనం బైనమధునిమందిరముఁ జేరి
ధనమణిసువర్ణవస్తువాహనము లెల్లఁ, జేకొని సునీతి రాజ్యంబుసేయుచుండె. 151

వ. అప్పుడు. 152

సీ. దివసప్రభుశతప్రథితభాప్రచయదీప్రకనక ప్రచురవప్రగణము గలిగి
ఘనయూథపథరోధకలనాధరితభూధరవిథాధవళసౌధరాజి గలిగి
నరఖేచరవిలోచనముదాచరణసూచకమణీచయకృతాచలములు గలిగి
సుపచేళిమఫలాశిశుకశారిసమదాళిఘనకేళివనపాళికలును గలిగి

తే. రంగదుత్తుంగతరగోపురములు గలిగి, కలితగృహవర్గవిపణిమార్గములు గలిగి
వికచకహ్లారహారిదీర్ఘికలు గలిగి, పొలిచె శత్రుఘ్నువలన నప్పురవరంబు. 153

క. జేహారులు మితసత్య, వ్యాహారులు వచ్చి నిలిచి వలసినవస్తు
వ్యాహములు నించి రప్పురి, నాహరిదశ్వాన్వవాయునాదృతివలనన్. 154

మ. తనప్రోల్ స్వర్గమె యంచు నందఱును సందర్శింప ధర్మస్థితిఁ
జనులఁ బ్రోచుచు లేమియుఁ దెవులు హృత్సంతాపముఁ దాన మె
వ్వనియందుఁ గనిపింప కెల్లప్రజలుఁ వర్ధిల్లఁ బండ్రెండుహా

యనముల్ రాజ్యముసేసి రామపదవీసేవాకాంక్షి యై యంతటన్. 155

శత్రుఘ్నుండు శ్రీరామపాదసేవార్థి యై యయోధ్య కరుదెంచి మరల చనుట

మ. సుగుణాంభోధుల మంత్రిపుంగవుల నచ్చో నుంచి యంచన్మతిన్
దగువారిన్ దనవెంటఁ బెట్టుకొని రత్నస్యందనారూఢుఁ డై
నగరావాసుల నెల్ల వీడ్కొని ప్రయాణవ్యాప్తిఁ గొన్నాళ్లకున్
మిగులన్ వేడుకఁ జేరె నాఘనుఁడు వాల్మీకాశ్రమస్థానమున్. 156

తే. చేరి వాల్మీకులకు నతుల్ సేసి యాతఁ, డంచితాశీర్వచస్సూక్తి నాదరించి
యిచ్చు నర్ఘ్యాదికములు గ్రహించి శ్రాంతి, దొరఁగి పరిజనయుక్తిశత్రుఘ్నుఁడలరె.

ఉ. అమ్మునిచంద్రుఁ డంత దయ నాతనిఁ గన్గొని పల్కె నెల్లలో
కమ్ములయుక్కుము ల్లయిన కంటకునిన్ దృణలీల నొక్కబా
ణమ్మునఁ గూల నేసితి వనంతభుజాబలశాలి వెంచఁగా
నిమ్మహి నీకు సాటి గలరే శరకాశలి లక్ష్మణానుజా. 158

ఉ. ఇం కొకనాఁటికిన్ లవణుఁ డీల్గునె లోకులబాధ దీఱునే
శంక దొరంగి వీని ననిఁ జంపెడిశూరుఁడు భూమిఁ బుట్టు నే
యంకిలి లేక యుండుదురె యంచుఁ దలంపుదు మాతలంపు నీ
వంక ఫలించె నేఁడు బుధవత్సల నిన్ను నుతింప శక్యమే. 159

ఉ. రావణుఁ ద్రుంచునాఁడు రఘురామునకున్ బహుళప్రయత్నముల్
గావలసెన్ దశాననునికంటె మహోద్ధతుఁ డై యనేకులన్
భూవరులన్ హరించినరిపున్ నిమిషంబునఁ ద్రుంచె నంచు న
ద్దేవసభన్ సురేంద్రుఁడు నుతింపఁగ వింటిమి నీప్రభావముల్. 160

చ. లవణునితోడ నీ వవికలస్థితిఁ బోరెడువేళ మేము వా
సవుకడ నుండి చూచితిమి సర్వము నీధృతి యంత యొప్పనే
యవునవు నీకె చెల్లు నని యక్కునఁ జేర్చి శిరంబు మూర్కొనన్
బ్రవిమలచిత్తుఁ డత్తపసి పంక్తిముఖాంతకుపిన్నతమ్మునిన్. 161

చ. ఇటువలె నాదరించి జటిలేశ్వరుఁ డాప్తబలాధిభూసుహృ
ద్భటయుతుఁ డై నయాతనికిఁ బక్వఫలాదులఁ దృప్తి చేసి చెం
గటియుటజంబునన్ నిలువఁగా సెలవిచ్చిన నక్కుమారుఁ డ
చ్చట వసియించె భృత్యులుపచారములన్ శ్రమముల్ హరింపఁగన్. 162

వ. అయ్యవసరంబున. 163

సీ. ఉరుసుధారసధార లొలికెడుచందాన సరసస్వరస్ఫూర్తి సంఘటిల్లఁ
దిన్నగాఁ దావిపూఁదేనె సోనలు మించువిధమునఁ దానముల్ విస్తరిల్లఁ
గండచక్కెరపానకమ్ములు ప్రవహించురహి ఘనరాగముల్ రక్తి గుల్కఁ
విరివి యై చెఱుకుపాలో వెల్లువ వాఱెడిక్రమమున నాలాపగతులు వెలయఁ

తే. గవలు కవవీణె లూని ద్రాక్షాఫలోప, మానమానితవాల్మీకిమౌనిరచిత
చారురామాయణశ్లోకసమితి గాన, లీలఁ బఠియింప శత్రుఘ్నుఁ డాలకించి. 164

క. ఆమధురార్థనిగుంభన, లామృదువర్ణానువృత్తు లాపదసంద
ర్భాభమితకౌశలి యావా, క్ప్రీమాణ్యము నెంచి యతఁడు పరవశుఁ డయ్యెన్.

క. పరవశుఁ డగుఁ దెలియఁ గ్రమ్మఱి విని తల యూఁచు నింతమాత్రము సీతా
వరపుత్త్ర లిత్తపోనిధి, కరుణఁ మనిరి గద యనుచుఁ గౌతుక మొందున్. 166

చ. అతనినిజాప్తు లద్భుతరసాబ్ధి మునింగి నిజంబొ స్వప్న మో
ఓతి నిటువంటిగానములు సేయఁగ వింటిమె వీర లెవ్వరో
యతివరుఁ జేరి వేఁడ దగు నయ్య యనఁ బరమాద్భుతంబు లి
య్యతివరుపాల నున్నయవి యారయ నెంతటివార మంచనెన్. 167

క. శత్రుఘ్నుఁ డిటుల సీతా, పుత్త్రులగానమును వేడ్కఁ బొంది వినుచు నా
రాత్రి గడపె నర్ధక్షణ, మాత్రముగా నంత భానుమంతుఁడు వొడిచెన్. 168

చ. దివసముఖోచితక్రియలు దీర్చి మునీంద్రుఁ డనుజ్ఞ యియ్యఁగా
సవినయస్మృత్తి వీడుకొని సైన్యముతోఁ జని లక్ష్మణానుజుం
డవిరళవేగలీల రవి యంబరమధ్యముఁ జేరునంతకుఁ
రవికులనాథుఁ డేలెడిపురంబు గనెఁ నయనోత్సవంబుగన్. 169

వ. ఇత్తెఱంగునం గనుంగొని యభంగహర్షతరంగితాంతరంగంబునం బురలక్ష్మికిఁ
గరాంబుజంబులు ముకుళించి సముచితప్రకారంబునం బ్రవేశించి. 170

సీ. సామజహయభటస్యందనావళులతో నెడనెడ సామంతు లెదురుకొనఁగ
భూసురాశీర్వాదపుణ్యనాదములతో వంధిమాగధులకై వార మొలయఁ
గమనీయఘృణిరుణికంకణక్వణన లై చెలులు మేడలనుండి నేస లొలుక
నబ్జమండలపాండురాతపత్త్రములతో ముందర బలుఁ బెక్కేములు రహింపఁ

తే. బొరు లాడాడఁ బొడగని బ్రస్తుతింపఁ
బటహభహ్వావాద్యరవముతోఁ బ్రజలయులివు
మీఱ మొగసాలముందరఁ దేరు డిగ్గి
శిరముపై నంజలి ఘటించి సరగ నతఁడు. 171

చ. కొలువున కేఁగి రామనృపకుంజరుపాదయుగంబు మస్తకం
బొలయఁగ మ్రొక్కి శత్రుపురినుండియుఁ దెచ్చినదివ్యరత్న రా
సులఁ దగుకాన్క సేసి పరిశుద్ధమతిఁ గరముల్ మొగిడ్చి చూ
పులు ఫలియింప స్వామి మొగముఁ గనుగొం చట నిల్చి యిట్లనున్. 172

ఉ. దేవరయాజ్ఞ శత్రుని వధించి తదీయపురం బుదంచిత
శ్రీ విలసిల్లఁ జేసి పదిరెండుశరత్తులు వాసి యుండితిఁ
గావున మీపదాబ్జములు గన్గొన వచ్చితిఁ దాళ శక్యమే

యావును బాయుక్రేపువలె నచ్చట నొంటిగ నిల్చి నావుడున్. 173

సి. నగుచుఁ దమ్మునిఁ జేరఁ దిగిచి కౌఁగిటఁ జేర్చి వసుధేశుఁ డను నేల వగపు వత్స
యరిశిక్షయును ధరాపరిరక్షయును జేయ కూరకుండఁగ క్షత్త్రియునకుఁ దగునె
యుచితకృత్యము మాన్ప నోడియుండుటగాక నినుఁబాసి మేమైన నిలువఁగలమె
వలసినయపు డిందు వచ్చి తల్లుల మమ్ముఁ జుట్టుల మిత్రులఁ జూడ రాదె

తే. తామసింపక సప్తరాత్రములుమాత్ర, మిచట వసియించి పురి కేఁగు మింతతడవు
రాజు లేకున్న రాజ్య మరాజక మగు, ననినఁ బతియాజ్ఞ శిరమున నతఁడు నూని.

చ. భరతుని లక్ష్మణుం గదిసి భక్తి నతుల్ ఘటియించి వారియా
దరణము గాంచి ప్రేమమునఁ దల్లుల కెల్ల నమస్కరించి త
త్పరమహితోక్తులక్ దనరి బంధుల నాప్తుల మంత్రుల ధరా
మరుల యథోచితక్రియల మన్ననఁ జేసి యనంతరంబునన్. 175

చ. ఇనకులుఁ డానతిచ్చినటు లేడుదినంబులు నిల్చి యవ్విభుం
డనుమతి నేయఁగాఁ బయన మై జననీబుధబంధుకోటి వీ
డ్కొని భరతుండు లక్ష్మణుఁడుఁ గూర్మిని వెంబడి వచ్చి పంపఁ జ
య్యన నతఁ డయ్యెడక్ సబలుఁ డై చనియెక్ నిజరాజధానికిన్. 176

క. ఈశత్రుఘ్ను నికథ యే, ధీశాలులు వినిన హితమతిక్ జదివిన స
ద్దేశేశులు వ్రాసిన శత్రువి, నాశన మగు రాజ్యమును ధనమ్ములుఁ గలుగున్. 177

ఉ. అల్లవణారి యిట్లు చని యాత్మపురీజను లుల్లసిల్ల సం
ఫుల్లమనస్కతక్ ధరణిఁ బ్రోచుచు విశ్రుతకీర్తియుక్తి రా
గిల్లియు నర్వ్వాభంగి శ్రుతకీర్తిమనోరథపూర్తి సేయుచుక్
తుల్లకు లార్తిఁ బెంచుభయజూర్తిపడక్ దగు ధర్మమూర్తి యై. 178

ఉ. అక్కడ నక్కడానిమలయంతటిధైర్యముఁ బూని రామభూ
భుక్కులచక్రవర్తి క్రతుభుక్కుల సర్వ్వసుదృక్కులక్ సుమ
స్రక్కుల సాధువాక్కులఁ బ్రసన్నతతో నిగిడించి సత్క్రియా
భాక్కులుగా ధరాజనులఁ బాలన సేసె సదృక్కు లౌ ననన్. 179

సీ. శ్రుతిమర్మము లెఱిఁగి సుస్థిరాంతర్యాగవిమలు లై బ్రహ్మభావమున మించి
యధిగతధర్ము లై యరినాశ మొనరించి యాశలు గెలిచి బ్రాహ్మణులఁ గొలిచి
పరమార్థవంతు లై సురుచిరాష్టాంగసంగతి గాంచి రాజయోగము వహించి
తగుశాస్త్రములు నేర్చి ద్వంద్వసహిష్ణు లై తెలిసి మహార్యసేనలు ఘటించి

తే. బ్రాహ్మణక్షత్త్రియోరవ్యభటులు యోగి
జనులవలె మించ జగతి ప్రశస్తసస్య
వతి యయి ఫలింప నెలమూఁడువాన లెచ్చ
రాజ్య మొనరించుచుండె శ్రీరామవిభుఁడు. 180

వృద్ధవిప్రమిథునంబు మృతుఁ డగుకుమారుని రాముని వాకిట వైచి విలపించుట

చ. కతిపయమాసముల్ చన నొకానొకనాఁ డసకృద్విలాపవి
స్మితజన మశ్రువారిపరిషిక్తకపోల మురువ్యథాభరా
నత మొకవృద్ధవిప్రమిథునంబు మృతుం డగుపిన్న పాపనిఁ
వితమతి కొంచు వచ్చి రఘువీరునివాకిట వైచి దీనతన్. 181

క. హా సుకుమార కుమారక, హా సుగుణనిధాన నీకు నర్హాంబఁటరా
గాసిపడఁ జేసి మమ్ము, బాసి చనఁగ నేమితప్పు పాటిలెఁ జెపుమా. 182

చ. మతి గలనిన్నువంటిసుకుమారశిరోమణి మమ్మువంటిదు
ర్మతులకు నేల దక్కు బహుమాత్రసపర్య లొనర్చి యెల్ల దే
వతలను గొల్చి నిన్నుఁ గని వంశము నిల్చె నటంచు నేము న
మ్మితి మెద ని న్న కాలమున మృత్యువు మ్రింగు చెఱుంగమే సుతా. 183

ఉ. ఎక్కడఁ జొత్తు మేది తెరు వెవ్వరు ది క్కగువార లింకనో
చక్కనితండ్రి పాదజలజంబుల గజ్జెలు మ్రోయ ముందు మా
చక్కి నటింతు విప్పు డొకసారియు నాడవు మాటలాట వా
మక్కువ యెందుఁ బోయె క్షణమాత్రములో నెట కేఁగి తియ్యెడన్. 184

ఉ. అక్కట యైదువర్షములయర్భకుఁ డెక్కడ మృత్యు వెక్క డే
దిక్కున నిట్టివింత గలదే తలిదండ్రుల కౌర్ధ్వదైహికం
బెక్కడఁ బుత్రు లుండి ఘటియింపుదు రాత్మజశోకవహ్ని చేఁ
బొక్కుచుఁ దండ్రి సేయునొకొ పుత్రునకున్ దహనాదికృత్యముల్. 185

క. శిష్టనుతధర్మనిధి జన, తుష్టికరుఁడు రాముఁ డచ్యుతున కెన యండ్రా
దృష్టాంతము పుత్రక నీ, దిష్టాంతమువలనఁ దెలిసితిమి మృష యనుచున్. 186

మ. ధర వర్ణాశ్రమధర్మరక్షణము వేదప్రోక్తమార్గంబునఁ
ధరణీనాథుఁ డొనర్పఁడేని యతఁ డాధర్మచ్యుతిఁ బుట్టుని
ష్మురపాపంబుల కెల్ల నెల్ల యగు నచ్చో రాజదోషంబునఁ
దొరయుఁ భూజనకోటి కిట్టు లపమృత్యువ్యాధిబాధావళుల్. 187

వ. అని సతీయుతుండై పరాసుం డగుసుతునిమీఁదం బడి ధరాసురుండు విలపించి
ఖరాసురాంతకు నుద్దేశించి మఱియు ని ట్లనియెఁ. 188

ఉ. ఆసురభీకరుం డినకులాగ్రణి రాముఁడు రాజ్య మేలఁగా
భూసురబాలకుండు మృతిఁ బొందె నటం చనుమాట వాసితో
నీసహజస్థు లాశ్రితులు నిన్ను భజింపఁ జిరాయురున్నత
శ్రీసుఖయుక్తి రాజ్య మొనరింపుము సొంపున రామభూవరా. 189

క. ఇక్ష్వాకువంశజులు శౌర్యశ్లోకగ్రీవు లవని నరయఁగ శిశుమృ
త్యుశ్లోక విన రమోఘు, ప్రశ్లోకన నీతరమునఁ బాటిలె నదియున్. 190

ఉ. సత్యము ధర్మముఁ దయయు శ్లాఘ్యతి దాల్చిన నిట్లు బాలుఁడ
మృత్యువు చెందునే యిఁక నదేటికి బాలుని కగ్నికృత్య మా
చిత్యమె మేము సేయుట త్యజించెద మీవెత దీఱఁ బ్రాణముల్
హత్యలు మూఁడునుఁ బొరసి యయ్య సుఖింపు మటంచు నాడఁగన్. 191

క. ఆపలుకులు విని భయపరి,తాపపరీతాత్ముఁ డగుచు దాశరథి కృపా
కూపారుం డాపాఱుని, పాపని బ్రతికించుతమి సభకు వచ్చె వెసన్. 192

క. హితుల బురోహితుల మహీ,పతుల మహామతులఁ గృతుల భ్రాతృసుహృత్సం
తతుల గుణాన్వితుల నిజా,శ్రితులఁ బిలిపించి చింతఁ జేయుచు నున్నన్. 193

సీ. సంవర్తజలరాశి జానుదఘ్నంబుగా మనినమార్కండేయమునివరుండు
ఫాలలోచనునితోఁ బ్రతిఘటించి బదాంబుజమునఁ గన్గొన్న గౌతమతపస్వి
నిస్సంశయజ్ఞాననిధులలోఁ దొలుతఁ గీర్తింపఁగా దగువామదేవమౌని
భక్తిప్రపత్తిసంపత్తియు గానవైశారద్యమును గన్న నారదుండు

తే. మఱియు జాబాలికాశ్యపమందపాల, కణ్వకాత్యాయనాత్రిమాద్గల్యభృగువ
సిష్ఠముఖ్యులు శిష్యప్రశిష్యసహితు, లగుచు వచ్చిరి రఘువరు నాత్మ యెఱిఁగి.

క. సభయు లయి లేచి రప్పుడు, సభఁ గలవారెల్ల రామచంద్రుండును ద
త్సభ సన్మునిరాట్పదముల, కభివందన మాచరించి యానందమునన్. 195

క. ఉచితాసనముల నునిచి స,ముచితార్చావిధు లొసంగి యుచితజ్ఞుండై
రుచిరాననశశిబింబ, ప్రచురతరసుధాయమానభాషల ననియెన్. 196

చ. అరుదుగ గోచరింపనిపదార్థము లైన మనఃప్రబోధవి
స్ఫురణల మీ రెఱుంగుదురు పుణ్యతపోనిధులార యీధరా
మరునికుమారుఁ డేమిటికి మ్రందె నధర్మము లెట్లు చెందె ని
ద్ధరణి ననఁ యథాతథసుధామధురోక్తుల నారదుం డనున్. 197

మ. అవనీదేవత లెల్ల నంచితతపస్యాసక్తియుఁ సత్త్వమా
త్మవివేకంబు వహింపఁగాఁ గృతము ధర్మస్ఫూర్తి మించుఁ జిరా
యువు నారోగ్యము నెప్పుడుఁ గలిగి భూయోధైర్యగాంభీర్యవై
భవయుక్తిఁ బ్రజ యొప్పు నయ్యుగమునఁ బాణౌకృతోర్వీసుతా. 198

సీ. ఆకృతయుగమున నలరుఁ జతుష్పాదచారి యై ధర్మంబు జనవరేణ్య
త్రేత సత్యపదంబు తెగి పదత్రయగామి యగుక్షత్త్రియులతపం బపుడు తఱుచు
తమతపోమహిమల ధరణీజనులఁ బ్రోతు రాయురారోగ్యభాగ్యములు గలుగు
ననృతములల్లుఁదురచ్చటచ్చటజనుల్బుధులుమాత్రము బొంకు బొరయరందు

తే. ద్వాపరంబున సగబాలు ధర్మ మేఁగు, నందు ద్విజరాజశుశ్రూష లాచరించి
వైశ్యులు తపం బొనర్తు రకార్యనిష్ఠ, నది విపర్యాసమై తోఁచ దయ్యుగమున.

క. కలియుగమునఁ బాదత్రయి, తలఁగును ధర్మంబు శూద్రతపములు తఱుచౌఁ

గల వెన్నియైన వింతలు, తలఁప నసహ్యంబు లా యధర్మము లధిపా. 200

శా. ఆలా గిప్పుడు శూద్రుఁ డొక్కఁడు తపోవ్యాసక్తి నీభూమిలోఁ
జాలక నిష్ఠ వహించె నందువలనఁ జచ్చెఁ ధరాదేవతా
బాలుం డాకుటిలాత్ముఁ జంపి శిశువుఁ బ్రాణాన్వితుఁ జేయు మిం
కేలా కాలవిలంబ మిట్టిణమె లెమ్మిక్ష్వాకువంశాగ్రణీ. 201

క. పాపాత్ముల దండింపని, క్షోపతి కాపాపమునను షడ్భాగము సం
ప్రాపించుఁ గాన ధరలోఁ, బాపము లేకుండ నరసి ప్రజఁ బ్రోవఁ దగున్. 202

ఉ. ఈయెడ రాజనీతి వచియించితి నింతియ యొక్కసారి రా
మా యని నిన్నుఁ జేరొక్కనిన యంత ననంతము లైనపాపముల్
పాయఁగ నీకుఁ జేకుఱునె పాపము లీద్విజపుత్రుఁ జీవితున్
జేయుట యెంత తొల్లి కపిసేన ననిఁ బ్రతికింపవే కృపన్. 203

రఘువీరుండు శంబుకుఁ డనుశూద్రతపస్విం జంపి బ్రాహ్మణకుమారుఁ బ్రతికించుట

వ. అని పల్కి నారదుపల్కి లాకర్ణించి యాకర్ణాంతలోచనుం డగునయ్యహల్యా
శాపవిమోచనుండు మనంబున నప్పని యొప్పికొని తనచెంగట నున్నలక్ష్మణు
నుపలక్షించి నీవు వోయి యిక్షణంబ క్షోణీసురునిమనగక్షోభంబు నివారించి
తత్పుత్రదేహంబు సుగంధతైలకటాహంబుకుఁ జేసి యిక్షితంబు
గావించునది యని నియోగించి కించిన్నిమీలితనయనుం డయి హృదయబిస
పుష్పంబునఁ బుష్పకంబు దలంచినంత ననంతానంతమణిప్రభారమణీయపద్మ
రాగమణిచ్ఛవిచ్ఛటాచ్ఛాదితదశదిశావకాశం బై గగనతారకాయమానప్రసూన
కాయమానఘుమఘుమాయమానం బగు నవ్విమానంబు సాక్షాత్కరించినం
గటాక్షించి ప్రహర్షించి మహర్షిజనంబులకు నమస్కరించి విరించిసము
లగువారియవారితాశీర్వాదవచనవైభవంబు నొంది తదామంత్రణంబు గావించి
పురరక్షణంబునకు భరతలక్ష్మణుల నియమించి సమంచిత తపఃక్రియాసమున్ని
ద్రశూద్రశీర్షచ్ఛదాచికీర్షాదురాధర్షామర్షహర్షోత్కర్షం బవధరించి కవచంబు
ధరియించి కవదొనలు బిగియించి ఖడ్గంబు సంగ్రహించి కార్ముకం బవలంబించి
జాతిమగజాతిమొత్తంపుఁ గ్రొత్తము త్తెంపుఁజెక్కడంపుఁబనిడంబునఁ బ్రకటం
బగుమకుటంబుతళత్తళలు వియత్తలంబు హత్తుకొన నుత్తుంగతరదివ్యయాన
లలామంబు సుమత్రాదిమంత్రిజనసమేతంబుగా నధిరోహించి ధరావరారోహా
భరావహామహాంజనాచలసదృశాంగసమంజసాంజనాభిధ కుంజరేంద్రసాంద్ర
మదధారాధోరణీరణద్భ్రమరఝంకారరవాభోగం బగుపశ్చిమదిగ్భాగంబు పరి
శోధించి సురావరోధవధూనివహవిహరణోచితరచితాఖర్వసార్వభౌమాత్యఖండ
గండకండూతిమన్మత్తవేదండఘర్షితోద్దండగండోపల ప్రకాండమండిత హిమవ
త్పర్వతసార్వభౌమభౌమహైమప్రభామండలపిచండిలం బగు నుదగ్ధరామండ

లంబు దోరసి యవరవర్ణ నక్కడ నెల్ల నరసి దిక్కూలము ద్రుజసముల్లోలకల్లోల మౌక్తికాకీర్ణకలశార్ణవకర్ణేజపవర్ణవర్ణితై రావణదంతావళచతుర్దంతతంత్యమాన కాంతకాంతిరమాసమాక్రాంతం బగుశోచీకాంతదిగంతంబు డాసి దృగంతవీక్షా పరంపర వెదచల్లి యచ్చోట విపరాశ్యసతపశ్చర్యాధుర్యనిం బొడగానక గానకళాచతురోపరిభాగచరద్వైమానిక శ్రేణికాశ్రోయమాణవీణారవంబు లాలించుచు నిజవిమానరాజవిరాజమానరాజమణిఘృణిమతల్లి కావల్లిక లెల్ల కడల నల్లికొన నబ్బల్లిదుండు సర్వంకష శేముషీధురీణసరోర్వ్వరాగీర్వాణసర్వ దాప్రకల్పితనదీస్నానసంధ్యాజపానుష్ఠాన నిష్ఠురతపోనిష్ఠాగరిష్ఠతా శ్రేష్ఠతరా శ్వత్థతరుప్రణామపురస్సరప్రదక్షిణం బగుదక్షిణంబునకుం బఱతెంచి గిరిప్రాం తంబులు పరికించి సరిత్తటంబులు విమర్శించి సరోవరంబులు పరీక్షించి యర ణ్యంబు లవలోకించి గోకులంబులు తిలకించి కోవెలలు వెదకి పక్షణంబులు నెమకి పానీయశాలలు చూచి మఠంబు లరయఁ బంచి మఖశాలలు దర్శించి యగ్రహారంబులు గనుంగొని యన్ని దేశంబులఁ బొడగని యలయక మఱియు నందంద మెలంగుచు నమందసిందూరచారుశోణప్రభాస్తోమధురీణతావామవా మనసింధురంబుడంబున బంధురంబై కన్నులపండు వగునిండుజేగుఱుచాయల దండిని మెండుకొనునొకకొండదండఁ బుండరీకషండరోచిఁగకాండపాండురత రంగమాలికాడోలికావిహరమాణమరాళికాపాళికాకేళిసారం బగుకాసారం బొకటి కనుంగొని తన్మధ్యప్రదేశంబున. 204

శా. శ్రీరామక్షితినాయకాగ్రణి నిరీక్షించెఁ గృశాంగుఁ నిరా
హారుఁ శోణజటాచ్ఛటాధరు మహోగ్రాచారు నేకాగ్రతా
పారీణాత్ము నధోముఖుఁ భసితశుంభత్పాండుర శ్రీనిధిఁ
ధీరత్వాకరుఁ జీరధారు నొకనిఁ దీవ్రత్తపస్యాన్వితున్. 205

క. వీక్షించి నివ్వెఱఁగువడి, యాక్షితికిఁ డిగ్గి వాని కపరోక్షగతిఁ
సాక్షాత్కరించె సాక్షా, దక్షరతత్త్వంబు శూద్రుఁ డల్వుఁడె తలఁపన్. 206

చ. ఇటువలె నత్తపోధికునిదృష్టిపథంబున నిల్చి రాముఁ డో
పటునియమాఢ్య యేశుభము పాటిలఁ జేసెద వీతపంబు దు
ర్ఘట మిది నీవు విప్రుఁడవొ రాజవొ వైశ్యుఁడవో వివేకవి
స్ఫుటమతి మించుశూద్రుఁడవొ బొంకక తెల్పుము కల్గినంతయున్. 207

క. నాపేరు రాముఁ డందురు, భూపాలుఁడ దశరథేంద్రపుత్త్రకుఁడను నీ
తాపసనిష్ఠ గనుంగొన, నీపాలికి వచ్చినాఁడ నినుఁ దెల్పు మనన్. 208

చ. కరము వినీతి వాఁడను నగణ్యగుణాబ్ధివి నీవె వేఱఁగాఁ
హరిహరి యెట్లు బొంకుదు యథార్థము శూద్రుఁడ శంబుకాఖ్యుఁడఁ

నరవర బొందితోనె సురనాయకులోకముఁ జెందుకాంక్ష దు
ష్కర మగునిట్టిబల్‌తపము గైకొని చేసెద నంచుఁ దెల్పినన్. 209

క. విని యంత వినయవంతునిఁ, జనునే హింసింప రాజజన్మము నింద్యం
బని రోసి వెనక్ భూసుర,తనయుమృతిఁ దలంచి కినుక దయఁ బెడఁబాపన్. 210

చ. కలకల నవ్వుచుఁ నృపశిఖామణి హ్రొన్నుగనీబులోనియి
ట్టలపుమెఱుంగుచాయలబెడంగుఁగటారి జరీన దూసి మం
త్రులు గన శూద్రుమస్తము కఱుక్కునఁ ద్రుంచెఁ దదీయరక్త మ
జ్జలజవనంబు ముంచె దివిషత్సుమవర్షము భూమి మించఁగన్. 211

మ. అమరేంద్రాగ్నియమాదిదిక్పతులు సిద్ధాదిత్యగంధర్వసా
ధ్యమరుత్కింపురుషుల్ ఋషుల్ రఘుకులాధ్యక్షాగ్రభాగంబునఁ
బ్రమదం బొప్పఁగ వచ్చి నిల్చి పటువాక్ప్రౌఢిఁ బ్రశంసించి రం
త మరుద్వ్యంతుఁ డనేఁ బురాహ్వతసుధాధారానుసార్యుక్తులన్. 212

ఉ. విప్లవముల్ హరించి పృథివీభర మీవు భరింప శోకపా
రిప్లవతావికారములు రిణము లయ్యె భవత్కృపాణధా
రాప్లవపూతుఁ డై వృషలుఁ డంగముతో దివి కేఁగెడిఁ సురా
నుప్లవవృత్తి వాఁ డడె కనుంగొను మయ్య దశాననాంతకా. 213

ఉ. తుల్లకులఁ వధించి పరిశుద్ధుల నేలెడుమిమ్ము మెచ్చు నే
డెల్లసురల్ వరం బొకటి యిచ్చెద మంచుఁ దలఁచి వచ్చినా
రుల్లమునందుఁ గావలసియున్నయభీష్టము దెల్పు మన్న భూ
వల్లభుఁ డుత్సహించి సురవర్యుల కంజలిఁ జేసి యి ట్లనున్. 214

చ. కరుణ వరం బొసంగుమది గల్గిన దేవతలార తద్ధరా
మరసుతుప్రాణ మిండు మహిమం బలరఁ బ్రతికింతు నంచు నే
భరపడి మున్ను పల్కితి సభాస్థలి బాలకుఁ డట్లు లౌట నా
యరయమిఁ జేసి కాదె యను నాయనతో నని రెల్ల వేల్పులున్. 215

చ. శిఖ కడుఁ జల్లనై న నుడు శేఖరుఁ డుష్ణగుణంబుఁ బొందినఁ
నిఖిలశరణ్య మీ రనెడునిశ్చయవాక్కుల బొంకు సెందునే
స్వఖరకరాసి శంబుకునిఁ జంపినయప్పుడె ప్రాణవంతుఁ డై
సుఖమున నున్నవాఁడు ద్విజసూనుఁ డసూనుఁడు గాక భూవరా. 216

ఉ. ఊహ కలంగి చింతిలక యూఱిడు మప్పని కాశ్రితావనో
ద్సాహజలాశి యై కలశజన్ముఁడు ద్వాదశవర్ష యాగదీ
క్షాహితనిష్ఠ నుండెఁగద సాంగముగా నెఱవేర్చి నేఁడు పూ
ర్ణాహుతి సేయఁబూనె మన మందఱ మమ్మునిఁ జూడఁ బోఁ దగున్. 217

క. క్రతుకర్తవు క్రతుభోక్తవు, క్రతుఫలదుఁడ వీవు నీకుఁ గలగుణమ కదా

క్రతువవలోకించుట యని, క్రతుభోక్తలు వలుక నటులె కానిం డనుచున్.218

శా. కుంభీసంభవుఁ గాంచువాంఛఁ దగఁ గాకుత్స్థాన్వయస్వామి య
జ్జంభారిప్రముఖామరేశ్వరులు పజ్జ బుష్పకారూఢు లై
యంభోజాప్తనిజప్రభావిభవ మారా నాఁగ సాగెఁ దటి
న్యంభోజాకరపట్టణోపవనశైలారణ్యముల్ సూచుచున్. 219

వ. ఈగతి నేగి యాగుణసాగరుండు తనపురోభాగంబున. 220

సీ. ప్రాగ్ద్రితటభాగభాగహారపరాగరాగధూతఘనాఘనాగకులము
దారితాభ్రశతారతారదంష్ట్రోదారదారయుగ్భ్రాదారదారకంబు
మాలూరహింతాలతాలతూలరసాలసాలకేసరసాలసాలయుతము
శబరయోషాచండచండరుక్కరకాండఖాండఖండితగండగండకంబు

తే. పిండితాజాండగండభేరుండనినద
సంశ్రవణమాత్రవిత్రస్తశరభసరభ
సాగమనదర్శనోద్భ్రాంతహరివరేణ్య
మవుమహారణ్య మొకటి రాఘవుఁడు గనియె. 221

క. కని యయ్యరణ్యపథమున, ఘనయానముమీఁద శతమఖప్రముఖులతో
జనపతి సంభాషించుచుఁ, జనునప్పుడు గృధ్ర మొకటి చనుదెంచి వెసన్. 222

ఆ. మ్రొక్కి నిలిచె నంత నొక్కయులూకంబు, వచ్చి బహుపరాకుస్వామి యనుచు
వినుతి యాచరించె వెఱఁగందె రఘురాముఁ, డందు గ్రద్దవలికె ముందుగాఁగ.

గృధ్రఘూకములు రామునితో దమవివాదముఁ జెప్పుకొనుట

క. శిక్షింతువు దుర్మార్గుల, రక్షింతువు దేవతలను బ్రాహ్మణులఁ గృపన్
వీక్షింతు వార్తజనులను, సాక్షాద్విష్ణుఁడవు నిన్ను శక్యమె పొగడన్. 224

సీ. పరమవిద్యాప్రౌఢి బ్రహ్మదేవునికంటె రౌద్రసంపన్నత రుద్రుకంటె
గాంభీర్యధుర్యతఁ గలశాంబునిధికంటెఁ దిర మైనతాల్మి భూదేవికంటె
మతిచమత్కృతిసమున్నతి బృహస్పతికంటె నధికధైర్యమున హేమాద్రికంటె
ననుపమానవితీర్ణ ధననాయకునికంటె ధర్మవైఖరి దండధరునిఁకంటెఁ

తే. దేజమున భాస్కరునికంటె దీప్తకీర్తి, శేషధరునికంటె ఘనుఁడవు సకలభూత
సంభవస్థితికరుఁడవు సర్వసాక్షి, వఖిలరక్షక యొకవాక్య మవధరింపు. 225

క. ఈకాశికంబు నాయిలు, సేకొని తనగృహ మటుంచుఁ జేరఁగ నీ దా
వాకిలి నిడుకొని పోరెడి, నోకాశికయాగరక్షణోత్సుక యెపుడున్. 226

క. నాయనదతనము మాన్చి కు,లాయము విడిపించి "దుర్బలస్య బలం రా
జా" యనువాక్యము నిక్కము, సేయఁగదే యనిన గూబ తీతిపతి కనియెన్.

సీ. ఇంద్రునంశంబున నెల్ల భోగము లంది వహ్నియంశమునఁ బావనతఁ జెంది
యమునియంశమున ధర్మాభిరక్షి యొనర్చి నిర్ఋతియంశమున దుర్నీతి మాన్పి

వరుణాంశమునఁ బ్రజావళికి నేమ మొనర్చి పవసునంశమున నౌబలిమి హెచ్చి
ధననాయకునియంశమున వితీర్ణి వహించి శివునంశమున భూతు లపధరించి
తే. భాస్కరునియంశమునఁ బ్రతాపంబుఁ బూని
చంద్రునంశంబునను మహాసౌమ్య మూని
యఖిలలాక్షణగుణరాశి వైననిన్నుఁ
బ్రస్తుతి యొనర్ప శక్యమే బ్రహ్మ కైన. 228

సీ. లక్ష్మీవిహారాబ్జలక్షణేక్షణములఁ గరుణయు రోషంబుఁ గడలుకొనఁగ
నెల్లధర్మములకు నెల్ల యాశ్రమనమున శాంతిదోర్లక్ష్మముల్ సందడింప
నుచితవైచిత్రిఁ బెంపొందినమాటల వినయపారుష్యముల్ విస్తరిల్ల
దరహాసచంద్రికాస్ఫురితాస్యమున నాభిముఖ్యమును రహింప
తే. శిష్టజనరక్షణము దుష్టశిక్షణంబు, నాచరింపుదు వొక్కట నఖిలభూత
సముఁడవయ్యును ధర్మసంస్థాపనార్థ, మిన్ని గుణములువహియించి యీశ్వరేశ. 229

ఉ. అద్దమరేయి భూమి నశనార్థము గ్రుమ్మరి తెల్ల వాఱిన
నిద్దురఁ జెందవచ్చు ననినేను బ్రయత్నము సేసి కట్టితిఁ
దద్దయు వేడ్క నిల్లొకటి తద్గృహసీమ వసింప నియ్య దీ
గద్దఱిగద్ద చేరి కలకాలము పోరెడిఁ బోరు మాన్పవే. 230

క. ధర్మగతి "రామ ఏవ గ,తిర్మమ" యని యిఁక సుఖస్థితిని బ్రతికెద నే
నిర్మించికొన్నసదనము, కూర్మిని విడిపింపవే రఘుప్రవర యనన్. 231

సీ. విలసితాంతరవైరివిజయుఁ డౌవిజయుని నతులరూపజయంతుఁ డగుజయంతు
సకలైకధర్మపాలకు ధర్మపాలకు నధిపస్తుతసుమంత్రుఁ డగుసుమంత్రు
నరిరాష్ట్రసాధకుం డగురాష్ట్ర సాధకుఁ గితవకార్యతమోర్క ఘృష్టిఘృష్టి
యాచకసిద్ధార్థుఁడనఁదగుసిద్ధార్థు ననవరత మశోకుఁ డగునశోకుఁ
తే. గాంచివింటిరెగృధ్రఘూకములవాక్కు, లనివిమానంబుడిగిరాముఁ డచట నిలిచి
పులుఁగులనుబిల్చియపక్షితోలుతఁగట్టి, నీగృహాముదెల్పుఁ డనగృధ్రమిట్టులనియె
క. ఏనాఁడు బ్రహ్మ పుట్టెనొ, యేనాఁడు ప్రజాసమృద్ధి యిద్ధరగనెనో
యానాఁడె నిలువ నీ డని, యీనీడముఁ గట్టితిఁ నరేశ్వర యనినన్. 233

క. వేచక మనె ఘనసూచక, మేచక మీచెంత వెఱతు మృష లాడంగా
భూచక్రంబున నజుచే, నీచెట్టి నపుడ యయ్యె నీయిలు నాకున్. 234

చ. అన విని మంత్రిపుంగవుల నందఱఁ గన్గొని రామచంద్రుఁ డో
యనితరధర్మమర్మనిధులార దివాంధము భూజముల్ జనిం
చినపుడె గూఁడు తా నిచటఁ జేసితి నం చనె గృధ్ర ముర్వి పు
ట్టినయపుడే నివాసము ఘటించితి నం చనె నిక్క మెద్దియో. 235

క. దాక్షిణ్యంబును బక్షుల, పక్షంబులు దలఁప కుభయపక్షము లెనఁగా

నీక్షించి తగవు దీర్చువి,చక్షణులకు నిహపరముల సౌఖ్యము గల్గున్. 236

చ. తగవును బథ్యముక హితవుఁ దప్పక ధర్మము పేర్మి విన్నవా
రగునని సంతసింప వ్యవహారము లొప్పఁగఁ దీర్చి సజ్జనుల్
జగతిఁ బ్రసిద్ధి కెక్కుదురు సత్యము ధర్మ మెఱింగి యుండియుక
దెగ మొగమోడియున్న జననిందితు లొందుదు రెం దధోగతుల్. 237

ఉ. ఊరక రానిపోనిపెడయుక్తులు గొన్ని గణించి వాక్ఛమ
త్కారము చూపి రచ్చలను ధర్మము దీర్పనిదుర్విచారుఁ డ
వ్యారుణపాశబద్ధుఁ డయి వందురుఁ గావున మీరు గృధ్రకా
కారులవాదు దీర్పుఁడు యథార్థముగా నని యానతిచ్చినన్. 238

ఉ. ఆ యెనమండ్రుమంత్రులుఁ దదాజ్ఞ వహించి ముహూర్తమాత్రమే
కాయనతాప్రసక్తమతులై తలపోసి నరేంద్రుఁ జూచి భూ
నాయక! గూబ గెల్చె సవనంబున కై మృష లాడె గ్రద్ద య
న్యాయపథానువర్తి యిది యర్హము దండన కంచుఁ దెల్పినన్. 239

చ. అలరి రఘూద్వహుం డనియె నౌ నిది నామది నున్నలాగునక
దెలిపితి రయ్యలూకము గణించినదే నిజ ముర్వి వృక్షముల్
గలుగక మున్నె యాగృహము గట్టితి నంచు నబద్ధ మిక్కుడక
బలికెడి గృధ్ర మిచ్చెడుగుఁ బట్టి వధింపక మాన వచ్చునే. 240

మ. వినుఁ డేకార్ణవ మైనకాలమున ముక విష్ణుండు నీటక శయిం
చిన నద్దేవునియాత్మఁ బుట్టి దివిషజ్జ్యేష్ఠుండు తత్కుక్షి హా
యనగోటుల్ వసియించి నిర్గమనమార్గాన్వేషి యై యున్నెడక
జనియించెక గనకారవిందము తదంచన్నాభికాదీక్షకన్. 241

శా. ఆనాళీకమృణాళనాళగతిఁ బద్మాగ్రంబుఁ బ్రాపించుభా
పానాథుక మధుకైటభాఖ్యు లదలించక నిద్ర మేల్కాంచి డెం
దానక గోపము మించ నుగ్రుఁ డగుచుక నాభీసరోజుండు దు
ర్మానోదగ్రుల వారిఁ ద్రుంచె నతిశీఘ్రప్రాప్తచక్రాహతిన్. 242

క. ఆదానవ మూర్ధన్యుల, మేదఃపంకమున నయ్యె మేదిని యపు డు
ర్వీదించె శైలతరుస,స్యాదుల నజుఁ డందువెన్క నఖిలము గలిగెన్. 243

ఉ. కావునఁ గౌశికంబు నరికట్టిన గ్రద్దను బట్టి గట్టిగా
నే వధియింతు నేఁ డనుచు హేతి ధరింప నభస్సరస్వతీ
దేవి వచించె నోనృప వధింపకు మిప్పెనుగ్రద్ద తొల్లి థా
త్రీవరుఁ డాశరీర మతి గృధ్రతఁ జెందుట విన్మి తెల్పెదన్. 244

ఉ. పూర్వము బ్రహ్మదత్తుఁ డనుభూవరుఁ డై యితఁ డొప్పు సత్యముక
సర్వవిరోధిజైత్రభుజశౌర్యము ధైర్యము గల్గి కీర్తి ల

ప్పర్వమునాఁటివెన్నెలలబాగున దిక్కులఁ నెల్లఁ బర్వఁగా
నుర్వర యేలుచుండె బుధయూథచకోరము లుత్సహింపఁగన్. 245

క. ఈతనికడ కొకదినమున, గౌతముముని వచ్చి యన్న కాంక్ష నతిథి నిం
దే తెంచితిఁ బెట్టుదె యన, నాతిథ్య మొనర్చి యాతఁ డడిగినభంగిన్. 246

క. ఇట్టపదార్థంబులతో, బుష్టికరంబుగను నాఁడు భోజన మిడి యా
ముష్టింపచునకు నటువలె, నిష్టాన్నము నూటయిరువదేనేం డ్లిడఁగన్. 247

చ. ఇటువలెఁ బెక్కునాళ్లు భుజియింపఁగఁ బెట్టిన యాతనింట న
జ్జటి వసియించి యొక్కదివసంబున నన్నములోనఁ గండ యొ
క్కటి గని కూటిలో బలలఖండముఁ బెట్టితి గాన దీన నీ
వటవిని గృధ్రమై మెలఁగు మంచు శపించె దయావిహీనుఁడై. 248

క. శపియించిన భయపడి యా, నృపతి యతని కెఱఁగి యెఱుఁగ నిది దపై ఎనఁ
గృప శాప ముడుపవే యని, కృపణతఁ బ్రార్థింప మరల ఋషి యిట్లనియెన్. 249

సీ. వెడఁదకన్నులవాఁడు విగ్రహాయుతకోటివిగ్రహాయతకాంతి వెలుఁగువాఁడు
రామనామమువాఁడు శ్యామలాంభోధరశ్యామలాంగకలీల నమరువాఁడు
మునులపాలిటివాఁడు వనజాతహితకులావనజాతహితకీర్తి తనరువాఁడు
పల్కఁ బొంకనివాఁడు పంక్తికంధరశిరఃపంక్తికంధరమరుత్పటిమవాఁడు

తే. దశరథునిఁ బోలునొకరాజు దశరథునికిఁ
దనయుఁ డై పుట్టఁగలఁ డాజితనయుఁ డెలమి
మించి నీదేహమున హస్త ముంచినపుడె ·
యతివిభుఁడ వౌదు వని యేఁగె యతివిభుండు. 250

క. ఆశాప మడఁగఁ జేయుము, కౌశికహితకాంక్ష నేల గ్రద్దను జంపన్
శైశవమున నొనరింపవె, కౌశికహితకార్య మని గగనవాణి యనన్. 251

ఉ. ఆరఘువీరమౌళి చతురంబుధివేష్టితవిశ్వధారుణీ
దారుణభారనిర్వహణదక్షిణదక్షిణపాణిపద్మముక్
గారుణికత్వ మేర్పడఁగ గ్రద్దశిరంబున నుంచె శాపసం
హార మొనర్తు నం చభయహస్త మొసంగుతెఱంగు దోఁపఁగన్. 252

వ. ఇత్తెఱంగున నత్తరణికులపుంగవుండు బంగరుమించుటుంగరములమెఱుంగులం
గరంబు మెఱయుతనకరంబు విహంగమోత్తమాంగంబునం గదియించిన. 253

సీ. మార్తాండఘృణి నేలుమణికిరీటముడాలు మొనసి దిక్కులఁ గీలుకొని వెలుంగ
నుడుజాలములలీల బెడఁగొందుమగతాలసరులపొందునఁజాల నురము మెఱయ
జగములన్నియుఁ గెల్చు తెగువనెక్కదిఁ దాల్చువలరాజువలెఁ బొల్చుచెలువుగులుక
మంచిపున్నమచందమామువెన్నెలచంద మొందుకప్పురగంద మొఱపునేఱప

తే. మఱియుఁ దగుభూషణంబులు మహితచిత్ర
వస్త్రమాల్యాదులు రహింప వాసవాదు
లవుర యద్భుత మని యెంచ నాఁటణమున
గ్రద్ద యొకపుణ్యపురుషుఁడై కానిపించె. 254

వ. ఇవ్విధంబున. 255

తే. పురుషుఁడై నిల్చి యమ్మహాపురుషపాద, పద్మయుగళంబున నవీనపద్మరాగ
మకుటరుచు లావరింప నమస్కరించి, హస్తములుమోడ్చి యిట్లని యభినుతించె.

సీ. జ్ఞానమార్గహరాయ శరణార్థిహృద్వనాజ్ఞానమార్గహరాయ తే నమోస్తు
దీనజీవనదాయ ఫేనభంగాంచన్నదీనజీవనదాయ తే నమోస్తు
మానసత్త్వపరాయ మానవాశివిభాసమానసత్త్వపరాయ తే నమోస్తు
దానవారిధరాయ ధైర్యసంపద్భూతదానవారిధరాయ తే నమోస్తు

తే. భానుజాదికసేవ్యాయతే నమోస్తు, భానుగోత్రపవిత్రాయ తే నమోస్తు
మానితదయాసముద్రాయ తే నమోస్తు, జానకీప్రాణనాథాయ తే నమోస్తు. 257

మ. చరణాంభోజరజంబు సోఁక శిల యోషాత్వంబు ముక్తిగాంచె మీ
కరపంకేజము దాఁకఁ బక్షి నరుఁ డై కాన్పించు టాశ్చర్యమే
దురితంబుల్ దొలఁగెఁ శుభంబుగలిగెఁ దొల్లింటిచందాన నా
పురికిఁ బోయెద నెల్లోసంగు మిఁక నోభూరిప్రభావోదయా. 258

క. అని యెంచి బ్రహ్మదత్తుఁడు, మనువంశనృపాలమౌళిమణి సముచితభం
గిని గారవించి పనిచినఁ, దనదేశంబునకుఁ జనియెఁ దద్దయు వేడ్కన్. 259

చ. అమరులు క్రొవ్విరుల్ గురిసి రంతట రాముఁడు పాకశాసన
ప్రముఖులు పెక్కుచందములఁ బ్రస్తుతి సేయ విమాన మెక్కి మం
త్రిమణులఁ గూడి కుంభభవునిఁ గన నేఁగెఁ గవేరకన్యకా
కమలరజోధురంధరసుగంధసమీరము సేద దీర్పఁగన్. 260

మ. శతమన్యుం డటు లేఁగురాఘవునిపజ్జఁ బోవుచుఁ రామ చూ
చితె యీ ద్రావిడభూమి నేఁ డయిన యీచిత్రంబు సామాన్యప
ర్యాతముఁ గానము తావకీనఘనధైర్యస్ఫూర్తిచే గాసి యై
క్షితితోఁ జొచ్చి యడంగెనో గిరు లనఁ సీతావిభుం డిట్లనున్. 261

ఉ. సర్వసుపర్వమౌళిమణిసంగతదివ్యపదాబ్జ సర్వతో
గర్వితపర్వతప్రకరఖండనచండకృపాణి మించఁగాఁ
జేర్వకు మీరు రాఁగ నివసింపక యిచ్చటికొండ లెల్ల నీ
యుర్వి నడంగు నన్నఁ దగు నొప్పునె యీగతి నానతీయఁగన్. 262

వ. అని యిట్లు శ్రీరామచంద్రుండు వలికిన. 263

చ. నగుచు బలారి వల్కఁ రఘునాయక చెంగటఁ గంటివే యభం

గరుడోత్తరప్రభావమణికర్ణిక నాఁ దగుతామ్రపర్ణికఁ
బొగడితకెక్కుక్రొత్తతెలిముత్తెపుఁజిప్పలు సేతుబంధనా
ద్యగణితతావకీనచరితార్జితకీర్తిరుచిఁ వెలింగెడిన్. 264

క. మలయముఁ గను మలయజతరు, నిలయము బాదాగ్రభరితనిర్భరఫణభృ
ద్వలయముఁ గృతపథిక శ్రాం,తిలయము నతభావధృతమణీకిసలయమున్. 265

మ. అదె కుంభీభవునాశ్రమం బదె సముద్యత్పర్ణశాలోత్కరం
బదె పాథోధరయూథవృద్ధికరదీవ్యద్ధోమధూమవ్రజం
బదె శాలాగతమంత్రతంత్రపరహోత్రధ్వర్యుబుత్విగ్గణం
బదె యూపప్రముఖార్హసాధనచయం బంచుఁ సురేంద్రుం డనన్. 266

క. విని యతఁడు దెల్పినన్నియుఁ, గని రఘువీరుండు పుష్పకము డిగ్గి ముదం
బునఁ దత్రత్యతపోధన, జనములకును వినతుఁ డగుచుఁ జనుదెంచె వెసన్. 267

రాముఁ డగస్త్యాశ్రమమునకుఁ బోవుట

చ. అజరులు దెల్పఁగా విని నిజాగమనంబున కుల్లసిల్లుకుం
భజనిపదాంబుజాతములు ఫాలము సోఁక నమస్కరించి భూ
భుజుఁ డతఁ డిచ్చునర్ఘ్యబహుపూజలఁ దృప్తి వహించె నంత యా
గజనితహవ్యభాగములు గైకొని యేఁగిరి వేల్పు లందఱున్. 268

చ. సముచితభంగి యాగవిధి సర్వముఁ దీర్చి యగస్త్యమౌని భూ
రమణుని నాఁటిరాత్రి నిల రమ్యనివాస మమర్చి కందమూ
లములను దేనెలఁ దగుఫలంబులఁ దృప్తి యొనర్చి తత్ప్రసి
న్నముఖసరోరుహంబునను నైజదృగాళులఁ జేర్చి యిట్లనున్. 269

ఉ. నాదెస నెయ్య ముంచి రఘునాయక మీ రరుదెంచినందునఁ
గాదె చెలంగె మన్మఖము గల్గెఁ దపఃఫల మాత్మయుఁ మహా
హ్లాదముఁ జెందె విప్రతనయార్థము శూద్రుని సంహరించి యిం
ద్రాదుల కిం పొనర్చుట సమస్తము వింటిమి వారు దెల్పఁగన్. 270

క. ఐదంయుగి నేనృపతుల, కీదాక్షిణ్యప్రసక్తి యీకరుణయు నీ
యాదార్యశౌర్యగాంభీ,ర్యాదులు గలవే సుతింప నలవియొ నిన్నున్. 271

చ. నిను ఘనుఁ డంచు మెచ్చి ధరణీవర యేమి యొసంగువాఁడ నై
న నిదె విచిత్రరత్నమయనవ్యవిభూషణ మొక్కఁ డిచ్చెదఁ
గొను మనినఁ రఘూద్వహుఁడు కుంభజ మాకుఁ బ్రతిగ్రహింప వ
చ్చునె ద్విజరాజ ధర్మములు చూచి యొసంగుఁడు నా నతం డనున్. 272

చ. ఎలమిఁ గుబేరునంశమున నియ్యఁగఁ బుచ్చుకొనంగవచ్చు రా
జుల కది యెట్టు లన్న మును క్షోణిజనంబులు రాజశూన్యతఁ
దలఁకి బలారి నిర్జరగణంబుల నేలెడులీలఁ దమ్మునే

ర్వలరఁగఁ బ్రోచురాజుఁ బడయంగఁ దలంచి విధాతపాలికిన్. 273

చ. అరిగి నమస్కరించి చతురానన రా జొకరుండు లేక యీ
ధరణి వసింప లేము కులధర్మపథంబుల సంచరింప దు
ష్కర మయియున్న దొండొరులఁ గైకొన కుండెడిచెయ్వు పుట్టెడిన్
దిరముగఁ జింత సేసి యొకధీరు నిఁక సృజియింపవే యనన్. 274

చ. నలువ సురేంద్రదండిజలనాథకుబేరులఁ బిల్చి పల్కి మీ
బలముల నాలుగింట నొకపా లొసఁగుండు త్వదంశజాతుఁ డై
యిల భరియింప నొక్కనృపు నేను సృజించెద నన్న నిచ్చి ర
చ్చెలువున వార లందున సృజించె విభాజితబుద్ధిపూర్తు లున్. 275

మ. ఉపుఁ డిక్కైకవడిఁ బుట్టి బ్రహ్మ వనుపఁ జోణీతలాధ్యక్షుఁ డై
యపు డైశ్వర్యముఁ దృప్తి దాతృతయు నింద్రాంభోధిపాంశంబులఁ
రిపునాశంబు కృతాంతునంశమున దారిద్ర్యార్తిసంహార మ
ర్థపరత్వంబు ధనేశునంశమున నిత్యం బూని ప్రోచెఁ బ్రజన్. 276

ఉ. కావున నెవ్వ రిచ్చినను గైకొనవచ్చు నృపాలమౌళికిఁ
నీవు నృపాలమాత్రుఁడవె నిర్మలకీర్తివి విష్ణుమూర్తి వి
ప్పావనభూషణం బిఁక గృపఁ గొనుమంచు నగస్త్యుఁ డిచ్చినఁ
భూవరశాసనుండు ప్రియపూర్వముగా గ్రహియించి వేడుకన్. 277

చ. అది ధరియించి మౌనిఁ గని యయ్య సమస్తరహస్యధర్మసం
పదలఁ బొసంగుమీరు ప్రతిభాషలు వల్కనేరమిఁ జిమిం
పఁదగుదు రంచు నేమిటికిఁ బల్మఱు వేఁడఁగ నైఁచినారె కా
యిది హృదయంగమం బయిన దెక్కడి దీమణిభూష దెల్పరే. 278

సీ. అవివర్ణమౌళి వింధ్యనగంబు మీరు డాయ వివర్ణగతిఁ బూనదా మొదటనె
యహితాతిభయదుఁ డౌనహుషావనీభర్త యహితాప్తిమీకిన్కనడవిఁబడఁడె
ధర్మాశయమున నెంతయు వార్త కెక్కియు ధర్మాశయండె సంతతము మనరె
దానవద్విషసముద్ధతి వృద్ధి వహియించి దానవద్విషుఁ గుక్షిలో నడఁపరె

తే. యలసముద్రంబు ప్రాగభివ్యక్తసత్త్వ,మై నశింపంగఁగొనరె యాపోశనంబు
మిమ్మెఱింగియు నెటుల నీసొమ్మగలిగె,ననుట యనుచిత మదియౌర్చియానతిండు

అగస్త్యుఁడు రామునకు శ్వేతుఁ డనురాజర్షి వృత్తాంతము సెప్పుట

క. అనిన నగస్త్యుం డిటు లను, ననఘాత్మక తెలియవలసి యడిగినఁ దప్పా
విను మీమాయాభరణము వ,చ్చినవిధ మాద్యంత మెఱుక సేసెద నీకున్. 230

చ. ప్రథమయుగాంతరంబునఁ దపం బొనరింపఁగ నేఁ దలంచి యీ
పృథివి నివాసయోగ్యవన మెక్కడఁ గల్గునొ యంచు నైకది
క్పథపథికుండ నై సమధికత్వరఁ ద్రిస్మరియొక్కదిక్కునన్

బ్ర థితబహుద్రుకుంజనికరస్ఫురితాటవిఁ గంటి రాఘువా. 281

చ. అలశతయోజనాయతమహాటవి యీగతిఁ గాంచి చొచ్చి యన్నెలవు విహంగశూన్యమును నిర్జనముఁ మృగవర్జితంబు నై
యలుకొనరింపఁ జాలుటకు నచ్చెరువొందుచుఁ బోయి పోయి చెంతల నయనోత్సవస్ఫురణ దారొఁకొన నొక్కకొలంకు సూచితిన్. 282

సీ. అలల నుయ్యెలలూఁగు చలరేడియంచలు నంచలశకునలగ్నాంబకములు
బకములు విహరించుభంగి సారసములు సారసములు చేరుజక్కవకవ
కవకవఁ బలికెడికరణి నారవ మెంచ మించినందున నిద్ర డించెఁ గాన
గానముల్ సేయుభృంగంబులవేడ్క గనంగ నాదృక్కాంతి నలరుతొగలఁ

తే. గలమనోహరవాసనల్ గలయునాఁచు
నాఁచుజలదంతికరముల నతిశయమున
యమునరహిఁ గాంచునత్తోయజాకరమునఁ
గరము నయమొప్పఁ దీర్చితిఁ గాల్యవిధులు. 283

క. ఓజనవర యాకొల నొక, యోజనవిస్తార మొంది యొరపైనది యం
దేజనునిఁ గాన నద్దరి, భూజావలి మించునొకతపోవనిఁ గంటిన్. 284

తే. కనియ యోయిట్టివనమేమికారణమున, నార్యమునిశూన్యమయ్యెనోయనితలంచి
కందమూలాదికముల నాఁకలి యడంచి, యే వసించితి నాఁటిరేయెల్ల నచట. 285

క. మఱునాఁ డరుణోదయమున, సరసికి స్నానంబు సేయఁ జనుచుఁ జగతీ
శ్వర నేఁ దెరువునఁ జూచితిఁ, బరిపూర్ణాంగంబు నొక్కప్రాయపుశవమున్. 286

ఉ. చూచి మనోహరాంగ మగుచుఁ జెలువొందుశరీర మిచ్చటఁ
వైచి శరీరి యెన్నఁడు దివంబున కేఁగెనొ యీశరీర మిం
దేచెద లైన నంటి నశియింపక మించుట కేమి హేతువో
యీచతురంగభూమిఁ గన నిట్టివిచిత్ర మటంచు నెంచుచున్. 287

ఉ. అంత నొకింతసేపటికి నంబరవీథిని నేను గంటి దు
ర్దాంతమణీధగద్ధగితరమ్యసువర్ణసువర్ణఘంటికా
క్రాంతము చంద్రచందనశరచ్ఛరదామరదంతికాంతిసా
మంతసితచ్ఛదైకలసమానము నొక్కమహావిమానమున్. 288

ఉ. అందొకదివ్యఁ డుజ్జ్వలతరాభరణద్యుతు లుల్లసిల్లఁగాఁ
జందనలిప్తదివ్యతనుసౌరభముల్ దిశ లావరింపఁగాఁ
జందురుకాంతియుఁ గుసుమసాయకు గేరెడిసోయగంబు సం
క్రందనభోగముఁ గలిగి కన్నులపండువుగాఁ గనంబడెన్. 289

వ. అప్పుడు. 290

సీ. వింజామరలు వైచువేల్పుఁబూఁబోఁడులకంకణక్రేంకారకలనకంబు

వివిధగీతావళుల్ వినిపించుగంధర్వవనితలవీణారవమ్ముకంటె
నటియించునప్సరఃకుటిలాలకలపాదకటకఝళంఝార్భటులకంటె
సౌవర్ణవేత్రభృత్సాధ్యకన్యాసముత్కలితసాహోనినాదమ్ముకంటె
తే. సరససంగీతవాద్యఘోషమ్ముకంటె, నౌపవాహ్యమరాళసాహస్రపక్షి
ఝంకృతులుమించవెలయునాస్వర్గిదివ్య, యానమణిడిగ్గినభూమికరుగుదెంచె. 291

క. అరుదెంచి యల్లశివముం,గర మర్థిని డాసి కోసి కండలు దిని త
త్సరసీజలపానంబునఁ, బరితుష్టిక బొంది యతఁడు పటువేగమునన్. 292

ఉ. క్రమ్మఱి నవ్వివానమణిఁ గౌతుక మొప్పఁగ నెక్కి క్రేవలం
గొమ్మలు గొల్వ నేఁగఁగ జుగుప్స జనించినమూరకుండ కే
నమ్మహనీయమూర్తిఁ గని యక్కట దివ్యుఁడవయ్య రోఁత లే
కిమ్మనుజామిషంబు దిన నేమిటి కెవ్వఁడ వీవు తెల్పుమా. 293

క. హేయ మగుమనుజమాంసము, రోయక భక్షింప నాసురులకుఁ దగుఁ గా
కోయిమహాత్మక యిప్పని, సేయఁగ నీ కగునె యనిన సిగ్గిలు చతఁడున్. 294

చ. శిర మొకయింత వంచి నుతి సేసి కరంబులు మోడ్చి నాపయిఁ
బరమవినీతిఁ జూడ్కి లిడి పల్కె మునీంద్ర విదర్భధారుణీ
శ్వరుఁడు సుదేవుఁ డన్న నృపతివర్యుఁడు దొల్లి సతీవ్యయంబునం
దరుసముఁ బూని శ్వేతసురథాఖ్యుల నిర్వురఁ గాంచెఁ బుత్రులన్. 295

తే. వారిలో శ్వేతుఁ డనియెఁడువాఁడ నేను, మజ్జనకుఁ డార్యనుతధర్మప్రసక్తి
జగతిఁ బాలించెఁ దత్పరోక్షమున నన్నుఁ, గడఁగి మంత్రులు పట్టంబుగట్టిరనఘ.

ఉ. పట్టము నేను గట్టుకొని బాహుజనీతియె వట్టి శత్రులఁ
గొట్టి యనేకకాలమును గుంభిని నంతయు నేలి యంతఁ దో
బుట్టినయట్టియాసురథు భూవరుఁ గా నొనరించి నెమ్మదిఁ
బుట్టినశాంతి నీఘనతపోవనభూమికి వచ్చి యిచ్చటన్. 297

క. ఈసరసీకటసీమనె, వేసరక వసించి మూఁడువేలేండ్లు తపం
బే సల్పి పిదపఁ గాయముఁ, బాసి తపోమహిమ దేవభావము గంటిన్. 298

శా. దేవత్వంబు వహించి యాఘనమణీదివ్యద్విమానంబు పై
నీవేల్పుం జవరాండ్రతో మెలఁగఁగా నిం తం తనఁ రానిమ్ము
త్తేవేళఁ నను గాసి సేయ నిది న న్నేలాగు ప్రాప్తించె నీ
దేవావాసముఁ జెందు వారలకు ఈ తృష్ణావ్యథల్ సెందునే. 299

మ. ఇది యేమో యని చింతఁ జేసి యొకనాఁ డే బ్రహ్మజ్ఞ జేరి త
త్పదముల్ ఫాలము సోఁక మ్రొక్కి కరుణాపాథోధి యో భారతీ
హృదయాధీశ్వర నిన్నుఁ జేరియును నే నీలాగు ఈ దుర్భాధఁ జి
క్కి దినంబుఁ దపియించు టేమి యనఁ బల్కెఁ ధాత నాతోఁ గృపన్. 300

మ. నృపభావంబున రాజ్య మేలునపుడుఁ నీ వన్న దానంబు దా
నపరత్వంబునఁ జేయ వంబుకణ మైనఁ దప్పి గొన్నట్టివా
రిపయిఁ గోట విదుర్ప వొక్కరుఁడ వుర్వీనాథ సాధుస్థితిఁ
దపముల్ సల్పుచుఁ బ్రోవ వేయతిథి దానఁ జుత్తు నిన్నేచెడిన్. 301

క. ఆఁకొన్నవారి రమ్మని, తేఁకువ నన్న మిడువాఁడె దేవుఁడు దేవ
తాకాంక్షఁ జేయుతపములు, ప్రాకటముగ నన్నదానఫలమున కెనయే. 302

చ. అలసి శ్రమంబుతోఁ నతిథి యాత్మగృహంబున కేఁగుదెంచినఁ
గలిగినమాత్ర మన్న ముదకంబు నొసంగక సేద దీర్ప కా
యిలు సొరసీక యేమిటికి నీడకు వచ్చితి వంచుఁ గ్రూరుఁ డై
చలమునఁ బల్కు దుష్టగృహి చచ్చిన నే మగు నున్న నే మగున్. 303

చ. వలసినయన్న మర్థుల కవారణఁ బెట్టెడిపాటిసంపదల్
గలిగియుఁ బెట్టువాఁ డితి వటుగావున నార్తి వహించె దీక్షుధఁ
నిలువక యేఁగి మున్ను ధరణీస్థలి వీడిన మేనిమాంస మాఁ
కలి సెడ మెక్కి తత్సరసిఁ గల్గినతోయము ద్రావి రమ్మికన్. 304

చ. దినమును మాంస మీవు దిని తృప్తివహించెదు మాంసనష్టి న
త్తనువు నశింప కెప్పటివిధంబునఁ బూర్ణతఁ జెందుఁ బెక్కుహా
యనములు వోవఁ గుంభజమహాముని రాఁగలఁ డాడ కమ్మనిఁ
గనుఁగొని మాటలాడినను గష్టశవామిషభుక్తి దీఱెడిన్. 305

ఉ. తా నొనరించినంతయును దా ననుభూతి వహింపకుండినఁ
బోనె తపింప నేమిటికిఁ బొమ్మని బ్రహ్మ వచింప నిగ్గతిఁ
బీనుఁగుమాంసముఁ దినుచుఁ బెక్కుదినంబులనుండి పూనెదఁ
హీనత నాతెఱిం గిది మునీశ్వర యెవ్వరు మీరు దెల్పరే. 306

చ. కమలజుఁ డానతిచ్చినయగస్త్యులె కావలెఁ గాక యున్న నీ
సమధికచిత్తశుద్ధియును శాంతియు దాంతియు భూమి నన్యసం
యములకుఁ గల్గ నేర్చునె కృతార్థతఁ జెందితి మిమ్ముఁ జూచి యో
విమలతపఃప్రభావనిధి విన్నప మొక్కటి యాలకింపవే. 307

ఉ. పాత్రులకుఁ జలాన్నములు భక్తి నొసంగమిఁ జేసి కాదె మ
ద్దాత్రము కోసి కోసి తినఁగా వలనెఁ ననుఁ బ్రోవుఁ డీమణీ
చిత్రవిభూషణం బయినఁ జేకొని యంచు నొసంగునంతలోఁ
బుత్రముగా నగోచరతఁ జెందె శవం బతఁ డుత్సహింపఁగన్. 308

శా. శ్వేతుం డంతట నచ్చరల్ గొలువఁగా శీఘ్రంబునఁ వచ్చి సం
ప్రీతిఁ నాకు నమస్కరించి కరుణాబ్ధీ మీకటాక్షంబునఁ
ఖ్యాతిఁ జెందితి దుర్గశల్ గడచితిఁ గైకొంటి సౌఖ్యంబు శం

కాతంకంబులు దీఱె నం చరిగె నే నంపఁ రఘుగ్రామణీ. 309

ఉ. ఈతపనీయభూష ధరణీశ్వర మీరు ధరించినందునఁ
శ్వేతుఁ డుదారసౌఖ్యములఁ జేకొని శాశ్వతదాత్మలోకసం
స్థితతఁ జెందు నంచుఁ గలశప్రభవుం డెఱిఁగింప జానకీ
నేత మహాద్భుతాంబుధి మునింగి యగస్త్యునిఁ జూచి క్రమ్మఱన్. 310

ఉ. ఓమునిసార్వభౌమ శతయోజనవిస్తృతి గన్నయీవనం
బేమికతంబునఁ ఖగమృగేతర మయ్యె జనుల్ చరింపఁ గా
నేమని యోర్వలేక శపియించె వచింపుఁ డటన్న నమ్మునీ
గ్రామణి వల్కఁ డామరసగర్భవధూపదనూపురార్భటిన్. 311

అగస్త్యుఁడు రామునకు దండకారణ్యవృత్తాంతముఁ జెప్పుట

క. మనువంశరాజశేఖర, మనువసుధోర తొల్లి గగనమణికులమణి యై
మను నతనికి నిక్ష్వాకుఁడు, మనుజస్తుతుఁ డుద్భవించె మహనీయరుచిన్. 312

శా. ఆయిక్ష్వాకుఁడు శైశవంబున సమస్తామ్నాయశాస్త్రార్థతా
రేయుం డై శ్రుతులన్నియుఁ గని ధనుర్విద్యాదిమాద్యత్కళా
వైయాత్యంబును బూని శౌర్యమహిమఁ వర్ధిల్ల సామ్రాజ్యర
క్షాయత్తాత్మునిఁ జేసి తండ్రి మిగులఁ హర్షంబుతోఁ నిట్లనున్. 313

చ. చదివితి వెల్ల వేదములు శాస్త్రములుఁ స్మృతు లభ్యసించి త
ద్భ్యుదయకరంబు లై జగతి నొప్పినయాగమముల్ పఠించితే
కద తొలి ధర్మ ముత్తమముగాఁ గను మర్థము మధ్యమంబుగా
మదిని దలంపు కామ మధమంబుగఁ జూడుము పుత్ర యెప్పుడున్. 314

క. అదియేమి యంటి వేనియు, మొదటను ధర్మంబు లేక మొనయదు ద్రవ్యం
బది లేక కాదు తలఁచిన, యది యది గావునను ధర్మ మధికం బంటిన్. 315

ఉ. ధర్మమునఁ బ్రజాహితము దార్కొను వేల్పులు మెత్తు రార్యులుఁ
గూర్మి వహింతు రర్థమును గూర్పకయే యభివృద్ధిఁ బొందు దు
ష్కర్మలు భీతిఁ జెందుదురు శత్రు లడంగుదు రిష్టసిద్ధి యౌ
నిర్మలకీర్తియుఁ ధరణి నిల్చు దివంబును గల్గుఁ బుత్రకా. 316

చ. పరహిత మాచరించుటయె భవ్యతపం బని రాదిసంయముల్
పరులకుఁ గీడు సేయు టొకపాప మటంచు వచింప నేల యి
ప్పరమహితోక్తిఁ బట్టి పరబాధ గదా యని మాన రాదు భూ
వరులకుఁ బాపకర్మ లగువారల దండన సేయఁగాఁ దగున్. 317

క. దండింపఁ దగనిసుజనుల, దండించిన దండమునకుఁ దగుదుర్జనులఁ
దండింప కున్న ధరణీ, మండలపతి నరకకూపమగ్నుఁడు గాఁడే. 318

చ. ఎడపక దండనీతి వహియించియె కీర్తియు స్వర్గముఁ నృపుల్

వడయుదు రాదిరాజనయపద్ధతు లట్టివిగావె యగ్గతిఁ
నడవుము సౌఖ్య మొందెదవు నందన యంచు ననేకనీతు ల
క్కొడుకున కానతిచ్చి నయకోవిదుఁ డాయన యేఁగెఁ గానకున్. 319

చ. మనుసుతుఁడుం దదుక్త మగుమార్గమునం బ్రజనెల్లఁ బ్రోచుచుఁ
దనమతి పుత్రకాంక్షలకుఁ దావల మాటయు దానధర్మముల్
మునుకొని యాచరించి మఖముల్ సతతంబును సంఘటించి యం
దునఁ గనియెఁ గుమారకుల నూర్గుర బాంధవు లుత్సహింపఁగన్. 320

తే. వారి కెల్లను గడగొట్టువాఁడు దండుఁ, డనెడుదుర్మార్గుఁ డన్నలయటులుగాక
శ్రుతులుసదువక సాధుసంగతుల మనక,హితులమాటలువినక యథేచ్ఛమెలఁగు.
వ. మఱియును. 322

సీ. వీథిలోఁ బొడగన్న వృద్ధుల నరికట్టి వెకలియై పలుమాఱు వెక్కిరించు
నాఁడబోయినచోటఁ దోడిబాలురఁబట్టి మూర్ఖుఁడై యంగముల్మఱియఁగొట్టుఁ
జదువరా యేల దౌర్జన్య మూనెద వన్న కన్నతల్లిని బిట్టు కడఁగి తిట్టు
నూరివారిండ్లలో నున్నవస్తువు లెత్తి బలియుఁ డై యొండైనఁ బాఱవైచు

తే. నార్యులు పురోహితులు నన్న లరుగుదేర
నూరకయె బిట్టుబిగుసుక కూరుచుండు
సహజధౌర్త్యముఁ బూని శైశవమునందె
తండ్రి వెతఁ జెంద దండుఁ డుద్దండుఁ డగుచు. 323

ఉ. బాలకుఁ డెంత లే దనుచుఁ బట్టిముతో నొకకొన్నినాళ్లు భూ
పాలకుఁ డోర్చి వానియెలప్రాయమునందలిచిన్నెలుక బర
స్త్రీలకుఁ గా మెలంగుటలు శిష్టుల నెంచక నింద సేయుదు
ష్కీలములుక గనుంగొని యిసీ యని రోసె మనంబులోపలన్. 324

ఉ. రోసి ప్రధానులుక బుధవరుల్ దనధర్మమనీష మెచ్చుఁగా
నాసుతు నీసుతో నినకులాధిపుఁ డాతఁడు వచ్చి వింధ్యసం
వాసము నీకు మే లచట వర్తిలు పొమ్మని దూరదేశగుక
జేసెఁ గుమారుఁ డంచు నృపశేఖరు లోర్వరు మేరమీఱినన్. 325

మ. మధుమత్తుం డగుదండుఁ డిట్లు గురుఁ డంపక వింధ్యశైలంబునక
మధుమంతం బనుపట్టణం బొకటి నిర్మాణంబు గావించి యం
దధికైశ్వర్యసమేధమానుఁ డయి శుక్రాచార్య లాచార్యవృ
త్తి ధరింపక ధర యేలె వర్షశతముల్ దేవాహితుల్ దోడుగన్. 326

చ. అతఁ డొకచైత్రమాసమున హర్షముతోఁ జని భార్గవాశ్రమ
క్షితి నొకచోఁ గనుంగొనియెఁ జిత్తజనూతనరాజ్యలక్ష్మితోఁ
బ్రతి యగుదాని లేఁగొమరుఁ బ్రాయమునం జెలువొందుడాని నే

కతమున నున్నదాని నొకకామిని మత్తమరాళగామినిన్. 327

చ. కనుఁగొని మావిలేఁజిగురుఁగైదువుజోదు పఁడైదుమాఱు లే
సిన నునువాఁడితూపు లెదఁ జిక్కిన స్రుక్కి యతండు నేరి యో
వనితరొ యొంటి నేటి కిటు వచ్చితి వెవ్వరిదాన వేమి నీ
యనుపమనామ మేను శరణాగతుఁడన్ వినిపింపవే యనన్. 328

చ. కరము భయంబుఁ బొంది యలకన్నియ యిట్లను నోయిరాజ నీ
గురుఁ డన మించుశుక్రు తొలికూఁతుర నయ్యనఘుండు కూర్మి నం
న్నరజ యటంచుఁ బిల్చు నతఁ డంపఁగఁ దాపసనిష్ఠ నివ్వనాం
తరమున నున్నదానఁ దగుధర్మము దప్పఁ దలంప నేటికిన్. 329

చ. అన విని దండుఁ డిట్లనియె నంగన భార్గవి యైన నేమి నీ
ఘనకటిసీమ నీయసదుకొనును నీబిగిచన్నుదోయి నీ
కనుఁగవ బెళ్కులుక్ గనినఁ గామునిఁడు తాళఁగనీఁడు కాఁగి లి
మ్మనుచుఁ బయంటఁ బట్టిన భయంపడి యమ్మవిరాట్టి గ్రమ్మఱన్. 330

ఉ. అక్కట ధర్మమే గురునియాత్మజఁ బట్టి రమింప నెంచ నీ
కెక్కడఁ బుట్టి నీమమత యిప్పని శుక్రుఁడు విన్న నైచునే
నిక్కము మోహ మున్న నతనిక్ గని వేఁడి పరిగ్రహింపు మీ
కక్కసపుందనంబు కొఱగా దని సారెకు బుద్ధి సెప్పినన్. 331

చ. వినక యతండు గిన్క నిఁక వెన్క భృగూద్వహుఁ డేమి పల్కినఁ
వినియెదఁ గాక యిప్పు డలివేణిరొ మారునిబారి కోర్వరా
దనుచు బలాత్కృతిఁ గదిసి యగ్గురుపుత్త్రునిఁ బట్టి కూడు నే
మని వినుపించువాఁడ మదనార్తులు మీఁదటిహోని యెంతురే. 332

క. ఆక్రోశింపఁగ నిటువలె, శుక్రాత్మజ బలిమిఁ బట్టి సురతవిలాసో
పక్రమముఁ జూపి యాపా,పక్రీడాపరుఁడు సనియెఁ బట్టణమునకున్. 333

చ. అరజయు నానతాస్య యయి యశ్రుజలావృతనేత్ర యై కుచో
పరిపరిషిక్తఘుస్మ యయి పాణినిరుద్ధకపోల యై నఖాం
కురమృదితాంగి యై నిటలకుంచితకుంతల యై మనోవ్యథఁ
గరము దలంకుచున్నయెడఁ గావ్యుఁడు వచ్చి సవిస్మయాత్ముఁ డై. 334

ఉ. కూతుర యేల యింతవెతఁ గుందెద వెవ్వరు నిన్నుఁ దిట్టి రీ
లేఁతశరీర మిట్లు బడలింపుదురే యనఁ దండ్రిపాదముల్
నాతి నిజాశ్రులఁ గడిగి నాయభిమానము వీటిఁబుచ్చి యీ
రోఁతలు సేసె దండుఁ డని రోదన మాతుర యై యొనర్పఁగన్. 335

ఉ. ఉడుగక యెల్లలోకములు నొక్కట మ్రింగెడురుద్రుపోలికఁ
బడిబడిఁ గోప ముప్పతిలఁ బండులు దీటుచు శుక్రుఁ డుగ్రుఁ డై

చిడిముడిపాటుతో నెదుటిశిష్యులఁ గన్గొని వింటిరే భయం
పడక మదీయపుత్రుఁ గని బల్మి రమించినక్రించుచెయ్దములో. 336

ఉ. మంటకుఁ జేరికౌమిడుతమాడ్కి నశింపక మత్కుమారి మే
నంటియు నింటి కేఁగి చద లంటినదుర్మతి సేనతోడఁ గ్రిం
దంటఁగ మంటివాన గురియఁ గల దేడుదినంబు లింక నే
మంటినొ యంచు నెంచ వల దప్పుడె యప్పురి నేలపాలగున్. 337

ఉ. మామకశాపయుక్తి మధుమంతమునాలుగు దిక్కులందు నూ
ఱామడదాఁక నున్నవన మంతయు నిర్జన మౌ నటంచు న
య్యామివరుండు వల్క నది యాదిగ నేడుదినంబు లింద్రుఁ డా
సీమను మంటివాన గురిసెఁ నశియించెను దండుఁ డంతటున్. 338

అగస్త్యుఁడు రామునకు జనస్థానవృత్తాంతము సెప్పుట

తే. అప్పురంబు రజోవృష్టి నడఁగి యడవి
యగుట నది దండకారణ్య మనఁగఁ బరఁగెఁ
గావ్యనిమహోగ్రశాపంబుకతన నాఁట
నుండియును బ్రాణిశూన్య మై యుండు నధిప. 339

ఉ. తాను గురూక్తి నయ్యరజ దారుణ మైనతపం బొనర్చె న
క్కాననమధ్యసీమ మును గల్గ రజోమయవృష్టి ఱోర్వక
మ్లానినిఁ జేరి రల్ల మధుమంతముపౌరులు దానిచే జన
స్థాన మనంగ నన్నెలవు ధాత్రి బ్రసిద్ధి వహించె రాఘవా. 340

మ. అరజాసంగతయోజనాయతసరఃప్రాంతంబుఁ బ్రాపించువా
రు రజోవృష్టికిఁ దప్పిపోదుఁ రనె శుక్రుం డాదటఁ గొంద తా
సరిసీతీరముకాననఁ బ్రతికి స్వేచ్ఛఁ బోయి రంచుఁ ఖరా
సురవిధ్వంసి కగస్త్యమౌని దెలుపెఁ శ్రోత్రంబు లింపొందఁగన్. 341

క. తెలిపినకథ విని రఘుపతి, కలశజునిఁ బెక్కుగతుల గణియించుచు సొం
పలరఁ దథావిధభాషణ, ముల నానిసి గడపె నంతఁ బ్రొద్దుదయించెన్. 342

ఆ. ప్రొద్దు పుట్టినపుడె పుడమిఁజేఁ డతిభక్తి, నప్పు డాచరింప నర్హ మైన
కృత్య మెల్లఁ దీర్చి యే తెంచి యమ్మహా, ఋషికి నతి యొనర్చి యిట్టు లనియె. 343

చ. థరఁ గలతీర్థకోటులకుఁ దానక మై విలసిల్లు మీపదాం
బురుహము లాశ్రయించితి మిముఁ గని కొల్చితి మాటలాడితిఁ
బొరసితి మీయనుగ్రహము పుణ్యుఁడ నైతి ననుజ్ఞ యిచ్చినఁ
బురి కిఁకఁ బోయి వచ్చెదఁ దపోధన శేఖర యంచుఁ బల్కినన్. 344

మ. పరితోషించి యగస్త్యుఁ డిట్లనియె నోభక్తాననాంభోజభా
సుర్క సాధారణథారుణీంద్రువలె నజ్ఞత్వంబు పైఁ బూని యి

క్కరణిఁ నన్ను నుతింప నేమిటికి సాక్షాత్కారకం బైనయ
ట్టిరతత్త్వంబవు నీవు నిన్నుఁ దెలియంగా శక్తులే మాదృశుల్. 345

సీ. మొదట నెవ్వనిపాదమునఁ బుట్టి నదులలో ఘనకీర్తి గాంచె గంగాస్రవంతి
మునిముఖ్య లెవ్వానిమూర్తిఁ గానఁగలేక తపియింపుదురు మహాతపముఁబూని
యెవ్వానివాక్యంబు లీరేడుజగముల శిక్షించు గౌరవశ్రీవహించి
మహిమ నెవ్వనియనుగ్రహ కించిద్ జ్ఞుల సర్వజ్ఞులుగఁ జేసి సవదరించు

తే. నట్టిహరి వైననీకు నర్ఘ్యం బొసంగి
కన్ను లలరంగఁ జూచితిఁ గాంక్షదీఱఁ
బలుకులును వింటి నీకృపఁ బడయఁ గంటి
'నదన్య ధన్యోఽస్మి' యనుకొంటి నాత్మ యందు. 346

సీ. నియతి రామా యంచు నీనామము జపించుభాగ్యశాలికి వేదపాఠ మేల
నిను నొక్కపరి యైన గనుఁగొన్నసుజ్ఞాననిధికి బ్రహ్మజ్ఞాననిష్ఠ లేల
నీభక్తి యొనరించునిపుణుఁ జేరి భజించుస్థిరబుద్ధికిఁ దపంబు నేయ నేల
నీకటాక్షముదారి నిమిషమాత్రము చేరి చెలఁగుమేటికిఁ దీర్థసేవ యేల

తే. నీవినుతి సేయువానికి నిక్కువముగఁ, జింత సేయంగ నణిమాదిసిద్ధు లేల
జానకీనాథ మీపాదజలము గ్రోలు, ఘనగుణాబ్ధికి దేవత్వకాంక్ష యేల. 347

శ్రీరాముఁ డగస్త్యుని వీడ్కొని యయోధ్యకు వచ్చుట

ఉ. దృష్టిపథంబునఁ బడిన దేవవిరోధుల నైనఁ బిమ్మటఁ
శిష్టులు చేరుతావునకుఁ జేర్చుదయాబ్ధివి గాన నీవు నా
యిష్టికి వచ్చి నేను ఘటియించుసపర్యలు మెచ్చినావు నీ
తుష్టియ సర్వలోకములతుష్టి రఘూద్వహ పోయి ర మ్మిఁకన్. 348

మ. అని గంభీరవచోనిగుంభనల వింధ్యారాతి కీర్తించి పం
చిన నచ్చోటితపస్విచంద్రులశుభాశీర్వాదముల్ గాంచి వీ
డ్కొని కౌబేరవిమాన మెక్కి సచివుల్ గొల్వంగ మధ్యందినం
బునకుఁ రాముఁ డయోధ్యఁ జేరఁ జనియెఁ బూర్ణానురాగంబునన్. 349

తే. చేరఁ జని డిండిమధ్వనుల్ చెలఁగఁ బెద్ద, నగరిమొగసాలకడ విమానంబు డిగ్గి
దాని వీడ్కొనునంతలోఁదమ్ము లెఱిఁగి, యేఁగు దెంచినపదంబులకెఱిఁగుటయును.

చ. ఇరువుర లేవ నెత్తి ప్రియ మేర్పడఁ గౌఁగిటఁ జేర్చి రాఘవే
శ్వరుఁ డనుజన్ములార మిముపంటిగుణాఢ్యులు గల్గఁగాఁ జుమీ
మరణము మాని బ్రాహ్మణకుమారుఁడు ప్రాణము లొందె నావెతల్
దొరఁగె నటంచు వారలను దోఁకొని లోపలి కేఁగి యచ్చటన్. 351

చ. జననులఁ గాంచి మ్రొక్కి యరుసంబున వార లొసంగుదీవనల్
గొని సమయోచితం బగుటఁ గోరిక మీఱఁగ మజ్జనంబు భో

జనము నొనర్చి యొక్కమణిసౌధతలంబున విశ్రమించి య
జ్జనపతిచెంత నున్న యనుజన్ముల నిర్వురఁ జూచి యి ట్లనున్. 352

చ. వదలక మీసహాయతఁ బ్రవర్తిలి బల్మి వహించి యజ్ఞ న
య్యెద ననువాంఛ పుట్టె నమరేంద్రుఁడు చంద్రుఁడు మున్ను కామిత
ప్రద మని రాజసూయమఖరాజ మొనర్చిరి తన్ముఖంబు నే
యుదునొ తదన్య మైనమఖ మొక్కటి సేయుదునో గణింపుఁడా. 353

క. మీ రెయ్యది దెలిపిన నది, గౌరవమున నాచరింపఁ గలవాఁడ హిత
ప్రారంభులార యనురఘు,వీరునకుఁ భరతుఁ డనియె వినయం బెనయన్. 354

మ. ధర యాధారము సర్వభూతములకుఁ ధాత్రీశ యీభూమి కా
దరు వై యుండెడివారె మీరు సురసంతానంబు వాణీమనో
హరుచే రక్షిత మాగతిఁ జనసమూహాం బెల్ల యుష్మత్కృపా
స్ఫురణఁ వర్ధిలు నట్టిప్రాణులు శుభంబుల్ వాయరే యందునన్. 355

సీ. అమరనాథుఁడు తొల్లి యాయాగ మొనరింప నుగ్ర దేవాసురయుద్ధ మయ్యె
మనహరిశ్చంద్రుఁ డామఖము మున్ను ఘటింప రణములోఁబొలిసిరి రాజులెల్లఁ
గలువలరాయఁ డాక్రతువు పూర్వమునందు సనరింప నక్షత్రసమర మొదవె
నబ్ధీంద్రుఁ డాది నయ్యజ్ఞంబు గావింప భూరియాదగిపాళి పోరి మడిసె
తే. నాహవకరంబు గావున నాహవంబు, తటుచుగాఁ జేయ రెవ్వరు ధరణినాథ
యింతయునుమీ రెఱుంగరే యిష్టగోష్ఠి, కిపుడుమముఁజూచియడిగితిరిం తెకాక. 356

ఉ. అంచితధర్మతత్త్వముల కాస్పద మై చెలువొందుమిమ్ము బో
ధించఁగ నేర్తురే యొరులు దేవర యానతి యిచ్చినట్లు గా
వించ నొకింత నేర్తు మనువిన్నపమున్ విని రాజసూయ మీ
వెంచినయట్టి దౌ నని మహీపతి తమ్ముని మెచ్చె నెమ్మదిన్. 357

ఇంద్రుఁడు వృత్రవధవలనఁ గలిగినబ్రహ్మహత్య నశ్వమేధముచేఁ బాపికొన్నకథ

క. సౌమిత్రి యపుడు రామ,స్వామికి హస్తములు మొగిచి జనవర సవన
ప్రేమము జనించెనేనియు, మీమది నిడరాదె యశ్వమేధ మొనర్పన్. 358

మ. సకలాభీష్టఫలైకసాధనము దుష్టబ్రహ్మహత్యాదిపా
తకవిధ్వంసనకారణంబు హయమేధం బమ్మఖం బాచరిం
చి కదా యింద్రుఁడు బ్రహ్మహత్య యెడఁబాసెఁ దొల్లి తత్పూర్వపు
ణ్యకథాసంశ్రవణంబు సేయఁ దగు నం చాలక్ష్మణుం డిట్లనున్. 359

ఉ. వృత్రుఁడు భాస్కరోపమసమిద్ధమహోద్ధతవిద్విషన్మహా
వృత్రుఁడు బ్రహ్మవర్చసపవిత్రుఁడు నాఁ దగునొక్క దేవతా
పుత్రుఁడు యోజనాయతసముద్ధతగాత్రుఁ డతండు ముఁ బహి
శ్శత్రులతోడ నాత్మగతశత్రుల గెల్చి జగంబు లేలఁగన్. 360

చ. పలుమఱు భూమి దున్నకయె పండు నభస్థలి భూజనావళుల్

వలసినవస్తువుల్ గురియు వారధి యూర్మ్యుల రత్నమాలికా
వళిఁ గొని బైటవైచు నవవర్షములుఁ నెల మూఁడు వానలుఁ
వెలయఁగ నెల్లచోఁ దనరు వృత్రునిధర్మము లెంచ శక్యమే. 361

ఉ. లోకములెల్ల గెల్చి యతిలోకుఁ డనంగ నతండు మించియుఁ
బాకవిరోధికిఁ భయము వాటిల శంబరుఁ డస్కుమారునిఁ
స్వీకృతరాజ్యలక్ష్మి కభిషిక్తునిఁ జేసి తపం బొనర్చె ర
త్నాకరతీరధారుణి నుదంచితవైష్ణవభక్తి మీఱఁగన్. 362

ఉ. వానితపోవిజృంభణము వాసవముఖ్యులు సూచి భీతు లై
దానవవైరిఁ జేరఁ జని తత్పదకంజము లాత్మ మాళిసం
దానితరత్నదీధితులు దాఁగొన వందనముల్ ఘటించి మో
దీనశరణ్య వృత్రువగఁ దీర్చి జగంబులవంత మాన్పవే. 363

చ. తపమున ముజ్జగంబులకుఁ దానె యధీశుఁడ నై సుధాంధులఁ
గృపణులఁ జేసి దాసులుగ నేలెద నంచుఁ దలంచినాఁడు త
త్తపము ఫలించెనేని నరుదా యది యట్టులు గాక ముందరఁ
దపము భవన్మహాతపమునఁ హరియించి విరోధిఁ ద్రుంపవే. 364

ఉ. నా విని పద్మనాభుఁ డెలనవ్వుల వేల్పులఁ జూచి పల్కె నో
దేవతలార వృత్రుని వధింపఁగ నా కుచితంబు గాదు నే
నే వర మిచ్చితిఁ దొలుత నింద్రశతారధరిత్రులందు మ
త్ప్రావణతేజ ముంచెద విపక్షునిపై జనుఁ డంచుఁ బంచినన్. 365

మ. అమరుల్ జిష్ణునిఁ గూడి శాత్రవుని డాయఁ బోవఁగా నంతలోఁ
గమలానాథునితేజముఁ గనెఁ ద్రిభాగసూచ్ఛిన్నం దాదృఙ్మా
గము శక్రుఁ నడిపాల్ పవిఁ గొదువభాగం బుర్విఁ బ్రాపించినఁ
నముచిధ్వంసి వధించె ధైర్యనిహతాంతశ్శత్రునిఁ వృత్రునిన్. 366

ఉ. వృత్రునిఁ జంపినప్పుడె సురేంద్రుని మేకొనె బ్రహ్మహత్య త
ద్ధాత్రము కంపమొందె మది గాడ్పడియెఁ సుర లార్తిచే బహి
శ్చిత్రము లట్టులై రి వెతఁ జెందిరి విప్రులు వర్షహీనతఁ
ధాత్రి ప్రశస్యసస్యఫలధాత్రి యనం దగ దయ్యె నయ్యెడన్. 367

క. ఆహత్యవలనఁ గలఁగి సు,థాహారస్వామి విగతయశుఁ డై తొలఁగెఁ
స్వాహాధిపముఖదివిజులు, హాహాకారములతోడ హరిఁ జేరి వెసన్. 368

ఉ. ఓహరి యోకృపాజలధి యోపరమేశ్వర మీరె పంపఁగా
నాహరి వృత్రుఁ జంపఁగనె హత్య ఘటిల్లెఁ దొలంగె నాతఁడుఁ
గేవముఁ బాసి లోకములు కిల్బిషవృత్తిఁ గలంగె నింక మా
కేహిత మానతిచ్చెదొ కదే యన నాయన వల్కె వారికిన్. 369

మ. హయమేధంబు మదర్పణంబుగ సురాధ్యక్షుండు గావించె నే
నియు నాశం బగు బ్రహ్మహత్య యనినన్ నిగ్గదీసి లై వేల్పు లా
క్రియ దేవేంద్రునిఁ గానఁ బోయి మధువైరివ్యాహృతుల్ దెల్ప ని
శ్చయబుద్ధిన్ మునికోటిఁ గూడి యత డాజన్నం బొనర్చెన్ రహిన్. 370

క. సవనంబు సేసి వాసవుఁ, డవభృథ మొనరించునంత నలహత్యయు భూ
రవికారాకారముతో, దివిజేంద్రునితనువు దొరఁగి దివిజుల కనియెన్. 371

తే. ఈబిడౌజునితనువున నెప్పటివలె, విశ్రమింపఁగఁ గూడదు వేల్పులార
యెందు పసియింతు నింక నాకిరవుఁజూపుఁ, డనిననాదిత్యు లా బ్రహ్మహత్యఁజూచి.

క. పాపముల కెల్ల బలువగు, పాపంబవు నీవు నిన్ను భరియింప నొకం
డోపునె నాలుగుచోటులఁ, బ్రాపింపు మటంచు వారు వనిచిరి దానిన్. 373

చ. జలముల ఫేనరూపమున సాలములన్ బలుబంకచంద మై
చెలులయెడన్ రజోమహిమఁ జేకొని వర్తిలె హత్య యూరజ
స్వలల రమించు దుష్టజనసంతతిఁ జెందుట కుర్వి నొక్కపాల్
నెలకొనియెన్ సురేంద్రుఁడును నెమ్మి దివంబున కేగి రంజిలెన్. 374

ఉ. కావున నశ్వమేధ మధికంబ మఖంబులలో నవశ్యమున్
దేవర యాచరింపుఁ డది దేవహితం బని లక్ష్మణుం డనన్
భూవరుఁ డుత్సహించి గుణభూషణ యీయితిహాస మింపుగా
నీవలనన్ వినన్ గలిగె నేఁ డని ప్రస్తుతి సేసి వెండియున్. 375

శ్రీరాముఁడు తమ్ముల కిలోపాఖ్యానముఁ జెప్పుట

చ. అనఘ తురంగమేధ మఖలాఘవినాశన మిష్టసౌఖ్యదం
బని యిపు డీవు దెల్పితి యథార్థమ తొల్లి యిలాభిధానుఁ డౌ
జనవరుఁ డశ్వమేధ పురుషత్వముఁ గ్రమ్మఁగ జెందుకాంక్ష మై
నొనరిచి కామినీత్వ మతి యుర్వర యేలె నటంచుఁ బల్కినన్. 376

క. ఆమాటకు వెఱఁ గందుచు, రామునిఁ గని తమ్ము లనిరి రాజేంద్ర యిలుం
డేమిటికి మగతనము చెడి, భామిని యై యుండెఁ దెలియ బల్కుఁ డటన్నన్. 377

క. అంభోజబంధుకులకల, శాంభోనిధిచంద్రుఁ డాదయాంబుధి వలికెన్
శంభుజటోజ్జృంభిసరి,త్సంభృతగంభీరఘోషసంగతఫణితిన్. 378

క. అనుజన్ములార యిలుఁ డను, జననాథునికథ పురాణసంహితలందున్
వినఁబడు నత్తెఱఁ గంతయు, వినుఁపించెద వినుఁడు చెవులు వేడుకఁ బొరయన్.

తే. కర్దముఁడు దివ్యతేజఃప్రఘటితౌఘు, కర్దముఁడు నాఁగ మున్నొకఘనతపస్వి
వెలయు నతనికి బలజితానిలుఁడు వితర,ణై లబిలుఁడొప్పునిలుఁడనునాత్మజుండు.

క. ఆయిలుఁ డఖిలకళాధౌ, రేయుం డై చారురూపరేఖాజితరా
జేయుం డై శత్రుజనా, జేయుం డై భూమిలోఁ బ్రసిద్ధి వహించెన్. 381

వ. మఱియును. 332

సీ. పరమధర్మాసక్తిఁ బాటించుఁ గావున సకలమార్గణకోటి సంచరించి
సార్వభౌమసూక్తి నుర్వీభరముఁ బూనెఁ ఘనదానకలన మించి
యంచితానంతవిద్యాశాలి గావున గావున నాభోగభోగాప్తి నతిశయించి
జిష్ణువైభవలీలఁ జెలువొందుఁ గావునఁ బరగోత్రసంపదల్ పరిహరించి

తే. గరుడగంధర్వయక్షరాక్షసనరాధి
పతులు తనవిక్రమమునకు భయము నొంది
యగతికుల మంచు నశ్రాంత మాశ్రయింపఁ
బ్రాజ్యసామ్రాజ్య మేలె నప్పార్థివుండు. 383

క. ఈలీల రాజ్యపాలన, లోలుండై వెలసి యయ్యలుం డొకప్రాతఁ
కాలమున నిత్యవిధులను, శీలంబునఁ దీర్చి గొల్వుసింగాఁకం బై. 334

సీ. అరినేత్రదరచిత్రకరవేత్రకరకోటి బలసి ముందర బరాబరు లొనర్ప
శరదంబుధరకంబుశరభంబుల హసించు జిగిమించుచామరల్ చెలులు వీవఁ
గరలోల నరపాలవరఘాలములఁ గప్పురములీలఁ బదనఖప్రభలు నిగుడ
స్థిరగాంగఝరరంగదురుభంగరవభంగి వెలయ మాగధపాళి వినుతి సేయ

తే. నచ్చరలచెల్వు మెచ్చనిమచ్చికంటు
లచ్చిరువు హెచ్చు దండలాస్యములు సలుప
నన్యగంధర్వయువతిగానములు వినుచు
నిండు కొలువుండె నిల ధరాఖండలుండు. 385

వ. అప్పుడు. 386

మ. తడవిండ్లుక గజిమేనులుక బికిలిపూదండల్ మిటారించుపెక
విడెముల్ జేగుబునామముల్ బదనికల్ పెంపొందులేఁదీఁగలుక
గడియంబుల్ పులితోలుచల్లడములుక గాసెల్ పిసాళింపఁగా
దుడుముల్ గూడుక వచ్చి చెంచులు నరేంద్రుక గాంచి హర్షంబునన్. 387

చ. వెదురులముత్తెముల్ సెలలవిండ్లు జవాదిపునుంగుచట్టముల్
పెదపెదదంతముల్ పునుఁగుఁబిల్లులు జల్లులు జుంటితేనియల్
బదనికచాలుఁ గాఁతెనుముపాలు ననంటుల నంటుకప్రముల్
మొద లగుకానుకల్ నృపతిముందట నుంచి జొహా రొనర్చుచున్. 388

తే. పలికి రోనేలయెకివిూలకొలముసామి
చేతఁ గుత్తుకకలపెద్దచెంచుహాని
యింటిచెంచెతచెలి మించు గుంటికెలని
పొలములోపలఁ జెలఁగుచెంచులము మేము. 389

సీ. తొలుపంది బలుచందములు చెంగునను ఢాక బెరయుపంచుల లెక్క-పెట్టరాదు
కడిఁదిగౌరులమూఁక కసిమసంగెడివీఁక నెసఁగుసింగపుజాతి నెంచ రాదు

జంటనల్ హాజ్జలదంటబల్ మెకములబలఁగంబుమితి యేఅపఅప రాదు
పొలములో లేడిదూడల నేడ మననీనిపులులసంఖ్య లెఱింగి పలుక రాదు
తే. కటికియేదుల నెలుఁగులఁ గాఱెనుములఁ, గ త్తిపేరి మెకంబుల గణనసేయ
రాదు మాయన్న కాన నోరాజులయ్య,సోదె మాసాయ వేఁటాడి సూడరాదె.
తే. వానకందువమలలపై వ్రాలు మొగులు, చాలు నరికట్టఁ జాల్ చెంచుజవ్వనులకు
నిబ్బరపుఁదూపుతడవింటఁ బ్రబ్బఁ జేసి, మబ్బుపై ఁ బాఅమెకములగెబ్బ కెంత.
సీ. డాసియేనుఁగులతొండముఁమీఁదనుండి యుయ్యెలలూఁగునీచిన్ని యొఱుకవాఁడు
లేడిఁగఁ బులికిఁ గల్లెము బెట్టి వయ్యాళి దోలుఁ గాఅడవి నీదుండగీఁడు
కరిఁ జంపి పోవుసింగము వెంటఁ జని గోళ్లమత్యములో దెచ్చు నీముగుదశిశువు
గండభేరుండంబు రెండుతలల్ రెండుచేతుల వించు నీచిన్ని వాఁడు
తే. వేడుకలఁ జేరి యఱకాల వీడఁ దన్ను, నడవిపందులకోఱ లీపడుచువాఁడు
తక్కునెలుఁగులగిలుగుల లెక్కసేయ, నేటి కిఁక నీవె చూచెదు వేఁటలందు.
క. తలఁకక మెలఁగెడిమెకముల, నలుఁగులపాల్ నేసి మృగయు లగునని పొగడ్కన్
బులుఁగులవేఁటలు గని మె,ప్పులు గులుకఁగ మరలుఁ డనుచు బోయలు దెలుపన్.

ఇలుఁడు సపరివారంబుగా వేఁటకుఁ బోవుట

మ. మృగయాక్రీడనతత్పరత్వమున ధాత్రీనాయకుం డిక్కరా
తగణంబుల్ బహుమానరీతి ముదమందఁ జేసి యవ్వేఁటమా
ట గరిష్ఠార్భటి రాణు లెల్ల వినఁ జాటఁ బంచి చాలించి యో
లగ మభ్యంతర మొంది యర్ఘ్యవిధు లెల్లఁ దీర్చి శీఘ్రంబునన్. 394
సీ. సగపాలుకపుర వాసనలమించుకురంగనాభిఁ దీర్చినగీఱునామ మమర
విరిసరుల్ పైపైని మెఱయఁగట్టినబురుసారుమాల్ చెఱఁగులంసమునఁ బొదలఁ
దావికుంకుమపుగందపుఁబూఁత దగుపేరురంబున రత్నహారములు వెలయ
నునుపాలకాయ యొంటులనంటు తెలిచాయ లొలసిచెక్కులను వెన్నెలలుగాయ
తే. జిలుగుచెంగావిదట్టిపైఁ జెక్కికొన్న, వంకి దులకించఁ బసిఁడిదువ్వలువ వల్లె
వాటునెఱనీటు గులుకఁ బావాలుమెట్టి, రాజదేవేంద్రుఁడంతగిపురంబువెడలె.
వ. అప్పుడు. 396
సీ. వినుకెంపు నడకింపు నునుకెంపుపల్లంబు దీపించు పచ్చఱాదృష్టిదండ
కళుకునీలంపుసింగంపుఁదలాడంబు దండివై దూర్యంబు నిండువాగె
నిగరంపుఁబగడంపు జిగిదొట్టు మొగముట్టు రంగారుమదిరిణి సింగిణీలు
గోమేధికంబులఁ గొమరొందుకళ్లెంబు వజ్రాలమేలంకవన్నియలును
తే. గ్రొత్తముత్తెంపుఁదెఱల దళ్కొత్తుజాన
ముమరకతాళి మెఱుఁగొందుతరకసములుఁ
బసిఁడితఱటును గలిగి సొం పెసకమెసఁగు
నుత్తమాశ్వంబుఁ గొనితెచ్చె నొక్కపాది. 397

క. తెచ్చినతేజికి వలగొని, వచ్చి తగ ఁ బ్రొక్కి యొక్కి వాగె గొని యహో
యెచ్చరిక సామి యనురవ, మెచ్చఁగఁ గంచుకులు వెంట నేతేరంగన్. 398

క. జోడనలు నిబ్బరంబులు, వేడెంబులు మెఱయ రాజు వేడుకతోడ
గోడా దుమికింపఁగ జత,గూడిరి దొర లెల్ల భటులగుమి వెనుకొనియెన్. 399

ఉ. మట్టికుళాయులుఁ బిగువుమాటలుఁ గుంకుమతావిగంధపుఁ
బట్టెలుఁ జల్లడంబులును బంగరుకాసెలయోరఁ జెక్కినొ
న్నట్టిబెడంగుచాయపిడియంబులుఁ దళ్కులదుప్పటుల్ దగ ఁ
జుట్టుపురాకుమారకులు సొంపున నేఁగిరి రాజుముందరన్. 400

ఉ. గాటపుబోనులుఁ జిగురుఁగండెలు సివ్వఁగిబంట్లు వాగురా
కోటులుఁ జిక్కములు దెఱలుఁ గుంతములుఁ దడవింట్లుఁ దూపులఁ
మీఁ టగుదీమములు మణులు మేలిమిమూలిక లీఁ టె లూని యా
ఖేటకు లానృపాలకునిక్రేవల నేఁగిరి కేవలత్వరన్. 401

తే. కణుజు సాళువమును జలకట్టె లగుడు
జాలిడేగయు మొదలైనమేలిడేగ
తెగలఁ దగ నేర్పరించి యత్తెముల నుంచి
కదలె నృపువెంబడిన యాడిగములగములు. 402

ఉ. చోరులగుండెలఁ దిగువసుల్ కిటికోటులపాలిమృత్యువుల్
క్రూరమృగోత్తమాంగములఁ గూల్చెడిపెఁపిడుగుల్ గభీరభాం
కారనినాదముల్ ప్రళయకాలసదృఙ్మృగయాప్రధానముల్
భైరవవాహముల్ భటులపజ్జల నేఁగె మరుజ్జవోద్ధతిన్. 403

సీ. ఎదిరించుసింగంబు బెదరించి వడి మించి సటల నుగ్యోలలూఁగుభటుఁడ నేను
గవి నున్నపులిఁ గన్నఁ గదిసి గద్దించి గొబ్బున నీడ్చి తే నోపు ప్రౌఢ నేను
గరమూఁది పైఁ జిఱుక్కున నెక్కి కరికుంభ మగలించుపరమసాహసుఁడ నేను
శరభంబు కాళ్లు కొంచకపట్టి నేలతోఁ గొట్టజాలినమహో గ్రుఁడను నేను
తే. గడిఁదికిటికోటిపాలిటిపిడుగు నేను, సకలమృగముల నడఁచునంతకుఁడ నేను
దేవ యిఁకమమ్ముఁ దెలిసెదవీవయనుచు, వేఁటకాండ్రాడుమాటలు వేడ్కవినుచు.

వ. చనిచని.

మహాస్రగ్ధర.—

కనియెన్ భూపాలలోకాగ్రణి తనయెదుర ఁ గాఢవల్లీకనిర్భ
దనమాద్యద్భల్ల హస్తస్థలగతఫణరత్నస్ఫురత్పన్న గాలో
కనజాతాలాతశంకాకలితగమనభాగ్గంధకుంభిచ్ఛటాథా
వనభీతక్షుద్రనానాధ్వగమృగనినదవ్యాకులం బైనకానన్. 406

మ. కని యక్కాననదేశముఁ సుభటసంఘాతంబుతోఁ జొచ్చి య

ల్లన నానామృగసంఘములో మెలఁగుపట్లం బోగువారించి చు
ట్టును థానుష్క-లుఁ గుంతధారు లగుబంటుల్ నిల్వ నేమించి శం
ఖనినాదంబులు దుందుభిస్వనము ధక్కా-నాదముల్ మించఁగన్. 407

తే. కలయఁ జోపులు వెట్టింపఁ గరియుఁ గిరియుఁ
గాసరముఁ గేసరియు దుప్పి కడిఁదియెలుఁగుఁ
బులియు మొదలగు మెకములు గలఁక దొలుకఁ
జెదరి నలుదిక్కు-లకుఁ బాఱె నదరి బెదరి. 408

వ. మఱియును. 409

సీ. అగ్నియంత్రములు పెల్లాకాశ మవియింప భయమంది నెలవులఁ బాయునవియుఁ
బటహశంఖధ్వనుల్ బ్రహ్మాండ మగలింప నులికి నల్దిక్కు-ల కుఱుకునవియు
భటులకోలాహలార్భటు లన్నికడ లాన బెదరి జంటలు వాసి చెదరునవియు
థానుష్క-శింజినీథ్వానముల్ చెవిఁ బాఱి నులికిపాటున నిద్ర లుడుగునవియు

తే. నగుచుఁ బఱచుమృగంబుల నాఁగి మూఁగి
యడరి వెన్నాడి మున్నాడి యాక్రమించి
విక్రమించిరి ముంచిరి విశిఖవృష్టి
విభుఁడు గదియింపఁ బెక్కం-ద్రు వేఁటకాండ్రు. 410

చ. విలయఘనాఘనంబు లటవీస్థలి డిగ్గెనొ యంధకాసురుం
డిల జనియించి క్రమ్మఱ ననేకశరీరము లెత్తెనో విషా
నలము మహేశ్వరుం డుమిసినఁ బలురూపులఁ జెందెనో యనఁ
వెలసినసూకరప్రతతి వెల్వడె దిక్కు-ల నిర్లు నిండఁగన్. 411

ఉ. అప్పుడు చెంచులుఁ సుభటు లడ్డమువోయి లకోరికోలలఁ
గప్పఁగ నంతకంటె మునుగల్గఁ బయిఁ బడె జాగిలంబులుఁ
జెప్పెడి దేమి కోలములు చేకొని శస్త్రచయంబు లీఁటెలుఁ
గుప్పలుగాఁ బడఁ విఱుచుఁ గోఱలఁ జిమ్ముచు జాగిలంబులున్. 412

ఉ. సారెకుఁ బాలచేరు బలుజాగిలముల్ గబళించి యాడ్వఁగా
నీరస మెప్పఁ దారసిలి యాఁటెల వీరభటాళి నొంచఁగాఁ
దారక కొప్పరింపుచును దంష్ట్రల నిప్పుక లుప్పతిల్లఁగాఁ
బోరుకడిందిపంది నొకబోయ పిడెంబునఁ గ్రుమ్మెఁ గూలఁగన్. 413

చ. ఇరవులు వాసి తారసిలు నిన్నిటి కిందఱి మేఁగి యొక్కరొ
క్కర యొకపందిఁ జంపి యిదె కైకొనువారము సామి చూడు హే
చ్చరిక యటంచుఁ బల్కి పరుషధ్వని నొంటరికాం డ్రనేకసూ
కరముల గుప్పగుప్ప మనఁగాఁ బడఁ గ్రుమ్మరి కుంతపంక్తులన్. 414

చ. తెలివగవెండిగుండ్లవలెఁ దేజము మీఱినభైరవాశ్వపం

కులు పదిగైదు లొక్కమొగిఁ దూఱినఁ గోఱలఁ జీల్చి వైచుచున్
బెళబెళ బల్లెముల్ విఱిచి భిల్లులు తల్లడ మంద నుగ్గతిన్
వలలను గ్రైంచి తేజిపయి వచ్చుకిరిన్ దొర నొంచెఁ దూపునన్. 415

చ. గిరిగుహసుండి యొక్కహరి క్రేవల రాజుహయంబు మించినన్
హరి యనుపేర నేను జెలువందఁగ నీవును బూనినావె నా
స్థిర మగుపే రటన్నుపగచేఁ బలెఁ బై కరుదేర భర్తయున్
శర మొకఁ డేయఁ డ్రెక్క వెస నిగుడన నటికెఁ గటారునన్. 416

చ. అలయక లేడిదూడగుమి నాఁగెడుక్రోల్పులులన్ వధించు దం
తుల వెఱపించుసింగములఁ ద్రుంచుఁ దదార్తికరోగ్రశౌర్యముల్
గలశరభాళి నొంచు గమకంబున వానిఁ గలంచు జంట పెం
దలలకడిందిజంతువుల ధర్మరతిం బతి చించు నొక్కటన్. 417

క. కిరికరిహరశరభాదుల, హరియింపుచు సుభటు లలర నట్టిపనులకున్
బొరలేనిపిఱికియయ్యలు, చరియింతురు శశకములకు జంబుకములకున్. 418

క. ఒకతూపున బలుమెకముల, నొకమెకము ననేకసాయకోత్కరముల నొ
క్కొకచో నడఁచుచు రాజ, న్యకులాగ్రణి యపుడు వేఁటలాడె యథేచ్ఛన్. 419

క. కడువడిఁ బఱచెడుమెకమును, జెడుమెకముఁ బడుమెకంబుఁ జేడ్పడుమెకమున్
బడలుమెక మడలుమెకమును, నెడయుమెకం బయ్యె నటవి నిలునిభటులచేన్. 420

ఉ. కండలు గుండెలున్ మెదడు గాటపుఁబ్రేవులు నెత్తు రేక లై
నిండె నరణ్యమంత మృగనిర్హరణోద్ధతి మాని యుండియున్
వెండియు భూవరుం డనుప వేఁటను మాటకుడేగ వేటయున్
గొండొకసేపు చూచి తగుఁగోరిక లిచ్చెఁ బులిందకోటికిన్. 421

ఇలుఁడు కైలాసప్రాంతవనంబుఁ జొచ్చి సపరివారుం డై స్త్రీత్వము నొందుట

వ. ఇవ్విధంబున మృగయావినోదంబునన్ దనివిఁ జెంది పంది కుందేలు కదలీమృ
గంబు మొదలగుమెకంబులపలలంబు పంచికొనుటకున్ దమలోఁ దమరు పలు
చందంబులసందడిం బొందుపుళిందబృందంబులన్ దిలకించి కించిద్ధరహాసకంద
ళితవదనారవిందుండై యన్న రేంద్రసంక్రందనుండు కొండొకశ్రమించుతలం
పున నపరిమితచమూసమూహసమన్వితంబుగా నక్కాఁడవి గడచి యక్కడకుఁ
జక్కనియుత్తరపుదిక్కునఁ బెక్కునిండుచందురులపండువెన్నెలలొక్కట మెండు
కొన్న చెన్నునఁ గన్నులపండు వై యుండువెండికొండదండకుం బోయి కొం
డలఁ జెండుమన్నీనిచేతిచికిలిఖండాచాయలఁ గ్రేణిసేయుశరవణంబు విలోకించి
త్రిలోకమోహనం బగునవ్వనంబు దరియఁ జొచ్చి యచ్చట. 422

సీ. తనకీర్తినిలసనత్వము లేనగపునందుఁ దనచంద్రసౌమ్య మాననమునందుఁ
దనఖడ్గనిభవ మంతయుఁ గీలుజడయందుఁ దనప్రతాపము సుధాధరమునందుఁ

దనకువలయహితత్వము నేత్రములయందుఁ దనగబ్బితన మురస్థలమునందుఁ
దనధర్మసురుచిరత్వము కన్నుబొమలందుఁ దనకాంచనసమృద్ధి తనువునందుఁ
తే. దనగభీరత నాభిహ్రదంబునందుఁ
దనమనోవిస్తృతి నితంబతలమునందు
వెలయ నిలుఁ డంతలోఁ దుంటవిలుతుచెలువ
భంగి దులకించునొకమోహనాంగి యయ్యె. 423

వ. ఇత్తెఱంగున 424

ఉ. కోడెమిటారిగబ్బిచనుగుబ్బల నుబ్బెడునిండుప్రాయపుఁ
జేడియ యై యతం డరుదుఁ జెంది యామత్స్యసుహృద్భటాదులఁ
జూడఁగ నందఱుఁ దనకు జోడుగఁ గైకొని రాఁడుపోఁడుములో
గోడిగచంద మొందె నిలఘూటకరత్నముఁ దత్క్షణంబునన్. 425

క. అన్నుతనంబు వహించిన, తన్నుఁ దనవారిఁ జూచి తద్దయు వగతో
నున్నంత నటకుఁ గొందఱు, కన్నియ లేతెంచి కరము కనికర మమరన్. 426

తే. పలికి రోవెట్టి యిఁక నేల పరితపింప, గిరిజతోఁ గూడి శివుఁ డీడఁ గ్రీడసేయ
వచ్చినాఁ డింతలో నిందుజూచ్చుపురుషుఁ, డింతియాఁగాక యనిశాపమిచ్చినాఁడు.

చ. నగజకుఁ బ్రీతిగా నిజగణంబులతోఁ దరుణేందుమౌళియుఁ
మగువతనంబుఁ బూనికొనినాఁ డటుగావునఁ జూడు మివ్వనిఁ
ఖగమృగపన్నగంబులు నగంబులు మున్నగ స్త్రీలవైఖరిఁ
దగినవి యీశ్వరాజ్ఞ జన దాఁటఁగఁ నెవ్వరికైన శక్యమే. 428

శా. ఏసర్వేశ్వరునాజ్ఞ యాదలల బ్రహ్మేంద్రాదికుల్ పూనికొం
డ్రాసర్వేశ్వరుఁ డాకుమారగురుఁ డాయర్థేందుకోటీరుఁ డు
ల్లాసం బొప్ప వసించినాఁ డదిగొ బాలాపాణిభృచ్చామర
వ్యాసంగానిలలోలకుంతలచయుం డై పొమ్ము ప్రార్థింపఁగన్. 429

క. అని రుద్రకన్య లెఱిఁగిం,చిన పడఁతుక యైనరాజశేఖరుఁ డెలమిఁ
దనవారుఁ దాను గ్రక్కునఁ, జని గిరిజాసహితుఁ డైనశంభునిఁ గాంచెన్. 430

తే. కాంచి బిగిచన్ను లిల మోవఁ గాంచనాద్రి
ధన్వపాదాబ్జములకు వందన మొనర్చి
యంజలి ఘటించి యభినతు లాచరించి
వినయ మెనయంగ ని ట్లని విన్నవించె. 431

చ. పరమదయానిధాన శివ పశ్యలలాట సహస్రకోటిభా
స్కరనిభతేజ మీ రిడినశాప మెఱుంగక వచ్చి యీవనాం
తరమున సేనతోడ వనితాత్వముఁ జెందితి నివ్వికారమున్
భరణము సేయఁ జాల నిఁకఁ బౌరుషమున్ గృపసేయవే యనన్. 432

చ. కలకల నవ్వి శంభుఁ డనుఁ గర్దమనందన యాఁడుచందమున్
దలఁగఁగఁ జేయు టొక్కటియ తక్క మఱొక్కవరం బొసంగెదన్
వలసిన దేమి తెల్పు మనినన్ బరమేశ్వర యన్యకాంక్షియున్
వలయునె యంచు నయ్యల శివాసతిచెంగటి కేఁగి దీనతన్. 433

చ. కళుకు మెఱుంగుఁజెక్కులను గాటుకకన్నులనీరు జాఱఁగా
నలఁత జనించునూర్పుసెగ లాని ముఖాబ్జము వాడుదేఱఁగా
వలుఁదపిఱుందుభారమున వానితొక్కుటపాటు మీఱఁగా
నిలపయి సాఁగి మ్రొక్కి యిల యీశ్వరి నిట్లని యెంచె ధీరతన్. 434

దండకము. శ్రీమద్రమాభద్రమాతంగయానామణీముఖ్యనానామరగ్రామణీ కామినీ
కల్పితానల్పకల్పప్రసూనాది పూజాతిరాజత్పదాంభోజదివ్యన్నఖశ్రేణికాసాం
ద్రచంద్రాతపశ్రీసముత్ఫుల్లభక్తిప్రియశ్రేణినేత్రోత్పలా, ఖండితాశ్వద్విషద్దాన
వోదగ్రత్నఫలా, యుత్పలామిత్రమిత్రాగ్నిహోత్రాఖ్యనేత్రత్రయాలోకలోకైక
నిర్మాతృతానేతృతాజేతృతారీణచాతుర్యపారీణఖేలావతీ, చామలావణ్యలీలావతీ
దేవతిర్యఙ్మనుష్యాదికప్రాణిబాహ్యాంతరవ్యాప్తి సుప్తాద్యవస్థాతిగజ్ఞప్తిరూపా
నురూపక్రియాకారణాకారరేఖావిలోకాతిలోక ప్రమోదాబ్ధినిర్మగ్నఫాలేక్ష
ణా, పద్మగర్భాండకోట్యర్బుదాయత్తసంరక్షణా, సూక్ష్మనీకాతితీక్షాపరాధీనమృ
ద్ధింథినిర్గ్రింథనాత్మానుసంధానసంబంధ భృన్మూలబంధానుభూతిప్రభూతాత్మ
సౌఖ్యోత్కకళ్లాఘ్యనిష్ఠైకసంధాయినీ, బంధురాష్టాంగయోగాంచితధ్యాయినీ,
కాయజాఖర్వగర్వాపహారవ్రతాచారచంచత్తపఃకర్మసంచారిణీ, బాలచంద్రైక
రేఖాసముద్ధారిణీ, ధారుణీతోయతేజోమరుద్వ్యోమతన్మాత్రతత్తాదృశప్రాణనా
దేంద్రియస్థానషట్చక్రనాడీవిశేషాకృతీ, హృదయ్యవీణానువాదాద్యవిద్యాకృతీ,
ప్రాకృతుల్ నిన్ను సర్వేశ్వరిన్ మూలశక్తిన్ బరంజ్యోతి నాదయ్యంతశూన్యత్రి
ద్రయీరూపిణిన్ గాంచి భావించఁగా లేక దాక్షాయణీదేవి వంచన్ హిమక్షోణి
భృత్పుత్రి వంచన్ విలోకింతు రస్మాదృశాజ్ఞత్వ మాత్మన్ క్షమింపంగ భేదం
బు మాన్పంగ నీకే తగున్ దండ్రికంటెన్ బ్రజాకోటిపైఁ దల్లికిన్ గూర్మి బా
హుళ్య మోతల్లి యేఁ దొల్లి యేస్నాన మేదాన మేయోగ మేయాగ మెచ్చో
టఁ గావించినానో నినున్ జూడఁగాఁ గల్గె బ్రహ్మేంద్రాదిబృందారకేంద్ర
స్ఫురదభ్రకోటీరకోటీతటీరత్నవిభ్రాజమానప్రభారాజనీరాజితం బైననీయంఘ్రి
యుగ్మంబు సేవించితిన్ బూర్వజన్మార్జితాశేషదోషంబు నీసత్కటాక్షంబునం
బాసె నే నిన్ను వీక్షించి తిం కేమి కాంక్షింపఁగా నున్న దైన మనశ్చంచల
త్వంబునన్ వేఁడెదన్ ప్రీడకున్ దోడునీడైన యీయాఁడురూపంబుఁ బ్రాపిం
చి యిష్టకృపాభావితప్రాజ్యసామ్రాజ్యముఁ బాసి గాసిల్లఁగా నోప నా

పూర్వపాపంబు మన్నించి నన్నుఁ భవత్కింకరశ్రేణితోఁ గూర్చి రక్షింపు మోనాతి యేరితిఁ జింతించినఁ విశ్వలోకప్రపంచంబు నీచేతి దిచేతనాచేతన శ్రేణి నేలాగు గావించ నూహించి తాలాగునఁ నీ కసాధ్యంబు లే మున్న వో పన్నగపూర్ణాహసమ్రాడ్తులాకోటిభృద్దేహినీ విశ్వసంమోహినీ సాధపాథోధి రాడంతరానంతరత్నాంతరీపస్థిరా మధ్యమాదన్యక్కదంబాటవీవాట ఖేటద్రు మూలస్థలీ దివ్యచింతామణీ భద్రపీఠాగ్రసంవాసినీ వాసవాదన్యష్టదిక్పాలకాది త్యగంధర్వయుద్రానిలవ్యాళవస్వప్నసిద్ధసాధ్యాదిదివ్యస్తవాకర్ణనారోధకర్ణోత్ప లామోదలోభ భ్రమద్బంభరోజ్జృంభిత శ్రీసఖత్వార్మ్వ భాస్వద్వయస్యామణీ చామర వ్రాతజాతానిలాధూతనీలాలకస్నిగ్ధముగ్ధేందులీలాలసత్ఫాల కస్తూరికా చిత్రకోద్భాసినీ సంతతోల్లాసినీ గౌరి మహాహేశ్వరీ శాశ్వతైశ్వర్యలక్ష్మీకరీ శాం కరీ కాళి కంకాళనాళీకథారావళీభీతభర్గాశ్రితస్వీయవక్షోరుహక్షోణిభృద్దుర్గ దుర్గామహాదేవి దేవీమతల్లి శ్రితార్తిచ్ఛటాభల్లభిల్లి ననుఁ గన్నతల్లి నమత్క ల్పవల్లి నమస్తే నమస్తే నమః. 435

క. అని కొనియాడిన గిరిజా, వనజానన సంతసించి వల్లభుమదిలో
నెన రొలయఁ దెలిపి యయ్యలఁ, గనుఁగొని యిట్లనియెఁ గరుణగడలుకొనంగన్.

క. సగపాలు శంకరుండును, సగపా లే నగుట నీకు సగ మియ్యఁ దగున్
మగువ వయి కొన్ని నాళ్లున్, మగతనమునఁ గొన్ని నాళ్లు మను మికమీఁదన్. 438

వ. అని పలికి యప్పరమేశ్వరి యిట్లనియె.

{ పార్వతీదేవి యిలున కొకమాసము మగతనమును నొకమాసము మగువతనంబును గలుగునట్లు కరుణించుట. }

ఉ. ఎన్ని దినంబు లింతితన మీవు వహించి చరింతు పుర్వీలో
నన్ని దినంబు లుండుము నృపాకృతి నెప్పటిపౌరుషంబుతో
నున్నపు డింతి వౌ నెఱుఁగ కుండుము కామిని వైనవేళ ము
న్నున్ననృపత్వముఁ మఱచి యుండుము రెంటను సౌఖ్య మబ్బెడిన్. 439

చ. వలదు విచార మన్నను భవానికి నయ్యల మ్రొక్కి క్రమ్మఱఁ
బలికె మహాప్రసాద మనపాయదయానిధి నీయనుజ్ఞ చే
నలయక యొక్కమాసము నృపాకృతిఁ జెందుచు నొక్కమాస మి
చ్చెలితన మొందుచుఁ గ్రమణ సేసెదఁ గాలము పంపవే యనన్. 440

క. మంచిది యటుపలె నౌఁ బొ, మ్మంచును బొమ్మంచు మోవిహసనాంకురముల్
మించఁగ గిరిసుత వంచినఁ, జంచలలోచనలు గొల్వఁ జనె నిల యనుచున్. 441

పంచచామరము—

ఇలాసుతాధినాథుఁ డానతిచ్చినఁ సవిస్మయా
త్ములై సహోదరుల్ నరేంద్ర తొంటిరూపు వాసి య
య్యిలుండు కాంతయై మఱొక్కడొక్కడఁ మెలంగె నే

స్థలంబులఁ జెలంగెఁ దద్విథంబు దెల్పవే యనన్. 442

ఉ. తమ్ములఁ జూచి రామవసుధాపతి యిట్లను నట్లు గౌరిచే
సమ్మతిమై వరంబు గొని సర్వసుహృద్భటమంత్రిపుంగవుల్
గొమ్మలపోఁడుములఁ దొరసి కొల్వఁగ వాహనకోటి నొక్కపా
ర్శ్వమ్మున డించి యయ్యెల ప్రసన్నమతిఁ విహరించెఁ గానలన్. 443

సి. తిరుగు నొక్కొక్కచోటఁ జరణాబ్జములు సోఁక మహియెల్ల మెట్టదామరలుగాఁగఁ
బలుకు నొక్కొక్కచోటఁ బలుకుఁజక్కెరలకై కలికిరాచిలుకలబలగ మెలయఁ
జూచు నొక్కొక్కచోటఁ జూపులు పాదలపై నెలసి తేఁటులదాటు లినుమడింప
నవ్వు నొక్కొక్కచోట నవ్వువెన్నెలలచే వనములో నెల్లఁ గ్రొన్ననలు మించఁ
తే. జొక్కముగఁ బాటఁబాడు నొక్కొక్కచోట
డగరకోయిల లెల్లఁ జుట్టుకొక మరయ
సొలసి యొక్కొక్కచో నిల్చు సొగసుమేని
కమ్మతావులు దిశ లెల్ల గమ్ము మనఁగ. 444

వ. ఇవ్విథంబునఁ బ్రథమమాసంబున నసమానవిలాసంబుల మించునమ్మించు
బోఁడి త్రిలోకకామినీకామనీయకంబులకు నాస్పదం బై సానుమత్సానుభాగం
బులఁ సానఁ దీరినమానికంబువలె డంబు గని ఘనతరవనౌఘుమేఘుమాలిక
యందుఁ దులకించుతొలుకరివించుమించుల వహించి మహితనికుంజపుంజమ్ముల
చేరువఁ జారుమల్లికామతల్లికాసముల్లాసంబు లెల్లఁ గొల్లలాడి కళంకు లేని
కొలంకుల కెలంకులఁ బంకజప్రభవునివారువంబుగారవంబున సొరు వడసి విడిసిన
చోట విడియక నిలిచినచోట నిలువక చూచినచోటఁ జూడక కోడెప్రాయంబు
తోడిచేడియలఁ గూడుకొని వేడుకతోఁ బెక్కుజాడలఁ గ్రీడించుచు నొక్క
నాఁడు చొక్కపుఁగొండకుఁ జక్కనిదక్షిణంబునఁ జొక్కలరాజుచక్కనికొడుకు
తపంబు సేయుపెక్కుతరులతాదులఁ బెం పెక్కునొక్కయక్కజపువనంబు గని
దటీయఁ జొచ్చి యచ్చట. 445

క. విహరించుచు విరిపూఁదా,వి హరించుచు గాడ్పు మెలఁగ విలసిల్లుచు న
మ్మహిళామణి సహచరబహు, మహికటులఁ గూడి గహనమధ్యమునందున్.

చ. గగనముతోడ రాయునొకగట్టుఁ గనుంగొని హొన్నుచాయలఁ
దగునొకదివ్యచంపకవనంబునఁ గంకణపద్మ రేఖలఁ
దగి కమలాకరత్వము యథాతథభావమునఁ బొసంగఁ జె
న్నుగులుకునొక్కదీర్ఘికఁ గనుంగొని తజ్జలమధ్యమంబునన్. 447

ఇలను బుధుఁడు వరించుట

క. మరునిఁ వేలుపురాచకొ,మరునిఁ నగుసొగసు మించ మహిమ రహింపఁ
దరుసుతపమూని తగుచం,దురుసుతుబుధుఁ జూచి యిల మనోజాతురఁ యై.

చ. ఎగుభుజముల్ వెడందయుర మిందుని గిందుని మించనీనినె
మ్మొగ మపరంజిడాల్ తలిరుమోవియుఁ జేరల మీఱుకన్నులున్
జిగి గలపెందొడల్ గలిగి చెల్వు వహించిన యీతఁ డీడ బె
ట్టగుతప మూనినాఁడు చెలులార కనుంగొనుఁ డంచుఁ దెల్పుచున్. 449

క. వికచారవిందబృంద, ప్రకటతరామోదభరితపాటీరమరు
న్నికరచలాచలనీలా,లకలు సకులు గొల్వ నక్కొలఁకు సేరి వెసన్. 450

తే. కలికిరాయంచవలె సోయగంపునడలు, గులుక నక్కల్కి చెంగావికోక వదలి
చలువపావడతోఁ జొచ్చెఁగొలఁకునెలకు, మారుపై మారుఁడనుచుకటారిఁబోలి. 452

వ. అప్పుడు.

చ. హళహళి సేయుచుఁ జలరుహాంబులు గోయుచు మీఁద వేయుచుఁ
నిలు మని హెచ్చరించుచును నీళ్లను ముంచుచు నుత్సహించుచుఁ
బులుఁగులఁ దోలుచుఁ గలువపువ్వుల వ్రాలుచుఁ దావిఁ గ్రోలుచుఁ
వెలఁదుక లొండొరుల్ గొలన వేడుకఁ గూడుక క్రీడ సేయఁగన్. 453

శా. తత్కాంతాకుచశైలఘట్టనసముద్యత్తుంగభంగైకరం
గత్కంజాతసమంజసభ్రమరఝుంకారానుకారిస్ఫుర
త్తూత్కారాన్వితవారివారణకరాధూతారికోయష్టికా
దుత్కంతార్భటి వీనులఁ బడిన నెంతో సౌమ్యఁ డుద్యాభ్రింతుఁడై. 454

తే. తపముసాలించి వారిలోఁ దళుకువాలుఁ,గన్నులనువాలుగన్నులచెన్ను వెలయు
నన్నెలఁతచిన్నిప్రాయంపుఁజిన్నె లెల్లఁ, జోద్యపడి తెప్పవేయక చూచెనంత. 455

తే. మోదమున నైదుతూపుల పాదుషాహు, తమ్మిదోదుమ్మిఁ గొందిడెందమ్ము గ్రుమ్మి
క్రమ్ముకొని దొమ్మి నేసిన సొమ్మసిల్లి, యమ్మహామహాఁ డిట్లను నెమ్మనమున. 456

ఉ. ఎక్కడనుండి వచ్చె నొకొ యిచ్చెలి యెవ్వనిముద్దుగుమ్మయో
యెక్కడిసోయగం బిది సురేంద్రునికొల్వు మెఱుంగుఁబోండ్లకీ
చక్కదనంబు లున్నవె బిసప్రసవప్రభవుండు వింతగా
నిక్కలకంతకంతి సృజియింపఁగ నెట్టితపం బొనర్చెనో. 457

మ. చిగురాకుంజిగి నేలుఁ గేలుకవడాల్ చెందమ్మిచందంబునఁ
సొగసొందుఁ మొగ మిందుకాంతరుచి మించుఁ మించుఁజెక్కుల్ జగా
పగడంబుఁ బగడంబుగఁ బెదవి మేల్ పాలిండ్లు హొఁగిం డ్లనఁ
దగురా యీమృగరాజమధ్యసరిచానఁ గాన నే నెక్కడన్. 458

చ. పలుమఱుఁ గప్పుపెన్నెఱులు బారలఁ గొల్వఁగ వచ్చు నచ్చపుఁ
దెలిజిగిచెక్కుటద్దముల నీడలు సూడఁగ వచ్చుఁ గాంచనా
చలయుగి గల్గినఁ గలికిచన్నవతో సరితూఁగ వచ్చు ని
చ్చెలినడుమే యలంతి యని సింగము గెల్వఁగ వచ్చు బాపురే. 459

ఉ. కొంకక గుబ్బచన్నులను గుంకుమపంక మలంది చెక్కులన్
సంకుమదంబుఁ బూసి నెఱిజాణతనంబున జాతికస్తురిన్
బొంకము మీఱఁగా నుదుట బొట్టిడి పువ్వులశయ్యఁ జేర్చి మీ
నాంకునికేళి నేలి జవరాలికి బాళి ఘటింతు నెన్నఁడో. 460

ఉ. వేల తపంబులున్ వ్రతము లీలలితాంగిని గూడి యుండినన్
జాలదె యంచు నక్కొలఁకుఁ జయ్యన వెల్వడి పర్ణశాలకున్
బాళి దలిర్ప నేఁగి మునిబాలురచే బుధుఁ డయ్యలాఖ్యనీ
లాలకయాళులన్ నలుగు రైదుగురిన్ బిలిపించి యిట్లనున్. 461

చ. అలికులవేణులార యిపు డబ్జవనంబునఁ దమ్మితూపులన్
వెలఁదిని వ్రేయుచున్ వలచెవిన్ ధరియించిన నల్లగల్వపై
నొలసినతేఁటిఝంకృతుల కుల్కుచుఁ గుల్కుచుఁ గేళి సల్పునా
నలినదళాక్షి కెవ్వఁ డధినాథుఁ డ దెవ్వతె దెల్పరే యనన్. 462

క. నెలతనయునిపదముల క,న్నెలఁతలు నతు లాచరించి నిలిచి యనఘు య
చ్చెలి మా కెల్ల నధీశ్వరి, యిళి చేరనిపువ్వువంటి దని తెల్పుటయున్. 463

క. తనయోగదృష్టిఁ గర్దమ, తనయోదంతంబు తుద మొదలు నేర్పడఁ గ
న్నొని నేర్పడఁగన్ బుధుఁ డ,వ్వనితల వీక్షించి పలికె వారనికరుణన్. 464

చ. సరసిజనేత్రలార శివశ్రవనంబున మీరు స్త్రీత్వముఁ
బొరసితి రింక మీజననముల్ ఫలియింపఁగ నాయనుజ్ఞఁ గిం
పురుషులభార్య లై సుఖముఁ బొందుఁడు వారల నే సృజించి యి
ద్ధర మును నిల్పినాఁడ నని తత్క్షణ మందఱ వీడుకొల్పినన్. 465

క. ఇల యొక్కతె దక్కఁగ నిల, చెలు లందఱు నతని యాజ్ఞచేఁ గింపురుషా
వలిఁ గలిసి వెలసి రొంటిగ, నిలచినయిలఁ జేరి బుధుఁ డనియె ననురక్తిన్. 466

చ. సరసమరాళసంగతిఁ బొసంగనిపద్మినిఁ బోలి కోకిల
స్ఫురణము లేనిమామిడిని బోలి మదభ్రమరాభియోగముఁ
బొరయనిపుష్పమంజరిని బోలి వృథా వసియింప నేల నఁ
వరునిగ నింకఁ జేకొని భవంబు ఫలింప సుఖింపవే చెలీ. 467

ఉ. ఎవ్వఁడొ వీఁడటంచు ననుఁ నిచ్చుఁ దలంపకు మిందుపుత్త్రుఁడన్
జవ్వని నే బుధుండ ననుఁ జక్కఁ గనుంగొనినంతనుండియున్
బువ్వులకాఁడు నాహృదయముఁ నొగిలింపుచు నున్న వాఁడు నీ
నవ్వమొగంబు నామొగమునన్ గదియింపవె యాదరింపవే. 468

చ. ఇగురులవంటి నీయడుగు లిక్కడికర్కశభూమి సోఁకినన్
నొగిలెనొ యంచు నామనసు నొప్పి వహించిన దింత మక్కువన్
దగిలిన నన్నుఁ బాసి చన ధర్మువుగా దిఁక లెస్స చూడవే

మగువ యటంచు నాతఁ డనుమాటకు మో మటు వంచి సిగ్గునన్. 469

చ. ఎలనగ వంకురింప నలయిందునిభానన వల్కఁ స్వామి నీ
పలు కొనరించు నెంతయును భాగ్యము గాదె సుఖింపుఁ డిచ్చకున్
వలసినయట్లు లేమిటికి నన్నడుగన్ బతి నీవు భార్య నే
నెలమి నొనర్చె మన్మథుఁడె యిద్దఱికున్ దగులాట మియ్యెడన్. 470

క. అనుమాటలు చెవి నాటిన, ననుమానము మాని సౌమ్యుఁ డలరుచు నపు డ
య్యనుమానమధ్యుఁ జేకొని, యెను మానసభవునిపంత మీడేరంగన్. 471

వ. ఈవిధంబున నలభావజునిహావభావంబు లలర నయ్యలరుఁబోఁడిఁ బరిగ్రహించి
మించువూవుఁదావుల గుబాళించుతనపర్ణశాలఁ బ్రవేశించె నప్పుడు. 472

తే. అయ్యలరుఁబోడి సిగ్గరి యయ్యఁ నిచ్చుఁ, బచ్చనింటిదునేదారి హెచ్చరింపఁ
బతికివిడెమిచ్చి యడుగులుబత్తినొత్త, బాళిగనుపించ దమి హెచ్చిపలికె బుధుఁడు.

సీ. కలికి కప్పురపుబాగా లొసంగినయట్ల వేడుకతో ముచ్చటాడితేని
మగువ యాతెలియాకుమడుపు లిచ్చినయట్ల యెలమిఁ జెక్కిలి గీఱనిచ్చితేని
చెలి పాదములఁ గేలుఁజిగురు లుంచినయట్ల చిగురువాతెఱ దయచేసితేని
కొమ్మ వీజనము చేకొని విసరినయట్ల కమ్మయూర్పొలయఁ బైఁ గ్రమ్మితేని
తే. వెలఁది తగుసేవ నీవు గావించినటుల, గోర్కి మీఱంగ నన్నేలుకొంటివేని
నేల యాలస్య మీవేళఁ దాళనీయఁ, డించువిల్తుండు కాఁగిలీవే లతాంగి. 474

చ. అని మృదులోరులం దిడి నిజాంఘ్రిసరోజము లొత్తుచున్న చ
క్కనిచెలి మీఁదికిన్ దిగిచి గ్రక్కున నక్కున నుంచినంతఁ బ
క్కనఁ దనయంత వీడె సతికంచుక మిర్వురగాత్రసీమలన్
మునుకొనియెన్ మరుం డిడినముల్కులొ నాఁ బులకాంకురావళుల్. 475

చ. చనుఁగవపేరి హేమకలశద్వయి దాఁచినచో వడంకుచున్
మినుకుకడానిచెక్కులను మీటఁగఁ బూనెడుచో వడంకుచున్
మొనసి కటీసువర్ణధర ముట్టినచోఁ బులకల్ వహించుచున్
వనజదళాక్షీఁ గూడునెడ వల్లభుకేల్ దగెఁ దస్కరాకృతిన్. 476

ఉ. అంటినఁ గందునో యనక యంగము నిర్దయవృత్తి మీఱఁ గౌఁ
గింటికిఁ దార్చి నుజ్జగునొ కెంజిగురట్టిది నాక మోవిఁ బ
ల్లంటు లొనర్చి చన్గవ నలంగునొ నాక నఖాళిఁ జేర్చి వా
ల్లంటి రమించె నాథుఁడు స్వకార్యపరుల్ మగవార లెంచఁగన్. 477

సీ. నునుచెమ్మటలఁ గరంగినయంగ రాగకుంకుమరక్తి యెఱమట్టి కొమరు గాఁగ
నిర్దయాశ్లేషసన్నిహితాంగములఁ జెలంగుట భుజాభుజిఁ బెనంగుటలు గాఁగ
ననోన్యదంతాచలాక్రాంతరవముఖోద్ధతు లౌడుగఱచుచందములు గాఁగ
గల్లస్థలచపేటగాఢవశ్యో ఘట్టనాదులు ముష్టిప్రహతులు గాఁగ

తే. జంకెనలు వాఁడిచూపులు బింకములు క
ళాతిరవములుఁ బైకొను నలవు లుల్ల
సములు నగవులుఁ దెగువలు సముము గాఁగ
మల్లయుద్ధంబుఁ బోలె దంపతులరతము. 478

చ. ఇటువలె నయ్యిలఁ గలిసి యిందుకుమారుఁడు చంద్రకాంతసం
ఘటితలసద్వితర్దికల గ్రావగుహాకుహారంబులఁ సర
స్తటములఁ జల్వచప్పరపుఁజాయల మవ్వపుఁబువ్వుఁదోఁటలఁ
బటుతరమంజుకుంజగృహభాగములఁ విహారింపుచున్నెడన్. 479

క. కళలు గలవానికొడుకుఁ, గలిసిసయయ్యిలకు నొక్కకళ యై చనె న
న్నెల యతఁడు గళవళింపఁగఁ, బొలఁతితనము మాని యంతఁ బురుషుండయ్యెన్.

ఇల బుధునియెడలఁ బురూరవసుం డనుకుమారుం గనుట

చ. ఇలుఁ డిటులఁ నిజాకృతి వహించి మహేశ్వరునాజ్ఞ బోఁటి యై
మెలఁగుట లచ్చటఁ బుధు రమించుట మాస మతిక్రమించుటల్
దెలియక మున్ను వే ట చనుదెంచుట లెంచుచు సేన నవ్వన
స్థలి వెదకఁ దొడంగె గిరిజాసతిమాటకుఁ దప్పుగల్గునే. 481

క. వన మెల్ల వెదకి యచ్చటఁ, దనసేనఁ గాన కతఁడు తహతహతోడఁ
జనుదెంచి సరసిమధ్యం,బున నుగ్రతపం బొనర్చుబుధుఁ బొడగాంచెన్. 482

చ. పొడగని యమ్మహామహానిపొంతకుఁ బోయి నమస్కరించి యో
యుడుపతిపుత్త్ర బాహ్లీ యన నొప్పెడుప్రోలికి నేను రాజ ని
య్యడవికి వేఁటవచ్చితి భటాదులఁ గూడుక వార లెల్ల నె
క్కడఁ జనిరో ననుఁ విడిచి కాన ననఁ బుధుఁ డిట్లనుఁ గృపన్. 483

మ. వసుధాధీశ్వర నీభటుల్ పటుశిలావర్షంబుచేఁ గొంద అ
గ్రసమీరోద్ధతిఁ గొందఱుఁ మడిసి రింకఁ వారికై కుంది పా
లసునిఁ బోలకు కందమూలఫలముల్ భక్షించి యీయాశ్రమం
బు సమస్తార్తిహరంబు నిల్వ మిచటఁ మోదంబుతో నావుడున్. 484

శా. ఆబాహ్లీకుఁడు సమ్మతించి యను నయ్యా మంత్రిసామంతనా
నాబంధుప్రకరంబు లెల్ల ననిలోనఁ ద్రెళ్లి నేకాకి నై
నేఁ బో నొల్ల పురంబుఁ జేర నిచటఁ మీపాదముల్ కొల్చుచుఁ
మీబోధల్ వినుచుఁ గ్రమింతు దినముల్ మీ రిప్పు డన్నట్టులన్. 485

క. విశదయశోమృతనిధికిఁ, శశిబిందువుగాఁగఁ జెలఁగుసత్పుత్రుఁ డిపుడా
శశిబిందుఁడు భూభర మస,దృశగతి భరియించుఁ గాక యిఁక నని పలుకన్. 486

క. అలరాజతనయుఁ డలరుచు, నిలరాజ యనైన మంచి దేఁడా దిచటఁ
నిలువుము నీకు శుభంబులు, గలిగెడి నని తెలుప నతఁడు గైకొని నిలిచెన్. 487

క. అన్నెల గడచినఁ గ్రమ్మఱఁ, గ్రొన్నెల నగునుదురు గలుగుకోమలి యయ్యెన్
వెన్నెలగీముకుమారుఁడు, గన్ను లలరఁ జూచి దానిఁ గలిసి సుఖించెన్. 488

క. మగువ యయి వలచి యుండున్, మగవాఁ డై కొలిచియుండు మదనునిబావన్
మగతనము మగువతనమును, జగతీనాయకుఁడు దనకు సఫలతఁ జెందన్. 489

తే. మగువ యై యున్న నెలయెల్ల మమతఁ జూచి
చాల ననురక్తుఁ డై యుండుఁ జంద్రజుండు
మగతనము గన్న నెల యెల్ల మౌన మూని
తా నతివిరక్తుఁ డై ఘోరతపము సేయు. 490

క. విరహాగ్ని మాన్చుకొనఁ జను,కరణిఁ దరుణిఁ బాసినపుడు కాసారజలాం
తరమగ్నుం డగు నానం,దరసాంబుధిమగ్నుఁ డగు నతఁడు చెలిఁ గన్నన్. 491

క. నెలపట్టి యిటుల నలరఁగ, నిల యై యొక నెలయు మరల నిలుఁ డై నెలయున్
మెలఁగుచుఁ గ్రమమునఁ దొమ్మిది,నెలలుసనఁ బురూరవుఁ గనియె నది యంతన్.

తే. ఆపురూరవుఁబోషింపుఁడనుచునాత్మ, గురున కొప్పించె బుధుఁడాతఁడురుసుధార
సంబు ద్రావించి పెంచె వాత్సల్యముంచి, యంచితకళా ప్రపంచజ్ఞుఁడయ్యశిశువు.

ఉ. అంతట నింతి యూ టుడిగి యయ్యలుఁ డెప్పటిలీలఁ గొల్వఁగా
నెంతయుఁ గూర్మిపుట్టి బుధుఁ డీతనిదుర్దశ మాను నిప్పు డం
చాంతరవైరిహంత లగునత్రి భృగుచ్యవనాదిమౌనులఁ
శాంతులఁ బిల్వఁగాఁ బనిచి చారుసపర్య లొనర్చి యిట్లనున్. 494

ఇలుఁ డశ్వమేధముచేసి శివునియనుగ్రహమునఁ దన స్త్రీత్వంబు తొలఁగించుకొనుట

క. ఈయిలునియంగనాత్వముఁ, బాయంగాఁ జేయుటకు నుపాయం బేమో
మాయందఱు నాలోచన, సేయఁ దగు ననిన వారు చింతించునెడన్. 495

చ. క్రతుపులహాదియుక్తుఁ డయి కర్దముఁ డచ్చటి కేఁగుదెంచి య
య్యతులును సౌమ్యుఁడుఁ జలుపునర్చనలఁ ముద మంది పుత్త్రి నా
నతుఁ గని యాదరించి కరుణానిధి యాశివుఁ గూర్చి విశ్వవ
ర్ణిత మగునశ్వమేధ మొనరింపక యిద్దురవస్థ తీఱునే. 496

క. మటుమాయ యాఁడుతన మొ,క్కటియు నడచుపని యదెంత గల దతని కతం
డెటువలె వలసిన నటువలె, ఘటియింపఁ గలఁ డటంచుఁ గర్దముఁ డనినన్. 497

తే. అందఱును సమ్మతించి శివార్పణముగ, నశ్వమేధంబు సేయించి రతనిచేత
యాగపరిపూర్ణ కాలంబునందు మునుల, కిందుధరుఁడు ప్రసన్నుఁ డై యిట్టు లనియె.

ఉ. మీ రొనరించినట్టిహయమేధము మెచ్చితి మౌనులార మీ
కోరినయట్ల యయ్యలునకుఁ బురుషత్వము శాశ్వతంబుగాఁ
గూరిమి నిచ్చితిఁ మఱియుఁ గోరిక లున్నవె తెల్పుఁ డన్న న
క్కారుణికాగ్రగణ్యునకుఁ గర్దమముఖ్యులు మ్రొక్కి వేడుకన్. 499

క. వేదాంతములకుఁ దోఁపని, నీదివ్యపదాంబుజములు నే మిప్పుడు స్వా

మీ దర్శించితి మింతియ, కాదే మామనసులందుఁ గలకోరికయున్. 500

క. నారీత్వము లే కెప్పటి, పౌరుషమున బ్రతుకు మనుచుఁ బలికితిరిగదా
ఈరాజు నదియె యందఱి, కోరిక యని పొగడ శివుఁ డగోచరుఁ డయ్యెన్. 501

క. మును లరిగి రంత నిలుఁడు బు,ధుని వీడ్కొని యతనిపుత్త్రుఁ దోడ్కొని జనకుం
డనుమతి నేయఁ బ్రతిష్ఠా, నగరమ్మున నిలిచి భూజనంబులఁ బ్రోచెన్. 502

తే. అతనివెనుకఁ బురూరవుం డప్పురమున
కధివిభుం డయ్యె నటుగాన నశ్వమేధ
యాగ మఖిలార్థసాధకం బనుజులార
యని రఘుస్వామి మఱియు ని ట్లనుచుఁ బలికె. 503

క. భూనుత మైనయిలోపా,ఖ్యానం బిది వినిన జనుల కఘునాశనమా
నానార్థంబులుఁ జేకుఱు, మానితముగ నశ్వమేధమఖఫల మొదవున్. 504

ఆశ్వాసాంతము

ఉ. సారసగేహినీసుదృఢసారసనప్రవిమోక్షణక్రియా
సార సముజ్జ్వలస్థితరసారసవన్మధురాధరామృతా
సార పదానురాగ ఘనసారసదాశివహారసారకా
సారసఖద్యశోవ్రజవిసారసదృఙ్నయనామనోహరా. 505

క. అబ్జారిబంధునయన జ,యాబ్జారిగదాసిధనురుదగ్రశయాబ్జా
కుబ్జాతరు రమణ క,కుబ్జాతగజోపమారికుంభీంద్రహరీ. 506

కవిరాజవిరాజితము—

ఘనతరకారణ కల్మషకారణ కాయనికారణ కర్మపరా
సనకసనందన శక్తిజనందన సాధ్వభినందన సక్తమనా
జనితవినోదన శక్త్యపనోదన చారువినోదన సర్వహరా
వినతసుదర్శన విస్తృతదర్శన విస్ఫుటదర్శన వేద్యపదా. 507

గద్యము. ఇది శ్రీమదనగోపాల కృపాలలితకటాక్షవీక్షాసమాసాదిత చతుర్విధాన వద్యకవిత్వవిద్యావధానాధునాతన భోజరాజ సకల విద్వజ్జనాభివర్ణితోదీర్ణ వితీర్ణవైభవాధిక్కృతరాజరాజ రాజయోగసామ్రాజ్య లక్ష్మీవిలాస ధురంధర ధరాధిప సభాంతర స్తవనీయ నయకళాయుగంధర బంధురమనీషావిశేషమంథాన వసుంధరాధర శోధితాగణిత గణితశాస్త్రరత్నాకర వినయాదికగుణరత్నాకర కంకంటివంశపయఃపారావార పరిపూర్ణసుధాకరాప్పయామాత్య సుంకదన నందన విజ్ఞానవిభవ విజితసనందన విష్ణుమాయావిలాసాభిధాన యఱగొవ నిర్మాణప్రవీణతానిధాన పాపరాజప్రధాన ప్రణీతం బైన శ్రీమదుత్తరరామా యణం బనుమహాకావ్యంబునందుఁ సప్తమాశ్వాసము.

☞ [229 పద్యము 4 వ పాదము .....నాభిముఖ్యంబు వై ముఖ్యము రహింప.]

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D.P.R.I.
Acc. No.

శ్రీ ర స్తు

శ్రీరామచంద్రపర బ్రహ్మణే నమః.

శ్రీమదుత్తరరామాయణము

అష్టమాశ్వాసము



కాంతాధామ సుదం
తాకాంతాప్రేమ రవిసుతాదృక్కువల
వ్యాకీర్ణాతిశ్యామల
తాకలితసుధామ లక్షణాద్యభిరామా. 1

తే. అవధరింపుము రామచంద్రావనీంద్ర
చంద్ర డీరీతిఁ దెల్పినసత్కథ విని
యనుజమణు లిర్వ రద్భుతాయత్తచిత్తు
లగుచు నానంద మొంది రయ్యవసరమున. 2

రాముఁ డశ్వమేధయాగము సేయుట

చ. మనుకులరాజశేఖరుఁ డమందగుణాంబుధి రాముఁ డెంతయున్
ఘనహయమేధయాగకుతుకంబు మనంబున మించ లక్ష్మణున్
గనుఁగొని వత్స నీవు చని కశ్యపకుత్సవసిష్ఠకణ్వాము
ఖ్యనిఖిలసంయమీశ్వరుల గ్రక్కునఁ దోడ్కొని రమ్ము నావుడున్. 3

ఉ. ఆలవణారియన్న పతియానతి యాదలఁ దాల్చి చెచ్చెర
గాలవకౌశికాత్రిభృగుకణ్వపరాశరవామదేవజా
బాలివసిష్ఠకశ్యపవిభాండకముఖ్యుల వేదశాస్త్రముల్
చాల నెఱుంగు బ్రహ్మమునులన్ దోడితెచ్చె వినీతి హెచ్చఁగన్. 4

ఉ. అంతకుమున్నె నిండుకొలు వై భరతాదులు గొల్వ నున్న భూ
కాంతుఁడు వారికాక విని కాంచనపీఠిక డిగ్గి నిర్మల
స్వాంతముతో నెదురొక్కని సువర్ణ కిరీటరుచుల్ తదీయపా
దాంతికభూమి ముంచుకొన నందఱికున్ బ్రణమిల్లి వేడుకన్. 5

తే. వినయమునఁ దోడితెచ్చి వేర్వేఱ సముచితాసనంబుల నునిచి హస్తాంబుజములు

మొగిచి తనచూపుఁదేఁటు లమ్మునులవదన
పద్మములయందు నిగిడించి పలికె విభుఁడు. 6

చ. అనితరపుణ్యలాభ భువనాంచిత మాహాయమేధ మేను మీ
యనుమతిఁ జేయువాఁడ నని యాత్మఁ దలంచితి మీర లమ్మఖం
బునకు ననుజ్ఞ యిం డనిన బోరన నమ్మును లెల్లఁ బల్కి రో
జనవర ముజ్జగంబులకు సమ్మత మాక్రతు వాచరింపవే. 7

తే. అన్యథాభావమొందునే యధిప నీయ,మోఘసంకల్పమునకన్న ముదముఁజెంది
మ్రొల నిలుచున్న లక్ష్మణుమోముఁ జూచి, పలికె నమ్మేటి గంభీరభాషణముల. 8

చ. హవనముఁ జూడఁగా రవిసుతాంగదవాయుజనీలజాంబవ
ద్గవయగవాక్షధూమ్రనలతారసుషేణసువేగవేగద
ర్శివినుతగంధమాదనదరీముఖమైందసుబాహుకేసరి
ద్వివిదగజప్రజంఘముఖవీరకపీంద్రులఁ బిల్వ నంపుమా. 9

మ. అనలాదిత్యసుతు నవ్విభీషణుని లంకాధ్యక్షు రప్పింపు చ
య్యనఁ బిల్పింపుము కేకయాధిపవిదేహక్ష్మాధినాథప్రవ
ర్ధనముఖ్యప్రియబంధులఁ హితసుహృత్సందోహముఁ గూడి ర
మ్మనుచుఁ లేఖలు పంపుమీ యఖిలదేశాధీశరించ్ఛోళికిన్. 10

శా. నానాదేశనివాసు లైనద్విజులఁ నానానదీతీరవ
న్యాశ్రమాశ్రయు లౌమహర్షులను మింటఁ మించుసప్తఋషులఁ
నానాదేవధరస్థలాంతరములఁ న ల్వొందుదేవర్షులఁ
నానాదిక్కుల నున్న బ్రహ్మఋషులఁ. రప్పింపుమా గ్రక్కునన్. 11

తే. బ్రహ్మనిష్ఠాగరిష్ఠు లై బ్రహ్మఁ బోలు, బ్రహ్మవర్చస మింపొంద బ్రహ్మపగత
బ్రహ్మలోకంబున వసించు బ్రహ్మమునులుఁ ననఘు ప్రార్థించి పిలిపింపు యాగమునకు.

క. కవిగాయకపరిహాసక, వివిధస్తుతిపాఠకులను వీణావాద్య
ప్రవణుల నర్తకవాంశిక, నివహము రప్పింపు యజ్ఞనిలయంబునకున్. 13

సీ. నైమిశారణ్యపుణ్యక్షేత్రమున మించుగోమతీనదితీరభూమియందుఁ
జాల్పు వెడల్పును శాస్త్రరీతి నెఱుంగుచతురశిల్పాచార్యజనులచేత
మఖమండపంబు నిర్మాణంబు సేయింపు మమ్మఖశాలకు నన్ని యెడల
బ్రాహ్మణక్షత్రియోరవ్యకూద్రప్రముఖులు నిల్వఁ దగుఅచ్చకొట్టములను

తే. బొక్కసపుటిండ్లు నుగ్రాణముల నెలవులుఁ, బాకశాలలు మఠము లనేకభోజ
నార్హశాలలు పటశాల లాపణములు, గరిరథతురంగశాలలుఁ గట్టఁ బనుపు. 14

ఆ. చలువచప్పరములుఁ జలివిందరులు నెడ,నెడలఁ గలుగఁ జేయ మెప్పటికిని
విపణివీథులందు వివిధవస్తువు లమ్మి,కొనుఁ డటంచు వైశ్యజనుల కనుము. 15

సీ. సెనగలు గోధుములో మినుములుఁ దిలలుముద్దములుమున్నుగఁగలకాయధాన్య

ములు పర్వతాకారములు గాఁగఁ బోయింపు తండులరాసులఁ దఱుచుగూర్పు
దధిఘృతతైలముల్ మధుగుడశర్కరల్ కదళీఫలాదులు కందమూల
ములతెగల్ దెప్పింపు పలుగాయగూరలు చాల నిప్పటినుండి సంగ్రహింపు

తే. మనఘు మఖసాధనము లైనయఖిలవస్తు, సమితిమునుగల్గఘటియింపుశతసహస్ర
సంఖ్యల రహించుగోవుల సర్వరత్న, భారకోటులజతగూర్చి పనుపు మటకు. 16

క. వివిధోక్తుల నేఁ దెలిపిన, యవియును నేఁ దెలుప మఱిచినవియును జతగూ
ర్పవలయు నని లక్ష్మణునితో, రవికులపతి దెలిపి మఱి భరతుతో ననియెన్. 17

ఉ. పౌరుల నిష్టబాంధవులఁ బ్రాజ్ఞుల నంతిపురంబుకాంతలఁ
దారకులఁ భటాదికులఁ దల్లుల నాశ్రితులఁ ధరాసుతా
కారసువర్ణపుత్రికను గ్రక్కున నధ్వరశాలఁ జేర్చు మీ
చేరినవస్తువాహనవిశేషము లేమఱకుండు మచ్చటన్. 18

క. యాగమునకు శత్రుఘ్నుని, వేగంబునఁ బిల్వఁ బనుపు విసువక మఖశా
లాగతు లగుయతులకు న,భ్యాగతులకుఁ బూజ సేయు మన్వహ మచటన్. 19

క. అని నిర్దేశించినఁ దన, యనుమతి నేకాగ్ర చిత్తు లై విసువక య
ప్పనులెల్ల సంఘటించిన, యనుజన్ముల మెచ్చి రాముఁ డనురాగమునన్. 20

క. సంపూర్ణాంగము లక్షణ, సంపన్న ముదీర్ణకృష్ణసారం బగుచున్
బెంపొందుహయము వెంబడి, బంపెన్ లక్ష్మణు ననేకబలసహితముగన్. 21

చ. అతఁడు ననేకసైనికసమన్వితుఁ డై బహుబుత్విగావళి
యుతుఁ డయి శత్రుభీకరబలోద్ధతుఁ డై చతురంతధారుణిన్
గ్రతుతురగంబుఁ ద్రిప్పె భుజగర్వము దక్కఁ సమస్తధారుణీ
పతులును భీతు లై తన కుపాయనముల్ దగ నిచ్చి కొల్వఁగన్. 22

ఉ. రాజకులాభిరాముఁ డగురామునితమ్ముఁడు లక్ష్మణుండె యి
త్తేజికి రక్షకుండు ధరధీరులు గల్గినఁ బట్టుఁ డంచు న
వ్వాజిలలాటపట్టమున వ్రాసినవ్రాల్ గని దానిఁ జేర రే
రాజులు భీతు లై తమపురంబులచెంతల సంచరింపఁగన్. 23

సీ. దక్షిణక్షితిధరోదగ్దిగ్గోపురద్వారమరకతాంశుకఘాసనికర మొలసి
పశ్చిమక్ష్మానాథపట్టణప్రాకారనిర్మలస్ఫటికాభ నీడఁ జూచి
యుత్తరోర్వీశబాహ్యోద్యానభూరుహచ్ఛాయాంతరముల విశ్రాంతిఁ జెంది
ప్రాగ్దరాధీశ్వరప్రత్యగ్రకేళికానీరజాకరముల నీరు ద్రావి

తే. మఱియుఁ దక్కినధారుణీమండలముల, సైన్యవృత్తి నటింపుచు జానకీమ
నోహరాధ్వరముఖముక్తవాహ మలరె, శక్రజిద్వైరిరక్షఁ నేజడుపు లేక. 24

ఉ. అంతకు మున్నె రామవసుధాధిపుఁ డాశ్రితబంధుమంత్రిసా
మంతనృపాప్తమిత్రభటమండలి గొల్వఁగ గోమతీనదీ

ప్రాంతముఁ జేరి యందు భరతాదుల నధ్వరసాధనక్రియా
వంతులఁ గూర్మిఁ జూచి తగువైఖరి నందఱి నాదరింపుచున్. 25

శా. నానాభూములనుండి వచ్చిననరేంద్రశ్రేణులఁ బంధులఁ
భానుప్రోద్భవునిఁ విభీషణునిఁ దత్పార్శ్వస్థులఁ బ్రాంచిత
స్థానాభ్యంతరసీమలందు విడియింపఁ బంచె శత్రుఘ్ను నిఁ
శ్రీ నిండార నృపాలుఁ డట్లు విడియించెఁ వారి నమ్మేటియున్. 26

వ. మఱియును. 27

సీ. బ్రాహ్మణక్షత్రియప్రముఖులఁ బూజించుపట్ల నేమఱకుండు భరత యనుచు
గెలకులనుండి కావలయు యాగార్హవస్తువు లంది యిమ్ము శత్రుఘ్న యనుచు
నడుగువారలకు లే దనక యిష్టపదార్థరాసు లిమ్మా కపిరాజ యనుచుఁ
గ్రతువిఘ్నకరులశిక్ష యొనర్చి క్రతువు రక్షణ యొనర్పుము విభీషణ యటంచుఁ
తే. గొదవ వడినవి వేవేగఁ గొంచునచ్చి, నియతి నెఱవేర్చుభారంబు నీది సుమ్ము
వాయునందన యనుచు భూవరుఁడు వారి,వారి నియమించెనుచితప్రవర్తనముల

ఉ. మించినవేడ్క నట్లు నియమించి నృపాలుఁడు కాంచనేష్టికో
దంచితభూస్థలంబు ఖదిరాదికయూపయుతంబు రుక్మప
క్షాంచలపక్షిరాజచయనాఢ్యము నౌమఖవాటముక్ బ్రవే
శించెఁ బుల స్త్య కశ్యపవసిష్ఠభృగుప్రముఖార్యసమ్మతిన్. 29

తే. ఇవ్విధమునఁ బ్రవేశించి యెల్లజగము, లెల్ల రక్షింప దీక్ష వహించినట్టి
యాగదీక్షావిచక్షణుఁ డపుడు యజ్ఞ, దీక్ష వహియించె సకలదిదృక్షు లలర. 30

సీ. స్థండిలస్థితయూపసమ్యక్పశుప్రోక్షణాక్షీణతంత్రయుగ్యాజకంబు
హోతృహస్తధవిత్రజాతవాతప్రజ్వలితకీలికీలికావృతనభంబుఁ
బరమాన్నపృషదాజ్యచరువపామిక్షాదిహోమజస్వాహారనోల్లసితముఁ
దత్తత్క్రియాహృష్టతరసభాస్తారలోకముహుర్ముహుశ్శిరఃకంపనంబుఁ
తే. జంచదుద్గాతృసామగానాంచితంబు, విశ్రుతాధ్వర్యుఋగ్యజుర్వేదమంత్ర
నికర మకలుషహవిరర్థనిర్జర ప్ర,సారితకరాబ్జ మగుచు నాజన్న మమరె. 31

చ. భరతునిచే ధరామరులుఁ బార్థివముఖ్యులు నన్న పానవి
స్ఫురణలఁ దృప్తులై ముదముఁ బొందిరి బ్రహ్మఋషుల్ విభీషణా
చరితసపర్యలఁ గడుఁబ్రసన్నతఁ జెందిరి యాచకుల్ విభా
కరసుతుఁ డిచ్చునర్థములఁ గాంక్షలు దీఱి సుఖించి రయ్యెడన్. 32

చ. ఎడపక యేఁడుఁగాల మిటు లేఁగఁగ లక్ష్మణుఁ డంతలోనఁ ద
త్తడిఁ గొనితెచ్చినఁ నృపతి తద్ధయు వేడుక యాగకృత్యముల్
నడుపుచునుండె విప్రులు దినంబును భోజనదక్షిణాదులఁ
గడు ముదమంది రందఱును గాంక్షితముల్ గని రమ్మఖంబునన్. 33

చ. వలసినవారికిఁ వలయువస్తువు లన్నియు నిత్తురే కదా
నలినహితాత్మ జాదికపినాయకు లొల్లక యున్న వారికిఁ
బలిమిని బిల్చి భోజ్యములు భక్ష్యములుఁ ధనరత్నభూషణా
వళులును గంధమాల్యము లవారిగ నిత్తురు సాయ్వకాలమున్. 34

చ. వలసినభోజనాభరణవస్త్రధనాదులఁ జెంది తృప్తు లై
పలుమఱుఁ జాలు చాలు నని పల్కెడువారలె కాని మాకుఁ గా
వలయు నొసంగు మం చనెడువారల మందున కైనఁ గాన మా
స్థలమున జానకీవిభునిజన్నమువైభవ మెంచ శక్యమే. 35

తే. అర్థులెల్లఁ గృతార్థులై రందువలన, వ్యర్థులైరన్నఁ జాతలు వసుధలోన
లేమికెచ్చోట వసియింప గీము లేక, తజ్జనులనామములయండె తావ్రణొనియె.36

చ. మలినులు లేరు లేరు కృశమానశరీరులు లేరు పేద ల
న్నెలవున నున్నయందఱు మణీమయభూషణభూషితుల్ సము
జ్జ్వలకనకాంబరుల్ మలయజస్రగవారితగంధగంధిలా
ఖిలదిశు లంచితార్థజితకిన్నరనాయకు లెంచిచూడఁగన్. 37

ఉ. ఆమఖవైభవంబునకు నద్భుత మంది మహర్షు లెంచి రా
రా మును బ్రహ్మ చేసినమహాధ్వరముఁ మఘవంతుయజ్ఞముఁ
సోమునియాగముఁ దపనసూనుహవం బుదధీశుహోమ మీ
రా మునియశ్వమేధమఖరాజముతోఁ బ్రతిసేయవచ్చునే. 38

సీ. ఖర్వమహాఖర్వకైలాసములు కుప్ప వేసినచో నింతవెండి యగునె
శతకోటికాంచనాచలములబంగారు గూడఁబెట్టిన నింతపైఁడి యగునె
యర్బుదాయుతరౌహిణాద్రిమణుల్ ప్రోగొనర్చిన నిన్నిరత్నంబు లగునె
యమితకల్పవృక్షసమూహము లొక్కదిక్కున నిలిచి యిచ్చిన నిన్నివలువ లగునె
తే. నూఱులక్షలు కామధేనువులుగూడి, యన్నియును బోటికొసఁగిన నిన్నిసముచి
తాంచితపదార్థనిచయంబు లవునె సవన, మిట్టు లొనరించిరే తొల్లియెవ్వ రైన.39
తే. అవనిజామాతృతాప్రేమ నగ్రకులుని, కాత్మగతబీజనిచయంబు లన్నియును మ
ఖార్థమర్పింపఁదొడఁగెనో యనఁగ నక్షయంబులై నవి వివిధధాన్యంబు లిచట.

క. ధనసామగ్రియు నానా,జనసామగ్రియును రామజనవిభునకుఁ గ
ల్గినకతన నీమహోత్సవ, మెనరించెఁ గాక లేక యెరులకు వశమే. 41

మ. అని సభ్యుల్ గొనియాడఁగా రఘుకులాధ్యక్షుండు సంవత్సరం
బును బూర్ణంబుగ సాంగదక్షిణలచేఁ బొల్పొంద యాగంబు సే
యునెడఁ తన్మఖవైభవంబు గనఁగా నూహించి వాల్మీకి శి
ష్యనికాయంబుఁ బ్రశిష్యసంఘము భజింపఁ వచ్చె నచ్చోటికిన్. 42

క. వచ్చినయమ్మునిచంద్రుని, హెచ్చినరహి నెదురుకొని నరేశ్వరుఁ డర్ఘ్యం

బిచ్చి సపర్యల నాతని, యిచ్చ యలరఁ గుశల మడిగి యిట్లని పలికెన్. 43

చ. వరమునిచంద్ర మీ రిటకు వచ్చుట నామఖముఁ ఫలించె మీ
చరణయుగంబు సోఁకి క్రతుశాల పవిత్రతఁ జెందె మామకా
ధ్వరవిధి పూర్ణ మాదనుక వచ్చినయమ్మునులట్ల మీరు నిం
దిరవుగ నిల్వఁ డంచు విడియించెఁ దదర్హగృహాంతరంబునన్. 44

కుశలవులు వాల్మీకియాజ్ఞచే రామునికడకేతెంచి రామాయణమును గానము సేయుట

చ. ప్రశమనశీలుఁ డమ్మునియు భక్తిమెయిఁ దను వేఁడుకొన్నయ
ద్దశరథరాముమాట జవదాఁటక తత్క్రతుదర్శనక్రియా
వశుఁ డయి యందు నిల్చి పటువైణికతాథ్యుల నాత్మశిష్యులఁ
గుశలవులఁ మనోజనలకూబరతుల్యులఁ జూచి యిట్లనున్. 45

చ. ప్రవణత మీఱి మీరు కవ పాయక రామకథాప్రపంచ మీ
యవనిపుకొల్వుకూటమున నధ్వరశాలల మాను లున్న చో
ట్ల విపణివీథులఁ వనములఁ బహిఃరాజసభాంతరంబులఁ
గవిజనసన్నిధిఁ జదువఁ గా వలయుఁ జను లందఱుఁ వినన్. 46

చ. స్వరములుఁ దాళముల్ లయలు సారపుమీఁటుకొలంబు లేర్పడఁ
జిరముగ మీకు నారదుఁడు సేసినశిక్ష ఫలింప నింక మీ
రిరువురు వీణె లూని దిన మిర్వదిసర్గలలెక్క రాఘవే
శ్వరసభఁ బాడుఁ డవ్విభునిచారుచరిత్రము సభ్యు లౌ ననన్. 47

మ. ఫలమూలాశను లై ధనేచ్ఛ వహియింపఁ బోక రామాయణం
బెలమిఁ రేపటినుండియుఁ దొరఁగొనుం డెవ్వారు మీ రంచుఁ గే
వలమైత్రిఁ రఘుభర్త మి మ్మడిగినఁ వాల్మీకిమౌనీంద్రుశి
ష్యుల మంచుఁ వచియింపుఁ డవ్విభుఁ డలంపుం డాత్మలోఁ దండ్రిగన్. 48

ఆ. ఏల యంటిరేని నిలఁతేనిఁ బ్రజ కెల్లఁ, దండ్రిగాఁ దలంపఁ దగవు గానఁ
దెలిపినాఁడ నటులఁ దలఁపుఁ డవ్విభు నంచు, నానతిచ్చె నమ్మహర్షి విభుఁడు. 49

ఉ. ఆయతి యానతిచ్చినక్రియఁ జగతీసతిముద్దుమన్నలా
రేయిఁ గ్రమించి వేఁగుటయె రేపటికృత్యము లెల్లఁ దీర్చి వీ
ణాయుతపాణు లై మునిగణంబులసన్నిధి రాజులొద్ద దే
వాయతనంబులఁ విపణులందును గావ్యము పాడుచుఁ రహిన్. 50

చ. సమయముఁ జూచి యొక్కదివసంబునఁ రాముని యజ్ఞశాల క
క్కొమరులు పోయి యందుఁ గవఁ గూడి విపంచిఁ లూని తాన మా
నములును రాగముల్ వినవినఁ జెలు వై చెవు లాన నందఱుఁ
బ్రముదపయోధిలో మునుఁగఁ బాడిరి రామచరిత్ర మింపుగన్. 51

తే. శ్రుతులు బెరయుట స్వరములచొప్పు విడక

చాలశుద్ధతఁ గనుట దోషములఁ బాసి
ఘనవిధముగాన షడ్జంబుఁ గలసి మెలసి
యక్కవలవారిగానంబు సొక్కొనర్చె. 52

చ. మదిఁ గన వారిగానమహిమం బది యెట్టిదో వార్థు లెల్ల నొ
క్కఁడెసనె నిల్చిన ట్టులివుఁ గాంచినయట్టిసభాస్థలంబునఁ
బెదవిఁ గదల్చి పల్కఁ డొక పెద్దయుఁ దద్దయు సద్దు మాన్పుచుఁ
గదలక చిత్రరూపములకైవడి నుండిరి పాటసొక్కునన్. 53

చ. కొలువున నున్న రాజవరకోటులదివ్యమణీవిభూషణా
వళులుఁ గరంగి నీరయి ప్రవాహగతిఁ బ్రవహించె నన్నచో
సలలితజానకీతనయసారసుధారసచారుగానభం
గులకుఁ గరంగు నెంత యతికోమలసభ్యజనాంతరంగముల్. 54

మ. పదసందర్భము లర్థకల్పనలు శబ్దస్ఫూర్తు లుత్ప్రేక్ష లిం
పు దలిర్పఁ మని యాచరించినజగత్పూజ్యాదికావ్యంబులో
మొదటఁ జెప్పినకొన్నిశ్లోకములు సమ్మోదంబుతో నాలకిం
చి నరేంద్రాన్వయభర్త యక్కొమరులం జేసన్న వారింపుచున్. 55

మ. సమయార్హం బగు హోమకృత్యములు నిష్ఠఁ దీర్చి రమ్యప్రదే
శమునఁ గొల్వాయి కూరుచుండె మును లాచార్యుల్ మహాశ్రోత్ర లా
గమతంత్రజ్ఞులు శాస్త్రవేత్తలు కవుల్ గాణల్ పురాణజ్ఞు లా
ప్తమణుల్ మంత్రులుఁ దమ్ము లాశ్రితులు భూపాలు ర్హాతుల్ గొల్వఁగన్. 56

శ. కొలువుండి యక్కొమారులఁ, బిలిపించి సమీపభూమిఁ బ్రీతి వసింపఁ
నెలవిచ్చినఁ బ్రతిబింబయు,గళముఁవలె నున్న వారిఁ గనుఁగొని సభ్యుల్. 57

ఉ. ఈముఖకాంతు లీనగవు లీకనుదామర లీయెలుంగు లీ
చామనచాయ లీయెగుభుజంబులపొంకము లీయురంబు లీ
కోమలమూర్తు లీవచనగుంభనలుఁ గనుఁగొన్న గట్టిగా
రామునిలీల మించి రభిరామశరీరులు వీర లెవ్వరో. 58

ఉ. హారకిరీటకుండలభుజాంగదవస్త్రసుగంధమాల్యముల్
వీరు ధరింప కీజటిలవేషము లేటికిఁ దాల్చిరో శుభా
కారవిలాససంపదలఁ గంతుజయంతుల ధిక్కరించినా
రేఋషిపుత్త్రులో ఋషుల కెక్కడి వీమహనీయరూపముల్. 59

చ. అని తమలోనఁ దాము బ్రజ లాడెడిసుద్దులసద్దు లొక్క పె
ట్ట నెగసె నంత లక్ష్మణుఁ డడంచెఁ గరాంబుజసంజ్ఞ నప్పు డ
జ్జనకకుమారికాత్మజులు సారెలు చక్కఁగఁ బెట్టి మేళవిం
చినకవవీణియల్ మొరయఁ జేయుచుఁ బాడిరి రంగురక్తులన్. 60

క. నారదనిగదితసంక్షే,పారూఢప్రథమసర్గ యాదిగ నాఁ డిం
పారఁగ నిరువదిసర్గలు, వారలు వినిపించి రచటివారలు మెచ్చున్. 61

చ. స్వరము లయారె మేలు శ్రుతి చాగురె మూర్ఛన కంపితంబు బా
పురె బళిరయ్య డాల్ నెఱసేఁ బో నెఱమీటు కులంబుతాయి య
ద్దిర స్ఫురితంబు లమ్మ యని తేనియ లొల్కెడివారిపాట లా
దరణము మీఱఁగా విని ముదం బొదవఁ బతి మెచ్చె నెమ్మదిన్. 62

క. ఈలీల మెచ్చి పతి పది, వేలవరా లిమ్ము భరత వీరికి మఱియున్
లోలత నడిగిన వన్నియు, వాలాయ మొసంగు మనిన వారలు నగుచున్. 63

చ. కరములు మోడ్చి యోనృపశిఖామణి కానలఁ దాపసస్థితిన్
బరఁగుచుఁ గందమూలములు భక్షణ నేయుచు నుండుమాకు దే
వర యిపు డానతిచ్చినసువర్ణము లేమిటి కేల నన్యవ
స్తురతి యటన్న లేనగవుతోఁ బతి వారలఁ జూచి క్రమ్మఱిన్. 64

చ. అనియె గుణాఢ్యులార నిజ మా నది యీకృతి యెవ్వ రాచరిం
చినయది యే ప్రమాణమునఁ జెల్వగు నెవ్వని దీచరిత్ర మిం
దుల కభిధాన మే మెలమితో నిది యెవ్వరివంక నేర్చినా
రనిన వినీతు లై కుశలవాహ్వయు లిట్లని రమ్మహత్తుతోన్. 65

సీ. ఇనవంశశేఖర యీకావ్యమణి వినిర్మించినసుకవి వాల్మీకిమౌని
రామాయణం బనునామంబు దీనికిఁ గావించె నది భవత్కథయ సుమ్ము
విను మిరువదినాల్గువేలగ్రంథం బిది యేనూఱుసర్గల నింపుఁ గులుకుఁ
బట్టాభిషేచనపర్యంతకథ లాఱు కాండంబుల రచించెఁ గడపటికథ

తే. నవల నుత్తరకాండంబునం దమర్చె, నమ్మహామౌని యతనిదయానిరూఢి
నేము నేర్చితి మిది విన నిచ్చగల్గె, నేని వినఁ దగు దినమును నివ్విధమున. 66

వ. అని మఱియు నిట్లనిరి. 67

క. ఇమ్మఖనిష్ఠలు దీర్చిన, పిమ్మట నొకకొంతసేపు ప్రియమున నిక్కా
ర్యమ్ము వినవలయు మాగి,తమ్ములు సాఫల్య మొంద ధరణీశ యనన్. 68

ఆ. సమ్మతించి రామజనపతి బహుమతి, వెలయ వారిఁ బనిచి ద్విజపురోహి
తార్యబంధుసహితుఁ డై యాగమండపా,భ్యంతరమున నుండె నవ్వావిధుల. 69

చ. దినదిన మిట్లు వచ్చి జగతీసతిమన్నలు పువ్వుఁదేనె వం
చినగతిఁ గప్రపుఁరజము చిందినకైవడి జాజిపొట్లముల్
మునుకొని విప్పినట్టు లతిమోహనగానకళానిరూఢి న
య్యినకులుమ్రోల వచ్చరిత మిం పెసఁగఁ వినిపించుచున్నెడన్. 70

చ. జనవరుఁ డంత నొక్కదివసంబున వారితనూవిలాసముల్
గనుఁగొని జానకీరమణికైవడి నున్నవి వీరిరూపు ల

వ్యానజదళాక్షికిఁ మును కవల్ జనియించి రటంచు వింటి న
త్తనయులె యీశుభాకృతులు తక్కిన నీచెలువంబు లుండునే. 71

చ. జడలు ధరించి కృష్ణమృగచర్మములుఁ బలునారచీరలుఁ
గొడుకులుఁ దానుఁ గట్టుకొని కూరలఁ గాయల మ్రుత్తు మాన్పుచుఁ
గుడికొనునంత రేవగలుఁ గుందుచు నెంత నలంగియున్న దో
యడవులలోన సీత యకటా యిఁక జూడక యెట్టు తాళుదున్. 72

ఉ. శ్వాసుతఁ బాసి నేను బహుకాలము తాళితి ధైర్యశాలి నై
యాసతిఁ బిల్వ నంపి ప్రజలందఱు నమ్మికఁ జెంద నీసభఁ
బాస యొనర్పఁ బంచి యికఁ బావని యీ యెఱిఁగింపకుండినఁ
నాసుతు లంచు వీరిఁ బ్రజ నమ్మునె యంచుఁ దలంచి చెచ్చెఱన్. 73

తే. చెంత నిలుచున్నశత్రుఘ్నుఁ జేరఁ బిలిచి,పలికె నిటు లని యోవత్స పవనసుతవి
భీషణసుషేణులను వెంటఁబెట్టుకొని య,కల్మషుం డైనవాల్మీకిఁ గానఁబోయి. 74

రఘుపుంగవుండు వాల్మీక్యాశ్రమంబున నున్నసీతం బిలిపించుట

చ. జనకజ ధర్మచారిణియు సాధ్వియు నౌట యెఱింగి యుండియుఁ
జనులొనరించునిందఁ బడ జాలక వీడిన మాత్రమంతె యి
జ్జనులకుఁ బ్రత్యయం బొదవ సభ్యులలో శపథంబుఁ బల్కఁగ
వ్యానజదళాక్షిఁ దోడుకొని వచ్చుట మే లను మమ్మునీంద్రుతోన్. 75

క. ఈమాట కమ్మహామును, యేమని ప్రతిభాష లానతిచ్చునొ సీతా
భామిని హృదయస్థితిఁ గని యే మనునో యదియుఁ దెలిసి యేఁ తెం డనినన్. 76

ఉ. స్వామి మహాప్రసాద మని వారలు నల్వురు నమ్మహామును
గ్రామణి యున్న చోటి కధికత్వర నేఁగి నమస్కరించి శ్రీ
రామనృపాలుమాటల తెఱుం గెఱిఁగింప నతండు వల్కఁ దా
నేమి దలంచె నట్ల ఘటియించు ధరాసుత శంక యేటికిన్. 77

క. పతిదేవతాశిరోమణి, క్షితిసుత శపథంబు సేయు సిద్ధము రేపా
క్షితిపతికిఁ దెల్పు డిది యని, యతఁ డనిచిన వారు వచ్చి యధిపతితోడన్. 78

ఉ. అమ్మునిమాట లెల్ల వినయమ్మునఁ దెల్పిన రాముఁ డెంతయున్
సమ్మద మంది యందుఁ గలసభ్యుల నందఱిఁ జూచి యెల్లలో
కమ్ములు మెచ్చ రేపు జనకప్రభుకన్యక యీసభన యథా
ర్థమ్ముగఁ బూని పల్కు శపథంబు వినం దగు మీఱు లిందఱున్. 79

చ. శపథము సేయుచో నయిన జానకి సత్య మెఱుంగుఁడీ యనన్
దపసులు థారుణీపతులుఁ దక్కినజాతులవారు బాంధవుల్
కపులు నిశాచరుల్ హితులుఁ గౌతుకవిస్మయభీతిమగ్న లై
రఘుడు నృపాలుఁ డాజనుల నందఱి నిండ్లకుఁ బంచె నాఁటికిన్. 80

వ. ఇవ్విధంబున సభాసదుల నందఱి విడిదలకుఁ బనిచి ననిచినముదంబున నత్త పనవిభావరిష్ఠుం డవ్విభావరిష్ఠుం గ్రమించి మఱునాఁ డరుణోదయంబున గోమతి జలంబులఁ బ్రాతఃకరణీయంబు లొనర్చి యర్చిష్మదాదిదేవతార్చనంబు లాచరించి సమంచితప్రకారంబున బహిర్మండపంబు ప్రవేశించి భరతాదిసోదరులును సుగ్రీవాదివానరులును విభీషణాదిరాక్షసులును విదేహరాజ కేకయరాజ ప్రముఖ బాంధవులును బ్రవర్ధనాదిమిత్రులును సుమంత్రాదిమంత్రిజనంబులును మధు మద్విజయభద్రాదినర్మసఖులును బరివేష్టించి కొలువ నిండుకొలు వుండి పృథివీ సుతాకథితావితథశపథవచోవిధాశ్రవణకుతూహలంబునఁ బఱతెంచిన వసిష్ఠ వామదేవ దేవలపులహాపుల స్త్యా కశ్యపాగ స్త్యా విశ్వామిత్రరుచికాగ్నిమిత్ర మైత్రేయభృగుచ్యవనపరాశరాత్రేయకాత్యాయన గౌతమ శ్వేతశాతాతప సుతపోవరతంతుభరద్వాజవాలఖిల్యమౌద్గల్యమాండవ్యవిభాండకమార్కండేయ కౌండిన్య కణ్వప్రస్కణ్వప్రదేవశ్రవసబుశ్యశృంగ మతంగమంకణాంగిరసశాతా నందమందపాల జాబాలి గాలవ పైలపౌల స్త్యదుర్వాసగిరిపర్వతనారదదళాదపిప్ప లాదప్రముఖమహర్షులకుఁ బ్రత్యుత్థానాదు లొనరించి యుచితాసనంబుల నుండ నియమించి పాంచాలమాళవగౌళచోళమళయాళమగధమత్స్యమద్రద్రవిడ విదర్భశకసింధుగాంధారసౌవీరకేరళకాశ్మీరచేది ప్రముఖనిఖిలదేశాధినాథులసపరి వారంబుగాఁ దగుచోట్లం గూర్చుండ నియోగించి బ్రహ్మక్షత్రియవైశ్య శూద్రులుఁ దక్కినపౌరజానపదాదిప్రకృతిజనంబులు నానాదిగంతరాగతవిద్వ త్కవినటగాయకపరిహాసకముఖయాచకనివహంబులు నలుదిక్కులఁ గ్రిక్కిఱిసి నివసింప నిలింపవిభువైభవంబునఁ బొంపిరిపోవుచుఁ బ్రాచేతసాగమనంబు బ్రతీ క్షింపుచున్నయెడ నక్కడ వాల్మీకిమౌనీంద్రుండు దొలినాఁడు నిజాశ్రమంబున నున్నజనకనందననుఁ దాను విడిసిన గోమతీతటాశ్రమంబునకుఁ బిలిపించిన వాఁడు గావున నద్దేవి నవలోకించి తల్లీ భవదభ్యాగతుఁ డగురఘుపంశవల్లభుండు నీయుల్లంబు తెల్లంబుగాఁ దెలిసియుఁ బ్రల్లదంబులు పలికినయుల్లకజనంబులు విశ్వసింప విశ్వవర్ణితబహుర్షిశ్వరసభామధ్యంబున నీచేత శపథంబు లాడింపఁ దలంచి నిన్ను వెంటఁబెట్టుకొని రమ్మని నన్నుఁ బనిచినవాఁ డతనివచనం బలంఘ నీయం బదిగాక నినువంటిపతివ్రతలకుఁ బతియనుమతిం బ్రవర్తించుట స్వభావ సిద్ధము గదా యని తెలిపిన నప్పుల్లపపాణి ప్రాణేశ్వరసందర్శనంబు నేఁటి కయిన నీనెపంబునఁ గలిగెఁ గదా యను మోదంబును దనపట్టంపుదేవిపై నిట్టి వట్టిసంశయంబులు పుట్టిన నప్పట్టభద్రుండు రచ్చం బెట్ట నెట్టు దలంచెనో యను ఖేదంబును మనంబునఁ బెనంగొనఁ గనుఁగొనలఁ బాటిల్లుకాటుక కన్నీరు తెప్పలతుద నప్పళింపుచు నప్పరమతపస్వీదిక్కుఁ జూడ్కులు నిగిడించి మహోత్సా యొట్టిపుట్టువునఁ బుట్టిన నెంతవానిచేఁబట్టిన నెట్టియిల్లు మెట్టిన నాఅడినోములు

నోచినననువంటిమచ్చెకంటికిఁ దత్ఫలం బనుభవింపక పోవచ్చునే రచ్చలోనికి
వచ్చి బాస యిచ్చి పొ మ్మని పుడమిఱేఁడు నొడివినమాట జవదాఁటఁ
గూడునే మంచిది తామసింప నేల విజయంబు చేయుం డని తెగువ దోఁపం
బలికి కమలసంభవుని వెనుకొనుకమలామహాదేవిచందంబున డెందంబునఁ
బాయనిశోకాంధకారంబు వెనుక వేసికొని నన నపరభాగంబునఁ గనుపట్టుకీలు
గంటితో భుజపత్త్రవల్కలో త్తరీయంబున నాచ్ఛాదించినఘన స్తనకనకకలశయుగ
ళంబుతోఁ బ్రపదంబులపై దిగజాఱఁ గట్టిన వలిపెంపునారచీరలతో బహు
కాలపరీతరఘువల్లభాయల్లకభరంబునఁ గృశియించినమోహనాంగకంబులతో
నిటలతటంబున నెఱసినచికురనికురంబుతోఁ గపోలముకురంబులపై దిగజాఱు
నయనఖంజనాంజనసమంజసాశ్రుజలధారాప్రవాహంబుతో నప్పటప్పటికి నిగి
డించునిట్టూర్పు సెగలఁ బొగిలినచిగురుమోవితోఁ జిన్నఁబోయినచిన్నారి ముద్దు
మొగంబుతో నాదర్శంతంబులఁ దాను బడినయలజడితలంపునఁ బుట్టు నివ్వెఱ
పాటునం జేడ్పడుచిత్తంబుతో మహాసభామధ్యంబున నెట్టుకొని నిలిచి నిర్లజ్జనై
యెట్లు మాటలాడుదు ననుభయంబునఁ బొడముస్వేదకంపంబులతో నిన్నియగ
చాట్లకు లోనయ్యెఁ దనవలెఁ బ్రాణంబుపై నాసఁ బూనినమానవతులు
గలరే యనుతలంపునఁ బాడుకొనుదీనభావంబుతో గడగడ వడంకు నెన్నడు
ముతో నెడనెడఁ దడఁబడునడుగుఁదామరలతోఁ దల్లీ నీకడుపునఁ బుట్టి
యిట్టిఱిట్టున కొడిగట్టితింగదా యనునిట్టలఁపునగపునఁ బుడమిపై నెలకొల్పు
చూడ్కులతో దైవంబు నలువురిలోఁ దన్ను దలవంచికొనం జేసెఁగదా
యనువిన్నఁదనంబున వంచినశిరంబుతోఁ గరకమలంబులు ముకుళించుకొని
యవ్వాలుఁగంటివిన్న పంటవలంతియల్లుఁడు కొలు వున్నబహిర్మండపంబునకు
వాల్తీకివెంట నరుగుదెంచునప్పు డయ్యోప్పులకుప్పం దప్పక చూచి కన్నులఁ
జిప్పిలుశోకబాష్పధారలతో నయ్యయో తల్లీ రామభద్రసంతటి పట్టి
భద్రునిఁ జెట్టపట్టిననిన్నువంటిసౌభాగ్యవతికి నట్టడవులనెట్టుకొని నారచీరలుగట్టు
కొని యిట్టి యగచాట్లకు లోఁబడవలసెఁగా యనువారును నీయుత్తమురాలి
గుణవిశేషంబు లెఱింగియుఁ బతంగకులపుంగవుం డంతరంగంబునఁ గరుణ
దొఱంగి యడవులఁ ద్రోచి యెంతసాహసంబుచేసెఁ జూచితిరే యనువారును
నవనివిభుండు లోకాపవాదభయంబునఁ గళత్రాభిగమనంబు విడుచుట దొడ్డుగా
దతనిమాట జవదాఁటక యిప్పరమపావని తపోవనంబులు డాసి గాసి కోర్చి
ప్రాణంబులు భరించుట దొడ్డనువారును నసువు లుడిగి వసుమతీపతిఁ బ్రజాపరం
పరలచేత మాటలం బెట్టుట పాటి గాదని కాక లేకున్న నీలోకమాత కాకుత్స్థు
నెడఁబాసి ప్రాణంబు లాశించునే యనువారును నేకపత్నివ్రతుం డగురఘు
వాథునిధైర్యస్థైర్యంబును సీతాసతిపాతివ్రత్యసత్యంబులు నింతయొప్పునే యను

వారును నై బహువిధంబులఁ బలుకునానాజనంబులకోలాహలంబులు నలు
దిక్కులం బిక్కటిల్లి చతుస్సముద్రఘోషంబు లొక్కదిక్కునఁ గ్రిక్కిఱిసినట్లు
పెక్కుసంత లొక్కటి యైన తెఱంగున బహుళకోలాహలంబు లక్కొలువునఁ
గలిగి యుండె నప్పుడు సీతాశపథసంశ్రవణతత్పరత్వంబునఁ బితామహుండు
మహేంద్రయమనవరుణ కుబేరాదిలోకపాలక వసురుద్రాదిత్య మరుత్తుషితామర
గరుడగంధర్వసిద్ధసాధ్య యక్షకిన్నరకింపురుష నభశ్చరభాస్వర మహారాజిక
ప్రముఖనిఖిలబర్హిర్ముఖసమన్వితుండై వచ్చిదివ్యమణీరమణీయవిమానకోటులతో
జదలెల్ల నలంకరింప నయ్యెడ బృందారకబృందమందారమాలికాగంధసంబంధమం
థరగంధవహుం డప్పరిషత్తుపై నొలసె నీలాగున భూలోకంబునఁ గలిగినసకల
జనసమూహంబులు దిగువనుండి కనుంగొన దేవలోకంబునం గలిగిన సకల
దేవతాగణంబులు దివినుండి కనుంగొన సీతాంగనాసహితంబుగా నమ్మహాసభా
మండపంబు దఱియఁజొచ్చి రఘువీరునిపురోభాగంబున నిలిచి వాల్మీకిమహర్షి
శేఖరుం డచ్చటిప్రజలకలకలంబులు చేసన్న నివారించి యాసన్నుఁడై దివి నున్న
దేవతలును సభ నున్న సమస్తజనంబులును నాకర్ణింపఁ బ్రావృడంభోదగంభీర
ఘోషంబున ని ట్లనియె. 81

భూపుత్రి నిష్కల్మష యని వాల్మీకి సభాసదులు విన రామునితోఁ జెప్పుట

మ. దిననాథాన్వయ యాధరాతనయపాతివ్రత్యముఁ సత్యముఁ
గనియుఁ నీవు జనాపవాదగతశంకఁ నిండుచూలాలిఁ గా
ననసీమఁ దిగఁ ద్రోయఁ బంచుటయు ధైన్యం బొంది యస్మద్వనం
బునకుఁ వచ్చి కుశుఁ లవుం గనియె నీపుణ్యుల్ భవత్పుత్రకుల్. 82

చ. విలసితధర్మచారిణి వివేకవతీమణి సీత సుస్వభా
వులు యమలార్భకుల్ కుశలవుల్ గ్రహియింపుము వీరి మువ్వురఁ
బల దనుమాన మొంద నిటువంటిమహాసభఁ జేరి కల్ల లేఁ
బలుకుదునయ్య బొంకినఁ దపంబు ఫలించునటయ్య మానికిన్. 83

చ. బుధసుతుఁ డౌ ప్రచేతసునిపుత్త్రుఁడనై శ్రుతులెల్ల నేర్చి నే
నధికతపోవిభూతిఁ జెలువంది యసత్యము లాడ నేర్తునే
యధిప మనోవచఃక్రియల నన్య మెఱుంగదు సీత శ్రీరవా
రిధిసుతకుఁ హిమాచలవరేణ్యజకుఁ బ్రతి సద్గుణోన్నతిన్. 84

ఉ. చారుపతివ్రతాత్వమున జానకి పెద్ద క్షమాసమున్నతిఁ
ధారుణి పెద్ద ధైర్యసముదగ్రత మేరువు పెద్ద తప్పు లే
దారసినాఁడ సీతహృదయంబు వియన్నరుదగ్నితోయముల్
సారసవైరిభాస్కరులు సర్వసుపర్వులు సాక్షిగా నృపా. 85

ఉ. భూసుతకోస మేఁ గనుక బొంకితినేనియుఁ బెద్దకాలముఁ

జేసినసాతపంబు రహిఁ జెందక నిష్ఫల మౌ జనంబు వి
శ్వాసము నొందఁ జేయుటకు స్వాంతము గల్గిన మీరు కోరిన
ట్టీసభవార లెల్ల విన నియ్యమయుఁ శపథంబు వల్కెఁడిన్. 86

మ. అని వాల్మీకిమహామునీంద్రుఁ డపు డయోధ్యాస్థాన మెల్లఁ గ
నితాంతస్థిరబుద్ధి నిట్లు వలుక గాకుత్స్థరాణ్మౌళి చ
య్యన బద్ధాంజలి యై వచించె ననఘాత్మా సీత లోకైకపా
వని యంచుఁ మును లంకలోనఁ దెలిసెఁ వహ్నిప్రవేశంబునన్. 87

చ. తెలిసియు లోకు లాడుసడి దీర్ఘఁగఁ గూడక యింత సేసితిఁ
గల దపరాధ మోర్వఁ డలుకఁ వల దిక్కఁవ లస్మదీయపు
త్త్రులగుదు రీపె సాధ్వి యగు రూఢిగ నింకొకసారి సీత యిం
దలిప్రజ లౌ ననంగ శపథం బొనరించినఁ జాల మేలగున్. 88

వ. అని మఱియు నిట్లనియె. 89

ఆ. అనఘ మీరు పలుకు నంతకంటెను సీత, యాడుశపథ మెంత గ్రొన్న నిచటి
ప్రజల కాపె పలుకుపలుకునఁ గాని ప్రత్యయము పుట్టదనుచు నధిపుఁ డనిన. 90

భూమిదేవి సీతాదేవినిఁ గైసేసి రసాతలంబునకుఁ గొనిపోవుట

ఉ. ఆరఘువీరమాటలకు నద్భుత మందిరి తత్సభాసదుల్
వారిజసంభవాదిసురవర్యులు మేలని మెచ్చి రచ్చటఁ
సారసుమావళుల్ గురిసెఁ జల్లనివాసన లుల్లసిల్లఁగా
సారెకు గంధసారగిరిసారసమీరము వీచెఁ బ్రీతిమై. 91

ఉ. అప్పుడు సీత రామునిపదాంబుజముల్ హృదయాంబుజంబునఁ
దప్పక నిల్పి ధీరత నుదగ్రుఖ యై తలవాంచి ధాత్రిపై
నొప్పునిజావలోకనము లుంచి కరాంబుజముల్ మొగిడ్చి తా
నెప్ప పెలుంగుతో సభికు లెల్లను విస్మయ మంద నిట్లనున్. 92

శా. రామస్వామిపదాంబుజంబు లెవ నారాధింతునేనిఁ సదా
రామాజ్ఞఁ జరియింతునేనిఁ దగుజాగ్రత్స్వప్నసుప్తస్థితులఁ
రామఁ దప్పనిదాన నౌటయు యథార్థం బేని నాతల్లి భూ
మీ యీయెడఁ ద్రోవఁ జూపి ననుఁ గొంపోవమ్మ నీలోనికిన్. 93

వ. అని శతానందపురందరాదిబృందారకసందోహంబునకు నానందంబును సనకస
నందనాదికర్మందిబృందారకులకుఁ బరమాద్భుతంబును నవవానరనిశాచరప్రముఖ
నిఖిలజనంబులకు శోకదైన్యంబులు నుప్పతిలఁ బలికినయచ్చిలుకలకొలికి
పలుకులతోడనె శతకోటిశతకోటిఘోషంబు ననుకరించి సంవర్తసమయసము
దితజలధరసంఘసంఘర్షణోజ్జాతనిర్ఘాతజాతస్ఫీతనినాదంబు ననుసరించి ప్రళ
య వేళాభయంకరఫణీశ్వరాభ్రంకష దంష్ట్రాంకురఘోరముఖసహస్రమోము

చ్యమానవిస్ఫురత్ఫ్రీలికాజాలకస్ఫులింగస్ఫటాభీల రవానుకూల విశాలఫూ
త్కారవిరావంబు నధిగమించి యనల్పకల్పాంతకాలకంఠేకాలదికూలము
ద్రుజ ఢక్కాఢమఢమత్కారంబునకు సహకారం బై బ్రహ్మాండకరండఖండ
నోద్దండతాఖండతరావరణ వరుణాలయోత్తుంగజంఘాలతరంగసంఘాత ఘుమ
ఘుమార్భటిక బ్రతిఘుటించి తత్సభామధ్యరత్నగర్భగర్భంబుననుండి యొక్క
దీప్తినిర్ఘోషం బావిర్భవించె నప్పు డంహస్సహసహారణ్యరక్షస్సంహారరంహస్సమా
రంభవిజృంభమాణ వరనృసింహసంభవావసరవిస్ఫుటత్సభాస్తంభగంభీరనిస్స్వ
నంబులకుఁ దోఁ బుట్టువు లగుపటుపటార్భటులు సంఘటిల్ల నిలిచినతటిల్లతవలె
నిలుచున్న పుడమిపట్టికి ఱ్ఱెదుటఁ బుడమి బిట్టవిసి పటిల్లునఁ బగిలిన యప్పట్టున
మహాభీలం బగునొక్కమహాబిలంబు గనుపట్టె నట్టి బిలంబులోనుండి కుండలి
మండలేశ్వరకులదంష్ట్రాపటలచటుల ప్రభలకైవడి భోగవతీసరిత్తరంగమాలి
కలవలెఁ దత్తటినీతటనికటస్థితహాటకేశ్వర కఠోరకంఠ కాలకూట కాంతులవలెఁ
దత్సహచరపారిషదచ్ఛటాజటారుణరుచులవలె బహిర్గతాంతరపయోధిబాడబ
జ్వాలికలవలెఁ గోమలశ్యామల దూర్వాదళాఖర్వరోచులవలె వజ్రమౌక్తిక
నీలప్రవాళ పద్మరాగమరకతప్రముఖనిఖిలమణిగణమసృణఘృణివిసరంబులు వెల్లి
విరిసి యచ్చటివారి కన్నులకు మిఱుమిట్లు గావించె నంత ననంత వాసుకి తక్షక
కర్కోటక జనమేజయప్రముఖ మహాభుజంగపుంగవులభంగతరాభోగభోగ
చిరత్నరత్నఖచిత కిరీటకుండలహార కేయూరకంకణాదివివిధభూషణభూషితు లై
కాంచనవేత్రధారు లగునపరిమిత నాగకుమారులతో గానిపించి యద్దేవికిం
బ్రణమిల్లి యనేకరీతులఁ బూజించి రయ్యిదంచితాకృతుల దివ్యనస్త్రమాల్యాను
లేపనోల్లాసిత వాసనావిశేషంబు లాగుబ్బుగా నమ్మంటపంబెల్ల ఘుమ్ముమనఁ
గ్రమ్ముకొనె నయ్యెడ వినుకెంపునునుకెంపుసొంపులతో నెగురుపడఁగలవిడి కెంపుల
పడగలఁజెలు వగుచిలువరాచఱొడుకులచేత నొక్కరత్నసింహాసనంబుఁ బట్టించు
కొని భూదేవి నాగకన్యకాక్రమకరాంభోజరాజద్ధవళచామరమరుచ్చలాచల
నీలాలకజాలకంబు లలికఫలకస్థలనిస్తులకస్తూరితిలకంబుతోఁ జెలికారంబు సలుపఁ
జలువవెన్నెలల సొలపుఁ దెలుపు మవ్వంపుఁ జిఱునవ్వుల తెలుపు రదన
కుందకోరకబృందంబులతోఁ బొం దొనర్ప రతిదర్పకమణిదర్పణప్రభల నెక్కొ
సక్కెంబు లాడుచొక్కపుఁ జెక్కులపైఁ దళుకొత్తు స్రుక్తముక్తాళికమ్మల
డాలువిద్దెంబుసూప విదార్యధరకుమారికాపతితగదార్యపదార్యభిక్ష్ణనానురోధకర్ణో
త్పలామోదసమ్మోద సంచర చ్చంచరీకచంచత్కార ఝంకారంబులు మీఱి మేరు
మందరశిఖరోపరిస్ఫురితతారకావారకంబుడంబున నొబ్బలుచుఁ గుచోపరిదేశం
బున హీరహారంబులు వెలుంగ మెఱుఁగుతీఁగలతో నొప్పుగులుకు కప్పుమొగులు
తెఱంగునఁ దుఱుంగలించు బంగరువిరులసరులసిరులతో గొప్ప కీలొక్కప్ప

మిటారించ మించులజిగిఁ దులకించు మంచి బురుసాచీరసరిగంచుల కించుకించుక మించు నించుకళుకుహూంగిలుకు మెట్టియలరవళి నవలంబించు పదకంజరంజత్కంజ రాగమణిపుంజపింజరితమంజీరసనజాతశింజాధ్వనులు నిజాగమనంబు సభ్యుల కెఱిఁగింపఁ గించిదవలగ్నలగ్న కాంచన కాంచికాసంకలితమణి సంకీర్ణకింకిణీరవం బులు పాణికంకణక్రేంకారంబులకు లంకెపాటు పాటింప సాటిలేని శృంగార విలాసచాతురితోఁ గూతునకు సాక్షాత్కరించి చేరవచ్చి మచ్చికఁ జూచి గ్రుచ్చి కౌఁగిలించి నేమం బడిగి కన్నీరు మున్నీరుగా వగచుచున్న యప్పుత్రి ననున యించుచుఁ దల్లి యేల చింతిల్లెద వెవ్వారికి దైవగతిఁ దప్పించ వచ్చునే యూఱ డిల్లు మని యనిమిషకన్యకాకరకీలిత కనకకలశవిలసితభోగవతీసలిలంబుల ముఖ ప్రక్షాళనంబుఁ గావించి కస్తూరిబొట్టు పెట్టి కొప్పు చక్కఁగ సవరించి మందార కుసుమమాలికలు దుఱిమి దివ్యాంబరాభరణాదుల నలంకరించి ఘనసారగంధ సారకాశ్మీర కస్తూరికాదిపరిమళంబుల నలంది సిద్ధభామినీ సమర్పితకర్పూరనీరాజ నాదుల విరాజమాన యగునమ్మానవతి నసమానమణిపీఠంబుపై నుంచుకొని నలుగడల ముంచుకొని గంధర్వచారణయక్షకిన్నరపన్నగబాలిక లడపంబు సురఁటి గిండి కాలాంజి మొదలయినవి ధరియించి యూడిగంబులు ఘటింప నచ్చరలు నటింప నింద్రాదిదేవతలు మందారకుసుమంబులు గురియింప శంఖమర్దళ పణవగోముఖఢక్కాహుడుక్కాది దివ్యవాద్యఘోషంబులు మించ భుజంగ పుంగవులు బంగరుబెత్తంబు లూని బరాబరు లొనరింప రసాతలంబునకుఁ గొం పోయె నమ్మహాప్రభావంబునకు నద్భుతంబు నొందుచు బ్రహ్మాదిదేవతలందఱు దమలోఁ దమరు జగతీనందన పాతివ్రత్యసత్యధర్మంబుల నభినందించు నెలుం గులు నంతరంగంబు గలంగి సీతాంగనఁ గూర్చి విలపించుసభాసదులయాక్రం దనధ్వనులు నేకీభవించి భూనభోంతరంబు లావరించె నమ్మహాకలకలంబున నేలం బడి పొరలి పొరలియేడ్చువారు నయ్యయో శ్రీరామభద్రుని యర్ధాంగలక్ష్మి నేఁటితో మాస్వామి నెడఁబాసిపోయితే యని బిట్టుగాఁ బ్రలాపించువారు నేమియు ననలేక శోకవ్యాకులితేంద్రియు లై మూర్ఛల మునుఁగువారును నీలోకాపవాదం బింత చేసెఁగదా యనువారును నిట్టిమహాత్మురాలి నట్లాడిన యీలోకుల కొకసత్యం బున్నదే యనువారును నక్కటా తల్లి లేనిబిడ్డలైతిరే యన్నలారా యని కుశలవులఁ జూచి చూచి వగచువారును నవనీకన్యక వచ్చి సిలిచినచోటుఁ గాంచి పలికినపలుకులు వర్ణించి పోయినపోకఁ దలంచి పలికినదే పలుకుచుఁ బలుమాఱుఁ బరితపించువారును నిదిగో గన్నులఁ గట్టినట్లున్న యది యజ్జగన్మాత నేరీతి మఱవవచ్చు ననువారును నందఱచే మాటలఁబడి విసివి వేసటి యీసరసిజాక్షి లోకనిందఁ బాపికొని కారణజన్మురాలు గావున మహనీయపదంబునకు జనియెఁ దత్ప్రభావం బెవ్వరికైనఁ దెలియ శక్యంబే యనువారును నింతయద్భుతం బెక్కడఁ గని విని యెఱుంగ మను

వారును నౌదలను వంచి యవిచ్ఛిన్నాశ్రుజలధారాపూరితనేత్రులై వెక్కసం
బుగా వెక్కి వెక్కి యేడ్చుభరతలక్ష్మణశత్రుఘ్ను సుగ్రీవాంగదహనుమత్సుషేణ
నలనీలజాంబవద్విభీషణవిదేహకేకయరాజప్రముఖులం జూచి వగపులుక్రొత్త
లై చిత్తంబు లుత్తలంబు లొంద నందందుఁ దల్లడించువారును నధోముఖుం
డై చేష్టలు దక్కి చేడ్పడి యున్న యన్నరేంద్రచంద్రునిఁ జూచి పురపురఁ
బొక్కువారును నంతస్తాపంబుల స్రుక్కువారును దాలిమి దక్కువారు నై
పెక్కుచందంబుల నందఱుఁ దురటిల్ల నయోధ్యానంబు శోకదైన్యనిదానం
బై యుండె నయ్యవసరంబున.

సీతాదేవి రసాతలంబున కరుగుటకు రాముఁడు చింతించుట

మ. జనకక్ష్మావరకన్య యిట్లరుగ విశ్వంబంతయుఁ జూన్య మై
తనకుఁ దోఁచిన దీనభావ మడరఁ ధైర్యంబు పోనాడి లో
చనపంకేజము లశ్రుధార మునుఁగఁ క్ష్మాభర్త హాజానికీ
యసుచుఁ మూర్ఛిలి క్రమ్మఱఁ దెలిసి శోకాక్రాంతుఁడై యిట్లనున్. 95

మ. జననిందఁ బడ లేక నిన్నుఁ గఠినస్వాంతంబుతోఁ గాననం
బునఁ ద్రోయించినతప్పు చాలక జగంబుల్ చూచి శోకింపఁ గ్రిం
చునిచందంబున రచ్చఁ బెట్టితి నటంచుఁ డాఁగి పోనేల సొం
పున నేఁ డింకొకసారి నీనగు మొగంబుఁ జూపవే జానకీ. 96

మ. అకటా నీవు పతివ్రతామణివి నాయం దెంతయుఁ గూర్మిఁ బా
యక వర్తింతు వటంచు నమ్మితిఁ గదే యర్ధాంబె నీ వున్నచో
టికి నన్నుఁ గొనిపోక నిర్దయత.నొంటిఁ డించి పోవఁ దలం
పక నానేరము లిందు వచ్చి నిలవే మాటాడవే కోమలీ. 97

మ. సదనంబుఁ బెడఁబాసి నీవు బహువర్షంబుల్ వనక్ష్మోణిఁ జెం
ది దురంతవ్యథ లొంద నిన్ను ననురక్తిఁ గూడి వర్తింపఁగా
నిది మేలైనయుపాయ మంచు శపథం బేఁ గోరితిఁ గాని నీ
హృదయం బించు కెఱింగినఁ దలఁతునే యీమాట ప్రాణేశ్వరీ. 98

చ. అడరెడుచిచ్చుఁ జొచ్చుతఱి నాదట నూరక చూచునాఁటిని
ల్కడయును గానఁ ద్రోచి చిరకాలము దాల్చినబెట్టిదంబు నా
యెడఁ గని వంతలఁ విసివి యీతని కెక్కడిమోహ మంచు ని
ప్పుడమి నడంగి మాయ మయి బోయితి వేమె పతివ్రతామణీ. 99

ఉ. కన్నుల సారెకుఁ దొరఁగుకజ్జలసమ్మిళితాశ్రుధారతో
విన్నఁదనంబుతో మిగుల వెచ్చనియూర్పుల వాడుమోవితోఁ
జిన్ని మొగంబు వంచి బలుసిగ్గునఁ గేల్గవ మోడ్చి యిందు ని
ల్చున్ననినుఁ దలంచుకొన నూహ గలంగెఁ గదే వధూమణీ. 100

చ. అనితరవామలూరుజవనాంతరవాసముఁ జెందినావు నీ

వెనసినప్రేమ నక్క గదిసె దెప్పటి కైనను గూడి యుందు వం
చును నొకయాసఁ బెట్టుకొని స్రుక్కక పెక్కుదినంబు లోర్చితిక్
ననుఁ దిగనాఁడి యిట్లు చనినఁ వెత నెట్టు భరింతుఁ బ్రాణముల్. 101

ఉ. ఎక్కడి కిప్పు డేఁగితివొ యెక్కడ దీనతఁ బాసి నిల్చినా
వెక్కడఁ బోయె నాఁటిమరు లెంతకృపారహితాత్ములాల వై
తెక్కడఁ జొత్తు నేది తెరు వెక్కరణిక్ గ్రమియింతుఁ గాల మిం
కెక్కడ నున్నదాన వని యే వెదకింపుదుఁ బంకజాననా. 102

సీ. దర్పించి పరమేశుధన్వంబు విఱుచుట నీనిమి త్తమె కదే నీలవేణి
యెలమితోఁ గపిరాజు చెలిమి పాటించుట నీకోసమే కదే నీరజాక్షి
విబుధేంద్రసుతుఁ బొంచి వ్రేసి నిర్జించుట నీకొఱకే కదే నిర్మలాంగి
క్రోధించి సాగరక్షోభంబు సేయుట నీపనికే కదే యోపురంధ్రి

తే. బ్రహ్మకులజునిఁ బొల స్త్యపతి గెలుచుట
నిన్నుఁ గైకొంటకే కదే వన్నెలాఁడి
యకట యివి యెల్ల నెంచక నొకటిరెండు
తప్పులకు నన్ను నెడఁబాయఁ దగునె నీకు. 103

సీ. పడఁతి నీకటిసీమ యడుగుఁ బట్టుటఁ జేసి నేల గ్రుంగినయట్లు నేఁడు దోఁచెఁ
జెలువ నీలేఁగౌను బిలము దూఱుటఁ జేసి నింగి గూలినభంగి నేఁడు దోఁచె
నతివ నీముఖచంద్రుఁ డస్తమించుటఁ జేసి నిఖలంబు తిమిరమై నేఁడు దోఁచె
సకియ నీకాంచనాంగక మడంగుటఁ జేసి నిబిడదారిద్ర్యంబు నేఁడు దోఁచె

తే. భామినీమణి నీపొందు లేమిఁ జేసి
యలఁతి మజ్జన మిఁక వ్యర్థ మనుచుఁ దోఁచె
జలజముఖి నీవు వెడఁబాసి చనుటఁ జేసి
యిదిగొ యన్నియుఁ గొదవ లై యిపుడు దోఁచె. 104

క. నీగౌరవంబు నీయను, రాగము నీమైత్రి నీసరసభావంబుల్
నీగరువతనము నీదయ, నీగుణముల్ మఱువవచ్చు నే యెన్నఁటికిన్ 105

ఉ. నామన సార యెంతకథినంబొ తలోదరి నీవు సత్యభా
మామహిమోన్నతిక్ మహి యెసంగినత్రోవ నహీంద్రకన్యకా
చామరచంచలచ్ఛికురజాలక వై చనఁ జూచి వ్రస్సిపో
దేమియుఁగాదు జాతివలెనే చెలువొందెదుఁ జూడు మియ్యెడన్. 106

ము. అని సీతాపతి నాత్మనుంచి తొలిమోహం బెంచి శోకించి య
య్యనవంశాగ్రణి భూమి వచ్చి విభవం బేపార నయ్యింతిఁ దో
డ్కొని పాతాళబలంబుఁ జొచ్చిన తెఱంగుక్ బుద్ధి నూహించి మిం
చిన క్రోధంబున సభ్యులక్ గని వహించెక్ వార్షికాబ్దధ్వనిన్. 107

రాముఁడు భూమిపై బాణము ప్రయోగింపఁ బూనుట

ఉ. కంటిరె సభ్యులార జనకప్రభుకన్యక వేఁడుకొన్నచో
బంటువలంతి వచ్చి ప్రియభావముతో వెత దీర్చి పోక తా
గంటున న న్నొకింతయును గైకొన కల్పునిఁ గాఁ దలంచి వా
ల్లంటి నలంకరించుకొని గ్రక్కునఁ దోకొని చన్నచందముల్. 108

ఉ. బాలిశులీల నేను వెతపాలయి దీనత గాసిలంగ నా
పాలిటిభాగ్యలక్ష్మి ననుఁ బాయనిజానకిఁ గొంచుఁ బోయె ని
న్నేలపడంతిదుండగ మనీతియుఁ జూచితిరే కదా యిఁకన్
దాళిమిఁ బూని యత్త యని దండన సేయక తాళ వచ్చునే. 109

చ. లవణపయోధిభేయ మగులంకకుఁ బోయి దశాస్యముఖ్యులన్
బవరములో జయించి ముసు భామను దెచ్చిననా కసాధ్య మే
తివిరి ధరిత్రి గొన్నసుదతిన్ మరలించుట చూడుఁ డిందఱున్
భువనము లెల్ల భీతిలఁగ భూరిశరాహతి భూమి వ్రచ్చెదన్. 110

చ. దురుసున నామదిన్ గినుక దోఁపక ముందర సీతఁ దెచ్చి యి
ద్ధరణి యొసంగినన్ బ్రతుకుఁ దక్కిన మామకచాపముక్తని
ష్ఠురవిశిఖప్రతానములఁ జూర్ణముఁ జేసి యజాండమెల్ల నా
వరణపయోధిలోఁ గలిపి వైచెద నొక్కటఁటణంబులోపలన్. 111

వ. అని హిరణ్యగర్భస్వర్భవనాధినాథప్రముఖహవిర్భుజులకు గర్భనిర్భేదంబుగా
బలికినతనపలుకుల కళుకు లేక నిరాకులస్థితిన్ బ్రవర్తిల్లు ధాత్రిమీఁదన్ బుట్టిన
బెట్టిదంపురోషంబునఁ బెనవు లదర నిడుదకన్నుఁగ్రేవల బెడిదంపుమిడుఁగులు
చెదరఁ దటతటన్ గటతటంబులు చలింప ముక్కుపుటంబులఁ బ్రకటతరోచ్ఛ్వ
సనంబు విజృంభింప నిటలతటంబున నతివికటభ్రుకుటి ఘటిల్ల రదనపటలంబునన్
బటపటార్భటు లుప్పతిల్లఁ బరుషరుషారసోన్ముఖం బై ముఖంబు జేవురింప
నెమ్మేనన్ జిఱుచెమ్మటలఁ దెమ్మలావరింపఁ బంచభూతవిలయసమయసముద్దండ
తాండవక్రీడాప్రచండ చండీశ్వర విశ్వభయంకరకరణపారబ్ధశ్వశ్వశ్వీరరసో
ల్లాసంబునను నావాసంబొసంగి వాసవాదిపురప్రాసాద విలాసనిరాసక్రియాసముల్ల
సత్పురత్రయహరణకారణకరణారంభశుంభచ్ఛంభుశరశరాసనవినిర్ముక్త ముక్తా
శ్రయవిశిఖానివార్యక్రౌర్యంబుతోసాహచర్యంబువాటించియవార్యధైర్యధుర్య
తాదక్షదక్షముఖవిభూతప్రభూత సముద్రేకతాక్షుద్రరౌద్రనిర్ణిద్రవీరభద్రప్రభా
వంబావహించిభావభవాఖర్వగర్వసర్వస్వోన్ముక్తాలనఖేలనఫాలనయన విశాలఫాల
స్థలకీలికీలికాభీలప్రళయకాలప్రదీప్తమానదావాదశ దావాత్తకుండలాప్రతీప
ప్రతాపరీతిఁ బ్రదీపించి యపారపారావారవారి పూరాపహారక్రీడాధౌకమానబడ

బానలశిఖాప్రకరతీవ్రతరకౌష్ణ్యంబు నధిగమించి యనవధికసకలభువనాక్రమణ
ప్రవర్తనాతివర్తులావర్తసంవర్తసమయాంభోనిధానగాంభీర్యంబునఁ బొలుపు
మీఱి భూరివిశ్వంభరాభారభరణప్రవణఫణికులేశ్వరముఖసాహస్రజంజన్యమా
నపవమానసఖసముజ్జాతసంకర్షణమూర్తిబింకంబున భయంకరుండై సకలప్రపం
చంబు నొక్కటఁ నుక్కడంచి దిగమ్రింగ నప్పళించువిలయకాలమృత్యువు మహా
ద్ధత్యంబునఁ బొంపిరివోవుచు నఖిలజగత్ములఁ గ్రమ్ముకొని దుస్తుసేయ నుద్యో
గించుప్రళయకాలఝంఝూసమీరంబుతీరున బలిమిఁ జెలువారి యెవ్వారికిఁ
దేఱి చూడరాక కోపంబు రూపంబు గైకొన్న కోపున నహంకరించి హుంకా
రంబు నివ్వటిల్ల నవ్వీరాధివీరుండు క్రూరనిరీక్షణంబుల నిప్పులు కుప్పలువడ
నప్పుడమి నట్టె యవలోకించి కించిజ్జ వై జడమతి నన్నుఁ గొంచెగానిం గాఁ
దలంచి సీతఁ జూడఁ బోవఁ దెరువైన నొసంగ వైతివిగదా మంచిది యీక్ష
ణంబున నిన్ను నిర్భేదించి నీగర్భంబున నున్నయతలవితలాదిసప్త పాతాళలో
కంబులు చీకాకు గావించి నీవు ధరించినసరిత్సముద్రగిరిపురగ్రామవనకాననాదు
లతోడ నీయందుఁ గలనిఖిలజంతువుల నిర్మూలించి నిన్ను భరించినకులపర్వత
దిగ్గజభుజగవరాహకూర్మాదుల నింతలింతలు తునుకలుగా నొనరించి నేఁటితో
నీయేడులోకంబులు నీఱు గావించెదఁ దాళు మని చెంత నున్న లక్ష్మణుచేతి
శరాసనంబు నొడిసి పుచ్చుకొని మచ్చరంబు హెచ్చ నచ్చాపంబు మిక్కుటంపు
టుక్కున నెక్కు వెట్టి బెట్టుగా నారి సారించిన నైరించరానితద్దీర్ఘనిర్ఘోషంబున
బీటలువాఱి దిక్కులు వ్రక్కలయ్యెఁ జుక్కలు నేలపాలయ్యె, సముద్రంబులు
పంకిలంబు లయ్యెఁ బర్వతంబు లొడ్డగెడవు లయ్యె నాదిశేషుం డవశుఁ డయ్యె
నజాండభాండంబు పగిలినట్లయ్యె దిక్పాలురు దిగులుఁ జెందిరి దేవతలు నెగులు
బొందిరి కిన్నరులు ఖిన్నతవహించిరి కింపురుషులు కంపించిరి సిద్ధులు చేడ్పాటు
నొందిరి విద్యాధరులు వికలతఁ గుందిరి గరుడులు కాందిశీకత వహించిరి
గంధర్వులు కళవళించిరి తుషితులు దుగ్ధించిరి భాస్వరులు పరితపించిరి
యక్షులు దొలంగిరి రాక్షసులు కలగిరి నరులు మూర్ఛిల్లిరి వానరులు తల్లడిల్లిరి
వసువు లడలిరి మహారాజికులు బడలి రనిలులు చెదరి రాదిత్యులు బెదరి
ఱూర్ధ్వలోకంబుల నుగ్రాంధకారంబులు నిండుకొనియె నట్టి సమయంబునఁ
బ్రత్యాలీఢపాదుం డై కాకుత్స్థుండు చండకోదండంబునఁ గాండప్రకాండం
బులు దొడిగి భూమండలంబున నేయం దొడఁగుకడంక యెటెంగి యుత్సా
హంబు దొఱఁగి గడగడ వడంకుచు వెడవెడంగొంకుచుఁ బంకజాసనుం డరుగు
దెంచి యయ్యురుగుణాఢ్యుని హస్తంబులు పట్టుకొని యఖిలదేవర్షిబ్రహ్మర్షిగణ
సమన్వితుం డై యిట్లని యభినుతింపఁ దొడంగె. 112

బ్రహ్మాదిదేవతలు శ్రీరాముని స్తుతించుట

చ. జయజయ సాధురక్షణవిచారవిచక్షణ సారసేక్షణా
జయజయ సర్వకారణ నిశాచరదారణకృన్మహారణా
జయజయ సత్యభావన సుజన్యశుభావన లోకపావనా
జయజయ మంజుభాషణ లసత్కులభూషణ వార్ధిశోషణా. 113

సీ. తనవిల్లు విఱిచినట్లనె రథంబును ద్రుంచఁ గడఁగెఁగాయనుచు శంకరుఁడు వగచె
దనమేఖలాలీల దాల్పుభామారత్న మడఁగుచున్న దె యంచు నబ్ధి గలఁగె
నిజధరాధరసంజ్ఞ నేఁటితో నష్టమయ్యెడినొ యంచుఁ జలించెఁ బుడమిదాల్పు
లిక నేమిగావింతు మెందుఁజొత్తు మటంచు ఫణిషూోణికూర్మముల్ పరితపించె

తే. నొకధరాదేవితోఁ బోనె సకలలోక,ములకుఁ జెడుకాలమొదవెనంచళుకుఁజెంది
రెల్లలోకులు నీచేత విల్లుపూని, ధాత్రిఁ గనుగొన్నమాత్ర సీతాకళత్ర. 114

ఉ. భూజలవహ్ని వాయునభముల్ మహదాదులు సృష్టిఁ జేసి నీ
వే జగదంతరాత్మ వయి యింతకు నాఢ్యతఁ జెంది నాభిపం
కేజమునందు నన్నుఁ గలిగించితి వెంచితి నీప్రపంచమున్
రాజవె నీవు మ మ్మరయు రాజవు గాక త్రిలోకవందితా. 115

ఉ. కారణయుక్తి నీవలనఁ గల్గినలోకము లీవె త్రుంచ నె
వ్వారిఁకఁ గా దటం చనెడువా రిది యెవ్వరి దిట్టిధాత్రిపై
మేరయె యింతకోపము శమించుము గాంచుము యోగిమానసా
గారవిభాసిదీపరుచి గాంచి వెలింగెడినీస్వభావమున్. 116

శా. సత్తామాత్రుఁడ వై ప్రపంచకలనాసాక్షిత్వధుర్యుండ వై
చిత్తాదీంద్రియబోధరూపకుఁడ వై చిచ్ఛక్తియుక్తుండ వై
సత్తాదృక్త్రిగుణాత్మకత్వమున నేతత్సృష్టిరక్షాత్యయా
యత్తానంతవిలాసముల్ గనిన నిన్నాత్మన్ విలోకింపవే. 117

వ. అని పలికి మఱియు ని ట్లనియె. 118

సీ. కల్పక్షయమున నేకం బైనజలధిపైఁ బవళించి జగదిచ్ఛ యవధరించి
హృదయాబ్జమునన న్ను సృజియించి నిర్గమించుటకుఁ బొందఱిపాక్కిటిఘటించి
బయలుదేఱినచోఁ దపంబు సేయు మటంచు నాకాశమూర్తివై యపుడువల్కి
తపమునిష్ఠకు మెచ్చి తగ నంచ వై వచ్చి తెలివినంతయు నుపదేశ మిచ్చి

తే. వెనుక వైకుంఠ మనుపేర వినుతికెక్కు, భువనరాజంబులో శేషభోగితల్ప
శాయి వై తోఁచి నను జగత్సర్గమునకు, నియ్యకొలిపిననాతండ్రి నీవె కావె.

మ. శిఖివిద్యాబలశౌర్యపణ్యకృషిసంసేవాదులఁ గూడి నీ
ముఖబాహూరుపదంబులఁ గ్రమమునఁ బుట్టెఁ జతుర్వర్ణముల్
నిఖిలాశల్ జనియించె నీచెవుల నీనేత్రంబులఁ గల్గి రిం
దుఖరాంశుల్ జగదంతరాత్ముఁడవు నిన్నుఁ శక్యమే యెంచఁగన్. 120

మ. జనముల్ విభ్రమ మొందఁ బ్రాకృతునియోజ్ఞ వైన్యశోకక్రుధల్
చనునే యిట్లు వహింపఁ జాలు విడు మిచ్చాపంబు భూదేవి చే
సిన త ప్పేమి త్వదాజ్ఞ ఁ గాదె తెరు విచ్చెఁ సీత సిత్యానపా
యిని నిన్నుఁ బెడబాసి యొందరిగెఁ దండ్రి బుద్ధి నూహింపుమా. 121

ఉ. నీకథ లాదినుండియును నే ర్పలరఁ రచియించినాఁడు వా
ల్మీకిమహర్షి యఁగొఁదవ లెస్స వినఁ దగు నందునఁ మనో
వ్యాకులతాస్థితుల్ దొలఁగు నంతియ కాదు భవిష్యదర్థముఁ
నీకెఱుఁగంగ వచ్చు నది నేనును వింటి మునీంద్రకోటితోఁ. 122

శా. సారప్రజ్ఞ ఘటించు శ్రోతల కభీష్టంబుల్ ప్రసాదించు భా
గీరథ్యాపగఁ బోలి పంక మడఁచుఁ గీర్వాణినీపాదమం
జీరస్ఫారమృదుధ్వనిఁ జెవులకుఁ జేకూర్చు నుల్లాస మీ
శ్రీరామాయణ మాదికావ్యము సుమీ సీతామనోవల్లభా. 123

క. తత్తఱ మొందక యిత్తఱి, నుత్తరకాండంబు విన్న నుత్తల మడఁగుఁ
జిత్తము ప్రసన్న మగు ననిం, యత్తామరచూలి పలుక నౌఁగా కనుచున్. 124

తే. కోప ముపసంహరించి కాకుత్స్థమౌళి
యనుజుచేతికి శరశరాసనము లొసఁగ
నలరి యవ్విభు వీడ్కొని యజుఁడు సురలు
మునులుఁ గొలువంగఁ దనలోకమునకు జనియె. 125

క. ఆసమయంబునఁ గాంస్యము, గీసినగతి నతులవల్లకీతతు లొక్కఁ
బ్రోసినగతి నెలుఁ గడరఁ, భూసతికడనుండియొక్కనుడి వినఁబడియెన్. 126

శా. రామాధీశ్వర చింతయేమిటికి శ్రీరామాశిరోరత్న మే
భూమిఁ సీత యనఁ జనించి హరి వై పొల్పొందు నిఁ గూడి నీ
వైముఖ్యంబు తుదిఁ సహింపక బుధుల్ వర్ణింప నాత్మీయ మా
ధామంబుఁ దొరసెఁ ద్వదాగమన మాత్మఁ గోరుచుఁ బ్రేమడిన్. 127

చ. క్రియయును మేధయుఁ ధృతియుఁ గీర్తియు శక్తియు హ్రీయు శాంతియుఁ
దయయును దుష్టి పుష్టియును దథ్యము సీతయె చుమ్ము తన్నతో
దయితుఁడ వైననీవె పరదైవము నిర్వ్యరు మీరు తల్లిదం
డ్రియు నయి లోకరక్షి యెసరింపుచు నుండుదు రెల్ల కాలమున్. 128

శా. ఏసీమంతినిపాదశోణరుచి దేవేంద్రాదిదిక్పాలకాం
తాసీమంతములందుఁ జెందిరముచందం బొందు నేదేవివీ
క్షాసమ్యగ్దృతిలేశ మర్థిజనదౌర్గత్యంబు మాయించు నా
శ్రీసీతాసతి లీల నిన్ను భజియించెఁ రామ కొన్నాళ్లిలన్. 129

ఉ. సితఁ దలంచి యింక వెతఁ జెందకు శ్రీరఘురామ యామెపై
నాతత మైననీకరుణ యంతయు నిక్కవలంద్రు నిల్పు మ

బ్రాతభవోపదిష్ట మగుపద్ధతి నుత్తరకాండ మంతయున్
బ్రీతిదలిర్ప వీరు వినిపింప రహిన్ విను మంచుఁ దెల్పినన్. 130

రాముఁ డశ్వమేధయాగంబు పరిసమాప్తి నొందించుట

ఉ. ఆపలుకుల్ చెవిన్ బడినయంత నొకించుక ధైర్య మూని యా
క్షాపతి వామలూరుభవుఁ గన్గొని మానుడువుల్ వినంగ ని
త్తాపసు లీనృపాలకులుఁ దద్దయుఁ గోరుచునున్న వా రిఁకన్
రేపటనుండియున్ బ్రియము నివ్వటిలన్ జదివింపుఁ డవ్వలన్. 131

క. అని పలికి సకలజనముల, ననిచిననెయ్యమున ననిచి నందనులను దో
డ్కొని మఖశాలకుఁ జనియెన్, మనుకులమణి యంత గగనమణియును గ్రుంకెన్.

ఉ. ఆనిశయెల్ల జానకిగుణాతిశయంబులె చింత సేయుచున్
మానవభర్త నిద్ర యనుమాట యెఱుంగక యుండి వేగినన్
స్నానము సంధ్యయున్ జపము జన్నపునేమములున్ ఘటించి యా
స్థానముఁ జేరి బ్రహ్మఋషిసంఘములో వసియించి యచ్చటన్. 133

తే. సుతులఁ గనుఁగొన్న వల్లకీశ్రుతులు బెరయ
శ్రుతుల కిం పని యతులు భూపతులు మెచ్చఁ
గతిపయదినంబు లుత్తరకాండకథలు
వారు తుదముట్టఁ జదివి రధ్వరము నయ్యె. 134

ఉ. ఆతఁడి ఋత్విగావలికి నంచితదక్షిణ లిచ్చి యర్థిసం
ఘాతము కోరినట్ల కుతుకంబున నీవ్ర లొసంగి థారుణీ
నేతల దానవేంద్రరజనీచరముఖ్యుల భూషణాదులన్
బ్రీతులఁ జేసి వీడుకొలిపెన్ బతి యందఱు నర్హరీతులన్. 135

తే. ఇటులఁ గృతకృత్యుఁ డై రాఘవేశ్వరుండు
ధరణికన్యావియోగాగ్ని తప్తహృదయుఁ
డగుచుఁ దనుజులు ననుజులు నాప్త లార్య
లాశ్రితులు గొల్వఁగ నయోధ్య కరిగి యచట. 136

మ. నయమార్గంబున రాజ్య మేలె నవనీనాథుండు దేవద్విజ
ప్రియకార్యంబు లొనర్పుచున్ జగతిపైఁ బెక్కగ్రహారంబు లు
చ్చ్రియసంపన్నతఁ గల్గఁజేయుచు దురాచారస్థులన్ బాపుచున్
దయ నర్థార్థులకోర్కి లిచ్చుచు ననాథశ్రేణి రక్షింపుచున్. 137

సీ. అమితదక్షిణలతో నయుతాశ్వమేధముల్ గొనకొని యొనరించెఁ గొన్ని నాళ్లు
శిష్టు లౌ ననఁగ నగ్నిష్టోమయజ్ఞముల్ గురునిష్ఠ నొనరించెఁ గొన్ని నాళ్లు
భూరిదానముల విప్రులతృప్తిగ ననేకగోమేధము లొనర్చెఁ గొన్ని నాళ్లు
జేజే లలరఁ బెక్కు వాజపేయములు మిక్కుటపుఁగల్మి నొనర్చెఁ గొన్ని నాళ్లు

తే. లెడతెగనియాహుతులను వహ్నికి నజీర్తి,యడర నతిరాత్రపౌండరీకాదియాగ
కోటుల ఘటించెఁబటుబుద్ధిఁ గొన్ని నాళ్లు, హేమసీతాసమేతుఁడై యినకులుండు.

చ. పాలుపతి సీతవంటిసతి పోయినపిమ్మట నింక నొక్కతెఁ
వలయునె పెండ్లియాడ నన వారనినెంజిలి నెవ్వ రెన్నిభం
గుల వివరించినఁ వినక క్షోణిజఁ బోలినపైఁడిబొమ్మ ని
శ్చలమతిఁ జెంత నుంచుకొని క్రమ్మాపతి నేసె ననేకయాగముల్. 139

వ. తత్కాలంబున. 140

సీ. అవని వసుంధరాఖ్యకుఁ దగ నెడలేని హేమరాసులకాంతి నెసక మెసఁగి
వనధి రత్నాకరత్వము యథార్థముఁ జేసె బలుతరఁగల రత్నపంక్తు లూని
యభ్రనామము వ్యోమ మనురూపముగఁ దాల్చె జనులు గోరినవస్తుసమితిఁగురిసి
ధర్మాభిధాన మంతకుఁడు నిక్కమొనర్చె ముదుసళ్లనైనను గదియఁబోక

తే. వలసినపుడెల్ల వానలు గలిగి యుండెఁ, బ్రబలి రందఱుఁ బాఁడియుఁ బంట లెనసి
నెట్టుకొని కొల్చుపోకకుఁ బుట్టెడమ్మె, శ్రీరఘుస్వామి రాజ్యంబు సేయునపుడు.

క. తరణికులాధీశ్వరునకు, భరియింపఁగ నపుడె రెండుభారము లొదవెన్
ధరణీభారము సీతా, తరుణీచిరవిరహభూరితరభారంబున్. 142

చ. మఱవఁగ నేర్చు లోకు లధమస్థితిఁ బల్కినయట్టినిందలున్
మఱవఁగ నేర్చు నాశ్రితులు మాటికిఁ జేసినయన్ని తప్పులున్
మఱచిన మర్వరాక మదినాటినసీతవియోగదుఃఖమున్
మఱవఁగ నేరఁడయ్యె గుణమండితుఁ డారఘువీరుఁ డయ్యెడన్. 143

సీ. విద్యావయోరూపవినయశౌర్యాదుల బ్రబలు లై కొడుకులు భక్తిసలుప
హృదయానుగుణముగా నేమఱి కేవేళ ననుజస్తు లఖిలకార్యములు నడప
సకలదేశాధినాయకులుఁ గింకుర్వాణు లై పదాబ్జము లెప్పు డనుసరింప
హితమంత్రిగురుపురోహితబంధుసామంతముఖులు మనఁగిపూర్వముగ నుతింప

తే. భూమిఁ జిరకాల మేలుము స్వామి యనుచుఁ
బ్రజలు జేపెట్టఁ గలిమియు బలిమి గలిగి
యొప్పి యుండియు సీత లేకున్నకతన
నన్నియుఁ గొఱంత లై తోఁచె నవనిపతికి. 144

కౌసల్యాకైకేయీసుమిత్రలు దివంబున కరుగుట

తే. ఏకతంబున నున్నచో నినకులుండు, భామినీమణి నూహించి పరితపించుఁ
గొలువులో నున్నయప్పుడు కొడుకులఁ గని, సీతరూపంబు భావించిచింతనొందు.

సీ. రాజ్యంబుఁ జేయుశ్రీరామునివిభవంబు కన్నులు చల్లగాఁ గాంచి యలరి
యమితదక్షిణలతో నాతఁ డొనర్చినయాగకోటులు కని హర్ష మొంది
యవ్వ యంచు సపర్య నాచరించుకుశాదిపౌత్రులఁ గనుఁగొని బాళిఁజెంది

సీత వోయినచింతఁ జెందనీక భజించునూర్మి ళాదులఁ జూచి యూఅడిల్లి

తే. యెల్లబంధులఁ బోషించి యిహసుఖంబు, లెల్లఁ గని యెల్ల సవతులయుల్లములర
నడిచి సడిసన్న కౌసల్యనాథుఁ డున్న,లోకమున కేఁగె సుతులెల్ల శోక మొంద.

వ. అప్పుడు. 147

క. తల్లీ సాధ్వీలోకమ, తల్లీ మముఁ బాసి పోవ దగునే యనుచుఁ
దల్లడమందుచు రఘుపతి, తల్లికిఁ బరలోకవిధులు తగ నొనరించెన్. 148

చ. పతికడ కామె చన్నయొకపక్షములోపల నేఁగెఁ గేకయ
క్షితిపతిపుత్త్రియుఁ విభునిచెల్మికి నంతటిలోఁ గ్రమంబునఁ
గతిపయవాసరంబులకుఁ గాంతునిఁ జేరె సుమిత్రయుఁ నయ
వ్రత లయినఁ సపత్నులు పరస్పరసౌఖ్యము లోర్వ రెయ్యెడన్. 149

క. ఆమాతలఁ గూర్చి రఘు,గ్రామణి మహిసురుల కొసఁగె రత్నాభరణ
స్తోమంబులు హేమంబులుఁ, గ్రామంబులు బారలౌకిక క్రియలయెడన్. 150

చ. అతులవిభూతి మీఱుఁ బితృయజ్ఞము లిట్టు లొనర్చి రామభూ
పతి యశుచిత్వముఁ దొరఁగి బంధుపురోహితమంత్రిసోదరా
న్వితుఁ డయి యొక్కనాఁడు మహనీయసభఁ గొలువున్నఁ గేకయ
క్షితివరుదూత వచ్చి నుతిఁ జేసి కరంబులు మోడ్చి యిట్లనెన్. 151

ఆ. స్వామివారికడకు మీమామ తమపురో,హితునిఁ బంపె నాతఁ డిదిగొ వచ్చు
చున్నవాఁడు నేను మున్నుగాఁ దెలుప వ,చ్చితి నటన్న నృపతిశేఖరుండు. 152

రాముని కడకు గార్గ్యమహాముని వచ్చుట

చ. అలరుచుఁ గేకయాధిపతి యంపినగార్గ్యునికిఁ వినీతి హే
చ్చిల నెదురేఁగి వందనముఁ జేసిన దీవన లిచ్చి యాతఁడుఁ
విలసితలీల మించుపదివేలహయంబుల రత్నభూషణా
వళుల ధనంబులఁ వివిధవస్తుచయంబు లొసంగెఁ గాన్కగన్. 153

ఆ. అవి పరిగ్రహించి యివి యేల దెచ్చితి, రింతవింత చేతురే యటంచు
నతనిఁ దోడితెచ్చి యర్ఘ్యము లిచ్చి య,ర్హాసనమున నుంచి యధిపుఁడనియె. 154

చ. లలితగుణాబ్ధి మీకుఁ గుశలంబు కదా ఘనుఁ డస్మదీయమా
తులుఁడు సుఖించునే వినయదోహలుఁ డాయనతండ్రి వైభవో
జ్జ్వలుఁ డయి యున్నవాఁడె శుభవంతులె పుత్త్రులు గూర్మి మాపయిఁ
గలదె త్వదాగమంబునకుఁ గారణ మేమి గణింపవే యనన్. 155

మ. మృదువాక్కోవిదుఁ డమ్మునీంద్రుఁ డనియెఁ మీమాతులుం డయ్యథా
ధిదిలాధీశ్వరుఁ డార్యబంధుయుతుఁ డై క్షేమాన నున్నాఁడు ప్రే
మ దలిర్పఁ శుభశీలురఁ మిముఁ బరామర్శింప నఁ బంపినాఁ
డది గా కింకొకవార్త దెల్పు మనినాఁ డాలింపు మిర్వీశ్వరా. 156

శా. గంధేభప్రతిమానవిగ్రహు లుదగ్రస్యందనుల్ బావఱుగ
రాఖ్యంధుల్ సింధుతటోభయాశ్రితులు మాయాయుద్ధబద్ధాశయుల్
గంధర్వుల్ శరచాపధారులు ప్రజఁ గాతెంపుచున్నారు దు
స్సంధుల్ వారలఁ బట్టి చంపి బుధులఁ సంరక్షఁ సేయఁ దగున్. 157

ఉ. ధారుణికిఁ భరం బయినదారుణచిత్తుల సంహరించినఁ
భూరియశంబు పుణ్యమును బొందెడినే కద గల్గు రాజ్యముల్
శూరత మించునీసుతులలోపల నెవ్వరి నైన నిర్వురఁ
వారక యచ్చటఁ నిలుప వచ్చుఁ బ్రజావలి హెచ్చు నందునన్. 158

తే. అనియు నీమామ పనిచినాఁడనిన రాముఁ, డెవ్వనికుమారు లవ్వీరు లెందఱు గల
రనిన వారెల్లమూఁడుకోట్లవనినాథ, ఖలులుశైలూషసుతులంచు గార్ధ్యఁ డనిన.

చ. విని కడు సమ్మతించి రఘువీరుఁడు గార్ధ్యునిఁ జూచి పల్కె నో
మునివర యద్ధురాత్ముల నమోఘశరాహతి నుక్కడంచి శౌ
ర్యనిధులఁ దక్షపుష్కరుల నాత్మతనూజుల నందు నిల్ప నా
యనుజులలామునిఁ భరతు నంపెద రేపు బలాన్వితంబుగన్. 160

తే. విభవములమించుగంధర్వవిషయములకుఁ, బట్టములుగట్టఁబనిచెదభరతసుతుల
నీక్షణంబున ననివారి కిర్వురకును, జెలఁగి పట్టాభిషేకముల్ సేసె విభుఁడు. 161

భరతుఁడు రామాజ్ఞచే గంధర్వులమీఁదికి యుద్ధమునకుఁ బోవుట

ఉ. ఇట్టుల దక్షపుష్కరుల కిర్వురకుఁ రఘుభర్త పట్టముల్
గట్టి వినీతుఁ డౌభరతుఁ గన్గొని గార్ధ్యులఁ గొల్చి రేపె పో
మ్మిట్టుల మైనబల్మిఁ బొలియింపుము వైరులఁ గట్టు మచ్చటఁ
బట్టనయుగ్మ ములఁ గుమారుల నిల్పుము రమ్ము నావుడున్. 162

చ. సవినయబుద్ధి నాతఁడు హసా దని యమ్మనునాఁటివేకువఁ
దివసముఖోచితక్రియలు దీర్చి కుమారులతోడ వచ్చి రా
ఘవుచకు మ్రొక్కి దీవనలఁ గైకొని వీడ్కొని యంగిరస్తనూ
భవునిఁ బురస్కరించుకొని పౌరుష మొప్పఁ జనేఁ జమూర్థి యై. 163

వ. అప్పుడు. 164

సీ. అతిఘూరఘ్రీంకారకృతవైరిమదవారణము లైనమదవారణములు గదలె
ఘనఖురోత్ధరజోంధకారాంధహరిన్సైంధవము లైనబహుసైంధవములు నడచెఁ
జటులకేతనగాండచలితతారామండలము లైనరథమండలములు దరలె
వీతిభాగభియాతివిహళనోద్ధతహేతికోటి యైనపదాతికోటి వెడలె
తే. నందుభేరీధణంధణల్ గ్రందుకొనియె, శంఖభుంభుంనినాదముల్ సందుకొనియె
మురజపణవాదిఘోషముల్ ముంచుకొనియె, నమితకాహళరవము మిన్నందు
కొనియె.

శా. ఈలీలఁ బహుసేనఁ గూడి భరతుం డేఁగంగ నాత్రోవలోఁ

గాలగ్రివుఁ డితండె సుమ్ము మనకుఁ గంధర్వమాంసాదుల
గీలాలంబులఁ దృప్తి చేయు ననుచుఁ గీర్తింపుచుఁ భూతబే
తాళక్రూరపిశాచకోటి నడిచెఁ దండుంబలెఁ వెంబడిన్. 166

క. ఆలాగె యనుసరించె సృ,గాలవృకవ్యాఘ్రిముఖమృగంబులు ఖగముల్
నేలయు నింగియు నెఱసె వి,శాలచమూకలకలము పిశాచార్భటులున్. 167

వ. ఇవ్విధంబున. 168

మ. నెలమిన్మాఁదఁగ బడియేనునాళ్లకు మహాసీకంబుతో నాత్మమా
తులు ప్రోల్ చేరి యతండు నిల్ప రహి నందుఁ నాఁటికిఁ నిల్చి పెం
పలరంగా మఱునాఁడె కేకయులు సాహాయ్యంబు రా శాత్రవుల్
గలఁగఁ రామసహోదరుండు సనియెఁ గంధర్వదేశంబుపై. 169

మ. పటహధ్వానములుఁ భటార్భటు లదభ్రక్రోధయోధచ్ఛటా
ఘటితేష్వాసగుణధ్వనుల్ నిజవధూగర్భైకనిర్భేదనో
ద్భటలీలఁ నిగుడఁ దదాగమనవార్తల్ విన్నవా రౌట నొ
క్కట గంధర్వులు వచ్చి తాఁకి రలుకఁ గాకుత్స్థుసేనావలిన్. 170

క. కడలిఁ గడలి యెదురొక్కను, కడిమిఁ భరతేంద్రసేన గంధర్వులపై
వడి నిగుడ బెడిదముగఁ దల,పడి పోరెడునపుడు పోరు భయదం బయ్యెన్. 171

క. నిలునిలు మనునెలుఁగులు తల, తలమనియెడు నెలుఁగు లడరి తాఁకెడియెలుఁగుల్
కిలకిల నార్చునెలుంగులు, బళిబళి యనునెలుఁగులును నభం బవియించెన్. 172

సీ. నడుచుచప్పుడు డాసి పొడుచుచప్పుడుఁ గేక ప్రేఁకుచప్పుడు దొమ్మిసేయుచప్పు
డాఁగుచప్పుడు చెలరేఁగుచప్పుడుఁ గత్తులారయుచప్పుడు మూఁకవిరియుచప్పు
డెదిరించుచప్పుడు బెదరించుచప్పు డడ్గించుచప్పుడు హుంకరించుచప్పు
డడలించుచప్పుడు విదళించుచప్పుడుఁ బిలుచుచప్పుడుఁ బురికొలుపుచప్పు

తే. డుభయసేనల సమరీతిఁ నుప్పతిల్లి
మిక్కుటపుఁగిన్క చదలాని పిక్కటిల్ల
మనుజయోధులు శైలూషతనుజయోధు
లేడహోరాత్రములు పోరి రీరసమున. 173

వ. మఱియును. 174

సీ. చరణాహతుల భూమి దనియించురజముచే నిఖిలదిక్కుల నిర్ల నించి నించి
జలిపించువిచ్చుకత్తులవల్లఁ దులకించుమించులు దివియెల్ల ముంచి ముంచి
జేముఁడు బిట్టాడించుజంత్రంపుబొమ్మల ట్లలతఁ జెందక క్రమ్ములాడి యాడి
కుసుమితాశోకాళికొమరునఁ గ్రొత్తనెత్తుటివాఁకలను దొప్పఁ దోఁగి తోఁగి

తే. చెయ్యి లులియంగ మూర్ఛలఁ జెంది చెంది
యలవుకలిమి నొకింతలోఁ దెలిసి తెలిసి

సింహాములలీల గర్జనల్ సేసి చేసి
యుభయ యోధులు పోరాడి రొక్క మొగిని. 175

వ. అప్పుడు. 176

తే. ఒరలుమదకరు లుర్వపై బొరలుహారులు
విఱుగుతేరులు బలమేది యొఱిగుభటులు
వ్రాలుపడగలు నెత్తుటఁ దేలుగొడుగు
లలబలమునందు రెంటను గలిగియుండె. 177

సీ. పొలసులేకాఱిప్రేగులు మాడియున్నప్రేతవ్రాతములబీనతనము వాసెఁ
బ్రమదలకస్థిహారము లియ్యఁ గోరినఢాకినీతతియభీష్టములు నిండెఁ
గీలాలనదులలోఁ గేలి సల్పఁ దలంచుశాకినీసమితిముచ్చటలు దీఱె
బచ్చిపీనుఁగులకై బహుదేశ మరుదెంచినట్టిబేతాళులయాత్మ లలరెఁ

తే. గ్రొవ్వు మజ్జయు మెదడును గూర్చిబ్రహ్మ, రాక్షసశ్రేణులకు సమారాధనంబు
సేయనెంచినదయ్యంపుఁజెలులయెన్ని,కలును ఫలియించె నమ్మహాకదనమునను.178

శా. ఆలోనఁ బగవారిఁ గన్గొఁగి మాయాయుద్ధలీలారతిఁ
శైలూషాత్మజు లంబరస్థు లయి మజ్జామాంసచర్మాస్థులుఁ
శైలాదుల్ గురియించి సేన నొగిలించఁ గాంచి కల్పక్షయ
జ్వాలగ్రీవునికైవడిఁ భరతుఁ డజ్ఞీణక్రుథాక్రాంతుఁ డై. 179

శా. సంవర్తారుణమండలస్ఫురితతీక్ష్ణజ్యోతిరుజ్జృంభి యా
సంవర్తాస్త్రము వింటఁ బూన్చి జగముల్ శంకింపఁ గా నేసినఁ
సంవర్తాశుగవేగ మొప్ప నదియుఁ జ్వాలాస్ఫులింగోగ్ర మై
సంవర్తాగ్నివలెఁ దహించె నపు డా శైలూషజశ్రేణులఁ. 180

క. ఈరీతి మూఁడుకోట్ల మ,హారథికుల ఋణములోన నడఁగించినయా
ఘోరాస్త్రరాజ ముపసం,హారము గావించె భరతుఁ డమరులు వొగడన్. 181

{ భరతుండు గంధర్వులం బరిమార్చి తనకుమారు లగుతక్షపుష్కరులఁ
దద్రాజ్యంబున నిలిపి యయోధ్యకు వచ్చుట. }

మ. భరతుం డీగతి నుగ్రశాత్రవతతిఁ భంజించి తద్దేశముల్
సరసప్రౌఢిమ నాక్రమించి ప్రజ లెంచఁ సింధుభూమిఁ సమ
గ్రరమావైఖరి మించ నొక్కపురముఁ గాంధారధాత్రిఁ శుభా
కరశిల్పోన్నతిఁ గాంచునొక్కపురముఁ గల్పించె యా రెంటికిన్. 182

ఆ. పొసఁగఁ దక్షశిలయుఁ బుష్కరావతియు నా, సంజ్ఞ లాచరించి స్వర్గభంగిఁ
దనరుతక్షశిలను దక్షునిఁ బుష్కరా,వతిని బుష్కరాఖ్యసుతుని నిలిపె. 183

చ. పురముల రెంట నిక్కరణిఁ బుత్రకులఁ సిరులొంద నిల్పి యా
భరతుఁడు నాఁడునాఁటి కలపట్టణముల్ ధనధాన్యవస్తుభా

స్వరములుగా ద్విజాతినృపవైశ్యభటాదికవర్ణవైభవా
కరములుగా రథేభతురగస్ఫురితంబులుగా నొనర్చినన్. 184

సీ. రాజితజ్యోతిఃపరాజితక్షాగారరాజితప్రాకారరాజిఁ దనరి
చంద్రమండలతుంగచంద్రమండితశృంగచంద్రశాలాభంగశాలలఁ దగి
రమణీయతరవాసరమణిప్రఘుర్షి సారమణిస్ఫురితగోపురముల వెలసి
రాజరాజధనోత్కరాజస్రసంవాసరాజమార్గములచే రహి వహించి

తే. కేళికాసారవాపికాఖేయకూప, కృతకకుధరోపవనదేవగేహమందు
రాధ్వజవిచిత్రకుడ్యతోరణవిశేష, భాసురశ్రీల నొప్పె నప్పట్టణములు. 185

క. అలకామరావతులక్రియ, నలరెమనప్పట్టణముల నైదేం డ్లిలమిఁ
నిలిచి కుమారుల వీడ్కొని, బలువేడుక రాముకడకు భరతుఁడు వచ్చెన్. 186

తే. వచ్చి పరమేష్ఠి నర్చించువాసవుండ
పోలె నతఁ డన్న పాదాబ్జములకు మ్రొక్కి
యతులమణిపూజ లొనరించి యరివధంబు
మున్ను గాఁ గలకార్యముల్ విన్నవించె. 187

తే. విన్నవించినరఘురామవిభుఁడు సంత,సించి తమ్ముల నిరువురఁ గాంచి యనఘు
లార మన యార్తి శేయుల కైనపురము, లెవ్వియనఁ గైకయీపుత్రుఁడిట్టులనియె.

ఉ. అంగధరాంగనామణికి నంగద మై తగునంగదీయ మి
య్యంగదుఁ డేలు నుత్తరదిశాభరణం బనఁ జంద్రకాంతసం
జ్ఞం గర మొప్పుప్రోల్ తదనుజస్తుఁడు గైకొనునట్ల సేయుఁ డ
న్నం గడు సంతసిల్లి రఘునాయకుఁ డంచితవాసరంబునన్. 189

తే. అట్టి వారికిఁ బట్టముల్ గట్టి పశ్చి,మమున నంగదు నిలుప లక్ష్మణునిఁ బనిచెఁ
జంద్రకేతుని మల్ల దేశమున నునుపఁ, బనిచె భరతునిసముముగా బలములొసఁగి.

చ. పనిచిన వారు నవ్విభుఁడు పంచినకైవడి నందు నందు న
త్తనయుల నుంచి వారికి హితం బుపదేశ మొసంగి రాజ్యముల్
పనుపడ నొక్కవత్సరము పాయక తాము వసించి తత్తదా
ర్యనుతుల వారి వీడ్కొని నిజాగ్రజుఁ గొల్వఁగ వచ్చి రయ్యెడన్. 191

ఆ. వచ్చికొలుచుననుజవరులతో రఘుభర్త, దనరు గార్హపత్యదక్షిణాగ్ని
లనుసరింప వెలయు నాహవనీయాగ్ని,వలె విభూషణాంశువులు వెలుంగ. 192

ఆ. ఇవ్విధమున రాముఁ డేకాదశసహస్ర,వత్సరములు పరమవైభవమున
నేల నాల్గుచెఱఁగు లేలెఁ ద్రేతాయుగం, బాదియుగములీల నతిశయిల్ల. 193

క. ఘనమతులు భరతలక్ష్మణు, లనవరతము రామసేవ నాసక్తమతిన్
దనరుచుఁ గాలము చేరువ, యని యెజ్ఞోగియుఁ గలఁగకుండి రాసమయమునన్.

{ యముఁడు మునివేషధారియై రాముని కడకు వచ్చి రహస్యంబున బ్రహ్మవాక్యములు దెలుపుట. }

సి. తనశోణతారకాంతరకాంతిచంచలచంచలాంచజ్జటాచ్ఛటల నించి
తనచతుర్దంష్ట్రికాధళధళల్ పరిశుద్ధభసితాంగరాగసంపదల నుంచి
తనకేళిదండంపుదండితనం బెల్ల హస్తస్ఫురద్బ్రహ్మాయష్టి నిలిపి
తననిండుమేనికందెనచాయ కటిబద్ధనవ్యకృష్ణమృగాజినమునఁ బూన్చి

తే. శాంతభావంబు కరుణాప్రసన్నముఖము, నిర్మలోదకపూర్ణకుండికయుఁ దనర
జటిలవేషంబు ధరియించి జేముఁడు వెలిహ, జారమున కేగుదెంచిలక్ష్మణునికనియె.

ఉ. ఇచ్చటి కొక్కతాపసకులేశ్వరుఁ డంపఁగ నేను దూత నై
వచ్చితిఁ బద్మబంధుకులవర్యునిఁ గన్గొని మాటలాడఁగా
నచ్చతురాత్ముతోఁ దెలుపుమయ్య మదాగమనంబు నావుడున్
జెచ్చెర లక్ష్మణుండు నృపుఁ జేరి కరంబులు మోడ్చి యిట్లనున్. 196

చ. దినకరతీక్ష్ణతేజమున దృష్టికి వ్రేఁగొనరింపుచున్నవాఁ
డనితరధర్మమూర్తి యొకయార్యునిదూత తపస్వి దేవరఁ
గనుఁగొనిఁ మాటలాడుటకుఁ గా మొగసాలకు వచ్చి నిల్చినాఁ
డన విని రాముఁ డాతని రయంబునఁ దోడ్కొని రమ్ము నావుడున్. 197

చ. అతఁడును శీఘ్రయానమున నమ్మునిఁ దోకొని వచ్చునంతలోఁ
బతి యెదురేఁగి నమ్రుఁడయి పాద్యము మున్నుగఁ బూజలిచ్చి యు
న్నతకనకాసనస్థితు నొనర్చి ప్రసన్నత మించి పల్కఁ నో
యతులవివేక యెవ్వరిట కంపఁగ వచ్చితి వానతియ్యవే. 198

చ. మిముఁ గనుఁగొన్న యంత నలమిత్రునిఁ జూచినయట్లు మానసా
బ్జ మలరె నామ మేమి తెలుపఁ గదె యన్న నతం డనుఁ రహ
స్యముగ వచింతు నిజ్జనుల నందఱఁ బంపుము రామ నీవె కా
క మఱి పరుల్ వినంగ నధికారులు గారు మదీయవాక్యముల్. 199

క. అదిగాక యిర్వురమును స,హృదయులమై మాటలాడునెడ నిచటికి నీ
తి దొఱఁగి వచ్చి నాతని, విదళించెద వేనిఁ గార్యవిధ మెఱిఁగింతున్. 200

చ. అన విని కొంతసేపు హృదయాబ్జమునఁ దలపోసి మంచిదే
యని సభ నున్నయందఱఁ బ్రియంబునఁ బంచి విభుండు లక్ష్మణుఁ
గనుఁగొని నీవు వాకిటనె కాచుక యుండు మి ట్లెవ్వరైన వ
చ్చిన నిది వేళ గా దని వచింపుము పొ మ్మని పల్కఁ నయ్యెడన్. 201

క. ఆకుహనామునిశేఖరుఁ, డేకతమున నున్న రాఘవేశ్వరుఁ గని సీ
తాకాంత బ్రహ్మ వనుపఁగ, నీకడ కేతెంచినాఁడ నే నంతకుఁడన్. 202

ఉ. ఈవు నృపాలమాత్రుఁడవె యీసచరాచరభూతకోటికిఁ
దేవుఁడ వైనవిష్ణుఁడవు దేవకిరీటచిరత్నరత్నశో

భావృతపాదపద్ముఁడ వనాది వనంతుఁడ వబ్జగర్భుఁ డ
య్యా వినుపింపు మన్నవిధ మంతయు నూఁకొను ముగ్గడించెదన్. 203

సి. ఆదికాలమున క్షీరాబ్ధిలోఁ జిలువమన్నీనిపైఁ బవళించి నిదురఁ జెంది
కొన్నికల్పము లరుగుటయు మేల్కాని భవన్నాభిఁ బుట్టినతమ్మి ననుఁ సృజించి
నీవీనులండె జన్మించినమధుకైటభాఖ్యులఁ ద్రుంచి తదస్థితతుల
ధరములు మెదడున ధాత్రియుఁ గల్పించి లోకాధిపత్యంబు నా కొసంగి

తే. బాధలిడుదైత్యుల వధింపఁ బ్రతినఁ బూని, వెనుక రావణుచేనొచ్చి వేఁడుకొన్న
సుకల రక్షింప దశరథసుతుఁడ వగుచు, నవతరించితి వని నొంచి తసురవరుని.

తే. మొదటఁ బలికినచందాన బదునొకండు, వేలయేం ద్లుర్వి యేలితి వేలయింకఁ
దామసము సేయ రమ్మాత్మధామమునకు, నిలుమురాజ్యేచ్ఛగలిగిననేలనధిప. 205

చ. అని పరమేష్ఠిఁ దెల్పు మనె నంచుఁ బరేతవిభుండు వల్కినన్
విని చిఱునవ్వు నవ్వి రఘువీరుఁడు వారిజసంభవుండు ప
ల్కినదె హితోక్తి గావలయు కృత్యము లన్నియు నయ్యె నియ్యెడన్
బను లిక లేవు వచ్చెదఁ బ్రభావనిధీ యని పల్కుచున్నెడన్. 206

దుర్వాసుఁడు తుతీడిటకుం డై రామునికడకు వచ్చుట

సి. అనసూయగర్భశుక్తిని రూపు గని యేమహర్షి ముక్తాగ్రగణ్యత వహించె
నత్రిసంయమితపోధాత్రీరుహమున కేయతివరేణ్యుఁడు ఫలాకృతి రహించె
నింద్రరాజ్యవిభూతి నేమానిశాపాక్షురావలి వాయు వై యబ్ధిఁ గలిపె
రుద్రునియత్యుగ్రరోషాగ్ని యేమునీశ్వరునిచందమున గోచరతఁ జెందె

తే. నట్టిదుర్వాసుఁ డవ్వేళ నరుగుదెంచి
మోసల వసించురామతమ్మునిఁ గనుఁగొని
యధిపుతోఁ దెల్పు మారాక యనిన నతఁడు
నెంతయు వినీతుఁ డై మ్రొక్కి యిట్లు లనియె. 207

మ. జటిలాగ్రేసర వేళ గాదు రఘువంశస్వామి యేకాంతలం
పటచేతోగతి నున్నవాఁడు టుమియింపఁ జెల్లు నొక్కింతనే
పటకుఁ నాకును బోవరా దనిన రోషాగ్నిజ్వలజ్జ్వాలికా
చటులక్రూరకటాక్షుఁ డై యతఁ డనుఁ పౌమిత్రితోఁ గ్రమ్మఱిన్. 208

చ. నను నిలుపఁ బితామహాజనార్దనశంభుల కైన శక్తి లే
దనఁగ నొకండు శక్తుఁడె నృపాగ్రణి కీవు మదాగమంబు దె
ల్పనిపని నిక్కమేని హితబాంధవమంత్రులతోఁ ధనంబుతోఁ
దనయులతోఁ మిముఁ గినిసి దగ్ధులు గా శపియింతు నావుడున్. 209

తే. గడగడ వడంకి పెక్కండ్రు మడియుకంటె
నరయ నొక్కనిచావు మే లని తలంచి

రాఘవునిఁ జేరి మ్రొక్కి దురాస్వాసుఁ డిపుడు
దేవ యరుదెంచినాఁ డంచుఁ దెల్పుటయును. 210

ఉ. వాసర రాజవంశమణి వాసర రాట్సుతు వీడుకొల్పి దు
ర్వాసునిఁ జేరఁ బోయి యభివందనముల్ ఘటియించి యేల వి
చ్చేసితి రేమిపూజనలు సేయుదు నావుడు వేయియేండ్లు నేఁ
జేసినబ ల్లపంబునఁ గృశించితి నాఁకలి దీర్పవే యనన్. 211

చ. వడియము లొల్పుఁబప్పుఁ గలవంటకముల్ పరుగుల్ ఫలాదులుఁ
బడిదము లప్పముల్ వడలు పాయసముల్ కలమాన్న మాజ్య మ
ప్పడములుఁ గూరలుఁ బెరుఁగుఁబచ్చడు లాదిగ నించి భోజనం
బిడిన నతండు మెచ్చుచు యథేష్టముగా భుజియించి పోయినన్. 212

క. కీనాశునిసమ్ముఖమునఁ, దా నూనినప్రతినఁ దలఁచి దశరథసూనుం
డానమము వంచి ధైర్యవి,హీనుం డై దీనవృత్తి నిట్లని వగచెన్. 213

లక్ష్మణుఁడు రామపరిత్యక్తుం డై సరయూనదిం గ్రుంకి దివంబున కరుగుట

చ. కటకట యేల యిచ్చటికిఁ గాలుఁడు వచ్చె మహాప్రతిజ్ఞ యే
మిటికి నొనర్చితిఁ సుజనమిత్రుని నాసహజాస్యుఁ బాసి నే
నెటువలె నిల్తు నెట్లు వచియింపుదు నివ్వెడమాట యెవ్వరుఁ
గటికిమనంబుతోడ నవకార్యము లిట్టివి యాచరింతురే. 214

సీ. స్రక్చందనాంగనాసౌఖ్యముల్ వర్జించి నాతోడఁ దొల్లి కాననకు వచ్చె
నెడపక పదునాలుగేండ్లు నిద్రాహారములు మాని నాకు సేవలు ఘటించె
సీతఁ బాసినవంతఁ జెందనీయక ధైర్య మొదవ మాటాడి నన్నుపచరించె
రణరంగమున మదర్థముగా నతికాయశక్రజిత్ప్రముఖుల సంహరించె

తే. హృదయ మెఱిఁగి ప్రవర్తించె నిన్నినాళ్లు, నిట్టిహితు నిట్టివిశ్వాసి నిట్టియాప్తు
నిట్టితమ్మునిఁ బ్రతినకై యెట్లు నొంతు, నేమి సేయుదుఁ దుది దైవ మెంతనేసె.

వ. అని శోకబాష్పాకులితనేత్రుం డై యద్దశరథపుత్రుండు పెక్కుభంగుల బనవి
పనవి కన్నీరు కరతలంబున దుడుచుకొని యెట్టకేలకు నెప్పటియెలుంగు
నూలొల్కి చెంగటనున్న యనుంగుఁదమ్మునిఁ గనుంగొని యిట్లనియె. 216

చ. అలుకవహించి యత్రికొడు కాఁకటిపెల్లున రేఁగి యందఱుఁ
బొలియఁగఁ దిట్టిపోయినను బోదుము నెమ్మది నాత్మహానికిఁ
దలఁకక యేల వచ్చితివి నాయెడకుఁ సడి కోర్చి నిన్ను ని
ర్మలు నెడఁబాసి నొంటి నిఁక బ్రాణము లెట్లు భరింతుఁ దమ్ముఁడా. 217

క. ప్రతిన యొనర్చిననెపమున, మృతిఁ బొందఁ జేయు ననుచు నేమోయి ననుఁ
సతతంబు నమ్మి కొలిచితి, వతులగుణాభరణ లక్ష్మణా యని వగవన్. 218

ఉ. ఆరఘువీరుఁ జూచి వినయంబున లక్ష్మణుఁ డిట్లనుఁ ననుఁ

గూరిచి చింత సేయకుము కోవిదు లాపదలఁ గలంగ రె
వ్వారికిఁ గాలముఁ గడవవచ్చునె మీరు ప్రతిజ్ఞఁ దప్పినఁ
థారుణి గ్రుంగదే స్వకులధర్మము మానుదురే నరాధిపుల్. 219

చ. ఎలమి వహించి నన్నుఁ దృజియింపక యుండితిరేనిఁ బల్కులఁ
గలయు నసత్య మందులకుఁ గారణ మేఁ గన నన్నుఁ జెందుఁ ద
త్ఫల మటు గాక యుండ నరపాలక నన్నుఁ దొఱంగి సత్యముఁ
విలసితకీర్తియుఁ నిలుపవే యన రాముఁడు ఖేద మందుచున్. 220

క. కులగురుఁ డైనవసిష్ఠుని, నలఘుమతుల మంత్రివరుల నార్యుల హితులఁ
బిలిపించి జేమునిరాక మొ,దలుకొని సకలంబుఁ దెలిపెఁ దత్సభ్యులకున్. 221

చ. తెలిపి వినీతు సోదరుఁ బ్రతిజ్ఞ యటంచుఁ దృజింపఁ గూడునే
తలఁకెడిఁ జిత్త మెయ్యది హితం బెఱిఁగింపుఁడు మీర లిందఱుఁ
గలఫల మన్న నొండొరు మొగంబులు సూచుచుఁ దేర్చి యెద్దియుఁ
బలుకఁగ నేర కూరక సభాసదు లున్న వసిష్ఠుఁ డి ట్లనున్. 222

చ. ప్రతిన యటంచు లక్ష్మణునిఁ బాయుట యెట్లన నేల రామ నీ
ప్రతిన దొలంగినఁ బలు కబద్ధ మనంబడు నయ్యసత్యతఁ
హత మగు ధర్మ మాసుకృత మంతముగా జగముల్ నశించు లో
కతతులు పెక్కునాళ మగుకంటె సహోదరుఁ డొక్కఁ డెక్కుఁడే. 223

చ. సకల మనిత్య మెప్పటికి సత్యము నిత్యము సత్యసంధు లై
ప్రకటయశోవిభూతి మనరా మనరాజు లసత్య మూఢ నో
పక కద నిన్నుఁ గానలకుఁ బంచె భవజ్జనకుం డెఱుంగవే
యకుటిలసత్యసంపద జనాధిప కీర్తి వహింపు నావుడున్. 224

క. ఆమాటలు విని సభృత్యస్తోమము విధి చెట్ట యనుచు దూఱఁగ రామ
స్వామి కడుఁ దెగువ చేకొని, సౌమిత్రిఁ జూచి ధైర్యసంపద ననియెన్. 225

చ. ఎడపక యెంతతప్పు ఘటియించినచో నిటువంటితమ్మునిఁ
గడఁగి వధింపఁ జాల నధికప్రతిభాన్వితు లైనవారికిఁ
విడుచుట చంపు టొక్కగతి నిన్నుఁ దృజించితి నీకు నిచ్చ యా
నెడ కిఁక నేఁగుమన్న నతఁ డెంతయు శోకవిషాదమూర్తి యై. 226

చ. అడలుచు నన్న పాదముల కప్పుడు సాఁగిలి మ్రొక్కి యార్యు ల
క్కడిజనముల్ విభుండు దనుఁ గన్గొని యశ్రులు నించఁ గొల్వ వె
ల్వడి సరయూతరంగిణి కవార్యధృతిఁ జని క్రుంకి యోగ మ
య్యెడ ధరియించి యాత్మఁ దనయెప్పటిరూపుఁ దలంచునంతలోన్. 227

చ. ఎలమిఁ బ్రసూనవృష్టిఁ గురియింపుచు నింద్రుఁడు వచ్చి శంఖకా
హళములు మ్రోయ రంభ మొదలైనచెలుల్ నటియింప నమ్మహో

జ్జ్వలనిధి మేనితోడఁ ద్రిదివంబునకుఁ గొనిపోయె వేడ్క సం
దలిబుధు లౌర వచ్చె హరినాలవపా లని ప్రస్తుతింపఁగన్. 228

తే. దివమునకు నిట్లు లక్ష్మణదేవుఁ డరిగి, యచట దివిజులచేఁ బూజలంది కోటి
భానుబింబప్రభాభాసమానుఁ డగుచు, నిత్యముక్తాశ్రయం బైననెలవుఁజేరె. 229

ఉ. అంత వసిష్ఠముఖ్యు లగునార్యులఁ గన్గొని రాముఁ డిట్లనున్
వింతగఁ దోఁచుచున్నయది విశ్వము లక్ష్మణుఁ బాసి నిల్వలే
నింతటనుండియున్ భరతు నిప్పుర మేలెడునట్లు సేసి లో
కాంతరగామి యైనభరతానుజునిఁ దిలకింప నేఁగెదన్. 230

చ. అన విని భీతుఁ డై భరతుఁ డన్నకుఁ జాఁగిలి మ్రొక్కి పల్కి నో
యినకులనాథ యీధరణి యేటికి నింద్రపదాధిపత్య మి
చ్చిన మిముఁ బాసి నే ఋణముసేపయినన్ వసియింపఁ జాల మీ
కనిశము సేవఁ జేయుటయె యంచితరాజ్యము వేయు నేటికిన్. 231

క. నరవర కోసలదేశము, పరిపాలన సేయఁ గుశుని బట్టము గట్టుం
డుకృప ను త్తరకోసల, ధరణికిఁ బతిఁ జేయుఁ డతనితమ్ముని ననఁగన్. 232

చ. అనియె వసిష్ఠుఁ డారఘుకులాధిప మీపలు కాలకించి యీ
జను లెడఁబాయలేనివెత జాలి వహించిరి వీరిఁ దేర్పఁగా
జను నన రామచంద్రుఁడు ప్రసన్నత నాప్రజఁ జూచి మీరు కో
రినపని యేమి తెల్పుఁ డొనరించెద నెట్టిది యైన నావుడున్. 233

ఉ. పౌరులు మంత్రులున్ భటులు బంధులుఁ బ్రాంజలు లూని నిల్చి యో
కారుణికాగ్రగణ్య కలకాలముఁ బ్రోచి మమున్ ద్యజించి పో
మేరయె పుత్రపౌత్రసఖమిత్రసహోదరగేహినీసుహృ
ద్వారముతో మిమున్ గొలిచి వచ్చెద మెక్కడఁ జన్న నావుడున్. 234

క. ఎలనగ వొలయ రఘూద్వహుఁ, డలమనుజులమనవి విని కృతాంతునిపలుకుల్
దలఁచుకొని మంచి దనియెన్, గలవె సమర్థుల కసాధ్యకార్యము లెందున్. 235

రాముండు కుశలవులకుఁ బట్టము గట్టుట

క. కోసలకన్యాసుతుఁ డిటు, లాసించినయట్టిప్రజల నలరించి కృపన్
గోసలదేశమునకుఁ బతిఁ, జేసెఁ గుశు విపక్షకరటిశిక్షాంకుశునిన్. 236

క. లవు నంశ్రిద్యుతిజితపు,ల్లవు నంగవిలాసవిభవలజ్జితరతిపు
ల్లవు ను త్తరకోసలమున, కవనీశ్వరుఁ డధిపుఁ జేసె నార్యులు మెచ్చన్. 237

ఆ. ఇటుల దొరలఁ జేసి యిద్దఱుసుతులకుఁ, బ్రేమ నిల్చినట్టిభూములందు
రావణాహితుఁడు కుశావతి యనుప్రోలు, శ్రావితాఖ్యపురము సంఘటించె. 238

ఉత్సాహ—

దేవతాసరిత్సరోజ దేదివన్న రాళసం
భావితాభ్రవిభ్రమభ్రమస్ఫురత్ను రేశ్వర

గ్రావబద్ధగోపురప్రకాశముల్ కుశావతీ
శ్రావితాభిధానసత్పురంబు లొప్పె నెంతయున్. 239

చ. పురయుగ మిట్లొనర్చి యటఁ బుత్త్రులఁ బంపెడువేళ రాఘవుం
డిరువురకుఁ సమానముగ నిచ్చె రథేభభటాశ్వపంక్తులఁ
గరుణఁ గనుంగొనెఁ జనకకన్యఁ దలంచి కవుంగిలించి త
చ్చిరములు మార్కొనెఁ నయవిశేషము లెల్ల దలంచి ప్రేముడిన్. 240

చ. ఇనకులభర్తచేఁ దనయు లిట్లుపలాలితు లై తదంఘ్రియు
గ్మనఖవిభల్ స్వఫాలఫలకప్రలసద్ఘనసారరేఖలఁ
జెనకఁగ మ్రొక్కి దీవనలు సేకొని వీడ్కొని బాష్పపూర్ణలో
చను లయి పోయి రవ్విభుఁ డొసంగినచోట్లకు సైన్యసంగతిన్. 241

శత్రుఘ్నుఁడు తనకుమారులకుఁ బట్టము గట్టి రామునికడకు వచ్చుట

తే. అంత శత్రుఘ్నుఁ దోడితెమ్మని నృపాలుఁ
డాప్తుఁ డగుదూత నొక్కని ననుప వేగి
రమునఁ జని వాఁడు మూఁడహోరాత్రములకు
నధికసౌభాగ్యమధుర యయోధ్యపురఁ జేరి. 242

మ. అలశత్రుఘ్ననిఁ గాంచి లక్ష్మణుని నిర్యాణంబు పౌరాశ్రితా
దులు దామున్ బతిఁ గొల్చి పోవుటకు నుద్యోగించు టాత్మీయపు
త్రులకున్ గోసలభూము లిచ్చి జననాథుం డూర్ధ్వలోకోన్ముఖా
కలితప్రజ్ఞ వహించి యున్కి మొద లౌకార్యస్థితుల్ దెల్పినన్. 243

క. విని కలఁగియుఁ గలఁగక య, జ్జవనాథసుతుండు ధైర్యసంపన్నతఁ గాం
చనుఁ డనుపురోహితునిఁ బుర,జనములఁ బిలిపించి ప్రియమెసఁగ నిట్లనియెన్.

తే. అన్న నెడఁబాసి లక్ష్మణుం డమరపురికి
నేఁగెనఁట యెల్లప్రజలతో నింక విభుఁడు
వెడల నున్నాఁడఁట యయోధ్య విజనమయ్యె
నఁట విలోకించితిరె కాల మెటుల వచ్చె. 245

ఉ. రామవిభుండు లేనియమరావతినైన క్షణంబు నిల్తునే
యీమధురాపురంబునకు నింక సుబాహు మదగ్రపుత్రునిఁ
స్వామిగఁ జేసి యుంచి విదిశాపురరాజ్యము శత్రుఘ్నుతికిఁ
బ్రేమ నొసంగి పోయెదను మీర లనుజ్ఞ యొసంగుఁ డియ్యెడన్. 246

క. అని పలికి వారియనుమతిఁ, గొని యాయాపురములకును గొడుకుల నభిషే
చన మొనరిచి చెఱిసగముఁగ, ఘనబలములఁ బంచి యొసఁగి గమనోద్యుక్తుఁడై.

క. సుతదారాదుల వీడ్కొని, యత డతిధైర్యమున నొంటియరదమునఁ బ్రస్థా
పితసంప్రేషితదూతా,న్వితుఁ డయి సాకేతమునకు నేతెంచి వెసన్. 248

శా. సందర్శించె మహాసభాంతరమునఁ శత్రుఘ్నుఁ డుద్యత్సదా

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D.P.R.I.
Acc. No.

నందుఁ భూరికుశాసనస్థితు మునీంద్ర శ్రేణిసంభావితుఁ
సందీప్తానలతేజు శాంతినిరతుఁ క్షౌమాంబరోద్ధారు స్వ
చ్ఛందుఁ జంద్రనిభాననుఁ ఘనసదృక్షాస్యమునిఁ రాముని. 249

క. సందర్శించి ప్రియంబున, వందనమొనరించి స్వామివారియనుజ్ఞ
నందనులఁ దగినభూముల, యందు నిలిపి వచ్చినాఁడ నకలంకమతిన్. 250

చ. పలుకులు వేయునేల మిముఁ బాసి యిఁక ఋణమైన నిట్టిభూ
స్థలమున నిల్వఁ జాల నిది సత్యము నేనును గొల్చి వచ్చెదఁ
వలదని యానతీయకుఁడు త్వాదృశు లెయ్యెడ నమ్మియున్నవా
రల విడరంచు వేఁడుకొన రమ్మనె నాతని రాముఁ డాదృతిన్. 251

వ. తత్కాలంబున. 252

చ. నరపతి యూర్ధ్వలోకగమనంబు చరుల్ వినిపింప ఋక్షవా
నరులు నిశాచరుల్ విని స్వనాథులఁ గూడి యయోధ్య కేఁగుదెం
చిరి వినయంబు మించ రఘుశేఖరుఁ గాంచి ప్రణామముల్ ఘటిం
చిరి కరముల్ మొగిడ్చిరి వచించిరి యిట్లని యంద ఱొక్కటున్. 253

క. ధరణీనాయక మే మిం దఱమున మిముఁ గొల్చి వచ్చుతలఁపున నిటకున్
బఱతెంచితి మెడపక మము, గురుకృప నీక వెంటఁబెట్టుకొని పోవఁ దగున్. 254

చ. అనునెడ భానుసూతి వినయంబున రాముని జేరి మ్రొక్కి యో
మనుకులనాథ దేవవిభుమన్మని వానర రాజ్యపట్టభ
ద్రునిఁగ నొనర్చి మీచరణతో యరుహంబులు గొల్వ వచ్చితిన్
నను విడనాడి పోవకుఁ డనన్ బతి సమ్మత మొందె నెమ్మదిన్. 255

క. ఫాలన్యస్తాంజలి యై, యాలోన విభీషణుండు నండకు రాఁగా
నాలోకించి రఘూద్వహుఁ, డేలా యీతలఁపు రాక్షసేశ్వర నీకున్. 256

చ. ధరణి చరాచరావళులు దాలిచి యుండెడునంతకాలముఁ
పరమవినీతి లంక పరిపాలనసేయు మి దేల యంచు ను
త్తరములు వల్క రాకుము సదా చరియింపుము ధర్మపద్ధతిన్
నిరతిశయప్రభావమున నెమ్యము మర్వకు మంచుఁ బల్కినన్. 257

క. రామాజ్ఞకు వెఱచి యతం, డేమియు నన నేరకుండె నినకులుఁ డంతన్
సామీరి మోమునఁ జూచి సు, ధామధురవచోనిరూఢి తగ నిట్లనియెన్. 258

శా. ఏతన్మాత్రుఁడవే విభాకరకృపావీక్షాసమాసాదిత
శ్రౌతస్మార్తరహస్యరాశివి భవిష్యద్ధాత వథార్థత్వ
దాతాత్పర్యనిరూఢబుద్ధివి విశుద్ధబ్రహ్మచర్యవ్రతో
ద్ధూతాంభశ్చరకేతనుండ వఖిల స్తుత్యప్రభావోదయా.

క. మత్కీర్తిచంద్రికలు యా, వత్కాలము కువలయమున వన్నియఁ గనుఁ దా

వత్కాలముఁ గపిచంద్ర భ,వత్కాయం బమృతగతి ధ్రువంబుగ నిల్చున్. 260

క. నామాటలు నిక్కువ మగు, నీమదికోర్కియు ఫలించు నిత్యుఁడ వగు మిం
కేమియుఁ బలుకకు మని రఘు, రాముఁడు సామోరినని కరం బనురక్తిన్. 261

తే. బ్రహ్మసుతు ఋక్షకులసార్వభౌముఁ జూచి, నీవు చిరకాలజీవివి నిర్మలుఁడవు
కలఁగ కెప్పటివలె భూమినిలువు మని వ,చించి మైందద్వివిదులవీక్షించి విభుఁడు.

చ. బలువగువేడ్క మీ రమృతపానముఁ జేసినవారు గావునఁ
దలుగదు మీకు హాని చిరకాలము వర్తిలుఁ డుర్వి నంచుఁ బెం
పలరఁగఁ బల్కి తక్కినవనాటుల నాబడి నేఁగుదెండు చిం
తిలక తలంచి నట్ల యని తేటపడఁ వివరించె నయ్యోడన్. 263

క. ఆరఘురాముని మాటలఁ, బౌరులు బాంధవులుఁ గపులు బహుజానపదుల్
గోరికఁ బెండ్లికిఁ బోయెడు, వారివలెఁ జెలఁగి రుత్సవంబులు వెలయన్. 264

సీ. చూడవచ్చిన మహీసురులకుఁ దమయిండ్లు వేడ్కతోఁ జూఱలు విడుచువారు
దిక్కులనుండి యే తెంచిన యర్థుల కెల్ల పదార్థంబు లిచ్చువారు
ధరణి దాఁపుటయును ధర్మంచు ధనంబు చెలఁగి నిక్షేపముల్ సేయువారు
కళ్యాణ మిఁక నింతకంటె నెట్టిది యని సకలోత్సవంబులు సలుపువారు

తే. బంధములు దీఱె మనతపఃఫలము లొదవె
నెప్పు డిఁక వేగుఁ బతివెంట నెపుడు వోదు
మంచు నలరేయి యుగముగా నెంచువారు
నైరి సాకేతమునన్న యఖిలజనులు. 265

మ. మఱునాఁ డంత వసిష్ఠుఁ జూచి రఘురామస్వామి వల్కెన్ మునీ
శ్వర నేఁడే పరమేష్ఠివీడుఁ దిలకింపఁ వేడ్క వాటిల్లెడిన్
పరిపాటిన్ నెరవేర్పుఁ డంచితమహాప్రస్థానకర్మంబు ముం
దర సాగింపుఁడు యాగవహ్ని లన నాతం డట్ల కావించినన్. 266

సీ. పండువెన్నెలడాలు పైటవేయఁగఁ జాలు ప్రవిమలక్షౌమాంబరములు గట్టి
గరుడపచ్చలయేపు పరిహసింపఁగ నోపుపర్ణాంకురములు హస్తములఁ దాల్చి
హరినీలములరంగు నపహరింపఁ దొడంగుఘనకేశబంధంబు వెనుకఁ జేర్చి
తమ్మిఱేకులజోక తలఁగఁ జేయువిలోకనములు స్వనాసికాగ్రమున నుంచి

తే. శాంతలక్ష్మి వసించుకంజాత మనఁగ
మొగము దులకించఁ బటుమౌనముద్ర మించ
నేవికారంబు లేక యయ్యనకు లేఁద్రుఁ
డల్లనల్లన నాత్మగృహంబు వెడలె. 267

శ్రీరాముఁడు తమ్ములతోడను బౌరులతోడను సరయూనదిం బ్రవేశించుట

వ. అప్పు డప్పరమకృపాళునిడాపలిభాగంబునం గరపద్మంబులు ముకుళించుకొని

పురలక్ష్మి యనుసరించె దక్షిణభాగంబున శ్రీ యనుతోయజాక్షీ యాకారంబు
ధరియించిన దాక్షిణ్యకారుణ్యధైర్యగాంభీర్యస్థైర్య చాతుర్యాది వివిధగుణంబు
లతో ననుగమించె ముందర విజయవినయధర్మ సత్యక్షమాశమదమాదార్య
వివేకవిశేషంబులతో నుద్యోగంబు గమనించె వెనుక ననేకశస్త్రాస్త్రనివహం
బులు పురుషవిగ్రహంబులు ధరియించి తనుఁగొలువఁ బురుషాకారంబుతోడఁ
కార్ముకం బనుసరించె ఋగ్యజురాదివేదంబులు బ్రాహ్మణరూపంబులతో నగ్రభా
గంబున నరుగుచుండెఁ దన్మధ్యంబున సావిత్రీమహాదేవి స్త్రీరూపధారిణి యై
సప్తవ్యాహృతులతోఁ బ్రణవంబుతో ఛందోఋషిన్యాసదేవతాబీజశక్తికీలక
ప్రముఖమంత్రాంగంబులతో నమితమంత్రతంత్రయంత్రసమూహంబుతో ద్వా
త్రింశదుపనిషత్సమేత యై నడిచె నద్దేవిపిఱుంద స్మృతిశాస్త్రపురాణేతిహాసం
బులు పౌరుషవిలాసంబులు వహించి యనుగమించె సమంచితస్థేమంబునఁ
జనురఘురాము నవలోకింపుచు దేవర్షి బ్రహ్మర్షి రాజర్షి శేఖరు లప్సరస్సిద్ధసాధ్య
విద్యాధరప్రముఖనిఖిలదేవవర్యులు నలుదిక్కులఁ గ్రిక్కిఱిసి సమ్మర్దంబుగాఁ
బఱతెంచిరి. దాసదాసీజనంబులతోఁ బుత్రమిత్రకళత్రంబులతో నాప్తసఖిబంధు
సోదరముఖ్యులతో నయోధ్యలోఁ గలసకలజనంబులు చుట్టుపట్లపల్లెపట్టులఁ
గలప్రజలు జానపదులు మొదలుగా నొక్కండునుఁ జిక్కక యొక్కమొత్తం
బై నడతెంచిరి యంతఁగపురస్త్రీజనంబులు వృద్ధులు పశ్వాదులు పరివేష్టింప
భరతశత్రుఘ్నులు సదారబాంధవు లైనసుమంత్రాదిమంత్రులతో సామంతుల
తో సుభటపుంగవులతో హితసహితులై. యహితభీకరుం డగ్గుణాకరు నను
సరించి సాగ్నిహోత్రులై నానాగ్రహారవిశిష్టాగ్రవర్ణులు కుటుంబసమన్వితం
బుగా సవత్సకంబులగుగోధనంబులు మున్నిడుకొని వెంబడిఁ జనిరి సుగ్రీవసుషేణ
గంధమాదన పనస గజగవయ గవాక్షశతబలినలనీలవినత కేసరి గ్రథనదధిముఖ
ధూమ్రవేగసువేగతారకుముదప్రజంఘప్రముఖ మహావలీముఖులు ఋక్షవానర
సమేతులై పరమహర్షంబునఁ గదలిరి వాంశికవైణికమార్దళికమారజికఢాక్కిక
వైతాళికవందిమాగధప్రముఖులు కవినటగాయకులు భద్రమధుమత్తకాశ్యపప్ర
ముఖనర్మసఖులు గణికాబ్జముఖులు నిఖిలకర్మంబులు దిగంద్రోచి నిష్కల్మషభా
వంబున రామగుణకీర్తనంబులుసేయుచు నతనివెనుకొనిరి విద్వత్పురోహితవేదాం
తికతార్కికవైయాకరణప్రముఖులు జన్మబంధంబులుదీఱె నని సంబంధులై సింధు
బంధనస్నేహానుబంధనంబున వెంబడిఁ గొలిచి పోయిరి యదృశ్యభూతంబులు
నదృశ్యనగరవాసులు నతిసూక్ష్మశరీరులు నతిస్థూలశరీరులు నరుదెంచిరి పశుపక్షి
మృగక్రిమికీటకాదులు శైలవృక్షలతాగుల్మాదు లుపాధిగహితసదాభిలాషంబున
నయ్యగశోషణు నాశ్రయించె నివ్విధంబున నఖిలచరాచరంబు లొక్కదిక్కై

నడచునవ్వీటిమహాఘోషంబు ప్రళయసముద్రఘోషంబు ననుసరించె భేరీపణవ
శంఖాదివాద్యఘోషంబు లజాండగర్భనిర్భేదనం బాచరించె నించుకయుఁ
జలింపక కొంచక యిహసుఖంబులు దలంచక దుఃఖించక యేకచిత్తులై యజ్జను
లందఱుఁ బెండ్లికిఁ బోవుచందంబున రఘునందనుపదారవిందంబులు సేవించు
చుఁ బోయి రవ్వింతఁ జూడవచ్చినవివిధరాష్ట్రనివాసులు తమకు నిదియే
శ్రీవ గాక యింతకంటె నేమి విశేషంబు లున్నవి యని కృతనిశ్చయు లై
వెంబడించి రిట్లు రఘువీరుం డామడదూరంబు మందగమనంబున నతిక్రమించి
పశ్చిమవాహిని యైన సరయూనదీతీరంబు చేరఁ బోయె నయ్యవసరంబున. 268

ఉ. అన్నదికిఁ ముహూర్తమున నంబుజగర్భుఁడు లోకపాలకుల్
కిన్నరయక్షకింపురుషఖేచరులుఁ వసురుద్రసంఘముల్
పన్నగు లాదితేయులును బ్రహ్మఋషుల్ గొలువఁ మణిప్రభా
చ్ఛన్నవిమానకోటులు దిశల్ వెలుఁగఁ జనుదెంచి వేడుకన్. 269

శా. ధింధింధి మ్మని మ్రోయుమద్దెలలతో దేవాధిరాడ్భేరికా
ధంధంధ్వానము లాకసం బొరసె నంతఁ దాళసంరావసం
బంధంబుల్ దగ నాడి రచ్చరలు సమ్యగ్గీతముల్ పాడి ర
గ్గంధర్వుల్ జడి వట్టి బెట్టు గురిసెఁ గల్పప్రసూనచ్ఛటల్. 270

క. సరసీజాక్షుఁడు రాముఁడు, సరయూనదిఁ జొచ్చె నపుడు సహజస్థులతోఁ
జరణాంభోజము లచ్చటి, యరుణాంభోజములు వియ్యమందుచు నలరన్. 271

ఉ. ఆరఘువీరశేఖరముఖాబ్జమునందు నిజావలోకనో
దారమిళిందబృందములు దారొక్కఁ జేసి విధాత భారతీ
చారుముఖీపదాంబురుహసంగతహంసరవానుసారిమం
జీరఝళంఝళధ్వనివిశేషముతో దివి నుండి యిట్లనున్. 272

క. శ్రీరామచంద్ర జగదా, ధారా దివ్యావతార దాసశరణ్యా
కారుణ్యసార రవికుల, హారా భవ్యప్రచార యఖిలస్తవ్యా. 273

ఉ. ఈయఖిలప్రపంచమున కీవు విభుండవు నీయవాచ్య మా
మాయ నెఱుంగ మాతరమె మానుషవేషము మాని యాదినా
రాయణమూర్తి వై యనుచరావళి గొల్వ ఖగేంద్రునెక్కి వి
చ్చేయుము కాలయాపనము సేయఁగ నేల మహోత్మ యిచ్చటన్. 274

ఉ. అవ్యయ మప్రతర్క్య మఖిలాశ్రయ మక్షయ మాద్య మార్యసం
స్తవ్య మనఁ దనర్చుపరతత్త్వము నీవయి సృష్టిసాధన
ద్రవ్యగుణాత్మకత్వమునఁ దాలుతు వేతసు వైనఁ జూపు మ
ద్దివ్యశరీర మందఱకు దేవ కనుంగొన వేడ్క యయ్యెడిన్. 275

క. శ్రీరామ సీత యనఁ జను, శ్రీరామ భవత్పదంబుఁ జేరి మునుపుగా

LIBRARY * V.R.N.A.U.
V.R. NAFLA
D.P.R.I.
Acc. No.

నీరాకఁ గోరుచున్నది, కోరికయును గూర్పవయ్య గొబ్బున ననుచున్. 276

క. వనజాసనుండు దెలిపిన, విని రాముఁడు సంతసించి విశ్వజగన్మో
హనలీలావిలసిత మగు, తనదివ్యశరీర మాత్మ ఁ దలఁచినయంతన్. 277

సీ. శతకోటిభాస్కరద్యుతుల మిటారించుఘనకిరీటము మాళిఁ గానిపించె
శేషభోగీశ్వరశ్రీలరాజిల్లు నాజానులంబిచతుర్భుజములు దోఁచె
నసురులకు సురత్వ మొసఁగించుశంఖచక్రగదాసిశార్ఙ్గముల్ కడు రహించెఁ
గౌస్తుభ శ్రీవత్స కమనీయవైజయంతికలతో వటుంబు తేజరిల్లె

తే. ధాతఁ గాంచినపొక్కిటితమ్మి వెలసెఁ, గటితటంబునఁ దులకించెఁ గనకపటము
పొలిచె నఖిలాంగములదివ్యభూషణంబు,లఖిలలోకంబు లవ్వేళ నరుదుఁ జెందె.

సీ. మకరకుండలవజ్రమహనీయధళధళల్ చికిలిలేనగవుతోఁ జెలిమిసలుప
మకుటపంకజరాగమణిరుచుల్ వినువీథిఁ గపటసంధ్యారాగకాంతిఁ బెనుప
శారీరగారుడాశ్మచ్ఛాయ లెదవ్రేలు వైజయంతికతోడ వాదులాడఁ
గరలగ్నశంఖచక్రశ్రీలు శతకోటిచంద్రసూర్యులజోకఁ జొక సేయఁ

తే. గటితటాబద్ధకనకాంశుకము మెఱుంగు, లసమయతటిల్ల తలసొంపు దెసల నింప
గరుడవాహ నమెక్కి లోకములుపొగడ, రాముఁడవ్వేళవైకుంఠధాముఁడయ్యె.

సీ. మొసలివాయొంట్లకెంపులకెంపు దృక్కోణసంర క్తరుచులతో సంధి చేయ
లలితాలకస్థలాకలితాలకశ్రీలు ముకుటనీలములతో ముచ్చటాడఁ
గీర్తితేజములఁ జిక్కినచంద్రరవులట్ల శంఖచక్రములు హస్తముల వెలయ
వటుస్థిన్నతేందిరావక్షోజకస్తూరిచెలుపున శ్రీవత్సచిహ్న మమరఁ

తే. గోటి దశకోటి శతకోటి కోటికోటి, భానుబింబము లాకార మూనినట్లు
దుర్నిరీక్ష్యప్రకాశుఁడై దోఁచె నిదిగొ, విష్ణుఁడని యెంచిరచ్చోటివిబుధవరులు.

మ. అపు డబ్జాసనలోకపాలవసురుద్రాదిత్య లయ్యిందిరా
ధిపులోకైక మనోహరాంచితమహాదివ్యాంగసౌభాగ్య మ
చ్చపుభక్తిం దిలకింపుచుఁ బహునమస్కారంబు లర్పించి పా
లపరీతాంజలు లై నుతించి రనరాళప్రౌఢవాగ్వైఖరిన్. 281

తే. ఎడ తెగకమ్రొగ్గెసురభేరు లేకధార,గాఁ గురిసెదివ్యసుమముల్గొక్కఁ మొగిఁబాడి
రఖిలగంధర్వ లుడుగక యాడి రప్స,రోజనము లాఖగేంద్రాధిరూఢునెదుట.282

తే. భరతశత్రుఘ్ను లవ్వేళ బ్రహ్మ మొదలు, గాఁ గలసమ స్తదేవతల్ గనుఁగొనంగ
నద్భుతాఖండతేజోమయాత్మ లగుచుఁ, గలసి రద్దేవుదివ్యవిగ్రహమునందు. 283

తే. అమలసరయూజలములదేహంబు విడిచి, భానునందనుఁ డర్కబింబమునఁ గలసెఁ
ననలుఁ బ్రాపించె నీలుండు నవ్విధమున, నమరవరశిల్పిలో నలుఁ డైక్య మొందె.

క. ఏయేవేల్పులయంశము, లేయేకపు లూని పుట్టి రిలలోపల ము

న్నా యా వేల్పులఁ గలిసిరి, యా యాకపి యోధనాథు లా హరి యూజ్ఞన్. 285
తే. యక్షకిన్న రగరుడ గుహ్యకవియచ్చ, రాది దేవాంశములఁ బుట్టినట్టిబుక్ష
వానరనిశాచరాదు లవ్వారి నంగ, కములు వర్జించి వారిలోఁ గలిసి రఘుడు. 286

మ. గరుడారోహకుఁ డైనవిష్ణునెదుట గన్గొంచు నానాజనుల్
సరయూతోయములఁ విముక్తతను లై సాక్షాద్రవిజ్యోతి రు
ద్ధురు లై దివ్యవిమానరాజములయందుఁ బుత్రసౌత్రాప్తసో
దరకాంతాదులతో వసించి తగి రంతఁ దేవతామూర్తు లై. 287

క. పక్షిపశు క్రిమికీటక, వృక్షలతాగుల్మశైలవితతులు సరయూ
నిక్షిప్తమూర్తు లై యఘ, డక్షయదేవత్వ మెనసి యలరె హరిక్పపన్. 288

మ. సరసీజోదరుఁ డంత బ్రహ్మఁ గని భాషానాథ యీ ప్రాణు లం
దఱు భూలోకముఁ బాసి నిత్యపదచింతఁ జేసి నావెంట వ
చ్చిరి వీ రెల్లను మాకుఁ బ్రాణములు గాఁ జింతించి సౌఖ్యప్రదో
పరిలోకంబుల నిల్పు మంచుఁ గరుణాపారీణుఁ డై పల్కినన్. 289

మ. అమరజ్యేష్ఠుఁడు తత్పశుప్రముఖతిర్యగ్జంతుసంఘంబుతో
నమరత్వంబు వహించి యున్నజనులఁ హర్షంబునఁ సత్యలో
కముచెంతఁ బహుభోగభాగ్యములచేఁ గన్పట్టుసంతానలో
కములఁ నిల్పె ముకుందుకూర్మికి శిరఃకంపంబు గావింపుచున్. 290

క. పవనసుతాంగదమైంద, ద్వివిదవిభీషణులు ఋక్షవిభుఁడుఁ భువిలో
నివసించిరి తక్కినవా, రవనీశ్వరుఁ గొలిచి చనిరి హర్షముతోడన్. 291

తే. నృపుఁడు సరయువునకు వచ్చునపుడు ఋక్ష
వానరులలీల వచ్చినవార లెల్ల
నవ్విభుఁడు విష్ణుమూర్తి యై యాత్మపురికి
నరుగునెడ వేల్పు లై పోయి రద్భుతముగ. 292

చ. ఇటువలె నమ్మియున్నప్రజ కెల్లను సద్గతు లిచ్చి బ్రహ్మధూ
ర్జటిబలభిత్కృశానుయమరాక్షసపాశిమరుద్ధనేశు లో
కట నిరువంకలఁ గొలువ గారుడపర్ణసువర్ణదీధితి
చ్ఛట లఖిలాశలఁ దోరయఁ జక్రి స్వధామపథానువర్తి యై. 293

శ్రీరాముఁడు వైకుంఠధామంబునకు వేంచేయుట

వ. వేంచేయునప్పు డుప్పరం బొరయుచప్పుడులతో నెడమీక సందర్శించుతలంపులఁ
బైపైఁ బడి క్రందుసేయుబృందారకాదులసందడి జడియక కనకమణివిచిత్ర
వేత్రపాణియై సూత్రవతీకళత్రుండు ముంపర బరాబరు లొనర్చునెడ నుప్ప
తిల్లుహుంకృతుల నలంకరించుపరిసరస్థలానుచరచామరకరామరకన్యకా నవ్య
రత్నసంకలితకంకణక్రేంకృతులకు శ్రుతు లగుతదీయకబరీభరనిబిడీకృతకుసుమ

మాలికావాసనోన్ముఖముఖరభ్రమరపాలికాఝుంకృతుల కళుకునింద్రపురస్కృతై
రావణదంతావళరాజంబుఘీంకృతుల నావరించు సారభేరీభూరిభాంకృతుల నప్ప
లించుసుపర్ణసువర్ణపర్ణఝూంకృతుల ననుసరించునందసునందకుముదకుముదాక్ష
పుష్పదంతచండప్రచండప్రముఖ పార్శ్వచరహుంకృతులు నిఖిలదిగ్భాగంబు
లాక్రమించె నివ్విధంబున నవ్విహంగవాహనుండు భువర్లోకనివాసులయాసలు
దీఱ దర్శనం బొసంగుచు సువర్లోకమందిరులయభివందనంబు లంగీకరింపుచు మహా
ర్లోకలోకులనమోనారాయణాయేతివాక్యంబు లాకర్ణింపుచు జనర్లోకజనంబుల
పూజనంబుల నలరుచుఁ దపోలోకతపోధనులసేవాంజలుల గ్రహించుచు సత్య
లోకసంచారు లొన్నమోనారాయణాయేతి మంత్రోచ్చారణపూర్వకంబుగా
సమర్పించిన యర్ఘ్యపాద్యాదులంజేకొనుచు సంతానలోకజనులు గురియించు
సంతానకుసుమవర్షంబుల హర్షంబులనొందుచు గోలోకప్రచారులు నివేదించు
కానుక లంగీకరింపుచు ధ్రువాదిపరమభాగవతజేగీయమానుండును దేవర్షిబ్రహ్మర్షి
సహగమ్యమానుండును నఖండశతకోటిమార్తాండమండలదీప్తమానుండును
ననేకదివ్యాభరణమణిప్రభాశోభమానుండును నై యుదక్పథంబునఁ జని
చని శరచ్చంద్రచంద్రికాస్నిగ్ధదుగ్ధజలధిసమావేష్టనశ్వేతద్యుతిప్రద్యోతిత
శ్వేతాంతరీపప్రదీపితజ్వలనజ్వాలికాసమానభాసమాన హిరణ్యధరణ్యంతరంబు
దటియఁ జొచ్చి తన్మధ్యంబునఁ బునర్జననకారణలింగశరీరనికారణవిధానంబు
శరాభిధానంబును స్నాతకజనజరామరణక్షుత్పిపాసాదుఃపాధివిరామప్రభావం
బును నమృతప్రభావంబును సదాసదాశ్రయతాతిశయంబునఁ బుష్కరాహ్వాయం
బును యథార్థంబుగావించుసుధామధురశిశిరలఘుతరసలలితసలిలంబులడంబు
గని సకలసత్త్వమహనీయం బయ్యుఁ దపనీయసౌగంధికగంధసంబంధబంధుర
పుష్పంధయగరుత్పచయతమగపరిచయంబు గలిగి యభంగతరతరంగరంగత్క-
మలకుముంగసంగచక్రాంగచక్రవళక్షు పక్షివిక్షేపణోజ్జాతవాతవేగసమంతతగపరి
పాతితరజోవికాసంబునఁ దనరియు విరజానామంబునం బ్రకాశించునదీలలామం
బుచే నావృతంబై యూర్ధ్వముఖానంతఫణాక్రాంతబహిర్ధ్యాంతరానంతనితాంత
ధవళవపుర్విభావిశేషసూచకనిష్కలుష పురుషోపలప్రకరప్రకల్పిత శిల్పకల్పనా
కల్పవిశాలసాల జాలాచ్ఛతరచ్ఛవిచ్ఛటాదిపాండురిత బ్రహ్మాండకరండంబును
నభోమండలార్ణవశైవలాయమానశక్రనలశిలాశకలసంఘసంఘటితోత్తుంగగోపుర
నీలరుచిరరుచి సమాయాతతమోవ్యాపృతతదగ్రసంస్థాపితశాతకుంభకుంభాభి
నవదివాకరబింబనికరాలోకలోకాలోకావలోకన విస్మయరసావేశకారణంబును
సార్వకాలపల్లవితపుష్పిత ఫలితసల్లలితవివిధవిద్రుమకుంజమంజుపవన భవనోపవన
చారణసంతతాత్మనారాయణనామస్మరణక్రీడాపరాయణ కలకంఠ నీలకంఠ
శుకముఖనిఖిలఖగజాతచేతనానూతనప్రవాళదళవ్యూహ వారివాహబింబికాఫల

మోహకారివిద్రుమద్రుమలతాసితపట్టాంబరవితానపద్మరాగకపోతపాలికాభిరామం
బును గోమలదూర్వాదళశ్యామలప్రకాశామలగారుత్మతరత్నయూథసము ల్లేఖ
సౌధశిఖరాభ్రంకషగరుడకేతనద్యోతమాన శ్వేతపటపటలద్యుతివ్యంజిత త్రిభువ
నాక్రమణోపక్రమవిక్రమత్రివిక్రమోర్ధ్వప్రసారితచరణాంగుష్ఠ నఖశిఖాముఖ
నిర్గళితావరణపయోధిపయోధారాప్రవాహంబును గేళికాచకోరపాళికాజ్యో
త్స్నాయమాన మానిత జ్యోతిరుత్కటస్ఫటికదృషత్ప్రకటిత ప్రతికుడ్యభాగ
చిత్రితనిజదశావతార కథాసూత్రచిత్రసంకర్మనానందపరసలోకలోకమిథస్సంభా
షణవిధాధికనిరవధికవివిధవీథికా శతసహస్రసందానితమందారమాలికాకలితవన
మాలికా ఘుసుఘుమాయమానంబును నవరత్నఘటితకిరీటమకరకుండలాంగద
కంకణాంగుళీయకకౌస్తుభహారశ్రీవత్సవైజయంతీ వనమాలికానకకాశేయచతు
ర్భుజశంఖచక్రకౌమోదకీశార్ఙ్గనందకాద్యక్షీణలక్షణలక్షిత సురూప సరూప
ధారావరారోహణార్హా రోహిణాచలసమానవిమానశతకోటికోటిసంకీర్ణకింకిణీ
కిణకిణారవాపూరిత దశదిశావకాశంబును వైదూర్యవిరచిత క్రీడాచలరాడ
ధిత్యకాచరస్నీలకచామణిముఖ చంద్రసేవాసమాగత తారకావారకభ్రమాకర
ముక్తాఫలవిలసితోపకారికానికాయప్రకాశమాన ప్రసూన సరధ్వజచ్ఛత్ర
చామరచిత్రాంబరముకురావ్యలంకారదరీదృశ్యమానంబును గోమేధికరత్న
ఖచితానేకమండపాంగణ మహనీయమాణిక్యమయరంగవల్లికామతల్లికాంశు
వల్లికావేల్లితంబును బుష్యరాగమణివిభాసుర ప్రాసాదసమాసాదిత జాతరూప
వాతాయన రంధ్రాంతికని స్యందచంద్రకాంతకాంతవేదికాంతరకాంతాకాంత
విలోచనేందీవరదళార్చిత పథిగతాగతభాగవతపదాంబుజంబును ఘనసారగంధ
సారకాశ్మీరకస్తూరికాదిపరిమళనిత్యనివాసంబును నై కర్బురాలోకదూరంబు
గాకుండియుఁ గర్బురాలోకదూరం బయి బహువిధరత్నకర్బురకాంతులం
దేజరిల్లు చిత్రభానుసంభావితంబు గాకుండియుఁ జిత్రభానుసంభావితం బయి
యనంతమణివిలాసాస్పదంబు గాకుండియు ననంతవిలాసాస్పదం బయి స్వస్ఫు
రితప్రకాశాన్వితంబు గాకుండియు స్వస్ఫురితప్రకాశాన్వితంబై చంద్రవిభవాశ్ర
యంబు గాకుండియుఁ జంద్రవిభవాశ్రయం బయి ప్రకృతిగోచరంబు గాకుం
డియుఁ బ్రకృతిగోచరం బయి కరంబు రాణించు శ్రీవైకుంఠనగరంబు చేరం
బోయి త్రయస్త్రింశతోకటిపురద్వారపాలకులు సాలోక్యసామీప్యసారూప్య
వంతు లగుపరమభాగవతులు నఖిలప్రపంచమోహనశృంగారవతు లగుయువ
తులు ననేకవిమానకాంతులు దిక్కులం బిక్కటిల్ల దివ్యగంధమాల్యాంబరా
భరణ విభాసమానమూర్తు లై యాడుచుఁ బాడుచు నపరిమిత వాద్యవిశే
షంబులు బోరుకలంగ నెదురొక్కని పుష్పాంజలు లిచ్చువారును నానందనర్త

నంబు లొనర్చువారును నారాయణవిష్ణుకృష్ణగోవిందముకుందాది దివ్యనామంబు లుగ్గడించి సంకీర్తనంబు సలుపువారును గోటికందర్పసౌందర్యసుధారసంబు నేత్రాంబుజంబులఁ బానంబుఁ జేసి రోమాంచకంచుకితాంగు లగువారును నాల పట్టంబు లుభయచామరంబులు ముత్యాలగొడుగులు గరుడటెక్కెంబులు కనక వేత్రంబులు బంగారుసురటులు సౌవర్ణతాళవృంతంబులు నమృతపూర్ణహోమ కలశంబులు మొదలయినవి ధరియించి వివిధకైంకర్యపరాయణత్వంబున నగ్ర భాగంబున నడుచువారును నైసందడించువైకుంఠనివాసులతో ముప్పదిమూఁడు కోట్లదేవతలతో బ్రహ్మరుద్రాదిలోకాధికారులతోఁ బురప్రవేశంబు గావించి యెడనెడ వైష్ణవీరత్నంబులు కర్పూరనీరాజనంబులు ముత్యాలనేసలు సమర్పింపఁ గోటలు గోపురంబులుఁ గొలువుకూటంబులు రత్నమండపంబులుఁ జలువచప్పరం బులు రాజసూర్గంబులుఁ గృతకాచలంబులుఁ గనకసౌధములుఁ దోరణస్తంభం బులుం జూచుచు సకలవిశేషంబుల నొప్పునప్పురంబు నట్టనడుమ నిట్టలంపుఁ బులుదిండిచట్టులం గట్టినయభ్యంతరవప్రగోపురద్వారంబునం గట్టినకుంద నంపుఁజెట్టుపలఁ గనుపట్టు పిట్టహుమాయితేజి డిగ్గె నయ్యవసరంబున. 294

సీ. వలపటసుండి చౌవంచమోములదునేదారి నెయ్యమునఁ గైదండ యొసఁగెఁ
గళుకువజ్రంపుఁజెక్కడపుమేల్పావ లై ఫణిలోకవిభుఁడు శ్రీపదము లానెఁ
జారుముక్తామయచ్ఛత్రంబు ధరియించి యెడఁ బాయక సునందుఁ డనుసరించెఁ
గడవన్నెతళుకుబంగరువీజనముఁ బూని విసరుచు ఖగరాజు వెంబడించెఁ

తే. గమ్మబాగోలొసఁగు నూడిగము వహించెఁ, బుష్పదంతుఁడు సేనానిభూరివేత్ర
పాణియై యగ్రమున బరాబరు లొనర్చె, హరినిజాభ్యంతరముఁ జేరునవసరమున.

సీ. బలువేల్పురాప్రతిమలచెక్కడపుగండపెండెంబు డాకాలఁ బెరిమేఁ జూపఁ
గటిబద్ధకనకాంశుకంబుపై మణులయడ్డిగలయొడ్డాణంబు జిగి దలిర్పఁ
దళుకుఁగుంకుమపుఁగందపుఁబూఁత నెఱపుచు నురమునఁ గౌస్తుభం బొప్పుగులుక
నాజానులంబిబాహాచతుష్టయమునఁ బంచాయుధస్ఫూర్తి పరిఢవిల్ల

తే. మకరకుండలవజ్రసంపదలతోడ, ముకురతులితకపోలముల్ ముచ్చటాడ
స్వర్ణకోటీరరుచిరత్నవలభు లొలయ, నవ్విభుఁడు సేరె మొదటికక్ష్యాంతరంబు.

సీ. ఫలములఁ గాంక్ష నిల్పక నిజాంఘ్రులు గొల్చి తపములు సేసినధన్యమతులు
నారాయణసమర్పణం బంచు వివిధయజ్ఞంబు లొనర్చినశాంతినిధులు
గోవింద నృహరి ముకుంద మాధవ యంచుఁ దను సంస్మరించినదాంతియుతులు
తీర్థయాత్రలు పోయి దివ్యదేశంబులఁ దనువులు విడిచిన ధైర్యపరులు

తే. వేయితులసీదళము లెంచి వేయిపేర్ల
దినమును స్వకీయపూజ సల్పినకృతార్థు

